GOVERNMENT OF TAMILNADU

ఎనిమిదవ తరగతి

STANDARD EIGHT

సాంఘిక శాస్త్రము

SOCIAL SCIENCE

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

00_Index_Tel Med.indd 1 06/04/2024 15:04:28

Government of Tamil Nadu

First Edition - 2019

Revised Edition - 2020, 2022, 2023, 2024

Reprint - 2021

(Published under new syllabus)

Content Creation

State Council of Educational
Research and Training

© SCERT 2019

Printing & Publishing

Tamil NaduTextbook and Educational
Services Corporation

www.textbooksonline.tn.nic.in

00_Index_Tel Med.indd 2 06/04/2024 15:04:28

ఈ పుస్తకమును ఎలా ఉపయోగించాలి ?

అభ్యసన లక్ష్యాలు — పాఠ్యభాగ పరిమితి, బోధనోద్దేశాలు అందించబడి ఉంటుంది.

పరిచయం — పాఠ్యభాగములో చర్చించబోవు అంశము పాఠ్య ప్రారంభములో పరిచయం చేయబడుతుంది.



దృశ్య మరియు శ్రవణ పరికరముల సహాయంతో అనుభవాత్మక అధ్యయనమును విద్యార్థులలో కలిగిస్తుంది.



పాఠ్యాంశమునకు సంబంధించిన అదనపు సమాచారమును అందించి విద్యార్థుల ఉత్సాహాన్ని పెంపొందిస్తుంది.

సంక్షిప్త సమాచారం — విద్యార్థులు సంక్లిష్ట సమాచారాన్ని సరళంగా నేర్చుకొనే విధంగా దృశ్య అంశాలు, మరియు క్లిష్ట అంశాలను సులభంగా గ్రహించునట్లు ఇవ్వబడి ఉంటుంది.

కృత్యము — 'ఆచరణ ద్వారా అభ్యసన' కొరకు ఇవ్వబడిన కృత్యాలు వ్యక్తిగతంగా, సమూహాలుగా చేయదగినవి.

సారాంశము — పునఃశ్చరణ కొరకు చిన్న చిన్న వాక్యాల రూపంలో ముఖ్యమైన అంశాలు వివరించబడి ఉంటుంది.

మూల్యాంకనం — స్వీయ–అభ్యాసము మరియు స్వీయ మూల్యాంకనం కొరకు ఇవ్వబడినది.

పదకోశం — అర్థం తెలియని పదాలు మరియు సాంకేతిక పదాలు సారాంశం చివరన స్పష్టత కొరకు వివరించబడి ఉంటాయి.

పరిశీలనా గ్రంథాలు — అంతర్జాల వనరుల నుండి మరింత అభ్యసన కొరకు ఇవ్వబడిన పుస్తకముల జాబితా.

అంతర్జాల కృత్యము — వైజ్ఞానిక సాంకేతికతను ఉపయోగించుట ద్వారా విద్యార్థులు పాఠ్యభాగమునకు సంబంధించిన అంకాత్మక వనరులను పొందగలరు.

00_Index_Tel Med.indd 3 06/04/2024 15:04:28

విషయసూచిక

అధ్యాయము	పాఠ్యశీర్షిక	పుట సంఖ్య	నెల
	చరిత్ర		
1	ఐరోపావారి రాక	01	జూన్
2	వ్యాపారం నుండి సామ్రాజ్యం వైపు	12	జూన్
3	గ్రామీణ జీవనం మరియు సమాజం	30	జూలై
4	ప్రజా తిరుగుబాటు	40	ఆగష్టు
5	భారతదేశంలో విద్యాభివృద్ధి	54	అక్టోబర్
6	భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధి	68	నవంబర్
7	ఆంగ్లేయుల కాలంలో పట్టణీకరణ మార్పులు	79	నవంబర్
8	యుగయుగాలుగా భారతదేశంలో మహిళల స్థితి	90	జనవరి
	భూగోళశాస్త్రము		
1	శిలలు మరియు మృత్తికలు	101	జూన్
2	వాతావరణము మరియు శీతోష్ణస్థితి	113	జూలై
3	జలచక్రం	125	జూలై
4	వలసలు మరియు పట్టణీకరణం	134	ఆగష్టు
5	విపత్తులు	146	అక్టోబర్
6	పరిశ్రమలు	158	అక్టోబర్
7	ఖండముల ఆవిష్కరణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా మరియు అంటార్కిటికా	167	నవంబర్ & డిశంబర్
8	భూ పటముల అధ్యయనం	187	జనవరి

00_Index_Tel Med.indd 4 06/04/2024 15:04:28

పౌరశాస్త్రము			
1	రాష్ట్ర ప్రభుత్వం పనిచేయు విధానం	201	జూన్
2	పౌరులు మరియు పౌరసత్వం	211	జూలై
3	లౌకికత్వమును అర్థం చేసుకొనుట	217	ఆగష్టు
4	మానవ హక్కులు మరియు ఐక్యరాజ్యసమితి	225	అక్టోబర్
5	రహదారి భద్రతా నియమాలు మరియు నిబంధనలు	236	నవంబర్
6	రక్షణ మరియు విదేశాంగ విధానము	249	జనవరి
7	న్యాయశాఖ	259	ఫిబ్రవరి
అర్థశాస్త్రము			
1	ద్రవ్యము, పొదుపు మరియు పెట్టుబడులు	269	ఆగష్టు & సెప్టెంబరు
2	ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగములు	282	ఫిబ్రవరి

9SQB4

అంతర్జాల పుస్తకం

4PO6D

మూల్యాంకనం

00_Index_Tel Med.indd 5 06/04/2024 15:04:28

చరిత్ర

00_Index_Tel Med.indd 6 06/04/2024 15:04:28

అధ్యాయము - 1

ఐరోపావారి రాక



అభ్యసన లక్ష్యాలు

- ఆధునిక భారతదేశమును గురించి తెలిపే వివిధ చారిత్రక ఆధారాలను తెలుసుకోవడం.
- భారతదేశంలో పోర్చుగీసుల వ్యాపారమును గురించి అర్థం చేసుకోవడం.
- భారతదేశముపై పోర్చుగీసులు మరియు డచ్చివారి ఆధిపత్య ప్రభావం అర్థం చేసుకోవడం.
- డెన్మార్క్ దేశస్థుల వలసలను గురించి తెలుసుకోవడం.
- ఆంగ్లేయ మరియు ఫ్రెంచి తూర్పు ఇండియా కంపెనీల రాక మరియు వారి వలస స్థావరాలను గురించి గ్రహించడం.

6PUW0

పరిచయం

18 మరియు 19వ శతాబ్దాలలో పలు విదేశీ యాత్రికులు, వ్యాపారులు, మత ప్రచార సంస్థలు మరియు పౌర సేవకులు భారతదేశానికి వచ్చారు. వారు భారతదేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి తాము పొందిన పలు అనుభవాలు మరియు అనుభూతులను గ్రంథస్తం చేసిరి. ఆధునిక భారతదేశ చరిత్రను గురించి తెలుసుకొనుటకు అపరిమితమైన అంతర్జాతీయ, జాతీయ మరియు ప్రాంతీయ ఆధారాలెన్నో మనకు ఉపయోగపడుచున్నాయి.

ఆధునిక భారతదేశం – చారిత్రక ఆధారాలు

ISH4T

ఆధునిక భారతదేశం యొక్క రాజకీయ, సాంఘిక, ఆర్థిక మరియు సాంస్కృతిక అభివృద్ధిని గురించి తెలుసుకోవడానికి చారిత్రక ఆధారాలు ఎంతగానో తోడ్పడుచున్నాయి. ప్రారంభ కాలం నుండియే పోర్చుగీసు, డచ్, ఫ్రెంచ్, డేనియన్‌లు మరియు ఆంగ్లేయులు తమ అధికారిక కార్యకలాపాలను విధిగా ప్రభుత్వ పత్రాలందు నమోదు చేసి యుండిరి. ఇలాంటి ప్రభుత్వ దస్తావేజులు భారతదేశంతో విదేశీయులకు గల సంబంధాలను గురించి తెలియజేయు అమూల్యమైన ఆధారాలు. లిస్బన్, గోవా, పాండిచ్చేరి మరియు చెన్నైలో గల సాహిత్య భాండాగారాల్లో భద్రపరచబడియున్న ప్రభుత్వ దస్తావేజులు, సాహిత్య గ్రంథాలు, రచనలు వంటివి విలువైన చారిత్రక ఆధారాలుగా తోడ్పడుచున్నవి.

చారిత్రక ఆధారాలు – రకాలు

లిఖిత ఆధారాలు మరియు వస్తు ఆధారాల ద్వారా మనం చరిత్రను లిఖింపవచ్చును.

లిఖిత ఆధారాలు

ముద్రణాయంత్రమును కనుగొన్న తర్వాత అసంఖ్యాకమైన పుస్తకాలు వివిధ ప్రపంచ భాషలలో ముద్రించబడినవి. దీని వలన ప్రజలు కళలు,



ఆనందరంగం

01_U1_His_Tel Med.indd 1 06/04/2024 15:06:55

సాహిత్యం, చరిత్ర మరియు విజ్ఞానమును గురించిన విషయ పరిజ్ఞానమును సులభముగా పొందగల్గిరి. మార్కోపోలో మరియు ఇతర సమకాలిక రచనల ద్వారా ఐరోపా దేశస్థులు భారతదేశపు అపార సంపదను గురించి తెలుసుకొని భారతదేశం వైపు ఆకర్షింపబడిరి. తమిళ చారిత్రక వృత్తాంతంలో ఉండవలసిన ప్రముఖ చరిత్రకారుడు 'ఆనందరంగం'. పాండిచ్చేరిలోని ఫ్రెంచి వర్తక సంఘమునందు "దుబాసీ"గా (అనువాదకుడు) పనిచేస్తుండిన ఆనందరంగం, నాటి ఫ్రెంచి భారతదేశంలో జరిగిన సంఘటనల వివరాలను నమోదు చేసి ఉంచెను. 1736 నుండి 1760 సంవత్సరము వరకు ఫ్రెంచ్ మరియు భారతదేశానికి మధ్య గల సంబంధాలను గురించి ఈ వృత్తాంత గ్రంథం తెలియజేయుచున్నది. ఇది ఆ కాలంనాటి ఒకే ఒక అమూల్యమైన లౌకిక లిఖిత ఆధారము. సాహిత్య రచనలు, యాత్రా గ్రంథాలు, దినచర్య రచనలు, ఆత్మకథలు, కరపత్రాలు, ప్రభుత్వ దస్తావేజులు మరియు రాతప్రతులు మొదలగువన్నిటినీ "లిఖిత ఆధారాలు" అని అంటారు.

దస్తావేజుల భాండాగారాలు

చారిత్రక వ్రాతప్రతులను భద్రపరిచి ఉంచెడి స్థలమును "దస్తావేజుల భాండాగారం" అంటారు. భారతదేశ జాతీయ భాండాగారం (NAI) న్యూ ఢిల్లీలో కలదు. ఇది భారతదేశ ప్రభుత్వ పత్రాలను భద్రపరిచి ఉంచెడి ప్రధాన కార్యాలయము. ఇది గత కాల పరిపాలనను అర్థం చేసుకోవడానికి; తద్వారా వర్తమాన మరియు భవిష్యత్కాల విషయాలకు మార్గదర్శిగా తోడ్పడుచున్నది. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన ఈ భాండాగారంనందు, భారతదేశ ప్రజల సాంఘిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక శాస్త్రీయ జీవన విధానం మరియు ప్రవర్తనలను గురించి తెలియజేయు వాస్తవిక చారిత్రక ఆధారాలు ఎన్నో ఉన్నాయి.

> **మీకు తెలుసా?** జార్జ్ విలియం ఫోరెస్ట్ "భారతదేశ జాతీయ భాండాగార పితామహుడు" అను ఖ్యాతిని పొందెను.

తమిళనాడు – దస్తావేజుల భాండాగారాలు

ప్రస్తుతం తమిళనాడు దస్తావేజుల భాండాగారముగా (TNA) పేరొందిన "మదరాసు రికార్డు ఆఫీసు" చెన్నైనందు కలదు. ఇది దక్షిణ భారతదేశంలోని అతి ప్రాచీనమైన మరియు అత్యంత పెద్దదైన ప్రభుత్వ దస్తావేజుల సంరక్షణాలయముగానున్నది. తమిళనాడు దస్తావేజుల భాండాగారాల్లో నిల్వయున్న పత్రాలన్నియూ ఆంగ్ల భాషలోనే వ్రాయబడి ఉన్నాయి. డచ్, డానిష్, పర్షియన్ మరియు మరాఠీ పాలకుల పరిపాలనకు చెందిన అధికారిక పత్రాలన్నియూ ఆంగ్ల భాషలోనే ఉన్నాయి. కొన్ని మాత్రమే ఫ్రెంచి, పోర్చుగీసు, తమిళం మరియు ఉర్దూ భాషలలో వ్రాయబడి ఉన్నాయి.



తమిళనాడు దస్తావేజుల భాండాగారం

1657 నుండి 1845 వరకు కొచ్చిన్ మరియు కోరమాండల్ తీర ప్రాంతాలతో డచ్చివారు ఏర్పరచుకొన్న సంబంధాలను గురించి తెలియజేయు 1642 సంపుటాలు కలిగిన డచ్ అధికారిక పత్రాలు తమిళనాడు దస్తావేజుల భాండాగారంనందు కలదు. 1777 నుండి 1845 సం॥ వరకు డేనియన్ అధికారిక పత్రాలు కూడా ఇక్కడ ఉన్నాయి. 'డాడ్వెల్' ప్రయత్నంతో, 1917 సం॥ ముద్రింపబడిన 'మదరాసు క్యాలెండరు" తొలి ప్రతి కూడా ఇక్కడ ఉన్నది. చారిత్రక పరిశోధనలో డాడ్వెల్‌కు గల ఆసక్తికి ఇది ఒక మంచి ఉదాహరణ. ఇతడు తమిళనాడు భాండాగార చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికాడు.

వస్తు ఆధారాలు (Material Sources)

ఆధునిక భారతదేశ చరిత్రకు పలు చిత్రలేఖనాలు మరియు విగ్రహాలు ఆధారాలుగా నిలిచి ఉన్నాయి. ఇవి జాతీయ నాయకుల విజయాలను, చారిత్రక

01_U1_His_Tel Med.indd 2 06/04/2024 15:06:55

ప్రముఖులను గురించిన సమాచారాన్ని మనకు అందించుచున్నవి. కొచ్చిన్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ చర్చి, పాండిచ్చేరిలోని సెయింట్ లూయిస్‌కోట, మదరాసులోని సెయింట్ జార్జికోట, కడలూరులోని సెయింట్ డేవిడ్ కోట, న్యూఢిల్లీలోని ఇండియా గేట్, పార్లమెంటు భవనం, రాష్ట్రపతి భవనం మొదలగు చారిత్రక విలువ కలిగిన పలు వస్తువులు, ఉపకరణాలు సేకరించి వస్తు సంగ్రహాలయాలందు భద్రపరచబడియున్నది. వస్తు సంగ్రహాలయాలు మన సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ అభివృద్ధికి నిలయాలుగా ఉన్నాయి. 1949 సం॥ ఢిల్లీలో నిర్మింపబడిన జాతీయ వస్తు సంగ్రహాలయం (National Museum) భారతదేశంలోనే అతి పెద్దదైన వస్తుసంగ్రహాలయంగా గుర్తింపు పొందినది.



సెయింట్ డేవిడ్ కోట, కడలూరు.

పరిపాలనా చరిత్రను తెలుసుకొనుటకు నాణెములు చక్కటి ఆధారాలు. ఆధునిక భారతదేశంలో 1862 వ సం॥ మొట్టమొదటగా ఆంగ్లేయుల కాలంలో నాణెములు ప్రవేశపెట్టబడెను. విక్టోరియా మహారాణి అనంతరం పరిపాలనకు వచ్చిన ఏడవ ఎడ్వర్డు తన ప్రతిమ కలిగిన నాణెములు విడుదల చేసెను. భారత ప్రభుత్వము 1935వ సం॥ 'రిజర్వు బ్యాంకు' ఏర్పాటు చేసి, అధికారికంగా భారతదేశ కరెన్సీని ముద్రించుచున్నది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా 1938వ సం॥ ఆరవ జార్జ్ చక్రవర్తి ప్రతిమ కలిగిన మొట్టమొదటి 5 రూపాయల నోటును ముద్రించెను.



1690 సం॥ ఆంగ్లేయులు కడలూరు నందు సెయింట్ డేవిడ్ కోటను నిర్మించిరి.

ఐరోపా వారి రాక



క్రీ.శ (సా.శ.) 1453వ సం॥ తురుష్కులు కాన్‌స్టాంటినోపుల్‌ను ఆక్రమించిన అనంతరం భారతదేశానికి ఐరోపాకు మధ్య గల భూమార్గము మూసివేయబడెను. దీనివలన తురుష్కులు ఉత్తర ఆఫ్రికా మరియు బాల్కన్ ద్వీపకల్పంలో చొరబడిరి. ఈ చర్య ఐరోపావారికి తూర్పుదేశాలకు సముద్రమార్గమును కనుగొనుటకు దోహదపడెను.

దృశ్య – శ్రవణ సాధనం (Audio-visual) అనగా స్లైడు–టేప్ వంటి ప్రక్షేపకాల ద్వారా ఒక విషయ దృశ్యాన్ని శబ్దసహితంగా ప్రదర్శించుట. ప్రస్తుతం వెబ్‌స్ట్రీమింగ్, వీడియో కాన్ఫరెన్స్ మరియు ప్రత్యక్ష ప్రసారాలు వంటి దృశ్యశ్రవణ సాధనాలు అందుబాటులో ఉన్నాయి. దూరదర్శిని, చలనచిత్రాలు, అంతర్జాలం వంటి మాధ్యమాలను "దృశ్య–శ్రవణ మాధ్యమాలు ('Audio-visual media') అంటారు.

పోర్చుగల్

ఐరోపా దేశాలన్నింటిలోనూ పోర్చుగల్ మాత్రమే భారతదేశానికి సముద్రమార్గాన్ని కనుగొనుటకు ఎక్కువ ఆసక్తిని కనబరిచెను. పోర్చుగల్ యువరాజు 'హెన్రీ' సహజంగానే 'నావికుడు హెన్రీ' (Navigator) అని ప్రసిద్ధి పొందెను. ఇతడు ఇంతవరకు తెలియని ప్రపంచ రాజ్యాలను కనుగొనుటకు, సముద్రంపై సాహసయాత్రలు చేపట్టుటకు తన దేశ ప్రజలను ప్రోత్సహించెను. తత్ఫలితంగా పోర్చుగీసు నావికుడైన 'బార్తొలోమియా డియాస్" సముద్ర మార్గం ద్వారా 1487వ సంవత్సరం దక్షిణాఫ్రికా దేశపు దక్షిణ అగ్రము చేరెను. అచ్చటి రాజైన రెండవ జాన్, డియాస్‌ను సాదరంగా ఆహ్వానించెను.

వాస్కోడగామా

వాస్కోడగామా తొలుత దక్షిణాఫ్రికా యొక్క దక్షిణాగ్రమును చేరి; పిదప మొజాంబిక్ వైపు

01_U1_His_Tel Med.indd 3 06/04/2024 15:06:55



పయనమయ్యెను. అక్కడ నుండి ఒక భారతీయ నావికుని సహకారంతో క్రీ.శ. (సా.శ.)1498వ సం॥ భారతదేశంలోని కాలికట్‌కు చేరెను. అతడిని కాలికట్ రాజైన జమోరిన్ సాదరంగా ఆహ్వానించెను.


వాస్కోడగామా

వాస్కోడగామా కనుగొనిన సముద్రమార్గం గుండా క్రీ.శ. 1500వ సం॥ రెండవ పోర్చుగీసు నావికుడైన "పెడ్రో అల్వారిస్ కాబ్రల్" కొన్ని వందల మంది సైనికులతో 13 ఓడల ద్వారా కాలికట్ చేరుకొనెను. తత్ఫలితంగా పోర్చుగీసువారికి, కాలికట్ రాజైన జమోరిన్‌కు మధ్య ఘర్షణలు జరిగెను.

వాస్కోడగామా 1501వ సం॥ 20 ఓడలతో రెండవసారి భారతదేశానికి వచ్చెను. 'కన్ననూరు' వద్ద ఒక వ్యాపార కేంద్రమును ప్రారంభించెను. దీని తర్వాత పోర్చుగీసువారు కాలికట్ మరియు కొచ్చిన్‌లందు వ్యాపార స్థావరాలను నెలకొల్పిరి. కాలికట్ రాజైన జమోరిన్ కొచ్చిన్‌నందలి పోర్చుగీసు స్థావరాలను ముట్టడించెను. చివరకు ఓటమి పొందెను. పోర్చుగీసు తూర్పు ఇండియా కంపెనీ యొక్క మొదటి వ్యాపార రాజధాని కొచ్చిన్. 1524వ సం॥ మూడవసారి భారతదేశానికి వచ్చిన వాస్కోడగామా అనారోగ్యం కారణంగా 1524, డిసెంబరు నెలలో కొచ్చిన్‌నందు మరణించెను.

ఫ్రాన్సిస్కో – డి – అల్మెడా (1505 – 1509)

భారతదేశంలోని పోర్చుగీసు స్థావరాలకు మొట్టమొదటి గవర్నరుగా ఫ్రాన్సిస్కో – డి – అల్మెడా 1505వ సం॥ నియమితుడయ్యెను. భారతదేశంలో పోర్చుగీసు సంపత్తిని పెంపొందింపజేయుట అతని ప్రధాన లక్ష్యము. ఈ సిద్ధాంతానికి "నీలి నీటి సిద్ధాంతము (బ్లూవాటర్ పాలసీ)" అని పేరు.

హిందూ మహాసముద్రంలో అరబ్బుల ఏకచ్ఛత్రాధిపత్యాన్ని అంతం చేయాలని తలచిన పోర్చుగీసువారి చర్యలు టర్కీ మరియు ఈజిప్టు దేశాల వ్యాపారాలకు శరాఘాతమయ్యెను. బీజాపూరు మరియు గుజరాతు సుల్తానులు పోర్చుగీసు వారిని వ్యతిరేకించి, టర్కీ మరియు ఈజిప్టు వారిని ఆదరించిరి. దీని వలన పోర్చుగీసువారు నౌకాశ్రయాలపై పట్టు సాధించలేకపోయిరి. చౌల్ (Chaul) వద్ద జరిగిన నౌకాయుద్ధంలో సంఘటిత ముస్లిం సైన్యాలు పోర్చుగీసువారిని ఓడించాయి. ఈ యుద్ధంలో అల్మెడా కుమారుడు మరణించెను. తర్వాత

01_U1_His_Tel Med.indd 4 06/04/2024 15:06:56



డయ్యూలో జరిగిన నౌకాయుద్ధంలో సంఘటిత ముస్లిం సైన్యాలను ఆల్మెడా ఓడించెను. 1509వ సం॥ పోర్చుగీసువారు ఆసియా నౌకాశ్రయాలపై పట్టు సాధించిరి.

అల్ఫాన్సో – డి – అల్బుకర్క్ (1509 – 1515)

భారతదేశంలో పోర్చుగీసువారి ఆధిపత్యమును వాస్తవికంగా స్థాపించినది అల్ఫాన్సో – డి – అల్బుకర్క్. ఇతడు 1510 నవంబరులో బీజాపూరు సుల్తాను నుండి గోవాను చేజిక్కించుకొనెను. 1515వ సం॥ పర్షియన్ అఖాతంనందలి ఆర్మజ్‌పై పోర్చుగీసుల అధికారాన్ని స్థాపించెను. పోర్చుగీసువారు భారతీయ స్త్రీలను వివాహమాడుటను ఇతడు ప్రోత్సహించెను. విజయనగర సామ్రాజ్యముతో సత్సంబంధాలను కొనసాగించెను.

నినో – డి – కున్హా (1529 – 1538)

పోర్చుగీసు గవర్నరైన నినో – డి – కున్హా 1530వ సం॥ రాజధానిని కొచ్చిన్ నుండి గోవాకు మార్చెను. 1534వ సం॥ గుజరాత్ సుల్తాను బహదూర్‌షా

01_U1_His_Tel Med.indd 5 06/04/2024 15:06:57

నుండి 'బస్సీన్' ప్రాంతాన్ని పొందెను. 1537వ సం॥ పోర్చుగీసువారు డయ్యూను ఆక్రమించిరి. స్థానిక గుజరాత్ సంస్థానాధీశుల నుండి డామన్‌ను, 1548వ సం॥ "సాల్సెట్టీ (Salsette) ను వశపరచుకొనిరి.

16వ శతాబ్దంలో పోర్చుగీసువారు పశ్చిమతీరంలోని గోవా, డయ్యూ, డామన్, సాల్సెట్టీ, బస్సీన్, చౌల్ మరియు బొంబాయి ప్రాంతాలను, బెంగాల్ తీరంలోని హుగ్లీ ప్రాంతాన్ని, మద్రాసు తీరంలోని శాంతోమ్‌ను వశపరచుకొని స్వేచ్ఛగా వర్తక వ్యాపారాలను నిర్వహించిరి. భారతదేశంలో 'పొగాకు' పైరు చేయుటను పోర్చుగీసువారు ప్రారంభించిరి. పోర్చుగీసువారి ఆధిపత్య ప్రాబల్యం వలన భారతదేశ తూర్పు మరియు పశ్చిమ తీర ప్రాంతాలందు కేథలిక్ మతం వ్యాప్తి చెందెను. 1556 సం॥ గోవానందు పోర్చుగీసువారు ఒక ముద్రణాలయమును ప్రారంభించిరి. భారతీయ ఔషధ మొక్కలను గురించిన శాస్త్రీయ పరిశోధన పత్రాలు గోవానందు 1563వ సం॥ ముద్రింపబడెను. 17వ శతాబ్దంలో డచ్‌వారి ప్రాబల్యం వలన క్షీణించిన పోర్చుగీసు ఆధిపత్యం, అధికారం 1739 సం॥ నాటికి గోవా, డయ్యూ మరియు డామన్ ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యెను.

డచ్చివారు

పోర్చుగీసుల తర్వాత డచ్చివారు భారతదేశానికి వచ్చిరి. 1602వ సం॥ నెదర్లాండ్స్ ఐక్య తూర్పు ఇండియా వర్తక సంఘము ప్రారంభింపబడినది. వీరు తూర్పు భారతదేశంలో వ్యాపారాలను చేయు అధికారాన్ని ప్రభుత్వం నుండి పొందిరి. డచ్చివారు భారతదేశంలోనికి ప్రవేశించిన పిదప 1605వ సం॥ ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం వద్ద మొట్టమొదటి కర్మాగారమును స్థాపించిరి. 1605వ సం॥ డచ్చివారు పోర్చుగీసువారి నుండి అంబాయినాను ఆక్రమించుకొని తద్వారా ఇండోనేషియా దీవులందు (Spice Islands) తమ ఆధిపత్యమును సుస్థిరం గావించిరి. పోర్చుగీసువారి నుండి నాగపట్టణమును స్వాధీనం చేసుకొని దక్షిణ భారతదేశంలో బలపడిరి. ప్రారంభంలో డచ్చివారి రాజధాని పళవేర్కాడు (పులికాట్). 1960వ సం॥ రాజధానిని పళవేర్కాడు నుండి నాగపట్టణమునకు మార్చిరి.

డచ్చివారు భారతదేశం నుండి పట్టు, ప్రత్తి, నీలిమందు, వరి మరియు నల్లమందు వంటి వస్తువులను ఎగుమతి చేసిరి. నల్ల మిరియాలు మరియు సుగంధద్రవ్యాల వ్యాపారంలో డచ్చివారు గుత్తాధిపత్యమును సాధించిరి. వీరు భారతదేశములోని పులికాట్, సూరత్, చిన్సురా, కాశిం బజార్, పాట్నా, నాగపట్టణం, బాలాసోర్ మరియు కొచ్చిన్‌లందు ముఖ్యమైన కర్మాగారాలను స్థాపించిరి.

ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ 17వ శతాబ్దమంతా డచ్చివారికి మరియు పోర్చుగీసువారికి పోటీగా నిలిచియుండెను. 1623వ సం॥ డచ్చివారు అంబాయినా అను ప్రాంతములో 10 మంది ఆంగ్ల వ్యాపారులను, 9మంది జపాను వ్యాపారులను చీకటిగదిలో బంధించి, నిర్దాక్షిణ్యంగా చంపివేసిరి. అంబాయినా హత్యోదంతముగా పిలువబడిన ఈ సంఘటన, డచ్చివారికి మరియు ఆంగ్లేయులకు మధ్య మరింత వైరాన్ని ప్రజ్వలింపజేసెను. తత్ఫలితంగా 1759వ సం॥ జరిగిన బెడెరా యుద్ధమునందు (Battle of Bedera) ఆంగ్లేయులు డచ్చివారిని ఓడించిరి. తదనంతరం డచ్చివారు ఆంగ్లేయుల వద్ద తమ స్థావరాలను ఒక్కొక్కటిగా కోల్పోయిరి. 1795 చివరినాటికి డచ్చివారి స్థావరాలన్నియూ పూర్తిగా ఆంగ్లేయుల వశమయ్యెను.

తమిళనాడులో డచ్చివారు



గెల్డ్రియా కోట (పులికాట్)

01_U1_His_Tel Med.indd 6 06/04/2024 15:06:57

1502 నుండి పులికాట్ (పళవేర్కాడు)పై ఆధిపత్యం పొందియుండిన పోర్చుగీసువారిపై డచ్చివారు క్రమంగా ఆధిపత్యాన్ని ప్రదర్శించిరి. డచ్చివారు 1613వ సం॥ పులికాట్‌నందు గెల్డ్రియా కోటను నిర్మించిరి. ఇది డచ్చివారి అధికార కేంద్రంగా కొంతకాలంపాటు కొనసాగెను.

డచ్చివారు 1610వ సం॥ పులికాట్‌నందు తమ స్థావరాన్ని ఏర్పరచుకొనిరి. పులికాట్ నుండి పశ్చిమదేశాలకు వజ్రాలు విస్తారంగా ఎగుమతి చేయబడెను. డచ్చివారు నాగపట్టణం, పున్నకాయల్, పోర్టోనోవా, కడలూరు మరియు దేవానాం పట్నములందు కూడా తమ స్థావరాలను ఏర్పరచుకొనిరి.

ఆంగ్లేయులు

ఇంగ్లాండు మహారాణి ఎలిజబెత్ 1600 డిశెంబరు 31న లండన్‌కు చెందిన కంపెనీ వ్యాపారులు మరియు గవర్నరు విజ్ఞప్తి మేరకు తూర్పు ఇండియా దేశాలతో వర్తకం చేయుటకు రాజశాసనమును (Charter) జారీచేసెను. ఆంగ్ల వర్తక కంపెనీని ఒక గవర్నరు మరియు 24 మంది డెరక్టర్లు నిర్వహించుచుండిరి. 1608వ సం॥ కెప్టెన్ హాకిన్స్ అను ఆంగ్ల వర్తకుడు జహంగీరు ఆస్థానమును సందర్శించి, కంపెనీ వ్యాపారానికై సూరత్‌నందు వ్యాపార కేంద్రమును నెలకొల్పుటకు అనుమతిపొందెను. అయితే, పోర్చుగీసువారి ఒత్తిడి వలన, జహంగీరు ఆంగ్లేయులకు వ్యాపార అనుమతిని రద్దుపరచెను.

1612వ సం॥ సూరత్ వద్ద జరిగిన నౌకాయుద్ధంలో ఆంగ్లేయ కెప్టెన్ థామస్ బెస్ట్ పోర్చుగీసువారిని చిత్తుగా ఓడించెను. తత్ఫలితంగా 1613వ సం॥ మొఘల్ చక్రవర్తి జహంగీరు సూరత్‌లో కర్మాగారం నిర్మించుటకు ఆంగ్లేయులకు అనుమతి ఇచ్చెను. తర్వాతి కాలంలో ఆంగ్లేయుల పశ్చిమ భారతదేశ రాజధానిగా సూరత్ అవతరించెను. 1614వ సం॥ ఆంగ్లేయ కెప్టెన్ నికోలస్ డవుంటన్ మరోసారి పోర్చుగీసువారిని ఓడించెను. దీని వలన మొఘలాయి ఆస్థానంలో ఆంగ్లేయుల పరపతి పెరిగినది. 1615వ సం॥ ఇంగ్లాండు రాజైన ఒకటవ జేమ్స్, జహంగీరు ఆస్థానమునకు 'సర్ థామస్ రో'ను పంపించెను. ఇతడు ఆగ్రాలో మూడు సంవత్సరాలు నివసించి, మొఘలాయి చక్రవర్తితో ఒక వర్తక ఒప్పందమును చేసుకొనెను. సర్‌థామస్‌రో ఇంగ్లాండుకు తిరిగి వెళ్ళు సమయానికి భారతదేశమునందలి సూరత్, ఆగ్రా, అహ్మదాబాద్ మరియు బ్రోచ్ నగరాలు ఆంగ్లేయుల వ్యాపారకేంద్రములుగా ఉండెను.

ఆంగ్లేయులు 1611వ సం॥ బంగాళాఖాత తీరంలోని మచిలీపట్నమునందు తమ మొదటి కర్మాగారమును స్థాపించిరి. గొల్కొండ రాజ్యంలోని ఒక ప్రముఖ రేవుపట్టణమే మచిలీపట్నం. 1639 సం॥ ఫ్రాన్సిస్‌డే అను ఆంగ్లవర్తకుడు చంద్రగిరి రాజైన చెన్నప్ప నాయకర్ నుండి మదరాసును కౌలుకు తీసుకొనెను. అనంతరం, ఆంగ్లేయులు మదరాసులో "సెయింట్ జార్జ్ కోట"ను నిర్మించి తమ వ్యాపార కేంద్రముగా చేసుకొనిరి. ఈ కోట ఆంగ్లేయులచే నిర్మించబడిన తొలి కోటగా ప్రసిద్ధిచెంది, వారి తూర్పు భారతదేశ ప్రాంతాలకు రాజధానిగా కొనసాగెను.

ఇంగ్లాండు రాజైన రెండవ చార్లెస్, పోర్చుగీసు యువరాణి 'కేథరిన్'ను వివాహం చేసుకోవడం వలన, 'బొంబాయి దీవి'ని వరకట్నంగా పొందెను. 1668వ సం॥ ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ, రెండవ చార్లెస్ నుండి బొంబాయి దీవిని సంవత్సరానికి 10 పౌండ్లు వంతున కౌలుకు తీసుకొనెను.

1690వ సం॥ జాబ్ చార్నాక్ అను ఆంగ్లేయుడు సుతనుతి వద్ద ఒక కర్మాగారమును స్థాపించెను. 1698వ సం॥ సుతనుతి, కాలికట్ మరియు గోవిందపూర్ అనే మూడు గ్రామాల జమీందారీ హక్కులను ఆంగ్లేయులు పొందిరి. తర్వాత కాలంలో ఈ మూడు గ్రామాలు ఒక్కటిగా కలిసి కలకత్తాగా రూపొందెను. 1696వ సం॥ సుతనుతి వద్ద ఒక బలమైన కోటను నిర్మించిరి. తర్వాత అది వ్యాపారకేంద్రంగా ఏర్పడినది. 1700వ సం॥ దానికి 'విలియం కోట'గా నామకరణం చేసిరి.

01_U1_His_Tel Med.indd 7 06/04/2024 15:06:57

1757వ సం॥ జరిగిన ప్లాసీ యుద్ధము, 1764వ సం॥ జరిగిన బక్సార్ యుద్ధము అనంతరం ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ ఒక బలమైన రాజకీయ శక్తిగా అవతరించెను. 1858 వరకు ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ నేతృత్వంలో ఉండిన భారతదేశము, 1858 తర్వాత బ్రిటీషు చక్రవర్తుల ప్రత్యక్ష పరిపాలనలోకి వచ్చినది.

డేనిష్

1616, మార్చి 17న డెన్మార్క్ రాజైన నాల్గవ క్రిస్టియన్ ఒక రాజశాసనమును ప్రకటించి, తద్వారా డేనిష్ తూర్పు ఇండియా కంపెనీ స్థాపింపబడెను. డేనిష్ వ్యాపారులు 1620వ సం॥ తమిళనాడులోని (ట్రాంక్యుబార్) తరంగంబాడి వద్ద; 1676వ సం॥ బెంగాలులోని సెరంపూర్ వద్ద తమ స్థావరాలను ఏర్పరచుకొనిరి. వీరు భారతదేశంలో సుస్థిరత సాధించుటలో విఫలమైరి. తత్ఫలితంగా 1845వ సం॥ డేనిష్ స్థావరాలన్నియూ ఆంగ్లేయులకు విక్రయింపబడెను.

మీకు తెలుసా?

డేనిష్ వర్తకులు తరంగంబాడిని (ట్రాంక్యుబార్) "డేనిష్‌బోర్గ్" అని పిలిచిరి. డెన్మార్కు రాజు "జీగన్ బాల్గ్" అనునతనిని భారతదేశానికి పంపించెను. జీనగ్‌బాల్గ్ తరంగంబాడినందు ఒక ముద్రణాలయమును స్థాపించెను.



తరంగంబాడి డేనిష్ కోట

ఫ్రెంచివారు

1664వ సం॥ ఫ్రెంచి చక్రవర్తి 14వ లూయీ మంత్రివర్గ సభ్యుడు 'కాల్బర్ట్' ఫ్రెంచి తూర్పు ఇండియా కంపెనీని స్థాపించెను. 1667వ సం॥ ఫ్రాంకోయిస్ కారన్ నేతృత్వంలో ఒక ఫ్రెంచి బృందము భారతదేశానికి వచ్చెను. వ్యాపారానికై భారతదేశానికి వచ్చిన చివరి ఐరోపాదేశము ఫ్రాన్సు. ఫ్రాంకోయిస్ కారన్ భారతదేశమునందలి సూరత్‌నందు మొదటి ఫ్రెంచి కర్మాగారమును ఏర్పరచెను. 1669వ సం॥ సుల్తాను వద్ద నుండి అనుమతిని పొందిన "మార్కారా" అను ఫ్రెంచి వర్తకుడు, గోల్కొండ వద్ద రెండవ ఫ్రెంచి కర్మాగారమును స్థాపించెను.



కాల్బర్ట్

బీజాపూరు సుల్తాను షేర్‌ఖాన్‌లోడి నుండి అనుమతి పొందిన తర్వాత మార్టిన్ పాండిచ్చేరిలో 1673వ సం॥ ఫ్రెంచి స్థావరమును ఏర్పరచెను. పాండిచ్చేరి భారతదేశంలో ఫ్రెంచివారి ముఖ్యమైన మరియు సంపదతో నిండిన స్థావరముగా విరాజిల్లినది. ఫ్రాంకోయిన్ మార్టిన్ పాండిచ్చేరిలో సెయింట్ లూయిస్ కోటను నిర్మించెను. 1673వ సం॥ మొఘలు సుబేదారైన బెంగాలు గవర్నరు సయిస్తఖాన్ నుండి కలకత్తా దగ్గల్లోని చంద్రనాగూరునందు ఒక పట్టణమును నిర్మించుటకు ఫ్రెంచివారు అనుమతిని పొందిరి.

ఫ్రెంచి తూర్పు ఇండియా కంపెనీ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా మాహే, కారైక్కాల్, బాలాసోర్ మరియు కాశింబజార్ మొదలగు తీర ప్రాంతాల్లో పలు కర్మాగారాలను స్థాపించెను. ఇవి ఫ్రెంచి తూర్పు ఇండియా కంపెనీ యొక్క ప్రఖ్యాత వర్తక కేంద్రాలుగా రూపొందాయి.

1742వ సం॥ ఫ్రెంచి తూర్పు ఇండియా కంపెనీకి "జోసఫ్ ఫ్రాంకోయిస్ డూప్లే" గవర్నరుగా నియమింపబడిన తర్వాత, భారతదేశంలో

01_U1_His_Tel Med.indd 8 06/04/2024 15:06:57

ఫ్రెంచివారి అధికార ప్రాబల్యము మరింత పెరిగెను. అతని తర్వాత 'డుమస్' పాండిచ్చేరి గవర్నరుగా నియమింపబడెను.

స్వీడిష్

మీకు తెలుసా?

దూర ప్రాచ్యదేశాలతో వర్తకం చేయాలనెడి ఉద్దేశ్యంతో, 1731వ సం॥ స్వీడన్‌లోని గోథన్‌బర్గ్‌నందు స్వీడిష్ తూర్పు ఇండియా కంపెనీ స్థాపించబడెను. డచ్ తూర్పు ఇండియా కంపెనీ మరియు ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ వ్యాపార విజయాలు స్వీడిష్ తూర్పు ఇండియా కంపెనీ స్థాపనకు స్ఫూర్తిగా నిలిచాయి.

ముగింపు

పోర్చుగీసువారు వ్యాపారరీత్యా డచ్ మరియు ఆంగ్లేయ వర్తకుల ప్రాబల్యం వలన క్షీణించిరి. వ్యాపారం మరియు రాజకీయాలలో ఫ్రెంచివారు ఆంగ్లేయులతో తలపడవలసి వచ్చెను. ఫ్రెంచి వారు తమ వ్యాపారాలను నిర్లక్ష్యం చేసి, భారతదేశం మరియు ఇతర ఐరోపా దేశాలతో యుద్ధాలను చేసిరి. ఫలితంగా ఫ్రెంచి మరియు ఆంగ్లేయుల మధ్య జరిగిన "మూడు కర్ణాటక యుద్ధాలు" ఫ్రెంచివారి బలాన్ని నీరుగార్చి, ఆంగ్లేయుల ప్రాంతీయ విస్తరణకు దోహదపడెను. పోర్చుగీసు, డచ్చి, డేనిష్ మరియు ఫ్రెంచి వర్తక కంపెనీలపై ఆంగ్లేయులు ఆధిక్యతను ప్రదర్శించడానికి వారి వ్యాపారపోటీతత్వం, వ్యాపార స్ఫూర్తి, ప్రభుత్వ ఆదరణ, గొప్ప నౌకాబలం, జాతీయతావాదం మరియు ఐరోపాలో అధికార పురోగమనం వంటి అంశాలు దోహదపడెను.

సారాంశము

- తమిళ చారిత్రక పుటలందు ఉండవలసిన ముఖ్యమైన వ్యక్తిపేరు 'ఆనందరంగం'.
- తమిళనాడు దస్తావేజుల భాండాగారం అని పిలువబడుతున్న తమిళనాడు ప్రభుత్వ పత్రాల కార్యాలయము చెన్నైలో కలదు.
- పోర్చుగల్ యువరాజు హెన్రీ, "నావికుడు హెన్రీ" అని పిలువబడెను.
- ఫ్రాన్సిస్ – డి – ఆల్మెడా 'నీలి నీటి సిద్ధాంతము'ను అనుసరించెను.
- 1613 సం॥, సూరత్‌నందు ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ వర్తక కేంద్రమును ఏర్పాటుచేయుటకై మొఘలాయి చక్రవర్తి 'జహంగీరు' నుండి అనుమతిని పొందెను.
- 1664వ సం॥ కాల్బర్ట్, ఫ్రెంచి తూర్పు ఇండియా కంపెనీని స్థాపించెను.
- పాండిచ్చేరి భారతదేశంలోని ఫ్రెంచి స్థావరాలకు ముఖ్యమైన కేంద్రముగా ఉండెను.

పదకోశం

Missionaries	religious missions	మత ప్రచార సంస్థలు
Pamphlets	a small booklet	కరపత్రాలు
Archives	the place where historical documents and records are kept	దస్తావేజుల భాండాగారం
Manuscripts	handwritten books or documents	రాతప్రతులు
Repository	a person or thing regarded as a store of information	పదిలపరచు స్థలము
Voyage	a long journey especially by ship	సముద్రయానం
Monopoly	exclusive control or possession of something	గుత్తాధిపత్యం; ఏకాధిపత్యం
Navigator	in earlier times, a person who explored by ship	నావికుడు

01_U1_His_Tel Med.indd 9 06/04/2024 15:06:57

మూల్యాంకనం

24LXA

I. సరియైన సమాధానము గుర్తించుము.

1. భారతదేశంలో పోర్చుగీసుల అధికారమునకు పునాదులు వేసినవారు
   అ) వాస్కోడగామా
   ఆ) బర్తొలోమియా డియాజ్
   ఇ) అల్ఫాన్సో – డి – అల్బుకర్క్
   ఈ) ఆల్మెడా

2. భారతదేశానికి సముద్రమార్గమును కనుగొనిన ఐరోపా దేశము _____
   అ) డచ్ ఆ) పోర్చుగల్
   ఇ) ఫ్రాన్సు ఈ) బ్రిటన్

3. 1453వ సం॥ కాన్‌స్టాంటినోపిల్‌ను ఆక్రమించుకొన్నవారు _____
   అ) ఫ్రాన్సు ఆ) తురుష్కులు
   ఇ) డచ్ ఈ) ఆంగ్లేయులు

4. సర్‌విలియం హాకిన్స్ _____ దేశమునకు చెందినవాడు.
   అ) పోర్చుగల్ ఆ) స్పెయిన్
   ఇ) ఇంగ్లాండు ఈ) ఫ్రాన్సు

5. ఆంగ్లేయులు భారతదేశంలో నిర్మించిన తొలి కోట _____
   అ) విలియం కోట
   ఆ) సెయింట్ జార్జ్ కోట
   ఇ) ఆగ్రా కోట
   ఈ) సెయింట్ డేవిడ్ కోట

6. వ్యాపార నిమిత్తం భారతదేశానికి చివరగా వచ్చిన ఐరోపా వారు _____
   అ) ఆంగ్లేయులు ఆ) ఫ్రెంచివారు
   ఇ) డేనిష్‌వారు ఈ) పోర్చుగీసులు

7. తమిళనాడు తీరంలోని తరంగంబాడి _____ వర్తకకేంద్రముగా ఉండినది.
   అ) పోర్చుగీసు ఆ) ఆంగ్లేయుల
   ఇ) ఫ్రెంచి ఈ) డేనిష్‌వారి

II. ఖాళీలను పూరింపుము

1. భారతదేశ జాతీయ దస్తావేజుల భాండాగారం ఉన్న స్థలము _____
2. పోర్చుగీసు నావికుడైన బర్తొలోమియా డియాజ్‌ను ఆదరించిన రాజు _____
3. 1556 సం॥ భారతదేశమునందలి గోవాలో ముద్రణాలయమును స్థాపించినవారు _____
4. భారతదేశంలో వ్యాపారం చేయడానికి ఆంగ్లేయులను అనుమతించిన మొఘలు చక్రవర్తి _____
5. ఫ్రెంచి తూర్పు ఇండియా కంపెనీని స్థాపించినవారు _____
6. డేనిష్ తూర్పు ఇండియా కంపెనీ ఏర్పాటుకై రాజశాసనము జారీ చేసిన డెన్మార్క్ రాజు _____

III. జతపరచుము

1.	డచ్చి	1664
2.	బ్రిటిష్	1602
3.	డేనిష్	1600
4.	ఫ్రెంచి	1616

IV. తప్పు, ఒప్పులను గుర్తించుము.

1. ఆత్మకథ ఒక లిఖిత ఆధారము.
2. నాణెములు ఒక వస్తు ఆధారము.
3. 'ఆనందరంగం' ఆంగ్లేయుల వద్ద దుబాసీగా (అనువాదకుడు) పని చేసెను.
4. చారిత్రక లిఖిత ఆధారాలను భద్రపరచు స్థలమును 'దస్తావేజుల భాండాగారం' అంటారు.

V. 1. సరియైన జవాబును ఎన్నుకొనుము.

i) పోర్చుగీసువారి ప్రధాన కేంద్రాన్ని కొచ్చిన్ నుండి గోవాకు గవర్నరు 'నినో – డి – కున్హా' మార్చుచేసెను.

ii) భారతదేశం నుండి నిష్క్రమించిన చివరి విదేశీయులు పోర్చుగీసువారు.

iii) డచ్చివారు సూరత్‌నందు తమ మొదటి కర్మాగారమును స్థాపించిరి.

01_U1_His_Tel Med.indd 10 06/04/2024 15:06:57

iv) ఇంగ్లాండు రాజైన ఒకటవ జేమ్స్ 'సర్ థామస్ రో'ను జహంగీరు ఆస్థానానికి పంపెను.

అ) i మరియు ii సరి.

ఆ) ii మరియు iv సరి.

ఇ) iii సరి.

ఈ) i, ii మరియు iv సరి.

2. సరికాని జతను ఎంపిక చేయుము.

1. ఫ్రాన్సిస్‌డే – డెన్మార్కు
2. పెడ్రోకాబ్రల్ – పోర్చుగల్
3. కెప్టెన్ హాకిన్స్ – బ్రిటన్
4. కాల్బర్ట్ – ఫ్రాన్సు

VI. ఒకటి లేదా రెండు వాక్యాలలో జవాబులిమ్ము

1. దస్తావేజుల భాండాగారం గురించి వ్రాయుము.
2. నాణెముల యొక్క ప్రాముఖ్యత ఏమి?
3. హెన్రీ యువరాజు 'నావికుడు హెన్రీ' అని ఎందుకు పిలువబడెను?
4. భారతదేశంలో డచ్చివారు కర్మాగారాలను ఏర్పరచిన ప్రాంతాలను పేర్కొనుము.
5. భారతదేశములోని ఆంగ్లేయుల వర్తక కేంద్రాలను తెల్పుము.

VII. వివరంగా జవాబులిమ్ము.

1. ఆధునిక భారతదేశ ఆధారాలను గురించి వ్రాయుము.
2. పోర్చుగీసువారు భారతదేశంలో తమ స్థావరాలను ఎట్లు ఏర్పరచుకొనిరి?
3. ఆంగ్లేయులు భారతదేశమునందు వ్యాపారకేంద్రాలను ఎట్లు ఏర్పరచుకొనిరో వివరింపుము.

VIII. దేశపటముల నైపుణ్యము

1. భారతదేశ పటమునందు ఐరోపావారి వ్యాపార కేంద్రాలను గుర్తించుము.

   1. కాలికట్ 2. కొచ్చిన్ 3. మదరాసు
   4. పాండిచ్చేరి 5. సూరత్ 6. చిన్సురా
   7. పులికాట్ 8. కలకత్తా

IX. అత్యున్నత ఆలోచన ప్రశ్న

1. కాన్‌స్టాంటినోపిల్ ఆక్రమణ ఐరోపాదేశాలపై ఎటువంటి ప్రభావమును కలుగజేసెను.

X. విద్యార్థుల కార్యకలాపము

1. ఆధునిక భారతదేశమును గురించి అధ్యయనం చేయు ఆధారాలను సేకరించి ఒక చార్టును రూపొందించండి.

పరిశీలనా గ్రంథాలు

- Bipan Chandra - *History of Modern India*, Orient Blackswan Private Limited 2018
- Sumit Sarkar, *Modern India* 1885-1947, Laxmi Publications; Reprint edition (2008)
- Ishita Banerjee-Dube - *A History of Modern India*, Cambridge University Press 2014

అంతర్జాల వనరులు

- www.india.gov.in
- www.historynet.com
- www.ducksters.com

ఐరోపావారి రాక

అంతర్జాల కృత్యము

ఈ కృత్యము ద్వారా ఆధునిక భారతదేశ ఆధారాలను దృశ్య రూపంలో చూడవచ్చును.

ఆచరణ విధానము

- URL లేదా QR సంకేతాన్ని ఉపయోగించి, అంతర్జాల పుటకు వెళ్ళుము.
- Timeline పై క్లిక్‌చేసి ఎడమ వైపున గల Menu కు వెళ్ళి, ఐచ్ఛికాంశాన్ని ఎన్నుకొనుము. (ఉదా॥ పెయింటింగ్స్)
- Time line bar ద్వారా నిర్దిష్ట కాలమును తెలుసుకొనుము. (ఉదా॥ క్రీ.శ. 1500 –క్రీ.శ.1600)

అంతర్జాల URL:

http://museumsofindia.gov.in/repository/home

DWQAC

01_U1_His_Tel Med.indd 11 06/04/2024 15:06:58

అధ్యాయము - 2

వ్యాపారం నుండి సామ్రాజ్యం వైపు



అభ్యసన లక్ష్యాలు

- ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ యొక్క రాజకీయ ఆధిపత్య పురోగతిని గురించి తెలుసుకొనుట
- ప్లాసీ యుద్ధం మరియు బక్సార్ యుద్ధ కారణాలను, యుద్ధ ఫలితాలను తెలుసుకొనుట
- కర్ణాటక మరియు మైసూరు యుద్ధాలను గురించి తెలుసుకొనుట
- వలస రాజ్య అభివృద్ధి మరియు స్వదేశీ పరిపాలన గురించి అర్థం చేసుకొనుట
- సైన్య సహకార పద్ధతి మరియు రాజ్య సంక్రమణ సిద్ధాంతాలను గురించి అవగాహన చేసుకొనుట

GCQP2

పరిచయం

15వ శతాబ్దంలో భూమార్గాలు మరియు సముద్ర మార్గాల ద్వారా భౌగోళిక అన్వేషణలో ఐరోపా ఒక క్రొత్త శకానికి సాక్ష్యంగా నిలిచింది. 1498 వ సం॥ పోర్చుగీసు నావికుడు వాస్కో – డా – గామా, ఐరోపా మరియు భారతదేశాల మధ్య సముద్ర మార్గాన్ని కనుగొనెను. ఈ మార్గాల అన్వేషణకు ప్రధాన కారణం, లాభాపేక్ష కలిగిన వ్యాపారం మరియు రాజకీయ పలుకుబడిని పెంపొందించుకోవడం. బెంగాలుపై విజయం తరువాత భారతదేశంలో ఆంగ్లేయుల తూర్పు ఇండియా కంపెనీ పాలన బలపడెను. భారతదేశంపై ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ అమితాసక్తిని చూపుటకు గల ప్రధాన కారణాలు, లాభాపేక్ష కలిగిన వ్యాపార అభివృద్ధి మరియు ఆంగ్ల సామ్రాజ్య విస్తరణ కాంక్ష.

ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ – అధికార స్థాపన

ప్లాసీ యుద్ధం (1757)

1756 వ సం॥ బెంగాల్ నవాబు అలివర్థిఖాన్ మరణించిన తర్వాత, అతని మనుమడైన 'సిరాజుద్దౌలా' అధికారం చేపట్టెను. ఇతని బలహీనతను, అపఖ్యాతిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ భావించెను. ఆంగ్లేయుల దుర్బుద్ధిని గ్రహించిన సిరాజుద్దౌలా కలకత్తాలోని ఆంగ్లేయుల వలస స్థావరాలపై దండెత్తి, కాశింబజార్ వద్ద ఉన్న ఆంగ్లేయుల కర్మాగారాన్ని చేజిక్కించుకొనెను. 1756 జూన్ 20న విలియం కోట నవాబుకు దాసోహం అయ్యెను. అయితే, రాబర్ట్ క్లైవ్ కలకత్తాను తిరిగి స్వాధీనం చేసుకొనెను.

చీకటి గది విషాదం (1756)

1756 వ సం॥ బెంగాల్ నవాబు సిరాజుద్దౌలా సైనికులు కొందరు 146 మంది ఆంగ్ల యుద్ధ ఖైదీలను కలకత్తాలోని విలియం కోటలో గాలి, వెలుతురు చొరబడని ఒక చిన్న గదిలో ఒక రాత్రంతా బంధించి ఉంచిరి. తదుపరి రోజు చీకటి గది తలుపులు తెరిచి చూడగా 125 మంది బందీలు ఊపిరాడక మరణించి ఉండిరి. ఈ సంఘటన చరిత్రలో 'చీకటి గది విషాదము'గా పిలువబడుతున్నది.

01_U2_His_Tel Med.indd 12 06/04/2024 15:04:05



చివరికి, 1757 ఫిబ్రవరి 9న ఏర్పడిన అలీనగర్ ఒడంబడిక ప్రకారం, రాబర్ట్‌క్లైవ్ విధించిన షరతులన్నింటికి సిరాజుద్దౌలా ఒప్పుకొనెను. దీని తర్వాత 1757 మార్చినందు ఆంగ్లేయులు ఫ్రెంచి స్థావరమైన 'చంద్ర నాగూర్' ను వశపరచుకొనిరి. ఫలితంగా 1757 జూన్ 23న ఆంగ్లేయుల తూర్పు ఇండియా కంపెనీకి, సిరాజుద్దౌలా ఫ్రెంచి సైనిక కూటమికి మధ్య ప్లాసీ యుద్ధము జరిగెను. రాబర్ట్‌క్లైవ్

01_U2_His_Tel Med.indd 13 06/04/2024 15:04:05

నేతృత్వంలోని ఆంగ్ల సేనలు, సిరాజుద్దౌలాను మరియు అతని నేతృత్వంలోని ఫ్రెంచి సేనలను ఓడించెను. ఫలితంగా ఆంగ్లేయులు బెంగాలు ఖజానా నుండి అపారమైన సంపదను పొందిరి. తద్వారా తమ సైనిక సంపత్తిని మరింతగా పెంచుకొనిరి. ప్లాసీ యుద్ధము, భారతదేశంలో ఆంగ్లేయుల అధికారానికి పునాది వేయడంతోబాటు, తర్వాత రెండు వందల సంవత్సరాల కాలంపాటు వారి ఆధిపత్యానికి నాంది పలికెను.



ప్లాసీ యుద్ధం (1757)

బక్సార్ యుద్ధం (1764)

1757 వ సం॥ జరిగిన ప్లాసీ యుద్ధం తరువాత, ఆంగ్లేయులు బెంగాలు, బీహారు, ఒరిస్సా లందు నిర్విఘ్న స్వేచ్ఛా వాణిజ్య హక్కును పొందిరి. ఆంగ్లేయులు బెంగాల్‌నందలి '24 పరగణాల' ప్రాంతమును పొందిరి. అయితే బెంగాల్ నవాబు మీర్‌జాఫర్ (1757 – 1760) ఆంగ్లేయులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడం వలన, ఆంగ్లేయులు అతడిని సింహాసనం నుండి పదవీచ్యుతుడిని చేసి, అతని మేనల్లుడు "మీర్‌ఖాసిం"ను బెంగాలు నవాబుగా నియమించిరి.

'మీర్‌ఖాసిం' బర్‌ద్వాన్, మిడ్నాపూర్ మరియు చిట్టగాంగ్ ప్రాంతాలను ఆంగ్లేయులకు అప్పగించెను. అతను తన రాజధానిని ముర్షీదాబాద్ నుండి మోంఘిర్‌కు మార్చెను. సుంకము చెల్లింపుల మినహాయింపు చట్టాన్ని ఆంగ్లేయులు దుర్వినియోగం చేయడం వలన మీర్‌ఖాసిం ఆంగ్లేయులను ఎదిరించెను. ఈ పోరాటంలో మీర్‌ఖాసింను ఆంగ్లేయులు ఓడించిరి. మీర్‌ఖాసిం ఆంగ్లేయుల నుండి తప్పించుకొని, అయోధ్యకు (అవధ్) పారిపోయెను. తదనంతరం షుజాఉద్దౌలా మరియు షా అలంలతో కలసి ఆంగ్ల వ్యతిరేక కూటమిని ఏర్పరచెను.



బక్సార్ యుద్ధం (1764)

బీహారునందలి పాట్నాకు పడమరగా 130 కిలోమీటర్ల దూరంలోని గంగా నదీ తీరంలో ఉన్న ఒక నగరమే 'బక్సారు'. 1764 అక్టోబరు 22న బక్సారునందు జరిగిన యుద్ధంలో ఆంగ్లేయ జనరల్ హెక్టార్ మన్రో చేతిలో షుజాఉద్దౌలా, రెండవ షా అలం మరియు మీర్‌ఖాసింలు ఓడిపోయిరి. ఇది ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీకి గొప్ప చారిత్రక విజయంగా నిలిచెను. దీనివలన మీర్‌జాఫర్ మరలా బెంగాలు సింహాసనం అధిష్టించెను. మీర్‌జాఫర్ మరణానంతరం అతని కొడుకు నిజాం – ఉద్దౌలా నవాబు అయ్యెను. 1765 ఫిబ్రవరి 20న నిజాం – ఉద్దౌలా ఆంగ్లేయులతో అలహాబాద్ ఒడంబడిక చేసుకొనెను. దీని ప్రకారం బెంగాల్ నవాబు తన సైన్యాన్ని సగభాగం తగ్గించాలి. ఇకపై బెంగాల్ పరిపాలన బాధ్యతను ఆంగ్లేయ కంపెనీ నియమించే 'సుబేదారు' నిర్వహించును. రాబర్ట్ క్లైవ్, అయోధ్య నవాబు షుజా – ఉద్దౌలాతోను మరియు మొఘల్ చక్రవర్తి రెండవ షా అలంతోను విడివిడిగా ఒడంబడికను చేసుకొనెను. ఈ విధంగా రాబర్ట్‌క్లైవ్ బెంగాల్‌నందు ద్వంద్వ పరిపాలన (Dual Government) పద్ధతిని ప్రవేశపెట్టెను.

కర్ణాటక యుద్ధాలు

18 వ శతాబ్దంనందు భారతదేశ స్వదేశీ పాలకులు, ఆంగ్లేయులు మరియు ఫ్రెంచి వారికి మధ్య మూడు కర్ణాటక యుద్ధాలు సంభవించాయి. ఐరోపాలో బ్రిటన్, ఫ్రాన్స్‌ల మధ్య వారసత్వ యుద్ధాలు జరుగుతుండేవి. తత్ఫలితంగా భారతదేశంలో కూడా

01_U2_His_Tel Med.indd 14 06/04/2024 15:04:05

వ్యాపార మరియు రాజ్యాధికార విషయంలో రెండు దేశాల మధ్య యుద్ధాలు తరచుగా జరుగుతుండెను. 1746 నుండి 1763 వరకు కొనసాగిన ఈ యుద్ధాలకు 'కర్ణాటక యుద్ధాలు' అని పేరు. ఈ యుద్ధాలు భారతదేశంలో ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ యొక్క రాజకీయ అధికారమును సుస్థిరపరచినది.



మొదటి కర్ణాటక యుద్ధం (1746 – 1748)

ఐరోపాలో ఏర్పడిన ఆస్ట్రియా వారసత్వ యుద్ధము నందు బ్రిటన్ మరియు ఫ్రెంచి దేశాలు తలపడెను. ఫలితంగా ఈ శత్రుత్వ యుద్ధాలు భారతదేశంలో కూడా వారిరువురి మధ్య కొనసాగెను.

అడయార్ యుద్ధము (1746)

మదరాసు మాగాణంలోని అడయారు నదీతీరంలో ఉన్న శాంథోమ్ వద్ద 1746వ సం॥ కర్ణాటక నవాబు అన్వరుద్దీన్‌కు, ఫ్రెంచ్ సేనలకు మధ్య అడయారు యుద్ధం జరిగింది. అన్వరుద్దీన్ ఆంగ్లేయులను సాయం కోరెను. తక్కువ సైనిక బలాన్ని కలిగి ఉన్న ఫ్రెంచి సైన్యం కెప్టన్ పారడైస్ నేతృత్వంలో, మాఫజ్‌ఖాన్ నేతృత్వంలోని అతి పటిష్టమైన భారతీయ సైన్యమును చిత్తుగా ఓడించెను. శిక్షణ పొందిన ఐరోపా సేనలు భారతీయ సేనలపై ఆధిక్యత ప్రదర్శించిన మొట్టమొదటి యుద్ధము ఇదియే.

ఏక్స్ – లా – చాపెల్ ఒడంబడిక (1748)

ఏక్స్ – లా – చాపెల్ ఒడంబడికతో మొదటి కర్ణాటక యుద్ధం ముగిసెను. దీని ప్రకారం మదరాసును ఆంగ్లేయులకు మరల అప్పగించిరి. ఫ్రెంచివారికి ఉత్తర అమెరికాలో కోల్పోయిన స్థావరాలు తిరిగి లభించాయి. తత్ఫలితంగా, ఆస్ట్రియా యుద్ధం ముగింపుకు వచ్చెను.

రెండవ కర్ణాటక యుద్ధం (1749 – 1754)

కర్ణాటక మరియు హైదరాబాద్ సంస్థానాల వారసత్వ సమస్యలు రెండవ కర్ణాటక యుద్ధానికి దారితీసెను. కర్ణాటక నవాబు పదవికి అన్వరుద్దీన్ మరియు చందాసాహెబ్ పోటీ పడిరి. హైదరాబాద్ నవాబు పదవికి నాసిర్‌జంగ్ మరియు ముజఫర్‌జంగ్ పోటీపడిరి. ఈ వ్యవహారంలో ఫ్రెంచ్ వారు చందాసాహెబ్ మరియు ముజఫర్‌జంగ్‌లను సమర్థించగా, మరోవైపు ఆంగ్లేయులు అన్వరుద్దీన్ మరియు నాసిర్‌జంగ్‌లను సమర్థించిరి. తద్వారా దక్కను ప్రాంతమంతటా తన బలమును, అధికారమును సుస్థిరం చేసుకోవడమే ఫ్రెంచ్ మరియు ఆంగ్లేయుల ప్రధాన ఉద్దేశంగా ఉండెను.

అంబూర్ యుద్ధము (1749)

చివరకు 1749 ఆగస్టు 3న ఆంబూర్ వద్ద జరిగిన యుద్ధంలో ఫ్రెంచ్ గవర్నర్ డూప్లే, చందాసాహెబ్ మరియు ముజఫర్‌జంగ్‌ల ఉమ్మడి సేనలు కర్ణాటక నవాబైన అన్వరుద్దీన్‌ను ఓడించి చంపివేసెను. అన్వరుద్దీన్ కొడుకు మహమ్మద్ అలీ తిరుచురాపల్లి (తిరుచ్చినాపోలి)కి పారిపోయెను. ఫ్రెంచివారు చందాసాహెబ్‌ను కర్ణాటక నవాబుగా నియమించిరి. దీనికి ప్రత్యుపకారంగా చందాసాహెబ్ పాండిచ్చేరి పరిసరాలలో ఉన్న 80 గ్రామాలను ఫ్రెంచివారికి బహుమతిగా ఇచ్చెను.

దక్కను ప్రాంతంలో కూడా ఫ్రెంచి వారు నాసిర్‌జంగ్‌ను యుద్ధంలో సంహరించి ముజఫర్‌జంగ్‌ను హైదరాబాదు నిజాంగా నియమించిరి. ముజఫర్‌జంగ్ ఫ్రెంచి వారికి తగిన బహుమతులు అందించెను. కృష్ణానదికి దక్షిణాన గల ప్రాంతాలు అన్నింటికీ డూప్లేను గవర్నర్‌గా నియమించెను. అయితే, 1751లో ముజఫర్‌జంగ్ తన స్వజనం చేతనే హత్య గావింపబడెను. ఫ్రెంచ్ సైన్యాధిపతి బుస్సీ సహకారంతో నాసిర్‌జంగ్

01_U2_His_Tel Med.indd 15 06/04/2024 15:04:05

తమ్ముడు సలాబత్‌జంగ్ హైదరాబాద్ సింహాసనాన్ని అధిష్టించెను. ఇతను గుంటూరు జిల్లాను తప్ప, ఉత్తర సర్కారునంతటినీ ఫ్రెంచివారికి అప్పగించెను. తద్వారా డూప్లే యొక్క అధికార ప్రాబల్యం, పలుకుబడి శిఖరాగ్రస్థాయికి చేరుకొనెను.

ఆర్కాటు యుద్ధం (1751)


రాబర్ట్ క్లైవ్

ఇటువంటి సందర్భంలో ఫ్రెంచ్ గవర్నరు డూప్లే హఠాత్తుగా మహమ్మద్ అలీ ఆశ్రయం పొంది ఉన్న తిరుచ్చి కోటపైకి సేనలను పంపించి, అలీని బంధించెను. ఈ సంఘటనలో కర్ణాటక నవాబు చందాసాహెబ్ కూడా ఫ్రెంచి వారికి తోడుగా నిలిచెను. ఆర్కాటుపై దండెత్తడానికి కంపెనీ అనుమతి కోరిన రాబర్ట్‌క్లైవ్ కోరికను బ్రిటీష్ గవర్నర్ 'సాండర్స్' మన్నించెను. రాబర్ట్‌క్లైవ్ 200 మంది ఆంగ్ల సైనికులు, 300 మంది భారతీయ సైనికులను వెంటబెట్టుకొని ఆర్కాటును ముట్టడించి, చేజిక్కించుకొనెను.

మేజర్ జనరల్ స్ట్రింజర్ లారెన్స్ సహాయంతో రాబర్ట్ క్లైవ్ ఆరణి మరియు కావేరిపాక్కం వద్ద ఫ్రెంచి సేనలను ఓడించెను. అదే సమయంలో, తిరుచ్చినందు చందాసాహెబ్‌ను హత్యగావించిరి. అన్వరుద్దీన్ కుమారుడు మహమ్మద్ అలీ ఆంగ్లేయుల సహకారంతో ఆర్కాటు నవాబు అయ్యెను. ఈ అపజయం కారణంగా ఫ్రెంచి ప్రభుత్వం డూప్లేను గవర్నరు పదవి నుంచి తొలగించి, పారిస్‌కు రప్పించెను.

పాండిచ్చేరి ఒడంబడిక (1755)

డూప్లే అనంతరం ఫ్రెంచి గవర్నర్ అయిన 'గొడెహ్యూ' (Godeheu) ఆంగ్లేయులతో 1755 వ సం॥ పాండిచ్చేరి ఒప్పందమును కుదుర్చుకొనెను. ఈ ఒప్పందం ప్రకారం వీరిరువురూ పరస్పరం స్వదేశీ రాజ్యాల అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చకూడదు. యుద్ధానికి ముందు ఎవరెవరి అధీనంలో ఉండిన ప్రాంతాలు తిరిగి వారికే చెందాలి. ఇరువురు క్రొత్తగా కోటలు నిర్మించరాదు. పాండిచ్చేరి ఒడంబడికతో ఆంగ్లేయులు మరింత బలపడిరి.

రెండవ కర్ణాటక యుద్ధము ఒక అపరిష్కృత సమస్యగానే మిగిలిపోయెను. మహమ్మద్ అలీని కర్ణాటక నవాబుగా నియమించడం ద్వారా భారతదేశ భూభాగంపై ఆంగ్లేయులు ఆధిపత్యమును సాధించిరి. ఫ్రెంచివారు హైదరాబాదులో గొప్ప అధికార ప్రాబల్యాన్ని కలిగి ఉండిరి. అయితే, దక్కను ప్రాంతంలో ఫ్రెంచివారు బలహీనపడిరని ఆర్కాటు యుద్ధం నిరూపించెను.

మూడవ కర్ణాటక యుద్ధం (1756 – 1763)

ఐరోపాలో జరిగిన సప్త వర్ష యుద్ధము, భారతదేశంలో మూడవ కర్ణాటక యుద్ధానికి తక్షణ కారణం అయ్యెను. ఈ సమయంలో ప్లాసీ యుద్ధం ద్వారా బెంగాలులో ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని స్థాపించిన రాబర్ట్ క్లైవ్, మూడవ కర్ణాటక యుద్ధానికి అవసరమైన నిధిని కేటాయింపవలసి వచ్చెను.

ఫ్రెంచివారు యుద్ధ నిర్వహణ కొరకు 'కౌంట్ – డి – లాలి'ని ఇండియాకు ఫ్రెంచి గవర్నర్‌గా నియమించిరి. అతడు సెయింట్ డేవిడ్ కోటను సులభంగా ఆక్రమించెను. అతడు కర్ణాటక యుద్ధంలో ఆంగ్లేయులను ఓడించడానికి సైన్య సమేతంగా కదలి రావాలని, తనకు సహాయంగా యుద్ధంలో పాల్గొనాలని బుస్సీకి వర్తమానం పంపెను. బుస్సీ హైదరాబాదు నుండి బయలుదేరిన సమయం చూసి, ఉత్తర సర్కారు ప్రాంతాలను (ఆంధ్ర ప్రదేశ్ మరియు ఒడిస్సా భూభాగాలు) చేజిక్కించుకోమని రాబర్టు క్లైవు బెంగాల్ నుండి కల్నల్ ఫోర్డును పంపెను.

వందవాసి యుద్ధం (1760)

మూడవ కర్ణాటక యుద్ధంలోని ప్రధానాంకము 1760 జనవరి 22న ప్రారంభమయ్యెను. ఆంగ్ల సైన్యాధిపతి జనరల్ ఐర్‌కూట్ నేతృత్వంలోని ఆంగ్ల సైన్యాలు, 'కౌంట్ – డి – లాలి' నేతృత్వంలోని ఫ్రెంచి సైన్యాలను వందవాసి వద్ద చుట్టుముట్టి ఓడించెను. ఒక సంవత్సర కాలంలోనే ఫ్రెంచి వారు భారతదేశంలోని తమ స్థావరాలన్నింటినీ

01_U2_His_Tel Med.indd 16 06/04/2024 15:04:06

ఆంగ్లేయులతో జరిగిన యుద్ధంలో కోల్పోయిరి. కౌంట్ – డి – లాలిని ఫ్రాన్స్‌కు తిరిగి పిలిపించి, ఖైదు చేసి చివరికి ఉరి తీసిరి.

పారిస్ ఒడంబడిక (1763)

'పారిస్ ఒడంబడిక' ద్వారా సప్త వర్ష యుద్ధము ముగిసినది. ఫలితంగా పాండిచ్చేరితోపాటు ఫ్రెంచ్ స్థావరాలన్నియూ ఫ్రెంచ్‌వారికి తిరిగి అప్పగింపబడెను. అయితే, వారు తమ ప్రాంతాలను బలపరుచుకోవటానికి, సైన్యాలను అభివృద్ధి చేసుకోవడానికి నిషేధం విధింపబడెను. దీని వలన భారతదేశంలో ఫ్రెంచివారి ఆధిపత్యం ముగింపు దశకు చేరుకున్నది.

మైసూరు – ఆంగ్ల సామ్రాజ్య విస్తరణను వ్యతిరేకించుట

హైదర్ అలీ (1760 – 82) నేతృత్వంలోని మైసూరు రాజ్యము దక్షిణ భారతదేశ రాజకీయ చరిత్రలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి యుండెను. భారతదేశంలో ఆంగ్లేయుల సామ్రాజ్య విస్తరణను వ్యతిరేకించి, అడ్డుకొనుటలో హైదర్ అలీ మరియు అతని కొడుకైన టిప్పు సుల్తాన్ (1782 – 99) ప్రముఖ పాత్రను పోషించిరి. వీరిరువురు అత్యంత ధైర్య సాహసాలతో ఆంగ్లేయులను ఎదిరించి వీరోచితంగా పోరాడిరి. 1761 వ సం॥ హైదర్ అలీ మైసూర్ సంస్థానానికి వాస్తవిక పరిపాలకుడయ్యెను. ఆంగ్లేయులను ఎదిరించి పోరాడిన హైదర్ అలీ ఆంగ్లేయులకు ప్రధాన శత్రువుగా, సింహ స్వప్నంగా నిలిచెను.

మొదటి ఆంగ్ల – మైసూరు యుద్ధం (1767 – 1769)

కారణాలు

- హైదర్ అలీ అధికార పురోగతి, ఫ్రెంచి వారితో కొనసాగించిన సత్సంబంధాలు వంటివి ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీతో శత్రుత్వమును పెంచెను.
- మరాఠీయులు, హైదరాబాద్ నిజాం మరియు ఆంగ్లేయులు ఒక్కటిగా చేరి, హైదర్ అలీకి వ్యతిరేకంగా త్రిపక్ష కూటమిగా ఏర్పడిరి.

యుద్ధ క్రమము

1767 వ సం॥ బ్రిటిష్ జనరల్ జోసెఫ్ స్మిత్ సారథ్యంలోని ఆంగ్ల సేనల సాయంతో, హైదరాబాదు నిజాం మైసూరును ముట్టడించెను. హైదర్ అలీ ఆంగ్ల సేనలను తరిమికొట్టి, మంగళూరును చేపట్టెను. తరువాత 1769 వ సం॥ మార్చి నెలలో హైదర్ అలీ మద్రాసును ముట్టడించెను. దీనివలన భీతిల్లిన ఆంగ్లేయులు హైదర్ అలీతో 1769, ఏప్రిల్ 4 న సంధి చేసుకొనిరి.

మదరాసు ఒడంబడిక (1769)

1769 ఏప్రిల్ 4న హైదర్ అలీ మరియు ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీలు మదరాసు ఒడంబడికపై సంతకం చేసిరి. ఈ ఒప్పందం ప్రకారం వీరిరువురు తాము కోల్పోయిన ప్రాంతాలను తిరిగి పొందారు. భవిష్యత్తులో విదేశీ శక్తులు దండెత్తిన పక్షంలో ఒకరికొకరు సహాయం చేసుకోవాలని నిశ్చయించిరి.

రెండవ ఆంగ్ల – మైసూరు యుద్ధం (1780 – 1784)

కారణాలు

- ఆంగ్లేయులు మదరాసు ఒడంబడిక – 1769 ప్రకారం నడుచుకోలేదు. 1771 వ సం॥ మరాఠీయులు హైదర్ అలీపై దండయాత్ర చేసినపుడు, మదరాసు సంధి ప్రకారం ఆంగ్లేయులు హైదర్ అలీకి సహాయ పడలేదు.
- హైదర్ అలీ రాజ్య పరిధిలోని ఫ్రెంచి స్థావరమగు 'మాహే'ను ఆంగ్లేయులు ఆక్రమించుకొనిరి. దీనివలన హైదర్ అలీ 1779 వ సం॥ హైదరాబాద్ నిజాం మరియు మరాఠీయులతో కలిసి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా త్రిపక్ష కూటమి ఏర్పరచెను.

యుద్ధక్రమము

1781 వ సం॥ బ్రిటిష్ జనరల్ సర్ ఐర్‌కూట్, పోర్టోనోవా (పరంగిపేట్టై) వద్ద హైదర్ అలీని ఓడించెను. షోళింగర్ వద్ద జరిగిన పోరాటంలో మైసూర్ సేనలు ఓడిపోయెను. యుద్ధ కాలంలోనే హైదర్ అలీ 1782 వ సం॥ క్యాన్సర్ వ్యాధితో మరణించెను. హైదర్ అలీ మరణానంతరం అతని కుమారుడు టిప్పు సుల్తాను ఆంగ్లేయులను ఎదిరించి యుద్ధమును కొనసాగించెను.

01_U2_His_Tel Med.indd 17 06/04/2024 15:04:06



1783 వ సం॥ టిప్పు సుల్తాన్ ఆంగ్లేయ ప్రధాన సైన్యాధ్యక్షుడైన బ్రిగేడియర్ మాథ్యూస్‌ను, అతని సేనలను బంధించెను. ఈ చర్య తరువాతి కాలంలో టిప్పుసుల్తాన్‌కు తీరని నష్టాన్ని కలిగించింది.

మంగళూరు ఒడంబడిక (1784)

1784 మార్చి 7న ఆంగ్లేయులు మరియు టిప్పుసుల్తాను మధ్య మంగళూరు ఒడంబడిక కుదిరింది. తద్వారా ఇరువురు తాము ఆక్రమించిన ప్రాంతాలను, యుద్ధ ఖైదీలను విడిచిపెట్టిరి.

ఈ ఒడంబడిక ద్వారా ఆంగ్ల గవర్నరు జనరల్ వారన్ హేస్టింగ్స్, అత్యంత శక్తివంత శత్రువులగు మరాఠీయులు మరియు టిప్పుసుల్తాన్ నుండి తమ ప్రాంతాలను కాపాడుకొనెను. ఆంగ్లేయులు అమెరికాలోని వలస స్థావరాలను కోల్పోయిననూ భారతదేశంలో వారన్ హేస్టింగ్స్ ఏ ప్రాంతాలనూ కోల్పోలేదు. దానికి భిన్నంగా ఇతడు భారతదేశంలోని ఆంగ్లేయ ఆధిపత్యమును మరింత పటిష్ట పరిచెను.

మూడవ ఆంగ్ల – మైసూర్ యుద్ధం (1790 – 1792)

కారణాలు

- ఆంగ్లేయులకు వ్యతిరేకంగా విదేశీ కూటమిని ఏర్పరచాలని తలంచిన టిప్పు సుల్తాన్ ఫ్రెంచ్ మరియు టర్కీ దేశాలకు తన రాయబారులను పంపించెను.
- ఆంగ్లేయుల కూటమిలో భాగమైన ట్రావాంకోర్ సంస్థానాన్ని 1789 నందు టిప్పుసుల్తాన్ ముట్టడించెను.
- ఈ సందర్భంలో ఆంగ్లేయులు హైదరాబాదు నిజాం మరియు మరాఠీయులతో చేరి టిప్పుసుల్తాన్‌కు వ్యతిరేకంగా త్రిపక్ష కూటమిని ఏర్పరచుకొనిరి.

యుద్ధక్రమము

టిప్పుసుల్తాను రెండు సంవత్సరాల పాటు ఒంటరిగానే ఆంగ్లేయులను ఎదిరించి పోరాడెను. ఈ యుద్ధము మూడు విడతలుగా జరిగినది. ఆంగ్ల జనరల్ మెడోస్ నేతృత్వంలో జరిగిన యుద్ధంలో ఆంగ్ల సేనలు అపజయము పొందాయి. ఇలాంటి తరుణంలో 1790 వ సం॥ డిశంబరు నెలలో కారన్ వాలిస్ ప్రభువు తానే స్వయంగా ఆంగ్ల సైన్యాన్ని ముందుకు నడిపించెను. శ్రీరంగ పట్టణానికి రక్షణ కవచంలా ఉన్న మార్గ మధ్యంలోని పర్వత కోటలన్నింటిని వశపరచుకొనెను. చివరికి శ్రీరంగ పట్టణ కోటగోడకు ఆవల సైన్యాన్ని మోహరించెను. దీనితో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన టిప్పుసుల్తాను ఆంగ్లేయులతో చర్చలకు సమ్మతించెను. తద్వారా టిప్పుసుల్తాన్ మరియు కారన్‌వాలిస్ ప్రభువుల మధ్య 1792 వ సం॥ 'శ్రీరంగ పట్టణ ఒడంబడిక' జరిగెను.

శ్రీరంగపట్టణ ఒడంబడిక (1792)

- టిప్పుసుల్తాను తన అధీనంలోని రాజ్యంలో సగ భాగాన్ని ఆంగ్లేయులకు ఇచ్చి వేసెను.
- టిప్పుసుల్తాను ఆంగ్లేయులకు యుద్ధ నష్టపరిహారంగా 3.6 కోట్ల రూపాయలు చెల్లించడానికి, తన ఇద్దరు కొడుకులను యుద్ధ ఖైదీలుగా అప్పగించడానికి అంగీకరించెను.
- మలబారు, కూర్గ్, దిండుగల్ మరియు బారామహల్ (కోయంబత్తూరు మరియు సేలం) ప్రాంతాలు ఆంగ్లేయులకు లభించెను.

నాల్గవ ఆంగ్ల–మైసూర్ యుద్ధం (1799)

1792 వ సం॥ శ్రీరంగపట్టణం ఒడంబడిక ద్వారా తనకు కారన్ వాలీస్ చేసిన అవమానాన్ని

01_U2_His_Tel Med.indd 18 06/04/2024 15:04:06

మరవలేక టిప్పుసుల్తాను లోలోన రగిలిపోతూ, ఆంగ్లేయులను దెబ్బతీయాలని తగిన సమయం కోసం ఎదురు చూస్తూ ఉండెను.

కారణాలు

- టిప్పుసుల్తాను ఆంగ్లేయులకు వ్యతిరేకంగా విదేశీ కూటమిని ఏర్పరుచుటకై అరేబియా, టర్కీ, ఆఫ్ఘనిస్తాన్ మరియు ఫ్రెంచి దేశాలకు మరల రాయబారులను పంపించెను.
- ఈజిప్టును ముట్టడించిన నెపోలియన్‌తో టిప్పుసుల్తాను సత్సంబంధాలను కలిగి యుండెను.
- ఫ్రెంచ్ అధికారులు శ్రీరంగపట్టణమునకు వచ్చి అచ్చట 'జాకోబిన్ క్లబ్'ను ఏర్పాటు చేసి, ఒక స్వేచ్ఛా వృక్షమును (Tree of Liberty) నాటిరి.

యుద్ధక్రమము

1799 వ సం॥ వెల్లస్లీ ప్రభువు టిప్పుసుల్తాన్ పై యుద్ధం ప్రకటించెను. ఈ యుద్ధము స్వల్ప కాలం కొనసాగిననూ తీవ్రరూపంలో జరిగినది. ముందస్తు ప్రణాళిక ప్రకారం, జనరల్ స్టూవర్ట్ నేతృత్వంలోని బొంబాయి సైన్యం పడమర నుండి మైసూరుపై దండెత్తెను. అదే సమయంలో, మద్రాసు గవర్నర్ జనరల్ వెల్లస్లీ సోదరుడైన ఆర్థర్ వెల్లస్లీ నేతృత్వంలో మద్రాసు సేనలు టిప్పుసుల్తాన్‌ను ముట్టడించాయి. టిప్పుసుల్తాన్ తన రాజధాని అయిన శ్రీరంగ పట్టణమునందు తలదాచుకొనెను. ఆంగ్ల సేనలు 1799 మే నెల 4న శ్రీరంగపట్టణమును ఆక్రమించాయి. టిప్పుసుల్తాను ఆంగ్లేయులతో వీరోచితంగా పోరాడి చివరికి యుద్ధంలో మరణించెను. దీనితో నాల్గవ ఆంగ్ల – మైసూరు యుద్ధం ముగిసినది. మైసూరు సంస్థానమంతయు ఆంగ్లేయుల వశమయ్యెను.

యుద్ధానంతరం మైసూరు రాజ్యం

- కెనరా, వయనాడు, కోయంబత్తూరు, దారాపురం మరియు శ్రీరంగపట్టణంలను ఆంగ్లేయులు వశపరచుకొనిరి.
- సాంప్రదాయ హిందూ రాజ కుటుంబానికి చెందిన మూడవ కృష్ణరాజ ఒడయార్ మైసూరు సింహాసనాన్ని అధిష్టించెను.
- టిప్పుసుల్తాను కుటుంబమును వేలూరు కోటకు తరలించారు.

ఆంగ్ల – మరాఠా యుద్ధాలు

మూడవ పానిపట్టు యుద్ధములో ఘోర పరాజయం చెందిన మరాఠీయులు, అవమానం నుండి కోలుకోవడానికి ఎంతగానో ప్రయత్నించి, పది సంవత్సరముల తరువాత ఢిల్లీ సుల్తాను నియంత్రణ నుండి విముక్తిని పొందిరి. అయితే పీష్వా పరిపాలనలో ఉండిన ప్రాచీన మరాఠా సామ్రాజ్యము పూనా, బరోడా, నాగపూర్, ఇండోర్ మరియు గ్వాలియర్ మొదలగు ఐదు స్వతంత్ర రాజ్యాలుగా విడిపోయెను. పూనాను పీష్వాలు, బరోడాను గైక్వాడ్లు, నాగపూరును బోంస్లేలు, ఇండోర్‌ను హోల్కారులు, మరియు గ్వాలియర్‌ను సింధియాలు పరిపాలన చేయుచుండిరి. పీష్వాల రాజ్యము అంతర్గత కలహాలతో బలహీనపడి ఉండెను. మిగిలిన నాలుగు మరాఠా రాజ్యాలు తమలో తాము కలహించుకొనుచుండిరి. అయిననూ, మరాఠీయులు బల సంపన్నులై ఉండిరి. మరాఠీయుల మధ్య గల అంతర్గత కలహాలు, శత్రుత్వాలు ఆంగ్లేయుల రాజ్య విస్తరణ విధానానికి చక్కగా అనుకూలించెను,



మొదటి ఆంగ్ల – మరాఠా యుద్ధం (1775 – 1782)

కారణాలు

పీష్వా నారాయణరావు మరణించిన పిదప, తదుపరి పీష్వా ఎవరు? అను మరాఠీయుల సమస్యయందు మొట్టమొదటగా ఆంగ్లేయులు కల్పించుకొనిరి. నారాయణరావు మరణానంతరం రఘునాథరావు (రఘోబా) పీష్వా పదవిని చేపట్టెను. దీనిని పూనాలో 'నానాఫడ్నవిస్' నాయకత్వంలోని

01_U2_His_Tel Med.indd 19 06/04/2024 15:04:06

ఒక మరాఠీ బృందం వ్యతిరేకించెను. ఈ బృందం నారాయణరావు తరువాత అతని భార్య అయిన గంగాదేవికి జన్మించిన కుమారుడు రెండవ మాధవరావు పీష్వాగా ఉండటానికి అంగీకరించి అతని పేరుపై ఒక పాలనా బృందాన్ని కూడా ఏర్పరచినది. పీష్వాగా అధికారాన్ని కోల్పోయిన రఘునాథరావు ఆంగ్లేయుల సహాయాన్ని అర్థించెను. దీని ఫలితంగా 1775 న ఆంగ్లేయులకు, రఘునాథరావుకు మధ్య 'సూరత్ ఒప్పందం' కుదిరింది. ఈ ఒప్పందాన్ని కలకత్తా బ్రిటిష్ కౌన్సిల్ అంగీకరించలేదు. అయితే, గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్ ఒప్పందాన్ని అంగీకరించడానికి ఎటువంటి ఆక్షేపణ చెప్పలేదు. పూనా రక్షణ ప్రభుత్వంతో శాంతి చర్చల కొరకు కల్నల్ ఆప్టన్‌ను కలకత్తా బ్రిటిష్ కౌన్సిల్ పంపించెను. 1776 వ సం॥ కల్నల్ ఆప్టన్ పూనా రక్షణ ప్రభుత్వంతో 'పురంధర్ సంధి' చేసుకొనెను. అయితే, బొంబాయిలోని ఆంగ్ల ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించడం వలన, ఈ ఒప్పందం ఆచరణకు నోచుకోలేదు.

యుద్ధ క్రమము

1781 వ సం॥ వారన్ హేస్టింగ్స్ ప్రభువు, కెప్టెన్ పాప్‌హోం నేతృత్వంలో మరాఠా రాజ్యాలను జయించడానికి ఆంగల సేనలను పంపించెను. ఇతడు మరాఠా రాజైన మహదాజి సింధియాను ఓడించి గ్వాలియర్‌ను వశపరచుకొనెను. దీనివలన, 1982 మే 17 న వారన్ హేస్టింగ్స్ మరియు మహాదాజి సింధియాల మధ్య 'సాల్‌బై సంధి' కుదిరెను.

యుద్ధ ఫలితాలు

- రఘునాథరావుకు పింఛను (జీవన భృతి) ఇవ్వబడినది. రెండవ మాధవరావును పీష్వాగా అంగీకరించిరి.
- ఆంగ్లేయులకు సాల్సెట్టి ప్రాంతం లభించినది.
- సాల్‌బై ఒప్పందం వలన భారతదేశంలో ఆంగ్లేయుల ప్రతిష్ట మరింతగా పెరిగెను. తరువాత 20 సంవత్సరముల వరకు ఆంగ్లేయులకు, మరాఠీయులకు మధ్య సుహృద్భావ స్నేహ వాతావరణం కొనసాగినది.

మరాఠీయుల అంతర్గత వ్యవహారాలు

మొదటి ఆంగ్ల – మరాఠా యుద్ధం తరువాత మరాఠీయుల అంతర్గత సంబంధాలు మరింతగా క్షీణించాయి. నానాపడ్నవీస్ ప్రతిష్ట అంతకంతకూ వృద్ధి చెందడంతో, మహదాజి సింధియాలో అసూయ పెరిగిపోయింది. కావున, ఇతడు ఆంగ్లేయుల ఆదరణ కోసం అర్రులు చాచెను. యువకుడైన పీష్వా మాధవరావు మరాఠీయులతో సత్సంబంధాలను కలిగియున్ననూ, ముఖ్య మరాఠా నాయకుల ఆధిక్యతను అడ్డుకోవడానికి వీలు కాలేదు. ఇలాంటి సమయంలో 1794 వ సం॥ మహదాజి సింధియా మరణించగా, అతని మేనల్లుడు దౌలత్ రావ్ సింధియా పదవికి వచ్చెను. మహదాజి మరణం పూనాలో నానాఫడ్నవీస్ అధికారాన్ని బలపరుచుకోవటానికి తోడ్పడగా, ఉత్తర భారతదేశంలో ఆంగ్లేయుల సామ్రాజ్య విస్తరణకు దోహదపడింది. 1795 వ సం॥ పీష్వా రెండవ మాధవరావు సింధియా ఆత్మహత్య చేసుకొనెను. రఘునాథరావు కుమారుడు, బలహీనుడైన రెండవ బాజీరావు పీష్వా అయ్యెను. 1800 వ సం॥ నానా ఫడ్నవీస్ మరణించెను. ఇది ఆంగ్లేయుల ఆశయాలకు మరింతగా అనుకూలించెను.

జశ్వంత్ రావు హోల్కర్ మరియు దౌలత్ రావు సింధియాలు పరస్పరం కలహించుకొనేవారు. పీష్వా హోల్కర్‌ను వ్యతిరేకించి, సింధియాలకు మద్దతు ఇచ్చెను. పీష్వా మరియు సింధియాలు ఒకరికొకరు సహాయం చేసుకొనిరి. ఇలాంటి తరుణంలో 1802 వ సం॥ హోల్కర్ పీష్వాపై దండెత్తి పీష్వా మరియు సింధియాల ఉమ్మడి సైన్యాన్ని ఓడించి రాజధాని నగరాన్ని వశపరచుకొనెను. రెండవ బాజీరావు, భారత గవర్నర్ జనరల్ అయిన వెల్లెస్లీ ప్రభువు యొక్క సహాయము కోరెను. ఫలితంగా, 1802 వ సం॥ వెల్లస్లీ ప్రభువు మరియు పీష్వాల మధ్య 'బస్సీన్ ఒడంబడిక' కుదిరెను. దీని ప్రకారం సైన్య సహకార ఒప్పందమును పీష్వా ఆమోదించెను. వెంటనే ఆర్థర్ వెల్లస్లీ నేతృత్వంలోని ఆంగ్లేయ సేనలు పూనాపై దండయాత్ర చేసి హోల్కర్ సేనలను తరిమికొట్టి, పీష్వాను మరలా సింహాసనంపై కూర్చోబెట్టెను.

01_U2_His_Tel Med.indd 20 06/04/2024 15:04:06

రెండవ ఆంగ్ల-మరాఠా యుద్ధం (1803 – 1805)

కారణాలు

పీష్వా సైన్య సహకార ఒప్పందమును అంగీకరించిన పిదప దౌలత్‌రావు సింధియా మరియు రఘోజి భోంస్లేలు మరాఠీయుల స్వాతంత్ర్యాన్ని పరిరక్షింప తలచిరి. అయితే, మంచి తర్ఫీదును పొందిన ఆర్థర్ వెల్లస్లీ నేతృత్వంలోని ఆంగ్ల సేనలు, సింధియా మరియు భోంస్లే సేనలను అస్సాయి మరియు అర్‌గాన్‌ల వద్ద యుద్ధంలో ఓడించాయి.

యుద్ధ క్రమము

యుద్ధానంతరం 1803 వ సం॥ ఆంగ్లేయులు సింధియాతో సుర్జి – అర్జున్‌గాన్ ఒడంబడికను, భోంస్లేతో దియోగాన్ ఒడంబడికను కుదుర్చుకొనిరి. అయితే, యుద్ధంలో పాల్గొనని యశ్వంతరావు హోల్కర్ (జశ్వంత్‌రావ్ హోల్కర్ అను పేరు కూడా కలదు) ఆంగ్లేయులకు లొంగలేదు. 1804 వ సం॥ హోల్కర్ జైపూర్‌ను ముట్టడించినప్పుడు ఆంగ్లేయులు హోల్కర్‌ను ఎదిరించిరి. దీనితో యశ్వంత్‌రావ్ హోల్కర్ భారతదేశ రాజులందరిని ఏకం చేసి, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఒక కూటమిని ఏర్పరచాలని ప్రయత్నించెను. కానీ, ఈ ప్రయత్నం విఫలం అయ్యెను. మరాఠీయులు ఆంగ్లేయులచే ఓడింపబడి, కప్పం చెల్లించవలసి వచ్చెను. మరాఠీ రాజుల ఐక్యత విచ్ఛిన్నం చెంది, ఒకరికొకరు సంబంధం లేకుండా ఒంటరిగా మిగిలిపోయిరి.

యుద్ధ ఫలితాలు

- మరాఠీయుల ఆధిక్యత బలహీనమయ్యెను.
- ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ భారతదేశంలో ఒక ప్రబల శక్తిగా అవతరించెను.

మూడవ ఆంగ్ల-మరాఠా యుద్ధం (1817 – 1818)

కారణాలు

మూడవ ఆంగ్ల-మరాఠా యుద్ధం భారతదేశము నందు మరాఠీయులు మరియు ఆంగ్లేయులకు మధ్య జరిగిన చివరి మరియు సుదీర్ఘమైన యుద్ధం. ఆంగ్ల సేనలు మారాఠా ప్రాంతాలను ఆక్రమించుకొను సందర్భంలో మూడవ ఆంగ్ల-మరాఠా యుద్ధం ప్రారంభమయ్యెను. గవర్నర్ జనరల్ హేస్టింగ్స్ ఆధ్వర్యంలోని ఆంగ్ల సేనలకు, 'జనరల్ థామస్ హిస్లాప్' సేనలు సాయముగా వచ్చెను.

యుద్ధ క్రమము

పీష్వా రెండవ బాజీరావు, నాగపూర్‌కు చెందిన రెండవ ముత్తోజి భోంస్లే మరియు ఇండోర్‌కు చెందిన మూడవ మలహరరావు హోల్కర్ సేనల సాయంతో ఆంగ్ల సేనలను ఎదిరించి పోరాడెను. గ్వాలియర్‌కు చెందిన దౌలత్‌రావు సింధియా తటస్థంగా ఉండెను. ఖాడ్కీ మరియు కోరెగాన్ వద్ద జరిగిన యుద్ధములందు ఆంగ్ల సేనలచే పీష్వా ఓడింపబడెను. ఆంగ్లేయులకు పీష్వా పట్టుబడకుండా, పీష్వా సేనలు అడ్డుకొనెను. అయితే సితాబాల్డి యుద్ధంలో భోంస్లే,మహిద్‌పూర్ యుద్ధంలో హోల్కర్‌లు ఆంగ్లేయుల చేతిలో పరాజయం చెందిరి.

యుద్ధ ఫలితాలు

- సంఘటిత మరాఠా సామ్రాజ్యం విచ్ఛిన్నమయ్యెను. పీష్వా హోదా రద్దు చేయబడెను.
- పీష్వా రెండవ బాజీరావుకు చెందిన పాలనా ప్రాంతాలు, బొంబాయి మాగాణంలో విలీనం చేయబడింది.
- భోంస్లే మరియు హోల్కర్‌ల ఓటమి ఫలితంగా నాగపూర్ మరియు ఇండోర్ రాజ్యాలను కూడా ఆంగ్లేయులు వశపరచుకొనిరి.
- మరాఠీయుల చివరి పీష్వా అయిన రెండవ బాజీరావుకు వార్షిక ఫించనుగా 8 లక్షల రూపాయలు ఇవ్వబడినది.

భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలన వ్యవస్థ

భారతదేశమునందు ఆంగ్లేయుల పరిపాలన ప్రధానంగా నాలుగు నిర్వహణ శాఖలుగా ఉండెను. అవి; పౌర సేవలు, సైన్యము, పోలీసు శాఖ మరియు న్యాయ శాఖ.

01_U2_His_Tel Med.indd 21 06/04/2024 15:04:06

పౌర సేవలు (Civil Services)

సివిల్ సర్వీస్ అను పదము మొట్టమొదట ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీచే ఉపయోగించబడినది. ఈ పదము సైన్య సిబ్బంది నుండి పౌర పరిపాలన సిబ్బందిని ప్రత్యేకంగా విభజించి చూపించెను. పౌర సేవల యొక్క ప్రధాన విధులు చట్టాలను ఖచ్చితంగా అమలు చేయుట మరియు పన్నులు వసూలు చేయుట. ప్రారంభ కాలంలో పౌర పాలన సేవలు వాణిజ్య స్వాభావికతను కలిగియుండిననూ, తరువాతి కాలంలో ప్రజా సేవగా పరిణామం చెందెను. తొలుత పౌర పాలన సిబ్బంది నియామక అధికారాలు ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీకి చెందిన డైరెక్టర్ల బృందం చేతిలో ఉండెను. అయితే, నియామకం పొందిన పౌర సిబ్బంది లంచం, అక్రమార్జన, చట్టవ్యతిరేక వాణిజ్యం వంటి అక్రమ కార్యకలాపాలలో మునిగియుండిరి. 1786 వ సం॥ ఆంగ్ల గవర్నర్ జనరల్‌గా కారన్ వాలిస్ ప్రభువు నియమితులైన తరువాత, వ్యక్తిగత వ్యాపారాలకు వ్యతిరేకంగా చట్టాలను రూపొందించెను. కంపెనీ సిబ్బందికి అమితంగా జీతాలను పెంచెను. తద్వారా ప్రపంచంలోనే ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ సిబ్బంది ఎక్కువ జీతభత్యాలను పొందిరి.

1798 వ సం॥ భారత గవర్నర్ జనరల్‌గా నియమితులైన వెల్లస్లీ ప్రభువు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణను ప్రవేశపెట్టెను. మాతృభాష, సాహిత్యం, విజ్ఞానశాస్త్ర రంగాలలో శిక్షణను అందివ్వడానికి 1800 వ సం॥ కలకత్తానందలి విలియం కోటలో ఒక కళాశాలను ప్రారంభించెను. అయితే, కంపెనీ డైరెక్టర్ల బృందం దీనికి అనుమతి ఇవ్వలేదు. బదులుగా 1806 వ సం॥ ఇంగ్లాండ్‌లోని 'హెయిలీబరి' నందు ఈస్ట్ ఇండియా కళాశాల స్థాపింపబడినది.

చార్టరు చట్టం – 1833 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు మొట్టమొదటిసారిగా పోటీ పరీక్షలు ప్రవేశపెట్టిరి. అయితే, కంపెనీ డైరెక్టర్ల బృందం ద్వారా నియమింపబడే ఉద్యోగులకు ఈ పోటీ పరీక్షలు వర్తించవని తెలిపిరి. ఈ విధానము నియామక పోటీ విధానము (nomination-cum-competition system) అని పిలువబడెను. 1853 వ సం॥ బహిరంగ పోటీ పరీక్షల ద్వారా నియామకాలు చేపట్టు విధానమును అమలులోకి తెచ్చిరి. ఈ పద్ధతి భారత ప్రభుత్వ చట్టం 1858 ద్వారా స్థిరమైనది. పోటీ పరీక్షలకు వయోపరిమితి 23 సంవత్సరాలుగా నిర్ణయించబడింది. దీని తరువాత, 1858 లో ఇంగ్లాండ్‌లోని హెయిలీబరీలో ఉన్న ఈస్టిండియా కళాశాల రద్దు చేయబడి, పౌర సేవల నియామకాల బాధ్యత పౌరసేవల సంఘమునకు (civil service commission) అప్పగింపబడెను. రెగ్యులేషన్ చట్టం 1860 ప్రకారం 22 సంవత్సరాలుగా, రెగ్యులేషన్ చట్టం 1866 ప్రకారం 21 సంవత్సరాలుగా, రెగ్యులేషన్ చట్టం 1876 ప్రకారం 19 సంవత్సరాలుగా వయోపరిమితి తగ్గించబడెను.

1861 వ సం॥ బ్రిటీష్ పార్లమెంటు నందు భారతీయ పౌర పరిపాలన చట్టం (ఇండియన్ సివిల్ సర్వీస్ యాక్ట్ – 1861) ఆమోదింపబడెను. తద్వారా ప్రభుత్వ నిర్వహణ అధికారాలు మరియు న్యాయ శాఖ వంటి ఉన్నత ఉద్యోగ నియామకాలు చేపట్టిరి. తదనంతరం, ఈ ఉద్యోగాలు అఖిల భారత పౌర పాలనా సేవలు క్రిందకు తీసుకురాబడినవి. వయోపరిమితి తగ్గింపు మరియు లండన్‌లో పోటీ పరీక్షల నిర్వహణ వంటి కారణాలవల్ల, ధనికులైన కొందరు భారతీయులు మాత్రమే అఖిల భారత పౌర సేవా పరీక్షలను (Indian civil service-ICS) వ్రాయగల స్థితులు ఉండెను. 1869 వ సం॥ జరిగిన ఐసిఎస్ పరీక్షలందు ముగ్గురు భారతీయులు సురేంద్రనాథ్ బెనర్జీ, రమేష్ చంద్ర దత్, బిహారీలాల్ గుప్తా మాత్రమే ఉత్తీర్ణులైరి.

> **మీకు తెలుసా?** 1863 వ సం॥ జరిగిన ఐసిఎస్ పరీక్షలలో ఉత్తీర్ణుడైన తొలి భారతీయుడు సత్యేంద్ర నాథ్ ఠాగూర్. ఇతడు రవీంద్రనాథ్ ఠాగూర్‌గారి పెద్దన్నయ్య.

01_U2_His_Tel Med.indd 22 06/04/2024 15:04:06

దీని తర్వాత ఐసీఎస్ పరీక్షల వయో పరిమితిని పెంచాలని, పరీక్షలను భారతదేశంలోనే నిర్వహించాలని కొందరు భారతీయులు ఈస్టిండియా కంపెనీకి విన్నవించిరి. తద్వారా, 1892 వ సం॥ ఐసిఎస్ పరీక్షకు వయోపరిమితి 21 సంవత్సరం నుండి 23 సంవత్సరాలుగా పెంచబడినది. 1912 వ సం॥ ప్రభుత్వ సిబ్బంది నియామకాలను సమీక్షించుటకు ఒక రాయల్ కమిషన్ ఏర్పరచబడెను. ఈ బృందంలో ఇస్లింగ్టన్ ప్రభువు నాయకుడుగా, గోపాల కృష్ణ గోఖలే మరియు సర్ అబ్దుల్ రహీం అనే ఇద్దరు భారతీయులు సభ్యులుగా వ్యవహరించారు. ఈ బృందం తమ నివేదికను 1917లో సమర్పించెను. అఖిల భారత పౌర పాలన పరీక్షలపై భారతీయుల ఆకాంక్షలను ఇస్లింగ్టన్ కమీషన్ కొంత వరకు మాత్రమే నెరవేర్చింది.

భారతీయ పౌర పాలన సేవలయందు భారతీయులకు 33 శాతం కేటాయించాలని, ఈ సంఖ్యను అంచెలంచెలుగా పెంచాలని 1918 వ సం॥ మాంటేగ్ – చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల నివేదిక ప్రతిపాదించెను. 1923 వ సం॥ లార్డ్ లీ ఆఫ్ ఫర్హామ్ నాయకత్వంలో మరియొక రాయల్ కమిషన్ ఏర్పరచబడెను. ఈ కమిషన్ భారతదేశపు పౌర పాలన సేవ, భారతీయ రక్షణ సేవ, భారతీయ అటవీ సేవ వంటి విభాగాల నియామకాలన్నీ భారతదేశానికి చెందిన ఒక ప్రభుత్వ కార్యదర్శి నియంత్రణలో ఉండాలని ప్రతిపాదించింది. ప్రభుత్వ ఉద్యోగుల నియామక మండలిని ఏర్పాటు చేయాలని కూడా లీ కమీషన్ ప్రతిపాదించెను.

భారత ప్రభుత్వ చట్టం 1935 ద్వారా కేంద్రంలో సమాఖ్య ప్రభుత్వ ఉద్యోగుల నియామక మండలి, మాగాణాలలో మాగాణ ప్రభుత్వ ఉద్యోగ నియామక మండలి ఏర్పాటు చేయబడెను. అదేవిధంగా, కొన్ని మాగాణాలను ఒకటిగా చేర్చి ఉమ్మడి మాగాణ ప్రభుత్వ ఉద్యోగుల నియామక మండలి ఏర్పరచుకోవడానికి అవకాశాన్ని కల్పించెను. ఆంగ్లేయుల ఆశయాల పాలనకు తోడ్పడుటయే దీని ప్రధాన ఉద్దేశం అయిననూ, తర్వాత కాలంలో ఇది స్వతంత్ర భారత దేశపు ప్రభుత్వ పాలనా వ్యవస్థకు (civil service system) పునాదిగా నిలిచింది.

సైన్యము



భారతదేశమునందలి ఆంగ్లేయుల పరిపాలనకు 'సైన్యం' రెండవ ఆధార స్తంభముగా ఉండెను. ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ 'సిపాయిలు' (సిపాహి అను పదం నుండి వచ్చినది) పేరుతో స్వంత సైన్యమును రూపొందించుకొనెను. ఈ సైన్యానికి ఐరోపా దేశ సైన్య నియమాలు మరియు క్రమశిక్షణతో కూడిన శిక్షణలు ఇవ్వబడెను. వీరిని యుద్ధ క్షేత్రాలయందు ఐరోపా అధికారులే ముందుండి నడిపించిరి. ఆంగ్లేయులు ప్రారంభ కాలంలో బెంగాల్, బొంబాయి మరియు మదరాసు మాగాణములయందు సైన్యమును ఏర్పరుచుకొనిరి. భారతదేశంలో ఆంగ్లేయుల సామ్రాజ్య నిర్మాణం మరియు విస్తరణకు సైన్యం అందించిన సేవలు చిరస్మరణీయం. ఆంగ్ల సైన్యమునందు సేవలందించిన భారత సైనికులకు ఆంగ్ల సైనికుల కంటే తక్కువ జీతభత్యాలు ఇవ్వబడెను. ఉదాహరణకు 1856 లో ముగ్గురు భారత సిపాయిల నెలసరి జీతం మొత్తం 300 రూపాయలు.

ఆంగ్ల సైన్యం యొక్క సంఖ్యాబలం

- ప్లాసీ యుద్ధం (1757): 1950 ఐరోపా సైనికదళాలు, 100 ఐరోపా ఫిరంగిదళాలు, 50 ఆంగ్లేయ నౌకా దళాలు, 2100 భారతీయ సిపాయిలు మరియు 6000 మంది కలిగిన ఆంగ్ల సైనిక దళం బెంగాల్‌నందు ఉండెను.
- 1857 వ సం॥ భారత సైన్యమునందు మొత్తం 3,11,400 మంది సైనికులు ఉండగా, అందులో 2,65,900 మంది భారతీయులు. సైన్యాధికారులు అందరూ ఆంగ్లేయులే.

1857 వ సం॥ నాటికి ఈస్టిండియా కంపెనీ సైన్యంనందు 86 శాతం మంది భారతీయ సైనికులే

01_U2_His_Tel Med.indd 23 06/04/2024 15:04:06

ఉండిరి. అయితే సైన్యాన్ని ముందుకు నడిపించెడి సైన్యాధికారులుగా ఆంగ్లేయులను మాత్రమే నియమించిరి. భారతీయులకు సైన్యమునందు ఇవ్వబడిన అత్యున్నత పదవి 'సుబేదారు' మాత్రమే.

1857 వ సం॥ జరిగిన గొప్ప చారిత్రక తిరుగుబాటు తరువాత 1858 వ సం॥ భారతీయ సైన్యమునందు పలు మార్పులు, చేర్పులు జరిగాయి. సైన్యమునందు ఆంగ్లేయుల సంఖ్యను పెంచిరి. భారతీయుల సంఖ్యను గణనీయంగా తగ్గించిరి. క్రమంగా ఆంగ్లేయులు మాత్రమే ఫిరంగిదళంలో సైనికులుగా నియమించబడిరి.

పోలీసు శాఖ (రక్షణ శాఖ)

1765 వ సం॥ ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ దివానీ హక్కును (భూమి శిస్తు వసూలు) పొందినప్పుడు, మొఘలు చక్రవర్తుల రక్షణ వ్యవస్థ అంతా గ్రామీణ జిల్లా లేదా సర్కారులను పర్యవేక్షించెడి 'ఫౌజుదారుల' ఆధీనంలో ఉండినది. గ్రామాల రక్షణ కొరకు జమీందారులు కాపులదారులను నియమించి వారికి జీతం ఇచ్చి పోషించిరి.

పట్టణములు కొత్వాలుల ఆధీనములో ఉండెను. అదేసమయములో జమీందార్లు గ్రామకాపలదారులకు జీతం ఇచ్చి తమ ఆధీనములో ఉంచుకొనిరి. పోలీసు వ్యవస్థ కారన్‌వాలిస్ ప్రభువుచే ప్రారంభించబడినది. ఇతడు జమీందార్లను, రక్షణ వ్యవస్థ నుండి తప్పించి 1791 లో శాశ్వత పోలీసు వ్యవస్థను ఏర్పరచెను. ఇతడు ఒక్కొక్క ప్రాంతీయ పరిధిలో 'దరోగా' అనే అధికారి నేతృత్వంలో ఒక్కొక్క థాణా (thana) ను ఏర్పాటు చేసెను. దరోగాల అధికారమును గ్రామ రక్షణకు కూడా విస్తరింపజేసి, అతని నియంత్రణలో వారసత్వంగా గ్రామాలను రక్షించెడి చౌకీదారులను నియమించెను. గ్రామ రక్షణయే చౌకీదారుల ప్రధాన కర్తవ్యం. పెద్ద నగరాలందు రక్షణ భాద్యతను 'కొత్వాలు' నిర్వహించెను. నగర వార్డులు ఒక్కోదానికి ఒక దరోగా నియమింపబడెను. దరోగా పద్ధతి 1802 వ సం॥ మదరాసు మాగాణంలో కూడా ప్రవేశపెట్టబడినది.

జిల్లా పోలీసు పర్యవేక్షణాధికారి పదవి ఏర్పరుచుటకు పూర్వము థాణాలు జిల్లా న్యాయమూర్తి పర్యవేక్షణలో పనిచేయుచుండెను. 1808 లో ప్రతి ప్రాంతీయ విభాగానికి (థాణాకు) ఒక రక్షణ పర్యవేక్షణాధికారి నియమించబడెను. తరువాత కాలంలో పోలీసు శాఖ నిర్వహణ బాధ్యత జిల్లా కలెక్టర్‌కు (జిల్లా పాలనాధికారి) ఇవ్వబడెను. పోలీసు శాఖ యొక్క ప్రధాన విధులు ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగే కుట్రలను నిర్వీర్యం గావించుట మరియు నేరాలను నియంత్రించుట.

న్యాయవ్యవస్థ

1772 వ సం॥ ద్వంద్వ పరిపాలన విధానం రద్దు చేయబడి, భూమి శిస్తు వసూలు మరియు న్యాయస్థాన పరిపాలనను ఈస్టిండియా కంపెనీయే ప్రత్యక్షంగా నిర్వహించెను. ఫలితంగా, దివానీ అదాలత్ (సివిల్ కోర్టు) మరియు ఫౌజుదారి అదాలత్ (క్రిమినల్ కోర్టు) లు ఏర్పరచబడెను. రెగ్యులేటింగ్ చట్టం 1773 ప్రకారం కలకత్తాలో ఒక సుప్రీంకోర్టు ఏర్పరచబడెను. ఈ సుప్రీంకోర్టుకు ఒక ప్రధాన న్యాయమూర్తి మరియు ముగ్గురు సహాయ న్యాయమూర్తులను బ్రిటిష్ చక్రవర్తి నియమించెను. ఈ కోర్టునందు పౌర, నేర, క్రైస్తవ మతసంబంధ మరియు పరిపాలన వ్యాజ్యాలు విచారింపబడెను. కలకత్తా సుప్రీంకోర్టు నమూనాతో, 1801 వ సం॥ మదరాసునందు మరియు 1823 వ సం॥ బొంబాయినందు సుప్రీంకోర్టులు ప్రారంభింపబడెను. 1832 వ సం॥ విలియం బెంటింక్ ప్రభువు కలకత్తా కోర్టునందు 'జ్యూరీ వ్యవస్థ'ను ప్రవేశపెట్టెను. చట్టాల సంకలనం కొరకు 'భారతీయ న్యాయ సమితి' (Indian Law Commission) ఒకటి ఏర్పరచబడెను. దేశమంతటా చట్టబద్ధ పాలన విధింపబడెను. భారతీయ ఉన్నత న్యాయస్థానాల చట్టం 1861 ప్రకారం కలకత్తా, బొంబాయి మరియు మదరాసు మాగాణాలలో సుప్రీంకోర్టుల స్థానంలో మూడు ఉన్నత న్యాయస్థానాలు (High Courts) ఏర్పరచబడెను.

01_U2_His_Tel Med.indd 24 06/04/2024 15:04:06

మీకు తెలుసా? బెంగాల్‌నందలి విలియం కోటలో ప్రారంభింపబడిన సుప్రీంకోర్టు యొక్క మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి 'సర్. ఎలిజా ఇంఫే'.

మదరాసు ఉన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన తొలి భారతీయుడు సర్. తిరువారూరు ముత్తుస్వామి అయ్యర్.

సైన్య సహకార పద్ధతి (1798)

భారతదేశంలోని సంస్థాన రాజ్యాలను ఆంగ్లేయుల ఆధిపత్యములోకి తెచ్చుట కొరకు వెల్లస్లీ ప్రభువు సైన్య సహకార పద్ధతిని అమలులోకి తెచ్చెను. భారతదేశములో ఆంగ్లేయుల రాజకీయ ప్రాబల్యాన్ని పెంపొందించుటకు, ఆంగ్ల సామ్రాజ్య విస్తరణకు 'సైన్యసహకార పద్ధతి' ఒక చక్కటి సాధనముగా తోడ్పడినది. స్వదేశీ సంస్థాన రాజ్యాలు 'రక్షిత రాజ్యము'గాను, ఆ రాజ్యాలపై ఆంగ్లేయులు 'సర్వాధికారులు'గాను వ్యవహరించిరి. సైన్యసహకార విధానం ప్రకారం స్వదేశీ రాజ్యాలను ఇతరుల దండయాత్రల నుండి రక్షించుట మరియు రాజ్యంలో శాంతిస్థాపన ఆంగ్లేయుల ప్రధాన బాధ్యతగా ఉండెను.

సైన్య సహకార పద్ధతి – ముఖ్యాంశాలు

- సైన్య సహకార ఒప్పందం చేసుకొనిన స్వదేశీ హిందూ రాజులు తమ స్వంత సైన్యమును రద్దు చేయాలి, ఆంగ్లేయుల సైన్యమును అంగీకరించాలి.
- స్వదేశీ రాజుల ఆస్థానములో ఒక ఆంగ్ల ప్రతినిధి నియమింపబడును.
- ఆంగ్ల సైన్య నిర్వహణ మరియు సైనికుల జీతభత్యాల నిమిత్తం స్వదేశీ రాజులు కొన్ని ప్రాంతాలను ఆంగ్లేయులకు అప్పగించవలెను.
- ఆంగ్లేతర ఐరోపావారందరూ ఆ రాజ్యము నుండి వెలుపలకు వెళ్ళాలి.
- స్వదేశీ రాజులు ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ ద్వారా మాత్రమే విదేశాలతో ఒప్పందం చేసుకోవాలి.
- స్వదేశీ రాజ్యాలపై ఇతర రాజులు దండయాత్ర చేసిన సందర్భాలలో, రాజ్యంలో అంతర్గత పోరాటాలు ఏర్పడిన సందర్భాలలో ఆంగ్లేయులు ఆ రాజ్యాన్ని రక్షించి శాంతిస్థాపన చేయాలి.

ఆంగ్లేయులకు ఒనగూరిన లాభములు

- సైన్య సహకార ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా హిందూ రాజుల ఖర్చుతోనే ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ తమ సైన్యమును మరింతగా పెంపొందించుకొనెను.
- స్వదేశీ రాజుల వద్ద పని చేయుచుండిన ఫ్రెంచివారందరూ తొలగింపబడిరి. తద్వారా భారతదేశంలో ఫ్రెంచివారి అధికారం వ్యాపించే ముప్పు తొలగినది.
- ఆంగ్ల ఈస్టిండియా కంపెనీ, స్వదేశీ రాజ్యాల విదేశీ విధానాలు మరియు వ్యవహారాలను తన నియంత్రణలో ఉంచుకొనెను.
- వెల్లస్లీ ప్రభువు యొక్క రాజతంత్రం వలన భారతదేశములో ఆంగ్లేయుల సార్వభౌమాధికారం విస్తరించి సుస్థిరమయ్యెను. అతడు 'భారతదేశములో ఆంగ్లేయుల సామ్రాజ్యమును' 'భారతదేశపు ఆంగ్లేయ సామ్రాజ్యము'గా మార్పు గావించెను.

సైన్య సహకార విధానమును అంగీకరించిన మొదటి భారతీయ సంస్థాన రాజ్యము హైదరాబాదు (1798). దీని తరువాత తంజావూరు (1799), అయోధ్య (అవుధ్ – 1801), పీష్వా (1802), భోంస్లే (1803), గ్వాలియర్ (1804), ఇండోర్ (1817) మరియు జైపూర్, ఉదయపూర్, జోద్పూర్ (1818) రాజ్యాలు ఈ ఒప్పందమును అంగీకరించాయి.

స్వదేశీ రాజ్యాలకు కలిగిన నష్టాలు

సైన్య సహకార విధానం భారతీయ రాజులను బలహీనులుగా, క్రూరులుగా మరియు

01_U2_His_Tel Med.indd 25 06/04/2024 15:04:06

బాధ్యతారహితులుగా మార్చి వేసెను. బ్రిటీషు సేనల సాయంతో రక్షణ పొందిన స్వదేశీ రాజులు తాము ప్రజలకు చేయవలసిన కర్తవ్యాలను, బాధ్యతలను విస్మరించి తద్భిన్నంగా ప్రజలను దోచుకొనిరి.

రాజ్యసంక్రమణ సిద్ధాంతం - 1848

భారతదేశమునందు ఆంగ్ల సామ్రాజ్యమును నిర్మించిన ముఖ్య రూపకర్తలలో డల్హౌసీ ప్రభువు ప్రముఖుడు. ఇతడొక సామ్రాజ్య విస్తరణవాది. ఇతడు భారతదేశంలో ఆంగ్లేయుల సామ్రాజ్యమును మరింతగా విస్తరింపజేయుటకై 1848 వ సం॥ రాజ్యసంక్రమణ సిద్ధాంతమును అమలు చేసెను. ఈ సిద్ధాంతం ప్రకారం, పుత్ర సంతానం లేని స్వదేశీ రాజులు ఈస్టిండియా కంపెనీ అనుమతిని పొందకుండా మగ పిల్లలను దత్తత తీసుకొన్న యెడల, ఆ రాజుల ఆస్తులు మాత్రం దత్త పుత్రులకు చెందును. కానీ, రాజ్యం మొత్తం ఆంగ్లేయులకు చెందును. దీనిని భారతీయులు తీవ్రంగా వ్యతిరేకించిరి. 1857 వ సం॥ ఏర్పడిన గొప్ప తిరుగుబాటుకు ఇది కూడా ఒక కారణమయ్యెను.

రాజ్యసంక్రమణ సిద్ధాంతం ద్వారా డల్హౌసీ ప్రభువు ఆంగ్ల సామ్రాజ్యంలో విలీనం చేసుకొన్న భారతీయ సంస్థానాలు / రాజ్యాలు: సతారా (1848), జైపూరు మరియు సంబల్పూర్ (1849) బగాత్ (1850), ఉదయపూర్ (1852), ఝాన్సీ (1853), నాగపూర్ (1854)

ఆంగ్లేయుల విజయానికి కారణాలు

- అతి పెద్ద నౌకా బలం
- వస్త్ర పరిశ్రమల అభివృద్ధి
- శాస్త్రీయ శ్రమ విభజన
- ఆర్థిక సంపద మరియు రాజ నీతిజ్ఞత
- భారతీయ వర్తకులందలి అభద్రతా భావము
- భారతీయ స్వదేశీ రాజుల అసమానత, అనైక్యత మరియు అవివేకం.

ముగింపు

ప్లాసీ యుద్ధము భారతదేశమునందు ఆంగ్లేయుల సామ్రాజ్య స్థాపనకు పునాదిని వేసెను. ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ భారతీయుల సంక్షేమంపై శ్రద్ధను చూపలేదు. ఇది సామ్రాజ్యవాద, సామ్రాజ్య విస్తరణ మరియు దోపిడీ విధానమును అనుసరించెను. సైన్య సహకార పద్ధతి మరియు రాజ్య సంక్రమణ సిద్ధాంతాలను అమలు చేయడం ద్వారా ఆంగ్లేయులు పలు భారతీయ రాజ్యాలను తమ వశం చేసుకొనిరి. ఈ సిద్ధాంతాలు దక్షిణ భారతదేశ తిరుగుబాటు (1800 – 1801), వేలూరు తిరుగుబాటు (1806) మరియు గొప్ప తిరుగుబాటు (1857) వంటి కలహాలకు కారణములయ్యెను.

సారాంశము

- బెంగాలు నవాబుగా సిరాజుద్దౌలా సింహాసనం అధిష్టించెను.
- 1757 ఫిబ్రవరి 9న అలీనగర్ ఒడంబడిక జరిగెను.
- 1746 నుండి 1763 వరకు కర్ణాటక యుద్ధాలు కొనసాగెను.
- టిప్పు సుల్తాను ఆంగ్లేయులకు యుద్ధ నష్టపరిహారంగా 3.6 కోట్ల రూపాయిలు చెల్లించుటకు సమ్మతించెను.
- 1799 వ సం॥ వెల్లస్లీ ప్రభువు టిప్పు సుల్తాన్‌పై యుద్ధం ప్రకటించెను.
- కారన్ వాలీస్ ప్రభువు ఠాణాల రక్షణ కొరకు దరోగా అనే అధికారిని నియమించెను.
- బెంగాలునందలి విలియం కోటలో ఏర్పరిచిన సుప్రీంకోర్టు యొక్క తొలి ప్రధాన న్యాయమూర్తి సర్. ఎలిజా ఇంపే.
- భారతీయ స్వదేశీ రాజ్యాలను ఆంగ్లేయుల ఆధిపత్యంలోకి తెచ్చుట కొరకు వెల్లస్లీ ప్రభువు సైన్య సహకార పద్ధతిని ప్రవేశపెట్టారు.
- భారతదేశమునందు ఆంగ్ల సామ్రాజ్య రూపశిల్పులలో ముఖ్యుడు డల్హౌసీ ప్రభువు.

01_U2_His_Tel Med.indd 26 06/04/2024 15:04:06

పదకోశం		
Confederacy	a league or alliance	సమాఖ్య; కూటమి
Ecclesiastical	relating to the Christian Church or its clergy	క్రైస్తవ మత సంబంధమైన
Entrust	assign the responsibility	అప్పగించుట
Hostility	opposition	శత్రుత్వం
Negotiation	discussion aimed at reaching an agreement	రాయబారం; సంధి
Paramount	supreme	సర్వాధికారాలు
Predominant	the most powerful	ప్రబల శక్తి

మూల్యాంకనం

V2KX5

I. సరైన జవాబును గుర్తించండి.

1. 1757వ సం॥ బెంగాలును పరిపాలించిన వారు
   అ) షుజా ఉద్దౌలా ఆ) సిరాజ్ ఉద్దౌలా
   ఇ) మీర్ ఖాసిం ఈ) టిప్పుసుల్తాను
2. ప్లాసీ యుద్ధం జరిగిన సంవత్సరం
   అ) 1757 ఆ) 1764 ఇ) 1765 ఈ) 1775
3. బక్సార్ యుద్ధానంతరం జరిగిన ఒడంబడిక
   అ) అలహాబాద్ ఒడంబడిక
   ఆ) కర్ణాటక ఒప్పందం
   ఇ) అలీనగర్ ఒడంబడిక
   ఈ) పారిస్ ఒడంబడిక
4. పాండిచ్చేరి ఒడంబడిక వలన _____ కర్ణాటక యుద్ధము ముగిసినది.
   అ) మొదటి ఆ) రెండవ
   ఇ) మూడవ ఈ) ఏదీకాదు
5. హైదర్ అలీ మైసూరు రాజ్య సింహాసనాన్ని అధిష్టించిన సంవత్సరం
   అ) 1756 ఆ) 1761 ఇ) 1763 ఈ) 1764
6. మంగుళూరు ఒడంబడిక _____ మధ్య కుదిరెను.
   అ) ఫ్రెంచి మరియు టిప్పుసుల్తాను
   ఆ) హైదర్ అలీ మరియు జమోరిన్
   ఇ) ఆంగ్లేయులు మరియు టిప్పుసుల్తాను
   ఈ) టిప్పుసుల్తాను మరియు మరాఠీలు
7. మూడవ ఆంగ్ల – మైసూరు యుద్ధ సమయంలో ఆంగ్లేయ గవర్నరు జనరల్‌గా ఉండినవారు
   అ) రాబర్ట్ క్లైవ్ ఆ) వారన్ హేస్టింగ్స్
   ఇ) కారన్ వాలీస్ ప్రభువు ఈ) వెల్లస్లీ ప్రభువు
8. ఆంగ్లేయులతో బస్సీన్ ఒడంబడిక చేసుకొన్నవారు.
   అ) రెండవ బాజీరావు
   ఆ) దౌలత్ రావు సింధియా
   ఇ) శంభాజీ భోంస్లే
   ఈ) శయాజీ రావు గైక్వాడ్
9. మరాఠా సామ్రాజ్యపు చివరి పీష్వా
   అ) బాలాజీ విశ్వనాథ్ ఆ) రెండవ బాజీరావు
   ఇ) బాలాజీ బాజీరావు ఈ) బాజీరావు
10. సైన్య సహకార కూటమియందు చేరిన తొలి భారతీయ రాజ్యము
    అ) అవధ్ (అయోధ్య) ఆ) హైదరాబాదు
    ఇ) ఉదయపూర్ ఈ) గ్వాలియర్

II. ఖాళీలను పూరించుము.

1. అలీనగర్ ఒడంబడిక జరిగిన సంవత్సరం_____.
2. సిరాజుద్దౌలా యొక్క ప్రధాన సైన్యాధ్యక్షుడు_____.
3. రెండవ కర్ణాటక యుద్ధమునకు ప్రధాన కారణం _____.
4. భారతదేశంలో ఆంగ్ల సామ్రాజ్య విస్తరణ కొరకు రాజ్య సంక్రమణ సిద్ధాంతమును అమలు చేసినవారు _____.
5. టిప్పుసుల్తాను _____ చేతిలో ఓడిపోయెను.

01_U2_His_Tel Med.indd 27 06/04/2024 15:04:06

6. టిప్పుసుల్తాను మరణానంతరం మైసూరు రాజ్యము _____ చేతికి అప్పగింపబడెను.

7. 1800వ సంవత్సరం కలకత్తాలోని విలియం కోటయందు కళాశాలను స్థాపించిన వారు_____.

III. జతపరుచుము.

1.	ఏక్స్ – లా – చాపెల్ ఒడంబడిక	మొదటి ఆంగ్ల – మైసూరు యుద్ధం
2.	సాల్‌బై ఒడంబడిక	మొదటి కర్ణాటక యుద్ధం
3.	పారిస్ ఒప్పందం	మూడవ కర్ణాటక యుద్ధం
4.	శ్రీరంగపట్నం ఒడంబడిక	మొదటి ఆంగ్ల – మరాఠా యుద్ధం
5.	మదరాసు ఒడంబడిక	మూడవ ఆంగ్ల – మైసూరు యుద్ధం

IV. తప్పు, ఒప్పులను గుర్తించుము.

1. అలివర్థిఖాన్ మరణానంతరం, సిరాజుద్దౌలా బెంగాలు సింహాసనాన్ని అధిష్టించెను.
2. ప్లాసీ యుద్ధంలో ఆంగ్ల సేనలకు నాయకత్వం వహించినవారు హెక్టార్ మన్రో.
3. ఐరోపాలో రూపొందిన ఆస్ట్రియా వారసత్వ యుద్ధము భారతదేశములో రెండవ కర్ణాటక యుద్ధానికి దారితీసెను.
4. బెంగాలునందలి విలియం కోటలో ఏర్పరిచిన సుప్రీంకోర్టు యొక్క తొలి ప్రధాన న్యాయమూర్తి సర్. ఎలీజా ఇంఫే.
5. భారతదేశంలో పోలీసు వ్యవస్థను కారన్ వాలీస్ ప్రభువు ఏర్పరచెను.

V. సరియైన జతను గుర్తించుము.

1. అడయార్ యుద్ధము – 1748
2. ఆంబూర్ యుద్ధము – 1754
3, వందవాసి యుద్ధము – 1760
4. ఆర్కాట్ యుద్ధము – 1749

VI. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము.

1. చీకటి గది విషాదమును గురించి లఘు వ్యాఖ్యను వ్రాయుము.
2. ప్లాసీ యుద్ధము వలన ఆంగ్లేయులు పొందిన ప్రయోజనాలేవి?
3. బక్సార్ యుద్ధము ఏర్పడుటకు కారణములేవి?
4. మొదటి ఆంగ్ల – మైసూరు యుద్ధము ఏర్పడుటకు కారణాలేవి?
5. మూడవ ఆంగ్ల – మరాఠా యుద్ధము యొక్క ఫలితాలేవి?
6. సైన్య సహకార ఒప్పందములో సంతకం చేసిన రాజ్యాలను పేర్కొనుము.

VII. వివరముగా జవాబులిమ్ము.

1. రెండవ కర్ణాటక యుద్ధమును గురించి ఒక వ్యాసమును వ్రాయుము.
2. నాల్గవ ఆంగ్ల – మైసూరు యుద్ధమును గురించి వ్రాయుము.
3. ఆంగ్ల సామ్రాజ్య విస్తరణ కొరకు డల్హౌసీ ప్రభువు అమలు చేసిన నూతన సిద్ధాంతమును గురించి వివరింపుము.
4. భారతదేశంలో వెల్లస్లీ ప్రభువు ఆంగ్లేయుల ఆధిపత్యమును ఎట్లు విస్తరణ గావించెను?

VIII. అత్యున్నత ఆలోచన ప్రశ్న

1. భారతదేశంలో ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ విజయం సాధించుటకు కారణాలేవో విశ్లేషించుము.

IX. దేశ పట నైపుణ్యాలు

1. భారతదేశ పటమునందు క్రింది ప్రాంతాలను గుర్తించుము.

   1. ప్లాసీ 2. బక్సారు 3. పురంధర్

   4. ఆర్కాటు 5. వందవాసి

01_U2_His_Tel Med.indd 28 06/04/2024 15:04:07

X. జీవన నైపుణ్యాలు

1. హైదర్ అలీ మరియు టిప్పుసుల్తానుకు చెందిన చిత్రాలు, కథలు, కవితలు మరియు చారిత్రక విషయాలను సేకరించుము.

XI. ప్రకల్పనా కృత్యం

1. ఆంగ్లేయుల చేతిలో భారతీయ స్వదేశీ రాజులు పరాజయం పొందుటకు గల కారణాలను చర్చించుము.

పరిశీలనా గ్రంథాలు

1.Bipan Chandra - *History of Modern India,* Orient Blackswan Private Limited 2018.

2.R.C.Majumdar - *An Advance History of India* Macmillan and Co., Limited London 1953.

3.Vincent .A.Smith - *The Oxford History of India- From the Earliest Times to the end of* 1911 – 1919 – Oxford At The Clarendon press.

అంతర్జాల వనరులు

https://www.britannica.com

https://www.ducksters.com/

https://en.wikipedia.org/wiki/Indian_Civil_Service_(British_India)

అంతర్జాల కృత్యము

వ్యాపారం నుండి సామ్రాజ్యం వైపు

ఈ కృత్యం ద్వారా భారతదేశ పటాలను (వలసాధిక్య కాలం) గురించి తెలుసుకోగలరు.



సోపానాలు

- ఇవ్వబడిన URL లేదా QR కోడ్‌ను ఉపయోగించి అంతర్జాల వేదికలో ప్రవేశించుము.
- పేజీలో క్రింది వైపుగా వెళ్ళి period ను క్లిక్ చేయుము. ఉదా: COLONIAL MAPS
- పైనున్న icon ను క్లిక్ చేసి, దేశ పటాలను అధ్యయనం చేయుము. (ఉదా: చారిత్రక పటములు, 1750 – 1800)

CM15P

అంతర్జాల URL:

http://ektara.org/magazine/histmaps.html

01_U2_His_Tel Med.indd 29 06/04/2024 15:04:07

అధ్యాయము - 3

గ్రామీణ జీవనం మరియు సమాజం



అభ్యసన లక్ష్యాలు

- ఆంగ్ల ప్రభుత్వ పాలనలోని భూమిశిస్తు విధానము గురించి తెలుసుకొనుట.
- భూమిశిస్తు విధానము యొక్క లాభనష్టాలను అర్థం చేసుకొనుట.
- వ్యవసాయ సంక్షోభము మరియు రైతు తిరుగుబాట్లను గురించి తెలుసుకొనుట.

ACM1W

పరిచయం

వలస రాజ్యాల పాలనకు పూర్వము భారతదేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి యుండెను. వ్యవసాయం ప్రాథమిక వృత్తిగా యుండి చేనేత పరిశ్రమ, చక్కెర పరిశ్రమ, నూనె పరిశ్రమ వంటి ఇతర వృత్తులు వ్యవసాయముపై ఆధారపడి జరుగుచుండెను. ఆంగ్ల ప్రభుత్వము భారతదేశములో ప్రాచీన వ్యవసాయ పద్ధతిని మరియు భూమి శిస్తు విధానమును అనుసరించలేదు. శాశ్వత భూమి శిస్తు పద్ధతి, మహల్వారి పద్ధతి, రైత్వారి పద్ధతి అను మూడు ప్రధాన భూమి శిస్తు మరియు భూమి హక్కు విధానములను ఆంగ్ల ప్రభుత్వము ప్రవేశపెట్టెను. వ్యవసాయదారులకు వ్యతిరేకమైన ఆర్థిక విధానములు తర్వాతి కాలంలో వారిని తిరుగుబాట్లకు పురికొల్పినవి.

ఆంగ్ల ప్రభుత్వ పాలనలో భూమిశిస్తు విధానము

శాశ్వత భూమి శిస్తు పద్ధతి

1765వ సం॥ రాబర్ట్‌క్లైవ్ బెంగాల్, బీహార్ మరియు ఒరిస్సా ప్రాంతములలో దివానీ హక్కును పొందిన తరువాత, అక్కడ సాంవత్సరిక భూమిశిస్తు పద్ధతిని ప్రవేశపెట్టెను. వారన్ హేస్టింగ్స్ గవర్నరుగా పదవీ ప్రమాణము చేసిన తర్వాత, ఈ పద్ధతిని ఐదు సంవత్సరాల భూమిశిస్తు పద్ధతిగా మార్చి, మరలా సాంవత్సరిక పద్ధతినే అమలు చేసెను. కానీ, కారన్‌వాలిస్ ప్రభువు కారన్‌వాలిస్ ప్రభువు గవర్నరు అయిన తర్వాత, ఈ విధానమును 10 సంవత్సరాల భూమిశిస్తు పద్ధతిగా 1793వ సం॥ మార్పు చేసెను. దీనిని శాశ్వత భూమిశిస్తు పద్ధతి అని పిలిచిరి.



కారన్‌వాలిస్ ప్రభువు



ఈ పద్ధతిని బెంగాల్, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి ప్రాంతం మరియు ఉత్తర కర్ణాటక ప్రాంతాలలో అమలు చేసెను. ఇది బ్రిటిష్

01_U3_His_Tel Med.indd 30 06/04/2024 15:03:38

ఇండియా ప్రాంతంలో మొత్తం 19% విస్తరించి యుండెను. ఈ పద్ధతిని జమీందారి, జాగీర్దారి, మల్గుజారి మరియు బిష్వేదారి అను పలు రకాల పేర్లతో పిలిచిరి.

శాశ్వత భూమిశిస్తు పద్ధతి విశిష్ట లక్షణాలు

- ఆంగ్లేయ తూర్పు ఇండియా వర్తక సంఘమునకు సక్రమంగా పన్ను చెల్లించు వరకు జమీందారులు భూమికి హక్కుదారులుగా కొనసాగుదురు.
- వ్యవసాయదారుల నుండి పన్ను వసూలు చేయు ప్రభుత్వ ప్రతినిధులుగా జమిందార్లు పనిచేసిరి.
- జమీందార్లు వర్తక సంఘానికి చెల్లించవలసిన పన్ను స్థిరముగా నిర్ణయింపబడి ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ శిస్తును పెంచడానికి వీలులేదు.
- వ్యవసాయదారుల వద్ద వసూలు చేసిన 10/11 భాగం పన్నును జమీందారులు ఆంగ్ల ప్రభుత్వానికి చెల్లించిరి.
- జమీందార్లు, వ్యవసాయదారులకు పట్టా (లిఖిత సమ్మతిపత్రం)లను ఇచ్చిరి. దానిద్వారా వ్యవసాయదారులు ఆ భూములను సాగు చేయు కౌలుదారులుగా పరిగణింపబడిరి.
- సమస్త న్యాయ అధికారములు జమీందారుల నుండి తొలగించబడినవి.

లాభములు

- బంజరు భూములు మరియు అడవులు వ్యవసాయ భూములుగా మార్చబడినది.
- జమీందారులు భూమి యజమానులుగా ఉండిరి.
- న్యాయ నిర్ణేత బాధ్యతల నుండి జమీందారులు తొలగింపబడిరి.
- జమీందారులు ఆంగ్లేయ ప్రభుత్వానికి విశ్వాసపాత్రులుగా ఉండిరి.
- ఈ విధానం ఆంగ్ల ప్రభుత్వానికి స్థిరమైన మరియు శాశ్వత ఆదాయమును కల్పించినది.

నష్టాలు

- ఆంగ్ల ప్రభుత్వమునకు వ్యవసాయదారులతో ప్రత్యక్ష సంబంధం లేకుండెను.
- వ్యవసాయదారులు సంపూర్ణ హక్కులను కోల్పోయిరి. వారు జమీందారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడిరి.
- వ్యవసాయదారులను దాదాపు బానిసలుగా నడిపించిరి.
- ఈ పద్ధతి వలన జమీందారులు సోమరితనంతో విలాసవంతంగా జీవించిరి.
- బెంగాలులో పలు గ్రామాలలో జమీందారులకు, వ్యవసాయదారులకు మధ్య అనేక ఘర్షణలు ఏర్పడినవి.

రైత్వారి పద్ధతి



థామస్ మన్రో

రైత్వారి పద్ధతిని 1820వ సం॥ థామస్ మన్రో మరియు కెప్టన్ రీడ్ ప్రవేశపెట్టిరి. ఈ పద్ధతిని మదరాసు, బొంబాయి, అస్సాంలోని కొన్ని ప్రాంతాలు మరియు కూర్గ్ వంటి బ్రిటిష్ ఇండియా ప్రధాన మాగాణాలలో అమలుచేసిరి. ఈ పద్ధతి ద్వారా భూమి హక్కు వ్యవసాయదారులకే అప్పగించబడినది. దాని వలన రైతులు భూమికి యజమానులైరి. ఆంగ్ల ప్రభుత్వం నేరుగా రైతుల నుండి పన్ను వసూలు చేసెను. ప్రారంభంలో పంట ఉత్పత్తిలో 1/2 వంతు పన్నుగా నిర్ణయించిరి. తర్వాత దీనిని థామస్ మన్రో మూడింట ఒక భాగంగా తగ్గించెను. ఈ పద్ధతిలో మట్టిసారము మరియు పంట స్వభావము ఆధారంగా పన్ను నిర్ణయించిరి.

సాధారణముగా 20 లేక 30 సంవత్సరాలకు ఒకసారి కౌలును సవరించిరి. వ్యవసాయదారుల స్థితిగతులకు మిక్కిలి భద్రత యుండెను. ఈ పద్ధతిలో ప్రభుత్వానికి రైతులతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడినది. వాస్తవంగా ప్రభుత్వం వ్యవసాయదారుల నుండి భూమిశిస్తును పన్ను రూపంలో కాకుండా కౌలు రూపంలో వసూలు చేసెను.

రైత్వారి పద్ధతి యొక్క విశిష్ట లక్షణాలు

- భూమిశిస్తు ఒప్పందం నేరుగా వ్యవసాయదారులతో కుదుర్చుకొనెను.

01_U3_His_Tel Med.indd 31 06/04/2024 15:03:38

- భూమి కొలత మరియు పంటల దిగుబడి లెక్కించబడినది.
- ప్రభుత్వం పంట దిగుబడి ఆధారంగా 45 నుండి 55 శాతం వరకు పన్ను నిర్ణయించినది.

రైత్వారి పద్ధతి ఫలితాలు

- చాలా ప్రాంతాలలో భూమి శిస్తు మిక్కిలి అధికముగా నిర్ణయింపబడెను. మంచి అదును కాలంలో కూడా వ్యవసాయదారులు భూమి శిస్తు చెల్లించుటకు మిక్కిలి శ్రమ పడిరి.
- ప్రభుత్వం జమీందారులకు బదులుగా వ్యవసాయదారులను పీడించినది.

మహల్వారి పద్ధతి



విలియం బెంటింగ్ ప్రభువు

మహల్వారి పద్ధతి హోల్ట్ మెకంజీ మానస పుత్రిక. ఇది జమీందారీ పద్ధతి యొక్క పునర్నవీకరణ రూపము. దీనిని 1822వ సం॥ గంగా నదీతీర ప్రాంతాలు, మధ్య ఇండియా ప్రాంతాలు, వాయువ్య మాగాణాలు మరియు పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో అమలు చేసిరి. రాబర్ట్ మార్టిన్స్ బర్డ్ మార్గదర్శకత్వంలో 1833వ సం॥ విలియం బెంటింగ్ ప్రభువు ఈ పద్ధతిలో కొన్ని ప్రధాన మార్పులను తీసుకుని వచ్చెను. ఈ పద్ధతిలో మహల్ లేక గ్రామం పండించిన పంటల ఆధారంగా శిస్తు లెక్కించబడినది. మహల్ ప్రాంతంలో సమస్త భూయజమానులు పన్నులు చెల్లించు సమిష్టి బాధ్యతను కలిగియుండిరి. ప్రారంభంలో మొత్తం పంట దిగుబడిలో మూడింట రెండు భాగాలు భూమి శిస్తుగా నిర్ణయించబడినది. తర్వాత, విలియం బెంటింగ్ ప్రభువు మొత్తం పంట దిగుబడిలో భూమి శిస్తును 50 శాతానికి తగ్గించెను. ఈ పద్ధతిలో భూమి శిస్తును గ్రామమంతటా వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించుటకు ఒక గ్రామ అధ్యక్షున్ని నియమించిరి. ఈ పద్ధతిని మొట్టమొదటగా ఆగ్రా, అయోధ్యలో అమలుపరిచిరి. తరువాత సమాఖ్య మాగాణములు, ఇతర ప్రాంతాలకు విస్తరించిరి. ఈ పద్ధతిలో కూడా అధిక భారం వ్యవసాయదారులపైనే పడినది.

మహల్వారి పద్ధతి విశిష్ట లక్షణాలు

- గ్రామ జమీందారు ప్రభుత్వానికి, గ్రామ ప్రజలకు మధ్యవర్తిగా పనిచేసిరి.
- ఈ పద్ధతిలో గ్రామవారీ పన్ను లెక్కింపు ఉండెను. ఒక వ్యక్తి అనేక గ్రామాలను తన ఆధీనంలో ఉంచుకొని ఉండెను.
- గ్రామీణ భూములకు గ్రామ ప్రజలే హక్కుదారులుగా ఉండిరి.
- గ్రామ భూములు సంబంధిత గ్రామ ప్రజలకే చెందును.

మహల్వారి పద్ధతి ఫలితాలు

- గ్రామ జమీందారు, ప్రత్యేక అధికారములను కలిగియుండి, తమ స్వలాభం కోసం వాటిని దుర్వినియోగం చేసిరి.
- ఈ పద్ధతి వ్యవసాయదారులకు లాభదాయకంగా లేకుండెను.
- ఇది జమిందారీ పద్ధతి యొక్క కొత్త రూపమే అయిననూ, గ్రామీణ ఉన్నత వర్గాల వారికే లాభం చేకూర్చెను.

వ్యవసాయదారులపై ఆంగ్లేయ భూమి శిస్తు విధానం యొక్క ప్రభావం

- సమస్త భూమిశిస్తు పద్ధతులు వీలైనంతవరకు భూమి ద్వారా అధిక మొత్తంలో ఆదాయమును పొందెడి సాధారణ అంశంగానుండెను. దీనివలన భూవిక్రయాలు మరియు భూకబ్జాలు అధికమయ్యెను.
- వ్యవసాయదారులు అధిక పన్ను భారం మోయవలసి వచ్చెను. అధిక పన్ను భారం మరియు కరువు కాటకములు వలన ప్రజలు పేదరికముతోను, అప్పులబాధతోను అవస్థలు పడిరి. దీని వలన రైతులు అధిక వడ్డీలకు ఋణములిచ్చు వారి వద్దకు వెళ్ళిరి. వారు రైతుల వద్ద నుండి భూమిని తీసుకొని గొప్ప ధనవంతులైరి.

01_U3_His_Tel Med.indd 32 06/04/2024 15:03:38

- జమీందారులు, వడ్డీ వ్యాపారులు, న్యాయవాదులు పేద రైతులను దోచుకొనిరి.
- సుస్థిరతతో కొనసాగిన భారత గ్రామీణ భారతావని చలించి పోయినది.
- ఆంగ్లేయుల దిగుమతి వస్తువుల వలన భారత కుటీర పరిశ్రమలు క్షీణించినవి. వ్యవసాయదారులు ఆదాయము కొరకు మరో దారి లేక కష్టపడిరి.
- ప్రాచీన సాంప్రదాయాల స్థానంలో క్రొత్త చట్టాలు, న్యాయస్థానాలు, రుసుము, న్యాయవాదులు, తీర్పులు ఆచరణకు వచ్చెను.
- భూమికి నిజమైన హక్కుదారులుగా ఉత్పత్తిలో అధిక భాగాన్ని పొందాల్సిన వ్యవసాయదారుల కష్టార్జితము ఆంగ్లేయులు అవలంభించిన విధానాల వలన, ప్రభుత్వ అధికార వర్గాలకు లాభించినది.

రైతుల తిరుగుబాట్లు

భారతదేశంలో ఆంగ్ల ప్రభుత్వము వ్యవసాయ రంగంలో అనేక మార్పులను తీసుకొని వచ్చెను. క్రొత్త వ్యవసాయ పద్ధతుల వలన ప్రాచీన వ్యవసాయ విధానం పతనమయ్యెను. జమీందారులు భూయజమానులైరి. రైతుల కష్టార్జితాన్ని వీలైనంతవరకు జమీందారులు దోచుకొనిరి. వ్యవసాయదారుల జీవనం కడు దయనీయంగా ఉండెను. వారివి హద్దులు లేని దోపిడీ అని తెలుసుకొన్న వ్యవసాయదారులు తమను తాము కాపాడుకొనుటకు 19 మరియు 20వ శతాబ్దములలో ఆంగ్లేయులకు, జమీందారులకు వ్యతిరేకంగా పలు తిరుగుబాట్లను ప్రారంభించిరి.

సంథాల్ తిరుగుబాటు (1855 – 56)

1855 – 56వ సం॥ మొట్టమొదటగా వ్యవసాయదారులు చేసిన తిరుగుబాటును "సంథాల్ తిరుగుబాటు" అని పిలిచిరి. బీహార్‌లోని రాజ్‌మహల్ కొండలు సమీప ప్రాంతములలో సంథాల్ ప్రజలు వ్యవసాయం చేయుచుండిరి. సంథాల్ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొన్న పట్టణ భూకబ్జాదారులు మరియు వడ్డీ వ్యాపారులు వారి భూములను అపహరించుటను ప్రారంభించిరి. ఇది వారిలో చేదు అనుభవాన్ని ఏర్పరచి, 1855వ సం॥ సాయుధ తిరుగుబాటుకు దారితీసినది. దైవాజ్ఞగా భావించిన సంథాల్‌లు తమను ఇతర దేశస్థుల దురాక్రమణ నుండి విడిపించుకొని, సొంత ప్రభుత్వాన్ని ఏర్పరచుకొనుటకు సిద్దు మరియు కన్హు అను ఇద్దరు సంథాల్ సోదరుల నాయకత్వంలో 10,000 మంది వీరులు ఒకటిగా చేరిరి. ఈ సంఘటిత తిరుగుబాటు, ఒక నెల వ్యవధిలో బలమైన శక్తిగా రూపొందెను. ఐరోపా రైతులు, ఆంగ్లేయ అధికారులు, రైల్వే ఇంజనీర్లు, జమీందారులు మరియు వడ్డీ వ్యాపారుల ఇళ్ళను తిరుగుబాటుదారులు ముట్టడించిరి. ఈ తిరుగుబాటు ఫిబ్రవరి 1856 వరకు కొనసాగినది. విప్లవ నాయకులను ఖైదు చేసిన తర్వాత తిరుగుబాటు తీవ్రంగా అణచివేయబడినది. దీని తరువాత సంథాల్‌లు నివసించిన ప్రాంతాలను సంథాల్ పరగణాలుగా ప్రభుత్వం ప్రకటించినది. తద్వారా సంథాల్ ప్రజల భూములను మరియు వారి గుర్తింపును విదేశీ దురాక్రమణల నుండి రక్షణ కల్పించెను.



సంథాల్ తిరుగుబాటు

నీలిమందు (ఇండిగో) విప్లవము (1859 – 60)

బెంగాల్ నీలిమందు రైతులు చేపట్టిన సమ్మె చాలా తీవ్ర రూపందాల్చి రైతు విప్లవముగా వ్యాప్తి చెందినది. ఐరోపా నీలిమందు క్షేత్ర యజమానులు కౌలు రైతులకు మిక్కిలి నష్టాన్ని కలిగించే నీలిమందు పంటలను పెంచమని రైతులను బలవంతపెట్టిరి. కౌలు రైతులు పండించు నీలిమందు మొక్కలను తమకు తక్కువ ధరకు విక్రయించాలని ముందుగానే నగదును తీసుకోమని బలవంత పెట్టిరి. ఇది ఐరోపా వారికి లాభం చేకూర్చినది. ఇంకనూ, మనుష్యులను

01_U3_His_Tel Med.indd 33 06/04/2024 15:03:38

అక్రమ రవాణా చేయడం, దోపిడీ చేయడం, కొరడాతో కొట్టడం, ఆహుతి చేయడం మొదలగు దారుణములు జరిగెను. సెప్టెంబర్ 1859లో దిగంబర్ బిస్వాస్ మరియు బిష్ణు చరణ్ బిస్వాస్ నాయకత్వమున దియా జిల్లాలోని తిరుగుబాటుదారులు నీలిమందు పంటలను పండించడం వదిలిపెట్టిరి. తర్వాత ఐరోపా పరిశ్రమలకు నిప్పు పెట్టిరి. తిరుగుబాటు ఇతర ప్రాంతాలకు వ్యాపించినది. పరిస్థితిని అదుపు చేయుటకు ప్రభుత్వం 1860 సంవత్సరంలో ఒక ఇండిగో కమిషన్‌ను ఏర్పాటు చేసెను. ఈ కమిషన్ ప్రతిపాదనలు 1862 చట్టం VI వ భాగంలో చేర్చబడినది. బెంగాల్‌లోని నీలిమందు రైతులు బీహార్ మరియు ఉత్తరప్రదేశ్‌కు వలస వెళ్ళిరి. హిందూ దేశ భక్త (Hindu Patriot) అను వార్తాపత్రిక రైతుల యొక్క దీనావస్థలను వెలుగులోకి తెచ్చినది. అదేవిధంగా, దీనబంధు మిత్రా అను రచయిత నీలిమందు రైతుల బాధలను ప్రజలకు మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడానికి నీల్ దర్పణ్ (Nil-Darpan) అను నాటకాన్ని రచించెను.



ఇండిగో తిరుగుబాటు

పాబ్నా తిరుగుబాటు (1873 – 76)

పాబ్నా రైతుల ఉద్యమం జమీందారుల అణచివేత విధానానికి వ్యతిరేకంగా బెంగాల్‌లోని పాబ్నానందు ప్రారంభమయ్యెను. దీనిని కేసబ్‌చంద్రరాయ్ నడిపించెను. జమీందార్లు చట్ట వ్యతిరేకంగా రైతుల నుండి దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేసిరి. అంతేగాక అధిక పన్నులు విధించి, కౌలు పెంచి బలవంతపు వసూళ్ళు చేసిరి. రైతులు కౌలు చెల్లించలేదు. అబద్దపు కారణాలను చెప్పి రైతులు కౌలు భూముల నుండి తొలగింపబడిరి.

జమీందారుల దౌర్జన్యాలను భరించలేని రైతులు సమూహముగా ఏర్పడి గ్రామాలకు వెళ్ళి, తమ బాధలను తెలియజెప్పి ఇతర రైతులను కూడా తమతో కలుపుకొని తిరుగుబాటు ఖర్చులకుగాను రైతుల నుండి నిధులను సేకరించిరి. తిరుగుబాటు దశలవారీగా పాబ్నా అంతటా వ్యాపించి, తర్వాత తూర్పు బెంగాల్‌లోని ఇతర జిల్లాలకు వ్యాప్తి చెందెను. ఆ ప్రాంతం అంతటా రైతు సంఘాలను ఏర్పరచిరి. తిరుగుబాటు యొక్క ప్రధాన లక్ష్యం చట్టమును వ్యతిరేకించునదిగా ఉండెను.

జమీందార్లు రైతులను బలవంతంగా లొంగిపొమ్మన్నప్పుడు మాత్రమే చిన్నచిన్న హింసాత్మక ఘటనలు జరిగినవి. తిరుగుబాటు సమయంలో జమీందారుల ఇళ్ళను దోచుకున్న సంఘటనలు కొన్ని జరిగెను. కోర్టు ఆజ్ఞలను పోలీసులు పాటించుటకు ప్రయత్నించు సమయంలో, దానిని ఎదిరించి రైతులు రక్షకభట నిలయాలపైన కొన్ని హింసాత్మక దాడులను కొనసాగించిరి. జమీందారులు మరియు వారి బినామీలు కొందరు ప్రాణాలు కోల్పోయిరి. మరికొందరు గాయపడిరి. తిరుగుబాటు ద్వారా రైతులు చట్టంపై అవగాహన పెంచుకొని వారి చట్ట హక్కులను తెలుసుకొనిరి. ప్రజలను ఐక్యపరచి సంఘాలను ఏర్పరచి, శాంతియుత పద్ధతిలో పోరాడు శక్తిని, బలమును, అవగాహనను పెంచుకొనిరి.

దక్కను తిరుగుబాటు (1875)

1875 వ సంవత్సరం పూనా జిల్లాలోని రైతులు ఒక తిరుగుబాటును చేపట్టిరి. దానినే దక్కను తిరుగుబాటు అని పిలిచిరి. ఆ ప్రాంతపు రైతులు ప్రారంభంలో నిరంతరం తమ భూములను స్వాధీనము చేసుకొనే స్థానిక వడ్డీ వ్యాపారులను వ్యతిరేకించి తిరుగుబాటు చేసిరి. పూనా జిల్లాలోని ఒక గ్రామంలో పథకం ప్రకారం రైతులను మోసపుచ్చి, ఆస్తిని అపహరించిన వడ్డీ వ్యాపారిని గ్రామం నుండి బహిష్కరించినపుడు, తిరుగుబాటు ప్రారంభమైనది. ఇంకను, ఈ తిరుగుబాటు

01_U3_His_Tel Med.indd 34 06/04/2024 15:03:38



దశలవారీగా 33 గ్రామాలకు వ్యాపించినది. రైతులు మార్వారి షావుకార్ల సంపదను దోచుకొనిరి. షావుకార్లు, పోలీసుల సహాయం కోరి వెళ్ళినపుడు పోరాటము ఒక హింసాకాండగా మారినది. సైనిక దళాన్ని రప్పించి తిరుగుబాటు అణచివేయబడెను. ఈ తిరుగుబాటు ఫలితంగా "దక్కన్ రైతుల రక్షణ చట్టం" రూపొంది, తద్వారా రైతుల కొన్ని ముఖ్యమైన కోరికలు నెరవేర్చబడినవి.

పంజాబ్ రైతు ఉద్యమం (1890 – 1900)

పట్టణ వడ్డీ వ్యాపారుల నుండి అప్పులను పొంది, అప్పును తిరిగి చెల్లింపలేని పరిస్థితులలో తమ భూమిని వడ్డీ వ్యాపారులు దురాక్రమణ చేయగా, అతి వేగముగా స్పందించి అడ్డుకొనిన పంజాబ్ రైతులు తిరుగుబాటు చేసిరి. భారతదేశంలోని ఆంగ్లేయ ప్రభుత్వము ఈ ప్రాంతాలలో ఎటువంటి తిరుగుబాటు జరుగుటను సహించలేకపోయెను. దానికి కారణం ఆ ప్రాంతం నుండియే ఆంగ్లేయ సైన్యానికి సిపాయిలు పెద్ద సంఖ్యలో నియమించబడియుండిరి. పంజాబ్ రైతులను రక్షించుటకు 1900 వ సంవత్సరం "పంజాబ్ భూ అన్యాక్రాంత చట్టం" అమలుపరచిరి. దీనిని ఒక ప్రయోగాత్మక పద్ధతిలో ప్రవేశపెట్టి, ఒకవేళ పంజాబ్‌లో ఈ చట్టం గొప్పగా విజయవంతమైతే భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించవచ్చని భావించిరి. ఈ చట్టం ప్రకారము పంజాబ్ ప్రజలను మూడు రకాలుగా వర్గీకరించిరి. చట్టబద్ధ రైతులు, వ్యవసాయ వర్గాలు, వడ్డీ వ్యాపారులతో సహా ఇతర ప్రజలు. మొదటి వర్గ ప్రజలు, ఇతర రెండు వర్గాల ప్రజలకు భూమిని విక్రయించుట మరియు తాకట్టు పెట్టుట పైన పలు నిబంధనలు విధింపబడెను.

01_U3_His_Tel Med.indd 35 06/04/2024 15:03:38

చంపరాన్ సత్యాగ్రహం (1917 – 18)



చంపరాన్ సత్యాగ్రహం

బీహార్ రాష్ట్రంలోని చంపరాన్ ప్రాంతంలో ఐరోపా తోట రైతులు చట్టాన్ని అతిక్రమించి మానవత్వం లేని పద్ధతిలో మిక్కిలి దారుణమైన ధరకు నీలిమందు సాగుబడిని చేసిరి. ఇది పూర్తిగా న్యాయసమ్మతం కానిది. నీలిమందు రైతులు తమ మొత్తం భూమిలో 3/ 20 వంతు మాత్రం నీలిమందును సాగుబడి చేసి, దానిని ఐరోపా తోట రైతులకు వారు నిర్ణయించిన ధరలకే విక్రయించుటకు, చంపరాన్ టిన్‌కతియా వ్యవస్థ ప్రకారం కట్టుబడి ఉండిరి. ఇంకను వారు ఐరోపా తోట రైతుల నుండి చట్టవిరోధ దోపిడీ మరియు అణిచివేతకు గురియైనారు. ఇటువంటి రైతుల సమస్యలను తెలుసుకొన్న మహాత్మాగాంధీ వారికి సహాయమందించుటకు ముందుకు వచ్చెను. ప్రభుత్వం ఒక విచారణ కమిటీని ఏర్పరచి మహాత్మాగాంధీని ఆ కమిటీలో సభ్యునిగా నియమించిరి. రైతుల కోరికలను పరిశీలించి మే, 1918వ సం॥ "చంపరాన్ వ్యవసాయ చట్టం" రూపొందించిరి.

ఖేడా (కైరా) సత్యాగ్రహం (1918)

1918వ సం॥ గుజరాత్‌లోని ఖేడా జిల్లాలో ఎడతెగని కరువు కాటకముల కారణంగా వ్యవసాయం క్షీణించింది. కానీ, భూమి పన్ను పూర్తిగా చెల్లించాలని రైతులను ప్రభుత్వం పీడించెను. దీని కారణంగా 1918వ సం॥ ఖేడా జిల్లాలో స్థానిక రైతులు పన్ను రహిత ఉద్యమాన్ని ప్రారంభించిరి. ఈ ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించెను.

కరువు కాటకాల పరిస్థితులను ప్రభుత్వానికి తెలియజేసి సంపూర్ణంగా భూమిశిస్తును రద్దు పరచాలని సత్యాగ్రహ పద్ధతిలో పోరాటానికి గాంధీజీ రైతులను ప్రోత్సహించెను. ఇంకను రైతులు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొనుటకు ఉత్తేజపరచెను. గాంధీజీ ఆహ్వానానికి ముందెన్నడూలేని విధంగా రైతుల మద్దతు లభించెను. ప్రభుత్వం రైతులతో ఒక పరిష్కారానికి రావాలని నిర్ణయించెను. ఈ తరుణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్య నాయకుడుగా ఉద్భవించెను.

మోప్లా తిరుగుబాటు (1921)



మోప్లా ఖైదీలు

మలబార్ (కేరళ)లోని ముస్లిం మోప్లా వ్యవసాయదారులను హిందూ జమీందార్లు (జన్మిస్) మరియు ఆంగ్ల ప్రభుత్వం అణచివేసి పీడించిరి. ఇదియే మోప్లా తిరుగుబాటుకి ప్రధాన కారణము.

ఏప్రిల్ 1920లో జరిగిన మలబార్ జిల్లా సమావేశము వలన మోప్లా రైతులు ఉత్తేజాన్ని పొందిరి. ఆ సమావేశం కౌలు రైతులకు మద్దతునిచ్చెను. భూస్వాములు – కౌలుదారులకు మధ్య సత్సంబంధమును పెంపొందించుటకు ఒక చట్టాన్ని రూపొందించమని కోరిరి. 1921 ఆగస్టు నెలలో మోప్లా రైతులు, జమీందారుల అణచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటులో పాల్గొనిరి. తిరుగుబాటు ప్రారంభంలో మోప్లా రైతులు రక్షకభట నిలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, సమాచార కార్యాలయాలు, అణచివేతకు గురి చేసిన భూస్వాములు మరియు వడ్డీ వ్యాపారుల ఇళ్లపై దాడులు జరిపిరి. కానీ, 1921 డిశెంబర్‌లో ఆంగ్ల ప్రభుత్వం దయాదాక్షిణ్యం లేకుండా కఠినమైన పద్ధతిలో మోప్లా తిరుగుబాటును అణచివేసెను. అధికారిక లెక్కలు ప్రకారం, ప్రభుత్వం

01_U3_His_Tel Med.indd 36 06/04/2024 15:03:38

తలదూర్చిన కారణంగా 2337 మంది మోప్లా తిరుగుబాటుదారులు మరణించిరి. 1650 మంది గాయపడిరి. 45,000 మందికి పైగా చెరసాలలో బంధింపబడిరి.

బర్డోలి సత్యాగ్రహము (1929 – 30)



బర్డోలి సత్యాగ్రహము

1928 వ సంవత్సరంలో ప్రభుత్వం భూమిశిస్తును 30 శాతం పెంచుటకు ప్రణాళిక రూపొందించెను. దీనిని వ్యతిరేకిస్తూ రైతులు సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో పెంచిన భూమిశిస్తు చెల్లించుటను వ్యతిరేకించి నిరసన తెలిపిరి. ఫిబ్రవరి 12, 1928లో పన్ను రహిత ఉద్యమాన్ని ప్రారంభించిరి. ఇందులో పెద్ద సంఖ్యలో స్త్రీలు కూడా పాల్గొనిరి.

1930వ సం॥ బర్డోలిలో పన్ను చెల్లింపుకు వ్యతిరేకత తెలిపిన రైతులు తమ భూములను తక్కువ ధరకు వేలం వేసి అమ్ముటకు సిద్ధంగా యుండిరిగాని, ప్రభుత్వానికి ఇచ్చుటకు నిరాకరించిరి. కానీ ప్రభుత్వం భూమిని దురాక్రమణ చేసుకొని వేలములో విక్రయించినది. అయితే, 1937 లో కాంగ్రెస్ పరిపాలనకు వచ్చిన వెంటనే రైతుల భూములన్నింటిని, వారికే తిరిగి అప్పగించెను.

సారాంశము

- ఆంగ్ల ప్రభుత్వం భారతదేశ ప్రాచీన వ్యవసాయ పద్ధతిని మరియు భూమిశిస్తు పద్ధతులను అంగీకరించలేదు.
- కారన్‌వాలిస్ ప్రభువు 1793వ సం॥ శాశ్వత భూమిశిస్తు విధానమును ప్రవేశపెట్టెను.
- థామస్ మన్రో మరియు కేప్టెన్ రీడ్ 1820వ సంవత్సరం రైత్వారీ పద్ధతిని ప్రవేశ పెట్టిరి.
- మహల్వారి పద్ధతి హోల్ట్ మెకంజీ యొక్క మానస పుత్రిక.
- రాజమహల్ కొండలకు సమీపమున గల భూమిని సంథాల్ ప్రజలు సాగు చేయుచుండిరి.
- దీనబంధు మిత్రా బెంగాలీ భాషలో నీల్ దర్పణ్ అను నాటకమును రచించెను.
- పూనా జిల్లాలోని రైతులు 1875వ సంవత్సరం ఒక తిరుగుబాటును చేపట్టిరి. ఈ ఘటనను "దక్కన్ తిరుగుబాటు" అని పిలిచిరి.
- 1900 లో "పంజాబ్ భూ అన్యాక్రాంత చట్టం" రూపొందించబడినది.
- ఆగస్టు 1921 లో మోప్లా రైతులు జమీందార్ల అణచివేత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిరి.
- బర్డోలి (గుజరాత్) రైతులు, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆందోళనలు చేపట్టిరి.

పదకోశము

Apparatus	new system	క్రొత్త సిద్ధాంతము
Claimants	a person making a claim	హక్కుదారులు
Cultivator	a person who cultivates the land	వ్యవసాయదారుడు లేక రైతు
Encroachment	intrusion on	అతిక్రమించడం
Moneylender	a person who lends money to people, at a high rate of interest	వడ్డీ వ్యాపారులు
Predominantly	mainly	ప్రధానమైన
Tenants	a person who occupies land rented from a land lord	కౌలుదారులు

01_U3_His_Tel Med.indd 37 06/04/2024 15:03:38

మూల్యాంకనము

LO78N

I. సరియైన జవాబు ఎన్నుకొనుము.

1. జాగిర్దారీ, మల్గుజారీ, బిస్వేదారి వంటి పేర్లతో పిలిచే భూమిశిస్తు పద్ధతి ఏది?
   అ) మహల్వారి పద్ధతి
   ఆ) రైత్వారి పద్ధతి
   ఇ) జమిందారీ పద్ధతి
   ఈ) ఇవేవీకావు
2. ఏ గవర్నర్ జనరల్ కాలంలో బెంగాల్‌నందు శాశ్వత భూమిశిస్తు పద్ధతి అమలు పరచబడినది?
   అ) హేస్టింగ్స్ ప్రభువు ఆ) కారన్‌వాలిస్ ప్రభువు
   ఇ) వెల్లస్లీ ప్రభువు ఈ) మింటో ప్రభువు
3. మహల్వారి పద్ధతిలో 'మహల్' అనగానేమి?
   అ) ఇల్లు ఆ) భూమి
   ఇ) గ్రామం ఈ) అంతఃపురం
4. మహల్వారి పద్ధతి ఏ ప్రాంతంలో అమలు పరచబడినది?
   అ) మహారాష్ట్ర ఆ) మద్రాసు
   ఇ) బెంగాల్ ఈ) పంజాబ్
5. మహల్వారి పద్ధతిని ప్రవేశపెట్టిన గవర్నరు ఎవరు?
   అ) హేస్టింగ్స్ ప్రభువు
   ఆ) కారన్‌వాలిస్ ప్రభువు
   ఇ) వెల్లస్లీ ప్రభువు
   ఈ) విలియం బెంటింగ్ ప్రభువు
6. ఆంగ్లేయులు రైత్వారి పద్ధతిని అమలు చేయని ప్రాంతం ఏది?
   అ) బొంబాయి ఆ) మద్రాసు
   ఇ) బెంగాల్ ఈ) ఏవీ కావు
7. నీలిమందు తిరుగుబాటు ఎవరి నాయకత్వంలో జరిగెను?
   అ) మహాత్మా గాంధీ
   ఆ) కేసబ్ చంద్రరాయ్
   ఇ) దిగంబర్ బిస్వాస్ మరియు బిష్ణు బిస్వాస్
   ఈ) సర్దార్ వల్లభాయ్ పటేల్
8. బర్థోలి సత్యాగ్రహం ఎవరి నాయకత్వంలో జరిగెను?
   అ) సర్దార్ వల్లభాయ్ పటేల్
   ఆ) మహాత్మాగాంధీ
   ఇ) దిగంబర్ బిస్వాస్
   ఈ) కేసబ్ చంద్రరాయ్

II. ఖాళీలను పూరింపుము

1. పునర్నవీకరణ జమీందారీ పద్ధతి _____.
2. మహల్వారి పద్ధతి _____ యొక్క మానస పుత్రిక.
3. నీలిమందు తిరుగుబాటు _____ లో ప్రారంభమయ్యెను.
4. మోప్లా తిరుగుబాటు _____ లో జరిగెను.
5. చంపరాన్ వ్యవసాయ చట్టం అమలుపరచబడిన సంవత్సరం _____

III. జతపరచుము.

1.	శాశ్వత భూమిశిస్తు విధానము	మద్రాసు
2.	మహల్వారి పద్ధతి	నీలిమందు రైతుల దురవస్థ
3.	రైత్వారి పద్ధతి	వాయువ్య మాగాణం
4.	నీల్ దర్పణ్	బెంగాల్
5.	సంథాల్ తిరుగుబాటు	మొదటి రైతు తిరుగుబాటు

IV. తప్పు, ఒప్పులను గుర్తించుము

1. వారన్ హేస్టింగ్స్ ఐదు సంవత్సరాల భూమి శిస్తు విధానాన్ని ప్రవేశపెట్టెను.
2. రైత్వారి పద్ధతిని థామస్ మన్రో ప్రవేశపెట్టెను.
3. గుజరాత్‌లోని యూసుఫ్‌సాహి పరగణాలో పాబ్నా తిరుగుబాటు జరిగినది.
4. "పంజాబ్ భూ అన్యాక్రాంత చట్టం" 1918 లో అమలుపరచబడినది.

01_U3_His_Tel Med.indd 38 06/04/2024 15:03:38

V. క్రింద ఇవ్వబడిన వాక్యాలను పరిశీలించి సరియైన జవాబునకు(✓) గుర్తించుము.

1. క్రింద ఇవ్వబడిన వాటిలో జమిందారి పద్ధతిని గూర్చి సరికాని వాక్యము ఏది?

అ) ఈ పద్ధతి 1793 వ సం॥ పరిచయం చేయబడినది.

ఆ) జమిందార్లు భూమికి యజమానులుగా ఉందురు.

ఇ) ఈ పద్ధతిలో రైతులకు శాశ్వత ఆదాయము లభించును.

ఈ) భారతదేశ మొత్తం భూవైశాల్యములో 19% ఈ పద్ధతి అమలు చేయబడినది.

2. భారతదేశంలో జరిగిన వ్యవసాయ తిరుగుబాటు గూర్చి సరియైన వాక్యం ఏది?

అ) సంథాల్ తిరుగుబాటు బెంగాల్‌లో జరిగెను.

ఆ) నీల్ దర్పణ్ అను నాటకమును దీనబంధుమిత్రా రచించెను.

ఇ) దక్కన్ తిరుగుబాటు 1873 వ సం॥ పూనాలోని ఒక గ్రామంలో ప్రారంభించబడినది.

ఈ) మోప్లా తిరుగుబాటు తమిళనాడులో జరిగెను.

VI. క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో జవాబులను రాయండి.

1. శాశ్వత భూమి శిస్తు విధానము యొక్క ప్రత్యేక లక్షణాలు రెండింటిని వ్రాయండి.
2. రైత్వారి పద్ధతి యొక్క ప్రత్యే లక్షణాలేవి?
3. మహల్వారి పద్ధతి యొక్క ఫలితాలను తెలుపుము.
4. 1859 – 60 లో జరిగిన నీలిమందు తిరుగుబాటుకు కారణమేమి?
5. చంపరాన్ సత్యాగ్రహంలో మహాత్మా గాంధీ పాత్ర ఎట్టిది?
6. బర్దోలి సత్యాగ్రహంలో వల్లభాయ్ పటేల్ యొక్క పాత్రను గురించి వ్రాయుము.

VII. విపులముగా జవాబులిమ్ము

1. శాశ్వత భూమి శిస్తు విధానం యొక్క లాభనష్టాలను వివరింపుము.
2. ఆంగ్లేయుల భూమి శిస్తు విధానాలు భారతీయ రైతులపై ఎటువంటి ప్రభావాన్ని చూపినది?
3. మోప్లా తిరుగుబాటును గూర్చి వివరించండి.

VIII. అత్యున్నత ఆలోచనా ప్రశ్న

1. ఆంగ్లేయులు పన్నులు దోపిడీ మాత్రమే కాకుండా, ఇతర ఏ పద్ధతులలో భారతీయ రైతుల భూములను దోచుకొనిరి?

IX. ప్రాజెక్టు కృత్యములు

1. గాంధీజీ అహింస మరియు సత్యాగ్రహ సిద్ధాంతాలలో మిక్కిలి చెప్పుకోదగిన అంశాలు ఏవి? వాటిని గురించి సమాచారమును సేకరించండి.
2. మీ పాఠశాలలో ప్రాచీన మరియు నవీనకాల వ్యవసాయదారులకు మధ్యగల సారూప్యతలను వివరించు ఒక ప్రదర్శనను ఏర్పాటు చేయుము.

పరిశీలనా గ్రంథాలు

1.Bipan Chandra - *History of Modern India,* Orient Blackswan Private Limited 2018.

2. R.C.Majumdar - *An Advance History of India* Macmillan and Co., Limited London 1953.

3.Vincent .A.Smith - *The Oxford History of India - From the Earliest Times to the end of* 1911 – 1919 – Oxford At The Clarendon press

అంతర్జాల వనరులు

https://www.britannica.com

https://www.ducksters.com/

https://en.wikipedia.org/wiki/Permanent_Settlement

https://en.wikipedia.org/wiki/Ryotwari

https://en.wikipedia.org/wiki/Mahalwari

01_U3_His_Tel Med.indd 39 06/04/2024 15:03:39

అధ్యాయము - 4

ప్రజా తిరుగుబాటు



అభ్యసన లక్ష్యాలు

- తమిళనాడులో పాలయక్కారుల (పాలెగార్ల) వ్యవస్థను గురించి తెలుసుకొనుట.
- బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటునందు పులిదేవర్ మరియు కట్టబొమ్మన్‌ల పాత్రను గురించి అర్థం చేసుకొనుట.
- దక్షిణ భారతదేశ తిరుగుబాటును గురించి తెలుసుకొనుట
- వేలూరు తిరుగుబాటు కారణములు మరియు దాని ఫలితములను గురించి తెలుసుకొనుట.
- 1857 వ సం॥ తిరుగుబాటుకు కారణములు మరియు దాని ప్రభావాన్ని అర్థం చేసుకొనుట.

పరిచయము

1757 వ సం॥ ప్లాసీ యుద్ధం తరువాత భారతదేశంలోని పలు ప్రాంతములలో బ్రిటిష్ వారు ఏర్పరచిన రాజకీయ మరియు ఆర్థిక ఆధిపత్యము కారణంగా దేశములోని రాజకీయ, సాంఘిక మరియు ఆర్థిక వ్యవస్థలలో భంగం వాటిల్లినది. దీనివలన ఎంతోమంది భూస్వాముల మరియు సామంతుల ఆస్తులు మరియు అధికారము దోచుకోబడినవి. సహజంగానే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అనేక మంది తిరుగుబాట్లు చేసిరి. ఇంగ్లీషు వారు పాలయక్కార్ల నుండి వార్షిక పన్నులను వసూలు చేయు హక్కు పొందిరి. బ్రిటిష్ వారు తమకు వ్యతిరేకంగా మొదటి ప్రతిఘటనను పులిదేవర్ నుండి ఎదుర్కొనిరి. అప్పటి నుండి పాలయక్కారైన వీరపాండ్య కట్టబొమ్మన్, ఊమదురై, మరుదు సోదరులు మరియు ధీరన్ చిన్నమలై తిరుగుబాట్లు చేపట్టిరి.

పాలయంల పుట్టుక

విజయనగర పరిపాలకులు వారి రాష్ట్రాలకు నాయక్‌లను నియమించినారు. ఇదే క్రమంలో మధురై నాయక్‌లు పాలయక్కార్లను నియమించారు. 1529 వ సం॥ విశ్వనాథ మధురైకు నాయక్‌గా నియమించబడెను. తమ రాష్ట్రములలోని సామంతుల శక్తి సామర్థ్యములను నియంత్రించుట చాలా కష్టమైనదని విశ్వనాథ గుర్తించెను. ఇతడు తన మంత్రియైన ఆర్యనాథ మొదలియార్‌తో సంప్రదించిన తరువాత 1529 వ సం॥ పాలయక్కార్ల వ్యవస్థను స్థాపించెను. దేశం మొత్తం 72 పాలయంలుగా విభజింపబడినది. ప్రతి ఒక్క పాలయం పాలయక్కారర్ పాలన క్రిందకు తీసుకొనిరాబడినది. పాలయక్కారర్ ఈ భూభాగము లేదా పాలయంలను తమ చేతి ఆధీనంలో ఉంచుకొనిరి. ఈ పాలయంలు సైనిక బలాన్ని కలిగియుండి అవసరమైనప్పుడు పూర్తి సహాయ సహకారమును నాయక్‌లకు అందించిరి. ఈ పాలయకారుల పన్నులను వసూలు చేసి, అందులో మూడోవంతు మధురై నాయక్‌కు, ఇంకొక మూడవ వంతు సైనికుల ఖర్చులకు, మిగిలినది తమకొరకు ఉపయోగించిరి.

01_U4_His_Tel Med.indd 40 06/04/2024 15:08:08

దక్షిణ భారతదేశములో తొలి తిరుగుబాట్లు

పాలయక్కారుల తిరుగుబాటు

17వ మరియు 18వ శతాబ్ద కాలములో తమిళనాడు రాజకీయాలలో పాలయక్కారులు ముఖ్యపాత్ర పోషించిరి. వారు స్వతంత్రులమని తమకు తాముగా భావించుకొన్నారు. వీరి మధ్య తూర్పు కూటమి మరియు పడమటి కూటమి అను రెండు కూటములు ఉండినవి. తూర్పుపాలయంలు నాయకుల పరిపాలన క్రింద కట్టబొమ్మన్ అధీనంలోను, పడమటి పాలయంలు మారవాస్ పరిపాలన క్రింద పులిదేవర్ ఆధీనములో నుండెను. ఈ ఇద్దరు పాలయక్కారులు ఇంగ్లీషు వారికి పన్నులు చెల్లించుటకు నిరాకరించి తిరుగుబాటు చేసిరి.

పాలయక్కారులు మరియు తూర్పు ఇండియా కంపెనీ మధ్య రూపొందిన ప్రారంభకాల ఘర్షణలు తీవ్ర రాజకీయ పరిణామాలను ఏర్పరచెను. 1792 వ సం॥ కర్ణాటక ఒప్పందము తరువాత పాలయకారులపై ఇంగ్లీషు వారి ఆధిపత్యము బలపడింది. ఇంగ్లీషు వారు పన్నులను వసూలు చేయు హక్కును పొందిరి. దీని ఫలితంగా పాలయకారుల తిరుగుబాటు ప్రారంభమైనది.



01_U4_His_Tel Med.indd 41 06/04/2024 15:08:08

పులిదేవర్

తమిళనాడునందు ఆంగ్లేయుల పరిపాలనను ఎదురించిన వారికి పులిదేవర్ మార్గదర్శకుడు. తిరునల్వేలి దగ్గర గల నెర్‌కాట్టుసేవల్ ప్రాంతమునకు ఇతడు పాలయక్కారర్‌గా ఉండెను. ఇతడు ఆర్కాటు నవాబు మహమ్మద్ అలీకి గాని, ఆంగ్లేయులకుగాని కప్పము కట్టుటకు తిరస్కరించెను. తరువాత ఇతడు ఇంగ్లీషు వారిని తీవ్రంగా ఎదురించెను. ఫలితంగా ఆర్కాటు నవాబు మరియు ఆంగ్లేయ సైన్యములు కలిసి పులిదేవర్‌పై దాడిచేసిరి. కాని, ఈ రెండు సైన్యములను పులిదేవర్ తిరునల్వేలి వద్ద ఓడించెను. భారతదేశమునందు బ్రిటిష్ వారితో యుద్ధము చేసి వారిని ఓడించిన మొదటి భారతదేశపు రాజు "పులిదేవర్". ఈ విజయం తర్వాత పులిదేవర్ ఆంగ్లేయులను మరియు నవాబును ఎదుర్కొనుటకు పాలయక్కార్లతో ఒప్పందము ఏర్పరచుకొనుటకు ప్రయత్నించెను.

1759వ సం॥ "నెర్‌కాట్టుసేవల్" ప్రాంతము యూసఫ్‌ఖాన్ నాయకత్వంలో ఆర్కాటు నవాబు సేనలు దాడి చేసినవి. ఈ యుద్ధములో పులిదేవర్ అందనల్లూరు వద్ద పరాజయం పొందగా, నవాబు సేనలు 'నెర్‌కాట్టుసేవల్'ను 1761వ సం॥ ఆక్రమించుకొనిరి. దేశం విడిచి వెళ్ళిన పులిదేవర్ 1764వ సం॥ నెర్‌కాట్టుసేవల్‌ను తిరిగి ఆక్రమించుకొనెను. తరవాత 1767వ సం॥ ఇతడు కెప్టన్ కాంప్‌బెల్‌చే ఓడింపబడెను. ఈ యుద్ధములో పులిదేవర్ తప్పించుకొనెను. దక్షిణ భారతదేశ చరిత్ర యందు స్వాతంత్ర పోరాటానికి ధైర్యాన్ని నెలకొల్పే ప్రయత్నం చేసిన పులిదేవర్ తన ధ్యేయం నెరవేరక ముందే మరణించెను.

వీరపాండ్య కట్టబొమ్మన్

పాండ్యుల సామంతునిగా ఉండిన జగవీరపాండ్య కట్టబొమ్మన్ వీరపాండ్యపురమును పరిపాలన చేసెను. ఇతనికి పాంచాలంకురుచ్చి రాజధానిగా ఉండెను. తరువాత ఇతడు నాయక్‌ల పరిపాలనా సమయమున పాలెగారుగా ఉండెను. జగవీరపాండ్య కట్టబొమ్మన్ తర్వాత అతని కుమారుడు వీరపాండ్య కట్టబొమ్మన్ పాలించెను. అతని భార్య జక్కమ్మాల్ మరియు ఇతని సహోదరులు ఊమదురై మరియు సేవత్తయ్య.



వీరపాండ్య కట్టబొమ్మన్

ఆర్కాటు నవాబు

విజయనగర సామ్రాజ్య పతనం తరువాత మొగలులు తమ ఆధిపత్యమును దక్షిణ భారతదేశంలో నెలకొల్పిరి. నవాబులు కర్ణాటకలో మొఘలులకు ప్రతినిధులుగా పనిచేసిరి. ఆర్కాటు నవాబునకు 'పాంచాలంకురుచ్చి పాలయము' మిత్ర దేశంగా ఉండినది. అందువలన వీరు నవాబునకు కప్పము చెల్లించేవారు. కాని 1792వ సం॥ రాజకీయ పరిస్థితులు పూర్తిగా మార్పు చెందినది. 1792వ సం॥ ఏర్పడిన కర్ణాటక ఒప్పందం తరువాత పాంచాలంకురిచ్చి నుండి పన్నులు వసూలు చేయు హక్కును ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ పొందినది. ఈ పన్నుల వసూలు ఆంగ్లేయులు మరియు కట్టబొమ్మన్ మధ్య ఏర్పడిన ఘర్షణలకు ఒక ముఖ్య కారణమైనది.

కట్టబొమ్మన్ జాక్సన్ దొరను కలుసుకొనుట

1798వ సం॥ రామనాథపురం కలెక్టరు కోలిన్ జాక్సన్ కట్టబొమ్మన్‌కు లేఖలు వ్రాసెను. అందులో పన్ను బకాయిలు కట్టమని సందేశము ఉండినది. కానీ, కట్టబొమ్మన్ దేశంలో ఏర్పడిన కరువు కారణంగా తాను ఆ కప్పమును చెల్లించుటకు వీలుకాదని బదులు ఇచ్చెను. ఈ సమాధానం విని కోపగించుకొన్న

01_U4_His_Tel Med.indd 42 06/04/2024 15:08:08

కోలిన్ జాక్సన్, కట్టబొమ్మన్‌ను దండించమని తన పరివారాన్ని పంపెను. అయితే, మద్రాసు ప్రభుత్వం పాలయక్కారులను పిలిపించి రామనాథపురం వద్ద ఒక చర్చ జరపమని కలెక్టరును ఆదేశించెను.

1798 వ సం॥ కట్టబొమ్మన్ మరియు అతని మంత్రి శివసుబ్రమణ్యం కలెక్టర్ గారిని రామనాథపురం వద్ద కలిసిరి. లెక్కలను సరిచూసిన తర్వాత కోలిన్ జాక్సన్ పన్ను బకాయిల్లో 1080 పగోడాలు తప్ప మిగిలిన మొత్తాన్ని కట్టబొమ్మన్ తీర్చినట్లు గుర్తించెను. ఈ సమావేశ సందర్భంలో కట్టబొమ్మన్ మరియు అతని మంత్రి శివసుబ్రమణ్యం గర్వము కలిగిన కలెక్టర్ ముందు 3 గంటలు నిలబడవలసి వచ్చినది. కలెక్టర్ వారిద్దరిని అవమానపరచి బంధించుటకు ప్రయత్నించెను. అయితే, కట్టబొమ్మన్ అతని మంత్రితో పాటు తప్పించుకొనెను. అకస్మాత్తుగా కోటలోనికి ప్రవేశించిన ఊమదురై మరియు అతని అనుచరులు కట్టబొమ్మన్ తప్పించుకొనుటకు సహాయము చేసిరి. కానీ, దురదృష్టవశాత్తు శివసుబ్రమణ్యం బంధించబడెను.

ఎడ్వర్డ్ క్లైవు మరియు కట్టబొమ్మన్

పాంచాలంకురిచ్చికి తిరిగి వచ్చిన తర్వాత కట్టబొమ్మన్ మద్రాసు కౌన్సిల్‌కు ఒక లేఖ వ్రాసెను. అందులో కలెక్టర్ యొక్క ప్రవర్తన గురించి వివరించెను. మద్రాసు కౌన్సిల్ గవర్నర్ ఎడ్వర్డ్ క్లైవు, కట్టబొమ్మన్‌ను లొంగిపొమ్మని ఆదేశమిచ్చెను. మద్రాసు కౌన్సిల్ కట్టబొమ్మన్‌ను కమిటీ ముందుకు రావలెనని చెప్పినది. అదే సమయమున ఎడ్వర్డ్ క్లైవ్ కలెక్టరును తప్పు ప్రవర్తన కారణంగా పదవి నుండి తొలగించెను. శివసుబ్రమణ్యంను చెరనుండి విడిపించెను. కట్టబొమ్మన్ కమిటీ ముందు హాజరయ్యెను. అతడు ఏ నేరాన్ని చేయలేదని కమిటీ నిర్ధారించుకొనినది. కోలిన్ జాక్సన్ స్థానంలో ఎస్.ఆర్. లుషింగ్టన్ కలెక్టరుగా నియమించబడెను.

పాలయక్కారుల సమాఖ్య

ఆ కాలంలో శివగంగలోని మరుదుపాండ్యన్ బ్రిటిష్ వారిని వ్యతిరేకించిన ఇరుగు పొరుగు పాలయక్కార్లతో కలిసి దక్షిణ భారత తిరుబాటుదారుల సమాఖ్యను ఏర్పరచెను. ఈ సమాఖ్య వెలువరించిన ప్రకటన "తిరుచిరాపల్లి ప్రకటన" గా పిలువబడెను. కట్టబొమ్మన్ ఈ సమాఖ్యపై అధిక శ్రద్ధను చూపెను. తిరుగుబాటు కూటమిలో చేరుటకు నిరాకరించిన శివగిరిపై కట్టబొమ్మన్ ఆధిపత్యమును చలాయించుటకు వైపు దండయాత్ర చేపట్టెను. కాని శివగిరికి చెందిన పాలయక్కారు ఈస్టిండియా కంపెనీ వారికి కప్పము చెల్లించుచుండెను. కావున, కంపెనీవారు కట్టబొమ్మన్ దండయాత్రను తమ ఆధిపత్యమునకు ఒక సవాలుగా తీసుకొని తమ సైన్యమును పాంచాలంకురిచ్చి పైకి తరలించిరి.

పాంచాలంకురుచ్చి పతనము

మేజర్ బన్నెర్‌మెన్ తన సైన్యమును 1799 సెప్టెంబర్ 5 వ తేదీన పాంచాలంకురుచ్చి పైకి నడిపించి కోటకు గల అన్ని సంబంధాలను తెంచివేసెను. కొలర్‌పట్టి వద్ద జరిగిన ఘర్షణలో శివసుబ్రమణ్యం ఖైదీగా బంధించబడెను. కట్టబొమ్మన్ పుదుక్కోట్టైకు పారిపోయెను. పుదుక్కోట్టై రాజు విజయ రఘునాథ తొండైమాన్ కట్టబొమ్మన్‌ను కాలాపూర్ అరణ్యములలో పట్టుకొని కంపెనీవారికి అప్పజెప్పెను. పాంచాలంకురుచ్చి పతనము తరువాత బన్నెర్‌మెన్ పట్టుబడిన ఖైదీలను పాలయక్కారుల సభలో సమావేశపరచి, వారికి మరణదండన విధించెను. శివసుబ్రమణ్యంకు నాగలాపురంనందు ఉరిశిక్ష అమలుచేసెను. అక్టోబర్ 16 వ తేదీన వీరపాండ్య కట్టబొమ్మన్‌ను కయత్తారునందలి పాలయక్కారుల సభకు హాజరు పరచి, నేరస్థుడిగా నిర్ణయించిరి. 1799 అక్టోబరు 16 వ తేది కట్టబొమ్మన్‌ను కయత్తార్‌నందు ఉరితీసిరి. కట్టబొమ్మన్ సాహస కృత్యములు అనేక

01_U4_His_Tel Med.indd 43 06/04/2024 15:08:09

జానపద గాథల రూపంలో చెప్పబడుతూ, నేటికీ ప్రజల జ్ఞాపకములలో సజీవంగా నిలిచియున్నవి.

వేలు నాచ్చియార్



వేలునాచ్చియార్

వేలునాచ్చియార్ శివగంగైకు రాణి. 16 సంవత్సరముల వయస్సులో ఈమె శివగంగై రాజు ముత్తు వడుగనాధర్‌ను వివాహం చేసుకొనెను. 1772వ సం॥ ఆర్కాటు నవాబు మరియు బ్రిటిష్ సైన్యం శివగంగైను ముట్టడించెను. వారు ముత్తు వడుగనాధర్‌ను కాలైయార్ కోవిల్ యుద్ధమునందు చంపిరి. ఈ యుద్ధ సమయమున వేలునాచ్చియార్ తన కుమార్తె వెల్లాచ్చి నాచ్చియార్‌తో కలిసి పారిపోయి దిండుగల్ సమీపంలో నున్న విరుపాక్షినందు గోపాల నాయకర్ సంరక్షణలో జీవించెను. ఈ సమయములో ఈమె ఒక సైన్యమును ఏర్పరచి, కొందరు గూఢచారులను నియమించి వారి ద్వారా బ్రిటీష్‌వారు మందుగుండు యుద్ధసామగ్రిని ఏ స్థలమందు దాచుకొన్నారో తెలుసుకొనుటకు ప్రయత్నించెను. ఈమె తనకు అత్యంత విశ్వాసి మరియు సేనాధిపతి అయిన 'కుయిలి'ని ఆత్మాహుతి దాడి కొరకు నియమించెను. ఈమె మరుదు సోదరుల సహాయంతో శివగంగైను తిరిగి ఆక్రమించి, మరలా శివగంగై రాణిగా సింహాసనమధిష్ఠించెను. వేలునాచ్చియార్ భారతదేశంలోనే బ్రిటీష్ ఆధిపత్యమును ఎదురించిన మొట్టమొదటి రాణి. ఈమె తమిళులచే 'వీరమంగై' మరియు 'దక్షిణ భారత ఝాన్సీరాణి' గా కీర్తింపబడుచున్నది.

మరుదు సోదరులు

మరుదు సోదరులు మూకయ్య పళనియప్పన్ మరియు పొన్నాత్తాళ్ కుమారులు. వారిలో పెద్ద సోదరుడు పెరియ మరుదు (వెళ్ళ మరుదు) మరియు చిన్న సోదరుడు చిన్న మరుదు. వీరిలో చిన్న మరుదు చాలా సుప్రసిద్ధుడు. ఇతడు మరుదుపాండియన్ అని పిలువబడెను. చిన్న మరుదు శివగంగైలోని 'ముత్తు వడుగనాధ పెరియ ఉడయ దేవర్ (1750–1772) క్రింద పని చేసెను. 1772వ సం॥ ఆర్కాటు నవాబు శివగంగైను ముట్టడించి దానిని ఆక్రమించెను. ముత్తు వడుగనాధ పెరియ ఉడయ దేవర్ ఈ యుద్ధములో మరణించెను. అయితే, కొన్ని నెలల తర్వాత శివగంగైను మరల మరుదు సోదరులు ఆక్రమించిరి. పెరియ మరుదు పరిపాలకుడుగా సింహాసనం అధిష్ఠించెను. చిన్న మరుదు అతని సలహాదారుడిగా ఉండెను. బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా చేసిన కార్యకలాపాల వలన, ఇతడు "శివగంగ సింహం" అని ఖ్యాతి పొందెను. 18వ శతాబ్దపు ద్వితీయార్ధంలో మరుదు సోదరులు దక్షిణ భారతదేశంలో బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేపట్టిరి.



మరుదు సోదరులు

సంఘర్షణలకు కారణములు

కట్టబొమ్మన్ ఉరితీయబడెను. అతని సోదరుడు ఊమైదురై మరియు ఇతరులు శివగంగకు పారిపోయిరి. అచ్చట మరుదుపాండియన్ వారికి రక్షణ కల్పించెను. తమ అంతర్గత రాజకీయాలలో కంపెనీ వారు జోక్యం చేసుకొనుట శివగంగై వ్యాపారులకు నచ్చలేదు. ఈ రెండు కారణముల వలన కంపెనీవారు శివగంగైపై యుద్ధము ప్రకటించిరి.

దక్షిణ భారతదేశ తిరుగుబాటు (1800–1801)

ఫిబ్రవరి 1801లో కట్టబొమ్మన్ సోదరులైన ఊమదురై మరియు సెవత్తయ్య పాలయంకోట్టై జైలు నుండి పారిపోయి 'కముది' ప్రాంతమునకు చేరుకొనిరి. చిన్నమరుదు వారిని తన రాజధానియైన 'శిరువాయల్'కు తీసుకొని వెళ్లెను. వారు తమ పూర్వీకుల కోటను పాంచాలంకురిచ్చి వద్ద పునర్నిర్మించిరి. బ్రిటిష్ సేనలు

01_U4_His_Tel Med.indd 44 06/04/2024 15:08:09

కానలిన్ మెకాలే ఆధ్వర్యంలో ఆ కోటను ఏప్రిల్‌లో చేపట్టిరి. పాలయక్కారు సోదరులు శివగంగైలో ఆశ్రయం పొందిరి. శరణార్థులను తమకు అప్పగించమని ఆంగ్లేయులు మరుదు పాండ్యులను కోరిరి. అయితే శివగంగై పాలకులు దానిని తిరస్కరించిరి. కల్నల్ ఆగ్న్యూ మరియు కల్నల్ ఇన్నీస్ వారిపై దండెత్తిరి.

ఈ పాలయక్కారుల యుద్ధము ఇంతకు మునుపు యుద్ధముల కన్నా గొప్పదిగా భావించబడినది. ఈ యుద్ధము శివగంగైలోని మరుదు పాండియర్, దిండుగల్‌లోని గోపాల నాయక్, మలబారులోని కేరళవర్మ మరియు మైసూరులోని కృష్ణప్ప నాయక్ మరియు దూండాజిల సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగింది. ఆంగ్లేయులు ఈ సమాఖ్యపై యుద్ధం ప్రకటించిరి.

తిరుచిరాపల్లి ప్రకటన (1801)

మరుదు పాండ్యులు స్వాతంత్ర్య ప్రకటనను 'తిరుచిరాపల్లి ప్రకటన' పేరుతో జూన్ 1801లో జారీ చేసిరి. ఈ ప్రకటన భారతీయులందరూ ఐక్యంగా చేరి బ్రిటిష్ వారిని ఎదుర్కొనుటకు దారి చూపింది. ఈ ప్రకటన యొక్క ఒక నకలు తిరుచ్చిలోని నవాబు రాజభవనం కోటగోడలపై, ఇంకొక నకలు శ్రీరంగంలోని వైష్ణవ దేవాలయం గోడలపై అంటించిరి. ఈ విధంగా మరుదు పాండ్యులు అన్ని ప్రాంతములలో ఆంగ్లేయులపై వ్యతిరేక భావనను వ్యాపింపజేసిరి. దీని ఫలితముగా, తమిళనాడులోని అనేక మంది పాలయక్కారులు ఆంగ్లేయులను ఎదిరించి ప్రదర్శనలు జరిపిరి. చిన్న మరుదు బ్రిటీష్ సైన్యమును ఎదుర్కొనుటకు 20,000 మందిని కూడగట్టెను. బ్రిటిష్ వారి అదనపు బలగాలు బెంగాలు, శ్రీలంక మరియు మలయా (మలేషియా) దేశముల నుండి రప్పించబడినవి. పుదుక్కోట్టై, ఎట్టయాపురం మరియు తంజావూరు రాజులు బ్రిటీష్ వారి వైపు నిలిచిరి. పాలయక్కారుల సైన్యమును విడదీయుటకు ఆంగ్లేయులు "విభజించు పాలించు" సూత్రమును అనుసరించిరి.

ఆంగ్లేయులు శివగంగైను ఆక్రమించుట

1801, మే నెలలో ఆంగ్లేయులు తంజావూరు మరియు తిరుచ్చి ప్రాంతములలోని తిరుగుబాటుదారులపై దాడి చేసిరి. తిరుగుబాటు దారులు పిరాన్‌మలై మరియు కాలయార్ కోవిల్ ప్రాంతములకు వెళ్లిరి. వారు మరల ఆంగ్ల సైన్యము చేతిలో ఓడింపబడిరి. చివరకు సమర్థవంతమైన సైనిక అధికారులు మరియు అత్యున్నత సైనిక బలం కలిగిన బ్రిటిష్ సైన్యం యుద్ధమునందు గెలుపొందినది. ఈ యుద్ధంలో తిరుగుబాటుదారులు విఫలంకాగా, ఆంగ్లేయులు 1801వ సం॥ శివగంగైను ఆక్రమించుకొనిరి. మరుదు సోదరులు 1801, అక్టోబరు 24వ తేదీన రామనాథపురం జిల్లాలోని తిరుపత్తూరు కోటయందు ఉరితీయబడిరి. ఊమదురై మరియు సేవత్తయ్య ఆంగ్లేయులచే బంధింపబడి 1801, నవంబర్ 16వ తేదీన పాంచాలంకురిచ్చియందు శిరచ్ఛేదనము చెయ్యబడిరి. 73 మంది తిరుగుబాటుదారులు మలయాలోని పెనాంగ్‌నందు శిక్ష ఖరారు చేయబడి, ప్రిన్స్ ఆఫ్ వేల్స్ దీవులకు తరలింపబడిరి. ఈ విధంగా తిరుగుబాటుదారులు ఆంగ్లేయుల ధాటికి తలొగ్గినను, తమిళ ప్రాంతంలో జాతీయవాదం అను విత్తనములను నాటి మార్గదర్శకులుగా నిలిచిరి.

ఈ విధముగా 'దక్షిణ భారత తిరుగుబాటు' తమిళనాడు చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. 1800– 1801 తిరుగుబాటును బ్రిటిష్‌వారి రికార్డులు రెండవ పాలయక్కారుల యుద్ధంగా పేర్కొన్నాయి. 1801, జూలై 31న జరిగిన కర్ణాటక ఒప్పందం ప్రకారం బ్రిటిష్‌వారు తమిళనాడుపై ప్రత్యక్ష అధికారము పొందిరి. పాలయకారుల వ్యవస్థ రద్దు చేయబడినది.

ధీరన్ చిన్నమలై

ధీరన్ చిన్నమలై ఈరోడ్డు సమీపమున చెన్నమలైలోని మేలపాలయంనందు జన్మించినారు. ఇతని అసలు పేరు 'తీర్థగిరి'. ఇతడు ఈస్టిండియా కంపెనీని ఎదిరించిన కొంగు దేశపు పాలయక్కారు.

01_U4_His_Tel Med.indd 45 06/04/2024 15:08:09

కొంగు దేశంలోని సేలం, కోయంబత్తూరు, కరూర్ మరియు దిండుగల్ ప్రాంతాలు మధురైనాయక్ రాజ్యాలు ఒక భాగముగా ఉండెను. కాని తర్వాత మైసూరులోని ఒడయార్ల ఆధీనంలోకి వచ్చినది. ఒడయార్ల పతనము తరువాత మైసూరుతో పాటు ఈ భాగములు మైసూర్ సుల్తానుల స్వాధీనంలోనికి వచ్చినవి. మూడవ మరియు నాల్గవ మైసూరు యుద్ధముల తరువాత కొంగు ప్రాంతం పూర్తిగా ఆంగ్లేయుల అధీనంలోకి వచ్చింది.

ధీరన్ చిన్నమలై అధునాతన యుద్ధపద్ధతులు కలిగిన ఫ్రెంచ్ సైనిక దళముచే శిక్షణ పొందియుండెను. ఇతను టిప్పుసుల్తాను తరపున బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ వారిని ఎదిరించి ఎన్నో విజయాలను సాధించెను. టిప్పుసుల్తాన్ మరణానంతరం చిన్నమలై, 'ఓడనిలై' నందు స్థిరపడి, అచ్చట ఒక కోటను నిర్మించి బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా తన తిరుగుబాట్లను కొనసాగించెను. 1800వ సం॥ కోయంబత్తూరు వద్ద బ్రిటిష్ వారిపై దాడి చేయుటకు ఇతడు మరాఠీయుల మరియు మరుదుపాండ్యుల సహాయము కోరెను. బ్రిటిష్ సైన్యం తన మిత్ర దేశ సైన్యములను ఆపుటలో సఫలం కాగా, చిన్నమలై స్వయంగా కోయంబత్తూరుపై దాడి చేసెను. ఇతడు బ్రిటిష్ వారిచే ఓడింపబడిగా తప్పించుకొనెను. తర్వాత చిన్నమలై గెరిల్లా యుద్ధ పద్ధతిని అనుసరించి కావేరి, ఓడనిలై మరియు ఆరిచ్చలూరు యుద్ధములో బ్రిటిష్‌వారిని ఓడించెను. చివరి యుద్ధమందు వంట మనిషి నల్లప్పన్ చేసిన నమ్మక ద్రోహము వలన పట్టుబడి, సంగగిరి కోటయందు 1805వ సం॥ ఉరితీయబడెను.

వేలూరు తిరుగుబాటు (1806)

నాల్గవ మైసూర్ యుద్ధం తర్వాత టిప్పుసుల్తాన్ యొక్క కుటుంబ సభ్యులు వేలూరు కోటయందు బంధింపబడిరి. హైదర్ మరియు టిప్పుసుల్తాను యొక్క మాజీ సేవకులు మరియు సైనికులు సుమారు మూడు వేల మంది వేలూరుకు తరలింపబడిరి. మైసూరులోని వారి ఆస్తులు జప్తుచేయబడినవి. ఈ కారణముల వలన సహజంగానే వారు అసంతృప్తి కలిగియుండి ఆంగ్లేయులను ద్వేషించిరి.



వేలూరు కోట

ఈ వేలూరు కోటయందు పెద్దసంఖ్యలో భారత సైనిక దళాలు ఉండినవి. 1800వ సం॥ పాలయక్కారులు తిరుగుబాటు తరువాత తిరునల్వేలియందు మరొక సైనిక విభాగము ఆవిర్భవించింది. పాలయంలలో శిక్షణ పొందిన అనేక సైనికులు ఆంగ్ల సైన్యంలో చేరిరి. ఈ విధముగా వేలూరు కోట దక్షిణ భారతదేశపు తిరుగుబాటుదారులకు ఒక సమావేశ ప్రాంతంగా ఉండినది.

1803వ సం॥ 'విలియం కావెండిష్ బెంటింగ్' మద్రాసు గవర్నరుగా నియమించబడెను. ఇతని కాలంలో (1805-06) కొన్ని సైనిక నిబంధనలు పరిచయము చేయబడినవి. ఈ నిబంధనలను సర్వసైన్యాధ్యక్షుడైన 'సర్ జాన్ క్రాడక్' అమలుపరిచెను. ఈ నిబంధనలు తమను అవమానించే విధముగా ఉన్నవని సిపాయిలు తలంచిరి.

తిరుగుబాటుకు కారణములు

- కఠినమైన కట్టుబాట్లు, క్రొత్త ఆయుధములు, క్రొత్త పద్ధతులు మరియు ఏకరీతి దుస్తులు సిపాయిలకు క్రొత్తగా ఉండినవి.
- సిపాయిలు గడ్డం క్షవరం చేసుకోవాలని మరియు మీసములను కత్తరించుకోవాలని సూచింపబడిరి.
- నుదుటిపై మతపరమైన గుర్తులను దిద్దుకొనుట మరియు చెవిపోగులు ధరించుట నిషేధింపబడెను.
- భారతీయ సిపాయిలను ఆంగ్లేయులు చులకనగా చూసిరి, జాతి వివక్షత పాటించిరి.

01_U4_His_Tel Med.indd 46 06/04/2024 15:08:09

తక్షణ కారణం

1806వ సం॥ సైనిక అధికారి ఆగ్న్యూ శిలువ గుర్తు కలిగిన ఐరోపా టోపీ వంటి తలపాగాను ప్రవేశపెట్టెను. ఈ తలపాగా 'ఆగ్న్యూ తలపాగా' అని ప్రసిద్ధి చెందెను. దీనిని హిందూ మరియు ముస్లిం సిపాయిలు వ్యతిరేకించిరి. అందువలన ఈ సిపాయిలను ఆంగ్లేయులు తీవ్రంగా శిక్షించిరి.

తిరుగుబాటు క్రమము

భారతీయ సిపాయిలు ఆంగ్లేయ సైనికులపై దాడిచేయుటకు ఒక మంచి సమయము కొరకు ఎదురుచూచుచుండిరి. వీరితోపాటు టిప్పు కుటుంబీకులు కూడా చేరిరి. టిప్పు మొదటి కుమారుడు ఫతేహైదర్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా కూటమిని ఏర్పరచెను. జూలై 10వ తేదీ తెల్లవారుజామున 1వ మరియు 23వ సైనిక దళాలకు చెందిన సిపాయిలు తిరుగుబాటును ప్రారంభించిరి. కోట సంరక్షక సేనాని కల్నల్ ఫాన్‌కోర్టు వీరి దాడికి మొదట బలి అయ్యెను. కోట తలుపులు మూసివేసి తిరుగుబాటుదారులు 'ఫతే హైదర్‌ను' తమ క్రొత్త పరిపాలకునిగా ప్రకటించిరి. కోటపై ఎగురుతున్న ఆంగ్లేయుల జెండాను కూల్చివేసిరి. టిప్పు సుల్తాను యొక్క పులి చారల జెండాను వేలూరు కోటపై ఎగుర వేసిరి.

తిరుగుబాటును అణచివేయుట

కోట వెలుపల ఉండిన మేజర్ కూట్స్ ఈ తిరుగుబాటు విషయమును రాణిపేటలోని కల్నల్ గిల్లెస్పికి తెలియజేసెను. గిల్లెస్పి వేలూరు కోటకు ఆంగ్ల సేనలతో వెళ్ళి తిరుగుబాటుదారులపై దాడిచేసెను. దీనితో తిరుగుబాటు పూర్తిగా అణచివేయబడింది. వేలూరునందు శాంతి నెలకొల్పబడినది. ఈ తిరుగుబాటునందు సుమారు 113 మంది ఐరోపా వారు మరియు 350 మంది సిపాయిలు మరణించిరి. ఈ తిరుగుబాటు శీఘ్రగతిన పూర్తిగా అణచివేయబడినది. తమిళనాడు చరిత్రయందు వేలూరు తిరుగుబాటు ముఖ్యమైన ఘటనగా నిలిచినది.

వేలూరు తిరుగుబాటు ఫలితములు

- క్రొత్త పద్ధతులు మరియు ఏకరీతి సైనిక నిబంధనలు సడలింపబడెను.
- టిప్పు కుటుంబీకులను ముందు జాగ్రత్తగా కలకత్తాకు తరలించిరి.
- విలియం కావెండిష్ బెంటింగ్‌ను గవర్నరు పదవి నుండి తొలగించిరి.

తిరుగుబాటు వైఫల్యం చెందుటకు కారణములు

- సిపాయిలను సరియైన మార్గములో నడిపించు నాయకత్వం లేకుండెను.
- తిరుగుబాటు ప్రణాళికాబద్ధంగా నిర్వహించబడలేదు.
- ఆంగ్లేయుల "విభజించు పాలించు" విధానము భారతీయుల మధ్య ఐక్యతను దెబ్బతీసింది.

1806 నాటి వేలూరు తిరుగుబాటు "1857 వ సం॥ నాటి మొదటి భారత స్వాతంత్ర్య సమరమునకు ఒక ప్రారంభము" అని వి.డి.సావర్కార్ పేర్కొనెను.

1857 వ సం॥ తిరుగుబాటు

ప్రారంభంలో ఏర్పడిన తిరుగుబాట్లు భారతదేశంలోని ఆంగ్లేయులను బెదిరించుటలో వైఫల్యం చెందినవి. 1857 వ సం॥ తిరుగుబాటు కంపెనీవారు స్వస్థలములకు వెళ్ళుటకు దారితీసినవి. ఆంగ్లేయులు తమ పరిపాలనను ప్రజలు ఆమోదింపలేదని భావించిరి. వలస పరిపాలనా విధానమునకు, ప్రవర్తనకు ఫలితమే 1857 వ సం॥ నాటి తిరుగుబాటు. ఆంగ్లేయుల రాజ్య విస్తరణ విధానాలు, ఆర్థిక దోపిడీలు మరియు పరిపాలనా మార్పులు చాలా కాలంపాటు కొనసాగినది. ఇది భారతదేశ రాజకీయ స్థితిగతులపై తీవ్ర ప్రభావాన్ని చూపినది.

తిరుగుబాటుకు కారణాలు

- 1857 వ సం॥ తిరుగుబాటుకు ముఖ్యమైన కారణము ఆంగ్లేయులు భారత ప్రజలనను ఆర్థిక దోపిడీలకు గురిచేసిన ఆంగ్లేయుల పరిపాలనా

01_U4_His_Tel Med.indd 47 06/04/2024 15:08:09

విధానము. దీని వలన సమాజములోని అన్ని తరగతులవారు బాధింపబడిరి. అధిక పన్నులు మరియు నిర్బంధ పన్ను వసూలు చేయు విధానములు ఎక్కువగా వ్యవసాయదారులను బాధించినవి.

- ఆంగ్లేయుల రాజ్యసంక్రమణ సిద్ధాంతము, సైన్యసహకారపద్ధతి మరియు సమర్థవంతమైన దురాక్రమణ సిద్ధాంతము ప్రజలలో అసంతృప్తి కలిగించినది. 'అయోధ్య (అవధ్) దురాక్రమణ' విధేయులైన వలస రాజ్యములపై కూడా ఆంగ్లేయులకు కనికరం లేదనుటను, వారి దురాశను నిరూపించినది.
- క్రైస్తవ మిషనరీల మత మార్పిడి కార్యకలాపాలను ప్రజలు అనుమానముతో మరియు భయముతో చూశారు. మత గురువులు మరియు ఇస్లాం మతబోధకులు ఆంగ్లేయుల పరిపాలనలో అసంతృప్తి చెందియుండిరి.
- సతీసహగమనము నిషేధించుట, ఆడశిశుహత్య నిషేధం, వితంతు వివాహమునకు సహకరించుట మరియు స్త్రీ విద్య వంటి భారతీయ సాంప్రదాయములలో ఐరోపావారు జోక్యము చేసుకొనిరి.
- ఆంగ్లేయ అధికారులు భారతీయ సిపాయిలను చులకనగా భావించి అలక్ష్యము చేసిరి. వీరికి బ్రిటిష్ సైనికుల కన్నా తక్కువ వేతనములు ఇచ్చిరి. సైనికదళములోని పెద్ద పదవులు భారతీయ సిపాయిలకు నిరాకరించి, బ్రిటిష్ వారికి ఇచ్చిరి.

తక్షణ కారణము

ఈ తిరుగుబాటుకు తక్షణ కారణము సైన్యములో 'ఎన్‌ఫీల్డ్ తుపాకుల'ను పరిచయము చేయుట. తూటాలోని పైభాగమును నోటితో తొలగించి తుపాకీని నింపవలెను. ఈ తూటాలు పంది మరియు ఆవు క్రొవ్వుతో గ్రీసుగా పూయబడియుండును. బ్రిటిష్‌వారు హిందు మరియు ముస్లిం మత సంబంధములను విడదీయుటకు ఈ విధంగా చేయుచున్నారని భారతీయ సిపాయిలు తలచిరి. ఎందుకనగా హిందువులు ఆవును పవిత్రముగా భావించగా, ముస్లిములు పందిని అసహ్యించుకొనేవారు. ఇందువలన సిపాయిలు ఈ పనులను చేయుటకు నిరాకరించి బ్రిటిష్ వారిపై తిరగబడిరి. క్రొవ్వు పూయబడిన తూటా ఈ తిరుగుబాటుకు ప్రాథమిక మరియు తక్షణ కారణమైనది.

తిరుగుబాటు వ్యాప్తి



మంగళపాండే

బెంగాలు సైన్యములోని యువసిపాయి మంగళపాండే 1857, మార్చి 29వ తేదీన బరక్‌పూర్ (కలకత్తా)లో క్రొవ్వు పూయబడిన తూటా వాడుటను నిరాకరించి, సైన్యాధికారిని కాల్చి చంపెను. దీనితో మంగళపాండేని ఖైదుచేసి ఉరి తీసిరి. ఈ విషయము వ్యాప్తి చెందడంతో అనేక మంది సిపాయిలు తిరుగుబాటు చేసిరి.

తిరుగుబాటు క్రమము

1857, మే 10వ తేదీన మీరట్‌లోని మూడవ అశ్వదళ సిపాయిలు కారాగారమును చుట్టుముట్టి సహచరులను విడిపించి తిరుగుబాటు జరిపిరి. ఈ తిరుగుబాటుయందు 11వ మరియు 12వ స్వదేశీ సైనికా దళానికి చెందిన సిపాయిలు కొంతమంది ఆంగ్లేయ అధికారులను చంపి, ఢిల్లీ వైపు తరలివెళ్ళిరి. ఢిల్లీకి చేరిన మీరట్ సిపాయిలు మే 11వ తేదీన రెండవ బహదుర్‌షాను భారతదేశ చక్రవర్తిగా ప్రకటించారు. ఈ గొప్ప తిరుగుబాటుకు ఢిల్లీ ఒక ముఖ్య కేంద్రమయ్యెను. దానికి బహదుర్‌షా ఒక గుర్తుగా నిలిచెను.

ఈ తిరుగుబాటు చాలా వేగముగా వ్యాప్తి చెందెను. తిరుగుబాట్లు ఉత్తర భారతదేశములోని లక్నో, కాన్పూరు, ఝాన్సీ, బరేలీ, బీహార్, ఫైజాబాద్ మరియు ఇతర ప్రాంతములలో వ్యాప్తి చెందెను.

01_U4_His_Tel Med.indd 48 06/04/2024 15:08:09



ఇదేమంచి సమయముగా భావించి అనేకమంది తమ భూస్వాముల వద్ద గల ఒప్పంద పత్రములను కాల్చివేసిరి. ఆంగ్లేయులచే తమ పదవులు మరియు బిరుదులను కోల్పోయిన అనేక మంది భారతీయులు, ప్రతీకారంగా తిరుగుబాటుదారులతో జతకలిసి, తిరుగుబాటులో పాల్గొనిరి. ముస్లిం నాయకులు మరియు మత గురువులు ఈ సందర్భాన్ని ఉపయోగించుకొని ఆంగ్లేయులను వెళ్ళగొట్టి, భారతదేశంలో ముస్లిం పరిపాలనను స్థాపించవలెనని తలంచిరి.

తిరుగుబాటు అణచివేత

అప్పటి గవర్నరు జనరల్ కానింగ్ ప్రభువు తిరుగుబాటును అణచుటకు కొన్ని చర్యలు చేపట్టెను. అతడు బొంబాయి, మద్రాసు, శ్రీలంక మరియు బర్మాల నుండి సైనిక దళాలను రప్పించెను. అతడు స్వీయ చొరవతో బ్రిటన్‌వారు చైనాకు నియమించిన ఆంగ్లేయ సైన్యమును కలకత్తాకు పిలిపించెను. సిక్కుల సైన్యమును వెంటనే ఢిల్లీకి తరలి వెళ్ళమని ఆదేశించెను. ఈ తిరుగుబాటునందు బ్రిటిష్‌వారు తాము పోగొట్టుకొనిన స్థానములను వెంటనే పొందిరి.

01_U4_His_Tel Med.indd 49 06/04/2024 15:08:10



మధ్యభారతదేశమందు ఈ తిరుగుబాటును ఝాన్సీకి చెందిన రాణి లక్ష్మీబాయి నడిపించెను. భారతదేశ గొప్ప దేశ భక్తులలో ఈమె ఒకరు. సర్ హగ్ రోస్ ఝాన్సీని ఆక్రమించుకొనెను. రాణీలక్ష్మీబాయి ఝాన్సీ నుండి తప్పించుకొని, గ్వాలియర్‌లోని తిరుగుబాటుదారుల సైన్యమునకు అధిపతియైన తాంతీయాతోపేతో చేయి కలిపెను. కాని బ్రిటిష్‌వారు గ్వాలియర్‌ను జూన్ 1858లో చేపట్టిరి. ఈ యుద్ధమందు రాణీ లక్ష్మీబాయి చంపబడెను. తాంతీయాతోపే పారిపోయెను. తిరిగి ఆంగ్లేయులు ఇతడిని బంధించి ఉరితీసిరి. ఈ 1857 వ సం॥ తిరుగుబాటునందు పోరాడిన భారతదేశ గొప్పనాయకులలోనే రాణి లక్ష్మీబాయి గొప్ప ధైర్యవంతురాలని ఆంగ్లేయ చరిత్రకారులు పేర్కొనిరి.

1857, సెప్టెంబరు 20వ తేదీన జనరల్ జాన్ నికొల్సన్ మరలా ఢిల్లీని ఆక్రమించుకొనెను. రెండవ బహదూర్‌షాను రంగూన్‌కు పంపిరి. అచ్చట అతడు 1862వ సం॥ మరణించెను. సైనిక కార్యకలాపముల వలన కాన్పూర్ మరియు లక్నోల యందు పరిస్థితులు దిగజారినవి.

కాన్పూర్ ఆక్రమణకు చేపట్టిన సైనిక చర్యలు లక్నో ఆక్రమణకు చేపట్టిన చర్యలతో పోలియుండెను. కాన్పూర్‌నందు నానాసాహెబ్ సర్ కాలిన్ కాంప్‌బెల్ చేతిలో ఓడిపోయి నేపాల్‌కు పారిపోయెను. అతని సహచరుడు తాంతియాతోపే మధ్య భారతదేశమునకు పారిపోయెను. తరువాత అతను నిద్రించునపుడు ఆంగ్లేయులకు పట్టుబడి చంపబడెను. ఝాన్సీరాణీ యుద్ధభూమియందు మరణించెను. కన్వర్‌సింగ్, ఖాన్‌బహదుర్ ఖాన్ కూడా చంపబడ్డారు. అవధ్ యొక్క బేగమ్ నేపాల్ నందు తలదాచుకొనెను. చివరికి ఈ తిరుగుబాటు అణచివేయబడెను. 1859 చివరినాటికి బ్రిటిష్‌వారి ఆధిపత్యము భారతదేశమంతా మరలా స్థాపించబడినది.

తిరుగుబాటు స్థలములు	భారతదేశ నాయకులు	తిరుగుబాటును అణచిన బ్రిటిష్ అధికారులు
ఢిల్లీ	రెండవబహదుర్‌షా	జాన్ నికోల్సన్
లక్నో	బేగం హజరత్ మహల్	హెన్రీ లారెన్స్
కాన్పూర్	నానాసాహేబ్	సర్‌కాలిన్ కాంప్‌బెల్
ఝాన్సీ మరియు గ్వాలియర్	లక్ష్మీబాయి, తాంతీయాతోపే	జనరల్ హగ్‌రోస్
బరేలీ	ఖాన్‌బహదుర్‌ఖాన్	సర్‌కాలిన్ కాంప్‌బెల్
బీహార్	కన్వర్‌సింగ్	విలియం టైలర్

తిరుగుబాటు విఫలం చెందుటకు కారణములు

తిరుగుబాటు విఫలమగుటకు అనేక కారణములు కలవు.

- క్రమశిక్షణ, వ్యవస్థీకృత కార్యచరణ, కేంద్ర నాయకత్వం, అధునాతన ఆయుధములు మరియు యుద్ధ ప్రణాళికా లోపము.
- బ్రిటిష్ జనరల్‌తో తిరుగుబాటు నాయకులు సరితూగలేకపోయిరి. రాణీలక్ష్మీబాయి, తాంతీయాతోపే మరియు నానాసాహేబ్ ధైర్య సాహసవంతులైనను వారు గొప్ప సైన్యాధ్యక్షులు కారు.
- బెంగాలు, బొంబాయి, మద్రాసు, పశ్చిమ పంజాబు మరియు రాజ్‌పుట్నా మొదలగు ప్రాంతాలు ఈ తిరుగుబాటుయందు పాల్గొనలేదు.
- విద్యావంతులైన ఆధునిక భారతీయులు తిరుగుబాటుదారులకు మద్దతు ఇవ్వలేదు. వారు బ్రిటిష్ పరిపాలన మాత్రమే భారతదేశ సమాజమును సంస్కరించగలదని నమ్మిరి.
- బ్రిటిష్ వారు సిక్కులు, ఆఫ్ఘనులు మరియు గూర్ఖా సైనిక దళముల విధేయతను పొందుటలో సఫలమైరి. తిరుగుబాటు అణచివేతలో గూర్ఖాలు బ్రిటిష్‌వారికి ఎక్కువగా సహాయపడిరి.

01_U4_His_Tel Med.indd 50 06/04/2024 15:08:10

- బ్రిటిష్‌వారు మేలైన ఆయుధములు, గొప్ప సేనాధిపతులను మరియు ప్రణాళికాబద్ధమైన సైనిక వ్యవస్థను కలిగి ఉండిరి.

తిరుగుబాటు పరిణామాలు

- 1857 వ సం॥ తిరుగుబాటు భారతదేశ చరిత్రలో గొప్ప మలుపును ఏర్పరిచెను. ఇది పరిపాలనా వ్యవస్థలో మరియు ప్రభుత్వ విధానాలలో మార్పును తీసుకొని వచ్చినది.
- 1858 వ సం॥ విక్టోరియా రాణి ప్రకటన ప్రకారము భారతదేశ పరిపాలన ఈస్ట్ ఇండియా కంపెనీ నుండి బ్రిటీష్ రాణి ప్రత్యక్ష అధికారములోనికి బదిలీ అయినది.
- గవర్నరు జనరల్‌ను వైస్రాయ్ అను పేరుతో పిలిచిరి.
- భారతదేశ వ్యవహారాలను పర్యవేక్షించెడి నిర్వాహక సంఘం మరియు పరిపాలక సంఘాలను మార్పుగావించి, 15 మంది సభ్యులు కలిగిన దేశ కార్యదర్శి అదీనములో తెచ్చిరి.
- భారతదేశ సైనికదళము పూర్తిగా పునర్వవస్థీకరించబడినది. బ్రిటిష్ వారిని ఎక్కువ సంఖ్యలో సైనిక దళములో నియమించిరి.
- బ్రిటిష్ వారి సైనిక విధానము "విభజించు మరియు సరితూచు" అను ఆలోచనపై అధికారమును చెలాయించినది.

నిజానికి 1857 వ సం॥ తిరుగుబాటు భారతదేశ ప్రజలను సంఘటితం గావించి, జాతీయ స్పృహను ఏర్పరుచుటలో ముఖ్యపాత్రను పోషించినది. ఈ తిరుగుబాటు భారతదేశములో నూతన జాతీయ ఉద్యమములు ఏర్పడుటకు దారి చూపినది. 20వ శతాబ్దపు ప్రారంభమందు వి.డి.సావర్కార్ తన "జాతీయ స్వాతంత్ర్య సమర ప్రణాళిక" గ్రంథమందు 1857 వ సం॥ తిరుగుబాటును "ప్రణాళికాబద్ధమైన మొదటి స్వాతంత్ర్య సమరము" అని వ్యాఖ్యానించెను.

సారాంశము

- విజయనగర పరిపాలకులు తమ మాగాణాల పాలన కొరకు నాయక్‌లను నియమించుకొన్నారు.
- పాలయక్కారులను మధురై నాయక్ నియమించెను.
- ఆంగ్లేయులు పన్నులను వసూలు చేయు హక్కును పొందిరి. దీని ఫలితంగా పాలయక్కారులు తిరుగుబాటును ప్రారంభించిరి.
- కప్పము వసూలు చేయుటయే ఆంగ్లేయులకు మరియు కట్టబొమ్మన్‌కు మధ్య ఏర్పడిన శత్రుత్వమునకు ముఖ్య కారణము.
- మరుదు సోదరులు మూకయ్య పళనియప్పన్ మరియు పొన్నాత్తాళ్ దంపతుల కుమారులు.
- ధీరన్ చిన్నమలై ఫ్రెంచి సైనిక దళములో నూతన యుద్ధ పద్ధతులలో శిక్షణ పొందెను.
- టిప్పుసుల్తాన్ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి వ్యతిరేకంగా పోరాడెను.
- 1857 వ సం॥ తిరుగుబాటు నాయకులలో రాణిలక్ష్మీబాయి ఉత్తమ ధైర్యసాహసవంతురాలిగా ఖ్యాతిని పొందినది.

పదకోశము		
ఉరితీయుట	శిరచ్ఛేదం	Beheaded
ద్రోహం చేయుట	ఒకరి గురించిన ముఖ్యవిషయాలు ఇతరులకు చెప్పుట	Betrayed
తూటా	తుపాకీలో వాడు తూటా	Cartridge
చివరిది	చివరిగా	Eventually
కాల్బలము	పదాతిదళ సైనికులు	Infantry
గుంపు	సమూహము	Swarm
కప్పము	భూమిశిస్తు	Tribute

01_U4_His_Tel Med.indd 51 06/04/2024 15:08:10

మూల్యాంకనము

NC7BS

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. పాలయక్కార్ల విధానము ప్రవేశపెట్టబడిన సంవత్సరము

   అ) 1519 ఆ) 1520
   ఇ) 1529 ఈ) 1530

2. తమిళనాడుకు చెందిన _____ పాలయక్కారు ఆంగ్లేయ పాలనను ఎదుర్కొని, మార్గదర్శకునిగా నిలిచెను.

   అ) పులిదేవర్ ఆ) యూసఫ్‌ఖాన్
   ఇ) కట్టబొమ్మన్ ఈ) మరుదు సోదరులు

3. కాలిన్ జాక్సన్ _____ కు కలెక్టరుగా ఉండెను.

   అ) మధురై ఆ) తిరునల్వేలి
   ఇ) రామనాథపురం ఈ) తూత్తుకుడి

4. వీరపాండ్య కట్టబొమ్మన్ ఉరి తీయబడిన స్థలం _____ .

   అ)పాంచాలంకురిచ్చి ఆ) శివగంగై
   ఇ) తిరుప్పత్తూరు ఈ) కయత్తార్

5. వేలునాచ్చియార్ _____ కు రాణిగా యుండెను.

   అ) నాగలాపురం ఆ) శివగిరి
   ఇ) శివగంగై ఈ) విరుపాక్షి

6. "తిరుచిరాపల్లి ప్రకటన" _____ చే జారి చేయబడినది.

   అ) మరుదు పాండ్యులు ఆ) క్రిష్ణప్ప నాయక్
   ఇ) వేలు నాచ్చియార్ ఈ) ధీరన్ చిన్నమలై

7. క్రింది ఏ ప్రాంతము ధీరన్ చిన్నమలైకి చెందినది?

   అ) దిండుగల్ ఆ) నాగలాపురం
   ఇ) పుదుక్కోట్టై ఈ) ఓడనిలై

8. రాణి లక్ష్మీబాయి తిరుగుబాటు జరిపిన ప్రాంతము _____

   అ) మధ్యభారతదేశము ఆ) కాన్పూర్
   ఇ) ఢిల్లీ ఈ) బరేలీ

II. ఖాళీలను పూరింపుము.

1. తూర్పు పాలయంలు _____ అధీనములో పరిపాలన చేయబడినది.
2. విశ్వనాథ నాయకుడు పాలయక్కార్ల విధానమును తన మంత్రి _____ తో సంప్రదించి అమలు చేసెను.
3. కట్టబొమ్మన్ పూర్వీకులు _____ ప్రాంతమునకు చెందినవారు.
4. తమిళులు _____ ను "వీరమంగై" మరియు "దక్షిణభారత ఝాన్సీరాణి" అని పిలిచిరి.
5. _____ ను 'శివగంగై సింహము' అని పిలిచిరి.
6. 1857 వ సం॥ తిరుగుబాటును "మొదటి భారతదేశ స్వాతంత్ర్య సమరమని"_____ వ్యాఖ్యానించెను.

III. జతపరచుము.

1.	ఢిల్లీ	కన్వర్ సింగ్
2.	కాన్పూర్	ఖాన్‌బహదూర్‌ఖాన్
3.	ఝాన్సీ	నానాసాహెబ్
4.	బరేలీ	లక్ష్మీబాయి
5.	బీహార్	రెండవ బహదుర్‌షా

IV. తప్పు, ఒప్పులను తెలుపుము.

1. విజయనగర పరిపాలకులు తమ రాష్ట్రాలలో నాయక్‌లను నియమించిరి.
2. మరుదుపాండ్యులయొక్కమంత్రిశివసుబ్రమణ్యం.
3. కట్టబొమ్మన్ 1799 అక్టోబరు 16వ తేదీన ఉరితీయబడెను.
4. టిప్పుసుల్తాన్ మొదటి కుమారుడు ఫతేహైదర్.

V. అ. క్రింది కథనములను చదివి, తగిన జవాబును (✓) గుర్తించుము.

i) వేలూరు తిరుగుబాటు 1801 లో జరిగినది.

01_U4_His_Tel Med.indd 52 06/04/2024 15:08:10

ii) నాల్గవ మైసూరు యుద్ధము తరువాత టిప్పుసుల్తాన్ కుటుంబీకులు వేలూరు కోట యందు చెరలో ఉంచబడిరి.

iii) వేలూరు తిరుగుబాటు సమయమున విలియం బెంటింగ్ ప్రభువు మద్రాసు గవర్నరుగా ఉండెను.

iv) బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన వేలూరు తిరుగుబాటు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టము.

అ) i మరియు ii సరియైనవి.

ఆ) ii మరియు iv సరియైనవి.

ఇ) ii మరియు iii సరియైనవి.

ఈ) i, ii మరియు iv సరియైనవి.

ఆ) క్రింది వాటిలో సరికాని జతను ఎన్నుకొనుము.

1.మరుదుపాండ్యులు - ఎట్టయాపురం

2.గోపాల నాయకర్ - దిండుగల్

3.కేరళ వర్మ - మలబార్

4.దూండాజి - మైసూరు

ఇ) ప్రత్యేకమైన దానిని గుర్తించుము.

కట్టబొమ్మన్, ఊమదురై, సేవత్తయ్య, టిప్పుసుల్తాను

VI. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో జవాబునిమ్ము

1. పాలయక్కార్ల గురించి నీకేమి తెలియును? వారిలో కొందరి పేర్లు తెల్పుము.
2. పాలయక్కార్ల తిరుగుబాటునందు వేలునాచ్చియార్ పాత్రను వివరింపుము.
3. దక్షిణ భారతదేశ తిరుగుబాట్లయందు పాలయక్కార్ల సమాఖ్య నాయకులెవరు?
4. "తిరుచిరాపల్లి ప్రకటన" యొక్క ప్రాధాన్యతయేమి?
5. వేలూరు తిరుగుబాటు ఫలితములను తెలుపుము.
6. 1857 వ సం॥ తిరుగుబాటుకు తక్షణ కారణమేమి?

VII. విపులముగా జవాబునిమ్ము.

1. పులిదేవర్ గురించి వివరింపుము.
2. ధీరన్ చిన్నమలై మరియు బ్రిటిష్‌వారి మధ్య ఏర్పడిన సంఘర్షణను వివరింపుము.
3. 1857 వ సం॥ గొప్ప తిరుగుబాటు కారణములను తెలుపుము.
4. 1857 వ సం॥ తిరుగుబాటు వైఫల్యం చెందుటకు గల కారణములను తెలుపుము.

VIII. అత్యున్నత ఆలోచన ప్రశ్న

1. 1857 వ సం॥ గొప్ప తిరుగుబాటునందు పాల్గొనిన నాయకుల మధ్య సమన్వయం లేకుండెననుటను నిరూపించుము.

IX. మ్యాప్ నైపుణ్యము

1. భారతదేశ పటమునందు క్రింద పేర్కొనిన 1857 వ సం॥ తిరుగుబాటు కేంద్రములను గుర్తింపుము.

1) ఢిల్లీ 2) లక్నో

3) మీరట్ 4) బరక్‌పూర్

5) ఝాన్సీ 6) గ్వాలియర్

7) కాన్పూర్

X. ప్రాజెక్టు కృత్యము.

1. పాలయక్కార్ల పటములను సేకరించి ఒక ఆల్బమ్‌ను తయారుచేయుము.

పరిశీలనా గ్రంథములు

1.Rajayyan, K. - *South Indian rebellion : The First War of Independence* 1800 - 1801, Mysore : Rao and Raghavan, Mysore 1971

2.Bipan Chandra - *History of Modern India,* Orient Blackswan Private Limited 2018

3.Ishita Banerjee - Dube - *A History of Modern India,* Cambridge University Press 2014

అంతర్జాల వనరులు

1. https://www.britannica.com
2. https://www.ducksters.com/
3. https://en.wikipedia.org/wiki/Vellore_mutiny
4. https://en.wikipedia.org/wiki/Indian_Rebellion_of_1857

01_U4_His_Tel Med.indd 53 06/04/2024 15:08:10

అధ్యాయము - 5

భారతదేశంలో విద్యాభివృద్ధి



అభ్యసన లక్ష్యాలు

- భారతదేశమునందలి ప్రాచీన విద్యా విధానము గూర్చి తెలుసుకొనుట.
- మధ్యయుగ మరియు ఆధునిక భారతదేశమందు ఏర్పడిన విద్యాభివృద్ధిని అర్థం చేసుకొనుట.
- ఆంగ్లేయుల పరిపాలనయందు జరిగిన విద్యాభివృద్ధిని విశ్లేషించుట.
- జాతీయ విద్యా విధానపు ప్రాముఖ్యతను చర్చించుట.
- తమిళనాడునందు జరిగిన విద్యాభివృద్ధిని అర్థం చేసుకొనుట.

EGSYB

పరిచయము

GBI83

విద్య అనునది పుట్టుకతో ప్రారంభమై జీవితాంతము కొనసాగెడి నిరంతర ప్రక్రియ. పిల్లల మేధోనైపుణ్యాలు మరియు శారీరక సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడటమే పాఠశాల నియత విద్య యొక్క ప్రధాన లక్ష్యము. పాఠశాల విద్య తరువాత కళాశాల లేదా విశ్వవిద్యాలయములలో చేరిన విద్యార్థులు భవిష్యత్తు కోసం తమను తాము సిద్ధం చేసుకొనుటకు అవసరమైన నైపుణ్యాలను పొందుతారు. ఉన్నత విద్యాసంస్థ నందు పట్టభద్రుడైన వ్యక్తి శాస్త్రీయ దృక్పథం మరియు చారిత్రక దృక్పథాన్ని కలిగి వున్న పాఠ్యాంశములలో సంపూర్ణ జ్ఞానాన్ని కలిగియుండునని భావించబడుచున్నది. ఇటువంటి అవకాశమును ఎదురు చూచుచుండిన భారతదేశపు విద్యావ్యవస్థ ఎలా అభివృద్ధి చెందినదో ఈ అధ్యాయములో వివరించబడినది.

ప్రాచీన భారతదేశంలో విద్య

ప్రాచీన భారతదేశంలో పురహిత మరియు యోధ తరగతులకు చెందిన కుమారులతో పాటు కుమార్తెలు కూడా విద్యను అభ్యసించేవారు. వీరు వేద శ్లోకాలను కంఠస్థము చేయడానికి మరియు సంస్కృత వ్యాకరణం, గద్య మరియు పద్య కూర్పు, తర్కం మరియు మెటోఫిజిక్స్ మొదలగు పాఠ్యాంశములను అభ్యసించుటకు ఆశ్రమాలలో మరియు గురుకులములలో నివసించేవారు.

ప్రాచీన తమిళనాడులో సంఘం సాహిత్యంలో పండిత స్త్రీలను గురించిన ప్రస్తావనలు ఉన్నవి. ఉదా॥ కు ఆదిమంతియార్, అవ్వైయార్ మరియు సంఘం కాలంలో జీవించిన నలభై మంది కవయిత్రులను చెప్పుకోవచ్చును. తమిళనాడులోని శివగంగై జిల్లాలోని కీళడి త్రవ్వకాలలో లభించిన కుండల పెంకులపై గల లిఖిత ఆధారములు, సా.శ.పూ 6వ

5_History_Unit-5_EM.indd 54 11-04-2023 16:01:52

శతాబ్దం (క్రీ.పూ) నాటికే ప్రజలు అధిక అక్షరాస్యతను సాధించినట్లు వివరించుచున్నది.



అవ్వైయార్





కుండ పెంకులపై గల లిపి, కీళడి

పురనానూరులో (183) సంఘం కాలమునకు చెందిన ఆరియపడై కడంద నెండుంజెళియన్ (ఆర్య సైన్యమును ఓడించిన నెడుంజెళియన్) తాను రచించిన పద్యములో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసెను. ఈ పద్యములో పేదరికముతో సంబంధము లేకుండా ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుని వద్ద నుండి విద్యను అభ్యసించాలని, అతనికి బహుమతులు అందించాలని, ఒక తల్లి కూడా తన కుమారులలో విద్యావంతుడినే ఆదరించునని, పాలకునిగా కూడా విద్యావంతులనే ఎంచుకోవాలని, దిగువ తరగతికి చెందిన వ్యక్తి విద్యావంతుడైతే ఉన్నత తరగతికి చెందిన వ్యక్తి అతనికి నమస్కరిస్తాడని తెలిపెను.

ఉపనిషత్తులు వేదనమ్మకాల నుండి పూర్తిగా విభిన్నమైనవి. 'ఉప-ని-షత్తు' అను పదమునకు ఒకరి వద్ద కూర్చొనడం అని అర్థం. దీనికి అడవులలో గల గురువుల ఆశ్రమంలో గురువు వద్ద నుండి జ్ఞానమును పొందు నిమిత్తం అతని పాదముల వద్ద రహస్యముగా కూర్చొనడం అని అర్థం. ఉపనిషత్తులు దేవతలు మరియు ఆచారాల కంటే ఆధ్యాత్మిక జ్ఞానానికే ప్రాధాన్యతను ఇచ్చాయి. వేదకాలమునకు తరువాత విద్యాభ్యాసం జ్ఞానవంతులైన గురువుల నివాస స్థలములలో, వైయుక్తిక గృహములలో కొనసాగినది. ఫ్రెంచి యాత్రికుడైన బెర్నియర్ రచనల ప్రకారం వారణాసిలో (బెనారస్ / కాశి) గురుకుల వ్యవస్థ కొనసాగినది. ఆ కాలంలో గురువులు విద్య బోధించుటకు గాను నగరమునకు చెందిన పలు ధనవంతులైన వ్యాపారస్థుల ఉద్యానవనమునకు మరియు వైయుక్తిక గృహములకు పంపబడిరి. వీరిలో కొంతమందికి నలుగురు శిష్యులుండిరి. మరికొంతమందికి 6 లేదా 7గురు మరియు ప్రసిద్ధి చెందిన గురువులకు సాధారణంగా 12 మంది శిష్యులుండిరి. వీరు వేదములు ఉపనిషత్తులు, ధర్మశాస్త్రము మరియు పురాణములను బోధించిరి. గురువులు గురుదక్షిణ లేదా ఆ సంఘమునకు చెందిన సాంప్రదాయక బహుమతుల ద్వారా, జీవనోపాధిని పొందిరి. రుసుములు లేకుండా నివాస మరియు ఆహార వసతులు గురువులకి అందించుటకు స్వచ్ఛంద సంస్థలు కూడా ఉండినవి.

మఠములలో విద్య

6వ శతాబ్దమునకు చెందిన (సా.శ.పూ) మతసంస్కర్తలైన బుద్ధుడు, మహావీరుడు, గోసాల మొదలగువారు వేదముల ఆధిపత్యమును తిరస్కరించిరి. ఆ కాలములో వెలసిన అనేక మతములలో జైనమతము మరియు బౌద్ధమతములు మాత్రమే ఆధునిక కాలము వరకు తమ మనుగడను కొనసాగించుచున్నవి. జైన మరియు బౌద్ధమతములు తమ సన్యాసులకు విద్యను మరియు శిక్షణను అందించినవి. వీరు తమ విద్యాభ్యాసము ముగించువరకు ఇచ్చటనే బస చేయవలయును. జైనుల మత సాహిత్యములు అర్ధమగధి మరియు పాళీ భాషలలో ఉండినవి. దక్షిణ భారతదేశములో వీరు తమ మత కేంద్రములను మధురై, కాంచీపురం మరియు కర్ణాటకలోని శ్రావణబెలగొలయందు నిర్మించిరి.

తమిళ పదమైన 'పళ్ళి' జైన మఠములను సూచించును. తమిళ సాహిత్యమునకు జైనులు చేసిన సేవ ఎనలేనిది. తిరుక్కురల్ మరియు నాలడియార్ మొదలగునవి ఇందులో పేర్కొనదగినవి.

5_History_Unit-5_EM.indd 55 11-04-2023 16:01:52

ప్రాచీన సాంప్రదాయ విద్యాకేంద్రాలకు భిన్నంగా ప్రాంగణముల వంటి పెద్ద విశ్వవిద్యాలయములలో జైన మరియు బౌద్ధ విద్యాకేంద్రములు విద్యను అందించినవి. బీహార్‌లోని నలందా ఒక గొప్ప బౌద్ధ విద్యాకేంద్రము ఇది చైనా మరియు ఆగ్నేయ ఆసియా వంటి సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులను ఆకర్షించినది. ఈ విద్యార్థులు తమ ప్రాంతములకు తిరిగి వెళ్ళునపుడు తమ వెంట బుద్ధుని బోధనల సందేశమును తీసుకువెళ్ళిరి. బెంగాల్‌లోని పాలా వంశమునకు చెందిన రాజైన ధర్మపాలునిచే 8వ శతాబ్దములో (సా.శ) నిర్మించబడిన విక్రమశిలా విశ్వవిద్యాలయము కూడా ఇటువంటి సేవలను అందించినది. కాంచీపురంలో నలందా విశ్వవిద్యాలయముతో సమానమైన కీర్తిని పొందిన మఠాలు మరియు కళాశాలలు ఉండినవి. చైనాకు చెందిన బౌద్ధ సన్యాసియైన హుయాన్ త్సాంగ్ 1వ నరసింహ పల్లవుని కాలంలో కాంచీపురమును సందర్శించెను.



హుయాన్ త్సాంగ్



నలందా విశ్వవిద్యాలయం



తాళపత్రములు (ఓలైచువడి)

మీకు తెలుసా?

హుయాన్ త్సాంగ్ నలందా విశ్వవిద్యాలయమును సా.శ 7వ శతాబ్దంలో (క్రీ.శ) సందర్శించెను. ఆ కాలమునందు అచ్చట విద్యాభ్యాసము చేయుచుండిన విద్యార్థులకు వేదములు, కళలు, వైద్యం, గణితం, ఖగోళశాస్త్రం మరియు రాజనీతి, యుద్ధ కళలలో శిక్షణ ఇవ్వబడినది. నలందా శిధిలములు గల ప్రాంతములను యునెస్కో 2009లో ప్రపంచ వారసత్వ కేంద్రముగా ప్రకటించినది.

మధ్యయుగ భారతదేశంలో విద్య

ఆలయాలు మధ్యయుగ కాలంలో నియత విద్యను అందించే కేంద్రాలుగా పని చేసినవి. చిన్నగ్రామాలలోని ఆలయ పూజారులు అచ్చట విద్యార్థులకు విద్యాబోధన చేసిరి. పెద్ద ఆలయములకు అనుబంధంగా ఉన్న కళాశాలలో ఉన్నత స్థాయిలో విద్యను అందించెడివారు. మఠాలయములు విద్యను బోధించు కేంద్రములుగా ఉండినవి. శైవ మరియు వైష్ణవ మఠములు దానముల రూపంలో రాజ ప్రోత్సాహాన్ని పొందాయి. ఇవి శైవ మతము, వైష్ణవమతము, యుద్ధ కళలు, సంగీతము మరియు చిత్రలేఖనములలో విద్యార్థులకు శిక్షణ అందించినవి. నేటికీ ఉనికిలో గల ఇటువంటి మఠములలో ఒకటైన 14వ శతాబ్దములో స్థాపించబడిన తిరువాడుదురై శైవమఠమునందు తమిళ పండితులైన ఉ.వె.సామినాదన్ విద్యాభ్యాసమును చేసిరి.

సాంకేతిక విద్యను అందించు అధికారము, సాంకేతిక సహకార సంస్థ వద్దే ఉండినది. గనుల త్రవ్వకం, లోహశాస్త్రం, చేనేత, అద్దకం, వడ్రంగి పనిని గురించిన జ్ఞానము ఆయా హస్తకళాకారుల సంఘనియంత్రణలో ఉండినవి. హస్తకళాకారుల కుమారులు తమ పారంపర్య వృత్తులయందే శిక్షణ పొందిరి. ఈ సంఘములు మరియు విద్యాకేంద్రముల మధ్య ఎటువంటి జ్ఞాన మరియు సాంకేతిక జ్ఞాన పరివర్తనము జరుగలేదు.

5_History_Unit-5_EM.indd 56 11-04-2023 16:01:53

సుల్తానులు మరియు మొఘలుల పరిపాలనలో ఉన్నతి తరగతి మరియు పాలక తరగతి వర్గములకు మాత్రమే విద్యనందించిన సంస్కృత పాఠశాలల వలేగాక, ఇస్లాం పాఠశాలలు (మక్తాబ్స్) ఎటువంటి నియంత్రణలూ లేక అన్ని తరగతుల వారికి విద్యను అందించినవి. ఇచ్చట విద్యార్థులు ఖురాన్ నందలి కొంత భాగమును కంఠస్థము చేయుటతో బాటు ప్రాంతీయ మరియు పారశీక భాషలను నేర్చుకొనిరి. మదర్సాలలో (అరబ్బు ఉన్నత విద్యాకేంద్రము) సుదూర ప్రాంతాల నుండి విద్యనభ్యసించు పేద విద్యార్థులు విద్యాసంస్థలకు సమీపములో నివసించు దైవ భక్తిగల ఏదైన ఒక కుటుంబము వద్ద నుండి తమ నిత్య అవసరాలను పొందుటకు వీలైనది. మదర్సాలు, మతవిద్యను బోధించు పాఠశాలగానో మరియు న్యాయపాఠశాలగానో ఉండినవి. ఇచ్చట బోధనలు ఖురాన్ మరియు నఫీ (హదీస్) కేంద్రమున కొనసాగినవి. ఇచ్చట విద్యార్థులకు అరబ్బు సాహిత్యం, సాహిత్యం, గణితము, అకౌంటింగ్ మరియు తర్కశాస్త్రము బోధించబడినవి.



మదర్సా

ఆంగ్లేయ తూర్పు ఇండియా వర్తక సంఘము మరియు ఆధునిక విద్యా ప్రారంభం

భారతీయుల విద్యకు మొదట ఆసక్తిని కనబరచిన గవర్నర్ జనరల్ అయిన వారన్ హేస్టింగ్స్ మౌల్వి నాయకత్వంలోని ఒక ఇస్లాం రాయబార సమూహపు కోరికను మన్నించి 1780-81లో ఒక మదర్సాను మొట్టమొదటగా కలకత్తాలో స్థాపించెను. అచ్చట ఆర్థిక సహాయము (స్కాలర్‌షిప్) పొంది చదివే నలభై మంది విద్యార్థులు ఉండిరి. మరసటి దశాబ్దములో (1791-92) పదవికి వచ్చిన కారన్ వాలీస్ మరియు తరువాతి కాలములో బొంబాయికి గవర్నర్‌గా యుండిన జొనాథన్ డంకన్ సహాయంతో కాశీలో ఒక సంస్కృత కళాశాలను ప్రభుత్వ ఖర్చుతో నిర్మించెను. దీని తరువాత విద్యకు సంబంధించిన ప్రత్యక్ష బాధ్యతను ఆంగ్లేయ ప్రభుత్వము వహించలేదు. విద్యా ఆర్థిక నిధులు పలు సంవత్సరములుగా పాశ్చాత్య విద్యకే ఖర్చుచేయబడినవి. ఇంగ్లాండు పార్లమెంటు 1813లో తూర్పు ఇండియా వర్తక సంఘపు శాసనమును పున:సృష్టి చేయునపుడు భారతదేశములో గల బ్రిటీష్ ప్రాంతములలో సాహిత్యం మరియు విజ్ఞానమును అభివృద్ధి చేయుటకు గాను ఒక "లక్ష రూపాయలకు తగ్గకుండా" నిధులను కేటాయించుటకైన ఒక షరతును చేర్చి చట్టమును నెరవేర్చినది. అయినప్పటికీ ఈ నిధి ఖర్చుచేయబడకనే ఉండినది.

ఇంతలో సాంఘీక సంఘసంస్కర్తయైన రాజారామ్‌మోహన్‌రాయ్ ప్రయత్నం వలన 1817లో కోల్‌కత్తాలో హిందూ కళాశాల స్థాపించబడినది. ఇది ప్రాంతీయంగా వసూలు చేయబడిన నిధులు ద్వారా స్థాపించబడినది. ఆంగ్లవిద్యను అభ్యసించడం ఈ కళాశాలల యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఇటువంటి అవకాశమును ఉపయోగించుకొని క్రైస్తవ మిషనరీలు మరుసటి సంవత్సమే (1818) షరాన్‌పూర్‌లో ఒక బాప్టిస్ట్ మిషన్ కళాశాలను స్థాపించిరి. రాజారామ్‌మోహన్ రాయ్ గణితము, తత్వశాస్త్రము, రసాయనిక శాస్త్రము, అనాటమీ మొదలగు ఉపయోగకరమైన విజ్ఞానశాస్త్రములను పాఠ్యప్రణాళికలో చేర్చమని విన్నపము చేసెను.



హిందూ కళాశాల, కలకత్తా

5_History_Unit-5_EM.indd 57 11-04-2023 16:01:54

ఆంగ్ల విద్య

విలియం బెంటింగ్ భారతదేశపు గవర్నర్ జనరల్‌గా నియమించబడినపుడు ఉన్నత వర్గమునకు చెందిన పలు భారతీయులు పాశ్చాత్యవిద్యను అభ్యసించుటకు ఆసక్తిని కనబరచుటను పరిగణలోనికి తీసుకొని థామస్ బాబింగ్‌టన్ మెకాలేను అప్పటి విద్యా పథకమును తయారుచేయమని కోరెను. మెకాలే 1835వ సంవత్సరమున ప్రసిద్ధి చెందిన ప్రణాళికను తయారుచేసెను. ఈ ప్రణాళిక ప్రకారము ప్రభుత్వపు విద్యా ఉద్దేశ్యము 'భారతీయుల మధ్య ఐరోపీయుల సాహిత్యమును మరియు విజ్ఞానమును అభివృద్ధి చెందించుటయే' వీటిని బోధించుటకు ఆంగ్లభాషను ఉపయోగించవలెనని మెకాలే సూచించెను. బెంటింగ్ ఇతని ప్రణాళికను అంగీకరించి విద్యకొరకు కేటాయించబడిన నిధులు ఇకపై ఆంగ్ల విద్యకే ఖర్చుచేయబడవలెనని నిర్ణయించెను.

ఉడ్ నివేదిక


చార్లెస్ ఉడ్

1852వ సంవత్సరములో కంపెనీ చట్టము పునఃసృష్టించబడినపుడు, బ్రిటీష్ పార్లమెంటు విద్యా సంబంధంగా ఒక స్థిరమైన తీర్మానము చేయుటకు అవకాశము కల్పించినది. ఇందులకు గాను 1854 వ సంవత్సరములో ప్రసిద్ధిగాంచిన చార్లెస్ ఉడ్ నివేదిక నూతన విద్యాప్రణాళికగా పంపించబడినది. ఈ నివేదిక కూడా మెకాలే విద్యాప్రణాళికా విధానమునే మరలా సూచించినది. దీనికి భారతీయ చాందస్సవాద వర్గపు వ్యతిరేకత ఉన్నప్పటికీ, ప్రభుత్వము తన పథకమును అమలు చేయుటకుగాను మూడు మాగాణములలోను ఒక విశ్వవిద్యాలయమును స్థాపించినది. లండన్ విశ్వవిద్యాలయపు నమూనాలో 1857 వ సంవత్సరములో మద్రాసు, బొంబాయి మరియు కలకత్తాలో విశ్వవిద్యాలయములు స్థాపించబడినవి. పరీక్షలు జరిపించడం, విశ్వవిద్యాలయముతో అనుబంధమైయున్న కళాశాల పరీక్షిలలో ఉత్తీర్ణులైనవారికి పట్టాలను ఒసగడం ఈ విశ్వవిద్యాలయముల ముఖ్య విధిగాయుండినది. విద్యార్థులకైన కోర్సులు మరియు పాఠ్యప్రణాళికలను అచ్చట గల విశ్వవిద్యాలయము ప్రతిపాదించినది.

క్రైస్తవ మిషనరీలు – విద్య

బెంగాల్

విద్యకు క్రైస్తవ మిషనరీలు చేసిన భాగస్వామ్యం ప్రోత్సహించదగినది. బాప్టిస్ట్ మిషనరీలు 1800వ సంవత్సరంలో షెరామ్‌పూర్‌లో ఒక బెంగాలి ప్రాథమిక పాఠశాలను స్థాపించి 40 మంది విద్యార్థులకు విద్యను బోధించిరి. దీని తర్వాత బెంగాల్ మాగాణంలో లండన్ మిషనరీ సంఘం పలు పాఠశాలలను స్థాపించినది. భారతీయ మహిళా అభివృద్ధికై ఆనాటి ప్రభుత్వము కంటే ఐరోపియ మిషనరీలు అధిక శ్రద్ధను చూపిరి. 1821వ సంవత్సరం మిస్ మేరీ ఆన్ కుక్ భారతదేశమునకు వచ్చినపుడు కలకత్తా మరియు దాని చుట్టూ గల ప్రదేశములలో 23 పాఠశాలలను స్థాపించిరి. ఇందులో ప్రతి పాఠశాలలోను కనీసం 25 నుండి 30 మంది విద్యార్థినిలు ఉండిరి. మరొక గుర్తించదగిన సంఘటనేమనగా జాన్ ఎలియట్ డ్రింక్ వాటర్ బెతూన్ 1849లో కలకత్తాలో బెతూన్ పాఠశాలను స్థాపించడం. ఇతని మరణం తరువాత ప్రభుత్వం ఈ పాఠశాలను ఆదీనం చేసుకొనినది. ఈ పాఠశాల మహిళా ఉన్నత విద్యకై స్థాపించబడిన మొట్టమొదట పాఠశాల.

బొంబాయి

సైనికుల కుమార్తెలకు విద్యనందించు ఉద్దేశంతో 1824 వ సంవత్సరం 'అమెరికన్ సొసైటీ' బాలికలకైన ఒక పాఠశాలను స్థాపించినది. డాక్టర్ విల్సన్ మరియు మేడమ్ విల్సన్ అనువారు బొంబాయిలో 1829 – 30 సంవత్సరంలో 6 బాలికల పాఠశాలలను స్థాపించిరి. పుణాకు చెందిన జ్యోతిబా పూలే చాలా కాలంగా వివక్ష చూపించబడిన బాలికలకై ఒక పాఠశాలను నిర్మించెను (1848). 1889వ సంవత్సరంలో పూణెలో కార్వే అను అధ్యాపకులు హిందూ వితంతువులకై ఒక

5_History_Unit-5_EM.indd 58 11-04-2023 16:01:57



5_History_Unit-5_EM.indd 59 11-04-2023 16:01:57

పాఠశాలను స్థాపించెను. ఈ పాఠశాలే 1916 లో మహిళా విశ్వవిద్యాలయంగా (Shreemati Nathibai Damodar Thackersey Women's University - SNDT) రూపొందినది. బొంబాయిలో వుండిన పార్సీ వర్గపు మహిళలు విద్యపట్ల తీవ్ర ఆసక్తిని కనబరిచిరి. 1913 సం॥లో బొంబాయిలో వుండిన 10 బాలికా ఉన్నత పాఠశాలలో 8 పాఠశాలలు పార్సీ వర్గపు ప్రజలచే నడిపించబడినవి. 1926 సం॥లో అఖిల భారతదేశ మహిళా సభ, పూర్తిగా మహిళలచే నిర్వహించబడు ఒక కళాశాలను ప్రారంభించుటకు తీర్మానించినది. ఈ కళాశాలయే ఢిల్లీలో గల లేడి ఇర్విన్ కళాశాల.



SNDT మహిళా విశ్వవిద్యాలయం, పుణా



లేడి ఇర్విన్ కళాశాల, ఢిల్లీ

తమిళనాడు

తమిళనాడులో క్రైస్తవమిషనరీల సేవ, జర్మన్ లూథరన్ మిషనరీయైన బర్తలోమాస్ జీగన్‌బాగ్ మరియు హెన్రీ ప్లూట్స్ రాకతో 1706 జూలై 9న ప్రారంభమైనది. వీరి ముఖ్య ఉద్దేశము ప్రొటెస్టంట్ మత సేవ అయినప్పటికి వీరు తరంగంబాడిలో డానిష్ స్థావరములలో పాఠశాలలను నిర్మించిరి. ఇది ఒక మొదటి మెట్టుగా పరిగణించబడినది. తదుపరి ఆ విధానము ఇతర మిషనరీ సంఘములచే అనుసరించబడినది. జీగన్‌బాగ్ తమిళమును నేర్చుకొని బైబిల్ గ్రంథమును తమిళములోనికి అనువదించెను. అంతేగాక జర్మనీ నుండి ఒక అచ్చుయంత్రమును దిగుమతి చేసుకొని క్రైస్తవ గ్రంథములను ముద్రించి ప్రచురించుటకు ఏర్పాటుచేసెను.


జీగన్‌బాగ్

మద్రాసు మాగాణములో 1822 వ సంవత్సరములో జరుపబడిన ఒక సర్వేప్రకారం అన్ని రకముల 12,498 విద్యాసంస్థలన్నిటినీ చేర్చి 1,84,110 మంది విద్యార్థులు ఉండిరి. విద్య యొక్క ప్రామాణము ఇంగ్లాండుతో పోల్చినప్పుడు తక్కువగా ఉన్నప్పటికీ దాదాపుగా అన్నీ ఐరొపాదేశముల కంటే మద్రాసు మాగాణములో ఉన్నతముగానే ఉన్నదని సర్‌థామస్ మన్రో (మద్రాసు మాగాణ గవర్నర్ 1820–27) పేర్కొనెను.

1835వ సంవత్సరం మద్రాసు మాగాణములోని ఎగ్మూర్‌నందు గల సెయింట్ ఆండ్రూస్ దేవాలయమునకు సమీపమున స్కాట్‌లాండ్ దేశమునకు చెందిన రివెరెంట్ లారీ, రివెరెంట్ బోవీ అను ఇరువురు మతభోదకులు ఒక పాఠశాలను ప్రారంభించిరి. ఈ పాఠశాల కొద్ది రోజులకు పిదప 1837లో బ్లాక్‌టౌన్‌కు (1911 నుండి జార్జ్‌టౌన్) మార్చబడినది. ఆ పాఠశాలలో 59 మంది విద్యార్థులు చదువుచుండిరి. 1882 వ సంవత్సరమున రివెరెంట్ విలియం అనునతడు ఈ పాఠశాలను కళాశాలగా నవీకరించెను. ఇదియే ప్రస్తుతము తాంబరంలో గల మద్రాసు క్రిస్టియన్ కళాశాల. ఆంగ్ల విద్య యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకొనిన మద్రాసులో నివసించు ఉన్నత తరగతి ప్రజలు, ఆంగ్లవిద్య అందరికీ లభింపచేయు నిమిత్తం 1839 లో ప్రభుత్వమునకు ఒక అర్జీని (Petition) సమర్పించిరి. దీని ఫలితముగా 1840లో ఎగ్మూర్‌నందు ఒక ఉన్నత పాఠశాల స్థాపించబడినది. ఇది 1857లో నవీకరించబడి కళాశాలగా మారినది. ఈ కళాశాలయే నేటి మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల.



మద్రాసు క్రిస్టియన్ కళాశాల


మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల

5_History_Unit-5_EM.indd 60 11-04-2023 16:02:00



తిరుచ్చిరాపల్లిలో 1838వ సం॥లో హెూలీ క్రాస్ సిస్టర్లు, సెయింట్ జోసఫ్ ఆంగ్లో ఇండియన్ పాఠశాలను స్థాపించిరి. జెస్యూట్‌లు (క్రీస్తు సభ సభ్యులు) 1844లో సెయింట్ జోసఫ్ కళాశాలను ప్రారంభించిరి. 1844వ సం॥ తిరునల్వేలిలో క్రిస్టియన్ మిషన్ సొసైటీ ఒక పాఠశాలను నిర్మించినది. అది 1876వ సంవత్సరంలో ఒక కళాశాలగా (ఆనాటి C.M.S. కళాశాల ప్రస్తుతం సెయింట్ జాన్స్ కళాశాలగా) నవీకరించబడినది.



బ్రిటీష్ / ఇంగ్లాడు సామ్రాజ్య అధీనములో ఉన్నత విద్యాభివృద్ధి

తూర్పు ఇండియా వర్తక సంఘపు ప్రభుత్వమును దాని ఆధీనంలో ఉండిన ప్రదేశములను బ్రిటీష్ పార్లమెంటు అధీనమునకు మార్చిన పిదప, విద్యా వ్యవహారములలో కంపెనీ విధానములనే అనుసరించినది. విశ్వవిద్యాలయ విద్య యొక్క విజయము, పరిపాలనలో, న్యాయస్థానములలో అక్షరాస్యత పొందిన యువకుల అవసరము, పెరిగిన తరువాత అధిక సంఖ్యలో కళాశాలలు మరియు విశ్వవిద్యాలయములను ప్రారంభించుటకు పురికొల్పినది. అదే సమయంలో పారశీక భాష, న్యాయస్థాన భాషగాను, అధికారక భాషగాను ఉండినపుడు న్యాయస్థానములలో, కార్యాలయములలో పెద్ద మొత్తములో ఉపాధి పొందిన ఇస్లాం ఉద్యోగులు ఆంగ్లము అధికారిక భాషగా మారుట వలన తమ ఉపాధిని కోల్పోయిరి. ఈ సమయమునందే సర్ సయ్యద్ ఆహ్మద్ ఖాన్ అలీఘర్‌లో మహ్మదీయ – ఆంగ్లో పాఠశాలను 1875లో స్థాపించిరి. ఇది చివరికి అలీఘర్ ముస్లీం విశ్వవిద్యాలయముగా (1920) మారినది. 20వ శతాబ్దపు 2వ దశాబ్ధంలో చేట్లర్ విద్యా కమిటీ నివేదికా (1917) అనంతరం పలు ముఖ్య నగరాలలో విశ్వవిద్యాయలములు స్థాపించబడినవి. పలు దాతల ప్రయత్నముల వలన అనుబంద కళాశాలలు లేని మరియు హస్టల్ వసతులతో కూడిన పలు విశ్వవిద్యాలయములు ప్రారంభించబడినవి. బెంగళూరులో గల జాంషెడ్జీ టాటా యొక్క భారతీయ విజ్ఞాన సంస్థ (1909) ఇందులో ప్రసిద్ధి గాంచినది. దుబాష్ వల్లల్ పచ్చయప్ప పేరు మీదుగా 18వ శతాబ్ధంలో ప్రారంభించబడిన వల్లల్ పచ్చయప్ప పాఠశాల. తమిళనాడులో అణ్ణామలై విశ్వవిద్యాలయం 1929లో స్థాపించబడినది.



జాంషెడ్జీ టాటా



వల్లల్ పచ్చయప్ప

విద్యావ్యాప్తి

ఉన్నత మరియు మధ్య తరగతి వర్గపు సంరక్షకునిగా, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయములు అందించు విద్య కొనసాగినది. గాంధీజీ వార్ధా పథకమును పరిచయము చేసెను. ప్రాధమిక విద్యతో పాటు చేతి వృత్తులను నేర్పించుటకు గాను గాంధీజీ ఈ విద్యా పథకమును రూపొందించిరి. పిల్లలు తమ చదువుకు అయ్యే ఖర్చుకు సరిపడ ఆదాయమును తమ చేతి వృత్తుల ఉత్పాదనల ద్వారా పొందుతారు అని నమ్మబడినది. తద్వారా ఉచిత మరియు నిర్భంద విద్యను ప్రవేశపెట్టడం సాధ్యమవుతుందని ఆశించబడినది. అయితే హంటర్ కమీషన్ ప్రతిపాదనలు మాగాణములలో (1921 – 1937) ద్వంద్వ ప్రభుత్వము ఆచరణలో ఉండినపుడు సాధించబడినవి. 6–11 వయస్సులో గల భారతీయ పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను ప్రవేశపెట్టిన సార్జెంట్ విద్యా కమిషన్ ప్రణాళికను (1944) అమలు చేయుటకు మనము స్వాతంత్ర్యము వరకు వేచి యుండవలసి వచ్చినది.

స్వాతంత్ర్య భారతదేశంలో విద్య

1951 సం॥లో 18.3 శాతం మంది ప్రజలు మాత్రమే అక్షరాస్యతను పొందియుండిరి. ఇందులో పురుషుల అక్షరాస్యత 27.2%, స్త్రీల అక్షరాస్యత

5_History_Unit-5_EM.indd 61 11-04-2023 16:02:00

8.9%, 1950 – 51 నాటికి 2 లక్షల విద్యార్థులు విద్యా సంస్థలలో నమోదు చేసుకొనిరి. ఉన్నత విద్య యొక్క ప్రమాణమును పెంచుటకు గాను 1956వ సం॥ విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ (UGC) స్థాపించబడినపుడు 58 విశ్వవిద్యాలయములు ఉండినవి. జాతీయ ప్రభుత్వము డా॥ రాధాకృష్ణన్ విద్యా కమిటిని (1948), డా॥ లక్ష్మణ్ స్వామి ముదళియార్ అధ్యక్షతన మాధ్యమిక విద్యకైన కమిటీని ప్రారంభించెను. కొఠారి కమిషన్ (1964) జాతీయ విద్యావ్యవస్థను నవీకరించుటకైన పలు ప్రతిపాదనలను ప్రతిపాదించినది.



డా॥ రాధాకృష్ణన్



డా॥ లక్ష్మణస్వామి ముదళియార్



కొఠారి

కొఠారి కమిషన్ యొక్క ముఖ్య ప్రతిపాదనలు: 1. 10+2+3 విద్యావిధానము 2. మాధ్యమిక విద్యను వృత్తి విద్యగా నవీకరించడం. 3. సాధారణ విద్యావ్యవస్థ ఆచరణలో గల పాఠశాలలో 5వ తరగతి వరకు విద్యార్థులు తమ మాతృభాషలో అభ్యసించవచ్చు. 4. 6–14 వయస్సు గల విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య 5. కేంద్ర ప్రభుత్వము తన స్థూల జాతీయ ఉత్పత్తిలో కనీసం 6% విద్యారంగంలో పెట్టుబడి చేయవలెను.

విజ్ఞాన మరియు సాంకేతిక విద్య

ఇంతలో భారతదేశ ప్రభుత్వము దేశంలో దాదాపుగా నిర్లక్ష్యం చేయబడిన విజ్ఞాన మరియు సాంకేతిక రంగములను అభివృద్ధి చేయు నడవడికలను కొనసాగించినది. 3 పంచవర్ష ప్రణాళికలు ముగియుటకు ముందే 5 ఐఐటీలు, వివిధ పరిశోధనా రంగాలలో ప్రత్యేకత కలిగిన 17 జాతీయ ప్రయోగశాలలు, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చ్. (CSIR), రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (DRDO), అణుశక్తి కమిషన్ మొ॥ స్థాపించబడినవి. తదుపరి 1983లో ఉపాధ్యాయ విద్యకొరకై D.P. చటోపాధ్యాయ కమిటీని, 1986లో జాతీయ విద్యాప్రణాళిక కమిషన్, 1990లో ప్రారంభించబడిన ఆచార్య రామమూర్తి సమీక్ష కమిటి, యశ్‌పాల్ కమిటి (1993), T.S.R. సుబ్రమణియన్ కమిటి (2015) మొ॥నవి మారుతున్న కాలానుగుణముగా పాఠ్యప్రణాళికలో మార్పులు చేయుటకు గాను రూపొందించబడినవి. ఇవి విద్యాభివృద్ధికై పలు ప్రతిపాదనలను చేసినవి.



మద్రాసు ఐఐటి

ఇప్పటి వరకు సాధించిన అభివృద్ధి

పైన ప్రస్థావించబడిన కమిటీల నివేదికల ఆధారంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు క్రమముగా చేసిన నడవడికల వలన స్థాయి ఆధారితముగానే కాక 'విద్యలో వెనకబడిన పేద కుటుంబముల నుండి వచ్చు విద్యార్థులు' అను స్థితి ఆధారంగా ఉపకార వేతనాలు (Scholarship), ఉచిత యూనిఫాం మరియు మధ్యాహ్న భోజన పథకాలు మరియు అండర్ గ్రాడ్యుయేషన్ చదువు విద్యార్థులకు ఫీజు మాఫీ మొదలగు చర్యల ద్వారా విద్యార్థుల నమోదు రేటు అధికమగుట వలన పాఠశాలలో మధ్యంతరంగా ఆగు (Dropout) విద్యార్థుల సంఖ్య కనీసముగా తగ్గినది. ఇందువలన పురుషుల అక్షరాస్యత 2019–21 లలో 84.4%గాను (1951లో ఇది 27.2% మాత్రమే) స్త్రీల అక్షరాస్యత 71.5%గాను (1951లో ఇది 8.9% మాత్రమే) మారినది. 2018లో సుమారు 36.6 మిలియన్ విద్యార్థులు 907 ఉన్నత విద్యాసంస్థలలో చేరిరి. (1950లో గల ఉన్నత విద్యాసంస్థలు 58 మాత్రమే).

5_History_Unit-5_EM.indd 62 11-04-2023 16:02:00

సారాంశం

- ప్రాచీన కాలములో ఆశ్రమాలయందు, సన్యాసుల నివాస్థలములందు విద్యార్థులకు వేదశ్లోకములు కంఠస్థ రూపముగ నేర్పించబడినవి.
- గురుకుల విద్యావ్యవస్థయందు పండితుల గృహములలోనూ, వైయుక్తిక వ్యక్తుల నివాస స్థలములందు విద్య భోదించబడినది.
- మధ్యయుగములో నియత విద్యను అందించునవిగా దేవాలయములు మరియు మఠములు కొనసాగినవి.
- మఖ్దాబ్‌లు (ఇస్లాం పాఠశాలలు) మదర్సాలు (ఉన్నత విద్యా సంస్థలు) వంటి ఇస్లాం విద్యాసంస్థలు ఎటువంటి పక్షపాతాలు చూపకుండా అందరికీ విద్యనందించినవి.
- వారన్ హేస్టింగ్స్,కారన్ వాలీస్ మొదలగు గవర్నర్ జనరల్‌లు పాశ్చాత్యవిద్యను ప్రోత్సహించిరి.
- ఆధునిక విద్య, ప్రత్యేకించి మహిళా విద్యకు క్రైస్తవ మిషనరీలు చేసిన సేవ ఎనలేనిది.
- జాతీయ ప్రభుత్వపు ఆధునిక విద్యకైన నడవడికలు :
  - డా॥ రాధాకృష్ణన్ విద్యాకమిటీ (1947)
  - డా॥ లక్ష్మణస్వామి ముదలియార్ విద్యాకమిటీ (1952)
  - కొఠారీ విద్యాకమిటీ (1964)
  - విద్యాభివృద్ధి : భారతదేశము స్వాతంత్ర్యము పొందినపుడు విద్యాస్థితిని 21వ శతాబ్దపు 2వ దశాబ్దాల చివరిన ఉండిన విద్యాస్థితితో పోల్చుట.

పదకోశము

Philanthropist	పరోపకారి	మానవ శ్రేయస్సును పెంచుటకు స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు ఇచ్చు వ్యక్తి
Hadith	హదీస్	ఇస్లాం మతగ్రంథము
Hermitage	సన్యాసం	ఒక సన్యాసి నివాసస్థలం
Maulvi	మౌల్వి	ఇస్లాం చట్టనిపుణులు
Savant	సావంత్	మేధావి
Waiving	మాఫీ చేయడం	తగ్గింపు చేయడం (ఆర్థిక వ్యవహారము)
Dubash	దుబాష్	భారతీయ అనువాదకులు

5_History_Unit-5_EM.indd 63 11-04-2023 16:02:00

మూల్యాంకనము

EM3P7

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము

1. వారణాసిలో యుండిన గురుకుల విద్యావ్యవస్థకైన ఆధారములను అందించినది ఎవరు?

   అ) నికిటిన్ ఆ) హుయాన్త్సాంగ్

   ఇ) డొమింగో పైయస్ ఈ) బెర్నియర్

2. బెంగాల్‌లో రాజైన ధర్మపాలునిచే స్థాపించబడిన విశ్వవిద్యాలయము ఏది?

   అ) తక్షశిల ఆ) విక్రమశిల

   ఇ) బనారస్ ఈ) నలందా

3. ఎవరి పరిపాలనా కాలమునందు చైనాయాత్రికుడైన హుయాన్ త్సాంగ్ కాంచీపురమును సందర్శించెను?

   అ) రెండవ చంద్రగుప్తుడు

   ఆ) మహేంద్ర పల్లవుడు

   ఇ) మొదటి నరసింహ పల్లవుడు

   ఈ) హర్షవర్ధనుడు

4. నలందాను ప్రపంచ వారసత్వ చిహ్నంగా యునెస్కో ఏ సంవత్సరము ప్రకటించినది?

   అ) 2006 ఆ) 2007

   ఇ) 2008 ఈ) 2009

5. కలకత్తాలో మొదటి మదర్సాను స్థాపించిన గవర్నర్ జనరల్ ఎవరు?

   అ) వారన్ హేస్టింగ్స్ ఆ) రాబర్ట్‌క్లైవ్

   ఇ) విలియం బెంటింగ్ ఈ) రిప్పన్

6. యుగయుగాలుగా వివక్ష చూపబడిన వర్గపు మహిళల కొరకు పాఠశాలను స్థాపించినది ఎవరు?

   అ) జ్యోతిభా పూలే

   ఆ) రాజారామ్ మోహన్‌రాయ్

   ఇ) కేశవ్ చంద్రశేన్

   ఈ) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్

7. జర్మనీ మిషనరీ అయిన జీగన్‌బాగ్ తమిళనాడులో ఎచ్చట మొదటి పాఠశాలను నిర్మించారు?

   అ) తరంగంబాడి ఆ) తిరునల్వేలి

   ఇ) తంజావురు ఈ) తిరుచ్చిరాపల్లి

II. ఖాళీలను పూరింపుము

1. మతగురువులు మరియు యోధ తరగతులకు చెందిన కుమారులు మరియు కుమార్తె మాత్రమే _____ భారతదేశంలో విద్యనభ్యసించగలిగిరి.

2. బాప్టిస్ట్ మిషన్ కళాశాల 1818 లో _____ నందు స్థాపించబడినది.

3. అధ్యాపకుడైన కార్గే _____ వద్ద హిందూ వితంతవులకై ఒక పాఠశాలను స్థాపించెను.

4. అఖిల భారత మహిళా సదస్సు ఒక తీర్మానమును నెరవేర్చి _____ కళాశాలను ఢిల్లీలో ప్రారంభించినది.

5. మాధ్యమిక విద్యాకమిషన్ యొక్క మొదటి అధ్యక్షుడు _____

5_History_Unit-5_EM.indd 64 11-04-2023 16:02:00

III. జతపరుచుము

1. విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్	–	1964
2. కొఠారీ కమిషన్	–	ఆంగ్లవిద్య
3. మెకాలే	–	బెంగళూరు
4. ఉచిత నిర్భంద విద్య	–	1956
5. టాటా భారత విజ్ఞాన సంస్థ	–	6 నుండి వయస్సు వరకు

IV. తప్పా? ఒప్పా? తెలుపుము

1. సింధూ నాగరికత మరియు కీళడి త్రవ్వకాలలో లభించిన కుండ పెంకులపై గీయబడిన లిపి ఒకటే అనుటకు మనకు ఆధారములు లభించినవి.

2. నాళడియార్ ఒక జైన గ్రంథము

3. ఉప-ని-షత్ అను పదమునకు ఒకరి సమీపమున కూర్చొనుట అని అర్థము.

4. బుద్ధుడు, మహావీరుడు మరియు గోసాల మొదలగువారు వేదముల ఆధిపత్యమునకు ఎదురుగా తిరుగుబాటు చేసిరి.

5. నలందా ఒక గొప్ప వేదవిద్యాకేంద్రముగా యుండినది.

V. సరియైన ప్రకటనను ఎన్నుకొనుము

1. i) సంస్కృత విద్య అనునది వేదములు, ఉపనిషత్తులు, ధర్మశాస్త్రములు మరియు పురాణములను భోదించునది

   ii) వారణాసిలో యుండిన గురుకుల విద్యావ్యవస్థ యందు గురువులు తమ ఇండ్లలోనే భోదించిరి.

   iii) విశ్వవిద్యాలయపు ప్రాంగణముల వలే మఠాలయములు నిర్మించబడినవి.

   iv) గురుకుల విద్యావ్యవస్థయందు గురువులు రాజుల మాన్యముల వలన లబ్ధిపొందిరి.

   అ) i) మరియు ii) సరియైనవి

   ఆ) ii) మరియు iv) సరియైనవి

   ఇ) iii) మరియు iv) సరియైనవి

   ఈ) i) మరియు iii) సరియైనవి

VI. ఒకటి, రెండు వాక్యములలో సమాధానములిమ్ము

1. పురనానూరు విద్య యొక్క ముఖ్యత్వమును ఏ విధముగా వర్ణించినది?

2. తమిళ సాహిత్యమునకు జైనులు చేసిన సేవ ఎట్టిది?

3. నలందా విశ్వవిద్యాలయము గూర్చి నీకేమి తెలియును?

4. మధ్యభారతదేశములో ఇస్లాం విద్య సారాంశమును పేర్కొనుము.

5. గాంధీజీ యొక్క వార్ధా విద్యాపధకము గూర్చి నీకేమి తెలియును?

VII. విపులంగా సమాధానములిమ్ము

1. జైన, బౌద్ధ మఠాలయములలోని విద్యావ్యవస్థ యొక్క ముఖ్యాంశములను గూర్చి చర్చించుము.

2. ప్రసిద్ధి గాంచిన 'మెకాలె' నివేదికను గూర్చి వివరించుము.

3. స్వాతంత్రం పొందిన పిదప విజ్ఞాన మరియు సాంకేతికరంగ అభివృద్ధికై భారతదేశం ప్రారంభించిన సంస్థలు ఏవి?

4. కొఠారీ కమిషన్ యొక్క ముఖ్య ప్రతిపాదనలు ఏవి?

5_History_Unit-5_EM.indd 65 11-04-2023 16:02:00

VIII. అత్యున్నత ఆలోచనా ప్రశ్న

1. ఆధునిక విద్యాభివృద్ధికై ఆంగ్లేయ పాలనలోని భారతదేశమున క్రైస్తవ మిషనరీల పాత్రను మదింపు చేయుము.

IX. భారతదేశపు బాహ్య పటమునందు క్రింది ప్రాంతములను గుర్తించుము

1.	నలందా	6.	ఢిల్లీ
2.	తిరుచ్చిరాపల్లి	7.	వారణాసి
3.	మధురై	8.	ముంబై
4.	కంచి	9.	కలకత్తా
5.	విక్రమశిల	10.	మద్రాసు

X. ప్రాజక్టు / కృత్యము

1. ప్రాచీన వేద, జైన, బౌద్ధ, ఇస్లాం విద్యా కేంద్రముల చిత్రములను సేకరించి ఆల్బమ్‌ను సిద్ధం చేయుము.

2. బ్రిటిష్ విద్యావ్యవస్థపై తరగతి గదిలో ఒక చర్చను నిర్వహించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Abraham Eraly, *Gem in the Lotus, Penguin, 2002*

2. Abraham Eraly, *The Age of Wrath: A History of the Delhi Sultanate, Penguin, 2014*

3. Burton Stein, *A History of India, Oxford University, 2004*

4. M.A. Laird, "The Contribution of Christian Missionaries to Education in Bengal", 1795-1857, Ph.D. thesis submitted to School of Oriental and African Studies,1 968.

5. L.S.S. O'Malley, *Modern India and the West,* Oxford University Press, 1968

6. Romila Thapar, *Early India: From the Origins to* A.D. 1300, Penguin, 2002

7. Sulochana Krishnamoorthy, "Development of Education for Women in Bombay under British Raj", *Proceedings of the Indian History Congress*, Vol.64 (2003), pp. 1110-1115.

అంతర్జాల వనరులు

- The Post-Independence India: The Education, https://www.britanica.com
- UGC Annual Report 2018-19 in http://14/139.60.153
- www.wikicommons

5_History_Unit-5_EM.indd 66 11-04-2023 16:02:00



అంతర్జాల కృత్యము

భారతదేశములో విద్యాభివృద్ధి

ఈ కృత్యము ద్వారా పరస్పర కాలమాన పట్టికలతో ప్రపంచ చారిత్రాత్మక సంఘటనలను గురించి మీరు తెలుసుకొంటారు.

సోపానము 1 బ్రౌజర్‌ను తెరచి ఇవ్వబడిన URL ను టైపు చేయుము లేదా QR సంకేతమును స్కాన్ చేయుము.

సోపానము 2 సర్చ్ బాక్సులో 'భారతదేశములో విద్య' అని టైపు చేయుము.

సోపానము 3 ప్రయోగాత్మక చిత్రపట వివరణలతో కాలమాన సంఘటనలను చూచి తెలుసుకొనండి.

Web URL: https://www.timetoast.com/categories

* పటములు సూచన కొరకు మాత్రమే

* అంతర్జాల పుటకు వెళ్ళుటకు బ్రౌజర్ 'ప్లాష్ ప్లేయర్' లేదా 'జావా స్క్రిప్ట్' అవసరమనినచో వాటిని అనుమతించుము.

5_History_Unit-5_EM.indd 67 11-04-2023 16:02:00

అధ్యాయము - 6

భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధి



అభ్యసన లక్ష్యాలు

- భారతదేశ సాంప్రదాయ చేతివృత్తులను గూర్చి తెలుసుకొనుట.
- భారతీయ పరిశ్రమల క్షీణతకు గల కారణాలను విశ్లేషించుట.
- ఆధునిక పరిశ్రమల ప్రారంభాన్ని గురించి అర్థం చేసుకొనుట.
- పంచవర్ష ప్రణాళికల లక్ష్యాన్ని గురించి తెలుసుకొనుట.
- భారతదేశంలో పారిశ్రామిక అభివృద్ధి యొక్క దశలను అర్థం చేసుకొనుట.

EAUH7

పరిచయము

భారతీయ పరిశ్రమల చరిత్ర మానవజాతి చరిత్ర నుండే ప్రారంభమగుచున్నది. భారతదేశం యొక్క సాంప్రదాయక ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం మరియు చేతి వృత్తుల సమ్మేళనముగా ఉండినది. ఎడ్వెర్డ్ బెయిన్స్ అనునతడు " ప్రత్తి ఉత్పత్తి యొక్క జన్మస్థలం భారతదేశం. అది ప్రామాణిక చారిత్రక కాలములకు మునుపే వికసించెను" అని తెలియజేసెను. మొఘలు చక్రవర్తి షాజహాన్ పరిపాలనలో భారతదేశాన్ని సందర్శించిన బెర్నియర్, భారతదేశంలో నమ్మశక్యం కాని పరిమాణంలో వస్తువులు ఉత్పత్తి అగుటను చూసి ఆశ్చర్యపోయారు. ఫ్రెంచి యాత్రికుడైన ట్రావెర్నియర్ భారతదేశంలో గల నెమలి సింహాసనం, పట్టు మరియు బంగారు తివాచీలు మరియు సూక్ష్మనగిషీ కళలయందు నైపుణ్యతను చూసి ఆశ్చర్యపోయెను.

భారతదేశపు సాంప్రదాయక చేతివృత్తులు

భారతదేశపు సాంప్రదాయక చేతివృత్తులకు గొప్ప చరిత్ర కలదు. భారతదేశ ప్రజల జీవితంలో చేతివృత్తులు ఒక అంతర్భాగంగా ఉండినది. యాంత్రికమయమైన పరిశ్రమలు ఏర్పడకముందు భారతదేశంలో గల గ్రామాలలో వ్యవసాయం తరువాత చేతివృత్తులు ఉద్యోగ అవకాశములకు మూలంగా ఉండినవి. వస్త్రనేత, కొయ్య పనులు, దంతపు పనులు, రాతికోత, తోలు, సువాసన కలప, లోహపు పనులు, ఆభరణ తయారీ మొదలగు సాంప్రదాయక వృత్తులలో భారతదేశం ప్రసిద్ధి చెందింది. గ్రామ కళాకారులైన కమ్మరి, చేనేత పనివారు, లోహపు పనివారు, గృహ ఉపయోగకర వస్తువులను మరియు పాత్రలను తయారు చేసిరి. అయితే, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ల కోసం కొన్ని ప్రత్యేకమైన వస్తువులు ఉత్పత్తి చేయబడెను. ప్రత్తి వస్త్రాలు, మస్లిన్ వస్త్రాలు, ఉన్ని, పట్టు మరియు లోహపు వస్తువులు, నాణ్యత గల ప్రత్తి మరియు పట్టు వస్త్రాలకు భారతదేశం ప్రసిద్ధిగాంచింది. నేత కార్మికులు, దర్జీలు మరియు అద్దకం శ్రామికులు మొదలగు వారిని గురించి అనేక పండితుల రచనలలో సూచనలు ఉన్నవి. లోహ పరిశ్రమ యొక్క కొన్ని కేంద్రాలు బాగా ప్రసిద్ధిచెందినవి. ఉదాహరణకు గంటల తయారీలో ఉపయోగించు లోహానికి సౌరాష్ట్ర ప్రసిద్ధి, తగర పరిశ్రమకు వంగ (బెంగాలు) మరియు మస్లిన్ దుస్తులకు ఢాకా ప్రసిద్ధిగాంచింది.

01_U6_His_Tel Med.indd 68 06/04/2024 15:06:32



ఢాకా మస్లిన్ వస్త్రాలు

క్రీస్తు పూర్వం (సా.శ.పూ) 2000 కు చెందిన ప్రాచీన ఈజిప్టు సమాధులలో మమ్మీలు అత్యున్నత నాణ్యత గల భారతీయ మస్లిన్ వస్త్రాలతో చుట్టబడినట్లు కనుగొనబడినవి. 50 మీటర్లు కొలత గల మస్లిన్ వస్త్రాన్ని ఒక అగ్గిపెట్టలో ఇమడ్చవచ్చును.

భారతీయ పరిశ్రమల పతనము

అ) పరిపాలకుల ఆదరణను కోల్పోవడం

భారతదేశంలో ఆంగ్లేయుల ఆధిపత్యం, స్వావలంబన ఆర్థిక వ్యవస్థను వలసరాజ్యాల ఆర్థిక వ్యవస్థగా మార్చింది. ఆంగ్లేయులు భారత భూభాగాలను ఒకదాని తర్వాత ఒకటి స్వాధీనం చేసుకోవడంతో, స్థానిక పాలకులు, ప్రభువులు మరియు భూస్వాములు తమ అధికారాన్ని మరియు సంపదను కోల్పోయారు. రాజులసభ యందు నగిషీ పనులు కలిగిన వస్తువుల ప్రదర్శన మరియు ఆచార సాంప్రదాయాలు కనుమరుగైనవి. ఫలితంగా, పాలకులచే పోషించబడిన హస్తకళాకారులు వారి ప్రాముఖ్యతను కోల్పోయి పేదవారయ్యారు. తరతరాలుగా తమ చేతివృత్తులనే జీవనాధారంగా కలిగియున్న భారతీయ హస్తకళాకారులకు, ఇతర వృత్తులయందు నైపుణ్యం ఉండలేదు. కాబట్టి, వారు తమ నిత్యావసరాలను తీర్చుకొనడానికి పొలాల్లో కూలీలుగా పని చేయాల్సి వచ్చింది. ఈ మార్పు వ్యవసాయంపై అధిక ఒత్తిడిని కలిగించినది. మరియు వ్యవసాయ రంగంలో అర్హతకు తగిన ఉపాధి లేకపోవడం అధికమైంది. వ్యవసాయమూ వాణిజ్య పంటలుగా మారడం వలన, భారతీయ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా క్షీణించాయి. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో తూర్పు ఇండియా కంపెనీ రాజకీయ పలుకుబడి వ్యాపించడంతో భారతీయ కుటీర పరిశ్రమలు క్షీణించాయి.

ఆ) ఉత్పత్తిదారుడు ముడిపదార్థాల ఎగుమతిదారుడుగా మారుట



నీటి ఆవిరి యంత్రం

భారతదేశమునకు ఖ్యాతిని కొనితెచ్చిన చేతివృత్తులు వలసరాజ్యాల పాలనలో క్షీణించాయి. బ్రిటీష్ పాలకులచే బ్రిటన్ నుండి దిగుమతి చేయబడిన యంత్రాలతో తయారుచేయబడిన వస్తువుల పోటీ దీనికి ప్రధాన కారణం అయినది. ఆంగ్లేయుల పరిపాలన భారతదేశాన్ని తమ వ్యాపారములకు ముడిపదార్థములను ఉత్పత్తిచేయు కేంద్రముగాను మరియు ఆంగ్లేయుల ఉత్పత్తి వస్తువుల విక్రయ కేంద్రముగాను మార్చినది. అంతేకాకుండా, బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన రైలుమార్గం మరియు రహదారులు ఉత్పత్తి అయిన వస్తువులను భారతదేశంలోని సుదూర ప్రాంతాలకు చేరవేయుటకు మరియు వివిధ ప్రాంతాల నుండి ముడి పదార్థాలను సేకరించుటకు సహాయపడినవి.

ఇ) పారిశ్రామిక వస్తువుల పోటీ

భారతదేశంలో గల పరిశ్రమల్లో చేనేత పరిశ్రమ అతి పురాతనమైనది. భారతీయ చేనేత కార్మికుల యొక్క అత్యంత ప్రత్యేకమైన నైపుణ్యాలు మరియు తక్కువ ఉత్పత్తి వ్యయం మొదలగునవి ఐరోపా

01_U6_His_Tel Med.indd 69 06/04/2024 15:06:32

ఉత్పత్తిదారులకు కఠినమైన పోటీని ఏర్పరచినవి. ఈ పోటీ ఇంగ్లాండులో కాటన్‌జిన్, ఫ్లయింగ్ షటిల్, స్పిన్నింగ్ జెన్నీ మరియు ఆవిరియంత్రముల ఆవిష్కరణకు మరియు వస్త్ర పరిశ్రమ పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుటకు దారితీసినది. బ్రిటన్‌యందు ఉత్పత్తి చేయబడిన వస్తువుల విక్రయ కేంద్రముగా భారతదేశం మారినది. తత్ఫలితంగా తమ విరామ సమయంలో నూలువడుకుట మరియు చేనేత వృత్తుల ద్వారా ఆదాయాన్ని సంపాదించిన రైతులు, ప్రస్తుతం పైరు సాగుచేయడం మీద మాత్రమే ఆధారపడవలసి వచ్చింది. దీని ద్వారా వారు తమ జీవనోపాధిని కోల్పోయిరి. అంతేకాకుండా, ఆదిమ పద్ధతులలో తయారుచేయబడిన భారతీయ వస్తువులు ఇంగ్లాండులో తయారైన పారిశ్రామిక వస్తువులతో పోటీపడలేకపోయాయి.



వస్త్ర పరిశ్రమ

దాదాబాయి నౌరోజి సంపద తరలింపు సిద్ధాంతం



ఆంగ్లేయులు, భారతదేశ వనరులను దోపిడిచేయుట మరియు భారతదేశ సంపదలను బ్రిటన్‌కు తరలించడమే, భారతీయుల పేదరికానికి కారణమని దాదాబాయ్ నౌరోజీ మొట్టమొదట ఆరోపించెను.

ఈ) బ్రిటిష్ వారి వాణిజ్య విధానం

భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వంచే అమలు చేయబడిన అన్ని విధానాలు భారతదేశ స్వదేశీ పరిశ్రమలపై తీవ్ర ప్రభావాన్ని చూపినవి. తూర్పు ఇండియా వర్తక సంఘము అనుసరించిన స్వేచ్ఛాయుత వాణిజ్య విధానం, భారత వ్యాపారులు తమ వస్తువులను మార్కెట్ ధరల కన్నా తక్కువగా అమ్ముటకు ఒత్తిడిని తెచ్చినది. ఇది చాలా మంది హస్తకళాకారులను తమ పూర్వీకుల వద్ద నుండి నేర్చుకొన్న హస్తకళ నైపుణ్యతలను విడిచిపెట్టు స్థితికి దిగజార్చినది. భారతీయ వస్తువులను పెద్ద మొత్తంలో తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇతర ఐరోపా దేశాలకు అధిక లాభానికి అమ్మడం తూర్పు ఇండియా వర్తక సంఘము యొక్క ముఖ్య లక్ష్యంగా ఉండినది. ఈ చర్యలు భారతీయ సాంప్రదాయక పరిశ్రమలపై అత్యంత ప్రభావితం చూపినవి. భారతదేశ వర్తక శ్రేయస్సుకు వ్యతిరేకమైన రక్షణాత్మక సుంకాల విధానాన్ని ఆంగ్లేయులు అనుసరించిరి. బ్రిటన్‌లో భారతీయ వస్తువులపై భారీగా సుంకాలు వసూలు చేయబడినవి. అయితే, భారత దేశానికి దిగుమతయ్యే ఆంగ్లేయుల వస్తువులకు నామమాత్రపు సుంకాలు మాత్రమే వసూలు చేయబడినవి.

ఉ) పారిశ్రామికీకరణ క్షీణత

19వ శతాబ్దం మొదటి భాగంలో పాశ్చాత్య దేశాలలో పారిశ్రామికీకరణ అభివృద్ధి చెందితే, అదే సమయంలో భారతదేశ పారిశ్రామిక రంగము క్షీణతకు గురైంది.

భారతీయ సాంప్రదాయక చేతివృత్తులకు అంతరాయం కలిగించు కార్యకలాపములు మరియు జాతీయ ఆదాయ క్షీణత ప్రక్రియలు పారిశ్రామికీకరణ క్షీణతకు దారితీసినవి.

భారతదేశము యొక్క స్వదేశీయ పరిశ్రమలు శక్తివంతమైన పారిశ్రామిక వ్యవస్థ, అతి పెద్ద యంత్రములు, అత్యధిక ఉత్పత్తి సామర్థ్యము మొదలగు అంశములు కలిగిన విదేశీయ పరిశ్రమలతో పోటీ పోటీపడలేకపోయాయి. సూయజ్ కాలువ నిర్మాణం అనంతరం భారత పారిశ్రామికరంగం మరింత సమస్యలను ఎదుర్కొనినది. ఎందుకంటే సూయజ్ కాలువ నిర్మాణం, రవాణా వ్యయాన్ని తగ్గించడంతో పాటు, భారతదేశంలో బ్రిటిష్ వస్తువులను చౌకగా చేసింది. ఆధునిక కర్మాగారాల వలన కల్పించబడిన

01_U6_His_Tel Med.indd 70 06/04/2024 15:06:33



అత్యధిక ఉద్యోగవకాశాలు మరియు అధిక ఆదాయం వలన కుటీర పరిశ్రమలు క్షీణతకు గురియైనవి.

ఆధునికత ప్రారంభము

19వ శతాబ్దం మధ్యకాలంలో భారతదేశములో పారిశ్రామికీకరణ ప్రారంభమైంది. ఆధునిక పారిశ్రామిక రంగ ప్రారంభం ప్రధానంగా జనుము, ప్రత్తి మరియు ఉక్కు పరిశ్రమల అభివృద్ధితో సులభమైనదిగా భావించవచ్చును. నేల బొగ్గు, గనుల త్రవ్వక వృత్తిలో అభివృద్ధి పరిమితంగానే ఉండినది. రైల్వే మరియు రహదారుల అభివృద్ధిని వేగవంతం చేయుటతో పారిశ్రామికీకరణ ప్రారంభమైంది. ఈ అభివృద్ధి దేశ ప్రజల సామాజిక మరియు ఆర్థిక జీవితంపై గొప్ప ప్రభావితం చేసింది. రసాయనం, ఇనుము మరియు ఉక్కు, చక్కెర, సిమెంటు, గాజు మరియు ఇతర వినియోగ వస్తువుల పరిశ్రమల అభివృద్ధికి రెండు ప్రపంచ యుద్ధాలు ప్రేరణ కలిగించినవి. దాదాపుగా అన్ని రకాల మిల్లులను ధనవంతులైన భారతీయ వ్యాపారులు నిర్మించారు. ప్రారంభంలో, ఈ అభివృద్ధి ప్రత్తి మరియు జనుపనార మిల్లుల ఏర్పాటుకు పరిమితం చేయబడింది.

అ) తోట పరిశ్రమలు

తోట పరిశ్రమలు మొట్టమొదటగా ఐరోపా వారిని ఆకర్షించినవి. తోట పరిశ్రమలు అత్యధిక ఉద్యోగ అవకాశములను కల్పించినవి. వాస్తవానికి ఇది బ్రిటీష్ సమాజమునందు పెరుగుచున్న టీ, కాఫీ మరియు ఇండిగో మొదలగు వస్తువుల డిమాండ్లను పూర్తి చేయుటకు సహాయపడినవి. అందులకే, తోట పరిశ్రమలు ముందుగానే ప్రారంభించబడినవి. అస్సాం టీ కర్మాగారము 1839 లో ప్రారంభించబడినది. దీనితోపాటు కాఫీతోట కూడా ప్రారంభించబడింది. తూర్పు భారతదేశ ప్రాంతాలలో తేయాకు తోట పంటలు ఉత్పత్తి ముఖ్యమైన

01_U6_His_Tel Med.indd 71 06/04/2024 15:06:33

వృత్తిగా ఉండినది. అదేవిధంగా కాఫీతోటలు దక్షిణ భారతదేశపు కార్యకలాపాల కేంద్రంగా మారాయి. మూడవ ముఖ్య తోట పరిశ్రమయైన జనుము పరిశ్రమలు, పలు కర్మాగారముల ఆవిర్భావమునకు దారి చూపినవి. ఈ పరిశ్రమలన్నీ తూర్పు ఇండియా వర్తక సంఘమునకు చెందిన చాలా మంది మాజీ ఉద్యోగులచే నియంత్రించబడ్డాయి.

అ) యంత్ర ఆధారిత పరిశ్రమలు

భారతదేశంలో 1854వ సంవత్సరం బొంబాయిలో ప్రత్తి వస్త్ర పరిశ్రమ స్థాపనతో ఒక వ్యవస్థీకృత రూపములో పారిశ్రామిక రంగము ప్రారంభమైనది. 1855లో కలకత్తా సమీపంలోని రిష్రా వద్ద ఉన్న హుగ్లీ లోయలో జనపనార పరిశ్రమ ప్రారంభమైనది. మొట్టమొదట కాగితపు మిల్లు 1870వ సంవత్సరంలో కలకత్తాకు సమీపంలోని బాలిగంజ్‌నందు ప్రారంభమైంది. ప్రత్తి మిల్లులపై భారతీయ సంస్థలు ఆధిపత్యం చెలాయించాయి మరియు జనుప మిల్లులు బ్రిటిష్ ప్రభువుల ఆధిపత్యంలో ఉండినవి. బొంబాయి మరియు అహమ్మదాబాద్‌నందు ప్రత్తిమిల్లులు ప్రారంభించబడినవి. హుగ్లీ నదీ తీరంలో జనుపనార మిల్లులు విస్తరించాయి. కాన్పూరులో ఉన్ని మరియు తోలు కర్మాగారాలు ప్రముఖంగా మారాయి.



తేయాకుతోట

ఇ) భారీ పరిశ్రమలు

ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు భారీ పరిశ్రమల కోవకు చెందినవి. మొట్టమొదట 1874 సం॥లో కుల్టీ వద్ద ఆధునిక పద్ధతుల ద్వారా ఉక్కు తయారుచేయబడినది. 20వ శతాబ్దం ప్రారంభంలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు భారతదేశంలో స్థాపించడం ప్రారంభమైనవి. ఏదేమైనప్పటికి భారతదేశంలో పెద్ద ఎత్తున ఉక్కు తయారీని అభివృద్ధి చేసిన ఘనత జంషెడ్జీ టాటాకు దక్కుతుంది. 1907వ సంవత్సరంలో జంషడ్‌పూర్‌నందు టాటా ఇనుము ఉక్కు (TISCO) పరిశ్రమ స్థాపించబడింది. ఈ పరిశ్రమ 1911వ సంవత్సరం దుక్క ఇనుము మరియు 1912వ సం॥ ఉక్కు కడ్డీలను ఉత్పత్తి చేయడం ప్రారంభించింది.



TISCO - జంషెడ్‌పూర్

నవీన పరిశ్రమల పెరుగుదల

1861వ సంవత్సరం 2,573 కిలోమీటర్లుగా ఉన్న రైల్వే మార్గాల పొడవు 1914వ సంవత్సరంలో 55,773 కిలోమీటర్లుగా పెరిగినది. సూయజ్ కాలువ తెరవడం వలన ఐరోపా మరియు భారతదేశం మధ్య దూరం సుమారు 4,830 కిలోమీటర్ల వరకు తగ్గించబడినది. ఇది భారతీయ పారిశ్రామికీకరణకు మరింత సహాయపడినది. స్వదేశీయ ఉద్యమము ఫలితంగా ప్రత్తి మిల్లులు 194 నుండి 273 వరకు మరియు జనుపనార మిల్లులు 36 నుండి 64 వరకు అధికరించినవి.

ఆంగ్లేయులు భారతదేశంలో తమ అధికారాన్ని బలోపేతం చేయడం ద్వారా, అనేక విదేశీ పారిశ్రామికవేత్తలను, విదేశీయ పెట్టుబడులను ప్రత్యేకంగా ఇంగ్లాండు నుండి ఆకర్షించిరి. అధిక లాభాన్ని పొందు భారతీయ పారిశ్రామిక రంగము విదేశీ పెట్టుబడిదారులను ఎక్కువగా ఆకర్షించినవి. ఎందుకనగా భారతదేశంలో శ్రామికులు మరియు ముడిపదార్థాలు చౌకగా లభించినవి. భారతదేశము మరియు ఇరుగుపొరుగు రాజ్యాలు మార్కెట్‌ను అందించడానికి సిద్ధంగా ఉండిరి.

01_U6_His_Tel Med.indd 72 06/04/2024 15:06:33



01_U6_His_Tel Med.indd 73 06/04/2024 15:06:34

భారతీయ పారిశ్రామిక సమాఖ్య (CII)



భారతీయ పారిశ్రామిక సమాఖ్య [CII] అనునది భారతదేశంలో గల ఒక వ్యాపార సంఘం. CII ఒక ప్రభుత్వేతర, లాభాపేక్షలేని పారిశ్రామిక రంగమును నడిపించు మరియు నిర్వహించు సంస్థ. ఇది 1985 లో స్థాపించబడినది. ఇందులో చిన్న మరియు మధ్యతరహా సంస్థల (SME) మరియు బహుళజాతి సంస్థల (MNCs) నుండి 9,000 మంది ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలవారు సభ్యత్వము కలిగియున్నారు.

భారతదేశములో పారిశ్రామిక అభివృద్ధి

పారిశ్రామికవృద్ధి కలను సాకారం చేయుటకు భారత ప్రభుత్వం కొన్ని పారిశ్రామిక విధానాలను మరియు ఐదేళ్ళ ప్రణాళికలను స్వీకరించినది. స్వాతంత్ర్యం తరువాత పారిశ్రామిక రంగంలో ఏర్పడిన ముఖ్యమైన నూతన పోకడలలో పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టడం ఒకటి. 1948 సంవత్సరపు పారిశ్రామిక విధాన తీర్మానం, ప్రభుత్వము పారిశ్రామిక రంగంలో ప్రత్యక్షంగా పాలుపంచుకొనుటను వివరించుచున్నది. ఈ తీర్మానం పారిశ్రామిక అభివృద్ధిలో ఒక వ్యవస్థాపకునిగాను, అధికారిక కేంద్రముగాను ప్రభుత్వ పాత్రను నిర్వచించినది. 1956 వ సంవత్సరపు పారిశ్రామిక రంగ విధాన తీర్మానము ప్రకారం, పారిశ్రామిక రంగము మూడు వర్గాలుగా వర్గీకరించబడినది.

జాబితా ఎ: ఈ పరిశ్రమలను ప్రభుత్వం మాత్రమే నిర్వహించును. వీటిలో కొన్ని అణుశక్తి, విద్యుత్, ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు కలవు.

జాబితా బి: వీటియందు రహదారులు మరియు సముద్ర రవాణా, యంత్ర పరికరాలు, అల్యూమినియం, ప్లాస్టిక్, ఎరువులు, రసాయనములు, ఇనుప మిశ్రమాలు మరియు కొన్ని నిర్ధిష్ట రకాల గనుల త్రవ్వకములు కలవు.

జాబితా సి: ఈ వర్గంలో మిగిలిన పరిశ్రమలు మరియు ప్రైవేట్ రంగానికి వదిలివేయబడిన రంగములు కలవు.

పరిశ్రమల వర్గీకరణ

- ముడి పదార్థముల ఆధారంగా పరిశ్రమలను వ్యవసాయ ఆధారిత మరియు ఖనిజ ఆధారిత పరిశ్రమలుగా వర్గీకరించవచ్చును.
- పరిశ్రమలను యాజమాన్యం ఆధారంగా ప్రభుత్వ రంగం, ప్రైవేటు రంగం, ఉమ్మడి రంగం మరియు సహకార రంగాలుగా వర్గీకరించవచ్చును.

భారతదేశములో పారిశ్రామిక అభివృద్ధి దశలు

అ) 1950 – 1965 లో పారిశ్రామిక అభివృద్ధి

ఈ కాలములో భారతదేశములో ఎక్కువ శాతము వినియోగ వస్తువులు ఉత్పత్తి చేయబడినవి. బలహీనమైన మౌలిక సదుపాయముల వలన పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందకుండెను. సాంకేతిక నైపుణ్యాలు తక్కువ పరిమాణంలో లభించినవి. పారిశ్రామిక రంగానికి సంబంధించి, మొదటి మూడు పంచవర్ష ప్రణాళికలు చాలా ముఖ్యమైనవి. ఎందుకనగా స్వతంత్ర భారతదేశములో బలమైన పారిశ్రామిక స్థావరాన్ని నిర్మించడమే వీటి లక్ష్యముగా ఉండినవి. పంచవర్ష ప్రణాళికలు దాదాపు ముడిపదార్థముల ఉత్పత్తి రంగంపై దృష్టిని సారించినవి. దీని ఫలితంగా ఉత్పత్తి వృద్ధి రేటు వేగంగా అభివృద్ధి చెందినది.

ఆ) 1965 – 1980 లో పారిశ్రామిక అభివృద్ధి

మొదటి మూడు పంచవర్ష ప్రణాళికలు మూలధన వస్తువుల రంగముల అభివృద్ధిపై ఎక్కువగా దృష్టి సారించినందున, వినియోగదారుల వస్తువుల రంగం నిర్లక్ష్యము చేయబడినది. వినియోగదారుల వస్తువుల రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు

01_U6_His_Tel Med.indd 74 06/04/2024 15:06:34

వెన్నెముకలాంటిది. దీని ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తి అభివృద్ధి క్షీణించింది. ఈ కాలము వెనుకంజ కాలముగా పరిగణింపబడినది.

ఇ) 1980 – 1991 లో పారిశ్రామిక అభివృద్ధి ()

1980 – 1991 కాలమును పారిశ్రామిక పునరుద్ధరణ కాలముగా పరిగణించవచ్చును. ఎందుకనగా, ఈ కాలమందు పారిశ్రామిక రంగము అత్యంత అభివృద్ధి సాధించినది.

ఈ) 1991వ సంవత్సరపు ఆర్థిక సంస్కరణల తరువాత పారిశ్రామిక అభివృద్ధి

1991వ సంవత్సరపు ఆర్థిక సరళీకరణ ఒక క్రొత్త శకమును సృష్టించినది. పరిశ్రమలను మెరుగుపరచడానికి భారతదేశము ఒక ముఖ్య నిర్ణయమును తీసుకొనినది. 10 మరియు 11వ పంచవర్ష ప్రణాళికలు పారిశ్రామిక ఉత్పత్తిలో అధిక వృద్ధి రేటును సాధించినవి. పారిశ్రామిక అనుమతిని (లైసెన్స్) రద్దు చేయడం, ధరల కట్టుబాట్లను తొలగించడం మరియు నియంత్రించడం, చిన్నతరహా పరిశ్రమల కేటాయింపులను తగ్గించుట, గుత్తాధిపత్య చట్టాన్ని రద్దు చేయటం మొదలగు క్రొత్త ఆర్థిక విధానములు విదేశీ పెట్టుబడులను ఆకర్షించినది.

ఆధునికీకరణ

భారతదేశము ప్రస్తుతం వైవిధ్యభరితమైన వస్తువులను ఉత్పత్తి చేయు అనేకరకాల పరిశ్రమలను కలిగియున్నది. ఇది ఉన్నత స్థాయి ఆధునికతను చూపిస్తుంది. కొన్ని ఆధునిక పరిశ్రమలు నిజంగా అభివృద్ధి చెంది, బయటి ప్రపంచముతో సమర్థవంతముగా పోటీపడుతున్నది. ఇది విదేశీ నిపుణులు మరియు సాంకేతిక నిపుణులపై మనము ఆధారపడడాన్ని చాలావరకు నియంత్రించినది. దీనికి విరుద్ధంగా భారతదేశము శిక్షణ పొందిన కార్మికులను తక్కువ అభివృద్ధి చెందిన దేశాలకు పంపించినది.

సమాచార సాంకేతిక పరిజ్ఞానము అను పదము సాఫ్ట్‌వేర్‌తో కంప్యూటర్‌ను మరియు సమాచార వినిమయ పరిజ్ఞానమును పొందుపరచుటను సూచించుచున్నది. ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగ పరిశ్రమలతో పాటు నాలుగవ రంగముగా సమాచార సంబంధిత పరిశ్రమలు ఉద్భవించినవి. జ్ఞాన సంబంధిత ఆర్థిక వ్యవస్థ అనునది యంత్రమయమైన కార్మికుల తీవ్ర ఉత్పత్తి మరియు సేవా కార్యకలాపములు, ఆరోగ్య సంరక్షణ, దూరవిద్య, సాఫ్ట్‌వేర్ ఉత్పాదక, మల్టీమీడియా మరియు వినోద సంబంధిత రంగములు మొదలగు నూతన సేవా వృత్తుల అభివృద్ధిని సూచించుచున్నది.

స్వావలంబన (Self-Reliance)

పారిశ్రామిక అభివృద్ధి యొక్క మరొక సానుకూల అంశం స్వయం సమృద్ధి (స్వాలంబన) లక్ష్యాన్ని సాధించడం. యంత్రాలు, కర్మాగారములు, ఇతర సామగ్రిల ఉత్పత్తిలో మనము స్వయం సమృద్ధిని సాధించితిమి. నేడు పారిశ్రామిక అభివృద్ధికి మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైనవి దేశములోనే ఉత్పత్తి చేయబడుచున్నవి.

భారతదేశ రహదారి రవాణా వ్యవస్థ ప్రపంచములోనే అతి పెద్ద రవాణాలో ఒకటి. ప్రభుత్వ ప్రయత్నాలు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు మరియు ప్రధాన జిల్లా రహదారుల విస్తరణకు దారితీసినవి. ఇది పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యక్షంగా దోహదపడింది.

భారతదేశము తన వృద్ధి యంత్రమును సాధించుటకు అవసరమయిన సామర్థ్యమును పొందుటకు గుర్తించదగిన ప్రయత్నములను చేయుచున్నది. స్వాతంత్ర్యం పొందిన దాదాపు 70 సంవత్సరముల తర్వాత, భారతదేశము విద్యుత్ ఉత్పత్తిలో ఆసియా ఖండములో మూడవ స్థానమునందు కలదు.

ముగింపు

పారిశ్రామికీకరణ అనునది ఆర్థికాభివృద్ధిలో ఒక ముఖ్యమైన భాగం. పంచవర్ష ప్రణాళిక కాలమందు భారతదేశపు పారిశ్రామికీకరణ విస్తరణ,

01_U6_His_Tel Med.indd 75 06/04/2024 15:06:34

మిశ్రమ ఆర్థిక విధానము ఏర్పడుటకు కారణమైనది. స్వాతంత్ర్యమునకు ముందున్న పారిశ్రామిక అభివృద్ధి కంటే, పంచవర్ష ప్రణాళికల ద్వారా ఏర్పడిన అభివృద్ధి, ప్రత్యేకతను సంతరించుకొనినది.

సారాంశము

- భారత పారిశ్రామిక చరిత్ర మానవ చరిత్ర ఆవిర్భావము నుండి మొదలవుతుంది.
- భారతీయ చేతి వృత్తులకు గొప్ప చరిత్ర కలదు.
- భారతదేశమునకు ఖ్యాతి తెచ్చిన చేతి వృత్తులు వలస రాజ్యాల పాలనలో క్షీణించినవి.
- 19వ శతాబ్ద మధ్యకాలం నుండి భారతదేశములో పారిశ్రామికీకరణ ప్రక్రియ ప్రారంభమైనది.
- భారతదేశములో ఆధునిక పారిశ్రామిక రంగం, వ్యవస్థీకృత రూపంలో ప్రత్తి వస్త్రముల పరిశ్రమల స్థాపనతో ప్రారంభమైనది.
- భారత పరిశ్రమల సమాఖ్య అనునది ప్రభుత్వేతర, లాభాపేక్షలేని, పారిశ్రామిక రంగమును నడిపించు మరియు నిర్వహించు సంస్థ.



మూల్యాంకనము

పదకోశం		
నమ్మశక్యంకానిది	నమ్మడానికి వీలుకాని విషయం	Incredible
దేశీయ	స్వంత దేశము	Indigenous
వేగవృద్ధిరేటు	వేగమును అధికరించుట	Acceleration
స్వదేశీ ఉత్పత్తి వస్తువులు	దేశములో ఉత్పత్తియైన వస్తువులు	Swadeshi
వ్యవస్థాపకుడు	వ్యాపారవేత్త	Entrepreneur
తిరోగమనం	పాత పద్ధతిని కొనసాగించడం	Retrogression

47F09

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. క్రింది వానిలో ప్రజల యొక్క ఏ కార్యకలాపములు చేతివృత్తులకు సంబంధించినవి కావు?
   అ) రాతి విగ్రహాలను చెక్కడం
   ఆ) చేతిగాజులను తయారుచేయడం
   ఇ) పట్టు వస్త్రములను నేయుట
   ఈ) ఇనుమును కరిగించుట
2. _____ పరిశ్రమ, భారతదేశం యొక్క పురాతన పరిశ్రమ అగును.
   అ) చేనేత ఆ) ఉక్కు
   ఇ) విద్యుచ్ఛక్తి ఈ) ఎరువులు
3. ఉన్ని మరియు తోలు కర్మాగారములు గల ముఖ్య ప్రాంతం _____
   అ) బొంబాయి ఆ) అహమదాబాద్
   ఇ) కాన్పూర్ ఈ) ఢాకా
4. భారతదేశపు మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల యొక్క ప్రధాన లక్ష్యంగా ఉండినది ఏది?
   అ) జనాభా పెరుగుదలను నియంత్రించడం
   ఆ) నిరక్షరాస్యతను తగ్గించడం
   ఇ) బలమైన పారిశ్రామిక స్థావరాన్ని సృష్టించడం
   ఈ) మహిళలకు అధికారాన్ని ఇవ్వడం
5. భారతదేశములో పారిశ్రామికీకరణ క్షీణతకు క్రింది వాటిలో ఏది కారణం కాదు?

01_U6_His_Tel Med.indd 76 06/04/2024 15:06:34

అ) రాజ ప్రాపకం కోల్పోవడం

ఆ) యంత్రంతో తయారుచేయబడిన వస్తువుల పోటీ

ఇ) భారతీయ పారిశ్రామిక విధానం

ఈ) బ్రిటీష్‌వారి వాణిజ్య విధానం

II. ఖాళీలను పూరింపుము.

1. _____ భారతీయ ప్రజల జీవితంలో ఒక అంతర్గత భాగముగా ఉండినది.
2. పారిశ్రామిక విప్లవం జరిగిన స్థలం _____
3. అస్సాం తేయాకు కంపెనీ స్థాపించబడిన సంవత్సరం _____
4. కలకత్తాకు సమీపంలో, హుగ్లీ లోయలో గల _____ యందు జనుపనార పరిశ్రమ స్థాపించబడినది.
5. _____ ఐరోపాకి మరియు భారతదేశానికి మధ్య గల దూరాన్ని తగ్గించినది.

III. జతపరుచుము

1. టావెర్నియర్	–	సంపద తరలింపు సిద్ధాంతము
2. ఢాకా	–	కాగితపు మిల్లు
3. దాదాబాయ్ నౌరోజి	–	హస్తకళాకారుడు
4. బాలిగంజ్	–	మస్లిన్ వస్త్రము
5. లోహకారులు	–	ఫ్రెంచ్ యాత్రికుడు

IV. సరియా? తప్పా? పేర్కొనుము

1. ప్రత్తి మరియు పట్టు వస్త్రాలకు భారతదేశం ప్రసిద్ధి చెందినది.
2. భారతదేశములో బ్రిటీష్‌వారు రైల్వేలను ప్రవేశపెట్టారు.
3. జంషెడ్‌పూర్‌లో ఆధునిక పద్ధతుల ద్వారా ఉక్కును మొట్టమొదట తయారుచేశారు.
4. 1948వ సం॥ పారిశ్రామిక విధానం, మిశ్రమ ఆర్థిక వ్యవస్థను పారిశ్రామిక రంగంలోనికి తీసుకువచ్చినది.
5. పదవ మరియు పదకొండవ పంచవర్ష ప్రణాళికలు తీవ్ర వ్యవసాయ ఉత్పత్తులకు సాక్ష్యముగా ఉన్నది.

V. క్రింది కథనములను పరిశీలించి, తగిన జవాబును ఎన్నుకొనుము.

1. క్రింది వాటిలో సరియైనది ఏది?

i) ఎడ్వర్డ్ బెయిన్స్ ప్రకారం "ప్రత్తి ఉత్పత్తి యొక్క జన్మస్థలం ఇంగ్లాండు".

ii) యంత్రమయమైన పరిశ్రమలకు ముందు, భారతదేశములో గ్రామీణ చేతివృత్తుల పరిశ్రమ రెండవ అతిపెద్ద కర్మాగారంగా ఉన్నాయి.

iii) సౌరాష్ట్ర, తగర పరిశ్రమకు ప్రసిద్ధి చెందినది.

iv) సూయజ్ కాలువ నిర్మాణం భారతదేశములో బ్రిటీష్ వస్తువులను చౌకగా చేసింది.

అ) i మరియు ii సరి

ఆ) ii మరియు iv సరి

ఇ) iii మరియు iv సరి

ఈ) i, ii మరియు iii సరి

2. **కథనం :** భారతీయ హస్తకళలు బ్రిటీష్ వలస విధానం వలన నశించాయి.

కారణం : బ్రిటీష్‌వారు భారతదేశాన్ని తమ ముడిసరుకుల ఉత్పత్తిదారుగా మరియు వస్తువుల మార్కెట్‌గా చేశారు.

అ) కథనం సరి, కారణం సరియైన వివరణ

ఆ) కథనం సరి, అయితే కథనానికి కారణం సరియైన వివరణ కాదు.

ఇ) కథనం మరియు కారణం సరి

ఈ) కథనం మరియు కారణం సరికాదు

01_U6_His_Tel Med.indd 77 06/04/2024 15:06:34

3. క్రింది వాటిలో ఏది సరియైన జతకాదు?

అ) బెర్నియర్ – షాజహాన్

ఆ) ప్రత్తి కర్మాగారం – అహమ్మదాబాద్

ఇ) TISCO – జంషడ్‌పూర్

ఈ) ఆర్థిక సరళీకరణ – 1980

VI. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో జవాబులిమ్ము.

1. భారతదేశ సాంప్రదాయ చేతివృత్తుల పరిశ్రమలేవి?
2. సంపద తరలింపు సిద్ధాంతము గురించి వ్రాయుము.
3. వస్త్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున ఉపయోగపడిన ఆవిష్కరణల పేర్లను తెలుపుము.
4. భారతీయ పారిశ్రామిక సమాఖ్య గురించి క్లుప్తముగా వ్రాయుము.
5. పారిశ్రామికీకరణ క్షీణత అనగానేమి?

VII. క్రింది ప్రశ్నలకు విపులముగా జవాబులిమ్ము

1. భారతదేశ పారిశ్రామికీకరణకు బ్రిటీష్ వాణిజ్య విధానం ఎలా దోహదపడింది?
2. తోట పరిశ్రమల గురించి విపులముగా వ్రాయుము.
3. 1991 ఆర్థిక సంస్కరణల తరువాత పారిశ్రామికాభివృద్ధిని గురించి వివరింపుము.

VIII. అత్యున్నత ఆలోచన ప్రశ్న

1. హస్తకళ ఉత్పత్తులు యంత్రంతో తయారుచేసిన ఉత్పత్తుల నుండి ఎలా భిన్నంగా ఉన్నాయి?

IX. భారతదేశపటమునందు క్రింది ప్రాంతాలను గుర్తించుము.

1. బొంబాయి
2. కలకత్తా
3. ఢాకా
4. జంషేడ్‌పూర్
5. రిష్రా
6. అహమ్మదాబాదు
7. కాన్పూర్
8. కుల్టీ
9. న్యూఢిల్లీ
10. అస్సాం

X. ప్రాజెక్టు కృత్యము

1. మీ రాష్ట్రములో గల కర్మాగారాల పేర్లను వ్రాసి, వాటిని వ్యవసాయ ఆధార, ఖనిజ ఆధార మరియు అటవీ ఆధార పరిశ్రమలుగా వర్గీకరింపుము.
2. భారతదేశములో పారిశ్రామిక అభివృద్ధి కారణంగా ఏర్పడు గాలి, నీరు మరియు భూ కాలుష్య ప్రభావాలను ప్రాజెక్టు ద్వారా తెలుపుము.
3. పవర్–పాయింట్ ప్రజంటేషన్ ద్వారా భారతదేశ పరిశ్రమల అభివృద్ధి మరియు ముఖ్యాంశములను ప్రత్యేకపరచి చూపండి.

పరిశీలనా గ్రంథాలు

1. Dharmakumar (ed). *The Cambridge Economic History of India, Vol II, c.*1757-2003
2. *The Gazeteer of India. Vol II* Publications Division
3. *India* 1995 - *A reference Annual,* Publications Division

అంతర్జాల వనరులు

1. http://www.suezcanal.gov.eg
2. http://www.cii.in

01_U6_His_Tel Med.indd 78 06/04/2024 15:06:34

అధ్యాయము - 7

ఆంగ్లేయుల కాలంలో పట్టణీకరణ మార్పులు



G2FLO

అభ్యసన లక్ష్యాలు

- ప్రాచీన యుగము మరియు మధ్యయుగ కాలాల్లో పట్టణ ప్రాంతాల పెరుగుదల మరియు అభివృద్ధిని అర్థం చేసుకొనుట.
- ఆంగ్లేయుల కాలంలోని పట్టణీకరణము యొక్క స్వభావము మరియు స్వరూపములను విశ్లేషణ చేయుట.
- సైనిక స్థావరాలు, పర్వత విడిది కేంద్రాలు, రేవు పట్టణాలు మొదలగు నూతన పట్టణాల ఆవిర్భావమును గురించి అధ్యయనం చేయుట.
- మదరాసు (చెన్నై) పట్టణం యొక్క పుట్టుక మరియు అభివృద్ధిని గురించి గ్రహించుట.

పరిచయము

భారతదేశంలో పట్టణాల ఆవిర్భావము (పట్టణ నివాస ప్రాంతాలు) పలు మార్గాలలో, పలు దశలలో సంభవించెను. పట్టణాలు పూర్వ యుగంలోనే రూపొందాయి. భారతదేశములోని పట్టణాలను ప్రాచీన పట్టణాలు మరియు ఆధునిక పట్టణాలు అని వర్గీకరించవచ్చును.

ప్రాచీన పట్టణాలు

ప్రాచీన కాలంలో రాజభవనాల ప్రాంగణంలో మరియు రాజుల నివాసానికి చుట్టుప్రక్కలా నివాస ప్రాంతాలు ఏర్పరచబడెను. ఇవి నదులు మరియు సముద్రాలకు సమీపంలో ఏర్పడడంచేత, వ్యాపార, రవాణా కార్యకలాపాలకు అత్యంత అనుకూలంగా ఉండేవి. ఈ పట్టణాలు ప్రధానంగా రాజధాని(పరిపాలన), ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కేంద్రాలుగా విలసిల్లాయి. హరప్పా, మొహంజొదారో, వారణాశి, అలహాబాదు మరియు మధురై మున్నగునవి ప్రాచీన పట్టణాలకు చక్కటి ఉదాహరణలు.

మధ్యయుగకాలపు పట్టణాలు

మధ్య యుగ కాలములో పట్టణాలన్నియూ రాజధాని నగరాలుగా మరియు ప్రభువుల నివాస ప్రాంతాలుగా వర్ధిల్లాయి. ఇవి ముఖ్య పట్టణాలుగా మరియు రేవు పట్టణాలుగాను వాడుకోబడ్డాయి. వీటిలో ముఖ్యమైనవి ఢిల్లీ, హైదరాబాదు, జైపూర్, లక్నో, ఆగ్రా మరియు నాగపూర్.

ఆధునిక పట్టణాలు

ఐరోపా దేశస్థుల రాక పట్టణాల అభివృద్ధిలో పెను మార్పులను ఏర్పరచెను. వీరు తొలుతగా సూరత్, డామన్, గోవా మరియు పాండిచ్చేరి మొదలగు సముద్రతీర పట్టణములను అభివృద్ధి చేసిరి. భారతదేశములో ఆంగ్లేయుల అధికారం సుస్థిరమైన తరువాత, వారు ముంబై, చెన్నై మరియు కలకత్తా మొదలగు మూడు పెద్ద పట్టణములను అభివృద్ధి చేసిరి. ఇవి ఆంగ్లేయుల రాజధాని నగరాలుగా, ప్రముఖ వాణిజ్య కేంద్రాలుగా వెలసినవి. తదనంతరం సంస్థాన రాజ్యాల ఆక్రమణ ద్వారా, వాటి ఉనికి, వనరులు మరియు ప్రయోజనాలకు

01_U7_His_Tel Med.indd 79 13-04-2023 14:32:05

అనుగుణంగా మరికొన్ని పట్టణాలు రూపొందాయి. ఇలాంటి నూతన పట్టణాలు పర్వతవిడిది కేంద్రము (వేసవి విడిది కేంద్రము), పారిశ్రామిక పట్టణము, న్యాయస్థాన పట్టణము, రైల్వేపట్టణము, సైనిక పట్టణము మరియు రాజధాని (పరిపాలనా) పట్టణము మొదలగు నూతన పేర్లను సంతరించుకొన్నాయి.

ఆంగ్లేయుల కాలంలో పట్టణీకరణము – ప్రత్యేక లక్షణాలు

I. పరిశ్రమల క్షీణత

18వ శతాబ్దపు ప్రారంభ కాలంలో, ఆంగ్లేయుల పాలనా విధానాలు, పట్టణీకరణ ప్రక్రియ అత్యంత శ్రమతో కూడినదని నిరూపించాయి. అనంతరం, ఆంగ్లేయులు అనుసరించిన ఆర్థిక విధానాలు వలస ఆర్థికవాదముగా రూపుచెంది, పట్టణాలు అభివృద్ధి చెందాయి.

ఆంగ్లేయులు అనుసరించిన ఏకమార్గ గుత్తాధిపత్య వాణిజ్యం వలన, భారతదేశ పరిశ్రమలు నాశనం చెందాయి. భారత పరిశ్రమల క్షీణత, మిలియన్ల సంఖ్యలోని హస్తకళాకారులు మరియు కార్మికుల ఆర్థిక ఉపాధిని దెబ్బతీశాయి. పలు శతాబ్దాలుగా ప్రపంచ విపణిలో సరఫరా చెందుతుండిన భారతీయ హస్తకళాకృతులు, కుటీర ఉత్పత్తులు హఠాత్తుగా పతనం చెందాయి.

బస్తీలు మరియు పట్టణాల విపణియందు ఐరోపావారిచే నిరంతరాయంగా సరఫరా చేయబడిన నూతన ఉత్పత్తులు క్రమేపీ ఊపందుకున్నాయి. తత్ఫలితంగా ఢాకా, ముషీరాబాద్, సూరత్ మరియు లక్నో వంటి సాంప్రదాయ ఉత్పత్తుల పారిశ్రామిక నగరాలు, వాటి ప్రాభవాన్ని కోల్పోయాయి. విదేశాల నుండి దిగుమతి చేయబడిన వస్తువులు గట్టి పోటీనివ్వడంతో, భారతీయ సాంప్రదాయ పరిశ్రమలు పూర్తిగా చితికిపోయాయి.

సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులకు మారుపేరుగా నిలిచిన భారతదేశ పట్టణాలు, పారిశ్రామిక విప్లవము వలన పూర్తిగా క్షీణించాయి. భారతదేశము నుండి దిగుమతి చేసుకోబడిన ఉత్పత్తులపై, బ్రిటన్ మరియు ఐరోపా దేశాలు అధిక సుంకాలను విధించడం కూడా భారతీయ పరిశ్రమల క్షీణతకు ఒక ప్రధాన కారణమగును. దీని ఫలితంగా, భారతదేశము ఆంగ్లేయుల వ్యవసాయ క్షేత్రముగా మారినది.

II. పట్టణీకరణ క్షీణత

భారతీయ ఆర్థికరంగము వలసాధిపత్య ఆర్థికరంగంగా మార్పు చెందుటవలన, కొద్దోగొప్పో మిగిలియున్న పరిశ్రమలకు ముడిఖనిజాల లభ్యత కరువయ్యేను. ఈ ప్రభావము భారతీయ పరిశ్రమలపై, పారిశ్రామిక పట్టణాలపై తీవ్రంగా పడింది.

స్వదేశీ రాజులు అధికారం కోల్పోయినందువలన, పలు పట్టణాలు తమ ఉనికిని కోల్పోయాయి. 19వ శతాబ్దపు ప్రథమార్ధంలో 'ఆగ్రా' పట్టణ పరిసరప్రాంతాలు క్రమంగా క్షీణించాయి. స్థానిక పాలకులు ఆంగ్లేయుల పాలనా విధానాల ఫలితంగా తమ రాజ్యాలను ఆంగ్లేయులకు ధారాదత్తం చేయవలసివచ్చెను.

1853వ సంవత్సరం నుండి భారతదేశములో పరిచయం చేయబడిన రైలు మార్గాల వ్యవస్థ, ఆంగ్లేయుల కాలంలో పట్టణ ప్రాంతాలు క్షీణించుటకు మరొక ముఖ్య కారణముగా ఉండెను. రైలు మార్గాలు పరిచయం కావడంచేత, సాంప్రదాయ వ్యాపార మార్గాల రూపురేఖలు మారెను. రైల్వేనిలయాలు ముడిసరుకుల ఎగుమతి కేంద్రాలుగా రూపొందాయి. రైల్వేలు భారతదేశములోని మారుమూల ప్రాంతాలకు ఆంగ్లేయుల ఉత్పత్తులను చేరవేయడం వలన, భారతదేశ సాంప్రదాయ కుటీర పరిశ్రమలు వేర్లతోసహా పెకలించి వేయబడినవి.

III. నూతన పట్టణాల అభివృద్ధి

ఆంగ్లేయులు భారతదేశపు తూర్పు మరియు పశ్చిమ తీర ప్రాంతాలందు కలకత్తా, మదరాసు మరియు బొంబాయి మొదలగు నూతన వ్యాపార పట్టణాలను ఏర్పరిచిరి. ఆంగ్లేయులు మదరాసు (1639), బొంబాయి (1661) మరియు కలకత్తా (1690) నగరాలను అత్యంత పకడ్బందీగా, పటిష్టమైన కోటలతో, భవనాలతో నిర్మించిరి. ఇవన్నియూ ఇంతకుముందు మత్స్య పరిశ్రమ మరియు నేత పరిశ్రమ కేంద్రాలుగా ఉండినవే.

01_U7_His_Tel Med.indd 80 13-04-2023 14:32:05

ఈ పట్టణాలలో ఆంగ్లేయులు తమ నివాసాలు, దుకాణాలు, ప్రార్థనాలయాలు (చర్చి), వాణిజ్య కేంద్రాలు మరియు రాజధానులను ఏర్పరచుకొనిరి.

18వ శతాబ్ద మధ్యకాలంలో, పట్టణీకరణమందు ఒక నూతన ఒరవడి రూపొందెను. 1757వ సంవత్సరం ప్లాసీ యుద్ధంలో విజయం పొందిన అనంతరం, ఆంగ్లేయులు భారతదేశ పరిపాలన అధికారాన్ని పూర్తిగా తమ హస్తగతం చేసుకొనిరి. ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ యొక్క వ్యాపారాలు మరింతగా విస్తరణ గావింపబడినవి.

18వ శతాబ్దం తరువాత ఆంగ్లేయులు కలకత్తా, బొంబాయి మరియు మదరాసులను సంస్థాన నగరాలైన మాగాణములుగా అభివృద్ధి చేశారు. (ఆంగ్లేయులు భారతదేశమును పరిపాలనా సౌలభ్యం కొరకు మూడు మాగాణాలుగా విభజించిరి.) సూయజ్ కాలువ ప్రారంభం, ఆవిరి నౌకల ప్రవేశం, రైలు మార్గాల నిర్మాణం, బొగ్గుగనుల పరిశ్రమ, తేయాకు తోటల పెంపకం, కర్మాగారాల స్థాపన, బ్యాంకింగ్ రంగం, నౌకాయానం మరియు బీమా రంగముల పరిచయం ఫలితంగా, 19వ శతాబ్దపు ద్వితీయార్ధంలో పట్టణీకరణములో ఆధునిక పోకడ రూపొందినది. వ్యాపార విస్తరణ విధానాలు పట్టణాల అభివృద్ధికి దారితీశాయి.

> అధిక జనసాంద్రత కలిగి, వ్యవసాయేతర వృత్తులందు నిమగ్నమై, ఆధునిక వసతులతో నివసించుటకు అనుకూలమైన వాతావరణం కలిగియున్న ప్రాంతము "పట్టణము" అనబడును.

అ. రేవు పట్టణాలు

ఆంగ్లేయులు వ్యాపారానికై భారతదేశం వచ్చారు. వీరి కాలంలో మద్రాసు, కలకత్తా మరియు బొంబాయి ప్రధాన రేవుపట్టణాలుగా, ముఖ్య వ్యాపార కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. ఈ పట్టణాలు ఎత్తైన యూరోపియన్ శైలి భవనాలతో నిండియుండెను. ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ తన కర్మాగారాలకు, వ్యాపార కార్యకలాపాలకు, భద్రతా నివాసాలకు తగినట్లుగా ఈ పట్టణాలను పటిష్టంగా నిర్మించుకొనెను. మదరాసులోని 'సెయింట్ జార్జ్ కోట', కలకత్తాలోని 'విలియం కోట' దీనికి చక్కటి ఉదాహరణలు.



విలియం కోట – కలకత్తా

ఆంగ్లేయుల కాలంలో పట్టణాభివృద్ధి



01_U7_His_Tel Med.indd 81 13-04-2023 14:32:05

ఆ. సైనిక పట్టణము (కంటోన్మెంట్)

ఆంగ్లేయులు తమ సైనిక బలాన్ని ప్రయోగించి, భారతదేశ సంస్థాన రాజ్యాలను, పాలనాధికారమును హస్తగతం చేసుకొనిరి. కావున, పటిష్టమైన సైనిక శిబిరాల ఏర్పాటు ఆవశ్యకరమయ్యెను. తత్ఫలితంగా 'సైనిక నగరాలు' రూపొందించబడినవి. ఇవి పూర్తిగా విభిన్నమైన పట్టణ ప్రాంతాలు. సైనిక దళాల్లో పనిచేయు సైనికులు, సిబ్బందికి ఇవి నివాస ప్రాంతాలుగా రూపొందినవి. ఉదాహరణ: కాన్పూర్; లాహోర్.

ఇ. పర్వత విడిది కేంద్రాలు (వేసవి విడిది కేంద్రాలు)

ఆంగ్లేయుల కాలంలో రూపొందిన పర్వత విడిది కేంద్రాలు ప్రత్యేక లక్షణాలను కలిగి ఉండెను. ఆంగ్లేయులు అన్వేషించి కనుగొన్న ఈ కేంద్రాలు, తక్కువ జనసంఖ్యను కలిగియుండి, ప్రత్యేక సందర్భాలలో బస చేయుటకు, సందర్శించుటకు అనుకూలంగా రూపొందించబడ్డాయి. ఉదాహరణ: శ్రీనగర్ మొఘలు చక్రవర్తుల వినోద కేంద్రముగా ఉండెను. కేదారనాథ్ మరియు బద్రినాథ్ హిందువుల పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉండెను. స్వతహాగా ఆంగ్లేయులు శీతల వాతావరణములో పెరిగిన వారగుటచే, భారతదేశపు వేసవిని తట్టుకోలేక పోయిరి. కావున, చల్లని కొండ ప్రాంతాలు, వాతావరణ అనుకూలతను, భద్రతను కల్పించేటట్లు ఉండుటచేత, వారు పర్వతవిడిది కేంద్రాలను ఏర్పరుచుకొనిరి. ఈ వేసవి విడిది కేంద్రాలు, ఐరోపా వారికి వేసవి ఎండల నుండి ఉపశమనం(రక్షణ) కల్పించాయి. ఈ కారణంచేత వీరు పర్వత విడిది కేంద్రాలను ప్రత్యామ్నాయ రాజధాని పట్టణాలుగా వాడుకొనిరి. కలకత్తాకు ప్రత్యామ్నాయ రాజధానిగా 'డార్జిలింగ్; ఢిల్లీకి ప్రత్యామ్నాయ రాజధానిగా డెహరాడూన్ వంటి పర్వత విడిది కేంద్రాలు రూపొందాయి. ఈ పర్వతి విడిది కేంద్రాలు సైనిక దళాలు, సైనిక శిబిరాలు వంటి వ్యూహాత్మక కేంద్రాలుగా కూడా వినియోగించుకోబడ్డాయి. ఉత్తర మరియు దక్షిణ భారతదేశములో పలు వేసవి విడిది కేంద్రాలు ఏర్పరచబడినవి. ఉదాహరణ : సిమ్లా, డార్జిలింగ్, నైనిటాల్, ఉదకమండలం (ఊటీ), కొడైకానాల్ మొదలైనవి. గూర్ఖా యుద్ధ (1814–16) కాలంలో 'సిమ్లా' కనుగొనబడెను. 1835 లో సిక్కిం పాలకుల నుండి ఆంగ్లేయులచే డార్జిలింగ్ ఆక్రమించబడెను. ఈ పర్వత విడిది కేంద్రాలు సైనికుల విశ్రాంతి మరియు ఆరోగ్య కేంద్రములుగా (Sanatoriums) కూడా అభివృద్ధి చేయబడ్డాయి. రైలు మార్గాల పరిచయం, వేసవి విడిది కేంద్రాలను మరింతగా అభివృద్ధి గావించింది.

ఈ. రైల్వే పట్టణాలు

1853 లో రైల్వేల పరిచయానికి తరువాత, ఆంగ్లేయులు రైల్వే నిలయాలను నివాస ప్రాంతాలుగా తీర్చిదిద్దిరి. రవాణా రాకపోకలకు అనుకూలంగా రైలు పట్టణాలన్నియూ సమతల మైదాన ప్రాంతాలందు ఏర్పరచబడినవి. ఉదా: ఢిల్లి, బొంబాయి, కలకత్తా.

పురపాలక పట్టణాలు మరియు మహా పట్టణాల రూపకల్పన

భారతదేశమునందు ఆంగ్లేయుల కాలంలో పరిచయం చేయబడిన స్థానిక ప్రభుత్వాలు (స్థానిక పాలనా సంస్థలు) మూడు ప్రధాన దశలలో రూపొందాయి.

అ. మొదటి దశ (1688-1882)

1688వ సంవత్సరం ఒక అధ్యక్షుడు (మేయర్) కలిగిన మదరాసు పురపాలక సంస్థ ఏర్పరచబడెను. అప్పటి నుండియే పురపాలక సంస్థ ఆచరణలోకి వచ్చెను. ఈస్టిండియా కంపెనీ డైరెక్టర్‌లలో ఒకరైన మేయర్ సర్ జోస్యా చైల్డ్ 'కార్పొరేషన్' (మహానగర పాలక సంస్థ) ఏర్పాటులో ఒక ముఖ్య కారకుడుగా ఉండెను. చార్టర్ చట్టం – 1793, మూడు మాగాణాలలో పురపాలక సంస్థల ఏర్పాటుకు మార్గం చేసెను. ప్రొవిజన్స్ చట్టం–1850 ప్రకారం, వాయువ్య మాగాణాలు, అయోధ్ మరియు బొంబాయిలందు పురపాలక సంస్థలు ఏర్పరచబడెను. 1870వ సంవత్సరం లార్డ్‌మేయో పాలనా సంస్కరణల ఫలితంగా, స్థానిక–స్వయం ప్రభుత్వాల ఏర్పాటుకు అవకాశాలు ఏర్పరచబడెను.

01_U7_His_Tel Med.indd 82 13-04-2023 14:32:05

ఆ. రెండవ దశ (1882-1920)

రిప్పన్ ప్రభువు ప్రకటించిన సంస్కరణలు, స్థానిక స్వయం – ప్రభుత్వాల చరిత్రలో ఒక మైలురాయి. కావున, రిప్పన్ ప్రభువును "భారతదేశ స్థానిక ప్రభుత్వ పితామహుడు" అనియూ, రిప్పన్ సంస్కరణలను "స్థానిక స్వయం ప్రభుత్వ మాగ్నాకార్టా" అనియూ కీర్తించుట సమంజసమే.

ఇ. మూడవ దశ (1920-1950)

భారత ప్రభుత్వ చట్టం – 1919, మాగాణాలలో ద్వంద్వ ప్రభుత్వాల ఏర్పాటుకు మార్గం చేసెను. భారత ప్రభుత్వ చట్టం – 1935, మాగాణాలకు స్వయంప్రతిపత్తిని అందించినది. 1947వ సంవత్సరం స్వాతంత్ర్యం పొందిన తరువాత, స్వతంత్ర భారతదేశమంతటా స్థానిక ప్రభుత్వాలు రూపొందించబడినవి.

మాగాణ పట్టణాల పరిపాలన

18వ శతాబ్దం చివరిలో పార్లమెంటరీ స్థాయీ సంఘము మాగాణములందు శాంతి పరిరక్షణ కొరకు, గవర్నరు జనరల్‌లను నియమించెను. కొన్ని ప్రక్రియల తరువాత, మాగాణ ప్రభుత్వ ఏర్పాటుకు ఒక వ్యవస్థ రూపొందించబడెను. దీని ప్రకారం, మాగాణాలలో మహానగర పాలక సంస్థల తరహాలో, ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యులు గల పాలకమండలి ఏర్పరచబడెను. దీనికి ఒక స్వతంత్ర కార్యనిర్వహణ అధికారి అధ్యక్షత వహించెను. ప్రజారోగ్యము, నీటి సరఫరా, శిస్తు వసూలు మొదలగు విధులను నిర్వహించుటకు, పద్దులను నిర్వహించుటకు సహాయక అధికారుల బృందం కార్యనిర్వహాణాధికారికి సహాయపడెను.

మదరాసు – పుట్టుక మరియు అభివృద్ధి

ఆంగ్లేయులు వ్యాపార నిమిత్తం భారతదేశంలోనికి అడుగిడిన కొంతకాలానికి "మదరాసు" పట్టణము రూపుదిద్దుకున్నది. ఆంగ్లేయ ఈస్టిండియా వర్తక సంఘము క్రీ.శ (సా.శ) 1600లో ప్రారంభింపబడెను. 12 సంవత్సరాల తర్వాత, పశ్చిమ తీరంలోని సూరత్ నందు ఆంగ్లేయులు ఒక కర్మాగారమును ఏర్పరిచిరి. అదేవిధంగా, తూర్పుతీరంలో వస్త్రముల రవాణాకు అనువైన ప్రదేశాన్ని అన్వేషించసాగిరి.

ప్రస్తుతం తమిళనాడు ప్రభుత్వ సచివాలయము (అధికార భవనం) ఆంగ్లేయులు నిర్మించిన 'సెయింట్ జార్జ్ కోట'లో ఉంది. దీని విస్తీర్ణము 172 చ.కి.మీ (16 చదరపు మైళ్ళు).

కొంతకాలం తరువాత, ఆంగ్లేయులు మచిలీపట్నంలో మరొక కర్మాగారమును ఏర్పరిచిరి. ఇది ఋతుపవన గాలుల నుండి రక్షణ కవచంగా తోడ్పడింది. అయితే, ఈ కర్మాగారము కరువుల వలన తీవ్రంగా దెబ్బతింది. ఆర్థిక రక్షణలేని ఆ ప్రాంతాన్ని ఆంగ్లేయులు వెనువెంటనే విడనాడిరి.

దీని వలన, వారు మరొక నూతన ప్రదేశమునకై అన్వేషించిరి. ఈ నూతన నివాస ప్రాంతము కొరకు అన్వేషించెడి బాధ్యత, మచిలీపట్నం పాలక సభ్యుడు, ఆర్మగాన్ ఫ్యాక్టరీ అధినేత అయిన ఫ్రాన్సిస్‌డేకు 1637లో అప్పగించబడెను. ఎట్టకేలకు 'మదరాసు పట్టణము'ను సందర్శించిన ఫ్రాన్సిస్‌డే, అదియే కర్మాగారం ఏర్పాటుకు అత్యంత అనుకూల ప్రదేశమని నిర్ధారించెను.

మదరాసు పట్టణ ప్రాంతము చంద్రగిరి రాజులకు (తిరుపతి నుండి పశ్చిమదిశగా 12 కి.మీ దూరం) సామంత ప్రభువైన దామర్ల వెంకటపతి నాయక్‌కు చెందిన అధికారిక భూమి. ఇందులో కూవం నదికి మరియు ఎగ్మూరుకు మధ్య ఉన్న కొంత భూభాగాన్ని దామర్ల వెంకటపతి నాయక్, ఆంగ్లేయులకు ఇచ్చెను. దీనికైన ఒప్పందముపై 1639వ సంవత్సరం దుబాసి బేరి తిమ్మప్ప మరియు ఉన్నతాధికారి ఆండ్రూ కోగన్‌తో పాటు ఫ్రాన్సిస్‌డే సంతకం చేసెను. తద్వారా, మదరాస పట్టణం వద్ద వర్తక కేంద్రము కలిగిన కర్మాగారము మరియు ఒక కోటను నిర్మించుటకు 1639లో ఫ్రాన్సిస్‌డే మరియు ఆండ్రూ కోగన్ (మచిలీపట్నం కర్మాగార ముఖ్యాధికారి)లకు అనుమతి ఇవ్వబడెను. ఈ ప్రాంతంలో నిర్మించిన ఆంగ్లేయుల నివాస భవనము సెయింట్ జార్జి కోటగా పిలువబడెను. దీనికి 'తెల్లదొరల పట్టణము' అని కూడా పేరు. దీనికి సమీపములో ఉండిన స్థానిక ప్రజల గ్రామాలు 'నల్లవారి పట్టణము' గా పిలువబడెను. తెల్లదొరల పట్టణము మరియు నల్లవారి పట్టణములు ఉమ్మడిగా 'మదరాసు' అని ఆంగ్లేయులచే వ్యవహరింపబడెను.

01_U7_His_Tel Med.indd 83 13-04-2023 14:32:05



సెయింట్ జార్జి కోట

మదరాస పట్టణము

ఆంగ్లేయులకు మదరాస పట్టణ ప్రాంతమును ఇచ్చినతడు దామర్ల వేంకటపతి నాయక్. ఇతడు చంద్రగిరి రాజైన వెంకటపతి రాయలుకు సామంత ప్రభువు. వేంకటపతికి తరువాత 1642వ సంవత్సరం శ్రీరంగ రాయలు చంద్రగిరి రాజయ్యెను. ఇతడు 1645లో 'శ్రీరంగరాయ పట్టణము' అను ప్రాంతమును ఆంగ్లేయులకు ఇచ్చివేసెను. ఆంగ్లేయులు నివాసము ఏర్పరచుకున్న ప్రాంతానికి తన తండ్రి "చెన్నప్ప నాయక్" జ్ఞాపకార్థం "చెన్న పట్టణం" అని నామకరణం చేయాలని వేంకటపతి నాయక్ ఆంగ్లేయులకు విన్నవించెను. అయితే, అతని మాటలను తోసిపుచ్చిన ఆంగ్లేయులు, తమ నివాస ప్రాంతాలకు 'మదరాస పట్టణం' అని నామకరణం చేసిరి.

చెన్నై ఆవిర్భావం

ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీకి చెందిన ఇద్దరు ప్రతినిధులు వచ్చేటప్పటికీ, నేటి చెన్నై ప్రాంతము చెట్లు, చేమలు, పంట పొలాలతో నిండిన గ్రామాల సమూహంగా ఉండెను. తర్వాతి కాలంలో మదరాసుగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతము, ఆంగ్లేయులు కర్మాగారమును నిర్మించుకొనుట కొరకు, 1639వ సంవత్సరం చంద్రగిరి రాజభవనంలోని 'రాజమహల్' నందు ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన సర్‌ఫ్రాన్సిస్ డేకు అధికారికంగా అప్పగించబడెను. మదరాస పట్టణంలోని కర్మాగారం పనులు 1640వ సంవత్సరంలో సెయింట్ జార్జ్ జన్మదినమైన ఏప్రిల్ 23న ముగిసాయి. కావున, ఈ కర్మాగారానికి 'సెయింట్ జార్జ్ కోట' అని నామకరణం చేయబడెను. ఫ్రాన్సిస్‌డే మరియు ఆండ్రూ కోగన్‌ల సంయుక్త కృషితో సెయింట్ జార్జ్ కోట రూపొందెను. 1774 వరకు ఈ భవనము ఈస్టిండియా కంపెనీ యొక్క ప్రధాన వాణిజ్య స్థావరముగా ఉండెను.

సెయింట్ జార్జ్ కోట ప్రాంగణ ప్రవేశ ద్వారంలో ఉన్న మొదటి భవంతియే తమిళనాడు ప్రభుత్వం యొక్క అధికారిక పరిపాలనా భవనముగా ఉన్నది. 1694 నుండి 1732 మధ్య కాలంలో ఆంగ్లేయులచే నిర్మించబడిన ఈ భవంతులు, భారతదేశంలో ఇంకనూ పటిష్టముగా నిలిచియున్న ప్రాచీన కట్టడములు.

మదరాసు మాగాణముగా ప్రసిద్ధి చెందిన మదరాసు ప్రెసిడెన్సీ భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలన విభాగం అగును. దక్షిణ భారతదేశములోని సువిశాల భూభాగమంతా మదరాసు ప్రెసిడెన్సీగా ఉండెను. నేటి తమిళనాడు ప్రాంతము, లక్షద్వీప దీవులు, ఉత్తర కేరళ, రాయలసీమ ప్రాంతం, తీర ఆంధ్ర ప్రాంతము, కర్ణాటక మరియు దక్షిణ ఒడిస్సా వంటి ప్రాంతాలన్నింటినీ చేర్చి "మదరాసు ప్రెసిడెన్సీ"గా వ్యవహరించిరి.

కలకత్తాలోని డల్హౌసీ స్క్వేర్, మదరాసులోని సెయింట్ జార్జ్ కోట ఏక సారూప్యత కలిగియున్న ప్రధాన వర్తక కేంద్రాలు. ఆంగ్లేయుల కాలంలో నిర్మించిన ఈ భారీ కట్టడాలు రోమన్ శైలితో రూపొందించబడెను.

1947వ సంవత్సరం భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, మదరాసు ప్రెసిడెన్సీ "మద్రాసు రాష్ట్రము"గా అవతరించెను. మదరాసు ప్రెసిడెన్సీలో ఉండిన ఇతర భూభాగాలు, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం – 1956 ద్వారా ఆంధ్రప్రదేశ్, కేరళ మరియు మైసూరు రాష్ట్రాలుగా అవతరించాయి. 1969లో మదరాసు రాష్ట్రము పేరు 'తమిళనాడు'గా మార్చబడెను. దీనికి తరువాత, 1996వ సంవత్సరం జూలై 17వ తేదీన 'మదరాసు' అను పేరు "చెన్నై" అని అధికారపూర్వకంగా మార్చబడెను.

01_U7_His_Tel Med.indd 84 13-04-2023 14:32:05

బొంబాయి

బొంబాయి ఏడు దీవుల సమూహ ప్రాంతము. 1534 నుండి ఈ ప్రాంతము పోర్చుగీసుల నియంత్రణలోకి వెళ్ళింది. ఇంగ్లాండ్ రాజైన రెండవ చార్లెస్, పోర్చుగీసు రాజు సోదరిని వివాహమాడినందువల్ల, పోర్చుగీస్ రాజు బొంబాయిని 1661లో కట్నంగా చార్లెస్‌కు అప్పగించెను. చార్లెస్ రాజు బొంబాయిని ఈస్టిండియా కంపెనీకి కౌలుకిచ్చెను. బొంబాయిని పశ్చిమ భారతదేశపు ప్రధాన వర్తక కేంద్రంగా, రేవు పట్టణముగా ఈస్టిండియా కంపెనీ ఉపయోగించుకోవడం వలన, బొంబాయి శీఘ్రగతిన అభివృద్ధి చెందింది. ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ 1687వ సంవత్సరం తన ప్రధాన వర్తక కేంద్రమును సూరత్ నుండి బొంబాయికి మార్పు చేసింది.

కలకత్తా

1690వ సంవత్సరం ఆంగ్లేయ వర్తకులు సుతనతి వద్ద ఒక వర్తక స్థావరాన్ని ఏర్పరచుకొనిరి. 1698లో ఆంగ్లేయులు సుతనతి, కలకత్తా మరియు గోవిందపూర్ ప్రాంతాల జమీందారీ హక్కులను పొందిరి. ఈస్టిండియా కంపెనీ కలకత్తాలో విలియం కోటను నిర్మించింది. పై మూడు ప్రాంతాల కలయికతో



(ఆధారం: అట్లాస్ ఆఫ్ ది మద్రాస్ ప్రెసిడన్సీ సెంట్రల్ సర్వే ఆఫీస్, మద్రాసు-1921)

01_U7_His_Tel Med.indd 85 13-04-2023 14:32:06

కలకత్తా ప్రెసిడెన్సీ ఏర్పరచబడి, పరిపాలన కొరకు ఒక గవర్నర్ మరియు కౌన్సిల్ ఏర్పాటు చేయబడెను.

ముగింపు

ఆంగ్లేయ సామ్రాజ్యము భారతదేశములో సువిశాల భూభాగమును పరిపాలనా సౌలభ్యము కొరకు సామ్రాజ్య రాజధాని, మాగాణ రాజధాని మరియు జిల్లా ప్రధాన కేంద్రాలుగా విభజించింది. ఈ ప్రాంతాల పరిపాలన నిర్వహణ కొరకు పలు అధికారులు నియమింపబడిరి. ఈ ప్రాంతాలందు పాఠశాలలు, కచ్చేరి, సైనిక కేంద్రము, పోలీస్‌స్టేషన్, చెఱశాల, ధనాగారం, ఉద్యానవనం, తపాలా కార్యాలయం, వైద్యశాల మొదలగు సౌకర్యాలను ఏర్పరిచి, వాటి నిర్వహణకు పురపాలక కమిటీలను ఏర్పరిచారు.

అదే సమయంలో, ఆంగ్లేయుల రాజధాని కేంద్రాలు, దేశంలోనే అత్యంత ముఖ్యమైన పట్టణాలు మరియు నగరాలుగా విలసిల్లాయి. ఉదాహరణకు, 20వ శతాబ్ద ప్రారంభంలో కలకత్తా, బొంబాయి మరియు మదరాసు పట్టణాలు ముఖ్యమైన పరిపాలన, వర్తక, పారిశ్రామిక ప్రాంతాలుగా ఉండెను. ఐరోపా శైలిలో పెద్దపెద్ద భవన నిర్మాణాలను కలిగియుండిన ఈ పట్టణాలు ప్రధాన వాణిజ్య కేంద్రాలుగా ఉండెను. పట్టణ శివారు రైళ్ళు, ట్రామ్‌కార్లు, సిటీ బస్సులు వంటివి ఆంగ్లేయులు రూపొందించిన పట్టణాలకు క్రొత్త శోభను, అంతస్థును అందించాయి.

సారాంశము

- పట్టణ నివాస ప్రాంతాలు వివిధ మార్గాలలో, వివిధ దశలలో రూపుదిద్దుకొన్నాయి.
- ప్రాచీన కాలంలో రాజభవనాల చుట్టూ పట్టణాలు ఏర్పడ్డాయి. మధ్యయుగ కాలంలో పట్టణ ప్రాంతాలు రేవు పట్టణాలు లేదా ప్రధాన కోటలుగా సేవలందించాయి.
- ఆంగ్లేయులు తమ అధికార విస్తరణతోపాటు, భారతదేశములో వనరులు, ప్రయోజనాలు మరియు స్థల అమరికల దృష్ట్యా పలు పట్టణాలను రూపొందించిరి.
- 18వ శతాబ్దం చివరిలో కలకత్తా, బొంబాయి మరియు మదరాసు నగరాలు 'మాగాణములుగా' మార్చబడెను.
- ఒకప్పుడు చెన్నై గ్రామాల సమూహంగా ఉండెను. 1639లో ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీకి చెందిన సర్‌ఫ్రాన్సిస్ డే, ఈ భూమిని పొంది, అక్కడొక కర్మాగారమును ఏర్పరచెను. తర్వాతి కాలంలో ఇది చెన్నైగా ప్రసిద్ధి చెందెను.
- 1996 జూలై 17వ తేదీన "మదరాసు" అను పేరు "చెన్నై" అని అధికారికంగా మార్చబడెను.

పదకోశము

సైనిక శిబిరం	ఆంగ్లేయుల కాలంలోని భారతదేశపు సైనిక పట్టణాలు.	Cantonment
పట్టణీకరణం	ఒక ప్రాంతమును పట్టణముగా రూపొందించుట.	Urbanisation
పురపాలక సంస్థ	స్థానిక పాలనా సంస్థను కలిగియున్న ఒక పట్టణము లేదా జిల్లా.	Municipality
ద్వంద్వ ప్రభుత్వం	స్వతంత్ర అధికారాలను కలిగిన రెండు ప్రభుత్వాలు.	Dyarchy
నామకరణం	కొత్త పేరును ఉంచుట.	Rechristened
ఖజానా (ధనాగారం)	సంపదను భద్రపరచు స్థలము లేదా భవనము.	Treasury

01_U7_His_Tel Med.indd 86 13-04-2023 14:32:06

మూల్యాంకనము

YMWCT

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. ప్రాచీన నగరాలకు ఉదాహరణ
   అ) హరప్పా మరియు మొహంజొదారో
   ఆ) ఢిల్లీ మరియు హైదరాబాదు
   ఇ) బొంబాయి మరియు కలకత్తా
   ఈ) పైవేవీ కావు
2. ఆంగ్లేయులు రూపొందించిన రేవు పట్టణము
   అ) సూరత్ ఆ) గోవా
   ఇ) బొంబాయి ఈ) ఇవన్నియు
3. 19వ శతాబ్దం చివరిలో పట్టణీకరణమునందు నూతన ధోరణి రూపొందడానికి ప్రధాన కారణం
   అ) సూయజ్ కాలువ ప్రారంభం
   ఆ) ఆవిరి నౌకల పరిచయం
   ఇ) రైలు రవాణా ఏర్పాటు
   ఈ) ఇవన్నియూ
4. ఆంగ్లేయులు భారతదేశానికి రావడంలోని ప్రధానోద్దేశ్యం
   అ) వ్యాపారము కొరకు
   ఆ) మతాన్ని అభివృద్ధి చేయుటకు
   ఇ) జీవనోపాధి కొరకు
   ఈ) పరిపాలన కొరకు
5. ఆంగ్లేయులు సెయింట్ జార్జి కోటను నిర్మించిన స్థలము
   అ) బొంబాయి ఆ) కడలూరు
   ఇ) మదరాసు ఈ) కలకత్తా
6. 1774 వరకు ఆంగ్లేయుల ప్రధాన రేవు పట్టణముగా ఉండిన ప్రాంతము
   అ) విలియం కోట
   ఆ) సెయింట్ డేవిడ్ కోట
   ఇ) సెయింట్ జార్జ్ కోట
   ఈ) ఇవేవీ కావు

II. ఖాళీలను పూరింపుము

1. భారతదేశములో రైలు వ్యవస్థ ఏర్పాటు చేయబడిన సంవత్సరం _____.
2. _____ ను భారతదేశపు "స్థానిక ప్రభుత్వ పితామహుడు" అని పిలుచుట సమంజసమే.
3. భారత ప్రభుత్వ చట్టం – 1919 మాగాణములందు _____ ను పరిచయం చేసెను.
4. పట్టణ పాలక సంస్థ (కార్పొరేషన్) ఏర్పాటుకు కారణమైన వ్యక్తి _____
5. మదరాసు పట్టణం వద్ద ఒక కర్మాగారం మరియు వర్తక స్థావరాన్ని ఏర్పరచుటకు, ఫ్రాన్సిస్‌డే మరియు ఆండ్రూ కోగన్‌లకు అనుమతి లభించిన సంవత్సరం _____

III. జతపరుచుము

1. బొంబాయి	-	ఆధ్యాత్మిక కేంద్రం
2. సైనిక పట్టణం	-	పర్వత విడిది కేంద్రం
3. కేదారనాథ్	-	ప్రాచీన నగరం
4. డార్జిలింగ్	-	ఏడు దీవుల ప్రాంతము
5. మధురై	-	కాన్పూరు

IV. తప్పు లేదా ఒప్పులను గుర్తించుము.

1. భారతదేశములో చారిత్రకపూర్వయుగం నుండియే పట్టణాలు రూపొందింపబడ్డాయి.
2. ప్లాసీ యుద్ధం తరువాత ఆంగ్లేయులు భారతదేశపు పాలనాధికారాన్ని పూర్తిగా హస్తగతం చేసుకొనిరి.
3. విలియం కోట మదరాసులో ఉన్నది.
4. సైనికులు సైనిక నగరాలలో నివసించుటకు ప్రారంభించిరి
5. 1998వ సంవత్సరం మదరాసు అధికారికంగా చెన్నై అని మార్చబడింది.

V. సరియైన కథనమును ఎంపిక చేయుము.

1. **కథనము :** భారతదేశము ఆంగ్లేయుల వ్యవసాయ క్షేత్రముగా మార్చబడినది.
   కారణము : ఆంగ్లేయుల గుత్తాధిపత్య స్వేచ్ఛా వాణిజ్యము మరియు పారిశ్రామిక విప్లవము

01_U7_His_Tel Med.indd 87 13-04-2023 14:32:06

భారతదేశపు సంప్రదాయ పరిశ్రమలను నాశనం చేసింది.

అ) కథనం సరి; కారణం సరికాదు.

ఆ) కథనం సరి కాదు; కారణం సరి.

ఇ) కథనం సరి; కారణం కథనానికి సరియైన వివరణ.

ఈ) కథనం సరి; కారణము కథనానికి సరియైన వివరణ కాదు.

2. సరికాని కథనము ఏది?

i) శ్రీరంగరాయలు మదరాసు పట్టణమును ఆంగ్లేయులకు ఇచ్చెను.

ii) ఫ్రాన్సిస్‌డే మరియు కోగన్‌లు సంయుక్తంగా సెయింట్ జార్జి కోటను నిర్మించిరి.

iii) 1969వ సంవత్సరం మదరాసు "తమిళనాడు"గా నామకరణం చేయబడెను.

అ) i మాత్రము

ఆ) i మరియు ii మాత్రము

ఇ) ii మరియు iii మాత్రము

ఈ) iii మాత్రము

3. **కథనం :** ఆంగ్లేయులు పర్వత విడిది కేంద్రాలలో ప్రత్యామ్నాయ రాజధానులను ఏర్పరచుకొనిరి.

కారణం : భారతదేశ వేసవి ఎండలు వారికి అనుకూలించలేదు.

అ) కథనం సరి; కారణం సరికాదు.

ఆ) కథనం సరికాదు; కారణం సరి.

ఇ) కథనం సరి; కారణము కథనానికి సరియైన వివరణ.

ఈ) కథనం సరి; కారణము కథనానికి సరియైన వివరణ కాదు.

VI. ఒకటి, రెండు వాక్యాల్లో జవాబులిమ్ము.

1. పట్టణ ప్రాంతము అంటే ఏమిటి?
2. పర్వత ప్రాంతాలు ఆంగ్లేయుల వలసల అభివృద్ధికి ఎట్లు తోడ్పడ్డాయి?
3. ఆంగ్లేయులు ఏర్పరిచిన మూడు సంస్థాన రాజ్యాలు (మాగాణాలు) ఏవి?
4. 19వ శతాబ్దంలో పట్టణీకరణమునందు క్రొత్త ధోరణి రూపొందుటకు గల కారణాలు నాలుగింటిని తెలుపుము.
5. సైనిక పట్టణాలపై ఒక సంగ్రహ వ్యాఖ్య వ్రాయుము.
6. ఆంగ్లేయుల కాలంలో మదరాసు మాగాణమునందు ఉండిన ప్రాంతాలు ఏవి?

VII. విపులంగా జవాబులు వ్రాయుము.

1. ఆంగ్లేయుల వలస పట్టణాల అభివృద్ధిని వివరింపుము.
2. మదరాసు ఆవిర్భావం మరియు అభివృద్ధిని వర్ణించుము.
3. భారతదేశం ఆంగ్లేయుల వ్యవసాయ క్షేత్రముగా మార్పు చెందెను. విశ్లేషించుము.

VIII. ప్రాజెక్టు కృత్యము

1. 'చెన్నై ఏర్పాటు – ప్రారంభం నుండి ప్రస్తుతం వరకు' అను అంశముపై ఒక చిత్ర సంపుటిని తయారు చేయుము
2. భారతదేశ నైసర్గిక పటమునందు రేవు పట్టణాలను, పర్వత విడిది కేంద్రాలను మరియు సైనిక పట్టణాలను గుర్తించుము.

పరిశీలన గ్రంథాలు

1. G. Venkatesan, *Development of Rural Local Self Government,* Rainbow Publications, Coimbatore, 1983.
2. Saroja Sundarajan, *Madras Presidency in Pre-Gandhian era; a historical perspective,* 1884-1915, Lalitha Publications, 1997.
3. *Atlas of the Madras Presidency,* Central Survey Office, Madras, 1921.
4. *India,* Dorling Kindersely Limited, London, 2002.

01_U7_His_Tel Med.indd 88 13-04-2023 14:32:06

అంతర్జాల కృత్యము

ఆంగ్లేయుల కాలంలో పట్టణ అభివృద్ధి

ఈ కృత్యం ద్వారా ప్రపంచ చారిత్రక పటములను దర్శింపవచ్చును.



సోపానము – 1 ఇవ్వబడిన URL లేదా QR సంకేతం ద్వారా అంతర్జాల పుటకు వెళ్లుము

సోపానము – 2 తెరపై ఎడమ వైపు గల బటన్ నొక్కుము

సోపానము – 3 క్రింది వైపు వెళ్లి చిత్ర పటములు దర్శించుము

Web URL: https://www.zum.de/whkmla/region/india/xpresbengal.html

*చిత్రాలు సూచనకు మాత్రమే

*అవసరమైన సందర్భంలో ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్టును ఉపయోగించి అంతర్జాల పేజీకి వెళ్ళుము.

01_U7_His_Tel Med.indd 89 13-04-2023 14:32:06

అధ్యాయము - 8

యుగయుగాలుగా భారతదేశంలో మహిళల స్థితి



అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు క్రింది విషయాలను గురించి సమస్త సమాచారాన్ని పొందగలరు.

- ప్రాచీన సమాజంలో మహిళల స్థానం
- మధ్యయుగ కాలములో మహిళల స్థానంలోని క్షీణత
- భారతీయ సమాజంలో ప్రబలంగా ఉండే ప్రధాన సామాజిక దురాచారములు
- సాంఘిక దురాచారాలను నిర్మూలించుటలో సంఘసంస్కర్తల పాత్ర
- విద్య ద్వారా మహిళల విమోచన
- సామాజిక చట్టాలు మరియు సాధికారత

QJXO4

పరిచయము

సాధారణంగా మానవ సమాజం భౌతికంగా మరియు అంతర్గతంగా పలు మార్పులు, చేర్పులు, సమీకరణాలు మరియు లోపాలతో నిరంతరం మార్పులకు గురి అవుతూ ఉంటుంది. భారతదేశ జనాభాలో సగభాగం మహిళలు కలరు. మహిళల స్థితిగతులపై అవగాహన కలిగి ఉండుట అత్యవసరం.

ప్రాంతీయ వైవిధ్యము వలన మహిళల స్థానము వేరుపడి యుండెను. తొలి వేద కాలములో స్త్రీలు గౌరవింపబడిరి. గంగా మైదానములో స్థిరపడుట ప్రారంభమైన తర్వాత స్త్రీల పరిస్థితి దిగజారింది. వారు అణచివేతకు మరియు పరాధీనతకు గురయ్యిరి. సమాజంలోనికి ప్రవేశించిన కొత్త సామాజిక కట్టుబాట్లు, ఆచారాలు మరియు వ్యవస్థలు మహిళల స్వేచ్ఛపై పలు పరిమితులను మరియు కట్టుబాట్లను విధించినవి.

ఆంగ్లేయుల పాలనా కాలంలో రాజా రామ్మోహన్ రాయ్, దయానంద సరస్వతి, కేశబ్ చంద్రసేన్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, పండిత రమాబాయి, డాక్టర్ ముత్తులక్ష్మి, జ్యోతిరావు పూలే, ఈ.వి.ఆర్. పెరియార్, డాక్టర్ ధర్మాంబాల్ మొదలగు సాంఘిక – మత సంస్కర్తలు మహిళల అభివృద్ధికై పోరాడిరి. రాజా రామ్మోహన్ రాయ్ కృషి వలన 1829లో సతీసహగమనం నిషేధించబడింది. వితంతువుల అభివృద్ధి కొరకు విద్యాసాగర్ పోరాడిన ఫలితంగా, 1856లో "వితంతు పునర్వివాహ చట్టం" రూపొందెను. దురాచారాలను తొలగించుటకు మహిళా విద్య ఒక ముఖ్య సాధనముగా ఉండునని సాంఘిక సంస్కర్తలు గుర్తించిరి. అందువలన వారు భారతదేశములోని వేర్వేరు ప్రాంతములలో బాలికా పాఠశాలను ప్రారంభించిరి. ఇవి మహిళల జీవితాలలో గుర్తింపదగిన మార్పులను తెచ్చినవి.

01_U8_His_Tel Med.indd 90 13-04-2023 14:33:07

భారత స్వాతంత్ర్య పోరాటంలో మహిళలు ముఖ్యపాత్రను పోషించిరి. స్వాతంత్ర్యం పొందునంతవరకు మహిళల స్థాయిలో తీవ్ర మార్పులేవీ సంభవించలేదు. స్వతంత్ర భారతదేశములో, కొన్ని చివరి దశాబ్దములు మహిళల సమగ్ర అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచినవి. మహిళలు ప్రస్తుతము అన్ని రంగములలోను తమ ఉనికిని చాటుచున్నారు.

మహిళల స్థానము

అ) ప్రాచీన కాలము

ప్రాచీన భారతదేశమునందు సింధు నాగరికత కాలంలో 'మాతృదేవత' ఆరాధనకు సాక్ష్యములు కలవు. అందువలన, ఆ కాలమందు మాతృదేవతారాధన స్పష్టంగా కనిపిస్తుంది. ఋగ్వేద కాలములో భార్య స్థానము గౌరవించబడినది. ముఖ్యంగా మహిళలు మత సంబంధిత వేడుకలలో గుర్తింపును పొందినట్లు నమ్మబడుచున్నది.

మలివేద కాలమునందు మతపరమైన వేడుకలకు పరిమితం చేయబడిన మహిళల స్థితిగతుల్లో క్రమంగా పరివర్తన ప్రారంభమయ్యెను. మహిళల సామాజిక, రాజకీయ స్వేచ్ఛకు పరిమితులు విధింపబడెను. మలివేద కాలంలో 'సతి' (సతీసహగమనం) ప్రాముఖ్యతను సంతరించుకొంది. మహిళలు స్వతంత్రంగా లేదా బలవంతంగా భర్త చితిలోనికి దూకి ప్రాణాలను అర్పించు సతి అనబడే ఆచారం దృఢముగా మారినది. పితృస్వామ్య వ్యవస్థ బలపడినది. మహిళలకు వేదముల అధ్యయనం నిరాకరించబడినది.

ఆ) మధ్యయుగము

మధ్యయుగకాల సమాజంలో మహిళల స్థానం మరింత దిగజారినది. ఆ కాలపు స్త్రీలు సతీసహగమనము, బాల్య వివాహాలు, బాలికా భ్రూణ హత్య, పరదా వ్యవస్థ మరియు బానిసత్వం వంటి అనేక సాంఘిక దురాచారములతో బాధింపబడిరి. సామాన్యులలో ఏకపత్నీ విధానం ఆచరణలో ఉండెడిది. కానీ, ధనవంతులలో బహుభార్యత్వం ఆచరణలో ఉండినది. రాజ కుటుంబీకులలో మరియు సామాజిక ఉన్నత వర్గాలలో సతీసహగమన పద్ధతి ఆచరణలో ఉండినది. ఈ కాలమందు వితంతు పునర్వివాహం చాలా అరుదు. భారతదేశపు కొన్ని ప్రాంతాలలో దేవదాసీ విధానం ఆచరణలో ఉండినది. రాజస్థాన్ రాజపుత్రులలో 'జౌహర్' ఆచారం ఆచరణలో ఉండెడిది. ముస్లిం దండయాత్రల ఫలితంగా 'పరదా' ఆచారం ప్రజాదరణ పొందినది. మధ్యయుగ కాలంలో వితంతువుల పరిస్థితి మరింత దిగజారింది. కానీ, మొఘలు పరిపాలకుడైన అక్బర్ 'సతి'ని రద్దుపరచుటకు ప్రయత్నించెననే వాస్తవాన్ని మనం విస్మరించలేము. వాస్తవానికి మహిళా విద్యపై అతి తక్కువ శ్రద్ధ చూపబడినది.

> యుద్ధంలో ఓడిపోయిన రాజపుత్ర వీరుల భార్యలు మరియు కుమార్తెలు శత్రువుల చేతిలో పట్టుబడి, చిత్రహింసలకు గురికాకుండా ఉండడానికై, స్వచ్ఛందముగా అగ్నిలో దూకేవారు. ఈ ఆచారమును 'జౌహర్' అని వ్యవహరిస్తారు.

ఇటువంటి పరిస్థితులు సాధారణంగా ఉన్నప్పటికీ, దీనికి భిన్నంగా రజియా సుల్తానా, రాణి దుర్గావతి, చాంద్ బీబీ, నూర్జహాన్, జహాన్ నారా, జీజాబాయి మరియు మీరాబాయి మొదలగు నారీమణులు మినహాయింపుగా వ్యవహరించిరి.

మధ్యయుగ కాలంలోని విద్యావ్యవస్థ దశలో ప్రత్యేకించిన పాఠశాలలు లేనప్పటికీ, మహిళల విద్య పూర్తిగా విస్మరించబలేదు. మహిళా విద్య అనియత పద్ధతిలో ఉండినది. బాలికలు బాల్యంలో తమ తల్లిదండ్రుల నుండి పాఠాలు నేర్చుకొనిరి. సంపన్నులు తమ కుమార్తెలకు గృహమునందే బోధించుటకుగాను ప్రత్యేకముగా గురువులను ఏర్పాటు చేసిరి. రాజపుత్ర ముఖ్య అధికారుల కుమార్తెలు మరియు జమీందార్ల కుమార్తెలు సాహిత్యమును మరియు తత్వశాస్త్రమును అభ్యసించిరి.

ఇ) బ్రిటీషు పాలనా కాలము

భారతదేశములోని మహిళలు పలు శతాబ్దాలుగా పురుషాధిక్యతకు, సామాజిక అణచివేతకు గురయ్యిరి. 19వ శతాబ్దములోని జాతీయ మేలుకొలుపు ప్రభావం సామాజికంగా

01_U8_His_Tel Med.indd 91 13-04-2023 14:33:07

సంస్కరణల రంగంలో ప్రస్ఫుటంగా కనిపించింది. పలు మేధావులు కఠినమైన సాంఘిక దురాచారాలకు మరియు పాతకాలపు సంప్రదాయములకు వ్యతిరేకంగా ఉద్యమించిరి. అనేకమంది వ్యక్తులు, సంస్కరణ సంస్థలు మరియు మత సంస్థలు మహిళా విద్యాభివృద్ధికి, వితంతు పునర్వివాహమును ప్రోత్సహించుటకు, వితంతువుల జీవన స్థితిని మెరుగుపరచుటకు, బాల్య వివాహమును నివారించుటకు, పరదా పద్ధతి నుండి మహిళలను వెలికి తెచ్చుటకు, ఏకభార్యత్వమును దృఢపరుచుటకు మరియు మధ్యతరగతి మహిళలు ఉపాధిని, ప్రభుత్వ ఉద్యోగములను పొందుటకు తీవ్రంగా కృషి చేసినవి.

19వ శతాబ్దపు ప్రారంభ కాలంలో పురుషుల అక్షరాస్యతతో పోల్చినపుడు, స్త్రీల అక్షరాస్యత అతి తక్కువగా ఉండినది. 1819వ సంవత్సరములో క్రైస్తవ మిషనరీలు కలకత్తాయందు మొదటి బాలికా శిశు సమాజమును స్థాపించిరి. కలకత్తా విద్యామండలి అధ్యక్షుడైన జె.యి.డి. బెత్యూన్‌చే 1849లో బెత్యూన్ పాఠశాల ప్రారంభించబడినది.

1854లో సమర్పించబడిన చార్లెస్ ఉడ్స్ విద్యా నివేదిక మహిళా విద్య యొక్క ఆవశ్యకతను గట్టిగా వినిపించింది. 1882వ సంవత్సరం భారతీయ విద్యా కమిషన్ (హంటర్ నివేదిక) బాలికలకు ప్రత్యేక పాఠశాలను నెలకొల్పుటకు మరియు ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు స్థాపించుటకు ప్రతిపాదించినది. అంతేగాక బాలికలకు స్కాలర్‌షిప్ (ఉపకార వేతనం) మరియు బహుమతులను ఇచ్చుటకు ప్రతిపాదించినది. 1880వ సంవత్సరం భారతీయ మహిళలు విశ్వవిద్యాలయములలో ప్రవేశించుట ప్రారంభించిరి. వారు ఉపాధ్యాయునిలుగా మరియు డాక్టర్లగాను శిక్షణను పొందిరి. అంతేగాక వీరు పలు పుస్తకములను మరియు పత్రికలను రచించుటకు ప్రారంభించిరి. 1914లో మహిళల వైద్య సేవా విభాగం మంత్రసానులకు శిక్షణ ఇచ్చుటలో ఎనలేని కృషి చేసెను. ప్రొఫెసర్ డి.కె.కార్వే అనునతడు 1890వ సంవత్సరం పూనాలో పలు బాలికా పాఠశాలలను ప్రారంభించెను. ప్రొఫెసర్ పండిత రమాబాయి మొదలగువారు విద్య ద్వారా మహిళల స్థితిగతులను మెరుగుపరచుటకుగాను హృదయపూర్వకంగా చేసిన కృషి విశేషమైనది. ప్రొఫెసర్ డి.కె.కార్వే 1916లో భారతీయ మహిళా విశ్వవిద్యాలయమును స్థాపించెను. ఇది మహిళలకు విద్యను అందించే అత్యుత్తమ అసాధారణ సంస్థగా ఉండెను. 1916లోనే లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజ్ ఢిల్లీలో ప్రారంభింపబడెను.

ప్రధాన సాంఘిక దురాచారములు

అ) బాలికా శిశు హత్య

19వ శతాబ్దపు భారతీయ సమాజంలో ఉండిన అమానుష సాంఘిక దురాచారం బాలికా శిశు హత్య. ఈ ఆచారం రాజ్‌పుతన, పంజాబ్ మరియు వాయువ్య మాగాణములలో తీవ్రంగా ఉండినది. ఇది ముఖ్యముగా కుటుంబ ఆర్థిక భారమును తగ్గించుటకుగాను జరుగుచుండెడిది.

కుటుంబ గౌరవం, వరకట్న ఆచారము బాలికకు సరియైన జీవిత భాగస్వామిని అందించలేము అనెడి భయం మొదలగునవి ఈ ఆచారానికి ప్రధాన కారణాలు. అందువలన, జన్మించిన వెంటనే బాలికా శిశువులు హత్య చేయబడిరి.

ఈ దురాచారాన్ని రూపుమాపుటకు కంపెనీ ప్రభుత్వము భారతదేశములో అనేక చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా 1795వ సంవత్సర బెంగాలు రెగ్యులేటరీ చట్టము XXI, 1802వ సంవత్సర రెగ్యులేటింగ్ చట్టము మరియు 1870వ సంవత్సర బాలికా శిశుహత్య చట్టము మొదలగు చట్టాలు రూపొందించబడినవి.

అ) బాలికా భ్రూణహత్య

బాలికా భ్రూణహత్య కూడా మరొక అమానుష ఆచారమగును. ఇది కులం, మతం, వర్గం మరియు ప్రాంతీయ పరిమితి లేకుండా సమాజంలో వ్రేళ్ళూనుకొనియుండెను. బాలికా శిశు హత్యయైనను, బాలికా భ్రూణహత్యయైనను రెండింటి ప్రధాన ఉద్దేశం ఒక్కటే. బాలికా భ్రూణహత్యను మరియు

01_U8_His_Tel Med.indd 92 13-04-2023 14:33:07

లింగ నిర్ధారణ పరీక్షలను నిరోధించుటకుగాను కేంద్ర ప్రభుత్వము అనేక చట్టాలను రూపొందించినది.

ఇ) బాల్య వివాహం

భారతదేశంలో మహిళా సమాజంపై బలవంతంగా రుద్దబడిన మరొక సాంఘిక దురాచారం 'బాల్య వివాహం'.

> అక్బర్ బాల్య వివాహములను నిషేధించెను. వివాహమునకు ముందు వధూవరుల అనుమతిని పొందడం తల్లిదండ్రుల తప్పనిసరి విధిగా మార్చెను. అతడు బాలికలకు 14 సంవత్సరములు మరియు బాలురకు 16 సంవత్సరములను వివాహ వయస్సుగా నిర్ణయించెను.

1846వ సంవత్సరంలో బాలికల కనీస వివాహ వయస్సు 10 సంవత్సరములుగా ఉండినది. 1872వ సంవత్సరములో ప్రాంతీయ వివాహ చట్టము అమలు చేయబడి, కనీస వివాహ వయస్సు బాలికలకు 14 సంవత్సరాలుగా, బాలురకు 18 సంవత్సరాలుగా నిర్ణయించినది.

1930వ సంవత్సరంలో కేంద్ర శాసనసభ, రాయ్ సాహెబ్ హరబిలాస్ శారదా బాల్య వివాహ చట్టం అమలు చేసినది. ఈ చట్టము కనీస వివాహ వయస్సుగా బాలికలకు 14 సంవత్సరములు, బాలురకు 18 సంవత్సరములుగా నిర్ణయించినది. తర్వాతి కాలంలో, హిందూ వివాహ చట్టం 1995 (1955 కు సవరణ) ప్రకారం, బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలుగా సవరించబడినది.

ఈ) సతీసహగమనము (సతి)

భారతీయ సమాజంలో, ముఖ్యంగా రాజపుత్ర సముదాయములో విస్తరించిన సాంఘిక దురాచారము 'సతి'. ఆ కాలపు భూస్వామ్య సమాజము ఈ ఆచారమును ప్రోత్సహించినది. సతి అనగా భర్త చితిలో భార్య స్వచ్ఛందంగా దూకి ఆత్మహత్య చేసుకోవడం. ప్రారంభంలో ఇది స్వచ్ఛందంగా జరిగినప్పటికీ, తదుపరి కాలంలో చనిపోయిన వ్యక్తి యొక్క భార్యను భర్త చితిలో దిగుటకు బంధువులు బలవంతపెట్టిరి. క్రీ.శ (సా.శ) 1420 లో విజయనగరమును సందర్శించిన ఇటలీ యాత్రికుడైన నికోలా కాంటి, తన రచనలలో క్రింది విధంగా పేర్కొనెను. 'ఈ ప్రాంతపు పురుషులు తమ ఇష్టానుసారం ఎన్నోమంది స్త్రీలను వివాహమాడిరి. కానీ, అతని మరణానంతరం, అతని భార్యలందరూ చనిపోయిన భర్తలతో పాటు చితిలో కాల్చబడిరి'.

19వ శతాబ్దపు ప్రారంభ కాలములో బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో మరియు దక్షిణ భారతదేశములో సతీసహగమన ఆచారం అమలులో ఉండేది. 1811వ సంవత్సరములో రాజా రామ్మోహన్ రాయ్ సహోదరుడైన జగన్ మోహన్ రాయ్ మరణించినపుడు, అతని భార్య అతనితోపాటు కాల్చి వేయబడెను. ఈ భయానక సంఘటన చూసిన రాజా రామ్మోహన్ రాయ్ తీవ్రంగా కలత చెంది, తాను ఈ అమానుష ఆచారాన్ని చట్టబద్ధముగా తొలగించెదనని శపథము చేసెను. అతను పత్రికా రచనల ద్వారా 'సతి'ని రూపుమాపుటకు నిరంతర పోరాటములను చేసెను.

1818–1920 సంవత్సర కాలంలో రాజా రామ్మోహన్ రాయ్ రచించిన పరిశోధనా గ్రంథం ప్రచురింపబడింది. 'సతి' అనబడు ఆచారము భారతీయ శాస్త్రాల్లో సూచింపబడలేదు అనుటయే దీనిలో ప్రధాన అంశం. 'సతి' అనునది భారతీయ మతంలో ఒక అంతర్భాగం అని భావిస్తున్న హిందూ మత విశ్వాసాన్ని రూపుమాపటానికి సిరంపూర్ మిషనరీలు రాజారాం రచనలను ఒక ఆయుధంగా వినియోగించాయి. సనాతన ఛాందసవాద హిందూ ఆచారాలకు వ్యతిరేకంగా రాధాకృష్ణ దేబ్ మరియు భవాని చరణ్ బెనర్జీలు పోరాడిరి.

"సతీసహగమన" సమస్యలను గురించి విలియం బెంటింక్ ప్రభువు ఆరా తీసెను. ఇతడు క్రిమినల్ న్యాయ స్థానపు న్యాయమూర్తులు 'సతి' ఆచారం రద్దునకు చేసిన సిఫారసును పరిగణనలోకి తీసుకొనెను. ఇతడు 1829, డిసెంబర్ 4న రెగ్యులేషన్ చట్టం XVII ను ప్రవేశపెట్టెను. దీని ప్రకారం,

01_U8_His_Tel Med.indd 93 13-04-2023 14:33:07

"వితంతువుల సతీసహగమనం లేదా అగ్నిలో కాల్చి వేయడం లేదా ప్రాణాలతో పాతి పెట్టుట వంటి చర్యలు చట్టవిరుద్ధ మరియు శిక్షార్హమైన నేరము"గా ప్రకటించబడెను. త్వరలోనే ఈ చట్ట కార్యకలాపాలు బొంబాయి మరియు మదరాసు మాగాణ ప్రాంతాల్లో అమలు చేయబడెను.

ఈ) దేవదాసి వ్యవస్థ

దేవదాసి (సంస్కృతము) లేక దేవర్ అడియాళ్ (తమిళం) అను పదమునకు "దేవుని సేవకురాలు" (అనగా దేవుని సేవకుగాను ఆలయమునకు అంకితంచేయబడిన నాట్యగత్తె) అని అర్థము. దేవదాసీ విధానం ఒక సాంఘిక దురాచారము. ఆ కాలములో ఒక కుమార్తెను ఆలయమునకు అంకితమిచ్చు ఆచారం ఉండెడిది. దేవాలయ పనులతోబాటు వారు భరత నాట్యమును మరియు ఇతర శాస్త్రీయ కళలను నేర్చుకొనిరి.

1947, అక్టోబర్ 9న మదరాసు మాగాణమునందు దేవదాసి వ్యవస్థ రద్దున చట్టము అమలులోకి వచ్చినది. దీని ప్రకారము దేవదాసీలు వివాహము చేసుకోవడం చట్టబద్ధత చేయబడెను. బాలికలను దేవాలయాలకు అర్పించుట నేరముగా పరిగణింపబడెను.

కాలక్రమేణా వీరు నీచముగా చూడబడిరి మరియు హింసలకు గురయ్యిరి. దేవదాసీలు తమ గౌరవమును, సామాజిక అంతస్తును, స్వీయ గౌరవమును మరియు మర్యాదను కోల్పోయిరి.

భారతదేశపు తొలి వైద్యురాలైన డాక్టర్ ముత్తులక్ష్మీ అమ్మయార్ తమిళనాడునందు దేవదాసీ వ్యవస్థను రూపుమాపుటకు తననుతాను అర్పించుకొనిరి. దేవదాసీ వ్యవస్థను తొలగించుటకు ఆమె చేసిన సేవను ప్రశంసించడి విధంగా ఆమె 1929వ సంవత్సరంలో తమిళనాడు శాసనసభ సభ్యురాలుగా ఎన్నుకొనబడినారు. ఈ.వి.రామస్వామి (పెరియార్) దేవదాసి రద్దు చట్టమును రూపొందించుటలో కీలక పాత్రను పోషించెను. 1930వ సంవత్సరంలో డాక్టర్ ముత్తులక్ష్మీ అమ్మయార్ మదరాసు శాసనసభలో దేవదాసి చట్టమును ప్రతిపాదించెను.

దేవదాసి ఆచారాన్ని రూపుమాపుటకు పోరాడిన మరొక మహిళ 'మూవలూర్ రామామృతం'. రాజాజీ, పెరియార్ మరియు తిరు.వి.క. వంటి నాయకుల నైతిక మద్దతుతో ఈమె ఈ అమానుష ఆచారానికి వ్యతిరేకంగా తన గళమును వినిపించెను. తత్ఫలితంగా ప్రభుత్వం దేవదాసి రద్దు చట్టమును అమలు చేసినది.

సాంఘిక సంస్కర్తల పాత్ర

19వ శతాబ్దపు ద్వితీయార్ధం నుండి అనేకమంది సంఘసంస్కర్తలు మరియు సాంఘిక సంస్కరణ ఉద్యమాలు మహిళలకు విద్యను అందించుట, వారి వివాహ వయస్సును పెంచుట, వితంతు పరిరక్షణ, కుల వ్యవస్థ నిర్మూలన మరియు అణగారిన వర్గ ప్రజల సామాజిక స్థాయిని పెంచడం వంటి మహిళాభ్యుదయ ఉద్యమాలను చేపట్టాయి. ఈ ఉద్యమాలను నడిపించిన సంఘసంస్కర్తలు ఆధునిక భారతదేశ నిర్మాణానికి గట్టి పునాదులు ఏర్పరిచిరి.

అ) రాజా రామ్మోహన్ రాయ్

భారతదేశపు సాంఘిక దురాచారాలను నిర్మూలించుట ద్వారా సమాజాన్ని సంస్కరింపదలచిన కొంతమంది భారతీయ మేధావులు బ్రిటీషు ప్రభుత్వమునకు తమ మద్దతు తెలియజేసిరి. దీనిలో ప్రధానంగా మానవతా దృక్పథంతో 'సతి' ఆచారాన్ని చట్టప్రకారం రద్దు చేయడమే తొలి ఐచ్చికము. భారతీయ సాంఘిక సంస్కరణోద్యమమునకు మార్గదర్శకుడైన రాజా రామ్మోహన్ రాయ్, తన సొంత వదిన విషయంలో ఈ అమానుష ఆచారమును చూసిన పిదప కులరహిత ఉద్యమవాదిగా రూపొంది, ఈ సాంఘిక దురాచారమునకు వ్యతిరేకంగా అవగాహన శిబిరాలు ప్రారంభించెను. రాజా రామ్మోహన్ రాయ్ యొక్క పోరాటములచే ప్రభావితమైన బ్రిటిష్ ప్రభుత్వము

01_U8_His_Tel Med.indd 94 13-04-2023 14:33:07

1829వ సంవత్సరం సతీసహగమనమును "శిక్షింపదగిన హత్యానేరము" గా ప్రకటించినది. దీనికొరకు విలియం బెంటిక్ ప్రభువునకు సహాయం అందించుటలో రాజా రామ్మోహన్ రాయ్ పాత్ర గుర్తించదగినది. ఇతను బాల్య వివాహమునకు మరియు శిశు హత్యలకు కూడా వ్యతిరేకంగా పోరాటం చేసెను. ఇతను వితంతు పునర్వివాహములకు, మహిళా విద్యకు మరియు మహిళలకు ఆస్తి హక్కు పొందుటకుగాను మద్దతునిచ్చెను. తత్ఫలితంగా సాంఘిక దురాచారమైన 'సతి' భారతదేశమందు పూర్తిగా తుడిచివేయబడింది.

ఆ) ఈశ్వర చంద్ర విద్యాసాగర్

ఈశ్వరచంద్ర విద్యాసాగర్ బెంగాలులో మహిళా విద్య, వితంతు పునర్వివాహం మరియు బహుభార్యత్వం మొదలగు సాంఘిక దురాచారాలను నిర్మూలించుటకు పలు పోరాటములు చేపట్టెను. ఈ మేరకు ఆయన 1856వ సంవత్సరం భారత శాసనమండలికి హిందూ వితంతు పునర్వివాహ చట్టమును ఆమోదించవలెనని వినతిపత్రమును సమర్పించెను. అతని కుమారుడైన నారాయణచంద్ర స్వచ్ఛందంగా ఒక వితంతువును వివాహం చేసుకోవడం ద్వారా, ఇతరులకు ఆదర్శంగా నిలిచెను. మహిళా విద్యను ప్రోత్సహించుటకుగాను, విద్యాసాగర్ బెంగాలులోని నాడియా, మిడ్నాపూర్, హుగ్లీ మరియు బర్ద్వాన్ జిల్లాల్లో అనేక బాలికా పాఠశాలలను స్థాపించెను.

ఇ) కందుకూరి వీరేశలింగం పంతులు



కందుకూరి వీరేశలింగం

దక్షిణ భారతదేశములో మహిళా విముక్తి కొరకు పాటుపడిన ప్రారంభకాల వీరుడు కందుకూరి వీరేశలింగం పంతులు. అతడు వివేకవర్ధని అనే పత్రికను ప్రచురించెను. ఇతడు 1874లో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించెను. వితంతు పునర్వివాహము మరియు మహిళా విద్యను తన సామాజిక సంస్కరణ ఉద్యమంలో ముఖ్య కార్యక్రమాలుగా చేర్చెను.

ఈ) ఎం.జి.రనడే మరియు బి.యం.మలబరి

బొంబాయి మాగాణములో మహిళా అభివృద్ధి ఉద్యమాలకు ఎం.జి.రనడే మరియు బి.ఎం.మలబరి నాయకత్వం వహించిరి. రనడే వితంతు పునర్వివాహ సంఘంలో చేరి, వితంతు పునర్వివాహమును మరియు మహిళా విద్యను ప్రోత్సహించెను. అంతేగాక, బాల్య వివాహములను వ్యతిరేకించెను. 1887వ సంవత్సరములో ఇతను జాతీయ సాంఘిక సమావేశమును ప్రారంభించెను. ఇది తదనంతరకాలంలో సంఘసంస్కరణోద్యములకు స్థావర సంస్థగా రూపొందింది. బి.ఎం.మలబరి అను పత్రికా విలేఖరి 1884వ సంవత్సరం బాల్య వివాహాల రద్దుకుగాను ఒక ఉద్యమమును ప్రారంభించెను. ఈ అంశముపై ఇతడు కరపత్రములను ప్రచురించి, దీనిపై చర్యలు గైకొనవలసినదిగా ప్రభుత్వమునకు విన్నవించెను.

ఉ) గోపాల కృష్ణ గోఖలే



గోపాలకృష్ణ గోఖలే

గోపాల కృష్ణ గోఖలే 1905వ సంవత్సరంలో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ'ని స్థాపించారు. ఈ సంస్థ ప్రాథమిక విద్య, మహిళా విద్య మరియు అణగారిన వర్గముల అభివృద్ధి మొదలగు సాంఘిక సంస్కరణ ఉద్యమాలను చేపట్టినది. ఇవి మహిళా విద్యా వ్యాప్తి, పరదా నిషేధం వంటి ఇతర సంఘ సంస్కరణలకు దారితీసినది. మహిళలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనునట్లు చేసినది..

ఊ) ఈ.వి.ఆర్.(పెరియార్)

తమిళనాడుకు చెందిన గొప్ప సాంఘిక సంస్కర్తలలో ఈ.వి.ఆర్.(పెరియార్) ఒకరు. ఇతను మహిళా విద్యను, వితంతు పునర్వివాహమును మరియు కులాంతర వివాహాలను ప్రోత్సహించారు. బాల్య వివాహములను వ్యతిరేకించారు.

ఎ) మహిళా సంఘ సంస్కర్తలు

బ్రహ్మ సమాజము (1828), ప్రార్థనా సమాజము (1867) మరియు ఆర్యసమాజము (1875) వంటి సంస్కరణ ఉద్యమ సంస్థలను పురుషులే స్థాపించారు.

01_U8_His_Tel Med.indd 95 13-04-2023 14:33:07

వీరు మహిళా అభివృద్ధికి మరియు స్వేచ్ఛకు కొంత పరిమితులను నిర్ణయించిరి. మహిళా సంస్కరణవాదులైన పండిత రమాబాయి, రుక్మబాయి మరియు తారాబాయి షిండే వంటివారు మహిళా స్థితిని మరింత ఉన్నత స్థాయికి తెచ్చుటకు ప్రయత్నించిరి. 1889వ సంవత్సరములో పండిత రమాబాయి, బొంబాయినందు హిందూ వితంతువులకుగాను, శారదా సదన్ (విద్యా నిలయము)ను ప్రారంభించెను. ఇది తర్వాతి కాలంలో పూనాకు మార్చబడింది. భారతదేశంలో మొట్టమొదట వితంతువులకు విద్యను అందించిన ఘనత ఈమెకే చెందుతుంది. దివ్యజ్ఞాన సమాజము చెన్నై నందు స్థాపించబడినది. ఐరోపా నుండి వచ్చిన డాక్టర్ అనిబిసెంట్ ఈ సమాజములో చేరెను. ఈ సమాజము కూడా సాధారణ సాంఘిక సంస్కరణ కార్యక్రమములను అభివృద్ధి చేసినది.


మూవలూరు రామామృతం

డా॥ ఎస్.ధర్మాంబాల్ అనబడు మరో సంస్కరణవాది పెరియార్ ఆలోచనలచే ఎక్కువగా ప్రభావితురాలయ్యెను. వితంతు పునర్వివాహము మరియు మహిళా విద్యను ఆచరింపచేయుటలో ఈమె అత్యంత ఆసక్తిని కనబరచెను. మూవలూరు రామామృతం అమ్మయార్, డాక్టర్ ముత్తులక్ష్మి అమ్మాయార్‌తో కలసి దేవదాసీ వ్యవస్థను నిర్మూలించుటకు పోరాడినది. ఈమె జ్ఞాపకార్థముగా తమిళనాడు ప్రభుత్వము "మూవలూర్ రామామృతం అమ్మాళ్ వివాహ సహాయ పథకము" ను ప్రారంభించింది. ఈ సాంఘిక సంక్షేమ పథకము ద్వారా పేద మహిళల వివాహానికి ధన సహాయము అందించబడుచున్నది. ఈ విధముగా మహిళా సంస్కరణవాదులు కూడా తమ హక్కులను పొందుటకు తమవంతు కృషిని, సేవలను సమాజానికి అందించిరి.

ఉద్యమములను నడిపించు మహిళలు తమ ఆసక్తులను పరిరక్షించుటకుగానూ తమకంటూ ఒక ప్రత్యేక సంస్థ ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిరి. తత్ఫలితముగా మూడు ప్రముఖ జాతీయ మహిళా సంస్థలైన ఉమెన్స్ ఇండియా అసోసియేషన్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఇన్ ఇండియా మరియు ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ మొదలగునవి స్థాపించబడినవి.

స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళలు


వేలునాచ్చియార్

ప్రారంభకాలపు వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో మహిళలు కీలక పాత్రను పోషించిరి. శివగంగైకు చెందిన వేలునాచ్చియార్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి, శివగంగైను తిరిగి చేజిక్కించుకొనెను. బేగం హజరత్ మహల్, ఝాన్సీకు చెందిన రాణీ లక్ష్మీబాయి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటుకు నాయకత్వం వహించిరి.

స్వాతంత్ర ఉద్యమమునందు వేలాది మంది మహిళలు తమ ఇళ్ళను వదిలి వచ్చి పాల్గొనిరి. విదేశీ వస్తువులను బహిష్కరించిరి. ఊరేగింపులో పాల్గొనిరి, చట్టాలను ధిక్కరించిరి. పోలీసు లాఠీ దెబ్బలకు గురైయ్యిరి మరియు జైలు శిక్షలను అనుభవించిరి. స్వాతంత్ర్య పోరాటంలో మహిళల భాగస్వామ్యం ప్రజా సమూహములో ఒక నూతన కోణమును ఆవిష్కరించినది.

సంస్కరణోద్యమముల ఫలితాలు

- మహిళా విముక్తి రంగంలో గణనీయమైన పురోగతి సాధించినది.
- ఈ ఉద్యమములు ప్రజలలో జాతీయ మేల్కొల్పును సృష్టించినవి.
- ఈ ఉద్యమాలు త్యాగం, సేవ మరియు హేతువాద భావనలను ఏర్పరిచినవి.
- సతీసహగమనం మరియు శిశు హత్య మొదలగు దురాచారాలు చట్టవ్యతిరేకం చేయబడినవి.

01_U8_His_Tel Med.indd 96 13-04-2023 14:33:07

- ఈ ఉద్యమములు వితంతు పునర్వివాహమును అనుమతించినవి.

స్వతంత్ర భారతదేశంలో మహిళలు

స్వతంత్ర భారతదేశములో మహిళలు విద్య, రాజకీయం, వైద్యరంగం, సంస్కృతి, సేవారంగం, విజ్ఞానం మరియు సాంకేతికం వంటి అన్ని రంగములలో రాణిస్తున్నారు.

భారత రాజ్యాంగము (ఆర్టికల్ 14) సమాన పనులకు సమాన అవకాశాలను మరియు సమాన వేతనమునకు హామీ కలిపించుచున్నది.

మహిళా సాధికారతకైన జాతీయ విధానమును జాతీయ విద్యా విధానం (1986) రూపకల్పన చేసింది. తద్వారా సరికొత్త కార్యక్రమమైన మహిళా సమాఖ్యను ప్రారంభించినది. ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశం మహిళా సాధికారత. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం వారి సాంఘిక మరియు రాజకీయ స్థాయిలో అభివృద్ధికి దోహదపడెను.

జాతీయ మహిళా సంఘం 1992, జనవరి నెలలో స్థాపించబడినది, మహిళలకు సంబంధించిన చట్టాలను సమీక్షించడం మరియు మహిళా హక్కుల తిరస్కరణ, మహిళలపై దౌర్జన్యం మొదలగు వ్యక్తిగత ఫిర్యాదులలో జోక్యం చేసుకోవడం మహిళా సంఘం యొక్క ప్రధాన విధులు.

ఈ క్రింది చట్టములు వివాహం, దత్తత మరియు ఆస్తి మొదలగు విషయములలో మహిళల స్థాయిని మెరుగుపరచినవి.

చట్టము	సారాంశము
బెంగాల్ రెగ్యులేషన్ చట్టం XXI, 1804	మహిళా శిశు హత్య చట్ట విరోధము అని ప్రకటించబడినది.
రెగ్యులేషన్ చట్టం XVII, 1829	సతీసహగమన ఆచారము చట్ట వ్యతిరేకమని ప్రకటించబడినది.
హిందూ వితంతు పునర్వివాహ చట్టం,1856	వితంతు పునర్వివాహమును అనుమతించినది.
ప్రాంతీయ వివాహ చట్టం, 1872	బాల్య వివాహం నిషేధించబడినది.
శారదా చట్టం, 1930	బాలబాలికల వివాహ వయస్సు పెంచబడినది.
దేవదాసి నిర్మూలన చట్టము, 1947	దేవదాసి వ్యవస్థ రద్దు చేయబడినది.

సారాంశము

- మహిళల స్థితి అన్ని కాలములందు ఏకరీతిగా ఉండక, ప్రాంతీయ వైవిధ్యములకు తగినట్లు, విభిన్నంగా ఉండెను.
- భారతీయ సమాజములో అనేక సాంఘిక దురాచారములు ఉండినవి.
- అనేక సాంఘిక సంస్కర్తలు మరియు సామాజిక ఉద్యమాలు మహిళలకు విద్యను అందించడం ద్వారా మహిళాభివృద్ధికై కృషి చేసిరి.
- ప్రస్తుత భారతీయ మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారు.

పదకోశము		
జమీందారు	భూస్వామి	Zamindar
విముక్తి	సాంఘిక మరియు రాజకీయ బంధనాల నుండి విడుదల చెందుట	Moncipation
జ్ఞానోదయము	జ్ఞానమును పొందిన స్థితి	Enlightment
బహుభార్యత్వం	పురుషుడు ఒకరి కంటే ఎక్కుమవంది స్త్రీలను వివాహమాడే ఆచారము	Polygamy
సంస్కర్త	నిర్దిష్ట రంగమునందు అభివృద్ధి కొరకు ఉద్యమించువారు	Reformer

01_U8_His_Tel Med.indd 97 13-04-2023 14:33:07

మూల్యాంకనము

ZMAOF

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. _____ సమాజం, బాహ్యంగానూ, అంతర్గతంగాను పలు చేర్పులు, సమీకరణలు మరియు లోపాలతో నిరంతరం మారుతూ ఉండును.
   అ) మానవ ఆ) జంతువుల
   ఇ) అటవీ ఈ) ప్రకృతి
2. భారతదేశపు తొలి మహిళా వైద్యురాలు
   అ) ధర్మాంబాళ్
   ఆ) ముత్తులక్ష్మీ అమ్మయార్
   ఇ) మూవలూరు రామామృతం
   ఈ) పండిత రమాబాయి
3. సతీసహగమన ఆచారము _____ వ సంవత్సరము రద్దుచేయబడినది.
   అ) 1827 ఆ) 1828 ఇ) 1829 ఈ) 1830
4. B.M. మలబరి ఒక
   అ) ఉపాధ్యాయుడు ఆ) వైద్యుడు
   ఇ) న్యాయవాది ఈ) విలేఖరి
5. క్రిందివానిలో సంఘసంస్కరణోద్యమములు ఏవి?
   అ) బ్రహ్మసమాజము
   ఆ) ప్రార్థనా సమాజము
   ఇ) ఆర్య సమాజం
   ఈ) పైవన్నియూ
6. బెత్యూన్ పాఠశాల J.E.D. బెత్యూన్‌చే _____ సంవత్సరమున ప్రారంభింపబడినది.
   అ) 1848 ఆ) 1849 ఇ) 1850 ఈ) 1851
7. 1882లో బాలికలకు ప్రాథమిక పాఠశాలను ప్రారంభించుటకు ప్రతిపాదించిన కమీషన్ ఏది?
   అ) ఉడ్స్ కమీషన్ ఆ) వెల్బి కమీషన్
   ఇ) హంటర్ కమీషన్ ఈ) మడిమ్యాన్ కమీషన్
8. శారదా బాల్య వివాహ చట్టము, బాలికల కనీస వివాహ వయస్సును _____ సం॥గా నిర్ణయించింది.
   అ) 11 ఆ) 12 ఇ) 13 ఈ)14

II. ఖాళీలను పూరింపుము

1. 1819వ సంవత్సరములో క్రైస్తవ మిషనరీలచే ప్రారంభింపబడిన సంఘము _____
2. శివగంగైకు చెందిన _____ బ్రిటీషువారిని ఎదిరించి వీరోచితముగా పోరాడెను.
3. సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సంఘము _____ చే ప్రారంభింపబడెను.
4. తమిళనాడుకు చెందిన గొప్ప సంఘసంస్కర్తలలో _____ ఒకరు.
5. కందుకూరి వీరేశలింగం _____ అనబడు పత్రికను ప్రచురించెను.

III. జతపరుచుము.

1. దివ్యజ్ఞాన సమాజము	-	ఇటలీ యాత్రికుడు
2. శారదా సదన్	-	సాంఘిక దురాచారము
3. ఉడ్స్ కమీషన్	-	అనిబిసెంట్
4. నికలోకాంటి	-	పండిత రమాబాయి
5. వరకట్నము	-	1854

IV. సరియా? తప్పా? పేర్కొనుము.

1. ఋగ్వేద కాలమందు మహిళలు గౌరవించబడిరి.
2. దేవదాసి విధానము ఒక సాంఘిక దురాచారము
3. భారతీయ సంఘ సంస్కరణోద్యమములకు రాజా రామ్‌మోహన్ రాయ్ మార్గదర్శకుడు.
4. 23 శాతము రిజర్వేషన్ల వలన, మహిళలు సాంఘిక మరియు రాజకీయ స్థాయిలో అభివృద్ధిని సాధించిరి.
5. 1930వ సంవత్సర శారదా వివాహ చట్టము బాల బాలికల వివాహ వయస్సును పెంచినది.

01_U8_His_Tel Med.indd 98 13-04-2023 14:33:08

V. సరియైన కథనమును ఎన్నుకొనుము.

1. సరియైన జతను ఎన్నుకొనుము.

   అ) మహిళా విశ్వవిద్యాలయము - ప్రొఫెసర్ డి.కె.కార్వే

   ఆ) జస్టిస్ రనడే - ఆర్యసమాజము

   ఇ) వితంతు పునర్వివాహ చట్టము - 1855

   ఈ) రాణి లక్ష్మీబాయి - ఢిల్లీ

2. సంబంధము లేనిదానిని కనుగొనుము.

   అ) బాల్యవివాహము ఆ) సతీసహగమనము

   ఇ) దేవదాసీ విధానము

   ఈ) వితంతు పునర్వివాహము

3. క్రింది కథనములను పరిగణించుము.

   i) బేగమ్ హజరత్ మహల్, రాణీ లక్ష్మీబాయి బ్రిటీషు వారికి వ్యతిరేఖముగా సాయుధ తిరుగుబాటుకు నాయకత్వము వహించిరి.

   ii) తమిళనాడులోని శివగంగైకు చెందిన వేలునాచ్చియార్ బ్రిటీషువారికి వ్యతిరేఖముగా ధైర్యసాహసములతో పోరాడెను.

   పైన వివరించబడిన కథనములలో సరియైనది.

   అ) i మాత్రమే ఆ) ii మాత్రమే

   ఇ) i మరియు ii ఈ) i, ii సరికావు

4. **కథనము :** రాజా రామ్‌మోహన్ రాయ్ ఎక్కువమంది భారతీయులచే గుర్తించుకోబడిన సంఘసంస్కర్త.

   కారణము : ఇతను భారతీయ సమాజమునుండి సాంఘీక దురాచారమైన సతీసహగమనమును తుడిచి వేసెను.

   అ) కథనము మరియు కారణము రెండూ సరికావు.

   ఆ) కథనము సరి; కారణము సరికాదు.

   ఇ) కథనము సరి; కారణము కథనమును వివరించుచున్నది.

   ఈ) కథనము సరి; కానీ కారణము కథనమును వివరించుట లేదు.

VI. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములిమ్ము.

1. మహిళాభివృద్ధికై పోరాడిన ప్రముఖ నాయకుల పేర్లను తెలుపుము.
2. కొన్ని సాంఘిక దురాచారములను జాబితా పరుచుము.
3. మధ్యయుగ కాలములోని ప్రసిద్ధ మహిళలెవరు?
4. భారతదేశపు స్వాతంత్ర్య పోరాటములో పాల్గొనిన మహిళా నాయకులెవరు?
5. సతీసహగనముపై ఒక జ్ఞాపిక వ్రాయుము.

VII. విపులముగా సమాధానములిమ్ము.

1. స్వాతంత్ర్య పోరాటములో మహిళల పాత్రను గుర్తించండి.
2. సాంఘిక దురాచారములను నిర్మూలించుటలో సాంఘిక సంస్కర్తల పాత్రను వివరించుము.
3. సంస్కరణోద్యమముల ప్రభావమును వివరింపుము.

VIII. ప్రాజెక్టు కృత్యము

1. మహిళాభివృద్ధికై పోరాడిన సాంఘిక సంస్కర్తలపై సమగ్ర సమాచార నివేదికను సిద్ధముచేయుము. (ఎవరైనా ఒక సాంఘిక సంస్కర్త)
2. సామూహిక చర్చ : స్వాతంత్ర్య పోరాటములో మహిళల భాగస్వామ్యము.

పరిశీలన గ్రంథాలు

1. Kali Kinkar Datta, *A Social History of Modern India,* New Delhi: The Macmillan, 1975.
2. P.N. Chopra, B. N. Puri, M.N. Das, A.C. Pradan, *A Comprehensive History of Modern India,* New Delhi: Sterling Publishers, 2003.
3. P.N. Chopra, B. N. Puri, M.N. Das, *A Social, Cultural and Economic History of India Vol I, II, III,* New Delhi: The Macmillan, 2004.
4. Bipan Chandra, *History of Modern India,* New Delhi: Orient Black Swan, 2016.

01_U8_His_Tel Med.indd 99 13-04-2023 14:33:08

భూగోళశాస్త్రము

అధ్యాయము - 1

శిలలు మరియు మృత్తికలు



అభ్యసన లక్ష్యాలు

- శిలల స్వభావ స్వరూపాలు, రకాలు మరియు ఉపయోగాలను అర్థం చేసుకొనుట.
- వివిధ రకాల శిలలను గుర్తించుట.
- మృత్తికల స్వభావం మరియు సంఘటనమును గూర్చి అధ్యయనం చేయుట.
- మృత్తికా సంరక్షణ యొక్క ఆవశ్యకతను గ్రహించుట.

10ZQC

పరిచయం

మీ నివాస ప్రాంతంలోగానీ, ప్రయాణాల్లో గానీ మీరెప్పుడైనా కొండలను, శిలలను (రాళ్ళు) గమనించి యున్నారా? వేసవి సెలవుల్లో ఎక్కడైనా వేసవి విడిది ప్రాంతాల్లో బస చేశారా? కొండలు, రాళ్ళు భూ ఉపరితలం పైకి ఎలా వచ్చాయో మీకు తెలుసా? దేవాలయాలు, భవంతులు, రహదారులు, వంతెనలు వంటి వాటిని నిర్మించడానికి ఎలాంటి వస్తువులను ఉపయోగిస్తారో మీకు తెలుసా? శిలలు మరియు మృత్తికలను గూర్చి మనం ఈ పాఠంలో నేర్చుకుందాం.

భూమికి చెందిన శిలావరణం, జలావరణం, వాతావరణం మరియు జీవావరణం అనెడి నాలుగు మండలాలను గూర్చి క్రింది తరగతుల్లో చదువుకున్నాం.

భూమికి పైచర్మంలా అమరియున్న అత్యంత ముఖ్యమైన భూభాగము "శిలావరణం". ఇది అనేకమైన శిలలు మరియు పదార్థాలతో నిర్మితమైనది. శిలావరణం (Lithosphere) అను పదానికి "శిలలతో నిండిన ఆవరణం" లేదా "శిలా గోళము" అని అర్థం.

మీకు తెలుసా?

శిలలను గూర్చి అధ్యయనం చేయు శాస్త్రానికి శిలాశాస్త్రం (Petrology) అని పేరు. గ్రీకు పదములైన పెట్రస్ (శిల) మరియు లోగస్ (అధ్యయనం) పదాల కలయికతో "పెట్రాలజీ" అను పదము ఏర్పడెను.

కనుగొనుము

ఇంటి పునాదులు దేనితో నిర్మించబడుతుందో తెలుసా?

శిలలు (Rocks – రాళ్ళు)

భూమి మరియు ఇతర గ్రహాల ఉపరితలమునందలి ఘనరూప పదార్థాల మిశ్రమమును "శిలలు" అంటారు. భూమి యొక్క బాహ్యపటలము (శిలావరణం) శిలలతో రూపొందియుండును. "శిల" అనునది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఖనిజ ధాతువుల మిశ్రమము అగును. "శిలలు" ఘన రూపంలో లభించెడి సహజ వనరులు. ప్రపంచ వ్యాప్తంగా 8 ముడి ఖనిజాలతో ఏర్పడిన 2000 రకాల శిలలు లభ్యమగుచున్నాయి.

02_U1_Geo_Tel Med.indd 101 11-04-2023 12:54:40



ప్రకృతిలో సహజంగా లభ్యమయ్యే రసాయనిక పదార్థాలకు ఖనిజాలు (Minerals) అని పేరు. ఇది మూలకాలు లేదా సమ్మేళనాల రూపంలో లభిస్తాయి.

శిలలు – రకములు

శిలలు రూపొందెడి విధానమును ఆధారంగా చేసుకొని, శిలలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చును. అవి

1. అగ్ని శిలలు (Igneous Rocks)
2. అవక్షేప శిలలు (Sedimentary Rocks)
3. రూపాంతర శిలలు (Metamorphic Rocks)

అగ్ని శిలలు

అగ్నిపర్వతాల నుండి వెలువడు వేడి శిలాద్రవం చల్లబడి, గట్టిపడుట వలన అగ్నిశిలలు ఏర్పడును. ఈ శిలలకు "ప్రాథమిక శిలలు" లేదా "మాతృ శిలలు" అని పేరు. మిగిలిన శిలలన్నియూ మాతృ శిలల నుండియే ఏర్పడుచున్నవి.



అగ్ని శిల

మీకు తెలుసా?

'ఇగ్నీయస్' అను పదము Ignis అనెడి లాటిన్ పదము నుండి వాడుకలోకి వచ్చెను. ఇగ్నిస్ అనగా 'అగ్ని' అని అర్థము.

అగ్ని శిలలు – గుణ లక్షణాలు

1. సహజంగా అగ్ని శిలలన్నియూ కఠినంగా ఉంటాయి.
2. ఇవి నీటిని తమ లోనికి చొరనివ్వవు.
3. వీటియందు శిలాజాలు లేవు.
4. ఇవి అగ్నిపర్వత విస్ఫోటనాల ఫలితంగా రూపొందుతాయి.
5. నిర్మాణ పనులకు అగ్నిశిలలు విరివిగా ఉపయోగపడును.

అగ్ని శిలలు – రకాలు

అగ్ని శిలలు రెండు రకాలు. అవి :

1. ఉద్గద శిలలు (Extrusive Igneous Rocks)
2. అంతర్గమన శిలలు (Intrusive Igneous Rocks)

1. ఉద్గద (లేదా) బహిర్గమన అగ్ని శిలలు

అగ్నిపర్వతం నుండి లావా బయటకు వచ్చుటను నీవు ఎప్పుడైనా చూసియున్నావా? భూగర్భంలో నుండి మండుచున్న శిలాద్రవం అగ్నిపర్వతం నుండి వెలువడి భూఉపరితలంపై "లావా"గా ప్రవహించును. భూ ఉపరితలానికి చేరిన దహన వస్తువులు చల్లబడి, గట్టిపడి శిలలుగా మారుచున్నవి. భూపటలమునందు రూపొందెడి ఈ శిలలకు "ఉద్గద అగ్ని శిలలు" అని పేరు. త్వరితంగా గట్టిపడుట వలన ఈ శిలలు గాజు వలె నున్నగా ఉండును. వాయువ్య ద్వీపకల్ప భారతదేశంలో లభించెడి బాసాల్టు (నల్ల పింగాణి) ఉద్గద అగ్ని శిలలకు గొప్ప ఉదాహరణ.

2. అంతర్గమన అగ్ని శిలలు

భూగర్భం నుండి వెలికివచ్చు శిలాద్రవం (మాగ్మా) కొన్ని సందర్భాలలో భూపటల మార్గమునందే చల్లబడి గట్టిగా మారును. ఈ విధంగా

02_U1_Geo_Tel Med.indd 102 11-04-2023 12:54:41

భూమి లోపలి మార్గంలోనే రూపొందు శిలలకు “అంతర్గమన అగ్ని శిలలు” అని పేరు. కాలక్రమేణా ఇవి మెల్లగా చల్లబడి స్ఫటికాలను ఏర్పరుచును. వీటికి ‘స్ఫటిక శిలలు’ అని పేరు. అంతర్గమన అగ్ని శిలలు ప్రధానంగా రెండు రకములు. అవి: 1. పాతాళ శిలలు 2. ఉప పాతాళ శిలలు. భూమి లోపల అధిక లోతులో రూపొందెడి శిలలు “పాతాళ శిలలు (Plutonic rocks) మరియు తక్కువ లోతులో ఏర్పడు శిలలు “ఉప పాతాళ శిలలు (Hypabysal rocks)” అనబడును. పాతాళ శిలలకు ఉదాహరణ గ్రానైట్, డయోరైటు మరియు గాబ్రో. ఉప పాతాళ శిలలకు ఉదాహరణ డోలరైటు.



ఉద్గద మరియు బహిర్గమన శిలలు

ప్రపంచపు అత్యంత క్రియాశీల అగ్ని పర్వతాలు: ఇటలీలోని మౌంట్ వెసూవియస్; మౌంట్ స్ట్రాంబోలి; మౌంట్ ఎట్నా; మరియు హవాయ్ దీవుల్లోని మౌనలోవా మరియు మౌనాకియా అగ్ని పర్వతాలు.

అవక్షేప శిలలు



అవక్షేప శిలలు

‘సెడిమెంటం’ అను లాటిన్ పదం నుండి ‘సెడిమెంటరీ’ అను పదము వచ్చినది. సెడిమెంటరీ అనగా అడుగు భాగంలో నిలిచిపోవుట (అవక్షేపించుట) అని అర్థం. వివిధ ప్రకృతి కారకాల నిక్షేప ప్రక్రియల వలన అవక్షేప శిలలు రూపొందుతాయి. అధిక ఉష్ణోగ్రత, అధిక పీడనం, దీర్ఘకాలం పేరుకుపోయిన అవక్షేపాలు గట్టిపడుట ద్వారా అవక్షేప శిలలు రూపొందును. వేర్వేరు సమయాల్లో వేర్వేరు అవక్షేపాలు చేరుట వలన, అవక్షేప శిలలు పలు పొరలను కలిగి యుండును. ఎక్కువ పొరలతో నిండిన అవక్షేప శిలలకు స్తరశిలలు (Stratified rocks) అని పేరు.

మీకు తెలుసా? నేలబొగ్గు, సహజ నూనెలు మరియు సహజ వాయువు వంటి సహజ వనరులకు అవక్షేప శిలలే ప్రధాన వనరులు.

అవక్షేప శిలలు – గుణ లక్షణాలు

1. అనేకమైన పొరలను కలిగి యుండును.
2. ఇవి స్ఫటికము కలవని శిలలు
3. ఇవి శిలాజాలను కలిగియుండును.
4. ఇవి మృదువుగా ఉండడం వలన సులభంగా హరించి పోవును.



అవక్షేప శిలలు ఏర్పడుట

మీకు తెలుసా? ప్రాచీనకాలానికి చెందిన అవక్షేప శిలలు గ్రీన్‌ల్యాండ్‌లో కనుగొనబడెను. వీటి వయస్సు 3.9 బిలియన్ సంవత్సరాలు అని అంచనా వేయబడెను.

అవక్షేప శిలలు– రకములు

1. సేంద్రియ అవక్షేప శిలలు

జంతువులు మరియు వృక్షాలు నశించి, మట్టిలో చేరి క్రుళ్ళుట వలన ఏర్పడు శిలలకు ‘సేంద్రియ అవక్షేప శిలలు’ అని పేరు. ఉదాహరణ:

02_U1_Geo_Tel Med.indd 103 11-04-2023 12:54:42

సీమ సున్నం (చాక్), అభ్రకం (Talc), డోలమైటు మరియు సున్నపురాయి.

2. యాంత్రిక అవక్షేప శిలలు

అగ్ని శిలలు మరియు రూపాంతర శిలలు విచ్ఛిన్నం చెందుట వలన రూపొందు శిలలకు 'యాంత్రిక అవక్షేప శిలలు' అని పేరు. పగిలిన అగ్ని శిలలు మరియు రూపాంతర శిలల రేణువులను ప్రకృతి కారకాలు ఒక చోట నుండి మరొక చోటికి తరలించి, నిక్షేపం గావించును. కొన్ని సంవత్సరాల తరువాత ఈ శిలా రేణువులు గట్టిపడి "యాంత్రిక అవక్షేప శిలలు"గా మారును. ఉదాహరణం: సున్నపు రాయి, నాపరాయి మరియు బంకమన్ను.

3. రసాయన అవక్షేప శిలలు

ఖనిజ లవణాలు నీటిలో కరిగి అవక్షేపముగా నిలిచి, కొంతకాలం తరువాత శిలలుగా మారును. నిక్షాళన ప్రక్రియ వలన వీటిలోని రసాయనాలు ఆవిరి చెంది రూప విక్రియ శిలలను ఏర్పరచును. ఈ రసాయన అవక్షేప శిలలను 'ఇగుర్చు రాళ్లు' (Evaporates) అని కూడా అంటారు. ఉదాహరణ: జిప్సమ్.

రూపాంతర శిలలు

'మెటా' మరియు 'మార్ఫా' అను గ్రీకు పదాల నుండి 'మెటామార్ఫిక్' అను పదము రూపొందెను. మెటా అనగా మార్పు; మార్ఫా అనగా ఆకారం అని అర్థం. అగ్ని శిలలు మరియు అవక్షేప శిలలు అధిక వేడి, అధిక పీడనం వలన పలు మార్పులకు గురియై, క్రొత్త రకపు శిలలు ఏర్పడును. ఈ శిలలకు "రూపాంతర శిలలు" లేదా "రూప విక్రియ శిలలు" అని పేరు. రూపాంతర ప్రక్రియ రెండు విధాలుగా జరుగును. అవి:

1. ఉష్ణ రూపాంతరత. 2. గతిశీల రూపాంతరత.

అధిక ఉష్ణోగ్రత వలన శిలల రూపంలో మార్పు ఏర్పడుటను ఉష్ణరూపాంతరత అని అంటారు. అధిక పీడనం వలన శిలలందు మార్పులు ఏర్పడుటను గతిశీల రూపాంతరత అని అంటారు.

మీకు తెలుసా?

ప్రపంచ వింతలలో ఒకటైన భారతదేశంలోని తాజ్‌మహల్ రూపాంతరశిలయైన పాలరాయితో (వైట్ మార్బిల్) నిర్మించబడినది.



రూపాంతర శిల

అగ్ని శిలలు రూపాంతర శిలలుగా మారుట

1. గతిశీల రూపాంతరత వలన గ్రానైట్ (నల్ల రాయి) నీస్ (Gneiss)గా మారుచున్నది.
2. ఉష్ణ రూపాంతరత వలన నల్ల పింగాణి (బాసాల్టు) పలక రాయిగా (Slate) మారుచున్నది.

అవక్షేప శిలలు రూపాంతర శిలలుగా మారుట

1. ఉష్ణ రూపాంతరత వలన ఇసుక రాయి పలుగురాయిగా (Quartz) మారుచున్నది.
2. ఉష్ణ రూపాంతరత వలన నాపరాయి పలక రాయిగా మారుచున్నది.

రూపాంతర శిలల లక్షణాలు

1. రూపాంతర శిలలన్నియు స్వాభావికంగా స్ఫటిక శిలలు.
2. తేలికపాటి మరియు బరువైన ఖనిజాలతో నిండియుండును.

శిలాచక్రము (Rock cycle)

భూమిపై తొలుత ఏర్పడు ప్రాథమిక శిలలు "అగ్నిశిలలు". అగ్నిశిలలు శిథిలమగుట, హరించుట (క్షయము), రవాణా మరియు నిక్షేప ప్రక్రియలకు లోనగుట వలన అవక్షేప శిలలు ఏర్పడుచున్నవి. అగ్నిశిలలు మరియు అవక్షేప శిలలు అధిక ఉష్ణోగ్రత

02_U1_Geo_Tel Med.indd 104 11-04-2023 12:54:43

మరియు పీడనం వలన భౌతిక మార్పులకు గురియై, రూపాంతర శిలలను ఏర్పరచును. అదే విధంగా రూపాంతర శిలలు విచ్ఛిన్నం చెంది, తరలింపబడి అవక్షేప శిలలుగా రూపొందును. అగ్నిపర్వత విస్ఫోటన సమయాల్లో ఇవి దహింపబడి, భూ ఉపరితలం పైకి విరజిమ్మబడి అగ్ని శిలలుగా ఏర్పడును. ఈ విధంగా భూపటలమునందలి శిలలు ప్రకృతి కారకాలు మరియు బలముల వలన, ఒక రూపం నుండి మరొక రూపానికి నిరంతరం మార్పు చెందుతూనే ఉండుటను "శిలాచక్రము లేదా శిలావృత్తి" అని అంటారు.

మీకు తెలుసా?

చలువరాయి (మార్బుల్) సాధారణంగా భవన నిర్మాణాలు మరియు విగ్రహాలు తయారించుటకు వాడుతారు. పూల కుండీలు, సూక్ష్మరూప కానుకలు వంటి వాటిని చలువరాళ్ళతో తయారించెదరు.

శిలలు – ఉపయోగాలు

మానవులు ఆదికాలము నుండి శిలలను పలు రకాలుగా ఉపయోగించుకున్నారు. మానవుల ఆర్థిక ఆకాంక్షలందు శిలలు అత్యంత విలువైన, ముఖ్యమైన స్థానాన్ని వహిస్తున్నాయి.శిలల యందలి ఖనిజాలు మరియు లోహాలు మానవ నాగరికతల అభివృద్ధిలో ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి. శిలలు మానవుల జీవనానికి అనేక రకాలుగా తోడ్పడుచున్నవి.

శిలల నుండి లభించు వస్తువులు

1. సిమెంటు
2. సుద్ద
3. నిప్పు
4. భవన నిర్మాణ పదార్థాలు
5. రుద్దుడు రాయి
6. కంకర రాయి
7. ఆభరణ రాళ్ళు
8. భవనాల పైకప్పు నిర్మాణ పదార్థాలు
9. అలంకరణ వస్తువులు
10. బంగారం, వజ్రం, ఇంద్రనీలం వంటి ఖనిజాలకు ప్రధాన వనరు.



02_U1_Geo_Tel Med.indd 105 11-04-2023 12:54:44

కృత్యం

వివిధ రకాల శిలలను సేకరించి, తరగతి గదిలో ప్రదర్శనకు ఉంచుము.

మృత్తిక (మట్టి) మరియు మృత్తికా నిర్మాణం



సేంద్రియ పదార్థాలు, ఖనిజ ధాతువులు, వాయువులు, ద్రవములు మరియు సూక్ష్మజీవుల సమ్మేళనమే మృత్తిక. మృత్తికా ధాతువులు మృత్తికకు ఆధారాలు. భూ ఉపరితలంపై గల మృత్తికలకు భూమి యొక్క చర్మం (Skin of the earth) అని పేరు. శిలాశైథిల్యం మరియు సహజ క్రమక్షయం వలన మూల పదార్థం (Parent material) నుండి మృత్తికలు ఏర్పడును. నీరు, గాలి, ఉష్ణోగ్రతల మార్పు, గురుత్వాకర్షణ, రసాయన చర్యలు, జీవరాశులు మరియు పీడన వ్యత్యాసాల వలన శిలలు, మూల పదార్థం విచ్ఛిన్నం చెంది చిన్న చిన్న రేణువులుగా మారును. తద్వారా శిలా రేణువులందలి ఖనిజ ధాతువులు పచ్చి ఎరువుతో చేరి, మట్టిలో పెరిగెడి మొక్కలకు పోషకాలను అందించును. ఈ విధంగా మృత్తికలు సారవంతం అగుచున్నది.

మీకు తెలుసా? ప్రతి సంవత్సరం డిశెంబర్ 5వ తేదీని "ప్రపంచ మృత్తికా దినోత్సవం" గా ఆచరించుచున్నారు.

మృత్తిక – సంఘటనము

మట్టి మిశ్రమమునందు 45% ఖనిజ ధాతువులు, 5% సేంద్రియ పదార్థాలు, 25% నీరు మరియు 25% వాయువులు మొదలగు ప్రాథమిక అంశాలు కలవు. మట్టిలోని సంఘటనము ఆయా ప్రదేశాలు, కాలమునకు తగినట్లు వేర్వేరు విధముగా అమరియుండును.



మృత్తిక – సంఘటనము

మృత్తిక – ఆకృతి

భూ ఉపరితలం నుండి మాతృపదార్థం వరకు వ్యాపించియున్న మట్టి పొరల పార్శ్వ ముఖ చిత్రణకు "మృత్తిక ఆకృతి" అనే పేరు.

కృత్యము

మీ నివాస ప్రాంతమునందు లభ్యమగు వివిధ రకాల మట్టి నమూనాలను సేకరించి, తరగతి గదిలో ప్రదర్శించుము.

మృత్తిక – రకములు (మట్టి రకాలు)

మృత్తికల నిర్మాణం, రంగు, భౌతిక మరియు రసాయన ధర్మాలను ఆధారంగా చేసుకొని మృత్తికలను ఆరు రకాలుగా వర్గీకరించవచ్చును. అవి: ఒండలి మట్టి, నల్లరేగడి మట్టి, ఎర్రరేగడి మట్టి, కంకర మట్టి, పర్వతాల మట్టి (కొండ మట్టి), ఎడారి మట్టి

02_U1_Geo_Tel Med.indd 106 11-04-2023 12:54:45

ఒండలి మట్టి

ఒండలి మట్టి (ఒండ్రు మట్టి) నదీ లోయలు, వరద మైదానాలు మరియు తీర ప్రాంతాలందు నీటి ప్రవాహం వలన బురద వలె అవక్షేపించబడి ఉండును. ఇది అత్యంత సారవంతమైన మట్టి రకము. ఈ మట్టిలో చెఱకు, జనుము, వరి, గోధుమ పంటలు పుష్కలంగా పండుతాయి.

నల్లరేగడి మట్టి

అగ్నిశిలలు శిథిలం చెందుట వలన నల్లరేగడి మట్టి రూపొందును. ఈ మట్టి సహజంగానే 'బంక' రకానికి చెందినది. ఇది తేమను ఎక్కువగా కలిగి యుండును. నల్లరేగడి మట్టి ప్రత్తి పంటకు అత్యంత అనువైనది.

ఎర్ర రేగడి మట్టి

రూపాంతర శిలలు మరియు స్ఫటిక శిలలు శిథిలం చెందుట వలన ఎర్రరేగడి మట్టి రూపొందును. ఈ మట్టిలో "ఐరన్ ఆక్సైడులు" అధికంగా ఉండడం వలన, ఇది గోధుమ మరియు ఎరుపు రంగును కలిగి యుండును. ఈ మట్టి సహజంగా అర్ధ–శుష్క ప్రాంతాలలో (ఎడారి భూములు) కాననగును. సారవంతంకాని ఈ మట్టియందు జొన్న వంటి తృణ ధాన్యాలు పైరగును.

కంకర మట్టి

ఉష్ణమండల ప్రాంతాలలో కాననగు విలక్షణ మట్టి రకము కంకర మట్టి (ఎర్రమట్టి).అతి శీతల మరియు అత్యుష్ణ మండల శీతోష్ణస్థితి మారిమారి ఉండే ప్రదేశాలలో కంకర మట్టి కాననగును. ఈ మట్టి నిక్షాళన (Leaching) ప్రక్రియ ద్వారా రూపొందుటవలన సారవంతమైనది కాదు. కంకర మట్టి భూముల్లో తేయాకు మరియు కాఫీ పంటలు బాగుగా పెరుగును. (నీటితోబాటు ఖనిజాలు భూమిలోకి చొరబడుట– నిక్షాళనం).

కొండ మట్టి

కొండవాలు ప్రాంతాల్లో ఈ మట్టి లభించును. ఈ ప్రాంతాల్లో కొండమట్టి మందముగాను, ఆమ్ల తత్వమును కలిగి ఉండును. అయితే, కొండల ఎత్తును అనుసరించి ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన భౌతిక ధర్మాలను కలిగి యుండును.

ఎడారి మట్టి

అత్యుష్ణ ఎడారి ప్రాంతాలందు ఇసుక రూపంలో ఎడారి మట్టిని చూడనగును. ఇది నీటిని చొరనిచ్చెడి, లవణీయత కలిగిన మట్టి రకము. నిస్సారమైన ఎడారి నేలలు వ్యవసాయం చేయడానికి పూర్తిగా పనికిరావు.

మృత్తికా క్రమక్షయం

ప్రకృతి కారకాలు మరియు మానవ చర్యల ఫలితంగా మృత్తికల పైపొర హరించబడుట లేదా తొలగించబడు ప్రక్రియకు మట్టి కోత (మృత్తికా క్రమక్షయం) అని పేరు. మట్టి కోత వలన భూసారం తగ్గి తత్ఫలితంగా వ్యవసాయ పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోవును. మట్టి కోతకు ప్రధాన కారకాలు ప్రవాహ జలము మరియు గాలి. మట్టి కోతను పలక క్రమక్షయం; వంక క్రమక్షయం మరియు అవనాళిక క్రమక్షయం అని మూడు రకాలుగా వర్గీకరించవచ్చును.

మృత్తికా సంరక్షణ

మట్టిని క్రమక్షయానికి గురికాకుండా కాపాడుట ద్వారా నేలసారమును పెంపొందించు ప్రక్రియకు "మృత్తికా సంరక్షణ" అని పేరు. అడవుల పెంపకం, మేతను నివారించుట, జలాశయాలను నిర్మించుట, పంట మార్పిడి, బిందునీటి సేద్యం, సమోన్నత సాగు, వేదికా వ్యవసాయం, బదిలీ వ్యవసాయం, గాలి కంచెల ఏర్పాటు వంటి చర్యల ద్వారా మృత్తికా వనరులను సంరక్షింపవచ్చును.

మృత్తిక రూపొందడానికి ఎంతకాలం పడుతుందో మీకు తెలుసా?

పరిసరాలకు అనుగుణంగా శీతల ప్రదేశాలందు ఒక సెం.మీ మృత్తిక రూపొందడానికి 200- 400 సంవత్సరాల కాలం పడుతుంది. ఉష్ణ ప్రదేశాలందు 200 సంవత్సరాలు పడుతుంది. పరిపక్వమైన, సారవంతమైన మృత్తిక రూపొందడానికి 3000 సంవత్సరాలు పడుతుంది.

02_U1_Geo_Tel Med.indd 107 11-04-2023 12:54:45



మట్టి పొరలు

మట్టి పొరలు	
O – చక్రవాళం లేదా పచ్చిఎరువు	సేంద్రీయ పదార్థాలతో నిండియుండును. (ఆకులు, శాఖలు, కొమ్మలు)
A – చక్రవాళం లేదా పై పరుపు మట్టి	మట్టి పై పొరలోని ఒక భాగము. ఇది మిశ్రమ సేంద్రియ పదార్థాలు మరియు ధాతు లవణాలతో కలిసి యుండును.
E – చక్రవాళం లేదా ఉన్నత మట్టి పొర	ఉపరితలంలో గల ఈ పొరయందు నిక్షాళన (Leaching) ప్రక్రియ వలన బంక, ఇనుము మరియు అల్యూమినియం ఆక్సైడులు అధికంగా ఉండును.
B – చక్రవాళం లేదా క్రింది పరుపు మట్టి	ఈ పొరయందు మూల పదార్థాలు భౌతిక మరియు రసాయనిక మార్పులకు లోబడి ఉండును. కావున, ఈ పొరయందు బంక, ఇనుము, అల్యూమినియం మరియు సేంద్రీయ సమ్మేళనాలు సమృద్ధిగా ఉండును.
C – చక్రవాళం లేదా మాతృ శిల	పాక్షికంగా శిథిలం చెందిన మూల పదార్థాలు ఇందులో ఉంటాయి.
R – చక్రవాళం లేదా మాతృ శిల	శిథిలం చెందని క్రింది పరుపు మట్టి శిలలు ఉండును.

మృత్తికల ఉపయోగాలు

మృత్తిక ఒక సహజ వనరు. మొక్కల పెరుగుదలకు, వివిధ జీవరాశులు జీవించుటకు మృత్తిక అత్యంత ఆవశ్యకరము.

- మట్టిలోని ఖనిజ ధాతువులు పంటలు మరియు మొక్కలకు పోషకాలను అందించును.
- పింగాణీ మరియు మట్టి పాత్రలు చేయుటకు ఉపయోగపడును.
- హస్త కళాకృతులు మరియు నిర్మాణ ప్రక్రియలకు ప్రధాన ఆధారంగా ఉన్నది.
- నీటిని శుద్ధీకరించెడి సహజ వడపోత సాధనముగా పని చేయుచున్నది.
- పర్యావరణ నిర్మాణానికి, భూ యాజమాన్యానికి మృత్తికలు తోడ్పడుచున్నవి.

02_U1_Geo_Tel Med.indd 108 11-04-2023 12:54:45

ముగింపు

శిలలు మరియు మృత్తికలు సహజ పునరుత్పత్తి వనరులు. ఇవి మానవుల నిత్య జీవితంలోను, పర్యావరణ అభివృద్ధిలోను అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తున్నాయి. ప్రస్తుత కాలంలో శిలలను ఆధార వనరుగా చేసుకుని, పలు ఉత్పత్తులను రూపొందిస్తున్న పరిశ్రమలు చాలా మందికి జీవనోపాధిని అందిస్తున్నాయి. మృత్తికలు మానవ నివాసాలకు మరియు ఇతర ఆర్థిక కార్యకలాపాలకు దోహదపడుతున్నాయి. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమగుటవలన, నిర్దిష్ట ప్రణాళికతో మృత్తికా నిర్వహణ చేపట్టినచో ఆహార ఉత్పత్తిలో మన దేశం స్వయం సమృద్ధిని సాధించుటతో పాటు, సామాజిక ప్రయోజనాలకు దోహదపడగలదు. కాబట్టి, మృత్తికా వనరుల సంరక్షణ అత్యంత ఆవశ్యకరము.

సారాంశము

- ఒకటి లేదా అంతకు పైబడిన ఖనిజ ధాతువుల మిశ్రమమే "మృత్తిక".
- Sedimentary (అవక్షేపం) అను పదము Sedimentum అను లాటిన్ పదము నుండి గ్రహింపబడెను. "సెడిమెంటం" అనగా అవక్షేపం చెందుట (ఒకచోట పేరుకుపోవడం) అని అర్థం.
- భూమిపై మొట్టమొదటగా రూపొందిన ప్రాథమిక శిలలు "అగ్ని శిలలు".
- సేంద్రియ పదార్థాలు, ఖనిజ ధాతువులు, వాయువులు, ద్రవములు మరియు సూక్ష్మజీవుల మిశ్రణమును "మృత్తిక" అంటారు. జీవరాశులు జీవించుటకు మృత్తికలే ప్రధాన ఆధారాలు.

పదకోశం

Crust	భూమి యొక్క పైపొర	భూపటలము
Lava	అగ్ని పర్వతము నుండి వెలువడు శిలాద్రవము	లావా
Magma	భూపటలానికి క్రింది భాగంలోని ద్రవశిలా పదార్థం	శిలాద్రవం
Rock cycle	శిలలు సహజ కారకాల వలన ఒక రూపం నుండి మరియొక రూపానికి నిరంతరంగా మార్పు చెందు ప్రక్రియ.	శిలాచక్రం/ శిలావృత్తి

మూల్యాంకనం

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. శిలావరణము అనబడునది _____ .
   - అ) వాయుమండలము
   - ఆ) జీవ మండలము
   - ఈ) శిలా గోళము (లితోస్ఫియర్)
   - ఈ) జలావరణం

2. ప్రపంచ మృత్తికాదినోత్సవం _____
   - అ) ఆగస్టు 15
   - ఆ) జనవరి 12
   - ఇ) అక్టోబరు 15
   - ఈ) డిశెంబరు 5

3. మృత శిలాజాలను కలిగియున్న శిలలు _____
   - అ) అవక్షేప శిలలు
   - ఆ) అగ్ని శిలలు
   - ఇ) రూపాంతర శిలలు
   - ఈ) పాతాళ శిలలు

4. మృత్తిక యొక్క పై పొర _____
   - అ) పచ్చి ఎరువు (సేంద్రియ పొర)
   - ఆ) పై పరుపు మట్టి
   - ఇ) క్రింది పరువు మట్టి
   - ఈ) ఆధార శిల

02_U1_Geo_Tel Med.indd 109 11-04-2023 12:54:45

5. ప్రత్తి పంటకు తగిన మట్టి రకము _____
   అ) ఎర్రరేగడి మట్టి
   ఆ) నల్లరేగడి మట్టి
   ఇ) ఒండ్రు మట్టి
   ఈ) కొండ మట్టి

6. మృత్తికలోని ప్రధాన సంఘటక అంశము _____
   అ) శిలలు ఆ) ఖనిజ ధాతువులు
   ఇ) నీరు ఈ) పైవన్నియూ

7. క్రింది మట్టి రకాలలో అధిక విస్తారములో ఉన్నది మరియు అత్యంత సారవంతమైనది ఏది?
   అ) ఒండ్రు మట్టి
   ఆ) నల్లరేగడి మట్టి
   ఇ) ఎర్రరేగడి మట్టి
   ఈ) కొండ మట్టి

CL53G

II. ఖాళీలను పూరింపుము

1. శిలలను గూర్చి అధ్యయనం చేయు శాస్త్రము _____
2. తృణ ధాన్యాల పంటకు అత్యంత అనుకూలమైన మట్టి రకము _____
3. భూమి యొక్క చర్మము అని పిలువబడినది _____
4. తాజ్‌మహల్ నిర్మాణంలో వినియోగింపబడిన రూపాంతర శిల _____
5. _____ శిలలకు ప్రాథమిక శిలలు (మాతృ శిలలు) అని పేరు.

III. సరియా? తప్పా? పేర్కొనుము.

1. అగ్ని శిలలను ప్రాథమిక శిలలు అని పిలుస్తారు.
2. నాపరాయి (shale) నుండి పలక శిల (slate) ఏర్పడును.
3. ఎర్రరేగడి మట్టి నిక్షాళన (Leaching) ప్రక్రియ వలన రూపొందుచున్నది.
4. నిర్మాణ పనులకై సహజ ఇసుకకు ప్రత్యామ్నాయంగా కృత్రిమ ఇసుకను (M - sand) ఉపయోగిస్తున్నారు.
5. అగ్ని పర్వతాలు అవక్షేప శిలలతో ఆవరింపబడి ఉండును.

IV. జతపరుచుము

1.

1.	గ్రానైట్ (నల్ల రాయి)	అ.	ఆధార శిల
2.	మట్టి పొర	ఆ.	పాతాళ శిల
3.	బారన్ దీవి	ఇ.	ఖండ సేద్యం
4.	మృత్తికా సంరక్షణ	ఈ.	క్రియాశీల అగ్ని పర్వతం

   అ) 2, 1, 4, 3
   ఆ) 2, 1, 3, 4
   ఇ) 4, 3, 2, 1
   ఈ) 3, 4, 2, 1

2.

1.	బాసాల్టు శిల	అ.	ఆంత్రసైట్
2.	సున్నపు రాయి	ఆ.	ఉద్గద అగ్నిశిల
3.	నేల బొగ్గు	ఇ.	రూపాంతర శిల
4.	నైస్	ఈ.	అవక్షేప శిల

   అ) 2, 4, 3, 1
   ఆ) 2, 4, 1, 3
   ఇ) 3, 1, 2, 4
   ఈ) 3, 1, 4, 2

V. సరికాని కథనమును గుర్తించుము.

1. అ) అగ్ని శిలలకు ప్రధాన శిలలు అని పేరు.
   ఆ) శిలలు శిథిలం చెందుట వలన మట్టి రూపొందుచున్నది.
   ఇ) అవక్షేప శిలలు స్వాభావికంగా కఠిన శిలలు.
   ఈ) దక్కను పీఠభూమి ప్రాంతం అగ్నిశిలలతో రూపొందియున్నది.
2. అ) మట్టికోత వలన భూసారం క్షీణించును.

02_U1_Geo_Tel Med.indd 110 11-04-2023 12:54:45

ఆ) అధిక ఉష్ణోగ్రత వలన శిలలు గతిజ రూపాంతర స్థితిని పొందుచున్నవి.

ఇ) మట్టి ఒక పునరుత్పత్తి వనరు.

ఈ) పచ్చి ఎరువు (ఆకు పెంట) పై పరుపు మట్టిలో ఒక భాగము.

VI. క్రింది కథనాలను చదివి, సరైన జవాబును గుర్తించుము.

1) కథనం:- అవక్షేప శిలలందు పొరలు ఎక్కువగా ఉండును.

కారణం:- వేర్వేరు కాలములందు నిక్షేపం చేయబడిన అవక్షేపాల వలన అవక్షేప శిలలు రూపొందును.

అ) కథనం, కారణం రెండూ సరియే. కథనానికి కారణం సరియైన వివరణ.

ఆ) కథనం, కారణం రెండూ సరియే. కథనానికి కారణం సరియైన వివరణ కాదు.

ఇ) కథనం సరి; కారణం సరికాదు.

ఈ) కథనం సరికాదు; కారణం సరి.

VII. కారణమును తెలుపుము.

1. జలాశయాల అడుగుతలములందు రసాయనిక అవక్షేప శిలలు రూపొందును.
2. అగ్నిపర్వత ప్రదేశాలలో అగ్నిశిలలు కాననగును.

VIII. వ్యత్యాసీకరించుము.

1. రూపాంతర శిలలు మరియు అవక్షేప శిలలు.
2. మృత్తికా సంరక్షణ మరియు మృత్తికా క్రమక్షయం.

IX. క్లుప్తంగా జవాబులిమ్ము.

1. అగ్ని శిలలు ఎట్లు ఏర్పడును?
2. మట్టి సంఘటనము గురించి వర్ణించుము.
3. శిలలు- నిర్వచించుము.
4. మట్టి రకాలను తెలుపుము.
5. 'మృత్తికా సంరక్షణ' అంటే ఏమిటి?

X. విపులముగా జవాబులిమ్ము.

1. మృత్తికలు రూపొందెడి విధానమును వివరించుము.
2. శిలల రకాలను వివరించుము.
3. మృత్తికలోని వివిధ పొరలు- అను అంశమును వివరించుము.
4. మట్టిలోని వివిధ రకాలను వివరించుము.

XI. ప్రాజెక్టు కృత్యము

1 'అంతర్జాలము'ను వినియోగించి క్రింది పట్టికను పూరించుము.

శిలలు	రూపొందెడి విధము	లక్షణాలు	ఉదాహరణ	ఉపయోగాలు

2. **ప్రదర్శన:** వివిధ రకాల మట్టి నమూనాలను సేకరించి, వాటి పేర్లతో సహా తరగతిగదిలో ప్రదర్శించుము.
3. **బృంద చర్చ:** నిర్మాణ పనులందు సహజ ఇసుకకు బదులు M-sand ను ఉపయోగించుటకు గల కారణాలు.

1. నాణ్యత –
2. ప్రయోజనాలు –
3. పరిమితులు –

పరిశీలన గ్రంథాలు

1. *Physical geography* - Dr.Shanti swaroop.
2. *Outlines of General Geography* - By E.O. Robinson, M.A.
3. Text book in Geography for class VIII - Social science Resource and development - NCERT - New Delhi.

02_U1_Geo_Tel Med.indd 111 11-04-2023 12:54:45

4. Geography for UPSC Civil Service Preliminary Examination - By Surender Singh.
5. School Atlas Book - Tamilnadu Text Book Corporation.

అంతర్జాల వనరులు

- www.Fert.nic.in
- www.greathimalayannationalpark.org
- www.csmrs.gov.in

అంతర్జాల కృత్యము

శిలలు మరియు మృత్తికలు

ఈ కృత్యం ద్వారా శిలల రకాలు, శిలల రూపాంతరం మరియు శిలా చక్రమును గూర్చి తెలుసుకోవచ్చును.



సోపానాలు

- ఇవ్వబడిన URL లేదా QR ఉపయోగించి అంతర్జాల పుటకు వెళ్ళుము.
- **Begin** మీటను నొక్కి, శిలల రకమును ఎంపిక చేయుము.
- ఒకదాని తర్వాత మరొక శిలను గూర్చి గ్రహించడానికి '**Add to rock collection**' ను నొక్కుము.
- '**identify rock types**' తలానికి వెళ్ళి, కృత్యమును ఆస్వాదించుము.

అంతర్జాల వనరులు URL:

http://www.learner.org/interactives/rockcycle/index.html

02_U1_Geo_Tel Med.indd 112 11-04-2023 12:54:46

అధ్యాయము - 2

వాతావరణము మరియు శీతోష్ణస్థితి



అభ్యసన లక్ష్యాలు

- వాతావరణము మరియు శీతోష్ణస్థితుల ప్రాముఖ్యతను గ్రహించుట.
- వాతావరణం మరియు శీతోష్ణస్థితి అంశాల స్వభావాలను అర్థం చేసుకొనుట.
- వాతావరణ అంశాలను, వాటిని కొలిచెడి సాధనాలను గూర్చి తెలుసుకొనుట.
- ఒక ప్రాంతంలోని వాతావరణం మరియు శీతోష్ణస్థితి రకాలను గుర్తించుట.

8YWC3

పరిచయము

ప్రకృతి పరిసరాల యొక్క ప్రాథమిక అంశం శీతోష్ణస్థితి. ఇది భూస్వరూపాలు, మృత్తికలు, సహజ వృక్షజాలము, జంతుజాలము మరియు మానవుల యెడ అత్యంత ప్రభావాలను కలిగించును.

తమిళనాడులోని ధర్మపురి జిల్లాయందు గల ఒక గ్రామంలో 'యుక్త' అను బాలిక 'మే' నెలలో తన తమ్ముడు మరియు కుటుంబముతోబాటు వేసవి సెలవులను గడుపుతుండెను. ఆమె ప్రత్తితో చేసిన నూలు బట్టలను వేసుకుంటున్నది. వాళ్ళమ్మ ఆమెకు రోజువారీ ఆహారంలో చద్ది అన్నం (గంజి), మజ్జిగ, నిమ్మరసం,కర్బూజా వంటి వేసవి కాలానికి తగిన ఆహార పదార్థాలను అందించుచున్నది. అదే మే నెలలో, స్విట్జర్లాండు దేశంలోని ఆక్లాండు నగరములో 'దియా' అను బాలుడు, తన కుటుంబంతో ఉంటున్నాడు. వారందరూ ఉన్ని కోటు, మందమైన వస్త్రాలు, చేతి తొడుగులు, కాలి మేజోళ్ళు వంటి దుస్తులను ధరిస్తున్నారు. వాళ్ళ అమ్మ అతడికి శాండ్‌విచ్, ఓట్స్ గింజలు, సాల్మన్ చేపలు, మాంసం పులుసు వంటి ఆహారాన్ని వేడిగా అందిస్తున్నది.

'యుక్త' శీతాకాలంలోనూ, 'దియా' వేసవి కాలంలోనూ క్రిస్మస్ పండుగను జరుపుకుంటారు. ఎందుకో ఆలోచించండి.

దీనికి కారణం ఆయా ప్రాంతాలలో ఉన్న వాతావరణ వ్యత్యాసాలే. 'యుక్త' మరియు 'దియా' ఇరువురు వేర్వేరు భూఅర్ధగోళాలందు వేర్వేరు జీవన శైలిని కలిగి ఉన్నారు.

వాతావరణం మరియు శీతోష్ణస్థితి అనునవి మానవుల కార్యకలాపాలు, ఆహార పద్ధతులు, వస్త్రధారణ, అలంకరణ, నివాసం, విహారం, చేపల వేట, ఆధునిక రవాణా మరియు క్రీడలు వంటి వాటిపై అధిక ప్రభావాన్ని కలుగజేస్తాయి. కాబట్టి, తప్పనిసరిగా మానవులందరూ వాతావరణం మరియు శీతోష్ణస్థితిని గూర్చిన ప్రాతిపదిక జ్ఞానాన్ని పొందియుండవలెను. ప్రస్తుత పాఠ్యం ద్వారా వాతావరణం మరియు శీతోష్ణస్థితి; వాటి అంశాలు; మానవుల జీవితంపై వాటి ప్రభావాలు వంటి విషయాలను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకుందాం.

02_U2_Geo_Tel Med.indd 113 11-04-2023 12:56:16

వాతావరణం (Weather)

ఒక నిర్ణీత ప్రదేశంలో ఒక నిర్ణీత రోజులో నమోదగు సూర్యరశ్మి (ఎండ) , ఉష్ణోగ్రత, మేఘావృతం, పవనదిశ, గాలి వీడనం, గాలిలో తేమ, వర్షపాతం వంటి వాయుమండల అంశముల యొక్క సరాసరిని "వాతావరణం" అని అంటారు. ఒకరోజు లేదా ఒక వారం లేదా ఒక నెలలోని వాయుమండల స్థితి మార్పులను వాతావరణం సూచించును. ఇది ఋతు కాలాలకు అనుగుణంగా ఒక నిర్ణీత సంవత్సరములోనే పలు మార్పులకు గురియగును. ఒక నిర్ణీత స్థలంలో, ఒక నిర్ణీత రోజులో ఉదయం పూట ఎండ మరియు నిర్మలమైన ఆకాశం ఉండినది. అదే రోజు సాయంత్రం ఆకాశం మేఘావృతమై వర్షం పడినది. ఇదేలాగ వాతావరణం వేసవిలో వేడిగానూ, చలికాలంలో చల్లగానూ ఉంటుంది.

'ఈరోజు శీతోష్ణస్థితి చాలా బాగుంది', 'ఈ రోజు శీతోష్ణస్థితి ఏమంత సరి లేదు', వంటి మాటలను మీరు వినే ఉంటారు. ఇలాగ చెప్పడం సరికాదు. 'ఈరోజు వాతావరణం బాగుంది' లేదా 'ఈరోజు వాతావరణం బాగా లేదు' అని చెప్పాలి. దూరదర్శిని వార్తల్లో వాతావరణ నివేదికను చెప్పడం చూసి ఉంటాము. అంతే కానీ, శీతోష్ణస్థితి నివేదికను చెప్పడం చూడలేదు కదా!

ఉదాహరణ : వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వలన ఈ రోజు జరగాల్సిన అంతర్జాతీయ క్రికెట్ ఆట ఇంకొక రోజుకు వాయిదా వేయబడెను.

మీకు తెలుసా?

భూమి చుట్టూ ఆవరించి ఉన్న పలు వాయు పొరల సమూహానికి వాయుమండలము అనిపేరు. భూమ్యాకర్షణ శక్తి వలన 'వాయుమండలము' భూమి చుట్టూ స్థిరంగా ఆవరించి ఉండును. వాయుమండలమునందు నైట్రోజన్ 78%; ఆక్సిజన్ 21%; ఆర్గాన్ 0.97 %; కార్బన్ డై ఆక్సైడ్ 0.03%; ఇతర వాయువులు 0.04%; మరియు నీటి ఆవిరి కలదు.

కనుగొనుము

సూర్య కుటుంబంలోని గ్రహాలన్నింటిలోనూ వాయుమండలములు ఉన్నవా?

శీతోష్ణస్థితి (Climate)

ఒక నిర్ణీత ప్రదేశం యొక్క దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితుల సరాసరికి శీతోష్ణస్థితి అని పేరు. వాయుమండలంలోని వాతావరణ అంశాల ఆధారంగా 35 సంవత్సరాల సరాసరిని శీతోష్ణస్థితిగా లెక్కిస్తారు. వాతావరణం మరియు శీతోష్ణస్థితులు ఒకే రకమైన అంశాలను కలిగియుండును. వాతావరణంలాగ శీతోష్ణస్థితియందు అప్పుడప్పుడు మార్పులు ఏర్పడుటలేదు.

మీకు తెలుసా?

క్లింబో (**Klimo**) అను ప్రాచీన గ్రీకు పదము నుండి క్లైమేట్ (**Climate**) అను పదము పుట్టెను. క్లింబో అనగా ఏటవాలు (**Inclination**) అని అర్థము.

వాతావరణం మరియు శీతోష్ణస్థితిని నిర్ణయించెడి కారకాలు

సూర్యకిరణాలు భూమిపై పడు కోణము, పగటి సమయం, ఎత్తు, నేల మరియు నీటి నిలయాల విస్తీర్ణం, పర్వత శ్రేణుల ఉనికి మరియు దిశ, గాలి వీడనం, పవనాలు మరియు సముద్ర ప్రవాహాలు మొదలగు కారకాలు ఒక ప్రదేశం యొక్క వాతావరణం మరియు శీతోష్ణస్థితిని నిర్ణయించెడి (ప్రభావితం చేయు) కారకాలగును.

భూమి గోళాకారంగా ఉండుట చేత భూమిపై అన్ని ప్రాంతాలలోనూ సూర్యకిరణాలు ఒకేవిధంగా పడుట లేదు. ధ్రువ ప్రాంతాలందు సూర్య కిరణాలు ఏటవాలుగా పడుట వలన, అచ్చట అత్యంత శీతల వాతావరణం ఉండును. భూమధ్యరేఖ ప్రాంతాలపై సూర్యకిరణాలు నిట్టనిలువుగా (లంబముగా) పడుట వలన, ఆ ప్రాంతాల్లో అధిక వేడి నెలకొనియుండును. ఉష్ణోగ్రతలోని వ్యత్యాసాల వల్ల గాలి మరియు నీరు ప్రవాహాలు వ్యాపనం చెందును. వేడి గాలి

02_U2_Geo_Tel Med.indd 114 11-04-2023 12:56:16

వాయుమండలాలలో పైకి పయనించుట వలన, ఆ చోట గాలి పీడనం తక్కువగా ఉండును. కావున, శీతల గాలులు భూమికి సమీపంలోనే నిలిచి ఉండును.

మీకు తెలుసా?

వాతావరణమును గూర్చి అధ్యయనం చేయు శాస్త్రానికి వాతావరణ శాస్త్రం (Meteorology) అని పేరు. శీతోష్ణస్థితిని గూర్చి అధ్యయనం చేయు శాస్త్రానికి శీతోష్ణస్థితి శాస్త్రం (climatology) అని పేరు.

కృత్యము

నేల మరియు నీటి నిలయాల ఎత్తు మరియు విస్తీర్ణం; పర్వతశ్రేణుల దిశ, గాలి పీడనం, గాలులు మరియు సముద్ర ప్రవాహాలు వంటివి వాతావరణము/ శీతోష్ణస్థితిని బాధించుచున్నదా? తరగతి గదిలో చర్చించుము.

వాతావరణం మరియు శీతోష్ణస్థితి యొక్క అనుఘటక అంశాలు

ఉష్ణోగ్రత, వర్షపాతము, గాలి పీడనం, గాలిలో తేమ మరియు పవనాలు (winds) అనునవి వాతావరణం మరియు శీతోష్ణస్థితి యొక్క అనుఘటకాంశాలు.

ZT2V3

అ) ఉష్ణోగ్రత



ఉష్ణమాపకము (థర్మామీటరు)

వాతావరణం మరియు శీతోష్ణస్థితి యొక్క మూలకాంశాల్లో ఉష్ణోగ్రత ఒకటి. భూమి మరియు వాయు మండలాలు సూర్యుని కిరణాల వలన వేడిని పొందుతున్నవి. గాలిలోని ఉష్ణం యొక్క పరిమాణానికి ఉష్ణోగ్రత అని పేరు. సౌర కిరణాలతో మాత్రమే కాకుండా వాయుమండల ద్రవ్యరాశిపై కూడా గాలిలోని వేడి ఆధారపడియుండును. సూర్యుని కిరణాలు భూ ఉపరితలముపై పడు స్థాయికి అనుగుణంగా ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క ఉష్ణోగ్రత ఉండును. భూ చలనములు మరియు భూ అక్షము యొక్క వాలు దీనికి ప్రధాన కారణములు.

ఉష్ణోగ్రత ఆర్ద్రతాస్థాయి భాష్పీభవనం, ద్రవీభవనం మరియు అవపాతములను బాధించుచున్నది (ప్రభావం చూపును).

మీకు తెలుసా?

భౌగోళిక పటములందు వాతావరణ అంశాల వ్యాపనమును సమభారరేఖల (Isolines) ద్వారా గుర్తిస్తారు. సమాన విలువ కలిగిన ప్రాంతాలను కలిపెడు రేఖలే సమభార రేఖలు. వాతావరణ అంశాల ఆధారంగా ఈ రేఖలు వివిధ పేర్లతో వ్యవహరింపబడుతున్నాయి.

సమోష్ణ రేఖ (Isotherm)	సమాన ఉష్ణోగ్రత
సమ సగటు ఉష్ణోగ్రత రేఖ (Isocryme)	సమాన అల్ప ఉష్ణోగ్రతా సగటు
సమ సూర్యరశ్మిరేఖ (Isohel)	సమాన సూర్యరశ్మి
సమ పీడన ఉన్ముఖత రేఖ (Isollobar)	నిర్ణీత కాలంలో సమాన ఉష్ణోగ్రత మార్పులను సూచించే రేఖ
సమ పీడన రేఖ (Isobar)	సమాన వాతావరణ పీడనము (గాలి పీడనము)
సమ వర్షపాత రేఖ (Isohyet)	సమాన వర్షపాతము

02_U2_Geo_Tel Med.indd 115 11-04-2023 12:56:17

ఉష్ణ వికిరణం, ఉష్ణ వహనం మరియు ఉష్ణ సంవహనం అనెడి మూడు ప్రక్రియల ద్వారా భూమి సూర్యకిరణాల నుండి ఉష్ణశక్తిని పొందుచున్నది. వాయుమండలము సౌర ధార్మికత (insolation) కంటే భౌగోళిక వికిరణం వలన ఎక్కువగా వేడిచెందుతున్నది.

ఉష్ణోగ్రత లంబ మరియు సమాంతర స్థితిలో వ్యత్యాసాన్ని కలిగియుండును. వాతావరణ పొరలో (ట్రోపోస్ఫియర్) ప్రతి 1000 మీటర్ల ఎత్తుకు వెళ్లే కొలది, 6.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత తగ్గుచుండును. వాతావరణంలో పైకి వెళ్లే కొలది ఉష్ణోగ్రత తగ్గునట్టి చర్యకు 'ఉష్ణపతన రేటు' (Lapse Rate) అని పేరు.

ఆ) ఉష్ణోగ్రత వ్యాపనమును బాధించు కారకాలు

అక్షాంశము, ఎత్తు, భూ స్వరూపములు, సముద్ర ప్రవాహం, గాలి ప్రవాహం, నేల వాలు, సముద్రం నుండి గల దూరం, సహజ వృక్షజాలం మరియు మృత్తిక వంటి ప్రధాన కారకాలు ఉష్ణోగ్రత వ్యాపనమును నిర్ణయించుచున్నవి.

ఇ) ఉష్ణోగ్రతను కొలుచుట

ఒక నిర్ణీత కాలంలో నిర్ణీత ఘనపరిమాణం కలిగిన గాలి యొక్క ఉష్ణోగ్రతను కొలుచుటకు సెల్సియస్, ఫారెన్ హీట్ మరియు కెల్విన్ అను ప్రమాణాలను ఉపయోగిస్తారు. వాతావరణ శాస్త్రజ్ఞులు ఉష్ణమాపకం, స్టీవెన్ సన్ స్క్రీన్ థర్మామీటరు, కనిష్ట – గరిష్ట ఉష్ణమాపకం అను సాధనాలను ఉపయోగించి ఉష్ణోగ్రతను కొలుస్తారు. సౌరధార్మికత ద్వారా భూమి గ్రహించిన ఉష్ణము, ఉష్ణ వికిరణం ద్వారా పైకి వెదజల్లబడును. భూమి యొక్క వికిరణ ప్రక్రియ వలన మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల మధ్య వాయుమండలము ఎక్కువగా వేడెక్కుతున్నది. కావున, ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గరిష్ట ఉష్ణోగ్రత, ఉదయం నాలుగు గంటల నుండి సూర్యోదయం వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు రూపొందుతున్నది.

సగటు ఉష్ణోగ్రత (Mean Temperature)

ఒక ప్రదేశంలో, ఒక రోజులో (24 గంటలు) నమోదగు కనిష్ట మరియు గరిష్ట ఉష్ణోగ్రతల సరాసరిని ఆ ప్రదేశం యొక్క దినసరి సగటు ఉష్ణోగ్రత అని అంటారు. [(87°F+73°F)/2=80°F]. ఒక రోజులో నమోదుగు కనిష్ట మరియు గరిష్ట ఉష్ణోగ్రతల మధ్య గల వ్యత్యాసానికి దివాచర ఉష్ణోగ్రతా అవధి **(Diurnal range of temperature)** అని పేరు. ఒక ప్రదేశంలో ఒక సంవత్సర కాలంలో నమోదైన కనిష్ట మరియు గరిష్ట ఉష్ణోగ్రతల సరాసరికి వార్షిక ఉష్ణోగ్రత అవధి **(Annual range of temperature)** అని పేరు. ఉష్ణోగ్రత వ్యాపనమును సమోష్ణ రేఖల ద్వారా సూచిస్తారు. సమాన ఉష్ణోగ్రత కలిగిన ప్రదేశాలను గుర్తించుటకు గీయబడు ఊహారేఖలే సమోష్ణ రేఖలు.

ఈ) భూమిపై గల ఉష్ణ మండలాలు

భూమిపై వేర్వేరు చోట్ల వేర్వేరు ఉష్ణోగ్రతలు నమోదగుటకు ప్రధాన కారణం, భూమి గోళాకారంగా ఉండటమే. సూర్యుని నుండి స్వీకరించెడి ఉష్ణమును ఆధారంగా చేసుకొని భూమిని మూడు ఉష్ణ మండలాలుగా విభజింపవచ్చును. అవి: ఉష్ణ మండలము, మితోష్ణ మండలము మరియు శీతల మండలము.

1. ఉష్ణ మండలము (Torrid Zone)

కర్కాటక రేఖకు, మకర రేఖకు మధ్య ఉష్ణమండలము అమరియున్నది. ఈ ప్రదేశంలో సూర్యుని కిరణాలు లంబముగా పడుట వలన ఈ ప్రాంతము అత్యధిక ఉష్ణమును పొందుచున్నది. దీనిని అత్యుష్ణ మండలము లేదా అయన రేఖా మండలము అని కూడా పిలుస్తారు.

2. మిత ఉష్ణ మండలము (Temperate zone)

ఉత్తరార్ధ గోళమునందలి ఆర్కిటిక్ వృత్తము, కర్కాటక రేఖలకు మధ్య; మరియు

02_U2_Geo_Tel Med.indd 116 11-04-2023 12:56:17

దక్షిణార్ధగోళంలోని అంటార్కిటిక్ వృత్తము; మకర రేఖలకు మధ్యగల ప్రాంతమును మిత ఉష్ణ మండలము అని చెప్పవచ్చును. ఈ ప్రాంతంలో సూర్య కిరణాలు ఏటవాలుగా పడును. మరియు సూర్యకిరణాల పతన కోణము ధృవముల వైపు వెళ్లే కొలది తగ్గుచున్నది. కావుననే, ఈ ప్రాంతాలు మిత ఉష్ణమును పొందుతున్నాయి.

3. శీతల మండలము (Frigid Zone)

ఆర్కిటిక్ వృత్తము నుండి ఉత్తర ధ్రువము వరకు, మరియు అంటార్కిటిక్ వృత్తము నుండి దక్షిణ ధృవం వరకు వ్యాపించి యున్న ప్రాంతానికి 'శీతల మండలం' లేదా 'ధృవ మండలం' అని పేరు. అత్యల్ప ఉష్ణమును పొందుటవలన ఈ మండలము సంవత్సరమంతయు పూర్తిగా మంచుతో కప్పబడి ఉంటుంది.

ప్రపంచ అత్యధిక ఉష్ణోగ్రత

భూమిపై నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత 56.7°C (134°F). ఈ అత్యధిక ఉష్ణోగ్రత 1913 వ సంవత్సరం జూలై 10వ తేదీన అమెరికా సంయుక్త రాష్ట్రములోని కాలిఫోర్నియాలో గల గ్రీన్స్‌ల్యాండ్ పర్వత శ్రేణులందలి డెత్‌వ్యాలీ (మృత్యులోయ) వద్ద నమోదయ్యెను.

ప్రపంచ అత్యల్ప ఉష్ణోగ్రత

భూమిపై నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత −89.2 °C (−128.6 °F; 184.0 K). 1983 వ సంవత్సరం జూలై 21వ తేదీన అంటార్కిటికాలోని సోవియట్ వోస్టాక్ నిలయము వద్ద, ఈ అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైనది.

వర్షపాతము (Rainfall)

వాయుమండలంలోని నీటి ఆవిరి సంతృప్త స్థితిని పొందుట వలన, ద్రవీభవనం చెంది, నీటి బిందువులుగా భూమిపై (అవపాతము) పడుటను వర్షపాతం అని అంటారు.

జల చక్రమునందలి ప్రధాన అంశమైన వర్షము, భూమిపై వర్షించుట ద్వారా అధిక స్థాయిలో నీటిని నిల్వ చేస్తున్నది. భూమిపై గల నీటికి ప్రధాన వనరు వర్షము. వర్షపాతం మరియు ఉష్ణోగ్రత వ్యాపనాలకు మధ్య సన్నిహిత సంబంధము కలదు. సాధారణంగా, వర్షపాతము భూమధ్యరేఖా ప్రాంతాలందు ఎక్కువగా, ధృవాల వైపు వెళ్లే కొలదీ తక్కువగా లభించుచున్నది. వర్షపాతమును కొలిచే సాధనము వర్షమానిని (రెయిన్ గేజ్).



వర్షమానిని

గాలి పీడనం (Air Pressure)



అనిరాయిడ్ భారమితి

భూ ఉపరితలమునందు ఒక నిర్ణీత ప్రదేశంలోని గాలి పరిమాణమును (బరువు) వాతావరణ పీడనం లేదా గాలి పీడనం అని అంటారు. గాలి పీడనమును

02_U2_Geo_Tel Med.indd 117 11-04-2023 12:56:17



భారమితి (Barometer) ద్వారా కొలుస్తారు. సముద్ర మట్టము వద్ద ఉండే స్థిర గాలి పీడనం విలువ 1013.25 మిల్లీ బార్. భూమిపై గల అన్ని ప్రాంతాల్లోనూ ఉండే గాలి పీడనం కొలత 1.03 కి.గ్రా/చ.సెం.మీ. స్థిరమైన వాతావరణ పీడన వ్యత్యాసాల వలన, గాలి పీడనం లంబంగా, సమాంతరంగా వ్యాపించుచున్నది. దీనిని ఆధారం చేసుకుని, గాలి పీడనం అధిక పీడనము మరియు అల్పపీడనంగా వర్గీకరింపబడెను.

వాయుమండలం చుట్టూ ఉన్న ప్రాంతాల కంటే, తక్కువ గాలి పీడనం కలిగిన ప్రాంతమును అల్పపీడన ప్రాంతము అంటారు. వాయుమండలం చుట్టూ ఉన్న ప్రాంతాల కంటే ఎక్కువ గాలి పీడనం కలిగి ఉన్న ప్రాంతానికి అధిక పీడన ప్రాంతం అని పేరు. సాధారణంగా గాలి ప్రవాహాలు అధిక పీడన ప్రాంతం నుండి అల్పపీడన ప్రాంతం వైపు వీచును.

వాతావరణ పటములందు అల్పపీడన ప్రాంతమును "**L**" అను అక్షరంతో; అధిక పీడన ప్రాంతాన్ని "**H**" అను అక్షరంతో గుర్తిస్తారు. అల్ప పీడన ద్రోణిని వాయుగుండం లేదా తుఫాను గాలులు అని కూడా పిలుస్తారు. అధిక పీడన ద్రోణిని వ్యతిరేక తుఫాను గాలులు అని కూడా పిలుస్తారు. అల్పపీడన ద్రోణి వలన మేఘావృతం, సుడిగాలులు, వర్షపాతము వంటివి ఏర్పడును. అధిక పీడన ద్రోణి వలన నిర్మలమైన, ప్రశాంతమైన వాతావరణం రూపొందును. గాలి పీడన వ్యాప్తిని ఐసోబార్(సమ పీడన రేఖ) ద్వారా లెక్కిస్తారు.

స్వల్ప గాలి పీడన వ్యత్యాసాల వలన మానవులకు ఎటువంటి ప్రమాదము కలుగదు. కానీ, అత్యంత విశాలమైన భూమిపై అధిక గాలి వ్యాపనం, తుఫాను గాలులు, వర్షపాతం వంటివి సంభవించుచున్నవి. వాతావరణ పీడన వ్యాపనాన్ని ఎత్తు, వాతావరణ ఉష్ణోగ్రత, గాలి వ్యాపనం, భూభ్రమణము, నీటి ఆవిరి, తుఫాను గాలులు వంటి కారకాలు బాధించును.

02_U2_Geo_Tel Med.indd 118 11-04-2023 12:56:19

అత్యధిక గాలి పీడనం

నీకు తెలుసా?

సముద్ర మట్టమునందు నమోదైన అత్యధిక గాలి పీడనం 1083.8 మిల్లీబార్‌లు. ఇది 1968, డిసెంబర్ 31న రష్యాలోని అగటా వద్ద నమోదయ్యెను.

అత్యల్ప గాలి పీడనం

1979, అక్టోబర్ 12న పసిఫిక్ మహాసముద్రంలోని మరియానా ద్వీపమునందు గువాం సమీపములో టైఫూన్ టిప్ అనుచోట నమోదైన అత్యల్ప గాలి పీడనం 870 మిల్లీబార్‌లు.

గాలి పీడనమును కొలుచుట

వాతావరణ శాస్త్రజ్ఞులు గాలి పీడనమును లెక్కించుటకు భారమితి లేదా అనిరాయిడ్ భారమితి అను సాధనమును వినియోగిస్తారు. వాతావరణ పీడనంనందు ఏర్పడు నిరంతర మార్పులను నమోదు చేయుటకు వాయు పీడన రేఖలను (Barograms) ఉపయోగిస్తారు.

విమానములో పైకి ఎగురునప్పుడు చెవులు మూసుకున్నట్లుగా ఉండటం ఎందుకో తెలుసా?

మనం విమానములో పైకి వెళ్ళునప్పుడు మన చెవిలోని గాలి పీడనం కంటే వాతావరణ పీడనం తక్కువగా ఉండును. ఈ రెండు పీడనములను సమతాస్థితిలో ఏర్పరచుకోవడానికై చెవులలో గాలి చొరబడకుండా మూసుకున్నట్లుగా అనిపిస్తుంది. విమానం క్రిందకు దిగుతున్నప్పుడు కూడా ఇలాగే జరుగుతుంది.

ఆర్ద్రత [Humidity]

ఒక నిర్ణీత ప్రదేశంలో, నిర్ణీత సమయంలో వాయుమండలమునందు నమోదగు నీటి ఆవిరి శాతమును ఆర్ద్రత లేదా గాలిలో తేమ అని అంటారు. వాతావరణములో ఆర్ద్రత యొక్క ఘన పరిమాణము 0–5 శాతంగా ఉండును. వాతావరణ ప్రధానాంశమగు ఆర్ద్రత, ఉష్ణోగ్రతపై ఆధారపడి యుండును. అందువలననే, భూమధ్యరేఖ ప్రాంతాల నుండి ధృవాల వైపు వెళ్లే కొలది గాలిలోని ఆర్ద్రత స్థాయి తగ్గుచుండును. వాతావరణ ఆర్ద్రతను పలు రకాలుగా లెక్కింపవచ్చును. అవి: విశిష్ట ఆర్ద్రత, నిరపేక్ష ఆర్ద్రత మరియు సాపేక్ష ఆర్ద్రత.



ఆర్ద్రత మాపకము

విశిష్ట ఆర్ద్రత (Specific humidity)

ఒక నిర్ణీత పరిమాణం కలిగిన గాలిలో ఉండెడి నీటి ఆవిరి నిష్పత్తికి విశిష్ట ఆర్ద్రత అని పేరు. దీనిని గ్రాములు/ కి.గ్రా (నీటి ఆవిరి/ గాలి) తో సూచిస్తారు.

నిరపేక్ష ఆర్ద్రత (Absolute Humidity)

నిర్ణీత ఘనపరిమాణం కలిగిన గాలిలో ఉండే నీటి ఆవిరి బరువు/ ద్రవ్యరాశిని నిరపేక్ష ఆర్ద్రత అంటారు. దీనిని గ్రా/ మీ3 తో సూచిస్తారు.

సాపేక్ష ఆర్ద్రత (Relative humidity)

ఒక నిర్ణీత ఉష్ణోగ్రత వద్ద గాలిలో ఉండాల్సిన నీటి ఆవిరి పరిమాణానికి, వాస్తవికంగా ఉండే నీటి ఆవిరి పరిమాణమునకు మధ్యగల నిష్పత్తికి సాపేక్ష ఆర్ద్రత అని పేరు. దీనిని శాతంతో సూచిస్తారు.

ఆర్ద్రతను కొలుచుట

సాధారణంగా చల్లగాలిలో కంటే వేడి గాలిలో నీటి ఆవిరి శాతం ఎక్కువగా ఉంటుంది. నీటి ఆవిరి యొక్క సాపేక్ష ఆర్ద్రత 100% గా ఉన్నప్పుడు గాలి సంతృప్త స్థితిని పొందును. ఈ స్థితిలో ఉష్ణోగ్రతలు ద్రవీభవన స్థానమును [0°c] చేరుట వలన, సంతృప్త నీటి ఆవిరి మబ్బులందు మంచు బిందువులుగా

02_U2_Geo_Tel Med.indd 119 11-04-2023 12:56:20

రూపొంది, తర్వాత చల్లబడి భూమిపై వర్షముగా కురియుచున్నది. అధిక మరియు అల్ప స్థాయి ఆర్ద్రతల వలన మానవుల ఆరోగ్యం చెడిపోవును, హాని కలుగును. సాపేక్ష ఆర్ద్రత వివిధ వస్తువులు, కట్టడ నిర్మాణాలు మరియు విద్యుత్ ఉపకరణాల స్థిరత్వమును బాధించును.

గాలిలోని ఆర్ద్రతను కొలుచుటకు ఉపయోగపడు పరికరము ఆర్ద్రత మాపకము (Hygrometer).

కనుగొనుము

అధిక మరియు అల్ప ఆర్ద్రతలు మానవులపై కలిగించు ప్రభావాలను జాబితా చేయుము.

మీకు తెలుసా?

వాతావరణంలో గాలి పీడనం తగ్గుట వలన, మనం శ్వాసించెడి ఆక్సిజన్ వాయువు కూడా తగ్గును. అతి ఎత్తైన ప్రదేశాలలో గాలిలో ఆక్సిజన్ శాతం మరియు వాతావరణ పీడన శాతం అత్యంత తక్కువగా ఉండుట వలన, మానవులు ఊపిరాడకుండా మరణించుచున్నారు. కావుననే, పెద్దపెద్ద పర్వతాలను అధిరోహించెడి పర్వతారోహకులు తమ వెంట ఆక్సిజన్ సిలిండర్లను తీసుకెళుతారు. అధిక పీడన ప్రాంతం నుండి అల్పపీడన ప్రాంతానికి వెళ్ళుట వలన శ్వాసించుటకు ఇబ్బంది లేకుండా ఈ ఏర్పాట్లు చేసుకుంటారు. దీనికై ముందస్తు శిక్షణను పొందుతారు. విమానాలలో ఇలాంటి పరిస్థితిని అధిగమించుట కొరకు కృత్రిమ పీడనం రూపొందించి, ప్రయాణికులు శ్వాసించుటకు ఇబ్బంది లేకుండా చేస్తారు.

గాలి (Wind)

వాయుమండలంలోని వాయువుల సమాంతర చలనానికి గాలి లేదా పవనం అని పేరు. వాయువు యొక్క లంబ చలనానికి గాలి ప్రవాహం (Air Current) అని పేరు. పవనాలు అధిక పీడన ప్రాంతం నుండి అల్పపీడన ప్రాంతం వైపు వీచుచున్నవి. గాలి వలన ఏర్పడే పెనుగాలి దుమారాన్ని, సుడిగాలిని గ్రహింపవచ్చును. కానీ, గాలిని ప్రత్యక్షంగా చూచుటకు వీలుకాదు. పవనాలు అవి ప్రవహించెడి/ వీచెడు దిశను అనుసరించి పలు పేర్లతో పిలువబడుచున్నాయి. ఉదా: నైరుతి దిశ నుండి వీచే గాలులకు నైరుతి పవనాలు అని పేరు.

పవనాలను అవి వీచే విధానమును అనుసరించి మూడు ప్రధాన రకాలుగా వర్గీకరింపవచ్చును. అవి:

- ప్రపంచ పవనాలు [Planetary winds]
- ఋతుపవనాలు [Seasonal winds]
- స్థానిక పవనాలు [Local winds]

సంవత్సరమంతయు ఒకే నిర్ణీత దిశ నుండి వీచే గాలులకు **ప్రపంచ పవనాలు** (గ్రహ గాలులు/ శాశ్వత గాలులు) అని పేరు. ఉదా: వ్యాపార పవనాలు, పశ్చిమ గాలులు, ధ్రువ గాలులు.

కాలానుగుణంగా (ఋతువులందు) తమ ప్రవాహ దిశను మార్చుకుని వీచే గాలులను **ఋతుపవనాలు** లేదా ఋతుపవన గాలులు అని అంటారు. ఈ గాలులు వేసవికాలంలో సముద్రము నుండి నేలపైకి, శీతాకాలంలో నేల నుండి సముద్రం వైపుకు వీస్తుంటాయి.

ఒకరోజు లేదా ఒక సంవత్సరంలో, ఒక నిర్ణీత ప్రదేశంలో, నిర్ణీత కాలంలో వీచే గాలులను **స్థానిక పవనాలు** అని అంటారు. స్థానిక పవనాలకు ఉదాహరణ : సముద్ర పవనాలు మరియు భూపవనాలు.

గాలి వేగమును కొలుచుటకు ఉపయోగించు సాధనము బ్యూఫోర్ట్ స్కేలు (Beaufort). పరిశీలన అంశాల ఆధారంగా పనిచేసే ఈ పరికరం గాలి వేగమును కచ్చితంగా గణించగలదు. నేడు ప్రపంచవ్యాప్తంగా పవన వేగాన్ని లెక్కించుటకు ఈ పరికరం ఎక్కువగా వినియోగింపబడుచున్నది. 1805 వ సంవత్సరములో రాయల్ నేవీ నౌక అధికారి అయిన ఫ్రాన్సిస్ భ్యూఫోర్ట్ అనునతనిచే అభివృద్ధి చేయబడిన ఈ పరికరం మొట్టమొదట అధికారికంగా HMS బియాగల్‌చే వినియోగింపబడెను.

02_U2_Geo_Tel Med.indd 120 11-04-2023 12:56:20

మీకు తెలుసా?

అల్– బలాఖి అనబడు అరబ్బు భౌగోళికవేత్త అరబ్బు యాత్రికుల నుండి సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని ప్రపంచపు మొట్టమొదటి శీతోష్ణస్థితి పటమును (climatic Atlas) రూపొందించెను.

పవన దిశను, పవనవేగాన్ని కొలుచుట



అనిమో మీటరు

వాతావరణ వేత్తలు పవన దిశను కొలుచుటకు **వాతాదిగ్దర్శిని (wind vane)** అను పరికరమును, పవన వేగమును లెక్కించుటకు పవన **వేగ మాపకము (anemometer)** అను పరికరమును ఉపయోగించెదరు. పవన దిశను, పవన వేగాన్ని వాతావరణ పటమునందు గుర్తించుటకు పవన **దిశాసూచీని** (Wind rose) ఉపయోగిస్తారు. పవన వేగము, పవనదిశ, సూర్య కాంతి మరియు అవపాతం వంటి వాతావరణ అంశాలను నమోదు చేయుటకు **మెటీరియోగ్రాఫ్** లేదా ట్రిపుల్ రిజిస్టర్‌ను ఉపయోగిస్తారు. ఇందులో వాతావరణ అంశాలు రేఖా చిత్రాల రూపంలో నమోదు చేయబడియుండును.

మీకు తెలుసా?

బ్రెజిల్ దేశములోని చాలా ప్రాంతాలయందు పవన వేగం చాలా తక్కువగా ఉండును. ప్రపంచంలో అత్యంత తక్కువగా గాలివీచెడి ప్రాంతాలు: ఆఫ్రికాలోని గాబన్, కాంగో మరియు DR కాంగో, సుమత్రా దీవి, ఇండోనేషియా, మలేషియా.

సారాంశము

- ఒక నిర్ణీత ప్రదేశం యొక్క దినసరి వాయుమండల పరిస్థితిని వాతావరణం అంటారు. ఒక నిర్ణీత ప్రదేశంలో నమోదగు 35 సంవత్సరాల వాతావరణ సగటును శీతోష్ణస్థితి అంటారు.
- వాతావరణం మరియు శీతోష్ణస్థితులను నిర్ణయించెడి సంఘటిక అంశాలు: ఉష్ణోగ్రత, అవపాతం, వాయు పీడనం, ఆర్ద్రత మరియు పవనము.
- గాలిలోని ఉష్ణము యొక్క పరిమాణమును ఉష్ణోగ్రత అంటారు.
- ఒక నిర్ణీత ప్రదేశంలోని భూ ఉపరితలముపై ఉండే గాలి యొక్క బరువును వాతావరణ పీడనం లేదా గాలి పీడనం అని పిలుస్తారు.
- వాయువుల యొక్క సమాంతర చలనమునకు పవనము అని పేరు.

పదకోశం

Conduction	రెండు వస్తువుల మధ్య ఉష్ణ మార్పిడి	ఉష్ణవహనం
Condensation	నీటి ఆవిరి ద్రవముగా మార్పు చెందుట.	ద్రవీభవనం
Eddies	ఎత్తైన ప్రాంతాలు, భవనాలు, పర్వతాల వద్ద గాలి అడ్డగింపబడి సుడులు తిరుగుట.	సుడిగాలులు
Humidity	గాలిలోని నీటి ఆవిరి శాతం.	ఆర్ద్రత
Insolation	భూమిపై సూర్యకిరణాలు పడుట.	సౌర వికిరణం
Radiation	ఎటువంటి యానకం లేకుండా ఒక పదార్థం నుండి మరొక పదార్థంలోకి ఉష్ణ శక్తి వ్యాపించుట.	ఉష్ణ వికిరణం

02_U2_Geo_Tel Med.indd 121 11-04-2023 12:56:20

మూల్యాంకనం

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. భూ వాతావరణంలోని నైట్రోజన్ మరియు ఆక్సిజన్ శాతం.
   అ) 78% మరియు 21%
   ఆ) 22% మరియు 1%
   ఇ) 21% మరియు 0.97%
   ఈ) 10% మరియు 20%
2. ఒక ప్రదేశం యొక్క దీర్ఘకాలిక వాతావరణ సగటు____.
   అ) భూమి
   ఆ) వాతావరణం
   ఇ) శీతోష్ణస్థితి
   ఈ) సూర్యుడు
3. భూమి పొందెడు శక్తి ____.
   అ) నీటి ప్రవాహం
   ఆ) విద్యుదయస్కాంత వికిరణం
   ఇ) తరంగాలు
   ఈ) ఉష్ణం
4. సమాన వర్షపాత ప్రాంతాలను కలిపెడి ఊహా రేఖ
   అ) ఐసోథెర్మ్
   ఆ) ఐసోహెల్
   ఇ) ఐసో బార్
   ఈ) ఐసోహైట్
5. ఆర్ద్రతను కొలిచెడి పరికరము
   అ) అనిమోమీటర్
   ఆ) బారోమీటరు
   ఇ) హైగ్రోమీటరు
   ఈ) థర్మామీటరు

II. ఖాళీలను పూరించుము.

1. స్వల్ప కాలవ్యవధిలో రూపొందే వాతావరణ అంశాల మార్పును _____ అని అంటారు.
2. వాతావరణమును గూర్చి అధ్యయనం చేయు శాస్త్రము _____
3. భూమిపై నమోదైన అత్యంత అధిక ఉష్ణోగ్రత _____
4. గాలిలో ఉండాల్సిన నీటి ఆవిరికి, గాలిలో ఉన్న వాస్తవిక నీటి ఆవిరికి మధ్యగల నిష్పత్తికి _____ అని పేరు.
5. అనీమోమీటరు మరియు విండ్‌వేన్‌లను ఉపయోగించి గాలి యొక్క _____ మరియు _____ లను కొలిచెదరు.
6. సమాన ఉష్ణోగ్రతను కలిగియున్న వేర్వేరు ప్రదేశాలను గుర్తించెడి ఊహారేఖ _____

III. జతపరుచుము

1.	శీతోష్ణస్థితి	తుఫాను గాలుల ఉనికి మరియు దిశను తెలుసుకొనుట.
2.	ఐసోనిత్ (సమ హిమ రేఖ)	వాయుగుండం (చక్రవాతం)
3.	హైగ్రోమీటరు	సమాన మంచు కురియు ప్రాంతాలు
4.	రాడార్	దీర్ఘకాలిక మార్పులు
5.	అల్పపీడనం	ఆర్ద్రత

IV. సరియా? తప్పా? గుర్తించుము.

1. భూమి చుట్టూ ఆవరించి ఉన్న వాయువుల పొరను వాయుమండలము అంటారు.
2. వాతావరణము గూర్చిన అధ్యయన శాస్త్రానికి శీతోష్ణస్థితి శాస్త్రం అని పేరు.
3. సమాన సూర్యరశ్మిని గుర్తించు రేఖ ఐసోహెల్
4. అనిరాయిడ్ భారమితిని ఉపయోగించి ఆర్ద్రతను కొలుస్తారు.

02_U2_Geo_Tel Med.indd 122 11-04-2023 12:56:20

V. క్లుప్తంగా జవాబులిమ్ము.

1. వాతావరణం అంటే ఏమిటి?
2. సౌర వికిరణం అనగానేమి?
3. వాతావరణ పీడనము అనగానేమి?
4. గ్రహ గాలులు– ఒక జ్ఞాపిక వ్రాయుము.
5. సమభార రేఖలు అంటే ఏమిటి?

VI. వ్యత్యాసీకరించుము.

1. వాతావరణం మరియు శీతోష్ణస్థితి.
2. నిరపేక్ష ఆర్ద్రత మరియు సాపేక్ష ఆర్ద్రత
3. గ్రహ గాలులు మరియు ఋతుపవనాలు

VII. కారణమును తెలుపుము.

1. వాతావరణం మరియు శీతోష్ణస్థితి అనునవి వేర్వేరు అంశాలు.
2. ఎత్తుకు వెళ్లే కొలది ఉష్ణోగ్రత తగ్గును.
3. పర్వతారోహకులు పర్వతాలను ఎక్కునప్పుడు తమతో పాటు ఆక్సిజన్ సిలిండర్లను తీసుకెళ్తారు.

VIII. పరిచ్ఛేద రూపంలో జవాబులిమ్ము.

1. ఉష్ణోగ్రతను ఎట్లు కొలుస్తారు?
2. పవనముల వివిధ రకాలను వివరించుము.
3. వాతావరణ అంశాలను మరియు వాటిని కొలిచెడి పరికరాలను జాబితా చేయుము.

IX. 1. భూతాపమును తగ్గించుటకు అనువైన ఏవేని మూడు ఉపాయాలను వ్రాయము.

1. _____.
2. _____.
3. _____.

2. ప్రపంచ పటమునందు గుర్తించుము.

1. ప్రపంచ ఉష్ణ మండలాలు
2. పీడన మేఖలలు మరియు గ్రహ గాలులు

X. ప్రాజెక్టు కృత్యము

1. అంతర్జాల వనరులను వినియోగించి విండ్‌వేన్ మరియు రైన్‌గేజ్ వంటి వాతావరణ పరికరాలను రూపొందించుము.
2. మీ పాఠశాలలో ఒక నమూనా వాతావరణ నిలయాన్ని రూపొందించుము.
3. మీ పరిసరాల వాతావరణమును చక్కగా పరిశీలించి క్రింది పట్టికలో ఇవ్వబడిన వాతావరణ అంశాలను గుర్తించండి.

తారీఖు			
స్థలం & సమయం			
ఉష్ణోగ్రత			
వాతావరణ పీడనం			
అవపాత రకము & పరిమాణం			
పవన దిశ			
పవన వేగం			
ఆధారిత సమాచారం			

పరిశీలనా గ్రంథాలు

1. *Climatology an atmospheric science* John E. Oliver, John J. HIdore, 2003, person education (singapore)pte,Ltd. India branch, Delhi.
2. Goh Cheng Lelong, *Certificate Physical and Human Geography,* Goh Cheng Lelong, oxford publication (india).
3. *Climatology,* Savindra Singh, 2005, Prayag pustak bhawan, Allahabad, India.

అంతర్జాల వనరులు

1. https://www.nationalgeographic.com/
2. https://climatekids.nasa.gov/menu/atmosphere/

02_U2_Geo_Tel Med.indd 123 11-04-2023 12:56:21

అంతర్జాల కృత్యము

వాతావరణం మరియు శీతోష్ణస్థితి

ఈ కృత్యం ద్వారా ప్రపంచవ్యాప్తంగా పవన దిశ, ఉష్ణోగ్రత, ఆర్ద్రత మరియు వాతావరణం వంటి అంశాలను దృశ్య రూపంలో చూసి విషయ జ్ఞానాన్ని పొందవచ్చును.



కృత్యాచరణ:

సోపానం 1 ఇవ్వబడిన URL లేదా QR. సంకేతాన్ని ఉపయోగించి అంతర్జాల పుటకు వెళ్ళుము.

సోపానం 2 search బాక్స్‌నందు మీరున్న స్థలమును తెలుపుము (ఉదా: తిరుచిరాపల్లి)

సోపానం 3 Drag flag ను వినియోగించి మీ ప్రాంతాన్ని zoom చేయుము.

సోపానం 4 కుడివైపున గల menu లోకి వెళ్లి మీ ప్రాంతం యొక్క వాతావరణమును గూర్చి తెలుసుకొనుము.



సోపానం 1



సోపానం 3



సోపానం 2



సోపానం 4

URL:

https://www.windy.com

Mobile: https://play.google.com/store/apps/details?id=com.windyty.android

* పటములు సూచన కొరకు మాత్రమే.

* అవసరమైన సందర్భంలో Flash Player లేదా Java Script ను ఉపయోగించి అంతర్జాల తలానికి వెళ్లుము.

02_U2_Geo_Tel Med.indd 124 11-04-2023 12:56:23

అధ్యాయము - 3

జలచక్రం



అభ్యసన లక్ష్యాలు

- భూమి మీద నీటి స్థితిని గురించి అర్థం చేసుకొనుట.
- జలచక్రం యొక్క ప్రాథమిక అంశాలను గురించి తెలుసుకొనుట.
- జలచక్రం యొక్క వివిధ అంశాలను గురించి అభ్యసించుట.

FDZWC

పరిచయము

భూమిపై గల వనరులందు నీరు చాలా ముఖ్యమైన వనరు. అన్ని మొక్కలు మరియు జంతువుల మనుగడ కోసం నీరు చాలా అవసరం. త్రాగుటకే కాకుండా జంతువులను పోషించుటకు, ఆర్థిక కార్యకలాపాలకు వ్యవసాయమునకు మరియు పారిశ్రామిక అవసరాల కోసం ఉపయోగపడును. నీరు లేనిదే భూమిమీద జీవరాశులు జీవించడానికి వీలు కాదు.

భూమిపై గల నీటి శాతం

భూమి యొక్క ఉపరితలము 71% నీటిచే ఆవరింపబడి ఉన్నది. ప్రస్తుతం భూమిపై 326 మిలియన్ క్యూబిక్ మైళ్ళ నీరు కలదు. ఈ నీటి పరిమాణమును చూచుట అతి కష్టము. భూ ఉపరితలంలో గల నీరు ఎక్కువ భాగం లవణీయత కలిగిన సముద్రం మరియు మహాసముద్రములలో కలదు. ఇందులో ఉప్పు నీరు 97.20% మరియు పరిశుభ్రమైన నీరు 2.80% కలదు. ఇందులో 2.20% భూ ఉపరితలముపైనను, 0.60% భూగర్భంలోను పరిశుభ్రమైన నీరు లభించుచున్నది. 2.20% ఉపరితల నీటిలో 2.15% మంచు గడ్డలు మరియు హిమనీ నదాలుగాను, 0.01% సరస్సులు మరియు ప్రవాహములలోను మరియు 0.04% ఇతర రూపంలో కలదు. భూగర్భ జలము నుండి 0.60% మాత్రమే ప్రస్తుతం సాంకేతిక పద్ధతిలో సేకరింపబడుచున్నది.



భూమిపై గల నీరు

02_U3_Geo_Tel Med.indd 125 11-04-2023 12:58:20

నీరు మానవులకు ఉపయోగపడు చాలా ముఖ్యమైన వనరు. మన దేశం మూడు రకాల నీటి వనరులను పొందియున్నది. అవి: 1. వర్షపాతము 2. భూగర్భ జలము 3. ఉపరితల జలము

భూ ఉపరితల నీటి పరిమాణ పట్టిక

నీటి ఆధారములు	నీటి పరిమాణము (ఘనపు మైళ్ళు)	శాతము
సముద్రములు మహా సముద్రాలు మరియు అఖాతములు	321,000,000	96.54
మంచు కొండలు, మంచు గడ్డలు, హిమనీ నదులు	5,773,000	1.74
భూగర్భ జలము	5,614,000	1.69
మట్టిలో తేమ	3,959	0.001
నేలమంచు	71,970	0.022
సరస్సులు	42,320	0.013
వాయుమండలము	3,095	0.001
చిత్తడి నేల జలం	2,752	0.0008
నదులు	509	0.0002
జీవ జలము	269	0.0001

(ఆధారము: *Shiklomanov,* 1993)

జలచక్రము

జలశాస్త్రం (హైడ్రాలజి) అనేది భూమిపై లభించెడి నీటి ఆధారము, విస్తీర్ణము, చలనము (ప్రవాహం) మరియు నీటి ధర్మాలను గూర్చి అధ్యయనం చేయు శాస్త్రం. భూమిపై అన్ని చోట్ల నీరు సమానంగా దొరకదు. కొన్ని చోట్ల ఎక్కువగాను, కొన్ని చోట్ల తక్కువగాను ఉండును.

జలచక్రం అనునది సూర్యుని మీద ఆధారపడిన విశ్వవ్యాప్తి ప్రక్రియ. నీరు మహాసముద్రముల నుండి వాయు మండలమునకు, వాయుమండలము నుండి భూమికి, భూమి నుండి సముద్రాలకు వ్యాప్తిచెందెడి ప్రక్రియకు జలచక్రం అని పేరు. ఈ జలచక్రములో నీటి పరిమాణం మారుట లేదు. నీటి వ్యాపనము కాలము మరియు స్థలమును బట్టి మారును.

ఉపరితల నీరు భాష్పీభవనం చెందును. మరియు మొక్కల యందు భాష్పోత్సేకం జరుగును. (Transpiration) నీటి ఆవిరి అధిక ఎత్తు వద్ద ఘనీభవించును. వాతావరణంలో మేఘాలు కరిగి వర్షముగా వర్షించును. ఈ వర్షపు నీటి ప్రవాహాన్ని వర్షపాతం అని పిలుతురు. కొంత భాగం నీరు భూమి లోపల పొరలకు ఇంకి, భూగర్భజలంగా నిలిచియుండును.

సహజంగా జరిగెడి నీటి భ్రమణ ప్రక్రియ జలచక్రం అనబడును. జలచక్ర ప్రక్రియ మూడు రకాలుగా జరుగుచున్నది. అవి : **1. భాష్పోత్సర్జనము 2. అవపాతం (వర్షపాతం) 3. ప్రవాహం**



జలచక్రము

జలచక్రము అంశాలు

జలచక్రములో 6 ముఖ్యమైన అంశాలు కలవు. అవి: 1. భాష్పోత్సర్జనము (Evapotranspiration), 2. ద్రవీభవనము (Condensation), 3. వర్షపాతము (Precipitation), 4. వడపోత (Infiltration), 5. అంతఃస్రావము (Percolation), 6. జల ప్రవాహము (Runoff).

భాష్పోత్సర్జనము

భూ ఉపరితలంపై జలము ఆవిరి అగుట ద్వారా మరియు వృక్షాల భాష్పోత్సేక ప్రక్రియ ద్వారా భూమి కోల్పోవు నీటి పరిమాణము మొత్తానికి "భాష్పోత్సర్జనము" అని పేరు. భూమిపై మరియు పంట భూములలో భాష్పోత్సేకం మరియు

02_U3_Geo_Tel Med.indd 126 11-04-2023 12:58:21

ఆవిరియగుటను నిర్ణయించడం చాలా కష్టం. అందువలన అది సమిష్టిగా భాష్పోత్సర్జనం అని చెప్పబడును. భాష్పీభవనం మరియు భాష్పోత్సేకమును గురించి క్రింది అంశాల ద్వారా స్పష్టంగా గ్రహింపవచ్చును.

JQ4TE

అ. భాష్పీభవనము (Evaporation)

ద్రవరూపంలోని నీరు ఆవిరిగా మార్పు చెందు ప్రక్రియను భాష్పీభవనము అని అందురు. నీటిని మరిగించినప్పుడు 100°C (212°F) వద్ద మాత్రమే ఆవిరి అగును అనునది మనకు తెలుసు. అయితే వాస్తవంగా 0°C (32°F) వద్ద కూడా ఈ ప్రక్రియ నెమ్మదిగా జరుగును. నీరు ఆవిరి అగుటకు ముఖ్య కారణం – వాతావరణంలోని ఉష్ణోగ్రత. ఉష్ణము మరియు ఆవిరికి మధ్య అనులోమానుపాత సంబంధము కలదు. భూ ఉపరితల భాగంలో విస్తరించియున్న నీరు, గాలి మరియు ఉష్ణోగ్రత మొదలగు కారకాలు నీటి ఆవిరి శాతమును బాధించుచున్నవి.

వాతావరణము భాష్పీభవనము ద్వారా మహాసముద్రాలు, సముద్రాలు, నదులు మరియు సరస్సుల నుండి 90 శాతం తేమను, భాష్పోత్సేకం ద్వారా 10 శాతం తేమను గ్రహించుచున్నది.



భాష్పోత్సర్జనము

ప్రపంచ స్థాయిలో ఎంత పరిమాణంలో నీరు ఆవిరి అగుచున్నదో, అదే పరిమాణములో నీటిని వర్షపాత రూపంలో పొందుచున్నాము. కానీ భౌగోళికంగా ఈ ప్రక్రియలు మారుతున్నది. మహా సముద్రంలో భాష్పీభవనం అధికముగాను, వర్షపాతం తక్కువగాను ఉన్నది. గాలి అధికంగా ఉన్న కాలము కంటే, గాలి తక్కువగా ఉన్న కాలంలో నీరు ఆవిరగుట తక్కువగా జరుగును. గాలి తక్కువగా నుండు కాలంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో నీటి ఆవిరి ఆగిపోతుంది. గాలి ఎక్కువగా వీచు కాలములో పొడి గాలి నీటి ఆవిరిని వెలుపలికి పంపి ఎక్కువగా భాష్పీభవనము చెందుటకు దారి చూపును.

మీకు తెలుసా?

భాష్పీభవనం రేటు ఎక్కువగు విధానం

- వాయు వేగము అధికమైనప్పుడు
- ఉష్ణోగ్రత అధికమైనప్పుడు
- ఆర్ద్రత (humidity) తగ్గినప్పుడు
- భూమి పైన నీటి నిల్వ ప్రదేశములు అధికమైనప్పుడు.

ఆ. భాష్పోత్సేకము (Transpiration)

భాష్పోత్సేకము అనునది స్థావరముల ద్వారా నీటిని ఆవిరి రూపముగా వాయు మండలమునకు విడుదల చేయు చర్య అగును. ఎక్కువగా గ్రహించిన నీటిని స్థావరములు భాష్పీభవనం చేయును. ఉష్ణోగ్రత, గాలి మరియు ఆర్ద్రత వంటివి భాష్పీభవనమును ప్రభావితం చేయును. సహజ వృక్షజాలము మరియు పంటసాగు పద్ధతులు కూడా భాష్పోత్సేకమును బాధించుచున్నది.

ఇ. ద్రవీభవనము (నీటి సంక్షేపణం)

నీటి ఆవిరి నీరుగా మారు ప్రక్రియను ద్రవీభవనము అందురు. వాయు మండలములో వెచ్చని గాలి పైకి వెళ్ళి చల్లబడి ఆవిరిని నిలబెట్టుకోగల సామర్థ్యమును కోల్పోవును. ఆవిరి చెందిన నీరు సంకోచం చెంది మేఘాలుగా మారును. తర్వాత జలచక్రం ద్వారా నీరుగా మారి భూమికి వచ్చి చేరును. నీరు ద్రవీభవించుట ఆవిరి అగుట యొక్క వ్యతిరేక చర్య అగును.

02_U3_Geo_Tel Med.indd 127 11-04-2023 12:58:21

ద్రవీభవన రూపములు

మంచు, తుహినం, పొగమంచు, పొడివాన మరియు మేఘములు అనునవి నీటి ద్రవీభవన రూపాలు.

అ) మంచు : నీటి బిందువులు భూమి ఉపరితలములోని చల్లటి వస్తువులపై పడినపుడు నీటి ఆవిరి చల్లబడి మంచు ఏర్పడును. వస్తువుల ఉష్ణోగ్రత మంచు బిందువుల ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్నచో మంచు ఏర్పడును.

ఆ) తుహినం : ఒక వస్తువు యొక్క చల్లని ఉపరితలముపై నీటి ఆవిరిని నిక్షేపించడం ద్వారా ఏర్పడిన స్ఫటికాలను దట్టమైన మంచు (తుహినం) అందురు. వస్తువుల యొక్క ఉష్ణోగ్రత ఘనీభవన స్థానము కన్నా తక్కువ అయినప్పుడు దట్టమైన మంచు ఏర్పడును.

ఇ) పొగమంచు : గాలిలోని తేమ సంకోచం చెంది నీటి బిందువులుగా మారుటనే పొగమంచు అందురు. ఇది భూ ఉపరితలం నుండి 1000 m లేక 10 km కన్నా తక్కువ ఎత్తులో ఉండును. పొగమంచులో 10 కి.మీ ఎత్తు వరకు విమానాలను నడపవచ్చును.

ఈ) పలుచటిపొగమంచు (పొడి తూర) : గాలిలో ఉన్న తేలియాడు చిన్న నీటి బిందువులే పొడితూర అనబడును. గాలిలో ఉండు నీటి ఆవిరి వేగంగా చల్లబడి కంటికి కనిపించు చిన్న నీటి బిందువులుగా మార్పు చెందును. ఇది మంచు కన్నా తేలికగా ఉండును.

మీకు తెలుసా?

- నీటి సంక్షేపణం అనగా గాలిలోని నీటి ఆవిరి చల్లబడి, సంతృప్త స్థితిని పొందుట.
- చల్లని గాలి కంటే వేడి గాలిలో నీటి ఆవిరి ఎక్కువగా ఉండును.
- ఉష్ణోగ్రత తగ్గినప్పుడు గాలి సంతృప్త స్థితిని పొందుచున్నది.

ఉ) మేఘములు : మేఘములు వాయు మండలంలోని చిన్న చిన్న నీటి బిందువులు, చిన్నచిన్న నీటి రేణువులు కలిగి తేలికగా ఉండును. నీటి బిందువులు 2 మైక్రాన్ నుండి 100 మైక్రాన్ పరిమాణమును కలిగి ఉండును. 100 కంటే ఎక్కువ పరిమాణం ఉన్నచో, అవి నీటి బిందువులుగా మారును.

అవపాతము

మేఘాల నుండి భూమి ఉపరితలముపై కురియు అన్ని రకాల నీటి రూపాలను అవపాతము అందురు. మంచు స్ఫటికాలు మరియు మేఘములోని నీటి రేణువులు కలిసి పెద్దదగుట వలన వాయు మండలం ద్వారా అవపాతముగా కురియును.

అవపాతము యొక్క రూపాలు

ఒక ప్రదేశం యొక్క వాతావరణం లేదా శీతోష్ణస్థితి అవపాత రూపమును నిర్ధారించుచున్నది. ఉష్ణమండల ప్రాంతాల్లో వర్షము లేదా మంచు రూపంలో అవపాతం జరుగును. శీతల ప్రదేశాలందు మంచు లేదా మంచు గడ్డల రూపంలో అవపాతం జరుగును. అవపాతమునందలి పలు రకాలు (రూపాలు): వర్షం, రాళ్ళ వర్షం, హిమ వర్షం, వడగండ్ల వర్షం మరియు హిమపాతం.

వర్షము : వర్షము అనునది అవపాతములోని ఒక ముఖ్యమైన రకము. ఈ అవపాతము నీటి బిందువులుగా పడుట వలన వర్షము అందురు. అవపాతములో నీటి బిందువుల పరిమాణం 0.5 మిల్లీ మీటర్ల కన్నా ఎక్కువగా ఉన్న వర్షమనియు 0.5 మిల్లీ మీటర్ల కన్నా తక్కువగా ఉన్నచో తుంపర వర్షమనియు అందురు. సాధారణముగా తుంపర వర్షము స్ట్రాటస్ మేఘాల నుండి కురియును.

రాళ్ళ వర్షము : నీటి బిందువులతో కలిసి 5 మిల్లీమీటర్ల కన్నా తక్కువ పరిమాణం గల మంచుబిందువులు కురియుటను రాళ్ళ వర్షము అందురు. వాతావరణంలో ఉష్ణోగ్రత 0°C కన్నా తక్కువ ఉన్నప్పుడు రాళ్ళ వర్షం కురియును.

హిమవర్షము (మంచుగడ్డ) : కొన్ని సందర్భాలలో వర్షపు బిందువులు తడి గాలిలో

02_U3_Geo_Tel Med.indd 128 11-04-2023 12:58:21

పడునపుడు, ఘనీభవించక చల్లని భూ ఉపరితలంపై పడినప్పుడు ఘనీభవించును. దీనినే హిమవర్షము అందురు. సాధారణంగా ఈ వర్షంలో నీటి బిందువుల పరిమాణం 0.5 మిల్లీ మీటర్ల కన్నా ఎక్కువగా ఉండును.

వడగండ్ల వర్షము : నీటి బిందువులతో కలిసి 5 మిల్లీమీటర్ల కన్నా ఎక్కువ పరిమాణంలో మంచు బిందువులు కురియుటను వడగండ్ల వర్షం అందురు. వడగండ్లు "కుములోనిమ్ బస్' (cumulonimbus)మేఘాలలో మాత్రమే ఉరుముల సందర్భాలలో ఏర్పడును.

హిమపాతము : మేఘాలలో ఉష్ణోగ్రత తగ్గుట వలన, నీటి ఆవిరి చల్లబడి అప్పుడప్పుడు నేరుగా మంచుగడ్డలుగా మారును. ఈ హిమపాతము బూజువలే పొడి జల్లులుగా (powdery) కురియును. ఎత్తైన పర్వత ప్రాంతాలు మరియు ధృవ ప్రాంతాలందు హిమపాతం సర్వసాధారణంగా కనబడును.


వర్షము


వడగండ్లు


హిమపాతము


రాళ్ళవర్షం


మంచు

అవపాతము – వివిధ రకాలు

వడపోత



వడపోత విధానం

భూ ఉపరితలంపై నుండి మట్టి పొరలలోకి నీరు చేరుటను నీటి వడపోత అందురు. నీరు మట్టిలో చొరబడుట వలన మన్ను తాత్కాలికంగా నీటిని నిల్వ చేసి మట్టిలో గల జీవరాశులకు, స్థావరములకు అందించును. వర్షపు నీరు జలాశయముల నుండి భూగర్భంలోని రాతి పొరలలో నిల్వ యుండును. ఈ విధముగా చేరిన నీరు ఊటల నుండి మరియు లోతైన పర్వత ప్రాంతముల నుండి భూ ఉపరితలమునకు వచ్చి చేరును. భూగర్భంలో తక్కువ శాతం నీరు నిల్వ వుండుట వలన దానిని భూగర్భజలం అందురు. నీరు చొరబడు శాతమును మట్టి స్వభావము, మట్టి పైభాగములో కనబడు స్థావరములు, మట్టిలో గల తేమ, శీతోష్ణస్థితి మరియు వర్షపాతము మొదలగునవి తీర్మానించును.

అంతఃస్రావం



అంతఃస్రావ ప్రక్రియ

మట్టి మరియు రాతి పొరల గుండా నీరు వడపోత చెంది భూమిలోపలకు చేరుటను "అంతఃస్రావం"

02_U3_Geo_Tel Med.indd 129 11-04-2023 12:58:22

అంటారు. భూఉపరితలం వద్ద జరిగెడి ఈ ప్రక్రియ ద్వారా నీరు మట్టిలోకి మరియు స్థావరాల వేర్లకు అందించబడును. అంత:స్రావ ప్రక్రియ వడపోత జలమును మట్టి మరియు రాతిపొరల ద్వారా లోనికి పంపుట వలన భూగర్భ జలము ఏర్పడును. నీరు సంతృప్త ప్రదేశాల నుండి అసంతృప్త ప్రదేశాలకు అంతఃస్రావ ప్రక్రియ ద్వారా తరలింపబడును.

ప్రవాహ జలం

గురుత్వాకర్షణ బలం వలన భూ ఉపరితలంపై ప్రవహించు నీటిని ప్రవాహ జలం అంటారు. ప్రవాహ జలం ద్వారా ఉపరితల నీరు మరియు భూగర్భజలం పునరుద్ధించబడుతున్నాయి. నీటి చొరబాట్ల ద్వారా భూమిలోకి నీరు ఇంకి, నిలిచి ఉంటుంది. "భూమి యొక్క ఉపరితలం నీరు, నదులు మరియు నీటి సంగ్రహాలకు ప్రవాహ జలం వెళుతుంది. వర్షపాతం, మంచు కురవడం, నీటిపారుదల మరియు ఇతర వనరుల నుండి గ్రహించిన నీరు జల విద్యుత్ మరియు జలవనరులకు ముఖ్యమైన అంశంగా చెప్పవచ్చు.

కెన్యాన్లు, గోర్జెస్ మరియు ఇతర భూస్వరూప నిర్మాణాలకు, మట్టికోతకు ప్రవాహ జలమే కారణం. వర్షపాతం, మట్టిరంధ్రాలు, అడవులు మరియు నేలవాలు వంటి అంశాలపై ప్రవాహ జల పరిమాణం ఆధారపడియుండును. భూమిపై పడు వర్షపాతంలో 35 శాతం సముద్రం లేదా మహాసముద్రాల్లో, మిగిలిన 65% నీరు భూమిలోనికి పీల్చుకొనబడుచున్నది.



ప్రవాహ జల ప్రక్రియ

జల ప్రవాహ రకాలు

వర్షపాతం మరియు ప్రవాహ ఉత్పత్తి ప్రక్రియల మధ్య గల అంతరం ఆధారంగా ప్రవాహ జలాన్ని మూడు రకాలుగా చెప్పవచ్చును.

i) **ఉపరితల ప్రవాహ జలం :** వర్షము కురిసిన తరువాత నేలపై ప్రవహించెడి వర్షపు నీటిలో ఒక భాగం. చొరబాటు కంటే వర్షపాతం అధికంగా ఉన్నప్పుడు ఇది సంభవిస్తుంది. నేలపై అధికంగా నిలిచిన నీరు క్రమేణా, ఒక చోట నుండి మరో చోటుకు పయనించును. దీనిని ఉపరితల ప్రవాహ జలం అని పిలుస్తారు. ఎందుకంటే ఇది నదులు, చిన్న ప్రవాహాలు మరియు మహాసముద్రాలతో కలుస్తుంది.

ii) **అంతర్భౌమ ప్రవాహ జలం :** ఉపరితల ప్రవాహానికి అడుగున నీటి ప్రవాహం పార్శ్వ దిశలో కదులుతుంది. ఇది నదులు మరియు మహాసముద్రాలతో కలవదు. ప్రాథమిక నీటి ప్రవాహాన్ని సాధారణంగా తటస్థ ప్రవాహంగా సూచిస్తారు.

iii) **అడుగు తల ప్రవాహ జలం :** సంతృప్త నీటి నిలయం నుండి నీటి కాలువ ద్వారా ప్రవహించెడి మిగులు నీటిని అడుగు తల ప్రవాహ జలం అంటారు. భూగర్భ నీటి మట్టం కంటే నీటి ప్రవాహ మార్గపు ఎత్తు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇది కొనసాగును. వర్షపాతంలేని కాలంలో ఇది భూగర్భ జలం ద్వారా సంతృప్తతను పొందును.

మీకు తెలుసా? జల విజ్ఞానశాస్త్ర కొలత ప్రమాణాలు

- భాష్పీభవనం – అంగుళం (లేదా) సెం.మీ.
- నీటి వడపోత – అంగుళం (లేదా) సెం.మీ/గం
- వర్షపాతం – అంగుళం (లేదా) మి.మీ (లేదా) సెం.మీ.
- నీటి ప్రవాహం – అంగుళం (లేదా) మి.మీ (లేదా) సెం.మీ.
- నీటి ప్రవాహ రేటు – ఘన అడుగులు/సెకండ్లు
- నీటి ఘనపరిమాణం – ఎకరా అడుగులు (లేదా) ఘన అడుగులు
- నీటి నిల్వ– ఘన అడుగులు (లేదా) ఎకరా అడుగులు

02_U3_Geo_Tel Med.indd 130 11-04-2023 12:58:22

సారాంశము

- భూమి యొక్కప్రధానాంశాలలో నీరు ముఖ్యమైనది. జీవరాశులు మరియు స్థావరాల మనుగడకు నీరే ఆధారం.
- భూ వైశాల్యంలో 71% నీరు కలదు. ఇందులో 2.80% స్వచ్ఛమైన నీరు, 97.20% ఉప్పునీరుగా (మహాసముద్రాలు, సముద్రాలలో) ఉన్నది.
- నీటి చక్రం అనునది ఒక విశ్వవ్యాప్త ప్రక్రియ. నీరు సముద్రం నుండి వాతావరణంలోనికి, వాతావరణం నుండి భూమికి, భూమి నుండి సముద్రంలోకి నిరంతరంగా ప్రవహించేడి ప్రక్రియయే "జలచక్రము".
- జలచక్రము నందు ఆరు అంశాలు కలవు. అవి: భాష్పోత్సర్జనం, ద్రవ సంక్షేపణం, అవపాతం, వడపోత, అంతఃస్రావం మరియు ప్రవాహ జలం.
- ఉష్ణమండల ప్రదేశాలందు అవపాతం చెందెడి వర్షము మంచు, రాళ్ళవాన, పొగమంచు, వడగండ్లు, పలుచటి మంచు వంటి రూపములలో భూమిపై వర్షించు చున్నది.
- భూ ఉపరితలంనందలి మట్టి పొరలలోనికి నీరు ఇంకిపోవు ప్రక్రియకు "నీటి వడపోత" అని పేరు. తద్వారా భూమిలో నీరు సేకరింపబడి మట్టిలో, భూమిపై గల స్థావరాలకు, జీవరాశులకు అందింపబడుచున్నది.

పదకోశం

జలమయశిలాస్తరం	నీటిని నిల్వయుంచుకొనెడి శిలలు మరియు శిలాస్తర అంశాలతో (కంకర, ఇసుక, బురద) ఈ నీటి పొర భూగర్భంలో ఉండును.	Aquifer
భాష్పోత్సర్జనము	నీరు భూ ఉపరితలంపై భాష్పీభవనం ద్వారా, వృక్షాలలో భాష్పోత్సేకం ద్వారా నీటి ఆవిరిగా మార్పుచెందు ప్రక్రియ.	Evapotranspiration
వడపోత	భూ ఉపరితలంలోని నీరు భూమిలోని శిలలు మరియు మట్టిలోకి చొరబడుట.	Infiltration
అంతఃస్రావం	మట్టిలోని రంధ్రాల ద్వారా నీరు నేలలోకి మెల్లగా చొరబడుట.	Percolation
అవపాతం	వాతావరణమునందలి ద్రవీభవన పదార్థాలు భూమిపై వర్షించుట.	Precipitation
ప్రవాహ జలం	అవపాతం కారణంగా భూ ఉపరితలంపై నీరు ప్రవహించుట.	Runoff

మూల్యాంకనము

I. సరియైన సమాధానం ఎన్నుకొనుము

1. నీరు సముద్రముల నుండి వాతావరణమునకు, వాతావరణము నుండి భూమికి మరియు భూమి నుండి సముద్రమునకు చేరుటను _____అని పిలుతురు.
   అ) నదీ చక్రము ఆ) జలచక్రము
   ఇ) రాతి చక్రము ఈ) జీవిత చక్రము
2. భూమిలో పరిశుభ్రమైన నీరు _____ శాతము కలదు.
   అ) 71% ఆ) 97.20%
   ఇ) 2.80% ఈ) 0.60%
3. నీరు వాయు రూపము నుండి ద్రవ రూపమునకు మారుటను _____ అని అందురు.
   అ) ద్రవీభవనము ఆ) భాష్పీభవనము
   ఇ) ఉత్పతనం ఈ) వర్షపాతము
4. నీరు భూ ఉపరితలము ద్వారా నదులు, సరస్సులు, చెరువులు మరియు మహాసముద్రములకు ప్రవహించు పద్ధతిని _____ అందురు.
   అ) ఘనీభవించడం ఆ) భాష్పీభవనము
   ఇ) భాష్పోత్సేకం ఈ) ప్రవాహ జలం

02_U3_Geo_Tel Med.indd 131 11-04-2023 12:58:22

5. నీరు స్థావరముల పత్రరంధ్రాల ద్వారా ఆవిరిగా మారుటను _____ అందురు.

అ) భాష్పోత్సేకము ఆ) ఘనీభవించుట

ఇ) నీటి ఆవిరి ఈ) అవపాతం

6. పరిశుభ్రమైన త్రాగు నీటిని _____ అందురు.

అ) భూగర్భ జలము ఆ) ఉపరితల నీరు

ఇ) మంచినీరు ఈ) ఊట నీరు

II. ఖాళీలను పూరింపుము.

1. వాతావరణములోనున్న నీటి ఆవిరి యొక్క పరిమాణమును _____ అని పిలుతురు.
2. నీటి చక్రములో _____ దశలు ఉండును.
3. వాయుమండలము నుండి భూమిపై పడునట్టి అన్ని రకాల ద్రవ రూపాలకు _____ అని పేరు.
4. 0.5 మిల్లీ మీటర్ల కంటే తక్కువగా ఉన్న వర్షపాతమును _____ అందురు.
5. పొగమంచు _____ కంటే ఎక్కువ సాంద్రత కలిగియుండును.

III. జతపరుచుము

1.	స్థావరములు	మేఘములు
2.	ద్రవీభవనము	వడగండ్ల వాన
3.	మంచు మరియు వర్ష బిందువులు	భూ ఉపరితలము
4.	నీరు చొరబాటు	భాష్పోత్సేకం

IV. సరియైన కథనమును గుర్తించుము

1. భాష్పీభవనము అనునది
   i. నీటి ఆవిరి నీరుగా మారు ప్రక్రియ.
   ii. నీరు నీటి ఆవిరిగా మారు ప్రక్రియ.
   iii. నీరు 100°C ఉష్ణోగ్రత వద్ద మరుగుచున్నది. అయితే, అది 0°C ఉష్ణోగ్రత వద్ద ఆవిరిగా మారుటకు ప్రారంభమగును..
   iv. భాష్పీభవనం మేఘాలు ఏర్పడుటకు బాధ్యత వహించును.

అ) i, iv సరి

ఆ) ii సరి

ఇ) ii, iii సరి

ఈ) అన్నియూ సరి

V. తప్పా? ఒప్పా? గుర్తించుము.

1. నీరు 212°F వద్ద మరుగుచున్నది. కానీ అది 32°F వద్ద ఆవిరి చెందుట ప్రారంభమగును.
2. పొగమంచు అనగా గాలిలో రూపొందు చిన్న నీటి బిందువులు.
3. అంతర్భౌమ ప్రవాహము, సాధారణ అంతర ప్రవాహము అనబడుచున్నది.

VI. క్లుప్తంగా జవాబులిమ్ము

1. జలమయ శిలాస్తరం (aquifer) గూర్చి లఘు వ్యాఖ్యను వ్రాయుము?
2. జలచక్రమును నిర్వచింపుము.
3. మంచు బిందువులు ఏ విధంగా ఏర్పడుచున్నవి?
4. ఉపరితల నీటి ప్రవాహము గూర్చి ఒక లఘు వాఖ్యను వ్రాయుము.

VII. కారణములు తెలుపుము

1. అచ్ఛిద్ర నేల ప్రాంతాల్లో నీటి వడపోత చాలా తక్కువగా ఉంటుంది. నీటి ఊటలు ఉండవు.
2. భూమిపై పరిశుభ్రమైన నీరు చాలా తక్కువగా ఉన్నది.
3. ధృవ ప్రాంతములలోను, పర్వత ప్రాంతములలోను సాధారణంగా మంచు కురియును.

VIII. విపులంగా జవాబులిమ్ము

1. జలచక్రము యొక్క వివిధ దశలను వివరింపుము.
2. భాష్పీభవనము మరియు భాష్పోత్సేకం మధ్య గల భేదములను తెలుపుము.
3. వర్షపాతంలోని వివిధ రకములను గురించి వివరించుము.
4. నీటి ప్రవాహము మరియు రకములను గూర్చి వివరించుము.

02_U3_Geo_Tel Med.indd 132 11-04-2023 12:58:22

కృత్యము

క్రింద ఇవ్వబడిన జలచక్ర పటములో విడిచిపెట్టిన అంశములను కనుగొని సరైన చోటులో వ్రాయుము.



పరిశీలన గ్రంథాలు

1. Davie, T. (2008). *Fundamentals of Hydrology* (Second Edition – Routledge Fundamentals of Physical Geography Series). Routledge - Taylor & Francis Group, New York.
2. Musy, A. and Higy, C. (2011). *Hydrology: A Science of Nature Science* Publishers, Enfield.
3. Raghunath, H.M. (2006). *Hydrology – Principles, Analysis and Design* (Revised Second Edition). New Age International (P) Limited, Publishers, New Delhi.
4. Rakhecha, P.R. and Singh, V.P. (2009). *Applied Hydrometeorology,* Springer Publishing Company, Dordrecht and Capital Publishing Company, New Delhi.
5. Viessman, W. (Jr), Lewis, G.L. (2003). *Introduction to Hydrology* (Fifth Edition). Prentice - Hall of India Private Limited, New Delhi.

అంతర్జాల వనరులు

1. http://www.fao.org/docrep/X0490E/x0490e04.htm.
2. https://www.sciencelearn.org.nz (University of Waikato).
3. https://cals.arizona.edu/azmet/etowhat1.pdf.
4. https://pmm.nasa.gov/education/sites/default/files/lesson_plan_files/evaporation_investigation_lesson_plan.pdf.
5. https://www.watereducation.org/aquapedia - background/runoff.

02_U3_Geo_Tel Med.indd 133 11-04-2023 12:58:23

అధ్యాయము - 4

వలసలు మరియు పట్టణీకరణం



అభ్యసన లక్ష్యాలు

- వలసల అర్థము, కారణములను మరియు ఫలితములను అధ్యయనము చేయుట.
- వలసల రకములను తెలుసుకొనుట.
- పట్టణీకరణ భావనను వివరించుట.
- పట్టణీకరణ ఆవిర్భావము మరియు అభివృద్ధిని తెలుసుకొనుట.
- పట్టణీకరణ సమస్యలను అర్థము చేసుకొనుట.

పరిచయము

రాజేష్ మరియు సురేష్ పాఠశాల యందు క్రొత్తగా చేరిన విద్యార్థులు. వీరికి ఎనిమిదవ తరగతిలో 'అ' విభాగము కేటాయించబడినది. వీరికి తరగతి ఉపాధ్యాయురాలు మరియు విద్యార్థులు స్వాగతం పలికిరి. "మీరు ఈ రోజు ఇద్దరు క్రొత్త స్నేహితులను పొందుతున్నారు" అని ఉపాధ్యాయురాలు విద్యార్థులతో చెప్పెను. "మీరందరూ మీ పేరు, ఊరు, ఎచ్చటినుండి వస్తున్నారో తెలిపి, మిమ్మల్ని మీరు పరిచయం చేసుకొనండి" అని చెప్పెను. విద్యార్థులు మొదటి వరుస నుండి పరిచయం చేసుకొనుటకు ప్రారంభించిరి. రాజేష్ మరియు సురేష్ రెండో వరుసలో కూర్చొని ఉన్నారు. రాజేష్‌కు తనను పరిచయం చేసుకొనే వంతు వచ్చినప్పుడు "నా పేరు రాజేష్, మా అమ్మ ఈ పాఠశాలకు బదిలీ కావడంతో మేము చెన్నై నుండి ఈ ఊరికి వలస వచ్చాము" అని చెప్పెను. తదుపరి సురేష్ తన పరిచయ సమయమందు "నా పేరు సురేష్, పుదుప్పట్టి గ్రామము నుండి వచ్చుచున్నాను. మా ఊరు ఈ పాఠశాల నుండి సుమారు 5 కిలోమీటర్ల దూరములో ఉన్నది అని తెలిపి, ఉపాధ్యాయురాలిని చూసి మేడమ్, రాజేష్ చెప్పిన 'వలస' అను పదమునకు అర్థం తెలపండి" అని అడిగెను. అందుకు ఉపాధ్యాయురాలు "సరే, ఈ పాఠంలో మీకు వలస వెళ్ళడం గురించి విపులముగా వివరించెదను" అని చెప్పెను.

వలసలు

వలసలను గురించి నిపుణులు పలు విధములుగా నిర్వచించిరి. సాధారణంగా, ఒక వ్యక్తి లేక ఒక సమూహము శాశ్వతముగాను లేక తాత్కాలికముగాను తమ నివాస స్థలమును మార్చుటనే 'వలస' అని అందురు. కాబట్టి, వలసలు అనగా ప్రజలు ఒక చోట నుండి మరొక చోటికి స్థానభ్రంశము చెందుటను సూచించుచున్నది.



వలసపోవుట

02_U4_Geo_Tel Med.indd 134 06/04/2024 15:05:28

వలసలు రెండు భౌగోళిక ప్రదేశములకు మధ్య జరుగు జనాభా స్థానభ్రంశము. ఇవి సాధారణంగా నివాసస్థలములలో ఒక శాశ్వత మార్పును ఏర్పరచును.

సాంఘిక శాస్త్రపు అతిముఖ్య అంశములలో మానవ వలస ఒకటి. ఇది ప్రాచీన కాలం నుండే మానవ జాతితో దగ్గరి సంబంధం కలిగి ఉన్నది. వలస అనునది మానవ జీవితపు ప్రారంభకాలము నుండే అతి ముఖ్యమైన అంశముగా ఉండినది. ప్రాచీన కాలమందు ప్రజలు ఆహార సేకరణ కొరకు వలసపోయిరి. చాలా మంది ప్రజలు అడవిలో నివసించడంమాని, నాగరిక జీవితమును స్వీకరించినపుడు, వారు పెంపుడు జంతువులతో మరియు సారవంతమైన భూములుతో సంబంధములు పెంచుకొనిరి. తత్ఫలితముగా మానవుల స్థానభ్రంశము గణనీయముగా పెరిగినది. వారు సంచార జీవితమును వదిలి స్థిరనివాసములు ఏర్పరుచుకొనుటను ప్రారంభించిరి. ఈ దశలో వ్యవసాయముకొరకు సారవంతమైన భూమిని వెదుకుతూ ప్రజలు ఒక ప్రాంతం నుండి మరియొక ప్రాంతమునకు వలస వెళ్ళుటకు ప్రారంభించిరి. దీని తరువాత వలస యొక్క స్వభావము, కాలమునకు తగినట్లుగా పలు మార్పులకు గురియైనది.

వలస కారకములు

వలసలకు అనేక కారకములు కలవు. ఈ కారకములను ఆకర్షక మరియు వికర్షక కారకాలుగా వర్గీకరించవచ్చును. ప్రజలను ఆకర్షించు అనుకూలమైన కారకములను ఆకర్షక కారకములు అంటారు. ప్రజలను ఒక ప్రదేశము నుండి బయటకు వెళ్ళేలా చేసే కారకములను వికర్షక కారకములు అంటారు. మానవ వలసలకు కారణమయ్యే వివిధ కారణములు ఐదు సమూహములుగా వర్గీకరించబడినవి.

అ) పర్యావరణ లేదా సహజ కారణములు:

ఈ కారణములు సహజమైనవి. అగ్నిపర్వత విస్ఫోటనం, భూకంపములు, వరదలు, కరువులు మొదలగునవి ఈ రకమునకు చెందినవి.



02_U4_Geo_Tel Med.indd 135 06/04/2024 15:05:28

ఆకర్షక కారకములు	వికర్షక కారకములు
సహజ కారణములు	
తక్కువ ప్రమాదమునకు గురైయే మండలము.	విపత్తు సంభవించు మండలములు.
అనుకూలమైన వాతావరణము	శీతోష్ణస్థితి మార్పు (విపరీత శీతోష్ణస్థితి సంఘటనలు)
అధిక మొత్తములోగల సహజ వనరులు మరియు ఖనిజ సమృద్ధి గల ప్రాంతము (ఉదా॥ నీరు, చమురు, యురేనియం)	పంట వైఫల్యం మరియు ఆహార కొరత.
ఆర్థిక కారణములు	
ఉపాధికి అవకాశము	నిరుద్యోగం
సాంఘీక - సాంస్కృతిక కారణములు	
సామాజిక ఏకీకరణ	కుటుంబ వివాదములు
జనాభా కారణములు	
అల్ప జనాభా	అధిక జనాభా
రాజకీయ కారణములు	
రాజకీయ భద్రత	యుద్ధము, సామూహిక అశాంతి.
స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛ	భద్రతా సమస్య (కుల, మత లేదా సాంస్కృతిక హింస)
భరించగలిగిన మరియు చేరుకోగలిగిన పట్టణ సేవలు (ఆరోగ్య భద్రత, విద్య, వినోదము మరియు రవాణా)	చాలీచాలని పరిమిత పట్టణ సేవలు మరియు మౌలిక సదుపాయములు (ఆరోగ్య సంరక్షణ, విద్య, సేవలు, రవాణా మరియు నీరు)

ప్రాంతాల వారీగా ప్రపంచ జనాభా వాటా మరియు అంతర్జాతీయ వలసదారులు - 2017

వరుస సంఖ్య	ప్రాంతముల పేర్లు	మొత్తం జనాభా	ప్రపంచ జనాభా నందు శాతము	అంతర్జాతీయ స్థాయిలో వలస వెళ్ళినవారు.	అంతర్జాతీయ స్థాయిలో వలస వెళ్ళినవారి శాతము
1	ఆఫ్రికా	1,256,268	16.6	36,266	14.1
2	ఆసియా	4,504,428	59.7	105,684	41.0
3	ఐరోపా	742,074	9.8	61,191	23.7
4	లాటిన్, అమెరికా మరియు కరేబియన్	645,593	8.6	37,720	14.6
5	ఉత్తర అమెరికా	361,208	4.8	4,413	1.7
6	ఓషియానియా	40,691	0.5	1,880	0.7
7	తెలియనివి	n/a	n/a	10,560	4.1
8	ప్రపంచము	7,550,262	100.0	257,715	100.0

ఆధారము: ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ వలస నివేదిక -2017

02_U4_Geo_Tel Med.indd 136 06/04/2024 15:05:28

ఈ కారకములు ప్రజలను తమ స్వస్థలములను వదిలి మరియొక నూతన ప్రదేశములలో నివసింపజేయుచున్నవి. నీటి వనరులు, ప్రమాదం లేని ప్రాంతములు, కాలుష్య రహిత ప్రాంతములు వలస వచ్చు వారిని ఆకర్షించుచున్నవి.

అ) ఆర్థిక కారణములు

ఒక ప్రదేశం నుండి మరియొక ప్రదేశమునకు వలస వెళ్ళుటకు ఆర్థిక వ్యవస్థ ముఖ్య కారణముగా వుండును. వివిధ ఆర్థిక కారణములు వలస యొక్క స్థాయి మరియు దిశను నిర్ణయించుచున్నవి. సారవంతమైన వ్యవసాయ భూములు, ఉద్యోగ అవకాశములు, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి మొదలగునవి వలసదారులను ఆకర్షించే ఆర్థిక కారణములు. సామూహిక పేదరికం మరియు నిరుద్యోగం మొదలగునవి ప్రజలను వారి స్వస్థలాల నుండి మెరుగైన ఉపాధి అవకాశములు గల ప్రదేశములకు వలస వెళ్ళుటకు ప్రోత్సహించుచున్నవి.

ఇ) సామాజిక – సాంస్కృతిక కారణములు

సామాజిక మరియు సాంస్కృతిక కారణములు కూడా వలస ప్రక్రియలో తమ వంతు పాత్రను పోషించుచున్నవి. వివాహము తరువాత మహిళల వలసలు మరియు తీర్థయాత్రలతో సంబంధమున్న వలసలు కొన్ని సామాజిక సాంస్కృతిక కట్టుబాట్లపై ఆధారపడి ఉండును.



సామాజిక – సాంస్కృతిక కారణములు

ఈ) జనాభా కారణములు

జనాభా కూర్పు స్వభావములైన వయస్సు, లింగం, అధిక మరియు అల్ప జనాభా మొదలగునవి వలసలకు ముఖ్య కారణములుగా ఉన్నవి. యువకులు, ఇతర వయసుల వారి కంటే ఎక్కువగా వలస వెళుతున్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. వివాహం తరువాత మహిళలు ఎక్కువగా వలస వెళ్ళుచున్నారు. సాధారణంగా అధిక జనాభా వికర్షక కారకముగాను, అల్ప జనాభా ఆకర్షక కారకముగాను పరిగణించబడుచున్నవి.

మీకు తెలుసా?

ఐరోపా, ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మొదలగు దేశములలో వలస వెళ్ళిన వారిలో పురుషుల కంటే స్త్రీలే ఎక్కువ. కానీ ఆఫ్రికా మరియు ఆసియాలో ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో స్త్రీల కంటే పురుషులు ఎక్కువగా వలస వెళ్ళుచున్నారు. (ఆధారము: అంతర్జాతీయ వలస నివేదిక, 2017)

ఉ) రాజకీయ కారణములు

వలస స్థావరాల ఏర్పాటు, యుద్ధములు, ప్రభుత్వ ఉద్దేశములు వంటి వివిధ రాజకీయ కారణములు ఎప్పటికప్పుడు మానవ వలసలలో ముఖ్యపాత్రను పోషించుచున్నవి. ప్రాచీన కాలము నుండి, యుద్ధములు వలస వెళ్ళుటకు గల ముఖ్యమైన కారణములలో ఒకటిగా నున్నది.

మీకు తెలుసా?

2017వ సంవత్సరంలో అంతర్జాతీయ వలసల్లో భారతదేశం మొదటి స్థానంలో (17 మిలియన్‌లు), మెక్సికో (13 మిలియన్‌లు) తదుపరి స్థానంలో ఉన్నది.

వలసల రకములు

వలసలను అనేక విధములుగా వర్గీకరించవచ్చును. వీటిని సాధారణంగా క్రింది విధముగా వర్గీకరించిరి.

అ) పరిపాలన సంబంధ పరిమితి వలసలు

i) అంతర్గత వలస: ఒక దేశంలోని ప్రజలు అదే దేశంలో ఉన్న ఇతర ప్రాంతాలకు వెళ్ళు వలసలను అంతర్గత వలస అని పిలుస్తారు. అంతేకాక అంతర్గత వలస అనునది వలస ప్రారంభమగును స్థలము,

02_U4_Geo_Tel Med.indd 137 06/04/2024 15:05:29

వలసదారులు చేరుకొను స్థలము మొదలగువాటి ఆధారంగా నాలుగు రకాలుగా విభజింపబడుచున్నది.

1. **గ్రామము నుండి పట్టణమునకు వలసపోవుట** ఇందులో ప్రజలు, గ్రామీణ ప్రాంతముల నుండి అభివృద్ధి చెందుతున్న నగరములకు మరియు మహానగరములకు ఉద్యోగ అవకాశములు, విద్య మరియు వివిధ సౌకర్యాల వసతుల కొరకు వలస పోవుచున్నారు.
2. **నగరము నుండి మరొక నగరమునకు వలస వెళ్ళుట** అనగా అధిక జీతముల కొరకు ఒక నగర కేంద్రము నుండి మరియొక నగర ప్రాంతమునకు వలస వెళ్ళడం.
3. **గ్రామీణ ప్రాంతముల నుండి గ్రామీణ ప్రాంతములకు వలస వెళ్ళడం.** వ్యవసాయం కొరకు సారవంతమైన భూముల అన్వేషణ మరియు వివాహం వంటి ఇతర సామాజిక కారకములు ఇటువంటి వలసలను తీర్మానించుచున్నవి.
4. **నగరముల నుండి గ్రామీణ ప్రాంతాలకు వలస వెళ్ళుట** నగర సమస్యల నుండి బయటపడుటకు మరియు పదవీ విరమణ తరువాత తమ స్వస్థలాలకు తిరిగి వచ్చుటకు ప్రజలు నగర ప్రాంతముల నుండి గ్రామీణ ప్రాంతమునకు వలస వెళ్ళుచున్నారు. పైన వివరించిన నాలుగు రకములలో గ్రామీణ ప్రాంతములనుండి నగరమునకు వలస వెళ్ళడం ఎక్కువగా జరుగు ప్రక్రియ.

ii) **అంతర్జాతీయ వలసలు:** ఒక దేశ సరిహద్దులను దాటి వేరొక దేశ సరిహద్దుకు వెళ్ళు వలసలను అంతర్జాతీయ వలసలు అంటారు.

ఆ) వలసదారుల సుముఖత ఆధారంగా వలసపోవడం

i) **స్వచ్ఛంద వలసలు:** ఒక వ్యక్తి యొక్క స్వేచ్ఛా సంకల్పం, చొరవ మరియు మెరుగైన ప్రదేశములలో జీవించాలనే కోరికతో పాటు ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కొరకు వలసలు జరిగితే అవి స్వచ్ఛంద వలసలుగా చెప్పబడును.

ii) **అసంకల్పిత లేదా బలవంతపు వలసలు:** ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా వలసలు జరిపించడం అసంకల్పిత వలస / బలవంతపు వలస అని పిలువబడుచున్నది. యుద్ధం వంటి వికర్షక కారకములు ప్రజలను తమ నివాస స్థలములను ఒక చోట నుండి మరొక చోటికి మార్చుటకు కారణమగును.

ఇ) వలసదారులు గమ్యస్థానంలో బస చేసిన కాలము ఆధారంగా వలసలు

i) **స్వల్పకాలిక వలసలు:** ఈ రకమైన వలసలలో వలసదారులు స్వస్థలమునకు తిరిగిరాక, స్వల్ప కాలానికి మాత్రం ప్రవాసంలో ఉంటారు. ఈ వ్యవధి కొన్ని రోజుల నుండి కొన్ని నెలలు వరకు ఉండవచ్చును.

ii) **దీర్ఘకాలిక వలసలు:** ఈ రకపు వలసలలో, వలసదారులు కనీసము కొన్ని సంవత్సరముల పాటు ప్రవాసంలో ఉంటారు.

iii) **కాలానుగుణ వలసలు:** సాధారణముగా ప్రజలలో ఒక సమూహము నిర్దిష్ట ఋతువులందు, స్థానిక ప్రదేశాలనందు వలస వెళ్ళి, ఆ ఋతువు ముగిసిన తరువాత తిరిగి తమ స్వస్థలమునకు వచ్చెదరు. వేసవికాలంలో వేసవి విడిదులకు వలస వెళ్ళడం మరియు పంట కాల ఋతువులలో వ్యవసాయ కార్మికుల వలసలు ఈ కోవకు చెందినవి. ట్రాన్స్ హ్యూమన్స్ కాలానుగుణ వలసకు మరియొక ఉదాహరణమగును.

మీకు తెలుసా?

ఇటీవల కాలంలో అంతర్జాతీయ స్థాయిలో వలసదారుల సంఖ్య వేగంగా పెరుగుచున్నది. 2000వ సంవత్సరములో 173 మిలియన్‌లుగా ఉన్న అంతర్జాతీయ వలసదారుల సంఖ్య 2010లో 220 మిలియన్‌లుగా, 2017లో 258 మిలియన్‌లుగా అధికమైనది.

02_U4_Geo_Tel Med.indd 138 06/04/2024 15:05:29

వలస ప్రభావాలు

ఉత్పత్తి మరియు వలసల గమ్య ప్రాంతాలను బాధించుచున్నవి. వలసల వలన ఏర్పడు ప్రభావాలు క్రింద ఇవ్వబడినవి.

అ) జనాభా ప్రభావము: ఇది జనాభా అంశములైన వయస్సు మరియు లింగ నిష్పత్తులలో మార్పును ఏర్పరచును. స్త్రీల వివాహానంతరము, మూల ప్రాంతాల స్త్రీ లింగ నిష్పత్తి తగ్గి గమ్య ప్రాంతాల స్త్రీ లింగ నిష్పత్తి అధికమగును. ఉద్యోగాల కోసం పురుష కార్మికుల వలసలు మూల ప్రాంతాల స్వతంత్ర జనాభా నిష్పత్తిని తగ్గించి, ఆధారపడు జనాభా నిష్పత్తిని పెంచును.

ఆ) సామాజిక ప్రభావాలు: వివిధ ప్రాంతాల నుండి ప్రజలు నగర ప్రాంతాలకు వలస వెళ్ళడం వలన బహుళ సమాజమును ఏర్పరుచుటకు దారితీయును. ఇది సంకుచిత మనస్తత్వము విడనాడి ఉదార స్వభావులుగా మారడానికి తగిన సందర్భమును ఏర్పరచుచున్నది.

ఇ) ఆర్థిక ప్రభావాలు: అధిక జనాభా గల ప్రాంతాల నుండి అల్ప జనాభా గల ప్రాంతాలకు ఎక్కువ మంది ప్రజలు వలస వెళ్ళుట వలన జనాభా వనరుల నిష్పత్తిలో అసమతుల్యత ఏర్పడును. కొన్ని సందర్భాలలో అధిక మరియు అల్ప జనాభా గల ప్రాంతములు అత్యంత అనుకూలమైన జనాభా గల ప్రాంతాలుగా మారుచున్నవి. వలస, ఒక ప్రాంతము యొక్క జనాభా యొక్క వృత్తి నిర్మాణాన్ని ప్రభావితము చేయును. దీని వలన ఆ ప్రాంతము యొక్క ఆర్థిక వ్యవస్థ కూడా ప్రభావితమగును. మేథో వలసలు **(Brain drain)** అనునది వలస యొక్క ముఖ్య ఫలితమగును. వెనుకబడిన దేశములోని పని నైపుణ్యత కలిగిన ప్రజలు మెరుగైన అవకాశాల కొరకు అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్ళుదురు. దీని ఫలితంగా వలస మూల ప్రాంతాలు వెనుకబడుటకు దారితీయును. దీనిని మేథో వలసల వెనుకబాటు ఫలితం **(backwash effect)** అని పిలుస్తారు.

ఈ) పర్యావరణ ప్రభావాలు: గ్రామీణ ప్రాంతముల నుండి పట్టణ ప్రాంతములకు ఎక్కువ మంది వలస వెళ్ళుట వలన నగరములలో రద్దీ మరియు వనరులపై అధిక ఒత్తిడికి కారణముగా యున్నది. దీని వలన పట్టణములు శీఘ్రముగా అభివృద్ధి చెందుటకు అవకాశము ఉన్నది. నగరములలోని అధిక జనాభా వలన గాలి, నీరు మరియు నేల కాలుష్యమగును. పట్టణ ప్రాంతములయందు త్రాగునీటి కొరత, గృహనిర్మాణమునకు చాలినంత స్థలము లేకుండుట, ట్రాఫిక్ రద్దీ మరియు పేలవమైన మురుగునీటి పారుదల మొదలగునవి సాధారణ పర్యావరణ సమస్యలగును. గృహ నిర్మాణమునకు చాలినంత స్థలము లేకుండుట మరియు భూమి విలువ పెరగడం వంటివి మురికివాడలు ఏర్పడుటకు కారణముగా ఉన్నవి.

పట్టణీకరణం

నగరములు మరియు మహానగరములలో నివసించు జనాభా నిష్పత్తి పెరుగుదల ప్రక్రియను పట్టణీకరణం లేదా నగరీకరణం అని అందురు.



పట్టణీకరణం

పట్టణీకరణమునకు గల కారణాలు

పట్టణీకరణం మూడు కారకములచే నిర్ణయించబడుచున్నది. అవి: 1. సహజ సిద్ధంగా జనాభా పెరుగుదల 2. గ్రామముల నుండి నగరములకు వలస వెళ్ళుట 3. గ్రామీణ ప్రాంతములను నగర ప్రాంతములుగా పునఃవర్గీకరణ

02_U4_Geo_Tel Med.indd 139 06/04/2024 15:05:29

చేయుట. ప్రస్తుత రోజులలో జనాభాలో మార్పులు, భూ ఆక్రమణ, ఆర్థిక కార్యకలాపములు మరియు భౌగోళిక ప్రాంతముల యొక్క లక్షణములు మొదలగునవి పట్టణీకరణమునకు కారణములుగా చెప్పవచ్చును.

మీకు తెలుసా?

చరిత్రలో మొట్టమొదటగా 2007వ సంవత్సరం ప్రపంచ గ్రామీణ జనాభా కంటే ప్రపంచ పట్టణ జనాభా అధికమయ్యెను. దాని తరువాత ప్రపంచ జనాభాలో పట్టణ జనాభా శాతం క్రమముగా అధికమయ్యెను. (ప్రపంచ పట్టణీకరణ అవకాశాలు, 2014, పునర్విమర్శ ముఖ్యాంశములు).

ప్రపంచ పట్టణీకరణమునకు ఆధారము మరియు అభివృద్ధి

ప్రపంచములో పట్టణీకరణ ప్రక్రియ ఒక సుదీర్ఘ చరిత్రను కలిగి ఉన్నది.

పురాతన కాలము: చారిత్రక పూర్వ యుగము నందు పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందడం ప్రారంభించాయి. (పది వేల సంవత్సరములకు మునుపు). ఈ కాలములో ఆదిమానవుడు మొక్కలు మరియు జంతువులను మచ్చిక చేసుకోవడం ప్రారంభించెను. ఇది శాశ్వత నివాసముల అభివృద్ధి కాలము. ఈజిప్టు, గ్రీసు మరియు భారతదేశ నదీలోయ ప్రాంతములయందు వ్యవసాయ వర్గాలు ఏర్పడినవి. కాలక్రమములో ఇవి పట్టణ సమాజములు మరియు పట్టణ కేంద్రాలుగా మారినవి. ఆహార ధాన్యాల అధిక ఉత్పత్తి పట్టణీకరణమునకు ప్రధాన కారణమగును. మెసపటోమియాలోని ఉర్ మరియు బాబిలోనియా, ఈజిప్టులోని థేబ్స్ మరియు అలెగ్జాండ్రియా, గ్రీసులోని ఏథెన్స్, భారతదేశములోని హరప్పా మరియు మొహంజొదారో మొదలగునవి ప్రపంచ చరిత్రలో పూర్వ చారిత్రక కాలమునందు గుర్తింపదగిన నగరములు.

పురాతన కాలములో రెండు గొప్ప రాజ్యాలైన గ్రీకు మరియు రోమన్‌ల వలస రాజ్య కాలమునందు పట్టణ కేంద్రముల సంఖ్య మరియు పరిమాణము పెరిగెను. 7వ శతాబ్దము ప్రారంభములోనే ఏజియన్ సముద్రమునకు దగ్గరగా అనేక నగరములు కనుగొనబడెను. గ్రీకు వలస రాజ్య కాలమునందు వాణిజ్య విస్తరణ నగర మరియు మహా నగరాలయందు ప్రోత్సహించబడినది.



హరప్పా నగరము

మీకు తెలుసా?

భారతదేశము, చైనా మరియు నైజీరియా దేశములు కలిసి 2018 మరియు 2050 మధ్య కాలమునందు ప్రపంచ నగర జనాభాలో 35% వృద్ధిని సాధిస్తాయని భావిస్తున్నారు. భారతదేశమునందు 416 మిలియన్ల పట్టణ జనాభా, చైనానందు 255 మిలియన్ల పట్టణ జనాభా, నైజీరియానందు 189 మిలియన్ల పట్టణ జనాభా పెరుగునని భావిస్తున్నారు. (ప్రపంచ పట్టణీకరణ అవకాశాలు 2018, ముఖ్య వాస్తవాలు)

మధ్య యుగ కాలము: ఇది పదకొండవ శతాబ్దం తరువాతి కాలమును సూచిస్తుంది. ఈ కాలములో ఐరోపా దేశాలు విదేశీ వాణిజ్యాన్ని పెంపొందించెను. ఇది ఐరోపాలోని నగర మరియు మహా నగరముల పునరుద్ధరణలో ముఖ్య పాత్ర వహించినది. పదమూడవ శతాబ్దపు చివరిలో పారిస్, లండన్, జెనీవా, మిలన్ మరియు వెనిస్ ఐరోపాలో కనిపించు ముఖ్య నగరములు.

02_U4_Geo_Tel Med.indd 140 06/04/2024 15:05:29

మధ్య యుగ కాలపు నగరములు



కార్కసోన్ యొక్క దృశ్యము (ఫ్రాన్స్)

ఆధునిక కాలము: ఈ కాలము పదిహేడవ శతాబ్ధము నుండి ప్రారంభమగుచున్నది. ఇది పట్టణీకరణములో మూడవ దశ అభివృద్ధిని సూచించుచున్నది. 19వ శతాబ్ధములో పారిశ్రామిక విప్లవము వలన నగర మరియు మహా నగరముల అభివృద్ధి వేగవంతమయ్యెను. ఐరోపీయుల నగర నాగరికత వలన ఉత్తర అమెరికా మరియు సోవియట్ యూనియన్‌ల యందు అధిక సంఖ్యలో క్రొత్త నగరములు ఏర్పడినవి. ఆధునిక సమాచార మార్గాలు, రవాణా మరియు పందొమ్మిదవ శతాబ్ధములో ఏర్పడిన క్రొత్త వాణిజ్య కేంద్రములను మరియు నగర ప్రాంతములను దృఢపరిచినవి. నూతనముగా పట్టణీకరణ అభివృద్ధి ఆఫ్రికా ఖండములో గుర్తించబడినది.



ఆధునిక పట్టణీకరణ

1930 సంవత్సరమునకు మునుపు ఆఫ్రికాలోని సముద్ర తీర ప్రాంతములందు కొన్ని నగరములు మాత్రమే ఉండినవి. ఇప్పుడు దాదాపు 50 నగరముల జనాభా లక్షకంటే అధికముగా ఉన్నది. కైరో, నైరోబి, మొంబాసా, డూలా, అభిడాయాస్, లోగోస్, అక్ర, అడిస్ అబ్బా, లియో పోల్విల్లే, లువాండా, కేప్ టౌన్, నాటల్, ప్రిటోరియా మొదలైనవి ఆఫ్రికాలోని ప్రధాన నగరములు. అందువలన ఆధునిక కాలములో వేగవంతమైన పట్టణీకరణం ఫలితముగా ప్రపంచ వ్యాప్తంగా జనాభా పునఃపంపిణీ జరుగుచున్నది.

మీకు తెలుసా?

1950 లో ప్రపంచ జనాభాయందు 30% పట్టణ ప్రజలు మరియు 2050 నాటికి ప్రపంచ జనాభాలో 68% మంది పట్టణ వాసులు ఉంటారని అంచనా వేయబడినది. (ప్రపంచ నగరీకరణ అవకాశాలు, 2018, ముఖ్య వాస్తవాలు)

ప్రపంచ పట్టణీకరణం

వరుస సంఖ్య	ఖండములు	పట్టణ జనాభా
1	ఉత్తర అమెరికా	82
2	లాటిన్ అమెరికా మరియు కరీబియన్ దీవులు	81
3	ఐరోపా	74
4	ఓసియానియా	68
5	ఆసియా	50
6	ఆఫ్రికా	43
ప్రపంచ సరాసరి		55

(ఆధారము: ప్రపంచ పట్టణీకరణ అవకాశాలు 2018 పునర్విమర్శ, ముఖ్య వాస్తవాలు)

ప్రపంచ జనాభాలో ముందు వరుసలో ఉన్న 5 పట్టణాలు

వరుస సంఖ్య	పట్టణము	జనాభా (మిలియన్‌లలో)
1	టోక్యో (జపాన్)	37
2	ఢిల్లీ (భారతదేశం)	29
3	షాంఘై (చైనా)	26

02_U4_Geo_Tel Med.indd 141 06/04/2024 15:05:30

4	మెక్సికో నగరము (మెక్సికో)	22
5	సావోపాలో (బ్రెజిల్)	22

(ఆధారము: ప్రపంచ పట్టణీకరణ అవకాశాలు 2018 పునర్విమర్శ, ముఖ్య వాస్తవాలు)

పట్టణీకరణం యొక్క ప్రభావాలు

అ) నివాసములు మరియు మురికివాడలు: పట్టణ ప్రాంతంలో జనాభా పెరుగుదల కారణంగా గృహనిర్మాణానికి తగినంత స్థలం దొరకకపోవడం మరియు జనాభా పెరుగుదల వలన గృహాల నాణ్యతలో గణనీయమైన తగ్గింపు ఏర్పడును. ఈ సమస్యలు సమీప భవిష్యత్తులో పెరుగును మరియు వేగవంతమైన పట్టణీకరణం మురికివాడల అభివృద్ధికి దారితీయును.



మురికివాడలు

ఆ) అధిక రద్దీ: నగర ప్రాంతాల్లో అధిక రద్దీ అనారోగ్య వాతావరణానికి దారితీయును. ఇది అనేక వ్యాధులు మరియు అల్లర్లకు కారణమగును.

ఇ) నీటి సరఫరా, మురికి కాలువల నిర్వహణ మరియు పారిశుద్ధ్యం: ప్రపంచంలో ఏ నగరము రోజంతయూ చాలినంత నీటి సరఫరా అందించలేకున్నది. మురికి నీటివ్యవస్థ కూడా సరియైన స్థితిలో లేదు.

ఈ) రవాణా మరియు ట్రాఫిక్ (రద్దీ): పట్టణ కేంద్రాలలో రద్దీ మరియు రవాణా అధికముగా ఉండుటకు ప్రణాళికాబద్ధమైన మరియు తగిన ఏర్పాట్లు లేకపోవడం మరొక సమస్య. పెరుగుతున్న ద్విచక్ర వాహనాలు మరియు కార్లు, రద్దీ సమస్యను మరింత తీవ్రం చేస్తున్నాయి. ఇది వాయు కాలుష్యమునకు ఒక కారణంగా చెప్పవచ్చును.

ఉ) కాలుష్యము: పట్టణములు మరియు మహానగరములు పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలు. అనేక నగరములు తమ మురుగు నీటిని మరియు పారిశ్రామిక వ్యర్థములను శుద్ధి చేయకనే సమీపములోని నదులందు వదిలివేయుచున్నవి. పరిశ్రమలు తమ చుట్టూప్రక్కల ఉన్న పట్టణ ప్రాంతాలను పొగ మరియు విషవాయువులతో కలుషితం చేస్తాయి.

సారాంశము

- సాధారణ వలసలు గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాలకు ఉంటుంది.
- సహజ, ఆర్థిక, సాంఘిక-సాంస్కృతిక, జనాభా, రాజకీయ కారణములచే వలసలు రూపొందును.
- జనాభా, గ్రామము నుండి నగరాలకు వలస వెళ్ళడం పట్టణీకరణం యొక్క ఫలితం. జనాభా అభివృద్ధి మరియు గ్రామములు నగరములుగా పునఃవర్గీకరణ ద్వారా పట్టణీకరణము ఏర్పడుచున్నది.
- అధిక జనాభా, మౌలిక సదుపాయాల కొరత, పారిశ్రామికీకరణ మరియు వాహనముల సంఖ్య అధికమవడం పట్టణీకరణం యొక్క ముఖ్య సమస్యలు.

02_U4_Geo_Tel Med.indd 142 06/04/2024 15:05:31

పదకోశము		
వలస దారుడు	ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశమునకు వలస వెళ్ళు వ్యక్తి	Migrant
ప్రవాసం	ఒక వ్యక్తి లేదా సమూహము తమ స్వదేశము నుండి వలస వెళ్ళుట	Emigration
ప్రవాసి	ఒక అంతర్జాతీయ వలసదారుడు వేరొక అంతర్జాతీయ సరిహద్దును దాటి వెళ్ళుట.	Emigrant
శాశ్వత వలస	ఒక వ్యక్తి లేదా సమూహము ఒక క్రొత్త దేశంలోకి వలస వెళ్ళడం	Immigration
శాశ్వత వలసదారుడు	దేశమునకు వెలుపల ఉన్న ప్రదేశము నుండి ఒక ప్రాంతములోనికి ప్రవేశించే అంతర్జాతీయ వలసదారుడు	Immigrant
వికర్షక కారకములు	ప్రజలను వారి స్థానిక ప్రదేశముల నుండి బయటకు వెళ్ళునట్లు బలవంతం చేయు కారకములు	Push factors
ఆకర్షక కారకములు	ఇతర ప్రదేశముల నుండి వలసలను ఒక ప్రదేశ ప్రజలను తమలోనికి ఆకర్షించు కారకములు	Pull factors
స్థిర నివాసంలేని ప్రజలు (ట్రాన్స్ హ్యూమన్స్)	కాలానుగుణ వలసలు అని కూడా పిలువబడుచున్నది. ప్రజలు తమ సముహాలతో శీతోష్ణస్థితికి అనుగుణంగా లేక క్రమానుగతంగా మైదానములు మరియు కొండ ప్రాంతాలకు వలస వెళ్ళడం.	Transhumance

మూల్యాంకనము

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1) ప్రజలు _____ నుండి _____ ప్రధానముగా మెరుగైన ఉపాధి అవకాశము కొరకు అన్వేషణ చేయుదురు.
   అ) గ్రామముల నుండి నగరములకు
   ఆ) నగరముల నుండి గ్రామములకు
   ఇ) కొండ ప్రాంతముల నుండి మైదానములకు
   ఈ) మైదానముల నుండి కొండ ప్రాంతములకు

2) తన స్వదేశం నుండి మరియొక దేశమునకు వలస పోవు వ్యక్తిని _____ అని అందురు.
   అ) ప్రవాసి
   ఆ) శరణార్థి
   ఇ) అంతర్జాతీయ ప్రవాసి
   ఈ) ఆశ్రయం వెదుకువారు

3) సారవంతమైన వ్యవసాయ భూములను అన్వేషిస్తూ జరుగు వలసలు ____
   అ) గ్రామీణ ప్రాంతములనుండి గ్రామములకు
   ఆ) గ్రామముల నుండి నగరములకు
   ఇ) నగరముల నుండి గ్రామములకు
   ఈ) నగరముల నుండి నగరములకు

4) యుద్ధముల కారణంగా జరుగు మానవ వలసలు _____ రకమునకు చెందినవి.
   అ) జనాభా సంబంధిత
   ఆ) సాంఘిక సాంస్కృతిక
   ఇ) రాజకీయ ఈ) ఆర్థిక

5) పూర్వ చారిత్రక కాలంలో పట్టణీకరణమునకు ముఖ్య కారణమైనది _____
   అ) ఆహార ధాన్యాల ఉత్పత్తి
   ఆ) జంతువులను మచ్చిక చేసుకోవడం
   ఇ) చేపలు పట్టుట ఈ) వేటాడుట

02_U4_Geo_Tel Med.indd 143 06/04/2024 15:05:31

II. ఖాళీలను పూరింపుము.

1) పట్టణీకరణం _____ సంఖ్యగల కారకములచే నిర్ణయించబడినది.
2) _____ అనునది గ్రామీణ ప్రాంతాలలో జరుగు ప్రధాన వికర్షక కారకమగును.
3) భారతదేశంలోని _____ మహానగరము ప్రపంచంలో రెండవ అత్యధిక పట్టణ జనాభాను కలిగి ఉన్నది.
4) ఒక వ్యక్తి తన స్వేచ్ఛా సంకల్పంతో మెరుగైన నివాసములను వెదుకుతూ జరుపు వలసలను _____ అని పిలిచెదరు.
5) ఆధునిక కాలమందు నగర అభివృద్ధి _____ చే వేగవంతమగుచున్నది.

III. జతపరుచుము

1) ప్రవాసం – వలస రావడం
2) శాశ్వత ప్రవాసం – వలస పోవడం
3) ఆకర్షక కారకం – ఉద్యోగం
4) వికర్షక కారకం – సాంఘిక-సాంస్కృతిక వలసలు.
5) వివాహము – ఉద్యోగ అవకాశములు

IV. ఒప్పా? తప్పా? తెలియజేయుము.

1) మురికివాడలు సాధారణంగా నగరములలో కనిపిస్తాయి.
2) ఆధునిక కాలంలో సామూహిక వలసలు జరుగుట లేదు.
3) పట్టణీకరణ ప్రక్రియ చిన్న చరిత్రను కలిగి ఉంటుంది.
4) మహానగరములు మరియు నగరములు పర్యావరణ కాలుష్యమునకు ప్రధాన కారకాలుగా ఉన్నవి.
5) మేత కొరకు పశువులను స్థానమార్పిడి చేయుటను కాలానుగుణ వలసలు అని కూడా అంటారు.

V. క్రింద ఇవ్వబడిన కథనమును, కారణమును పరిశీలించుము

కథనము: పట్టణీకరణం అనునది గ్రామీణ ప్రజలు నగరములకు వలస పోవడం వలన రూపొందును.

కారణము: గ్రామీణ ప్రాంతముల నుండి నగర ప్రాంతములకు వలస వెళ్ళడం ప్రధాన కారణం కాదు.

అ) కథనము సరియైనది, అయితే కారణము సరియైనది కాదు

ఆ) కథనము మరియు కారణము రెండూ సరైనవి కావు.

ఇ) కథనము, కారణము రెండు సరియైనవి.

ఈ) కథనం సరికాదు, కాని కారణం సరి.

VI. క్లుప్తముగా సమాధానములిమ్ము

1) వలసలను నిర్వచింపుము.
2) గ్రామీణ ప్రాంతముల నుండి నగరములకు వలసపోవుటకు గల కారణములేవి?
3) పర్యావరణ లేదా సహజ వలసలకు గల కారణం తెలుపుము.
4) వలస ఆకర్షక కారకములలో ఏవైనా రెండింటిని తెలుపుము.
5) పట్టణీకరణం అనగానేమి?
6) ప్రపంచంలో అత్యధిక జనాభాను కలిగిన ఏదైనా నాలుగు నగరముల జాబితాను వ్రాయుము.

VII. క్రింది ప్రశ్నలకు విపులముగా సమాధానములిమ్ము

1) వలస రకములను తెలిపి వాటిని వివరించుము.
2) వలస కారణాలను విశదీకరించుము.
3) పట్టణీకరణం సమస్యలను చర్చించుము.

02_U4_Geo_Tel Med.indd 144 06/04/2024 15:05:32

VIII. భూపట నైపుణ్యము

ప్రపంచ బాహ్య పటమునందు క్రింది ప్రదేశములను గుర్తించుము.

1. టోక్యో
2. న్యూఢిల్లీ
3. మెక్సికో నగరము
4. షాంఘై
5. సావోపాలో
6. ఓషియానియా
7. లాటిన్ అమెరికా
8. పారిస్
9. లండన్
10. కైరో

IX. కృత్యములు

1) నీవు నివసించు ప్రాంతములో ప్రజల వలసలకు గల కారణాలను జాబితాపరచి విశ్లేషించుము.

2) పట్టణీకరణ ప్రభావములకు సంబంధించిన చిత్రములు మరియు సమాచారమును సేకరించి ఆల్బమ్‌ను తయారుచేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Maurya, S.D. – 2012, *Human Geography,* Allahabad, Prayag Pustak Bhawan.
2. Husain, M. – 2012, *Human Geography*, Jaipur, Rawat Publications.
3. United Nations – 2014, *World Urbanisation Prospects* 2014 *Revision*, Highlights, Department of Economic & Social Affairs, Population Division.
4. United Nations – 2017, *International Migration Report* 2017, Highlights, Department of Economic & Social Affairs.
5. United Nations – 2018, *World Urbanisation Prospects* 2018 *Revision*, Key facts, Department of Economic & Social Affairs, Population Division.

అంతర్జాల కృత్యము

వలసలు మరియు పట్టణీకరణం

ఈ కృత్యము ద్వారా ప్రపంచ దేశాల యొక్క వలస సంబంధిత గణాంకాలను తెలుసుకొనవచ్చును.



సోపానము –1 URL లేదా QR సంకేతమును ఉపయోగించి అంతర్జాల పుటను వీక్షించుము.

సోపానము –2 ఎడమ వైపున గల మెనూని క్లిక్ చేసి ఏదేని ఒక దేశమును ఎన్నుకొనుము. (ఉదా॥ భారతదేశము)

సోపానము –3 భారతదేశ వలసలను గురించి తెలుసుకొనుటకు ఎడమ వైపు మెనూలో గల "Time line" ను జరుపుము.

అంతర్జాల https://migrationdataportal.org/latest

* చిత్రములు సూచన కొరకు మాత్రమే.
* అవసరమైనచో "ప్లాష్ ప్లేయర్" ను అనుమతించుము.

02_U4_Geo_Tel Med.indd 145 06/04/2024 15:05:32

అధ్యాయము - 5

విపత్తులు



అభ్యసన లక్ష్యాలు

- ప్రకృతి వైపరీత్యం, విపత్తు మరియు పెను విపత్తు యొక్క అర్థాలను తెలుసుకోవడం.
- విపత్తు రకాలు, కారణములు మరియు ప్రభావములను వివరించడం.
- విపత్తులు మరియు విపత్తు నివారణ మార్గాలను గురించి అవగాహనను పెంపొందించడం.

పరిచయము

ఉపాధ్యాయుడు :శుభోదయం, పిల్లలూ!

విద్యార్థులు :శుభోదయం, మాస్టారు!

ఉపాధ్యాయుడు :ఈరోజు అందరూ హాజరు అయ్యారా?

కృతిక :లేదు, మాస్టారు! ఈరోజు శృతి హాజరు కాలేదు.

ఉపాధ్యాయుడు :ఆమె ఈ రోజు బడికి ఎందుకు రాలేదు?

పవిత్ర :మాస్టారు, ఆ అమ్మాయికి ఏమి జరిగిందని మీకు తెలియదా?

ఉపాధ్యాయుడు :ఆమెకు ఏం జరిగింది?

తస్మిత :మాస్టారు! నిన్న ఇంటికి వెళ్ళునప్పుడు భారీ వర్షం వలన పెద్ద చెట్టు కొమ్మ తగిలి ఆమెకు దెబ్బ తగిలింది.

ఉపాధ్యాయుడు :ఓరి దేవుడా ... అయ్యో పాపం! విద్యార్థులూ! విపత్తుల (Hazards) వలన ఏర్పడు సమస్యలను ఎదుర్కొనుటకు మీరందరూ చాలా జాగ్రత్త వహించాలి.

కమలేష్ :మాస్టారు, విపత్తు అంటే ఏమిటి? విపత్తును ఆంగ్లములో 'హజార్డ్' అంటారు కదా! అనగా మీ ఉద్దేశం బెల్జియం కాలిబంతి ఆటగాడు, 'హజార్డ్' గురించా?

ఉపాధ్యాయుడు :కాదు ... కాదు, ఇది ఒక దుర్ఘటన. భూమి మీది జీవ మరియు నిర్జీవ అంశాలను బాధించు దుర్ఘటనను విపత్తు అంటారు. ఆసక్తికరమైన "విపత్తులు" అను అధ్యాయము బోధించుటకు ఈ రోజు సరియైన రోజు అని భావిస్తున్నాను.

విపత్తులు

21వ శతాబ్దపు ప్రారంభంలో భూమి మునుపు ఎన్నడూ లేని విధముగా ప్రజలు ఆరోగ్యవంతులుగా మరియు ధనవంతులుగా ఉండుటకు అవకాశం కల్పించినది. అదే సమయములో ప్రజలు ఎదుర్కొంటున్న విపత్తుల గురించి అవగాహన లేకపోవడం జరిగినది. దీనిని దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుత పాఠం వివిధ రకాలైన విపత్తులను గురించి

02_U5_Geo_Tel Med.indd 146 06/04/2024 15:02:31

విద్యార్థులలో అవగాహన పెంపొందించుటకు ఉద్దేశించబడింది.

ప్రజలకు, కట్టడాలకు మరియు ప్రజల ఆస్తులకు ముప్పు కలిగించే ఏదైనా ఒక వస్తువు, వ్యక్తి, సంఘటన లేదా కారకాలను విపత్తు అని అందురు. ఇవి పరిసర ప్రాంతములందు మానవ ప్రమేయంతో లేదా ప్రకృతిపరంగా సంభవించు సంఘటనగా ఉండవచ్చును. 'హజార్డ్' అను పదము 'హసార్ట్' అను పురాతన ఫ్రెంచి పదము నుండి ఉద్భవించినది. దీనికి 'పాచికలాట' అని అర్థం. (అరబ్బు భాషలో అజ్ – జహర్, స్పానిష్ భాషలో – అజార్)

ఒక సమాజము అనేక రకములైన విపత్తులను ఎదుర్కొంటున్నప్పటికీ, ఒక ప్రాంతమును తీవ్రముగా బాధించు విపత్తు భయాందోళనలను గురించి తెలుసుకోవడం, అవగాహన పొందడం అత్యంత అవసరం.

మీకు తెలుసా?

ప్రకృతి వైపరీత్యం (Hazard) అనునది మానవజీవితమునకు మరియు ఆస్తికి ముప్పు కలిగించే తీవ్రమైన సహజ ప్రక్రియ అగును. మానవ ప్రక్రియలు లేదా సంఘటనలు మాత్రమే సహజ విపత్తులకు కారణములు కాదు. మానవులు ప్రకృతిని ఉపయోగించుకొను విధానమును బట్టి అవి ఏర్పడుచున్నది.

విపత్తు (Disaster) అనునది ఒక ప్రమాదకరమైన ఆకస్మిక సంఘటన. ఇది నిర్ణీత ప్రదేశములో, పరిమిత కాల వ్యవధిలో సంభవించు ఒక ప్రకృతి వైపరీత్యము అగును. ఇది ప్రజల ప్రాణాలకు, ఆస్థులకు భారీ నష్టాన్ని కలిగించును. ఈ సందర్భంలో విపత్తు బాధితులు ఇతరుల సహాయాన్ని పొందవలసి ఉంటుంది.

పెను విపత్తు (Catastrophe) అనునది భారీ స్థాయిలో ఏర్పడు విపత్తు అగును. ఇది అధిక విధ్వంసాన్ని, భారీ నష్టాన్ని కలిగిస్తుంది. దీనినుండి ఉపశమనం పొందడానికి కొన్ని సంవత్సరాల కాలం పడుతుంది.

విపత్తులు – రకములు

కొన్ని విపత్తులు తరచూ సంభవించుచూ ప్రజలలో భయాందోళనలు కలిగించుచున్నది. విపత్తులను వివిధ రకములుగా వర్గీకరించవచ్చును.

I. సంభవించు కారణాల ఆధారంగా విపత్తులు

II. ఉద్భవించు కారణాల ఆధారంగా విపత్తులు

I. సంభవించు కారణాలు ఆధారంగా విపత్తులు

విపత్తులను మూడు రకములుగా వర్గీకరించ వచ్చును. అవి సహజ విపత్తు, మానవ ప్రమేయ విపత్తు మరియు సామాజిక–సహజ విపత్తు.

1. **సహజ / ప్రకృతి విపత్తులు:** కొన్ని విపత్తులు సహజ కారణముల వలన సంభవించుచున్నది. ఈ రకములైన ప్రమాదములందు మానవ పాత్ర ఏదియూ లేదు. భూకంపాలు, వరదలు, తుఫానులు, కరువులు, కొండచరియలు జారుట, సునామి మరియు అగ్నిపర్వత విస్ఫోటనములు సహజ ప్రమాదములకు ఉదాహరణలు.



సహజ విపత్తు

2. **మానవ ప్రమేయ విపత్తులు:** ఇది మానవుల అవాంఛనీయమైన కార్యకలాపముల వలన సంభవించుచున్నది. ఇది పరిశ్రమలలోని రసాయన వ్యర్థములు లేదా చమురు చిందడం లేదా ఉద్దేశపూర్వక చర్యల ఫలితం కావచ్చును. ఈ రకమైన విపత్తులు ప్రజల యొక్క భద్రత, ఆరోగ్యము, సంక్షేమానికి భంగం కలిగించును మరియు ఆస్తి నష్టాన్ని, భారీ విధ్వంసమును ఏర్పరచును.

02_U5_Geo_Tel Med.indd 147 06/04/2024 15:02:32



మానవ ప్రమేయ విపత్తులు

3. **సామాజిక-ప్రకృతి విపత్తులు (పాక్షిక-సహజ విపత్తులు):** ఇలాంటి విపత్తు ప్రకృతి ప్రభావ కారకాలు మరియు మానవుల దుశ్చర్యల వలన సంభవించుచున్నది. కొన్ని ఉదాహరణలు:

- నదీ పరివాహక ప్రాంతములందు విచక్షణారహితంగా చెట్లను నరకడం వలన తరచుగా వరదలు మరియు కరువు తీవ్రత అధికమగును.
- కొండచరియలు జారడం ప్రకృతి కారకాల వలన తరచుగా సంభవించినను, కొండ ప్రాంతములలో రోడ్లు, ఇళ్ళు మొదలైన వాటి నిర్మాణం, గనుల త్రవ్వకం మరియు రాళ్ళ త్రవ్వకం, సొరంగాల త్రవ్వకం కొండచరియల తీవ్రతను అధికపరుచుచున్నది.
- మడ అడవులను నాశనము చేయడం వలన తుఫానుల తీవ్రత తీర ప్రాంతములందు అధికముగా ఉండును.
- పెద్ద పట్టణ ప్రాంతములలో పొగమంచు తీవ్ర సమస్యగా ఉన్నది. వాహనాలు మరియు పరిశ్రమల నుండి విడుదలయ్యే ఉద్గారాలు (పొగ), కలప మరియు బొగ్గును దహించడం వలన ఏర్పడు పొగ, మంచుతో కలిసి పొగమంచుగా ఏర్పడుచున్నది.

II. ఉద్భవించు కారణాల ఆధారంగా విపత్తులు

విపత్తును ఎనిమిది రకములుగా వర్గీకరించవచ్చును.

1. **వాతావరణ విపత్తు –** ఉరుములతో కూడిన తుఫానులు, ఉష్ణమండల తుఫానులు, మెరుపులు, సుడిగాలులు, హిమసంపాతాలు, వేడి తరంగాలు, పొగమంచు మరియు కార్చిచ్చు.
2. **భౌగోళిక / భూకంప విపత్తు –** భూకంపాలు, సునామీ (రాక్షస అలలు), కొండచరియలు మరియు భూసార క్షీణత.
3. **జల సంబంధ విపత్తు –** వరదలు, కరువు, తీరప్రాంత కోత, తుఫాను తీవ్రత అధికమవడం.
4. **అగ్నిపర్వత విపత్తు –** విస్ఫోటనాలు మరియు లావా ప్రవహించడం.
5. **పర్యావరణ సంబంధ విపత్తు –** నేల, గాలి మరియు నీరు కాలుష్యమగుట, ఎడారీకరణము, భూతాపం మరియు అటవీ నిర్మూలన.
6. **జీవ సంబంధమైన విపత్తు –** ఆటలమ్మ, మశూచి, ఎయిడ్స్ (హెచ్ఐవి) మరియు ప్రాణాంతక తేనెటీగలు.
7. **సాంకేతిక విపత్తు –** అపాయకరమైన వస్తువుల వలన ఏర్పడు ప్రమాదములు, అగ్నిప్రమాదాలు, మౌలిక సదుపాయాల వైఫల్యాలు వలన ఏర్పడు ప్రమాదాలు (వంతెనలు, సొరంగాలు, ఆనకట్టలు) మరియు అణు / రేడియోధార్మికత ప్రమాదాలు.
8. **మానవ ప్రేరిత విపత్తు –** ఉగ్రవాదం, సామూహిక కాల్పులు, యుద్ధము, రవాణా ప్రమాదాలు మరియు పౌర రుగ్మతలు.

భారతదేశంలోని విపత్తులు (వైపరీత్యాలు)

1. భూకంపాలు

భూకంపం అనునది భూమి క్రస్ట్‌నందు ఏర్పడు తీవ్రమైన ప్రకంపనలు. ఇది దాని కేంద్రం నుండి అన్ని దిశలలోకి వరుస ఘాత తరంగాలను పంపును.

ఒక ప్రాంతం యొక్క భౌగోళిక అమరిక, గత కాలములో సంభవించిన భూకంపం, భూ ప్రకంపనల స్వభావము వంటి అంశముల ఆధారంగా శాస్త్రీయ సాంకేతికతను ఉపయోగించి భూకంప మండలాలు గుర్తింపబడుచున్నాయి. ఈ గణాంకాల ఆధారంగా, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (భారత ప్రమాణాల

02_U5_Geo_Tel Med.indd 148 06/04/2024 15:02:34

కార్యాలయము) దేశాన్ని నాలుగు భూకంప మండలాలుగా విభజించినది. అవి: మండలము II , మండలము III , మండలము IV మరియు మండలము V (భారతదేశములోని ఏ ప్రాంతమును మండలం I గా వర్గీకరించలేదు).

భారతదేశంలోని భూకంప మండలాలు



(ఆధారము: జాతీయ విపత్తు యాజమాన్య సంస్థ, కొత్త ఢిల్లీ)

భారతదేశంలోని భూకంప మండల ప్రాంతాలు

భూకంప మండలాలు	భూకంప తీవ్రత	ప్రాంతాలు
మండలము II	అత్యధికము	ఈశాన్య భారతదేశం, జమ్మూ మరియు కాశ్మీర్‌నందు కొన్ని భాగాలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్‌లోని రాణ్ ఆఫ్ కచ్, ఉత్తర బీహార్‌లోని కొంత భాగము, అండమాన్ మరియు నికోబార్ దీవులు
మండలము III	అధికము	జమ్ము మరియు కాశ్మీర్, హిమాచలప్రదేశ్ మినహా మిగిలిన ప్రాంతాలు, జాతీయ కేంద్ర ప్రాంతమైన ఢిల్లీ, సిక్కిం, ఉత్తరప్రదేశ్, బీహార్ మరియు పశ్చిమ బెంగాల్ యొక్క ఉత్తర ప్రాంతాలు, గుజరాత్‌లోని కొన్ని భాగాలు మరియు పశ్చిమ తీర ప్రాంతమునకు సమీపమున గల మహారాష్ట్రలోని కొంత భాగము మరియు రాజస్థాన్.
మండలము IV	మితమైనది	కేరళ, గోవా, లక్షదీవులు, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, గుజరాత్ మరియు పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలు, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, చండీఘర్, మహారాష్ట్ర, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు కర్ణాటక
మండలము V	తక్కువ	దేశములోని మిగిలిన ప్రాంతాలు



భూకంపాలు

2. వరదలు

వరద అనునది భూఉపరితలములోని కొంత భాగము నీటిలో మునిగిపోవు సంఘటన. భారీ వర్షము మరియు సముద్రములలోని పెద్ద తరంగాలు దీనికి సాధారణ కారణముగా ఉన్నది.



వరద

02_U5_Geo_Tel Med.indd 149 06/04/2024 15:02:35

వరదలు ఏర్పడుటకు ప్రధాన కారణాలు

అ) వాతావరణ కారణాలు

i) భారీ వర్షపాతం

ii) ఉష్ణమండల తుఫానులు

iii) ఆకస్మిక అవపాతము

ఆ) భౌతిక కారణాలు

i) విశాలమైన పరివాహక ప్రాంతం

ii) చాలినంత నీటిపారుదల అమరిక లేకుండుట

ఇ) మానవ కారణాలు

i) అటవీ నిర్మూలన

ii) మృత్తికా నిక్షేపాలు

iii) అనానుగుణ్య వ్యవసాయ పద్ధతులు

iv) అనానుగుణ్య నీటి పారుదల పద్ధతులు

v) ఆనకట్టలు కూలిపోవడం

vi) వేగవంతమైన పట్టణీకరణము

కృత్యము

వరదలకు ముందు, వరదల సమయంలో మరియు వరదల తరువాత తీసుకోవలసిన చర్యల గురించి తరగతి గదిలో చర్చించండి.



(ఆధారము: జాతీయ జలశాస్త్ర సంస్థ, కొత్త ఢిల్లీ)

భారతదేశములోని ప్రధాన వరద బాధిత ప్రాంతాలు పటమునందు చూపబడినది. భారతదేశ ఉత్తర మరియు ఈశాన్య ప్రాంతములైన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తర బీహార్, పశ్చిమ బెంగాల్ మరియు బ్రహ్మపుత్ర లోయలు వరద బాధింపు ప్రాంతములు. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతము, ఒడిస్సా మరియు దక్షిణ గుజరాత్ ప్రాంతాలు కూడా తరచుగా వరద ముంపుకు గురియగుచున్నాయి.

3) తుఫానులు

వాతావరణములో అల్పపీడన ప్రాంతం చుట్టూ తిరుగుతున్న బలమైన గాలిని తుఫానులు అంటారు. ఈ తుఫానులు ఉత్తరార్ధ గోళంలో అపసవ్యదిశలోను, దక్షిణార్ధ గోళములో సవ్య దిశలోను తిరుగుతుంది.

ఉష్ణ మండల తుఫానులు, విధ్వంసక గాలులు, తుఫాను ఉప్పెనలు మరియు అసాధారణమైన వర్షపాతం మొదలగునవి వరదలు ఏర్పడుటకు కారణమగును. గాలి వేగం గంటకు 200 కి.మీ మరియు వర్షపాతము రోజుకు 50 సెం.మీ వంతున కురియు రోజులలో వరదలు ఏర్పడును.

ఉష్ణమండల తుఫానుల వలన సముద్రపు నీరు ఆకస్మికంగా పెరగడాన్ని తుఫాను ఉప్పెన అంటారు. ఇది లోతులేని తీరప్రాంతములందు అధికముగా కనిపించును.

తుఫాను ఉప్పెన వలన బాధింపబడు తూర్పు తీర ప్రాంతములు

i) ఉత్తర ఒడిస్సా మరియు పశ్చిమ బెంగాల్ తీరప్రాంతములు.

ii) ఒంగోలు మరియు మచిలీపట్నం మధ్య అమరియున్న ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతము.

iii) తమిళనాడు తీరప్రాంతములు (14 తీర ప్రాంత జిల్లాలు, నాగపట్నం మరియు కడలూరు జిల్లాలు తీవ్ర తుఫాను బాధిత ప్రాంతాలు).

తుఫాను ఉప్పెన వలన బాధింపబడు పశ్చిమ తీర ప్రాంతాలు

తుఫాను ఉప్పెనల వలన పశ్చిమ తీర ప్రాంతములు తూర్పు తీరప్రాంతములకంటే తక్కువగా బాధింపబడుచున్నాయి.

02_U5_Geo_Tel Med.indd 150 06/04/2024 15:02:35

i) మహారాష్ట్ర తీరప్రాంతము, ఉత్తర హర్నాయ్ ప్రాంతం మరియు దక్షిణ గుజరాత్ సమీప తీర ప్రాంతం మరియు కాంబే అఖాతమునకు చుట్టూ ఉన్న ప్రాంతములు.

ii) కచ్ అఖాతమునకు చుట్టూ ఉన్న తీర ప్రాంతములు



(ఆధారము: మొహపత్ర ముద్రణ, 2015)

4. కరువు (క్షామము)

వ్యవసాయము, పశు సంపద, పరిశ్రమలు మరియు మానవులకు అవసరమగు నీరు లభించని పరిస్థితికి 'కరువు' అని పేరు. కరువును మూడు రకాలుగా వర్గీకరించవచ్చును.

i) వాతావరణ కరువు

ఒక నిర్ణీత కాలములో ఒక నిర్ధిష్ట స్థాయి కంటే తక్కువ స్థాయి వర్షపాతము నమోదగుటను వాతావరణ కరువు అంటారు.

ii) నీటి కరువు

ప్రవాహాలు, నదులు మరియు జలాశయాల్లోని నీటి స్థాయి తక్కువగా ఉన్నప్పుడు, దానిని నీటి కరువు అంటారు. దీనిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చును. అవి:

అ) ఉపరితల నీటి కరువు ఆ) భూగర్భ నీటి కరువు

iii) వ్యవసాయ కరువు

చాలినంత వర్షపాతం లేకుండుట వలన వ్యవసాయ పంటలు ప్రభావితమగు పరిస్థితిని వ్యవసాయ కరువు అంటారు.



కరువు

భారతదేశములో ఋతుపవనముల వైఫల్యము వలన కరువు సంభవించును. సాధారణముగా భారతదేశములో ఋతుపవనముల వర్షపాతము క్రమరహితముగా ఉన్నది. కొన్ని ప్రాంతములు అధిక వర్షపాతము, మరికొన్ని ప్రాంతములు మిత వర్షపాతము నుండి తక్కువ వర్షపాతమును పొందును. తక్కువ వర్షపాతము మరియు అతి తక్కువ వర్షపాతము పొందు ప్రాంతములు క్షామము వలన బాధింపబడుచున్నవి.



(ఆధారము: ఖుల్లార్, 2014)

అధిక కరువు పీడిత ప్రాంతాలు

1) శుష్క మరియు పాక్షిక శుష్క ప్రాంతములైన అహ్మదాబాద్ నుండి కాన్పూర్ వరకు మరియు కాన్పూర్ నుండి జలంధర్ వరకు గల ప్రాంతాలు.

02_U5_Geo_Tel Med.indd 151 06/04/2024 15:02:37

2) పశ్చిమ కనుమల యొక్క పవన పరాఙ్ముక ప్రాంతములోని శుష్క ప్రాంతములు.

వాస్తవం

దేశములో మూడవ వంతు ప్రాంతం కరువుతో ప్రభావితమగుచున్నది. భారతదేశ మొత్తము భూభాగములో 16% మరియు జనాభాలో 12% తీవ్రంగా కరువు వలన తీవ్రంగా బాధింపబడుచున్నది. భారతదేశములోని 60 సెం.మీ కంటే తక్కువ వార్షిక వర్షపాతము నమోదయ్యే ప్రాంతాలు కరువు పీడిత ప్రాంతాలగును.

5) కొండచరియలు

గురుత్వాకర్షణ ప్రభావము వలన రాతి బండలు, మన్ను మరియు వృక్ష సంపద వేగంగా కిందికి కదలడంను కొండచరియలు జారడము అంటారు. సాధారణంగా కొండచరియలు జారడం ఆకస్మికంగా మరియు అరుదుగా జరుగు సంఘటన అగును. దీనికి లంబవాలు మరియు భారీ వర్షపాతం ప్రధాన కారణాలు. బలహీనమైన భూనిర్మాణం, అటవీ నిర్మూలన, భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు, గనుల త్రవ్వకం, రోడ్ల నిర్మాణం మరియు పర్వతాలపై రైల్వే మార్గాల నిర్మాణం వంటివి కొండచరియలు విరిగిపడుటకు ఇతర కారణాలగును.

భారతదేశములోని సుమారు 15 శాతము భూభాగమునందు కొండచరియలు విరిగిపడే ప్రమాదం కలదు. హిమాలయములలోని పర్వత వాలు ప్రాంతములు, పశ్చిమ కనుమల వాలు ప్రాంతములు మరియు నదీ లోయల యొక్క ఏటవాలులలో కొండచరియలు అధికముగా జారుతున్నాయి. తమిళనాడులోని కొడైకెనాల్ (దిండుక్కల్ జిల్లా) మరియు ఉదకమండలము (నీలగిరి జిల్లా) కొండ చరియల వలన అధికముగా బాధింపబడుచున్నవి.

6) సునామి (రాక్షస అలలు)

సముద్ర గర్భంలో ఏర్పడు భూకంపాలు, కొండచరియలు లేదా అగ్నిపర్వత విస్ఫోటనాలు కారణముగా సముద్రములో రూపొందు పెద్ద అలలను (రాక్షస అలలు) సునామీ అని అంటారు. ఈ విపత్తులు సాధారణంగా తీర ప్రాంతములందు గంటకు సుమారు 640 నుండి 960 కిలోమీటర్ల వేగంతో రూపొందును. తీర ప్రాంత వాసులకు, సునామీ అలలు పెనుముప్పును కలిగిస్తాయి.

మీకు తెలుసా?

సునామీ అను పదము జపాన్ పదమైన (సు – ఓడరేవు) (నామి – అల) నుండి ఉద్భవించినది. దీనికి ఓడరేవు అలలు అని అర్థం.

హిందూ మహాసముద్ర సునామీ – 2004

- హిందూ మహాసముద్రంలో డిసెంబర్ 26, 2004వ సంవత్సరము, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7:59 గంటలకు 9.1 తీవ్రతతో, సముద్ర గర్భంలో భూకంపం ఏర్పడి ఇండోనేషియాలోని సుమత్ర తీరప్రాంతములను తాకింది.
- దీని వలన ఏర్పడిన సునామీ 12 దేశములను తాకి, 2,25,000 ప్రాణాలను బలి తీసుకోవడంతోపాటు, ఇండోనేషియా, శ్రీలంక, భారతదేశము, థాయ్‌లాండ్, సోమాలియా, మాల్దీవులు మొదలైన దేశములలో భారీ నష్టాన్ని ఏర్పరచినది.

7) ప్రమాదకరమైన వ్యర్థములు

పర్యావరణ వ్యవస్థ మరియు మానవులపై ప్రతికూల ఆరోగ్య ప్రభావాలను కలిగించే వ్యర్థాలను ప్రమాదకరమైన వ్యర్థములు అంటారు.

ఈ క్రింద ఇవ్వబడినవి ప్రధాన ప్రమాదకర వ్యర్థాలు

i) రేడియోధార్మిక పదార్థములు : అణు విద్యుత్ కేంద్రములలో ఉపయోగించని పనిముట్లు (సాధనాలు) మరియు ఇంధన రాడ్లు

ii) రసాయనాలు : సంయోజ సేంద్రీయ పదార్థాలు మరియు కాలం చెల్లిన అసేంద్రీయ లోహములు,

02_U5_Geo_Tel Med.indd 152 06/04/2024 15:02:37

లవణాలు, ఆమ్లాలు మరియు క్షారాలు, మండే పదార్థములు మరియు ప్రేలుడు పదార్థములు

iii) **జీవ ఔషధ వ్యర్థ పదార్థములు:** ఉపయోగించిన సిరంజిలు, బ్యాండేజీలు (మందు పట్టీలు) మరియు కాలం చెల్లిన మందులు

iv) **మండే వ్యర్థాలు:** సేంద్రియ ద్రావకాలు, నూనెలు, కృత్రిమ పాలిమర్ మిశ్రమములు మరియు సేంద్రియ నిక్షేపాలు



సెర్నోబిల్ అణు విపత్తు స్థలము (ప్రిప్యాట్ సమీపంలో) అధికారిక విహార కేంద్రము.

పూర్వము

- సెర్నోబిల్ (అప్పటి సోవియట్ యూనియన్) అణు కేంద్ర విపత్తు ఏప్రిల్ 26, 1986న జరిగినది.
- 1945 లో హిరోషిమా (జపాన్) మీద వేయబడిన అణుబాంబు కన్నా, 400 రెట్లు అధికమైన వికిరణములు దీని నుండి వెలువడెను. ఈ విపత్తు ప్రపంచ చరిత్రలో మిక్కిలి పెద్దదైన అణువిపత్తుగా నమోదయినది.
- ఈ ప్రాంతము నుండి 3 లక్షల 50 వేల కంటే అధికమైన జనాభా తరలించబడ్డారు. ఇప్పటికీ ఆ స్థలమునందు శాశ్వత మానవ నివాసాలకు తీవ్రమైన ఆంక్షలు విధించబడినది.

ప్రస్తుతం

- ప్రమాదం జరిగిన 33 సంవత్సరాల తర్వాత, ఉక్రెయిన్ మరియు బెలారస్‌లో ఉన్న ఈ ప్రాంతములో అనేక జంతువులు మరియు 200 కన్నా అధిక సంఖ్యలో పక్షుల జాతులు నివసించుచున్నవి.
- 2016 లో ఈ మండలంలోని ఉక్రెయిన్ దేశంలోని ప్రమాద స్థల ప్రాంతాన్ని 'రేడియోలాజికల్ మరియు పర్యావరణ జీవ అభయ మండలము'గా ప్రభుత్వము ప్రకటించినది.

v) **ప్రేలుడు పదార్థములు:** యుద్ధపరికరముల తయారీలోని వ్యర్థాలు మరియు పరిశ్రమలలోని వాయువులు

vi) **ప్రమాదకర గృహవినియోగ వ్యర్థాలు:** పురుగుమందులు, నూనె వ్యర్థాలు, వాహనాలలో ఉపయోగించే బ్యాటరీలు మరియు గృహములో ఉపయోగించు బ్యాటరీలు.



ప్రమాదకరమైన వ్యర్థాలు

8) గాలి కాలుష్యము

గాలి అనేక వాయువుల మిశ్రమము. ప్రధాన వాయువైన నత్రజని (78.09%) వృక్షములకు కావలసిన ఎరువుల తయారీకి మరియు గాలిని జడంగా మార్చడానికి ఉపయోగపడుచున్నది. ప్రాణవాయువు (ఆక్సిజన్) (20.95 %) శ్వాసించుటకు మరియు కార్బన్-డై-ఆక్సైడ్ (0.03%) కిరణజన్యసంయోగ క్రియకు ఉపయోగపడుచున్నది. ఆర్గాన్, నియాన్, హీలియం, క్రిప్టాన్, హైడ్రోజన్, ఓజోన్, జినాన్ మరియు మీథేన్ వంటి ఇతర వాయువులు కూడా ఈ వాయుమండలములో కలవు. దానితో పాటు నీటి ఆవిరి మరియు ధూళి కణాలు వాయుమండలములో కలవు.

కొన్ని రకములైన వాయువులు మరియు ఘన పదార్థములచే అంతర్ మరియు బాహ్య గాలులు వాటి సహజ లక్షణములను కోల్పోవుట మరియు గాలి శాతము మారుటను వాయు కాలుష్యము అంటారు. గాలి కాలుష్య కారకాలను ప్రాథమిక మరియు ద్వితీయ కాలుష్య కారకాలుగా వర్గీకరించవచ్చును.

02_U5_Geo_Tel Med.indd 153 06/04/2024 15:02:38

ప్రాథమిక కాలుష్య కారకమనునది మూలాధారము నుండి ప్రత్యక్షంగా వెలువడునటువంటి కాలుష్యమగును.

ద్వితీయ కాలుష్య కారకాలు ప్రత్యక్షముగా వెలువడుట లేదు. అయితే, ఇతర (ప్రాథమిక) కాలుష్య కారకాలు వాయు మండలములో ప్రతిచర్యకు లోబడినప్పుడు ఏర్పడుచున్నవి.

ప్రాథమిక కాలుష్య కారకాలు

i) సల్ఫర్ ఆక్సైడ్‌లు (సల్ఫ్యూరిక్ ఆమ్లాలు)

ii) నైట్రోజన్ ఆక్సైడ్‌లు (నత్రజని ఆమ్లాలు)

iii) కార్బన్ ఆక్సైడ్‌లు (కర్బన ఆమ్లాలు)

vi) కణరూప ద్రవ్య పదార్థాలు

v) ఇతర ప్రాథమిక కాలుష్య కారకాలు

ద్వితీయ కాలుష్య కారకాలు

i) భూస్థాయి ఓజోన్

ii) పొగమంచు

9) నీటి కాలుష్యము

నీటి యొక్క భౌతిక, రసాయన మరియు జీవ లక్షణాలలో మార్పును నీటి కాలుష్యము అని నిర్వచింపవచ్చును. ఇది మానవులు మరియు జలచరాలకు హానికరమైన ప్రభావమును కలిగించును.



నీటి కాలుష్యము

భారతదేశమునందు నీటి కాలుష్యము చాలా కాలము నుండి పెద్ద ఎత్తున జరుగుచున్నది. దీని వలన, ఉపరితల మరియు భూగర్భ జలాలు చాలావరకు కలుషితమగుచున్నవి. భారతదేశంలో నీటి కాలుష్యానికి ప్రధాన కారణాలు:

i) పట్టణీకరణము

ii) పారిశ్రామిక కాలుష్యాలు

iii) మురుగునీటి కాలువలు

iv) వ్యవసాయ నీటి పారుదల మరియు అసంబద్ధ వ్యవసాయ పద్ధతులు

v) సముద్రపు నీరు చొరబాటు

vi) ఘన వ్యర్థాలు

నివారణ చర్యల అవసరం

ప్రజలకు లేదా ఆస్తులకు సహజ మరియు కృత్రిమ విపత్తు ప్రభావాలను నిరోధించడానికి తీసుకొను చర్యలను నివారణ చర్యలు అంటారు.

- నివారణ ప్రణాళికయందు i) ప్రమాదపు గుర్తింపు ii) దుర్బలత్వంను అంచనావేయడం కలవు.
- ఆలస్యమైన నివారణ చర్యల వలన ఆర్థిక నష్టాలు అధికమగును.
- భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో విపత్తు నివారణ చర్యలు అత్యంత కష్టతరమైనవి.

సామూహిక విధ్వంసానికి ప్రకృతి ఒక క్రొత్త ఆయుధముగా ఆవిర్భవించుచున్నదని మీరు అంగీకరిస్తున్నారా?

భారత వాతావరణ శాస్త్ర విభాగం ప్రకారం, ప్రధాన పర్యావరణ విపత్తుల కారణముగా భారతదేశములో పది సంవత్సరాలలో (2017 వరకు) సుమారు 22,000 మంది ప్రజలు మరణించారు.

గత 20 సంవత్సరాలలో (1998–2017) ప్రపంచ వ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది ప్రజలు తీవ్రమైన వాతావరణ సంఘటనల వలన మరణించిరి అని జర్మన్‌వాచ్ ప్రచురించిన గ్లోబల్ క్లైమేట్ రిస్క్ ఇండెక్స్ రిపోర్ట్ పేర్కొంది.

02_U5_Geo_Tel Med.indd 154 06/04/2024 15:02:38

సారాంశము

- ప్రజలు, ఆస్తులు మరియు నిర్మాణాలకు ముప్పు కలిగించే మరియు విపత్తుకు కారణమయ్యే వాటిని ప్రకృతి వైపరీత్యం అంటారు.
- విపత్తులు మూడు రకాలు అవి: ప్రకృతి విపత్తు, మానవ ప్రమేయ విపత్తులు మరియు సామాజిక – సహజ విపత్తులు
- ప్రకృతి విపత్తులు: భూకంపాలు, వరదలు, తుఫానులు, క్షామము (కరువు), కొండచరియలు జారుట, సునామీ, అగ్నిపర్వత విస్ఫోటనాలు.
- మానవ ప్రమేయ విపత్తులు – ప్రేలుళ్ళు, ప్రమాదకర వ్యర్థాలు, గాలి, నీరు మరియు భూ కాలుష్యాలు, వంతెనలు మరియు ఆనకట్టలు కూలిపోవడం, ఉగ్రవాదం, యుద్ధాలు లేదా పౌర రుగ్మతలు
- సామాజిక–సహజ ప్రమాదాలు: ఇవి ప్రకృతి కారకాలు మరియు మానవ దుశ్చర్యల మిశ్రమ ఫలితము వలన ఏర్పడుచున్నవి.

పదకోశం

భూకంపం	భూమి క్రస్ట్‌నందు ఏర్పడు హింసాత్మక ప్రకంపనలు	Earthquake
వరద	నది, కాలువలు లేదా సముద్రతీర ప్రాంతాలలో నీటి మట్టము అధికమగుట వలన భూభాగము వరదలతో నిండియుండును.	Flood
కరువు	వ్యవసాయము, పశు సంపద, పరిశ్రమలు మరియు ప్రజల అత్యవసర వసతులను తీర్చడానికి వీలుకాని నీటి కొరతను కరువు అంటారు.	Drought
సునామి	సముద్ర గర్భంలో ఏర్పడు భూకంపాలు, కొండచరియలు లేదా అగ్నిపర్వత విస్ఫోటనాలు కారణముగా సముద్రములో రూపొందు పెద్ద అలలను (రాక్షస అలలు) సునామీ అంటారు.	Tsunami

మూల్యాంకనము

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. గాలిలోని నైట్రోజన్ శాతము _____

   అ) 78.09%

   ఆ) 74.08%

   ఇ) 80.07%

   ఈ) 76.63%

2. హిందూ మహాసముద్రములో _____ సంవత్సరమున సునామి ఏర్పడినది.

   అ) 1990 ఆ) 2004

   ఇ) 2005 ఈ) 2008

3. సునామీ అను పదము _____ భాష నుండి ఉద్భవించినది.

   అ) హిందీ ఆ) ఫ్రెంచి

   ఇ) జపనీస్ ఈ) జర్మన్

4. ఉపరితల నీటికి ఉదాహరణ

   అ) ఆర్టీసియన్ బావి ఆ) భూగర్భజలాలు

   ఇ) అడుగు భాగపు నీరు ఈ) సరస్సు

5. ఋతుపవన వైఫల్యము వలన సంభవించే సంఘటన

   అ) ద్రవీకరణం ఆ) కరువు

   ఇ) బాష్పీభవనం ఈ) వర్షపాతము

II. ఖాళీలను పూరింపుము

1. విపత్తులు _____ కు దారితీయును.

02_U5_Geo_Tel Med.indd 155 06/04/2024 15:02:38

2. కొండచరియలు జారుట _____ విపత్తుకు ఒక ఉదాహరణ.
3. సంభవించెడి విధానాల ఆధారంగా విపత్తులను _____ రకాలుగా వర్గీకరించవచ్చును.
4. ఉగ్రవాదము _____ విపత్తుకు ఒక ఉదాహరణ.
5. నత్రజని ఆమ్లాలు మానవులను బాధించు _____ కాలుష్య కారకము.
6. సెర్నోబిల్ అణు విపత్తు _____ సంవత్సరమున సంభవించినది.

III. జతపరుచుము

జాబితా I	జాబితా II
1. ప్రాథమిక కాలుష్యకం	– ఉగ్రవాదం
2. ప్రమాదకరమైన వ్యర్థము	– సునామి
3. భూకంపం	– కాలంచెల్లిన ఔషధాలు
4. వాతావరణ కరువు	– సల్ఫర్ ఆమ్లాలు
5. మానవ ప్రమేయ విపత్తు	– వర్షపాత లోటు

IV. క్లుప్తముగా జవాబులిమ్ము

1. విపత్తు అంటే ఏమిటి?
2. విపత్తుల్లోని ప్రధాన రకములు ఏవి?
3. ప్రమాదకరమైన వ్యర్థాలను గురించి క్లుప్తముగా వ్రాయుము.
4. మన దేశములోని ప్రధాన వరద పీడిత ప్రాంతములను జాబితా చేయుము.
5. కరువు రకములను వర్గీకరించుము.
6. పర్వతపాద ప్రాంతములలో మనము ఎందులకు గృహములను నిర్మించరాదు?

V. భేదములను వ్రాయుము.

1. వైపరీత్యాలు మరియు విపత్తులు
2. సహజ విపత్తు మరియు మానవ ప్రమేయ విపత్తు
3. వరద మరియు కరువు
4. భూకంపము మరియు సునామి

VI. విపులముగా జవాబులిమ్ము.

1. గాలి కాలుష్యమును గురించి ఒక వ్యాసము వ్రాయుము.
2. భూకంపం అంటే ఏమిటి? దాని ప్రభావములను తెలుపుము.
3. కొండచరియలు జారడానికి గల కారణాలను విశదీకరించుము.
4. నీటి కాలుష్యము వలన ఏర్పడు ఫలితములు గురించి వివరముగా చర్చించుము.

VII. కృత్యములు

1. తమిళనాడు పటమునందు 13 సముద్రతీర జిల్లాలను వివిధ రంగులతో ఛాయ వేయుము.
2. మీ ప్రాంతములందు తరచుగా మరియు అరుదుగా సంభవించు విపత్తులను జాబితా పరుచుము.

తరచుగా జరుగు విపత్తులు		అరుదుగా జరుగు విపత్తులు	
1		1	
2		2	
3		3	
4		4	
5		5	

3. నీవు గుర్తించిన వైపరీత్యాల పేర్లను పట్టికలో వ్రాయుము.

02_U5_Geo_Tel Med.indd 156 06/04/2024 15:02:38

అంశము		మీ పాఠశాలలో మరియు చుట్టు ప్రక్కల	మీ నివాస పరిసర ప్రాంతములో	మీ పాఠశాల నుండి ఇంటికి వెళ్ళు దారిలో
1.	ప్రమాదకర కర్మాగారం / పరిశ్రమ			
2.	భారీ ట్రాఫిక్ రోడ్లు			
3.	ఎత్తైన భవనాలు			
4.	శీఘ్రంగా కాలిపోవు వస్తువులు			
5.	ఓపెన్ డ్రైనేజి / సెప్టిక్ ట్యాంక్			
6.	ఇతరములు			

పరిశీలనా గ్రంథాలు

1. Central Board of Secondary Education – *A Supplementary Text Book in Geography for Class XI* (2006). Natural Hazards and Disasters (Unit 11). Natural Hazards and Disaster Management, The Secretary, Central Board of Secondary Education, Delhi.
2. Keller, E.A. and DeVecchio, D.E. (2012). *Natural Hazards: Earth's Processes as Hazards, Disasters and Catastrophes* (3rd Edition), Pearson Prentice Hall, New Jersey.
3. Khullar, D.R. (2014). *India: A Comprehensive Geography*, Kalyani Publishers, New Delhi.
4. *Manual on Natural Disasters Management in India* (2001). National Centre for Disaster Management, Ministry of Home Affairs, Government of India, New Delhi.
5. Mohapatra, M., Mandal, G.S., Bandyopadhyay, B.K., Tyagi, A. and Mohanty, U.C. (2012). *Classification of Cyclone Hazard Prone Districts of India.* Natural Hazards, 63(3): 1601-1620.
6. Paul, B.K. (2011). *Environmental Hazards and Disasters: Contexts, Perspectives and Management,* John Wiley & Sons, Oxford.
7. Reed, S.B. (1997). *Introduction to Hazards (3rd Edition). Disaster Management Training Programme,* National Institute of Disaster Management, New Delhi.
8. Smith, K. and Petley, D.N. (2008). *Environmental Hazards: Assessing Risk and Reducing Disaster* (5th Edition), Taylor & Francis Group, London.
9. *The Report of High Powered Committee on Disaster Management* (2002). National Centre for Disaster Management, Indian Institute of Public Administration, New Delhi.

అంతర్జాల వనరులు

1. http://www.amssdelhi.gov.in/tropicle_cyclones.htm
2. http://www.searo.who.int/topics/air_pollution/what-is-air-pollution.pdf?ua=1
3. https://germanwatch.org/en/cri
4. https://ndma.gov.in/en/landslides-zone-map.html
5. https://nidm.gov.in/safety_earthquake.asp
6. https://nptel.ac.in/courses/120108005/module9/lecture9.pdf
7. https://theconversation.com
8. https://www.downtoearth.org.in
9. https://www.thehindubusinessline.com/news/national/over-12-of-landmass-in-india-prone-to-landslides/article9728811.ece

02_U5_Geo_Tel Med.indd 157 06/04/2024 15:02:38

అధ్యాయము - 6

పరిశ్రమలు



అభ్యసన లక్ష్యాలు

- పరిశ్రమల స్వభావము మరియు ప్రాధాన్యత గురించి తెలుసుకొనుట.
- ఆర్థిక కార్యకలాపముల సాధారణ వర్గీకరణను అర్థం చేసుకొనుట.
- పరిశ్రమల స్థాపనకు దోహదపడే కారకాలను గుర్తించుట.
- పరిశ్రమల వర్గీకరణ గురించి అధ్యయనం చేయుట.

పరిచయము

అక్షయ్ మరియు ఆకాష్‌లు మీలాగే 8వ తరగతి చదువుకొంటున్నారు. ఒకరోజు పాఠశాల ఆట స్థలములో ఆడుకొనుచున్నప్పుడు వర్షం ప్రారంభమైంది. వారందరూ తరగతిగది వైపునకు పరిగెత్తడం ప్రారంభించిరి. కాని, ఆకాష్ వర్షంలో సమీపంలోని చెట్టు క్రింద ఉండాలనుకొని, అతనితోపాటు అక్షయ్‌ను పిలిచాడు. కానీ చెట్టుపై పిడుగు పడే అవకాశముందని అతను నిరాకరించాడు. చివరికి వారు తరగతిగదికి చేరుకొన్నారు. వారు తరగతిగదిలో ఆకర్షణీయమైన కొత్త తువ్వాలు ఉండడం చూసి, దానిని తలను తుడుచుకోవడానికి ఉపయోగించారు. "ఈ తువ్వాలు గురువుగారు (టీచర్) తీసుకువచ్చారని, మీరు తడి చేశారని, కాబట్టి ఆమె మీపై కోప్పడవచ్చునని" తరగతి గదిలోని ఇతర విద్యార్థులు వారితో అన్నారు. గురువును ప్రసన్నం చేసుకోవడానికి ఆకాష్ గురువును కొన్ని ప్రశ్నలు అడిగాడు.

"మేడం! ఇది చాలా అందమైనది మరియు రంగులతో ఉన్నది, మీరు దీనిని ఎక్కడనుండి కొన్నారు? ఇది ఎలా తయారుచేయబడింది? టీచర్ చాలా ఉత్సాహంగా ముడి పదార్థాల వినియోగం, ఉత్పత్తి మరియు విక్రయ విధానాలను గురించి వివరించడం ప్రారంభించారు.

పరిశ్రమ

పరిశ్రమ అనేది ముడి పదార్థములను అంతిమ వస్తువులుగా మార్చబడే ప్రక్రియ. ముడి పదార్థాలు చాలా వరకు మానవ వినియోగమునకు ఉపయోగపడదు. కాబట్టి మార్పిడి అవసరం. ఈ వస్తువులు ఒక రూపము నుండి మరొక రూపమునకు మార్పు చెందించుటయే ఉత్పాదక పరిశ్రమ యొక్క ముఖ్య విధి లేదా ద్వితీయ వర్గ ఆర్థిక కార్యకలాపం. శాస్త్ర, సాంకేతిక రంగాల రాక ముడిపదార్థాలను తుది ఉత్పత్తులుగా రూపొందించడానికి మానవులకు సహాయపడింది. ఉత్పాదక పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఒక దేశం యొక్క ఆర్థిక బలాన్ని అంచనా వేస్తారు. అందువలన ప్రపంచంలోని ఏ దేశమైనా ఆర్థికాభివృద్ధికి ప్రాథమికంగా ప్రతిభావంతమైన పరిశ్రమల అభివృద్ధిపై ఆధారపడి ఉండును.

02_U6_Geo_Tel Med.indd 158 11-04-2023 13:06:08

ఆర్థిక కార్యకలాపం

ఉత్పత్తి, పంపిణీ, వినియోగం లేదా సేవలలో పాల్గొనే ఏదేని చర్యను "ఆర్థిక కార్యకలాపం" అంటారు.

ఆర్థిక కార్యకలాపాల యొక్క ప్రాథమిక అంశాలు

ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపాలు క్రింద పేర్కొనబడినవి:

1) ప్రాథమికరంగ ఆర్థిక కార్యకలాపాలు
   (ఉదా॥ ముడి ప్రత్తి ఉత్పత్తి)
2) ద్వితీయరంగ ఆర్థిక కార్యకలాపాలు
   (ఉదా॥ నూలు వడకడం)
3) తృతీయరంగ ఆర్థిక కార్యకలాపాలు
   (ఉదా॥ వ్యాపారం, రవాణా)
4) నాలుగవ రంగ ఆర్థిక కార్యకలాపాలు
   (ఉదా॥ బ్యాంకింగ్ రంగం),
5) ఐదవ రంగ ఆర్థిక కార్యకలాపాలు
   (ఉదా॥ న్యాయ రంగం).



1. ప్రాథమికరంగ ఆర్థిక కార్యకలాపం: ఇవి తొలుతగా ఉద్భవించిన ఆర్థిక కార్యకలాపాలు. అటవీ ఉత్పత్తుల సేకరణ, పశుపోషణ, వేట, ఆహార సేకరణ, చేపలు పట్టుట, వ్యవసాయం, గనుల త్రవ్వకం మరియు క్వారీయింగ్ మొదలగు కార్యకలాపాలు ఇందులో ఇమిడి ఉన్నవి.



ప్రాథమికరంగ ఆర్థిక కార్యకలాపం

2. ద్వితీయరంగ ఆర్థిక కార్యకలాపం : ముడిపదార్థాలను వివిధ ప్రక్రియల ద్వారా మార్పిడి గావించి, వినియోగ వస్తువులుగా ఉత్పత్తి చేయుటయే ద్వితీయరంగ ఆర్థిక కార్యకలాపాలు. రొట్టెల తయారీశాలలు పిండిని రొట్టెలుగా తయారు చేయుట మరియు పరిశ్రమలు లోహాలు, ప్లాస్టిక్‌లను వాహనాలుగా మార్చుట వంటివి ద్వితీయరంగ కార్యకలాపాలకు ఉదాహరణలు.



3. తృతీయ రంగ ఆర్థిక కార్యకలాపం : తృతీయరంగ ఆర్థిక కార్యకలాపాలు పరిశ్రమలు పనిచేయడానికి అవసరమైన సేవలను అందిస్తాయి. వీటిని సేవా పరిశ్రమలు అని కూడా పిలుస్తారు. ఈ రంగములో రవాణా, ఆర్థికం, విద్య, వినియోగ రంగము, ఇళ్ళ నిర్మాణం, వైద్యం మరియు ఇతర సేవలు ఇమిడి ఉంటాయి. మనము పాఠశాలలో చదువుకొనుచున్నాము. కనుక, పాఠశాల సేవ చేస్తున్నందున ఇది తృతీయరంగ కార్యకలాపాల పరిధిలోకి వస్తుంది. తృతీయ రంగ కార్యకలాపాలను నాలుగవ రంగం (క్వాటర్నరీ) మరియు ఐదవ రంగం (క్వినరీ) కార్యకలాపాలుగా విభజించవచ్చును.

02_U6_Geo_Tel Med.indd 159 11-04-2023 13:06:08



4. నాలుగవ రంగ ఆర్థిక కార్యకలాపం : నాలుగవ రంగ కార్యకలాపాలు పరిశోధన మరియు శిక్షణతో సహా, సమాచార సృష్టి మరియు బదిలీతో సంబంధం కలిగివుంటాయి. వీటిని సమాచార పరిశ్రమలు అంటారు. ఇవి సాంకేతికత, ఎలక్ట్రానిక్ ప్రదర్శన మరియు సమాచార ప్రసారములో పురోగతి ఫలితంగా వృద్ధి చెందుతూనే ఉంటుంది. ఉదా॥ దూరదర్శన్ వీక్షణం. ఈ కార్యక్రమము దూరదర్శని కేంద్రము నుండి ప్రదర్శింపబడును. ఇది నాలుగవ రంగం కార్యకలాపమునకు ఉదాహరణ.

మీకు తెలుసా?

భారతదేశంలో అతిపెద్ద రంగాలలో సేవా రంగం ఒకటి. ప్రస్తుతం ఈ రంగం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నది. భారత స్థూల జాతీయోత్పత్తిలో 53 శాతం వాటాను కలిగి ఉన్నది.

5. ఐదవ రంగ ఆర్థిక కార్యకలాపం : పరిశ్రమలు, వ్యాపారములు, విద్య మరియు ప్రభుత్వములోని అత్యున్నత స్థాయిలో విధాన నిర్ణయాలు తీసుకొనే ఉన్నతాధికారులు ఐదవ రంగం ఆర్థిక కార్యకలాపాలకు చెందుతారు. ఐదవ రంగ కార్యకలాపం శాస్త్ర సాంకేతికత, విశ్వవిద్యాలయములు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలోని ఉన్నత పర్యవేక్షకులు మరియు ఉన్నతాధికారులను కలిగి ఉండును. మన తల్లిదండ్రులు గృహ సంబంధిత వస్తువులను కొనుగోలు చేయడంలో మరియు కొన్ని పరిస్థితులలో స్వయంగా నిర్ణయాలు తీసుకొంటారు. అదే విధముగా, రాష్ట్ర మంత్రిమండలి వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు పరిచయం చేయడంలోనూ నిర్ణయాలు తీసుకొనును. ఇవి రెండునూ ఐదవ రంగ కార్యకలాపములకు ఉదాహరణలు.

కృత్యము

ఏదైనా కర్మాగారమును సందర్శించి, పరిశ్రమల స్థాపనకు దోహదపడే అనుకూల కారకాలను తెలుసుకొనుము.

పరిశ్రమల స్థాపనకు తోడ్పడే కారకాలు

సహజంగా పరిశ్రమల స్థాపన క్లిష్టమైనది. ఇవి ఉత్పత్తి కారకాల లభ్యత చేత ప్రభావితమవుతాయి. వాటిలో కొన్ని: ముడిపదార్థములు, భూమి, నీరు, మూలధనం, శ్రమ, విద్యుత్ శక్తి, రవాణా మరియు మార్కెట్. పరిశ్రమల స్థాపన కారకాలను రెండు రకాలుగా విభజించవచ్చును. భౌగోళిక కారకాలు మరియు భౌగోళికేతర కారకాలు.



పరిశ్రమ స్థాపన కారకాలు

I. భౌగోళిక కారకాలు

1. ముడి పదార్థములు : బరువైన వస్తువులను మరియు బరువును కోల్పోయే స్వభావం కలిగిన పదార్థములను సుదూర ప్రాంతాలకు రవాణా చేయుటకు సాధ్యంకాదు. అందువలన ఇనుప ధాతువు మరియు చెరకు విస్తారంగా లభించే ప్రాంతానికి దగ్గరగా ఇనుము – ఉక్కు పరిశ్రమ మరియు పంచదార పరిశ్రమలను స్థాపించవలెను. సేలం లోని ఉక్కు కర్మాగారాన్ని ఇనుప ధాతువు అధికంగా లభించెడి "కంజమలై"కు దగ్గరగా స్థాపించారు. అదే

02_U6_Geo_Tel Med.indd 160 11-04-2023 13:06:11

విధముగా పంచదార పరిశ్రమలను చెరకు పైరగు ప్రాంతాలకు సమీపమున స్థాపించవచ్చును.

2. విద్యుచ్ఛక్తి : పరిశ్రమను నడపడానికి విద్యుచ్ఛక్తి ఆధారమైనది మరియు అవసరమైనది. విద్యుచ్ఛక్తిని ఎక్కువగా సాంప్రదాయక వనరులైన బొగ్గు, ఖనిజ తైలము మరియు నీటి నుండి ఉత్పత్తి చేస్తారు. కావున, ఏదేని ఒక వనరునైనా పరిశ్రమకు దగ్గరగా నెలకొల్పడం ద్వారా విద్యుచ్ఛక్తి అవసరాన్ని తీర్చవచ్చును.

3. శ్రామికులు : చౌక మరియు నైపుణ్యం కలిగిన శ్రామికుల లభ్యత శ్రమాధారిత పరిశ్రమలకు అవసరము. (ఉదా॥ తేయాకు పరిశ్రమ)

4. రవాణా : పరిశ్రమలకు ముడిపదార్థాలను సరఫరా చేయడానికి మరియు తుది ఉత్పత్తులను మార్కెట్టుకు పంపించడానికి కూడా రవాణా అత్యంత అవసరం. సులభమైన రవాణా లభ్యత ఎల్లప్పుడూ పరిశ్రమ స్థాపనను ప్రభావితం చేస్తుంది. కాబట్టి, రోడ్డు, జల మార్గాలు, రహదారులు మరియు రైలు కూడళ్ళు పారిశ్రామిక కార్యకలాపమునకు చురుకైన కేంద్రాలుగా మారును.

5. నిల్వ మరియు గిడ్డంగులు : ఉత్పత్తిలోని చివరి ప్రక్రియలో తుది వస్తువులు మార్కెట్టుకు చేరుకోవాలి. అందువలన ఇటువంటి తుది ఉత్పత్తులను, సరుకులను మార్కెట్టుకు తీసుకువెళ్ళే వరకు తగిన విధంగా గిడ్డంగులలో నిల్వ చేయాలి.

6. స్థలాకృతి : పరిశ్రమ స్థాపన కోసం ఎంపిక చేయబడిన భూభాగం కచ్చితంగా సమతలంగా ఉండాలి. అప్పుడే విభిన్న రవాణా మార్గములకు ఇది చక్కగా ఉపయోగపడుతుంది.

7. శీతోష్ణస్థితి : పరిశ్రమల స్థాపన యొక్క ముఖ్యమైన కారకాలలో పరిశ్రమ కోసం ఎంచుకున్న ప్రాంతం యొక్క శీతోష్ణస్థితి కూడా ఒకటి. విజయవంతమైన పారిశ్రామిక ప్రగతికి తీవ్రమైన శీతోష్ణస్థితి అనుకూలం కాదు. అంతేకాక కొన్ని ప్రత్యేక పరిశ్రమలకు నిర్దిష్ట వాతావరణ పరిస్థితులు అవసరమగును. ఉదాహరణకు ప్రత్తి, వస్త్ర పరిశ్రమకు చల్లని తేమ వాతావరణం అనువైనది. కోయంబత్తూర్ మరియు తిరుప్పూర్ ఈ రకమైన శీతోష్ణస్థితిని కలిగి ఉన్నందువలన, అనేక ప్రత్తి వస్త్ర పరిశ్రమలు ఈ మండలంలో స్థాపించబడ్డాయి.

8. నీటి వనరులు : పరిశ్రమల స్థాపనను ప్రభావితం చేసే ముఖ్యమైన కారకం నీటి లభ్యత. అనేక పరిశ్రమలు నదులు, కాలువలు మరియు సరస్సుల సమీపంలో స్థాపించబడ్డాయి. ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు, వస్త్ర పరిశ్రమలు మరియు రసాయన పరిశ్రమల సరైన పని నిర్వహణ కొరకు పుష్కలమైన నీరు అవసరం.

కనుగొనుము

భారతదేశములో పరిశ్రమల అసమాన విస్తరణకు గల కారణాలను కనుగొనుము.

II. భౌగోళికేతర కారకాలు

1. మూలధనం : పరిశ్రమల స్థాపనకు మూలధనం లేదా భారీ పెట్టుబడి అవసరము. ఇది లేకుండా పరిశ్రమను నెలకొల్పలేము.

2. ఋణముల లభ్యత : చాలా సందర్భాలలో సరియైన పెట్టుబడి లేకుండా పరిశ్రమను ప్రారంభించుటకు వీలుకాదు. కావున, పెట్టుబడిదారులు పరిశ్రమలను ప్రారంభించుటకు రుణాలను కోరుకొంటారు. అందువలన రుణము మరియు బీమా సౌకర్యాలను అందించే సంస్థాగత ఏర్పాటు పరిశ్రమలకు అవసరం.

3. ప్రభుత్వ విధానాలు / నిబంధనలు : పరిశ్రమల స్థాపనను ప్రభావితం చేసే మరొక ముఖ్యమైన విషయం ప్రభుత్వ విధానాలు. పరిశ్రమలకు భూమిని కేటాయించే క్రమంలో ప్రభుత్వం ప్రాంతీయ అసమానతలను తగ్గించుటకు, అధిక కాలుష్య నియంత్రణకు మరియు నగరాలలోని అధిక పారిశ్రామిక సమూహాలను తొలగించుటకు కొన్ని నిర్దిష్ట నిబంధనలను, పరిమితులను విధించినది.

02_U6_Geo_Tel Med.indd 161 11-04-2023 13:06:11

కృత్యము

నల్లబల్ల మరియు సుద్దముక్క గురించి ఆలోచించండి.

1. వీటి ఉత్పత్తికి ఉపయోగించే ముడిపదార్థాల పేర్లు వ్రాయుము.
2. వాటి ఉత్పత్తి స్థలాలను కనుగొనండి.
3. సుద్దలను తయారు చేసే పారిశ్రామిక వర్గానికి పేరు పెట్టండి.

పరిశ్రమల వర్గీకరణ

వివిధ ఆధారాలను అనుసరించి పరిశ్రమలను క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

ముడిపదార్థాల ఆధారంగా పరిశ్రమలు

(i)వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు : ఈ పరిశ్రమలు మొక్కలు మరియు జంతు ఆధారిత ఉత్పత్తులను ముడిపదార్థములుగా ఉపయోగిస్తాయి. ఉదాహరణ:– ఫుడ్ ప్రాసెసింగ్, నూలు వస్త్ర పరిశ్రమ, పాల ఉత్పత్తులు మొదలగునవి.



వ్యవసాయాధారిత పరిశ్రమలు

(ii) ఖనిజాధారిత పరిశ్రమలు : ఈ పరిశ్రమలు ముడిఖనిజాలను ముడిపదార్థాలుగా ఉపయోగించును. ఇనుపధాతువు నుండి ఇనుమును తయారు చేయడం ఖనిజాధారిత పరిశ్రమ. సిమెంటు, యంత్ర పరికరాలు మొదలగునవి ఖనిజాధారిత పరిశ్రమలకు ఉదాహరణలు.



ఖనిజాధారిత పరిశ్రమలు

(iii) సముద్రాధారిత పరిశ్రమలు : ఈ పరిశ్రమలు సముద్రం మరియు మహాసముద్రపు ఉత్పత్తులను ముడిపదార్థములుగా ఉపయోగిస్తుంది. ఉదాహరణ:– సముద్ర ఆహార ఉత్పత్తులు, చేపనూనె తయారీ కర్మాగారాలు మొదలగునవి.



సముద్ర ఆధారిత పరిశ్రమలు

(iv) అటవీ ఆధారిత పరిశ్రమలు : ఈ పరిశ్రమలు అటవీ ఉత్పత్తులను ముడిపదార్థాలుగా ఉపయోగించును. ఉదాహరణ: కాగితం, గుజ్జు, గృహోపకరణాలు మరియు ఔషధ తయారీశాలలు మొదలగునవి.



అటవీ ఆధారిత పరిశ్రమలు

పరిమాణము మరియు మూలధన ఆధారిత పరిశ్రమలు

(i) పెద్ద తరహా పరిశ్రమలు : పరిశ్రమను నెలకొల్పుటకు ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ పెట్టుబడి అవసరమైనచో, అట్టి పరిశ్రమను "పెద్ద

02_U6_Geo_Tel Med.indd 162 11-04-2023 13:06:12

తరహా పరిశ్రమ" అని పిలుస్తారు. ఇనుము – ఉక్కు పరిశ్రమ, చమురు శుద్ధీకరణ, సిమెంటు మరియు వస్త్ర పరిశ్రమలు పెద్ద తరహా పరిశ్రమలకు ఉదాహరణలు.

(ii) చిన్న తరహా పరిశ్రమలు : పరిశ్రమను నెలకొల్పుటకు కోటి రూపాయల కంటే తక్కువ పెట్టుబడి అవసరమయితే, ఆ పరిశ్రమను "చిన్న తరహా పరిశ్రమ" అని పిలుస్తారు. పట్టు నేత మరియు గృహ సంబంధిత పరిశ్రమలు ఈ వర్గానికి చెందును.



చిన్న తరహా పరిశ్రమలు

పైన పేర్కొన్న పరిశ్రమలే కాకుండా, కుటీర లేదా గృహ సంబంధిత పరిశ్రమలు కూడా ఒక రకమైన చిన్న తరహా పరిశ్రమలు. ఇక్కడ చేతివృత్తుల వారు ఉత్పత్తులను కుటుంబ సభ్యుల సహాయముతో తయారుచేస్తారు. ఈ పరిశ్రమలు వివిధ వర్గాలుగాను లేదా సముదాయాలుగానూ వర్గీకరించబడ్డాయి. ఉదాహరణ:– బుట్టల అల్లిక, కుండల తయారీ, హస్తకళలు మొదలగునవి.

మీకు తెలుసా?

డెట్రాయిట్ ఆఫ్ ఇండియా : అమెరికాలోని మిచిగాన్ రాష్ట్రములో ఉన్న డెట్రాయిట్ నగరం "ప్రపంచ వాహనాల ఉత్పత్తి కేంద్రముగా" పిలవబడుతుంది. భారతదేశములో చెన్నై నగరాన్ని "డెట్రాయిట్ ఆఫ్ ఇండియా" అని పిలుస్తారు. ప్రపంచ ప్రఖ్యాత ఆటోమొబైల్ పరిశ్రమలైన జి.ఎమ్; ఫోర్డ్, హుండాయ్ మరియు మహీంద్ర వంటివి చెన్నైలో ఉన్నాయి. దేశం యొక్క వాహన భాగాల ఎగుమతులలో ఈ నగరం 60% వాటాను కలిగి ఉంది.

యాజమాన్యం ఆధారంగా పరిశ్రమలు వర్గీకరణ

(i) ప్రైవేటు లేదా వ్యక్తిగత రంగ పరిశ్రమలు : ఈ రకమైన పరిశ్రమలు వ్యక్తిగతంగా లేదా వ్యక్తుల యాజమాన్యం చేత నిర్వహణ చేయబడతాయి. ఉదాహరణ – బజాజ్ ఆటో, రిలయన్స్ మొదలగునవి.

(ii) ప్రభుత్వ రంగ పరిశ్రమలు : ఈ రకమైన పరిశ్రమలు ప్రభుత్వ ఆధ్వర్యములో నిర్వహించబడతాయి. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (BHEL), హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL), స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (SAIL) వంటివి ప్రభుత్వరంగ పరిశ్రమలకు ఉదాహరణలు.

కృత్యము

మీ ప్రాంతంలో ఉన్న యాజమాన్య ఆధారిత పరిశ్రమల జాబితాను తయారు చేయండి.

(iii) ఉమ్మడి రంగ పరిశ్రమలు : ఈ రకమైన పరిశ్రమలు ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యక్తుల ఉమ్మడి భాగస్వామ్యములో నిర్వహణ చేయబడతాయి. ఉదాహరణ : ఇండియన్ ఆయిల్ స్కై టాంకింగ్ లిమిటెడ్, ఇండియన్ సింథటిక్ రబ్బర్ లిమిటెడ్, మహానగర్ గ్యాస్ లిమిటెడ్ మొదలగునవి.

(iv) సహకార రంగ పరిశ్రమలు : ఈ రకపు పరిశ్రమలు ఉత్పత్తిదారులు లేదా ముడిపదార్థాల సరఫరాదారులు లేదా కార్మికులు లేదా ఇరువురిచే నిర్వహణ చేయబడతాయి. సహకార రంగ పరిశ్రమలకు ఆనంద్ మిల్క్ యూనిట్ లిమిటెడ్ (AMUL) చక్కని ఉదాహరణ

02_U6_Geo_Tel Med.indd 163 11-04-2023 13:06:12



సారాంశము

- **పరిశ్రమ :** పరిశ్రమ అనేది ముడిపదార్థములను అంతిమ వస్తువులుగా మార్చబడే ప్రక్రియ జరిగే ప్రాంతం.
- **ఆర్థిక కార్యకలాపం :** ఉత్పత్తి, పంపిణీ, వినియోగం లేదా సేవల్లో పాల్గొనే ఏదేని చర్యను ఆర్థిక కార్యకలాపం అంటారు.
- **ఆర్థిక కార్యకలాపాలు రకాలు :** ప్రాథమిక ఆర్థిక కార్యకలాపం, ద్వితీయ ఆర్థిక కార్యకలాపం మరియు తృతీయ ఆర్థిక కార్యకలాపాలు మొదలగునవి ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపాలు.
- **పరిశ్రమల స్థాపనను ప్రభావితం చేయు కారకాలు :** ముడిపదార్థాలు, మూలధనం, భూమి, నీరు, శ్రామికులు, శక్తి, రవాణా మరియు మార్కెట్.

పదకోశము

నాల్గవ రంగ కార్యకలాపాలు	సమాచారాన్ని సృష్టించడం మరియు బదిలీ చేయడం.	Quaternary activities
ఐదవ రంగ కార్యకలాపాలు	ప్రభుత్వం, పరిశ్రమలకు సంబంధమున్న నిర్వాహకులచే నిర్ణయాలు తీసుకోవడం.	Quinary activities
ప్రైవేటు రంగం	ఈ పరిశ్రమలు వ్యక్తులచే వ్యక్తిగతంగా నిర్వహణ చేయబడును.	Private Sector
సహకార రంగం	ఈ పరిశ్రమలు ఉత్పత్తిదారులు లేదా ముడిపదార్థాల సరఫరాదారులు లేదా కార్మికులు లేదా వీరిరువురిచే నిర్వహణ చేయబడును.	Co-operative Sector

02_U6_Geo_Tel Med.indd 164 11-04-2023 13:06:12

మూల్యాంకనము

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము

1. పట్టు నేత మరియు గృహ సంబంధిత పరిశ్రమలు _____ కు చెందును.



అ) చిన్న తరహా పరిశ్రమ

ఆ) పెద్ద తరహా పరిశ్రమ

ఇ) సముద్ర ఆధారిత పరిశ్రమ

ఈ) మూలధన ఆధారిత పరిశ్రమ

2. యాజమాన్యం ఆధారంగా పరిశ్రమను _____ రకాలుగా విభజించవచ్చును.

అ) 2 ఆ) 3

ఇ) 4 ఈ) 5

3 అముల్ పాల ఉత్పత్తి పరిశ్రమ _____ రంగమునకు ఉదాహరణ.

అ) వ్యక్తిగత ఆ) ప్రభుత్వ

ఇ) సహకార ఈ) ఉమ్మడి

4 ఇనుము – ఉక్కు పరిశ్రమ మరియు సిమెంట్ పరిశ్రమలు _____ పరిశ్రమలకు ఉదాహరణలు.

అ) వ్యవసాయాధారిత ఆ) ఖనిజ ఆధారిత

ఇ) అటవీ ఆధారిత ఈ) సముద్ర ఆధారిత

5. తృతీయ రంగమును _____ రకాలుగా విభజించవచ్చును.

అ) 4 ఆ) 3 ఇ) 2 ఈ) 5

II. ఖాళీలను పూరింపుము

1. బ్యాంకింగ్ అనునది _____ రంగ ఆర్థిక కార్యకలాపము.
2. తృతీయ రంగమును _____ మరియు _____ రంగాలుగా విభజించవచ్చును.
3. ప్రభుత్వ విధాన నిర్ణయాలు తృతీయరంగ ఆర్థిక కార్యకలాపాలలోని _____ వర్గం క్రిందకు వచ్చును.
4. ప్రత్తిని ప్రధాన ముడి పదార్థంగా కలిగియున్న వస్త్ర పరిశ్రమ _____ పరిశ్రమ.
5. పెద్ద తరహా పరిశ్రమ స్థాపనకు అవసరమైన మూలధనం _____ కంటే ఎక్కువగా ఉండవలెను.

III. జతపరుచుము.

1. న్యాయ రంగం	–	వ్యక్తిగత రంగం
2. టీవీ ప్రదర్శనలు	–	భౌగోళికేతర కారకాలు
3. భౌగోళిక కారకాలు	–	నాలుగవ రంగం
4. మూలధనం	–	ముడి పదార్థాలు
5. బజాజ్ ఆటో	–	ఐదవ రంగం

IV. భేదములను వివరింపుము

1. ద్వితీయ రంగ ఆర్థిక కార్యకలాపం మరియు తృతీయ రంగ ఆర్థిక కార్యకలాపం.
2. వ్యవసాయ ఆధారిత పరిశ్రమ మరియు సముద్ర ఆధారిత పరిశ్రమలు.
3. పెద్ద తరహా పరిశ్రమలు మరియు చిన్న తరహా పరిశ్రమలు.

V. క్లుప్తముగా జవాబులిమ్ము

1. పరిశ్రమను నిర్వచింపుము.
2. ఆర్థిక కార్యకలాపము అనగానేమి?
3. ప్రధాన ఆర్థిక కార్యకలాపాలు ఏవి?
4. ద్వితీయ రంగ ఆర్థిక కార్యకలాపాలు ఏవి? ఉదాహరణలిమ్ము.
5. ఐదవ రంగ ఆర్థిక కార్యకలాపాలేవి? ఉదాహరణలిమ్ము.
6. పరిశ్రమల స్థాపనకు దోహదపడే కారకాలేవి?
7. క్రింది వాటిని గురించి వ్రాయుము.

02_U6_Geo_Tel Med.indd 165 11-04-2023 13:06:13

అ) పెద్ద తరహా పరిశ్రమలు

ఆ) చిన్న తరహా పరిశ్రమలు

VI. విపులముగా జవాబులిమ్ము

1. ముడిపదార్థాల ఆధారిత పరిశ్రమలను వర్గీకరించి, వివరించండి.
2. పరిశ్రమల స్థాపనను ప్రభావితం చేసే భౌగోళిక కారకాలను వివరింపుము.
3. పరిశ్రమలను రేఖాచిత్ర రూపములో (ఫ్లో చార్ట్) వర్గీకరింపుము.



పరిశీలనా గ్రంథాలు

1. *Economic Geography* by "Wood and Roberts, (2010)
2. *Economic Geography* by Jessie P.H. Poon (2016)
3. *Economic Geography* by K.K. Khanna and V.K.Gupta (1998)



అంతర్జాల వనరులు

1. http://ncert.nic.in
2. https://www.edu.gov.mb.ca
3. http://www.yourarticlelibrary.com/industries/industries-classification-of-industries
4. https://www.clearias.com/factors-responsible-for-the-location-of-primary-secondary-and-tertiary-sector-industries-in-various-parts-of-the-world-including-india/

02_U6_Geo_Tel Med.indd 166 11-04-2023 13:06:13

అధ్యాయము - 7

ఖండముల ఆవిష్కరణ

ఆఫ్రికా, ఆస్ట్రేలియా మరియు అంటార్కిటికా



అభ్యసన లక్ష్యాలు

ఆఫ్రికా, ఆస్ట్రేలియా మరియు అంటార్కిటికా ఖండముల యొక్క

- భౌగోళిక ఉనికి గురించి అధ్యయనం చేయుట.
- నైసర్గిక అమరిక, శీతోష్ణస్థితి మరియు నదీ పరివాహక వ్యవస్థను గురించి తెలుసుకొనుట.
- జంతు, వృక్ష జాలములను గురించి అవగాహన పొందుట.
- ప్రధాన వనరులు మరియు ఆర్థిక కార్యకలాపాలను గుర్తించుట.
- భూపట నైపుణ్యాలను పెంపొందించుకొనుట.

240WY

పరిచయము

8వ తరగతి గదిలోకి ప్రవేశించిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏదో విషయాన్ని గురించి చర్చించుకోవడాన్ని గమనించి, విషయమేమిటని ప్రశ్నించెను. ఆస్ట్రేలియా మరియు దక్షిణాఫ్రికాల మధ్య జరుగుతున్న ఒక రోజు క్రికెట్ ఆటను గూర్చి చర్చిస్తున్నామని విద్యార్థులు బదులు ఇచ్చారు. ఉపాధ్యాయుడు "అయితే ఈ రోజు మనము ఆ ఖండాలను గురించిన పలు విషయాలను నేర్చుకుందాం" అంటూ పాఠాన్ని బోధించడం ప్రారంభించెను.

ఆఫ్రికా ఖండం

ఉనికి మరియు విస్తీర్ణం

ఆసియా ఖండానికి తర్వాత ప్రపంచంలోనే విస్తీర్ణంలో రెండో స్థానంలో ఉన్న పెద్ద ఖండము, జనాభా పరంగా రెండవ పెద్ద ఖండము ఆఫ్రికా ఖండము. 37°21' ఉత్తర అక్షాంశము నుండి 34° 51' దక్షిణ అక్షాంశమునకు మరియు 17°33' పశ్చిమ రేఖాంశము నుండి 51°27' తూర్పు రేఖాంశముల మధ్య అమరి ఉంది. ఈ ఖండం 30.36 మిలియన్ల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగి, ప్రపంచ భూభాగములో 20.2% ఆక్రమించి ఉంది. ఆఫ్రికా ఖండపు కేంద్ర భాగంలో పయనించు భూమధ్యరేఖ ఆఫ్రికాను రెండు అర్ధ భాగాలుగా చేయుచున్నది. కర్కాటక రేఖ, భూమధ్య రేఖ మరియు మకరరేఖ మొదలగు ప్రధాన అక్షాంశాలను కలిగి ఉన్న ఒకే ఖండము ఆఫ్రికాయే. ఇది ఉత్తర, దక్షిణాలుగా 7623 కి.మీ, తూర్పు పడమరలుగా 7260 కి.మీ దూరం వ్యాపించియున్నది. దీనికి పశ్చిమ భాగాన ఘనా రాజధానియైన అక్రా సమీపంలో ప్రధాన రేఖాంశము (Prime Meridian) వెళుతున్నది. ఆఫ్రికా ఖండము భూమి యొక్క నాలుగు అర్ధ గోళములందు వ్యాపించి ఉంది.

గొప్ప అన్వేషకులు అయిన డేవిడ్ లివింగ్‌స్టన్ మరియు హెచ్.ఎం.స్లాన్లీ అనువారు మొట్టమొదటిసారిగా ఆఫ్రికా ఖండపు లోపలి ప్రాంతాలను కొన్నింటిని గుర్తించారు. అక్కడ లభించిన ఆధారాలను బట్టి, ఆఫ్రికాలో ఐదు

02_U7_Geo_Tel Med.indd 167 11-04-2023 14:17:38

మిలియన్ల సంవత్సరాల ముందు నుండియే మానవులు నివసించుచున్నట్లుగా తెలియుచున్నది. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన ఖండం ఆఫ్రికా. కావున, దీనిని **మాతృ ఖండం (మదర్ కాంటినెంట్)** అని పిలుస్తారు. ఆఫ్రికా ఖండం యొక్క వైవిధ్య భౌగోళిక పరిస్థితులు విభిన్న సంస్కృతులు మరియు అనేక గిరిజన సమూహాల స్థావరముగా రూపొందుటకు కారణంగా ఉన్నది.

మీకు తెలుసా?

ఆఫ్రికాను చీకటి ఖండముగా పిలుస్తారు. ప్రారంభ కాలంలో ఆఫ్రికాలోని లోపలి దేశాలు, భూభాగాలను గురించి ప్రపంచానికి తెలియ రాలేదు. ఐరోపా అన్వేషకుడు హేన్రీ.ఎమ్.స్టాన్లీ అనునతడు 1878లో మొట్టమొదటిగా **"చీకటి ఖండం" (డార్క్ కాంటినెంట్)** అను పదమును వినియోగించెను.

ఆఫ్రికా రాజకీయ విభాగాలు

రాజకీయ విభాగాలు

ఆఫ్రికా ఖండమునందు 54 దేశాలు ఉన్నాయి. భౌగోళిక ఉనికి ఆధారంగా ఆఫ్రికా దేశాలను 5 సమూహ రాజ్యాలుగా విభజించియున్నారు అవి: అ) పశ్చిమ ఆఫ్రికా ఆ) ఉత్తర ఆఫ్రికా ఇ) మధ్య ఆఫ్రికా ఈ) తూర్పు ఆఫ్రికా ఉ) దక్షిణ ఆఫ్రికా

మీకు తెలుసా?

మొరాకో, అల్జీరియా, లిబియా, మౌరిటానియ మరియు ట్యునీసియా మొదలగు ఐదు వాయువ్య ఆఫ్రికాదేశాలను **మాగ్రేబ్** అని పిలుస్తారు. అరబిక్ భాషలో మాగ్రేబ్ అనగా పడమర అని అర్థం.

నైసర్గిక విభాగాలు (భౌగోళిక స్వరూపాలు)

ఆఫ్రికా ఖండము పలు పర్వత శ్రేణులు, పీఠభూములు మరియు మైదానములతో నిండి యున్న భూ భాగము. ఆఫ్రికాలో ఉన్న ప్రధాన ద్వీపము మడగాస్కర్. ఆఫ్రికా ఖండమును ప్రధానంగా 8 నైసర్గిక విభాగాలుగా వర్గీకరించారు. వాటిని గురించి విపులంగా తెలుసుకుందాం.



02_U7_Geo_Tel Med.indd 168 11-04-2023 14:17:38

ఆఫ్రికా నైసర్గిక విభాగాలు



1. సహారా ఎడారి

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సహారా ఎడారి ఆఫ్రికా ఉత్తర భాగంలో అమరి ఉంది. ప్రపంచము నందలి అత్యంత పెద్ద ఉష్ణ ఎడారులందు సహారా ఒకటి. దీని విస్తీర్ణం 9.2 మిలియన్ల చ.కి.మీ. సహారా ఎడారికి పడమరవైపు అట్లాంటిక్ మహాసముద్రం, తూర్పువైపు ఎర్ర సముద్రం, ఉత్తరంవైపు మధ్యధరా సముద్రం, దక్షిణం వైపు సాహిల్ అనునవి సరిహద్దులుగా ఉన్నవి. సహారా ఎడారి పదకొండు దేశాల భూభాగాల్లో వ్యాపించి ఉంది. అవి: అల్జీరియా, చాద్, ఈజిప్ట్, లిబియా, మాలి, మౌరిటానియ, మొరాకో, నైజర్, పశ్చిమ సహారా, సూడాన్ మరియు టునీషియా.

సహారా ఎడారియందు పర్వతాలు, పీఠభూములు, ఎడారి లోయలు, మైదానాలు, ఎర్ర రేగడి మైదానాలు,శాద్వలములు (ఒయాసిస్సులు), లవణ భూములు, నదీ హరివాణములు మరియు వాయుగుండాలు మొదలగు భౌగోళిక స్వరూపాలు నిండి ఉన్నాయి. సహారాలోని అత్యంత ఎత్తైన ప్రదేశము మౌంట్ కౌశి. 3445 మీ ఎత్తు కలిగిన ఈ నిద్రాణ అగ్ని పర్వతం చాద్‌లో ఉన్నది. ఈజిప్టులోని 'కత్తారా డిప్రెషన్' (సముద్ర మట్టం కంటే 133 మీ లోతులో) అనునది సహారాలోని అత్యంత లోతైన ప్రదేశం. సహారా ఎడారి గుండా నైలు నది మరియు నైజర్ నది ప్రవహిస్తున్నాయి.

ఆఫ్రికాకు వాయువ్య భాగంలో అట్లాస్ పర్వతాలు అమరి ఉన్నాయి. ఇది ఒక లేత ముడుత పర్వతము. ఇది మధ్యధరా సముద్రమును అట్లాంటిక్ మహాసముద్రం నుండి విభజించుచున్నది. ఇందులోని ఎత్తైన ప్రదేశము మౌంట్ తౌబక్కల్ (4167మీ).

2. సాహెల్

సాహెల్ అనగా సరిహద్దు అని అర్థము. సాహెల్ అనునది ఒక అర్ధశుష్క ఉష్ణమండల పచ్చిక మైదాన

02_U7_Geo_Tel Med.indd 169 11-04-2023 14:17:46

ప్రాంతం. ఇది ఆఫ్రికా ఉత్తరాన గల సహారా ఎడారి మరియు దక్షిణాన గల సవన్నా పచ్చిక బయళ్ళకు మధ్య ఏర్పడి ఉంది. తూర్పు పడమరలుగా 4000 కి.మీ దూరం వ్యాపించిన సాహెల్ యొక్క విస్తీర్ణం 3 మిలియన్ల చ.కి.మీ. ఇది చౌడు నేల, ఇసుక మరియు రాళ్లతో నిండివున్న అతిపెద్ద అర్థశుష్క ప్రాంతమగును. ఉత్తరాన గల ఎడారులు, దక్షిణాన గల సారవంతమైన భూముల మధ్య ఉన్న ఈ ప్రాంతం భౌగోళికంగా, సాంస్కృతికంగా అత్యంత ప్రాధాన్యతను పొంది ఉంది.

3. సవన్నా పచ్చిక బయళ్ళు

చెదురుమదురుగా చెట్లు, చేమలు, గుల్మాలతో నిండి ఉండు ఉష్ణమండల పచ్చికబయళ్ళకు **సవన్నా పచ్చికబయళ్ళు** అని పేరు. భూమధ్యరేఖకు సమీపంలో ఉన్న ఈ ప్రాంతము దాదాపుగా ఆఫ్రికాలో సగభాగం వ్యాపించి ఉంది. భూమధ్యరేఖకు సమీపంగా ఉత్తర మరియు దక్షిణ వర్షారణ్యాల ప్రాంతంలో ఇలాంటి సవన్నా పచ్చిక బయళ్ళను చూడవచ్చును. ఈ పచ్చిక బయళ్ళలో చాలా భాగం వృక్షాలతో, పొడవాటి గడ్డితో నిండి ఉంటుంది. ఇందులో వివిధ జంతు జాతులు నివసిస్తుంటాయి. సవన్నాలో ఉన్న ఒక విశాలమైన పచ్చిక మైదానం 'సెరంగిటీ మైదానం'. దీనిని **'ఓపెన్ ఎయిర్ జూ'** (బహిరంగ జంతు ప్రదర్శనశాల) అని పిలుస్తారు.

4. ఆఫ్రికా గొప్ప విదీర్ణలోయ మరియు గొప్ప సరస్సులు

భూఫలకాలు స్థానాంతరం చెందటం వలన, భూ ఉపరితలముపై భారీ పగుళ్లు ఏర్పడి, రూపొందు లోతైన ప్రదేశాన్ని విదీర్ణలోయ (Great Rift Valley) అని అంటారు. ఆఫ్రికా ఖండం యొక్క ఒక ప్రధాన భౌగోళిక మరియు భౌమ స్వరూపము 'గ్రేట్ గిఫ్ట్ వ్యాలీ' అగును. ఇది ఆసియాలోని ఉత్తర సిరియా నుండి ఆఫ్రికాలోని మధ్య మొజాంబిక్ వరకు 6,400 కి.మీ విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నది. తూర్పు ఆఫ్రికాలో వ్యాపించియున్న రిఫ్ట్ వ్యాలీలో పలు సరస్సులు ఉన్నాయి.

కృత్యము

ప్రపంచ పటమునందు గ్రేట్ రిఫ్ట్ వ్యాలీ మరియు దానిలోని సరస్సులను కనుగొని, ఆఫ్రికా పటమునందు గుర్తించుము.

గొప్ప విదీర్ణలోయలో కనబడు పలు సరస్సుల శ్రేణిని గొప్ప సరస్సులు (గ్రేట్ లేక్స్) అని అంటారు.భూమిపై లభించెడి ఉపరితల మంచి నీటిలో ఆఫ్రికాలోని గొప్ప సరస్సులు 25% నీటిని కలిగి ఉన్నాయి. ప్రధానంగా ఏడు సరస్సులందు ఈ నీరు కలదు.

విక్టోరియా సరస్సు ఆఫ్రికాలోని అతిపెద్ద మంచినీటి సరస్సు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని సుపీరియర్ సరస్సుకు తరువాత, ప్రపంచంలోని రెండో పెద్ద మంచి నీటి సరస్సు విక్టోరియా సరస్సు. ఇది నైలు నదికి ప్రధాన వనరు (జన్మభూమి). దీని తర్వాత స్థానంలో ఉన్న టాంగాన్యికా సరస్సు ప్రపంచంలోనే అత్యంత పొడవైన మరియు లోతైన సరస్సు అగును. ఆల్బర్ట్ సరస్సు, ఎడ్వర్డ్ సరస్సు, కివూ సరస్సు, మలావి సరస్సు , టుర్కానా సరస్సు మొదలగునవి ఆఫ్రికా ఖండంలో ఉన్న ఇతర గొప్ప సరస్సులు.

మీకు తెలుసా?

కిలిమంజారో పర్వతంపై ఉన్న హిమానీనదాలు (గ్లేసియర్స్) 20వ శతాబ్దం నుండి క్రమంగా కొంచెం కొంచెం కనుమరుగవుచున్నది.

5. తూర్పు ఆఫ్రికా ఉన్నత భూములు

ఆఫ్రికాలోని ప్రధాన పర్వతాలు అన్నియు తూర్పు ఉన్నత భూములందు అమరి ఉన్నాయి. ఈ భూములు ఇథియోపియా నుండి గుడ్‌హోప్ అగ్రమువరకు వ్యాపించి ఉన్నవి. ఈ భూముల్లో ఉన్న అత్యంత ఎత్తైన పర్వత శిఖరం మౌంట్ కిలిమంజారో (5895 మీటర్లు). మౌంట్ కెన్యా మరియు మౌంట్ రువెంజోరి అనబడు ఇతర ముఖ్య పర్వతాలు ఈ ఉన్నత భూముల్లో కలవు. పచ్చిక బయళ్ళు, అడవులు, సెలయేళ్ళు మరియు జలపాతాలు మొదలగు ప్రకృతి

02_U7_Geo_Tel Med.indd 170 11-04-2023 14:17:46

సోయగాలు ఈ ఉన్నత భూములలో దట్టంగా అమరి ఉన్నాయి. ఇక్కడి మంచుతో కూడిన ఉషోదయాలు, స్వచ్ఛమైన పర్వత పవనాలు వంటివి ప్రపంచ పర్యాటకులను ఈ ప్రాంతం వైపు విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

6. స్వాహిలీతీరం

తూర్పు ఆఫ్రికా సముద్ర తీర ప్రాంతాల వెంబడి గల భూభాగాలను స్వాహిలీ తీరం అంటారు. 1610 కి.మీ పొడవు కలిగిన ఈ తీరం హిందూ మహా సముద్ర తీరం వెంబడి, సోమాలియా నుండి మొజాంబిక్ వరకు వ్యాపించి ఉంది. ఆఫ్రికన్ మరియు అరబ్బు సంస్కృతుల మిశ్రమమైన స్వాహిలీ సంస్కృతికి స్వాహిలీతీరం పుట్టినిల్లు. ఈ తీరం వెంట నివసించు ప్రజలను **"స్వాహిలీ ప్రజలు"** అని పిలుస్తారు.

7. కాంగో నదీ హరివాణం లేదా జైరేబేసిన్

కాంగో నదీ హరివాణం (కాంగో బేసిన్) మధ్య ఆఫ్రికాలో భూమధ్య రేఖకు ఇరువైపులా ఉన్న ప్రవాహ ప్రాంతమగును. ఇది 3.4 మిలియన్ల చ.కి.మీ పరీవాహక ప్రాంతాన్ని మరియు దట్టమైన సతతహరిత అరణ్యాలను కలిగి ఉంది. ఈ ప్రదేశం దాదాపు 7.5 మిలియన్ల ప్రజలకు ఆహారం, ఆశ్రయం, ఔషధం, నీరు మరియు గృహోపకరణాల వసతులను కల్పించుచున్నది. అమెజాన్‌కు తర్వాత ప్రపంచపు రెండవ పెద్ద హరివాణం కాంగో బేసిన్.

8. దక్షిణాఫ్రికా

దక్షిణాఫ్రికాలో చాలా భాగం పీఠభూములతో నిండి ఉన్నది. దీనికి తూర్పు భాగంలో "డాగన్ బర్గ్ పర్వతము" ఉంది. ఇది ఈశాన్యం నుండి నైరుతి వైపుగా 1125 కి.మీ దూరం వ్యాపించి ఉంది. దీనిలోని ఎత్తయిన పర్వత శిఖరము తబనా క్లెన్యానా (3482 మీటర్లు). ఈ ప్రాంతము **వెల్డ్** అనబడు పచ్చికబయళ్ళతో నిండి ఉంటుంది. దక్షిణాఫ్రికా వాయువ్య తీరంలో నమీబ్ ఎడారి, దక్షిణాన కలహారి ఎడారి కలవు. కలహారి ఎడారి అనునది నిజానికి ఎడారి కాదు. ఆరెంజ్ నది మరియు జాంబెజీ నదుల మధ్య దట్టమైన గుల్మపు పొదలతో నిండియున్న భూ భాగమును కలహారి ఎడారి అని అంటున్నారు.

> **మీకు తెలుసా?** దక్షిణాఫ్రికాలోని అర్ధ-శుష్క ఎడారి ప్రాంతములలో గొర్రెల పెంపకానికి కరూస్ (**Karoos**) అని పేరు.

ఆఫ్రికా నదీ పరివాహ వ్యవస్థ

1. నైలు నది

6650 కి.మీ పొడవు కలిగి ఉన్న నైలునది ప్రపంచంలోనే అత్యంత పొడవైన నది. దీనికి వైట్ నైలు మరియు బ్లూ నైలు అనెడి రెండు ఉపనదులు కలవు. వైట్‌నైలు బురుండి వద్ద, బ్లూనైలు ఇథియోపియా వద్ద జన్మిస్తాయి. ఈ రెండు ఉప నదులు సూడాన్‌లోని 'కార్టోవం' అనే చోట నైలు నదిలో కలుస్తాయి. నైలు నది ఉత్తరం వైపుగా ప్రవహించి మధ్యధరా సముద్రంలో కలుస్తుంది. నైలు నదిని **ఆఫ్రికా నదుల పితామహుడు** (**Father of African Rivers**) అని పిలుస్తారు.

> **మీకు తెలుసా?** ఈజిప్టు దేశపు జీవనరేఖ నైలు నది. కావున, ఈజిప్టుకు **నైలునది వర ప్రసాదం** (**Gift of the Nile**) అనిపేరు. నైలునది లేకున్నచో ఈజిప్టు ఒక ఎడారి ప్రాంతముగా మిగిలి ఉండేది.

> **కృత్యము :** ఆఫ్రికా పటమునందు ఆఫ్రికాలో ప్రవహించే నదులు మరియు నదీ ప్రవాహ ప్రాంతాలను గుర్తించుము.

2. కాంగో నది (జైరేనది)

కాంగో నది ఆఫ్రికాలో ప్రవహించే రెండవ పెద్ద నది. (మొదటిది నైలు నది). దీని పొడవు 4700 కి.మీ. ఈశాన్య జాంబియా ఉన్నత భూములందలి టాంజాన్యికా మరియు న్యాసా సరస్సుల మధ్య కాంగో నది జన్మించుచున్నది. ఇది పశ్చిమ మధ్య ఆఫ్రికా గుండా ప్రవహించి అట్లాంటిక్ మహాసముద్రంలో కలియుచున్నది.

3. నైజర్ నది

పశ్చిమ ఆఫ్రికా నదులలో ప్రధానమైన నైజర్ నది గినియా ఉన్నత భూములందు జన్మించుచున్నది. ఇది 4184 కి.మీ దూరం ప్రవహించి, అట్లాంటిక్

02_U7_Geo_Tel Med.indd 171 11-04-2023 14:17:46

మహాసముద్రంలోని గినియా సింధుశాఖలో కలియుచున్నది.

4. **జాంబెజీ నది**

ఆఫ్రికాలోని నాలుగవ పొడవైన నది జాంబేజి. ఇది వాయువ్య జాంబియాలో జన్మించి, 2574 కి.మీ దూరం ప్రవహించి, చివరికి హిందూ మహా సముద్రంలో కలియుచున్నది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 108 మీ ఎత్తుగల విక్టోరియా జలపాతమును జాంబేజి నది ఏర్పరిచియున్నది. ఇది దక్షిణ ఆఫ్రికా యొక్క జీవన నది (**River of Life**) అని పిలవబడుతున్నది.

లింపోపో మరియు ఆరెంజ్ నదులు ఆఫ్రికాలో ప్రవహించు ఇతర ప్రధాన నదులు.

శీతోష్ణస్థితి

ఆఫ్రికా ఆరు ప్రధాన శీతోష్ణ మండలాలుగా విభజన చేయబడి ఉన్నది.అవి:

1. **శుష్క మరియు అర్ధ శుష్క శీతోష్ణస్థితి:** ఉత్తర ఆఫ్రికా మరియు దక్షిణ ఆఫ్రికాలో ఈ శీతోష్ణస్థితి ఉంటుంది. ఈ ప్రాంతంలో అత్యల్ప వర్షపాతం లభించును.
2. **ఉష్ణమండల సవన్నా శీతోష్ణస్థితి:** భూమధ్య రేఖకు ఇరువైపులా 10^0-20^0 అక్షాంశాలలో అమరియున్న ప్రాంతాలలో ఈ శీతోష్ణస్థితి ఉంటుంది. ఇది వేడి మరియు తడి కలిగిన శీతోష్ణస్థితి.
3. **భూమధ్యరేఖ శీతోష్ణస్థితి:** భూమధ్యరేఖ ప్రాంతములైన కాంగో నదీ హరివాణం మరియు ఆఫ్రికన్ ఉన్నత భూములందు ఈ శీతోష్ణస్థితి కనబడుతుంది. ఈ ప్రాంతంలో సంవత్సరమంతటా అత్యధిక ఉష్ణోగ్రత మరియు అధిక వర్షపాతం ఉంటుంది.
4. **సమశీతోష్ణస్థితి:** దక్షిణాఫ్రికాలోని దక్షిణాగ్రమునందు సమశీతోష్ణస్థితి ఉంటుంది. ఇది తీరప్రాంతం అగుటచే ఇక్కడ సమశీతోష్ణస్థితి కనబడుతుంది.
5. **మధ్యధరా శీతోష్ణస్థితి:** ఆఫ్రికాలో వాయువ్య అగ్రభాగం మరియు నైరుతి అగ్రభాగములందు ఈ శీతోష్ణస్థితి కనబడుతుంది. ఈ ప్రాంతము వేసవిలో అత్యంత వేడి కలిగిన పొడి వాతావరణం కలిగి, శీతాకాలంలో అధిక వర్షపాతం పొందుతున్నది.
6. **ఉష్ణమండల ఋతుపవన శీతోష్ణస్థితి:** ఆఫ్రికా తూర్పు తీరంలో ఈ శీతోష్ణస్థితి ఉంటుంది. వేడి కలిగిన వేసవికాలపు పవనాలు మంచి వర్షపాతాన్ని అందిస్తాయి. శీతాకాలంలో చల్లని వాతావరణం నెలకొని ఉంటుంది.

వాస్తవము

ఉష్ణ మండల ఎడారులు 20° మరియు 30° ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య ఉన్న ఖండముల యొక్క పశ్చిమ రేఖపై అమరి ఉన్నాయి. ఉత్తరార్ధ గోళంలో ఈశాన్యం నుండి, దక్షిణార్ధ గోళంలో నైరుతి నుండి వీచెడి వ్యాపార పవనాల ప్రవాహ మండలమునందు ఈ ఎడారులు ఏర్పడును. ఈ వ్యాపార పవనాలు సాధారణంగా తూర్పు నుండి పడమర వైపు వీచుచుండును.ఇది ఖండముల తూర్పు హద్దులందు అధిక తేమ కలిగి ఉండుట వలన, పడమరకు చేరే కొలది వాటిలోని తేమను (ఆర్ద్రత) పూర్తిగా కోల్పోవును. తత్ఫలితముగా ఉష్ణ మండల ఎడారులు ఏర్పడుచున్నవి.

వృక్షజాలము మరియు జంతుజాలము

ఆఫ్రికా సహజ వృక్షజాలము అచ్చటి వర్షపాతం, ఉష్ణోగ్రత, నైసర్గిక అమరిక మరియు మట్టి రకాలపై ఆధారపడి ఉన్నది. ఈ ఖండములోని 20 శాతం భూభాగాన్ని అడవులు ఆక్రమించి ఉన్నాయి. గోండ్వానా ఫలకము నుండి ఇతర భూభాగాలతోపాటు ఆఫ్రికా ఖండము విడివడిన ఫలితంగా, ఈ ఖండమునందు వివిధ జాతులకు చెందిన అరుదైన వృక్షాలు మరియు జంతువులు కనబడుతున్నాయి.



లెమూర్



త్సి త్సి ఈగ

02_U7_Geo_Tel Med.indd 172 11-04-2023 14:17:46



ఒకాపి



బొనాబో



నిప్పు కోడి



సహారా నక్క



అడవి దున్న

బావొబాబ్, ఫీవర్ ట్రీ మరియు సాసేజ్ రకానికి చెందిన వృక్షాలు ఆఫ్రికా అడవులలో అధికంగా ఉంటాయి. ఆఫ్రికాలో దాదాపు ఒక మిలియను జంతు జాతులు ఉన్నాయి. సాధారణంగా అన్ని చోట్ల కనిపించెడి భారీఏనుగులు, పొడవాటి జిరాఫీలు, ఖడ్గ మృగాలు, వెస్ట్రన్ గ్రీన్ మాంబా, ఆఫ్రికన్ ఏనుగులు, చింపాంజీ కోతులు, గొరిల్లాలు, వైల్డ్ బీస్ట్, నీటి గుఱ్ఱములు మరియు జిరాఫీలు ఆఫ్రికా అడవుల్లో ఎక్కువగా ఉన్నాయి. బోనాబో, అడవి కుక్క, హైనా మరియు లెమూర్ వంటి అరుదైన జాతికి చెందిన జంతువులు కూడా ఆఫ్రికాలో కనబడుతున్నాయి.

మీకు తెలుసా?

- సహారా ఎడారి నుండి గినియా తీరం వైపు వీచెడి వేడి మరియు తేమ కలిగిన స్థానిక పవనాలను **హార్మటాన్** అని పిలుస్తారు.
- సహారా ఎడారి నుండి మధ్యదరా సముద్రము వైపు వీచెడి స్థానిక వేడి గాలులకు **'సిరాకో'** అని పేరు.
- ఉష్ణమండల వర్షారణ్యమును **'భూమి యొక్క ఆభరణం'** అని అంటారు. ఇది ప్రపంచంలోని అత్యంత పెద్దదైన ఔషధ మూలికల స్థావరంగా ఉన్నది.



బొవొబాబ్ చెట్టు



వర్షారణ్యము

ఆఫ్రికా సవన్నాలో కనబడు జంతువులు



వ్యవసాయం

వ్యవసాయం ఆఫ్రికాలో ఒక ప్రధాన ఆర్థిక కార్యకలాపము. ఉష్ణమండల పచ్చికభూములు, మధ్యధరా ప్రాంతం మరియు నైలు నదీలోయ

02_U7_Geo_Tel Med.indd 173 11-04-2023 14:17:48

ప్రాంతములందు 'గోధుమలు' అధికంగా పైరగుచున్నవి. గినియా తీరం, మొజాంబిక్, మడగాస్కర్ మరియు నైలు నదీలోయలందు వరి పంట అధికంగా పైరగును. ఆఫ్రికా ఖండపు ప్రధాన వాణిజ్య పంట పత్తి. ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైన పొడవాటి పోగులు కలిగిన పత్తి, ఈజిప్టు మరియు సూడాన్ దేశాలందు పండించబడుతున్నది. ఇథియోపియాలో కాఫీ పంట అధికంగా పైరగును. ఘనా దేశం కోకో పంటకు ప్రసిద్ధి. పశ్చిమ దేశాలందు నూనె ఉత్పత్తులు అధికంగా పైరు చేయబడుతున్నాయి. తూర్పు ఆఫ్రికా దేశాలలో చెరకు, రబ్బరు, కలబంద, మరియు పొగాకు పంటలు అధికంగా పైరగు చున్నవి.

ఖనిజములు

ఆఫ్రికాలో ఖనిజ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. దక్షిణ సహారా ప్రాంతము మరియు ఆఫ్రికా పీఠభూములు ఖనిజ నిల్వలను అపారంగా కలిగి ఉన్నాయి. దక్షిణాఫ్రికా, కాంగో, బోట్స్వానా, సియర్రా లియోని, అంగోలా దేశాల్లో వజ్రాలు అధికంగా లభిస్తాయి. దక్షిణాఫ్రికాలోని కింబర్లీ వజ్రాల ఉత్పత్తికి అత్యంత ప్రసిద్ధి. అంగోలా, నైజీరియా, గాబన్ మరియు కాంగో దేశాలలో ముడి చమురు నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. దక్షిణాఫ్రికా, నమీబియా, పశ్చిమ ఆఫ్రికా మరియు ఘనా దేశాల్లో బంగారం అధికంగా లభిస్తుంది. జింక్ మరియు నికెల్ ఖనిజాలు ఆఫ్రికా ఖండమంతటా పరిమిత ప్రాంతాలలో లభిస్తాయి.

రవాణా వ్యవస్థ

ఒక ప్రదేశం యొక్క ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థ కీలక పాత్రను పోషిస్తుంది. నైసర్గిక లక్షణాలు మరియు మితవేగ ఆర్థిక అభివృద్ధి వంటివి ఆఫ్రికా దేశాల్లోని రవాణా వ్యవస్థను ప్రభావితం చేస్తున్నాయి.

1. భూ మార్గాలు (రహదారులు)

ఆఫ్రికా ఖండము పలు భౌగోళిక అవరోధాల వలన, రహదారి మరియు రైలు మార్గాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఈ ఖండములోని ఎడారి లోయలు మరియు దట్టమైన అడవుల మీదుగా రహదారుల నిర్మాణం అత్యంత క్లిష్టతరంగా ఉంది. దక్షిణాఫ్రికా, కెన్యా, ఈజిప్టు, లిబియా, మొరాకో మరియు నైజీరియాలో రహదారులు మరియు రైలు మార్గాల రవాణా కొంత మెరుగ్గా ఉంది.

2. జల మార్గాలు (నౌకామార్గాలు)

ఆఫ్రికా ఖండము తూర్పు వైపున ఆసియా మరియు ఆస్ట్రేలియాతో, ఉత్తరమున ఐరోపాతో, పశ్చిమాన అమెరికాతో సముద్రాంతర వాణిజ్య మార్గాలను కలిగి ఉంది. హిందూ మహాసముద్రం వద్ద డర్బన్, దార్ ఎస్సలాం మరియు మొగదిషు ఓడరేవులు; మధ్యధరా సముద్రంవద్ద పోర్టు సయీద్, అలెగ్జాండ్రియా ఓడరేవులు; అట్లాంటిక్ మహాసముద్రం వద్దగల కేప్ టౌన్, అల్జీర్స్ మరియు అభిద్ జాన్ మొదలగునవి ఆఫ్రికాలోని ప్రధానమైన ఓడరేవులు.

3. వాయు మార్గాలు (విమానమార్గాలు)

ఆఫ్రికా రాజధాని నగరాలను, ప్రపంచ దేశాలతో వాయు మార్గాలు అనుసంధానం చేస్తున్నాయి.ఆఫ్రికా ఖండములోని ముఖ్యమైన అంతర్జాతీయ విమానాశ్రయాలు: కైరో, జోహాన్స్ బర్గ్, నైరోబి, డాకర్, అద్దీస్–అబాబా, కాసాబ్లాంకా, డర్బన్, దౌవాలా మరియు లాగోస్.

జనాభా

ప్రపంచమునందు అధిక జనాభా కలిగిన ఖండము ఆఫ్రికా. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2019లో ఆఫ్రికా ఖండపు జనాభా 131 కోట్లు. నైసర్గిక అవరోధాలు జనాభా విస్తరణకు ప్రధాన కారణంగా ఉన్నాయి. ఆఫ్రికా ఖండమునందు ఒక చదరపు కిలోమీటరుకు 45 మంది నివసిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో 41 శాతం జనాభా, గ్రామీణ ప్రాంతాల్లో 59 శాతం జనాభా నివసిస్తున్నారు. నైలునది డెల్టా ప్రాంతము మరియు దక్షిణాఫ్రికాలు అధిక జనసాంద్రతను కలిగి ఉన్నాయి. ఇథియోపియాకు తర్వాత నైజీరియా దేశము ఆఫ్రికాలో అత్యధిక జనసాంద్రతను కలిగి ఉంది.

02_U7_Geo_Tel Med.indd 174 11-04-2023 14:17:48

మీకు తెలుసా?

ప్రపంచమునందలి ప్రధానమైన మానవ తెగలకు తొలి దేశవాళి ప్రజలు (ఆదిమ వాసులు) అని పేరు. వీరు నివాస ప్రాంతం, భాష మరియు సంస్కృతులందు ప్రత్యేకతను కలిగి జీవిస్తున్నారు. అఫర్, ఫాత్వా, బుష్ మెన్, డింకా, మసాయి, పిగ్మీస్, జులూ, త్స్వానా, ఇఫీ మొదలుగునవి ఆఫ్రికాలోని ముఖ్యమైన ఆదివాసి తెగలు.

ఆస్ట్రేలియా ఖండం

ప్రపంచమునందలి ఖండాలలో చివరిగా కనుగొనబడిన ఖండము ఆస్ట్రేలియా. సుదూర తీరాల్లో ఉండటమే దీనికి ప్రధాన కారణం.

ఆస్ట్రేలియా ప్రపంచంలోని అత్యంత పెద్ద దీవి. అత్యంత చిన్న ఖండము కూడా ఆస్ట్రేలియానే. ఒకే దేశము కలిగి ఉన్న ఖండము కూడా ఆస్ట్రేలియానే. ఆస్ట్రేలియా ఖండంలో వివిధ జాతులకు చెందిన పక్షులు మరియు జంతువులు కనబడతాయి.

మీకు తెలుసా?

1770 వ సంవత్సరం కెప్టెన్ జేమ్స్ కుక్ అను ఆంగ్ల నావికుడు ఆస్ట్రేలియా ఖండమును కనుగొనెను.

ఉనికి మరియు విస్తీర్ణం

ఆస్ట్రేలియా ఖండము 10°4' దక్షిణం నుండి 39° 08' దక్షిణ అక్షాంశం మరియు 113° 09' తూర్పు నుండి 153°39' తూర్పు దీర్ఘాంశాల మధ్య వ్యాపించి ఉంది. మకరరేఖ ఆస్ట్రేలియా ఖండమును రెండు సమాన భాగాలుగా చేయుచున్నది. ఆస్ట్రేలియా ఖండము యొక్క విస్తీర్ణం 7.68 మిలియన్ చ.కి.మీ.

రాజకీయ విభాగాలు

ఆస్ట్రేలియా ఖండమునందు ఆరు రాష్ట్రాలు మరియు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. అవి; 1) న్యూ సౌత్ వేల్స్ 2) క్వీన్స్ లాండ్ 3) సౌత్ ఆస్ట్రేలియా 4) టాస్మానియా 5) విక్టోరియా 6) వెస్టర్న్ ఆస్ట్రేలియా 7) నార్తర్న్ టెర్రిటరీ 8) క్యాపిటల్ టెర్రిటరీ (కాన్బెర్రా). ఒక్కో రాష్ట్రం ఒక్కో ప్రత్యేకమైన రాజ్యాంగాన్ని కలిగి ఉంటుంది. ఆస్ట్రేలియా రాజధాని కాన్బెర్రా. సిడ్నీ, బ్రిస్బేన్, అడిలైడ్, హోబార్ట్, మెల్‌బోర్న్, పెర్త్ మరియు డార్విన్ మొదలగునవి ఆస్ట్రేలియాలోని ముఖ్యమైన నగరాలు.

ఆస్ట్రేలియానందు 8,222 ద్వీపములు (దీవులు) ఉన్నాయి. వీటియందు రాట్ నెస్ట్ దీవి, మాగ్నెటిక్ దీవి, ఫిట్జ్ రాయ్ దీవి, ఫ్రేసర్ దీవి, ఫిలిప్ దీవి, లార్డ్ హోవే, కంగారూ దీవి మరియు విట్ సండే దీవి మొదలగునవి ముఖ్యమైన దీవులు అగును.



నైసర్గిక విభాగాలు

ఆస్ట్రేలియా ఖండము స్థలాకృతిని అనుసరించి నైసర్గిక అసమానతలను కలిగి ఉన్నది. ఆస్ట్రేలియా నైసర్గిక అంశాలు మూడు విభాగాలుగా చేయబడెను. అవి;

1. గొప్ప పశ్చిమ పీఠభూమి
2. మధ్య పల్లపు భూములు
3. తూర్పు ఉన్నత భూములు

గొప్ప పశ్చిమ ఆస్ట్రేలియా పీఠభూమి

ఆస్ట్రేలియా ఖండమునందలి అతిపెద్ద నైసర్గిక విభాగము గొప్ప పశ్చిమ పీఠభూమి. ఇది మూడింట ఒక వంతు భూ భాగమును కలిగి ఉంది. దీని వైశాల్యం 2,700,000 చ.కి.మీ. ఈ పీఠభూమి పశ్చిమ ఆస్ట్రేలియా, దక్షిణ ఆస్ట్రేలియా మరియు ఉత్తర ఆస్ట్రేలియాలోని విశాలమైన భూభాగాలను ఆక్రమించి ఉన్నది. దీని ఉపరితలము ఇసుక మరియు శిలలతో నిండియున్నది.

02_U7_Geo_Tel Med.indd 175 11-04-2023 14:17:48

ఆస్ట్రేలియా - నైసర్గిక విభాగాలు



ప్రపంచంలోని అతి పెద్ద ఏకశిలా పర్వతమగు 'అయర్స్ రాక్' లేదా 'ఉలురు', పశ్చిమ పీఠభూమికి మధ్య భాగంలో అమరియున్నది. ఇది సముద్ర మట్టం కంటే 863 మీటర్ల ఎత్తులో ఉంది. ఇది ఆస్ట్రేలియా ఖండంలోని ప్రకృతి వింతలలో ఒకటి. పశ్చిమ పీఠభూమి ప్రాంతంలో సున్నపు రాతి స్తంభాలైన 'పినాకిల్స్' సర్వసాధారణంగా కనపడతాయి.



అయర్స్ శిల



పినాకిల్స్

పశ్చిమ పీఠభూమియందు మెక్ డోనాల్డ్ మరియు మస్ గ్రేవ్ పర్వత శ్రేణులు ఉన్నాయి. పీఠభూమిలోని దక్షిణ భాగంలో 'నుల్లర్ బార్' మైదానం అనబడు చెట్లు లేని మైదాన ప్రాంతం కలదు. పశ్చిమ ఆస్ట్రేలియా మరియు దక్షిణ ఆస్ట్రేలియాలందు వ్యాపించియున్న "ద గ్రేట్ విక్టోరియా పీఠభూమి" ఆస్ట్రేలియాలోని అత్యంత పెద్ద పీఠభూమి.

మధ్య పల్లపు భూములు

ఆస్ట్రేలియా ఖండపు మధ్య పల్లపు భూములు ఉత్తరమున కార్పంటేరియా సింధుశాఖ నుండి, దక్షిణమున హిందూ మహాసముద్రం వరకు వ్యాపించి ఉన్నది. ఈ పల్లపు భూముల కేంద్ర భాగమునందు అతిపెద్దదైన స్వదేశీ నదీ ప్రవాహ వ్యవస్థ కలదు. ఈ ప్రాంతమునందు ఐరి సరస్సు అనబడు పెద్ద ఉప్పునీటి సరస్సు ఉంది. మధ్య పల్లపు భూములకు ఆగ్నేయ ప్రాంతమునందు ముర్రే-డార్లింగ్ నదీ ప్రవాహ వ్యవస్థ రూపొంది ఉన్నది. ఈ పల్లపు భూములకు దిగువ భాగమునందు గొప్ప ఆర్టీసియన్ బావులు ఉన్నాయి.

02_U7_Geo_Tel Med.indd 176 11-04-2023 14:17:48

తూర్పు ఉన్నత భూములు

ఆస్ట్రేలియాకు తూర్పు చివరన 3860 కి.మీ పొడవు కలిగిన తూర్పు ఉన్నత భూములు, ఉత్తరమున కేప్‌యార్క్ నుండి దక్షిణమున టాస్మానియా వరకు వ్యాపించి ఉన్నాయి. తూర్పు మరియు పడమరలో ప్రవహించే నదుల మధ్య అమరి ఉండడం వలన, వీటిని **'గొప్ప విచ్ఛిన్న శ్రేణి' (Great Dividing Range)** అని కూడా పిలుస్తారు.

ఆస్ట్రేలియాలో ఉన్న అత్యంత ఎత్తైన పర్వత శ్రేణి ఆస్ట్రేలియన్ ఆల్ప్స్ పర్వత శ్రేణి. ఇది పూర్తిగా మంచుతో కప్పబడి ఉన్నది. ఈ పర్వత శ్రేణిలోని ఎత్తైన శిఖరమైన మౌంట్ కోస్కియుస్కో (2230 మీ) న్యూ సౌత్ వేల్స్‌నందు అమరియున్నది.

ఆస్ట్రేలియా ఖండము యొక్క అభివృద్ధికి ముఖ్యమైన రెండు ప్రకృతి లక్షణాలు దోహదపడుతున్నాయి. అవి;

1. గొప్ప ఆర్టీసియన్ హరివాణం 2. గొప్ప పగడాల దిబ్బ

గొప్ప ఆర్టీసియన్ హరివాణం

భూఉపరితలమునందు భూగర్భంలోని నీరు ఫౌంటెన్‌లాగా పైకి విరజిమ్మబడునట్టి ప్రాంతాన్ని ఆర్టీసియన్ బేసిన్ అని పిలుస్తారు. ఆస్ట్రేలియాలో ఉన్న 'ద గ్రేట్ ఆర్టీసియన్ బేసిన్' ప్రపంచంలోని అత్యంత పెద్దదైన, అత్యంత లోతైన హరివాణం. ఇది గొప్ప విచ్ఛిన్న శ్రేణికి పడమర దిశలో అమరి ఉంది. క్వీన్స్ ల్యాండ్‌నందలి శుష్క మరియు అర్ధ శుష్క ప్రాంతాలు న్యూ సౌత్ వేల్స్, దక్షిణ ఆస్ట్రేలియా మరియు నార్తర్న్ టెర్రిటరీలందు ఆర్టీసీయన్ హరివాణం కలదు. 1.7 మిలియన్ల చదరపు కిలోమీటర్లు వ్యాపించి ఉన్న ఈ ఆర్టీసియన్ బేసిన్ ఆ ప్రాంతంలోని ప్రధాన నీటి వనరు.



గొప్ప పగడాల దిబ్బ(Great Barrier Reef)

ఆస్ట్రేలియాకు ఈశాన్య భాగంలో పసిఫిక్ మహాసముద్రంనందలి క్వీన్స్‌ల్యాండ్ తూర్పు తీరము నందు గొప్ప పగడాల దిబ్బ కలదు. ఇది సూక్ష్మమైన పగడపు జీవులతో ఏర్పడినది. 2300 కి.మీ పొడవు కలిగిన ఈ పగడాల దిబ్బ ప్రపంచ వింతలందు ఒకటిగా అలరారుతున్నది.



గొప్ప పగడాల దిబ్బ



పగడపు జీవులు

నదీ ప్రవాహ వ్యవస్థ

ఆస్ట్రేలియా తక్కువ వర్షపాతం పొందుతున్నది. ఆస్ట్రేలియా అధిక వేడి కలిగిన పొడి ప్రదేశమగుట చేత భాష్పీభవన శాతం చాలా ఎక్కువ. దీని వలన నదిగా ప్రవహించి, సముద్రంలో కలిసెడి నీటి పరిమాణం చాలా తక్కువ. ముర్రే నది మరియు దాని ఉపనదులు మాత్రమే ఆస్ట్రేలియాలో ప్రధాన నీటి ప్రవాహ వ్యవస్థగా ఉన్నాయి. ఈ ప్రవాహ వ్యవస్థ ఆస్ట్రేలియా పల్లపు భూముల యొక్క అంతర భాగమునందు కనబడును. ఒక మిలియన్ చదరపు కిలోమీటర్ల భూభాగంలోని ఈ ప్రవాహ వ్యవస్థ ఆస్ట్రేలియాలో దాదాపుగా 14 శాతం భూమిని ఆవరించి ఉన్నది.

02_U7_Geo_Tel Med.indd 177 11-04-2023 14:17:49

ఆస్ట్రేలియాలో అత్యంత పొడవైన నది ముర్రే నది. ఇది ఆస్ట్రేలియన్ ఆల్ప్స్ పర్వతం నుండి హిందూ మహాసముద్రం వరకు దాదాపుగా 2508 కి.మీ దూరం ప్రవహిస్తున్నది. డార్లింగ్, అలెగ్జాండ్రా, ముర్రంబిడ్జీ, లాక్లాన్ మరియు స్వాన్ మొదలైనవి ఆస్ట్రేలియా ఖండమునందలి ఇతర ముఖ్య నదులు.

మీకు తెలుసా? ఆస్ట్రేలియాలో అత్యంత అధిక ఉష్ణోగ్రత (53°C) 'బోర్క్' అను ప్రదేశంలో నమోదైనది. ఇది మధ్య పల్లపు భూములలో కలదు. ఆస్ట్రేలియా రాజధాని అయిన కాన్బెర్రాలో అత్యల్ప ఉష్ణోగ్రత (-22°C) నమోదైనది.

శీతోష్ణస్థితి

ప్రపంచమునందు రెండవ అత్యంత విశాలమైన ఎడారి (బీడు) భూమిని ఆస్ట్రేలియా కలిగియున్నది. మకరరేఖ ఆస్ట్రేలియాను రెండు సమాన భాగాలుగా వేరుచేయుచున్నది. ఉత్తరార్ధము అధిక ఉష్ణ మండలములోనూ, దక్షిణార్ధము మిత శీతోష్ణ మండలంలోనూ ఉన్నాయి. ఉత్తర తీర ప్రాంతాలు ఋతుపవన శీతోష్ణస్థితిని కలిగి ఉండడం వలన వేసవిలో భారీ వర్షపాతమును పొందుతున్నవి. తూర్పు తీరప్రాంతము ఆగ్నేయ వ్యాపార పవనాల వలన భారీ వర్షపాతమును పొందుతున్నది. మధ్య పల్లపు భూముల నుండి పశ్చిమ తీర ప్రాంతాల వరకు అత్యుష్ణ ఎడారి శీతోష్ణస్థితి కనబడుతుంది. ఈ ప్రదేశమునందు 25 సెంటీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం నమోదగుచున్నది. పెర్త్ మరియు అడిలైడ్ సమీపమునందలి దక్షిణాగ్రమునందు మధ్యధరా శీతోష్ణస్థితి కనబడుతుంది. పశ్చిమ గాలుల వలన టాస్మానియా ప్రాంతము సంవత్సరమంతయూ వర్షపాతము పొందుతున్నది.

వృక్షములు మరియు జంతువులు

ఆస్ట్రేలియా ఒక అర్ధ శుష్క ప్రాంతము. దీనివలన ఆస్ట్రేలియాలోని అడవులు పెద్ద పెద్ద వృక్షాలతో కాకుండా, చిన్న చిన్న పొదలు మరియు గుల్మములతో నిండి ఉన్నాయి. గగన తలము నుండి చూసినచో, ఆస్ట్రేలియా సాధారణ వృక్షజాలమును కలిగి ఉండుటను గుర్తింపవచ్చును. ఆస్ట్రేలియాలోని చెట్లు మరియు మొక్కలు ఎడారి శీతోష్ణస్థితికి అనుగుణంగా, చాలాకాలం పాటు నీరు లేకపోయినా జీవించ కలిగిన తదనుగుణ్యతను కలిగి ఉంటాయి. వీటికి ఎడారి మొక్కలు **(Xerophytes)** అని పేరు. పశ్చిమ ప్రాంతంలో యూకలిప్టస్ చెట్లు సర్వసాధారణంగా కనబడతాయి. అడవులు మరియు అటవీ ప్రదేశాలు ఆస్ట్రేలియా ఖండము నందు 16 శాతం భూమిని ఆక్రమించి ఉన్నాయి. యూకలిప్టస్, అకాషియా, మెలాలుకా (చిత్తడి అడవులు) మొదలగునవి ఆస్ట్రేలియాలో కనబడు ప్రధాన వృక్షాలు.

ఆస్ట్రేలియాలో కనబడు 80% జంతువులు ఇతర దేశాలలో కనబడవు. ఆస్ట్రేలియానందు దాదాపుగా 400 క్షీరద జాతులు మరియు 140 జాతులకు చెందిన తిత్తి కలిగిన జంతువులు ఉన్నాయి. ఇవి వీటి పిల్లలను మోసుకెళ్లడానికి సంచిలాంటి శరీర నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. ఆస్ట్రేలియా ఖండపు జాతీయ జంతువు కంగారూ. ఆస్ట్రేలియాలో కోలా, ప్లాటిపస్, వల్లబి మరియు డింగో మొదలగు అరుదైన జంతువులు కనబడును. ఆస్ట్రేలియాలో కనపడు ముఖ్యమైన పక్షులు లాఫింగ్ కూకబుర్రా, ఈము మరియు రెయిన్బో లోరికీట్.

మీకు తెలుసా? ఆస్ట్రేలియానందలి గొర్రెల పెంపకం క్షేత్రాల్లో పని చేయు వారిని **జక్కరూస్** అని పిలుస్తారు. ఆస్ట్రేలియా ఖండపు దేశవాళి ప్రజలను **ఆదిమవాసులు (అబారిజినీస్)** అని అంటారు.

ఆర్థిక కార్యకలాపాలు

వ్యవసాయం, అటవీ వృత్తులు, చేపల వేట, గనుల త్రవ్వకం, వస్తూత్పత్తి, వాణిజ్యం మరియు సేవా వృత్తులు మొదలగునవి ఆస్ట్రేలియాలోని ప్రధాన ఆర్థిక కార్యకలాపాలు. పెర్త్, అడిలైడ్ మరియు

02_U7_Geo_Tel Med.indd 178 11-04-2023 14:17:49



కంగారూ



కోలా



కూకబుర్రా



ప్లాటిపస్



బాటిల్ ట్రీ



రెయిన్ బో లోరికీట్



ఈము



మెరినో గొర్రె

మెల్‌బోర్న్ ప్రాంతాలందు వరి, చెరకు, నారింజ, ద్రాక్ష, ఆఫ్రికాట్ మొదలగు పంటలు పండుతున్నాయి. టాస్మానియాను **ఆపిల్ దీవిగా** పిలుస్తారు. ఉత్తర టాస్మానియాలో వరి, పొగాకు మరియు పత్తి పంటలు విస్తారంగా పండుతాయి. వెచ్చని శీతోష్ణస్థితి కలిగిన ప్రాంతాలలో వ్యవసాయంతోపాటు గొర్రెల పెంపకం కూడా జరుగుతున్నది. ఓట్స్, మొక్కజొన్న మరియు బార్లీ ధాన్యం కూడా పైరు చేయబడుతున్నది. ఉష్ణమండల సవన్నా పచ్చికభూములందు పశువుల పెంపకం, మిత శీతోష్ణ ప్రాతాలందు గొర్రెల పెంపకం సర్వసాధారణంగా జరుగుతున్నది. దక్షిణ ఆస్ట్రేలియా, టాస్మానియా, విక్టోరియా మరియు న్యూ సౌత్ వేల్స్ మొదలగు ప్రాంతాలలో మెరీనో గొర్రెల పెంపకం విస్తారంగా జరుగుతున్నది. తూర్పు మరియు దక్షిణ తీరాలకు సమీప నగరాల్లో పాడి పశువుల పోషణ జరుగుతున్నది. ఆస్ట్రేలియాలో గల ముఖ్యమైన పాడిపశువుల రకాలు ఇల్లవర్రా, జెర్సీ మరియు ఐర్ షైర్.

మత్స్య పరిశ్రమ ఆస్ట్రేలియాలోని ఒక ప్రధాన ఆర్థిక కార్యకలాపము. సముద్రతీర ప్రాంతాలలో సముద్రపు చేపల వేట ప్రధాన వృత్తి. చెరువుల చేపల వేట చాలా తక్కువగా ఉంది. అటవీ వనరులు కూడా తక్కువగానే లభ్యమవుతున్నాయి.

మీకు తెలుసా?

ఆస్ట్రేలియాలో గొర్రెల పెంపకం బాగా అభివృద్ధి చెందిన వృత్తి. ఆస్ట్రేలియా గొర్రెల ఉన్నిని నగదు పంట (**Cash Crop**) అని పిలుస్తారు.

ఖనిజ వనరులు

ఆస్ట్రేలియాలో ఖనిజాల ఎగుమతి భారీగా జరుగును. దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఖనిజాల ఎగుమతి 10 శాతాన్ని కలిగి యున్నది. బాక్సైట్, లెమోనైట్, రుటైల్, జిర్కాన్ ఖనిజాల ఉత్పత్తిలో ఆస్ట్రేలియా ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉంది. బంగారం, సీసం, లిథియం, మాంగనీసు ముడి ఖనిజం మరియు జింక్ ఉత్పత్తులలో ద్వితీయస్థానమును, ఇనుప ఖనిజం మరియు యురేనియం ఉత్పత్తిలో మూడవ స్థానమును, నేల బొగ్గు ఉత్పత్తిలో 4వ స్థానమును పొంది ఉన్నది. నేల బొగ్గు గనులు ఆస్ట్రేలియా ఆగ్నేయ తీరంలోని న్యూ క్యాస్టిల్ నుండి సిడ్నీ వరకు వ్యాపించి ఉన్నాయి. ఇనుప ముడిఖనిజం దక్షిణ మరియు పశ్చిమ ఆస్ట్రేలియాలో లభిస్తున్నది.

కార్పెంటేరియా సింధుశాఖ, పెర్త్ మరియు టాస్మానియా సమీప ప్రాంతాల్లో బాక్సైట్ గనులు ఉన్నాయి. పెట్రోలియం మరియు సహజ వాయువు

02_U7_Geo_Tel Med.indd 179 11-04-2023 14:17:49

నిక్షేపాలు బేస్ జలసంధి నుండి పశ్చిమ బ్రిస్బేన్ వరకు లభిస్తున్నాయి. రాం జంగిల్ వద్ద గల ఉత్తర భూభాగము మరియు క్వీన్స్‌ల్యాండ్‌నందు యురేనియం త్రవ్వి తీయబడుతుంది. కాల్‌గూర్లీ వద్ద గల పశ్చిమ ఎడారి మరియు కూల్‌గార్డీలందు బంగారం త్రవ్వి తీయబడుతున్నది. ఆస్ట్రేలియాలోని ఇతర ప్రాంతాల్లో సీసము, తుత్తునాగము, వెండి, మాంగనీసు, టంగ్‌స్టన్, నికెల్ మరియు రాగి ఖనిజాలు లభిస్తున్నాయి.

పరిశ్రమలు

ఆహారం మరియు పానీయాల ఉత్పత్తి ఆస్ట్రేలియాలోని ప్రధాన పరిశ్రమలు. ద్రవ్య మారకం, నౌకా నిర్మాణం, సమాచార సాంకేతిక రంగం, గనుల త్రవ్వకం, భీమా రంగం, విమానయానం మరియు టెలీకమ్యూనికేషన్స్ మొదలగునవి ఆస్ట్రేలియాలోని ఇతర ముఖ్య పరిశ్రమలగును.

కృత్యము

ఆస్ట్రేలియాలో 8 ఎడారులు ఉన్నాయి. ప్రపంచ పటం సాయంతో ఆ 8 ఎడారులను జాబితా చేయుము.

మీకు తెలుసా?

ఆస్ట్రేలియాలోని సమశీతోష్ణ పచ్చిక భూములకు **డౌన్స్** అని పేరు.

రవాణా

ఆస్ట్రేలియాలో పలు రకాల రవాణా సదుపాయాలు ఉన్నాయి. అయితే, ఆస్ట్రేలియా ఖండం రవాణా అవసరాల కొరకు ప్రధానంగా రహదారి రవాణాపై ఆధారపడి ఉన్నది. అలాగే ఆస్ట్రేలియాలో దాదాపుగా 30 విమానాశ్రయాలు ఉన్నాయి. ప్రధాన నగరాల నుండి అంతర నగరాలకు, అదేవిధంగా అంతర రాష్ట్రాలకు మధ్య ప్రయాణికుల రైలు రవాణా అందుబాటులో ఉన్నది.

జనాభా

2019 జనాభా లెక్కల ప్రకారం ఆస్ట్రేలియా జనాభా 25.2 మిలియన్లు. ప్రపంచ జనాభాలో ఆస్ట్రేలియా 0.33 శాతం జనాభా కలిగి ఉంది. ఆస్ట్రేలియా జనసాంద్రత ఒక చదరపు కిలోమీటరుకు ముగ్గురు. నగర జనాభా 85.7 శాతం. ఆగ్నేయ ఆస్ట్రేలియా ప్రాంతాలు అధిక జనసాంద్రత కలిగిన ప్రదేశాలు.

అంటార్కిటికా ఖండం

ఉనికి మరియు విస్తీర్ణము

అంటార్కిటికా ఒక ప్రత్యేకమైన ఖండము. అయితే, ఈ ఖండములో మానవ నివాసాలు లేవు. అంటార్కిటికాలో దేశాలు ఏవియూ లేవు. భూమికి దక్షిణ ధృవములో అమరియున్న అంటార్కిటికా ప్రపంచములోని ఐదవపెద్ద ఖండము. ధృవములందు ఉండటం వల్ల ఇది పూర్తిగా మంచుతో కప్పబడి ఉంది. దక్షిణ భాగంలోని హిందూ మహాసముద్రం, అట్లాంటిక్ మహా సముద్రం, పసిఫిక్ మహాసముద్రముల మంచు నీరు ప్రవహించెడి కారణంగా, ఈ ఖండము ప్రపంచం నుండి వేరు చేయబడి ఉంది. భూ ఉపరితలమును 9.3 శాతం ఆవరించిన ఈ ఖండము 14 మిలియన్ల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నది. అంటార్కిటికా ఖండపు భూభాగం పర్వత శ్రేణులు, పర్వత శిఖరాలు, లోయలు, హిమనీ నదాలు, పీఠభూములు, అగ్ని పర్వతాలతో నిండి ఉంది. 3200 కి.మీ పొడవు కలిగిన ట్రాన్స్ అంటార్కిటిక్ పర్వతము అంటార్కిటికా ఖండమును రెండు సమాన భాగాలుగా విభజించుచున్నది. అవి;

1. పశ్చిమ అంటార్కిటికా
2. తూర్పు అంటార్కిటికా

పశ్చిమ అంటార్కిటికా భాగము పసిఫిక్ మహాసముద్రమునకు అభిముఖంగా ఉన్నది. దక్షిణ అమెరికా వైపు వ్యాపించియున్న అంటార్కిటిక్ ద్వీపకల్పము, ఆండీస్ పర్వత శ్రేణికి కొనసాగింపుగా ఉన్నది. తూర్పు అంటార్కిటికా, అట్లాంటిక్ మహాసముద్రం మరియు హిందూ మహాసముద్రములకు అభిముఖంగా అమరి ఉన్నది. ఈ భాగమునందలి రాస్ దీవియందు మౌంట్ ఎరిబస్ అనబడు క్రియాశీలక అగ్నిపర్వతం కలదు.

02_U7_Geo_Tel Med.indd 180 11-04-2023 14:17:49

అంటార్కిటికా ఖండమును శ్వేత ఖండం (white continent) అని పిలుస్తారు. ఈ ఖండములోని కొన్ని ప్రాంతాల్లో 4,000 మీటర్ల లోతు వరకు మంచు కప్పబడి ఉంటుంది.

మీకు తెలుసా?

ప్రపంచమునందలి ఏ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు అయినా అంటార్కిటికాలో స్వేచ్ఛగా పరిశోధనలు నిర్వహింపవచ్చును, గణాంకాలను సేకరించవచ్చును. కావున, ఈ ఖండమును విజ్ఞాన ఖండం (**continent of Science**) అని కూడా పిలుస్తారు.

శీతోష్ణస్థితి

భూమధ్యరేఖకు చాలా దూరంలో ఉండడం వల్ల అంటార్కిటికాలో ఘనీభవన (మంచుతో నిండిన) శీతోష్ణస్థితి ఉంటుంది. అంటార్కిటికాలో శీతాకాలపు మాసాలగు మే, జూన్ మరియు జూలై నెలలందు పూర్తిగా సూర్యోదయం జరగదు. కావున, ఈ కాలంలో దక్షిణ ధృవం వద్ద -90°C ఉష్ణోగ్రత ఉంటుంది. అంటార్కిటికాలో వేసవికాలమగు డిసెంబర్, జనవరి మరియు ఫిబ్రవరి నెలలందు సూర్యుడు అస్తమయం చెందుట లేదు. కావున, ఈ కాలమంతా పగటికాలంగానే వుండును. ఇక్కడ వేసవికాలంలో 0°C. ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ ఖండములో సంవత్సరం పూర్తిగా చలి గాలులు మరియు చల్లటి మంచు గాలులు ఎక్కువగా వీస్తుంటాయి.

మీకు తెలుసా?

భూ ఉపరితలంపై ఉన్న అత్యంత భారీ మంచు తునక అంటార్కిటికా. భూమిపై గల 70 శాతం స్వచ్ఛమైన నీరు అంటార్కిటికా మంచుదిబ్బలోనే ఉంది.



02_U7_Geo_Tel Med.indd 181 11-04-2023 14:17:51

వృక్షాలు మరియు జంతువులు

సంవత్సరమంతటా ఘనీభవన శీతోష్ణస్థితి ఉండడం వలన అంటార్కిటికా ఖండంలో చెప్పుకోదగ్గ వృక్షజాలం లేదు. శైవలము, నాచు, లివర్ వార్ట్, లిచెన్స్ మరియు అతి సూక్ష్మ శిలీంధ్రాలు మొదలగు సాధారణ మొక్కలు అంటార్కిటికాలో ఉంటాయి. కొన్ని శైవల జాతి మొక్కలు మంచులోను, మరికొన్ని రకాలు మంచు రహిత తీర రాళ్ళీ భూభాగాలందు పెరుగుతాయి. ప్లాంక్టన్, ఆల్గే (శైవలము) మరియు నాచు జాతి మొక్కలు అంటార్కిటికాలోని మంచినీటి సరస్సులు మరియు ఉప్పు నీటి సరస్సుల్లో పెరుగుతాయి.

లోతు తక్కువ కలిగిన పొడవాటి నీటి స్థావరాలందు క్రిల్ అనబడు చిన్న ఎరుపు రంగు చేపలు భారీగా ఉంటాయి. ఇవి పలు ఉష్ణరక్త సముద్ర జీవులకు ఆహారంగా తోడ్పడతాయి. తిమింగలం, సీల్, వాల్‌రస్, సముద్రపు పక్షులు మరియు పెంగ్విన్, ఆల్బట్రాస్, పోలార్ మరియు స్టవుట్ వంటి జీవరాశులు అంటార్కిటికాలో నివసిస్తున్నాయి. ప్లాంక్టన్‌ను ఆహారంగా తీసుకొనెడి అతి పెద్ద జంతువు నీలి తిమింగలం కూడా ఉంది. ఈ జంతువులు మరియు పక్షులన్నియు 'బ్లబ్బర్' అనబడు క్రొవ్వు కలిగిన మందమైన చర్మాన్ని కల్గి ఉంటాయి. ఇది అతి శీతల వాతావరణంలో తట్టుకొని జీవించడానికి తోడ్పడును. అంటార్కిటికాలోని పెంగ్విన్ పక్షులు ఎగురలేవు. ఇవి కాలి వ్రేళ్ల మధ్య చర్మం కలిగిన పాదాలను, రెక్కలందు జిగురు పదార్థాన్ని కలిగి ఉంటాయి. ఈ ఖండమునందు వెన్నెముక కలిగిన చిన్న చిన్న భూచరాలు నివసిస్తున్నాయి.

మీకు తెలుసా?

అంటార్కిటికాలోని అత్యంత ఎత్తైన పర్వత శిఖరం విన్సన్ మాసిఫ్ (5140 మీ). ఇది సెంటినల్ పర్వత శ్రేణి యొక్క దక్షిణ భాగంలో ఉంది. అంటార్కిటికాలోని 'లాంబర్ట్ గ్లేసియర్' ప్రపంచంలోనే అతిపెద్ద హిమనీనదము అగును.

ఖనిజములు

అంటార్కిటికాలో బంగారం, ప్లాటినం, నికెల్, రాగి మరియు పెట్రోలియం నిల్వలు అపారంగా ఉన్నాయని పలు శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. వీటితోపాటు క్రోమియం, సీసము,



పెంగ్విన్



సీల్



వాల్‌రస్



అల్బట్రాస్



పోలార్ సుకా



నీలి తిమింగలం

02_U7_Geo_Tel Med.indd 182 11-04-2023 14:17:51

మాలిబ్డినం, తగరం, యురేనియం మరియు తుత్తునాగము మొదలగు ఖనిజాలు కూడా ఉన్నాయి. ఈ ఖండమునందు వెండి, ప్లాటినం, ఇనుప ఖనిజం, కోబాల్ట్ మరియు టైటానియం మొదలగు ఖనిజాలు కూడా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. నేల బొగ్గు మరియు హైడ్రోకార్బన్లు పరిమిత మోతాదులో లభించే అవకాశాలు కూడా ఉన్నాయి. అంటార్కిటికా ఖండం కొరకు చేయబడిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం ఇచ్చట ఖనిజాల త్రవ్వకానికి అనుమతి లేదు. కావున, అంటార్కిటికాలో ఖనిజాలు త్రవ్వబడుట లేదు.

మీకు తెలుసా?

1. అంటార్కిటికాలో ఉన్న అతిపెద్ద పరిశోధనా కేంద్రము **'మెక్‌మర్డో'**. దీనిని అమెరికా సంయుక్త రాష్ట్రాలు స్థాపించెను.
2. అంటార్కిటికాలో భారతదేశం స్థాపించిన మొదటి పరిశోధన కేంద్రం **'దక్షిణ గంగోత్రి'**.

అంటార్కిటికా పరిశోధనా యాత్ర



మైత్రి పరిశోధన కేంద్రం (అంటార్కిటికా)

1912వ సంవత్సరం బ్రిటిష్ మరియు నార్వే బృందాలు దక్షిణ ధ్రువమును చేరుకొన్నాయి. భారతదేశం తరపున డాక్టర్.ఎస్.జెడ్.ఖాసిం నాయకత్వంలో 21 మంది సభ్యులు గల పరిశోధనా బృందం అంటార్కిటికా యాత్రను చేపట్టింది. ఈ బృందం 1981 డిసెంబర్ 6వ తేదీన గోవా నుండి బయలుదేరి, 1982 జనవరి 9వ తేదీన అంటార్కిటికాను చేరుకుంది. భారతదేశపు తొలి పరిశోధన కేంద్రం దక్షిణ గంగోత్రి అంటార్కిటికాలో ఏర్పరచబడెను. భారతదేశం అంటార్కిటికాలో మైత్రి మరియు భారతి అనబడు పరిశోధనా కేంద్రాలను కూడా నెలకొల్పింది.

ధృవ ప్రభ (అరోరా)



అలాస్కా (ఉత్తర ధృవ ప్రభ)

ఉత్తర ధృవము మరియు దక్షిణ ధ్రువాల వద్ద ముదురు గులాబీ, ఎరుపు మరియు ఆకుపచ్చ రంగుల కలయికతో ఏర్పడునట్టి తెరలాంటి కాంతిపుంజమును 'ధృవ ప్రభ (అరోరా: మేరుజ్యోతి) అని అంటారు. వాతావరణంలోని పొరయందలి పరమాణు కణాలతో అయస్కాంత ఆవేశం కలిగియున్న సౌర కిరణాల పరస్పర చర్య వలన ధృవ ప్రభలు ఏర్పడతాయి. దక్షిణ ధృవం వద్ద ఏర్పడు ధృవ ప్రభను అరోరా అస్ట్రాలిస్ లేదా దక్షిణ ధృవ ప్రభ అంటారు. ఉత్తర ధృవం వద్ద ఏర్పడు ధృవ ప్రభను అరోరా బొరియాలిస్ లేదా ఉత్తర ధృవ ప్రభ అని పిలుస్తారు. ఈ అద్భుత కాంతిపుంజాలు ఉన్నత అక్షాంశాలలో అమరి ఉన్న దేశాల గగనతలంలో ఆవిష్కరిస్తాయి. ఉదాహరణ: ఉత్తర ధృవం వైపు అలస్కా, దక్షిణం వైపు పాక్ ల్యాండ్ వద్ద గల న్యూజిలాండ్.



న్యూజిలాండ్ (దక్షిణ ధృవ ప్రభ)

02_U7_Geo_Tel Med.indd 183 11-04-2023 14:17:51

ముగింపు

- ఆఫ్రికా ఖండము పర్వతాలు పీఠభూములు మరియు మైదానాలు వంటి భూస్వరూపాలతో నిండియున్నది.
- ఆస్ట్రేలియా ప్రపంచములోనే అతిపెద్ద దీవి మరియు అతి చిన్న ఖండము.
- దక్షిణ ధృవములో అమరియున్న అంటార్కిటికా ఖండము, ప్రపంచపు ఐదవ పెద్ద ఖండము.
- వాతావరణములోని పైపొరలో గల పరమాణు కణాలతో విద్యుదయస్కాంత సౌరకిరణాలు పరస్పరము చర్యనొంది ఏర్పరచు కాంతి పుంజము "ధృవప్రభ" అనబడును.

పదకోశం		
ఖండము	విశాలమైన భూభాగం	Continent
జలసంధి	రెండు విశాల జలాశయాలను కలిపెడు సన్నటి నీటి ప్రవాహం	Strait
భూ సంధి	రెండు భాగములను సంధాన పరిచెడి సన్నటి నేల భాగం మరియు రెండు జలాశయాలను వేరుపరచు నేల భాగం	Isthmus
సింధు శాఖ	ఇరుకైన ముఖద్వారము కలిగియున్న లోతైన సముద్ర భాగం	Gulf
విదీర్ణ లోయ	పర్వతాల మధ్య గల లోతైన పల్లపు ప్రాంతం	Rift Valley
పగడపు రాళ్ళు	కాల్షియం కార్బోనేట్‌తో నిర్మితమైన పలుచటి పెంకు	Reef
సెలయేళ్ళు	కొండ చరియల వద్ద వేగంగా ప్రవహించే జల ప్రవాహాలు	Cataracts
రెగ్స్	ఎడారులందు ఇసుకమేటలు	Regs
పినాకిల్స్	ఆస్ట్రేలియా ఎడారిలోని సున్నపు రాతి స్తంభాలు	Pinnacles
హమడా	ఎత్తైన శిలా పీఠభూమి	Hamada
శాద్వలము	ఎడారిలోని నీటచెలమ.	Oases

మూల్యాంకనము

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము

1. ఆఫ్రికా యొక్క దక్షిణాగ్రము _____.
   అ) కేప్ బ్లాంకా
   ఆ) కేప్ అగుల్హాస్
   ఇ) గుడ్‌హోప్ అగ్రము
   ఈ) కేప్ టౌన్

PV6AE

2. ఈజిప్టు మరియు సినాయ్ ద్వీపకల్పము మధ్య ఉన్న మానవ నిర్మిత భూ సంధి
   అ) పనామా కాలువ ఆ) ఆస్వాన్ కాలువ
   ఇ) సూయజ్ కాలువ ఈ) ఆల్బర్ట్ కాలువ

3. మధ్యధరా శీతోష్ణస్థితికి సంబంధించి క్రింది కథనాల వాస్తవికతను నిర్ధారించుము.
   (1) సరాసరి వర్షపాతం 15 సెం.మీ
   (2) వేసవికాలం వేడిగా, పొడిగా ఉంటుంది. శీతాకాలం వర్షిస్తుంది.
   (3) శీతాకాలం చల్లగా, తడిగా ఉంటుంది. వేసవిలో పొడిగా, తడి ఉంటుంది.
   (4) నిమ్మజాతి పండ్లు పైరుగును.
   అ) 1 సరి
   ఆ) 2 మరియు 4 సరి
   ఇ) 3 మరియు 4 సరి
   ఈ) అన్నియు సరి

02_U7_Geo_Tel Med.indd 184 11-04-2023 14:17:51

4. ఆస్ట్రేలియాలోని తూర్పు మరియు పడమర నదులను వేరుచేయు పర్వతశ్రేణి
   అ) గొప్ప విచ్ఛిన్న శ్రేణి
   ఆ) హిమాలయ శ్రేణి
   ఇ) ఫ్లిండర్స్ శ్రేణి
   ఈ) మెక్ డోనాల్ శ్రేణి
5. కల్గుర్లీ _____ గనులకు ప్రసిద్ధి.
   అ) వజ్రం ఆ) ప్లాటినం
   ఇ) వెండి ఈ) బంగారం

II. ఖాళీలను పూరింపుము

1. అట్లాస్ పర్వతం _____ ఖండంలో ఉంది.
2. ఆఫ్రికాలోని ఎత్తయిన శిఖరము _____
3. ఆస్ట్రేలియాలో సర్వ సాధారణంగా కనబడే వృక్షాలు _____
4. ఆస్ట్రేలియాలోని సమశీతోష్ణ పచ్చిక భూములను _____ అని పిలుస్తారు.
5. అంటార్కిటికాలోని భారతదేశపు తొలి పరిశోధన కేంద్రం _____

III. జతపరుచుము

1. పినాకిల్స్	–	భూమధ్యరేఖా అడవులు
2. క్రిల్	–	ఉప్పునీటి సరస్సు
3. ఉష్ణ పక్షి	–	చిన్న ఎరుపు రంగు చేప
4. ఐరీ సరస్సు	–	ఎగరలేని పక్షి
5. భూమి యొక్క ఆభరణం	–	సున్నపు రాతి నిలువు స్థంభాలు

IV. కథనములకు తగిన జవాబును గుర్తించుము

1. కథనం : ధృవ ప్రభ (ఆరోరా) అనునది ఆకాశంలో కనబడు రంగుల కాంతి పుంజం.
   కారణం : వాతావరణం పై పొరలో అయస్కాంత తుఫాను ఏర్పడుట వలన ధృవ ప్రభలు గోచరించును.
   అ) కథనం, కారణం రెండు సరైనవే. కథనమునకు కారణం సరైన వివరణ.
   ఆ) కథనం, కారణం రెండూ సరైనవి. అయితే, కథనమునకు కారణం సరైన వివరణ కాదు.
   ఇ) కథనం సరి, కారణం సరికాదు.
   ఈ) కథనం సరికాదు, కారణం సరి.
2. కథనం : ఆఫ్రికా ఖండపు భౌగోళిక విశిష్టాంశము గ్రేట్ రిఫ్ట్ వ్యాలీ.
   కారణం : భూ ఫలకాల కదలిక వలన భూమి ఉపరితలంపై సన్నటి లోతైన విదీర్ణ లోయలు ఏర్పడును.
   అ) కథనం, కారణం రెండు సరైనవే. కథనమునకు కారణం సరైన వివరణ.
   ఆ) కథనం, కారణం రెండూ సరైనవి. అయితే, కథనమునకు కారణం సరైన వివరణ కాదు.
   ఇ) కథనం సరి, కారణం సరికాదు.
   ఈ) కథనం సరికాదు, కారణం సరి.

V. క్లుప్తంగా జవాబులిమ్ము

1. ఆఫ్రికాను మాతృఖండం అని ఎందుకు పిలుస్తారు?
2. ఆఫ్రికాలోని ముఖ్యమైన నదులు ఏవి?
3. ఆస్ట్రేలియా యొక్క నైసర్గిక విభాగాలను పేర్కొనుము?
4. అంటార్కిటికా ఖండం యొక్క స్వాభావిక లక్షణాలను తెలుపుము?
5. ఆస్ట్రేలియాలోని ఏదేని 4 ఆర్థిక కార్యకలాపాలను పేర్కొనుము?

VI. వ్యత్యాసాలను జాబితా చేయుము

1. సాహిల్ మరియు సహారా ఎడారి
2. పశ్చిమ అంటార్కిటికా మరియు తూర్పు అంటార్కిటికా
3. గొప్ప పగడాల దిబ్బ మరియు ఆర్టీసియన్ హరివాణం

VII. కారణమును పేర్కొనుము

1. ఈజిప్టును 'నైలునది వరప్రసాదం' అని పిలుస్తారు.
2. ఎడారులు ఖండముల యొక్క పశ్చిమ సరిహద్దులో కనబడుతాయి.
3. అంటార్కిటికాను 'శాస్త్రవేత్తల ఖండం' అని అంటారు.

VIII. విపులముగా జవాబులిమ్ము

1. ఆస్ట్రేలియా ఖనిజ సంపదపై ఒక వ్యాసము వ్రాయుము.
2. అంటార్కిటికాలోని వృక్షాలు మరియు జంతువుల గురించి ఉదహరించుము.

02_U7_Geo_Tel Med.indd 185 11-04-2023 14:17:51

3. ఆఫ్రికా ఖండపు నైసర్గిక విభాగాలను పేర్కొని ఏదేని ఒక విభాగం గురించి వివరించుము.

IX. భూ పట నైపుణ్యాలు

ఇవ్వబడిన ప్రాంతాలను ఆఫ్రికా మరియు ఆస్ట్రేలియా దేశ పటములందు గుర్తించుము.

ఆఫ్రికా: భూమధ్యరేఖ, అట్లాస్ పర్వతం, సహారా ఎడారి, తూర్పు ఉన్నత భూములు, మధ్యధరా సముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రం, సూయజ్ కాలువ, మౌంట్ కిలిమంజారో

ఆస్ట్రేలియా: గ్రేట్ డివైడింగ్ రేంజ్, గొప్ప పగడాల దిబ్బ, టాస్మానియా, మకర రేఖ, పసిఫిక్ మహాసముద్రం, గొప్ప ఆస్ట్రేలియన్ ఇసుక ఎడారి, హిందూ మహాసముద్రం, సిడ్నీ, కాన్‌బెర్రా

X. కార్యకలాపము

1. క్రింది దేశాలు అమరియున్న భూ అర్ధగోళంలో డిసెంబర్ నెలలో ఉండే ఋతువులను గుర్తించుము

దేశము	భూ అర్ధగోళం	ఋతువు
దక్షిణాఫ్రికా		
మొరాకో		
ఆస్ట్రేలియా		
నైజర్		
ఈజిప్ట్		
టాస్మానియా		
భారతదేశం		

2. ఇవ్వబడిన ఆస్ట్రేలియా పటమునందు ఆ దేశపు రాష్ట్రాల పేర్లు వ్రాయుము



పరిశీలన గ్రంథాలు

1. Richard G. "Boehm (2002), *World Geography*, Texas Edition McGraw Hill/Glencoe, USA.
2. Jojo Mathew (2017), *India and World Geography*, Wizard India private limited, New Delhi.
3. Majid Husain (2017) *India and World Geography*, McGraw Hill education series private India limited, New Delhi.

అంతర్జాల వనరులు

1. https//www.gph.gov.an.pups
2. https//www.worldatlas.com
3. https//www.blogs.nasa.gov
4. https//www.worldwildlife.org
5. https//books.google.com.in.
6. www.waterencyclopedia.com
7. www.worldometers.info
8. www.agriculture.gov.aub.national
9. https://www.queensland.com
10. www.dk.com concise atlas of the world
11. https://www.earthobservatory .nasa.gov.

02_U7_Geo_Tel Med.indd 186 11-04-2023 14:17:51

అధ్యాయము - 8

భూ పటముల అధ్యయనం



అభ్యసన లక్ష్యాలు

- భూ పటములను మరియు గ్లోబులను పోల్చి చూడడం.
- భూ పటమునందలి భాగములను గుర్తించడం.
- భూ పట కొలత పద్ధతులను గురించి తెలుసుకొనుట.
- భూ పటములందు సంకేతములు మరియు చిహ్నములు ఎలా ఉపయోగింపబడుతున్నవో వివరించుట.
- విభిన్న రకములైన భూ పటములను అర్థము చేసుకొనుట.

పరిచయము

భౌగోళిక శాస్త్రవేత్తలకు గ్లోబుల వలె భూ పటములు కూడా ముఖ్య ఉపకరణములు. భూపటములు ఒక ప్రదేశమునకు చెందిన ప్రజల కార్యకలాపములను వారి ప్రదేశములలో పోల్చి చూచుటకుగాను భౌగోళిక శాస్త్రవేత్తలకు ఉపయోగపడును. కార్టోగ్రాఫర్లు (భూపట రచనా నిపుణులు) భూ పటములను వీలైనంత సంక్షిప్తముగా తయారు చేయుటకు విభిన్న పద్ధతులను ఉపయోగించుచున్నారు. వీరు ప్రపంచమునందు భూ పటములను ప్రజలందరూ అధ్యయనం చేసి అర్థం చేసుకునే విధంగా రూపొందించుచున్నారు.

భూ పటం అనగానేమి?

భూ పటములనునవి మొత్తం భూమిని లేదా భూభాగాన్ని పాక్షికంగా ఒక సమతల ఉపరితలంపై ప్రతిబింబించును. ఒక ప్రదేశం యొక్క నిర్దిష్ట మరియు విపుల లక్షణాలను వివరించుటయే భూ పటముల ముఖ్య ఉద్దేశము. ఇవి భూగోళ శాస్త్రమును వివరించుటకు తరచుగా ఉపయోగించబడుతున్నది.

భూ పటముల అధ్యయనము

భూ పటముపై సూచించబడిన భౌగోళిక సమాచారమును అర్థం చేసుకోవటం మరియు విశ్లేషించెడి చర్యను భూ పట అధ్యయనం అందురు. భూ పట అధ్యయనం ద్వారా పఠనము చేయువారు ప్రదర్శించబడిన సంకేతములు మరియు చిహ్నములను వాస్తవిక ప్రపంచముతో అన్వయించగల మనోచిత్రణ సామర్థ్యమును పొందవలెను.

భూ పటము మరియు గ్లోబునకు మధ్య గల భేదములు

భూ పటము మరియు గ్లోబు (భూగోళము) అత్యంత విభిన్నమైనవి. భూ పటం ఒక నిర్దిష్ట ప్రాంతం లేక ప్రపంచమంతటిని ద్విమితీయ రూపంలో ప్రదర్శించును. కానీ, గ్లోబు ప్రపంచమంతటిని త్రిమితీయ రూపంలో సూచించును. ఇది భూమి యొక్క సూక్ష్మ రూపము (భూగోళ నమూనా).

02_U8_Geo_Tel Med.indd 187 11-04-2023 14:19:07



02_U8_Geo_Tel Med.indd 188
11-04-2023 14:19:08



భూగోళము

మీకు తెలుసా?

భూ పటముల యొక్క అనేక కోణముల అధ్యయనమును, అభ్యాసమును మరియు భూపటములను తయారుచేయు ప్రక్రియను కార్టోగ్రఫీ (భూ పట రచనా శాస్త్రము) అందురు. దీనిని భూ పటములను తయారు చేయు ఒక కళగాను మరియు సాంకేతిక నైపుణ్యంగానూ తెలుపవచ్చును.

భూ పటములోని భాగములు

భూ పటములోని ప్రాథమిక భాగములు ఏవనగా, 1. శీర్షిక, 2. కొలత, 3. సూచిక, 4. దిశ, 5. ఆధారం 6. భూ పట ప్రక్షేపణ మరియు ఉనికి సమాచారం 7. సాంప్రదాయ సంకేతాలు మరియు చిహ్నాలు

అ) శీర్షిక

శీర్షిక భూ పటం యొక్క సారాంశం తెలుపును. ఇది దాదాపుగా పటము యొక్క ఎగువ మూలలో లేక దిగువ మూలలోగాని ఉండును.

ఆ) కొలత

ఇది భూమిపై గల వాస్తవ దూరం మరియు భూ పటం పైన చూపిన దూరాల మధ్య నిష్పత్తిని సూచించును. సాధారణంగా కార్టోగ్రాఫర్లు భూమికి సమానమైన భూ పటములను గీయలేరు. కాబట్టి వారు భూ పరిమాణాన్ని లేక లక్షణాలను నిష్పత్తి క్రమం ప్రకారం తగ్గిస్తారు. ఈ ప్రయోజనం కొరకు భూ పటములు కొలత ఆధారంగా గీయబడుచున్నది. ప్రతి భూ పటమునకు ఒక కొలత ఉండును. ఈ కొలత భూ పటముపై సూచించబడును. తరచుగా కోలత, స్కేలు బారుతో చూపబడును. రేఖ మరియు సంఖ్యలు శీర్షికకు దిగువన లేక భూ పటమునకు దిగువన ఉంచబడును.

ఖండాలు లేక దేశాల వంటి పెద్ద ప్రాంతాలను సూచించుటకు చిన్న పరిమాణ పటములు ఉపయోగించబడును. చిన్న పరిమాణ పటములందు స్థలం లేకపోవడం వలన చిన్న అంశాలను విస్మరించి ప్రధాన అంశాలను మాత్రమే చూపించగలవు. ఉదాహరణకు ప్రపంచ పటము ప్రపంచములోని ప్రధాన భౌతిక లక్షణాలను మాత్రమే చూపిస్తుంది. ఇది భూమి యొక్క ఎక్కువ ప్రాంతాన్ని సూచించును. కాని మనకు అతి తక్కువ సమాచారాన్ని అందిస్తుంది.

తాలూకా లేక జిల్లా వంటి తక్కువ పరిధి గల ప్రాంతాన్ని సూచించుటకు పెద్ద పరిమాణ పటములు ఉపయోగించబడును.

పెద్ద పరిమాణ పటములలో చిన్న పరిమాణ పటముల కంటే వివరమైన సమాచారము చిత్రీకరింపబడియుండును. ఉదాహరణకు భారతదేశ భౌతిక పటము భూమియందలి ఒక చిన్న భాగమును సూచించును. మరియు ఆ ప్రదేశము గురించి మనకు మరింత సమాచారమును అందించును. ఏదేమైనప్పటికీ కొలత ఆధారంగా భూ పటముల వర్గీకరణకు ఎటువంటి ప్రమాణములు లేవు. ఇది కేవలం తులనాత్మక పదమే.

02_U8_Geo_Tel Med.indd 189 11-04-2023 14:19:08

తమిళనాడు రాజకీయ పటము



ప్రస్తుతం తమిళనాడునందు కొత్తగా ఏర్పరచిన కల్లకురుచ్చి, తెన్‌కాశి, చెంగల్పట్టు, రాణిపేట మరియు తిరుపత్తూరు జిల్లాలతోపాటు మొత్తం 37 జిల్లాలు కలవు.

02_U8_Geo_Tel Med.indd 190 11-04-2023 14:19:09



కృత్యము

భారతదేశ పటముతో ప్రపంచ పటమును సరిపోల్చి పటములో వదిలి వేయబడిన నైసర్గిక లక్షణాలను కనుగొనండి.

ప్రపంచ పటములలో గల కొలతను మూడు వేర్వేరు పద్ధతులలో సూచించవచ్చు. అవి;

1. ప్రకటన లేదా వివరణ పద్ధతి
2. ప్రతినిధిత్వ భిన్న పద్ధతి
3. రేఖాచిత్ర కొలమాన పద్ధతి

1. ప్రకటన లేదా వివరణ పద్ధతి

ఈ పద్ధతిలో భూ పటము యొక్క కొలత పదములలో సూచించబడి ఉండును. ఉదా: ఒక సెంటీమీటరుకు ఒక కిలోమీటరు. దీని అర్థం ఏమనగా భూ పటములో ఒక సెంటీమీటర్ దూరము భూమిపై ఒక కిలో మీటరు దూరమును సూచించును. అందువలన భూ పటముపై ఒక సెంటీమీటరుకు ఒక కిలోమీటరు, ఒక అంగుళమునకు ఒక మైలు వంటివి వ్రాయబడినవి.

సాధారణ ప్రకటన కొలత, క్రింది లక్షణాలను కలిగి ఉంటుంది.

అ) లవము సెంటిమీటర్లలో ఉంటే హారం మీటర్లలో, కిలోమీటర్లలో ఉంటుంది.

ఆ) లవము అంగుళంలో ఉంటే, హారము మైళ్ళల్లో ఉంటుంది.

02_U8_Geo_Tel Med.indd 191 11-04-2023 14:19:09

2. ప్రతినిధిత్వ భిన్న పద్ధతి (Representative Fraction)

ఇది భూ పట దూరము మరియు సంబంధిత భూమి దూరం మధ్య గల సంబంధమును అదే యూనిట్ల పొడవులో చూపించును. ఇది సాధారణంగా భిన్నాలలో చూపబడును.

ఉదాహరణకు 1: 50,000 భిన్నం ఒక యూనిట్ భూ పట దూరము భూమిపై 50 వేల యూనిట్లను సూచించును. భూ పటములో ఒక సెంటీమీటర్ లేదా ఒక అంగుళం అనునది భూమిపై వరుసగా 50 వేల సెంటీమీటర్లు లేదా 50000 అంగుళాలను సూచించును. F = 1/ 50,000 లేదా 1: 50,000

3. రేఖాచిత్ర కొలత పద్ధతి

రేఖాచిత్ర కొలత చిన్న కొలమానం వలే ఉండును. ఇది ఆ పేజీలోని దిగువ భాగమునందు గీయబడి ఉండును. ఈ రేఖలు పలు పొడవు పరిమాణములుగా ప్రధాన వర్గీకరణ మరియు ఉపవర్గీకరణ చేయబడి ఉంటుంది. ఈ రేఖలు భూమి పై నిర్ధిష్ట దూరమును సూచించును. ఈ విధంగా భూమిపై గల దూరమును దారము లేక విభాగినిని ఉపయోగించడం ద్వారా నేరుగా కొలవవచ్చు. ఈ రేఖా చిత్ర కొలత భూ పటముల నకలును తీసుకొను ప్రయోజనములను కల్పించును.

రేఖా చిత్ర కొలత



ఇ) సూచిక

భూ పటమును అర్థం చేసుకొనుటకు ఆవశ్యకమైన సమాచారమును ఇది మనకు అందించును. భూ పటములలో తరచుగా విషయాలను సూచించుటకు చిహ్నాలు లేదా రంగులు ఉపయోగించబడును. సూచిక వాటి అర్థమును తెలియజేయును. సూచిక యందలి సంకేతములు చిత్రములుగానో లేక చిహ్నములుగానో ఉండవచ్చును. ఇది భూ పటములో విభిన్న అంశాలను సూచించును.

భూపట సూచిక

- అత్యవసర దూరవాణి
- శిబిర మైదానం
- విహార స్థలము
- కంకర రహదారి
- ఉప రహదారి
- ప్రధాన రహదారి
- త్రాగునీరు
- అటవీ ప్రాంతము

ఈ) దిక్కు

భూ పటము ఖచ్చితముగా దిశను సూచించవలెను. ఇది ఉత్తర దిక్కును సూచించే బాణం గుర్తు ద్వారా తెలియజేయబడును. ఉత్తర దిక్కును సూచించిన పిదప, మిగిలిన దిశలను కనుగొనడం సులభం. భూ పటములోని దిశలు తరచుగా దిక్సూచి చిహ్నం ద్వారా తెలియజేయబడును. ఇది ఎల్లప్పుడూ ఉత్తర దిక్కును సూచించును. కొన్నిసార్లు ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పడమర వంటి అన్ని కార్డినల్ దిశలు చూపించబడును. అదనంగా ఈశాన్యం, వాయువ్యం, ఆగ్నేయం మరియు నైరుతి దిశలు కూడా సూచించబడును.



02_U8_Geo_Tel Med.indd 192 11-04-2023 14:19:10

ఉ) ఆధారము (మూలం)

అన్ని భూ పటాలయందు తప్పనిసరిగా సంబంధిత పటాలలో ఉపయోగించిన సమాచారం యొక్క మూలాన్ని తెలియజేయవలెను. ఆధారము, సాధారణంగా భూ పట చక్రమునకు వెలుపలి భాగంలో కుడివైపునకు దిగువ సూచించబడును. దిగువ ఎడమ వైపున రచయిత, ప్రచురణ కర్త, ప్రచురణ స్థలం మరియు ప్రచురించిన సంవత్సరం మొదలగునవి తెలియజేయవలెను.

ఊ) భూ పట ప్రక్షేపకం మరియు స్థానిక సమాచారం

గోళాకార భూమిని చదునైన భూ పట ఉపరితలంపై ప్రదర్శించు ఒక పద్ధతి. భూమి యొక్క వక్ర ఉపరితలమును భూ పటములో కచ్చితంగా చూపించలేము. కాబట్టి కార్టోగ్రాఫర్లు భూ ఉపరితలమును ప్రదర్శించునప్పుడు ప్రక్షేపకములను ఉపయోగించెదరు. ఇది వక్రీకరణలను తగ్గించుటకు సహాయపడును. భూ పటములలో గుర్తించబడిన అక్షాంశాలు మరియు రేఖాంశాలు సంబంధిత పటాలలో ఉన్న ప్రాంతం యొక్క స్థాన సమాచారాన్ని అందిస్తాయి.

ఋ) సాంప్రదాయ సంకేతాలు మరియు చిహ్నాలు



భిన్న లక్షణాలను సూచించుటకుగాను భూ పటములలో ఉపయోగించు చిహ్నములను సాంప్రదాయ సంకేతాలు అందురు. ఈ సంకేతములు భూ పట సూచికలో వివరించబడి యుండును. ఈ చిహ్నములు పరిమిత స్థలంలో విస్తృత సమాచారమును అందించును. ఈ చిహ్నముల వాడకం వలన భూ పటములను సులభంగా గీయవచ్చును. మరియు భూ పట భావనను విపులంగా అర్థం చేసుకొనవచ్చును. కొన్ని చిహ్నాల వాడకానికి సంబంధించి అంతర్జాతీయ ఒప్పందం ఉంది. ఈ వర్గంలోనికి వచ్చు చిహ్నాలను సాంప్రదాయక చిహ్నాలు అని పిలిచెదరు. ఇతర వర్గమును సందర్భోచిత చిహ్నములు అని పిలిచెదరు. ఇవి కార్టోగ్రాఫర్లచే నిర్ణయించబడుచున్నది.

	యుద్ధభూమి		వాహన కూడలి
	బస్సునిలయము		రైలు మార్గం
	వంతెన	PH	వసతి గృహం
	శిబిర కేంద్రము		ప్రజాటెలిఫోన్
50	సమోన్నత రేఖలు		రేడియో కేంద్రం
	నడకదారి		విద్యుత్ ప్రసార మార్గం
	వినియోగంలోని దీప గృహము	B 5132	ఉప రహదారి
H	హెలీపోర్ట్		వీక్షణ కేంద్రం
i	సమాచార కేంద్రం		గాలి మరలు
A 41 (T)	ప్రధాన రహదారి	P	వాహన పార్కింగ్

భూ పటముల రకాలు

భూ పటములను వాటి అంశముల ఆధారంగా అనేక రకాలుగా వర్గీకరించవచ్చును. ప్రతి అంశ ఆధారము విభిన్న తరహా భూపటములను అందించును. ఈ పాఠంలో రిలీఫ్ పటములు, కాడాస్ట్రాల్ పటములు మరియు నేపథ్య పటముల స్వభావము మరియు లక్షణాలను గురించి తెలుసుకొనెదము.

1. రిలీఫ్ లేదా భౌతిక పటము

ఒక ప్రాంతంలోని భౌతిక లక్షణాలను ప్రదర్శించు భూ పటమును సాధారణంగా భౌతిక పటం లేక రిలీఫ్ పటము అందురు. ఎడారి,

02_U8_Geo_Tel Med.indd 193 11-04-2023 14:19:10

భారతదేశం - నైసర్గిక స్వరూపాలు



02_U8_Geo_Tel Med.indd 194 11-04-2023 14:19:11

నదులు, పర్వతాలు, మైదానాలు, పీఠభూములు వంటి భూభాగములను ప్రదర్శించడం వాటి ప్రధాన ఉద్దేశం. ఈ భూపటములు మొత్తం స్థానిక భూభాగాన్ని ప్రదర్శించును. ఎత్తు మరియు లోతులను కూడా ఈ భూ పటములచే విభిన్న స్థాయిలో ప్రదర్శించబడును. సాధారణంగా సముద్రం నీలిరంగులోను మరియు తక్కువ లోతు గల జలాలు లేత నీలి రంగులోను చూపించబడును. ఎత్తైన ప్రదేశములను సూచించుటకు తక్కువ నుండి ఎక్కువ క్రమము అనుసరించబడుచున్నది. లేత పచ్చ, లేత గోధుమ, ముదురు గోధుమ వర్ణం, క్రింసన్ ఎరుపు మరియు తెలుపు వర్ణము వంటివి అత్యంత ఎత్తైన ప్రదేశాలను (మంచుతో కప్పబడిన) గుర్తించుటకు వాడబడును.

2. కాడాస్ట్రాల్ భూ పటం

ఒక నిర్దిష్ట ప్రాంతంలోని భూమి యొక్క సరిహద్దులు మరియు యజమాన్యమును సూచించు భూ పటమును కాడాస్ట్రాల్ భూ పటం అందురు. ఈ భూ పటములు కొన్నిసార్లు ప్రణాళికలు అని పిలువబడుచున్నది. ఈ పటములు పెద్ద స్కేలు పరిధిలో తయారు చేయబడుట వలన, ఇవి ఆ నిర్దిష్ట ప్రాంతపు సరిహద్దుల మరియు భవనముల యొక్క పూర్తి సమాచారమును తెలియజేయును. నగర సర్వే, పన్ను విధింపు, ఎస్టేటు నిర్వహణ మరియు చట్టపరమైన పత్రాలతో ఆస్తి నిర్వచించడం వంటి స్థానిక పరిపాలనకు ఇవి ఉపయోగపడును. సాధారణంగా భూ పటములు ప్రభుత్వముచే నిర్వహణ చేయబడును. మరియు అవి ప్రజా విధుల నమోదుగా పరిగణింపబడుచున్నది.

మీకు తెలుసా?

కాడస్ట్రల్ అను పదము ఫ్రెంచ్ పదమైన 'కాడస్ట్రే' నుండి గ్రహించబడినది. దీనికి భూవివరాల నమోదు చిట్టా అని అర్థము.

కాడస్ట్రల్ భూ పటముల ప్రాముఖ్యత

డాక్యుమెంట్ పత్రాలు, రేఖాచిత్రాలు, స్కెచ్లు, ప్రణాళికలు, చార్టులు మరియు భూ పటముల ద్వారా భూ యాజమాన్యం యొక్క సరిహద్దులను సర్వే చేయుటకు ఇవి తోడ్పడును. భూమి మదింపు మరియు పన్ను విధింపు కొరకు నమ్మదగిన వాస్తవాలను నిర్ధారించుటకు ఈ పటములు ఉపయోగపడును.

3. కాడస్ట్రల్ భూ పటముల కొలత

కాడస్ట్రల్ భూ పటముల కొలత పరిధి సాధారణంగా 1:500 నుండి 1:10,000 వరకు ఉంటుంది. పెద్ద పరిమాణ చిత్రములు లేక భూ పటములు మరింత ఖచ్చితమైన పరిమాణాలను మరియు లక్షణాలను (ఉదా: భవనములు, పారుదల యూనిట్లు మొదలగునవి) ప్రదర్శించును. ఇవి తరచుగా కాడస్ట్రల్ సర్వేల ద్వారా సిద్ధము చేయబడును.



కాడస్ట్రల్ భూ పటము

02_U8_Geo_Tel Med.indd 195 11-04-2023 14:19:12

కృత్యము

ఉపాధ్యాయుని సహాయముతో మీ పాఠశాల భవనం మరియు ప్రాంగణాన్ని చూపించడానికి కాడస్ట్రాల్ భూ పటమును సిద్ధం చేయండి.

నేపథ్య పటము (Thematic map)

నేపథ్య పటము అనునది ఒక నిర్దిష్ట ఇతివృత్తంపై లేక ఒక ప్రాంతపు ఉష్ణోగ్రత మార్పులు ,వర్షపాత పంపిణీ మరియు జన సాంద్రత వంటి భౌతిక విషయాలపై దృష్టి సారించే భూ పటము. జన సాంద్రత లేదా వ్యాధుల ప్రాబల్యం వంటి మానవ సమస్యల యొక్క ప్రాదేశిక వైవిధ్యాన్ని నేపథ్య పటాలు నొక్కి చెబుతున్నవి. ఇది కేవలం భూభాగములు, రవాణా మార్గములు, నదులు, మానవ స్థావరాలు, రాజకీయ మరియు పరిపాలనా సరిహద్దులు వంటి సహజ లక్షణాలను చూపించును. వీటికి సాధారణ భూ పటములు విరుద్ధముగా ఉంటాయి. ఇవి ఒక నిర్దిష్ట నేపథ్యంపై కేంద్రీకృతం కావు.

నేపథ్య పటముల రకములు

నేపథ్య పటములు గుణాత్మక పటములు మరియు పరిమాణాత్మక పటములుగా వర్గీకరించబడినవి. గుణాత్మక పటములు గుణాత్మక రూపముతో ఉండును. ఇది నిర్దిష్ట నేపథ్యపు ఉనికి ఉన్నదా? లేదా? అనుటను సూచించును. ఉదాహరణకు ఒక ప్రాంతపు వృక్షసంపద ఉనికి యొక్క వ్యాప్తిని తెలియజేయుట. మట్టి రకముల వ్యాప్తిని తెలియజేయు భూ పటము కూడా గుణాత్మక పటమే. పరిమాణాత్మక పటము ఎత్తును మీటర్లలో, ఉష్ణోగ్రతను డిగ్రీలు లేక సెల్సియస్‌లో వంటి సంఖ్య విలువల సమాచారమును తెలియజేయును. కోరోప్లెత్ భూ పటం, ఐసోప్లెత్ భూ పటం మరియు బిందు సాంద్రత పటములు వంటివి సాధారణ కోరోప్లెత్ పటములలోని రకములు.

కోరోప్లెత్ భూపటం

జన సాంద్రత లేక తలసరి ఆదాయం వంటి భూ పటములో ప్రదర్శించబడు అంశముల యొక్క కొలతకు అనులోమానుపాతంలో ఉన్న ప్రాంతాలు వేర్వేరు రంగులు వేసి చూపబడును.



ఐసోలైన్ భూ పటములు

సమ మూల్య రేఖలు ఒక సాధారణ విలువను పంచుకొనే వేర్వేరు ప్రదేశాలను అనుసంధానించుటకై గీయబడిన రేఖాపటములు. ఐసో అను గ్రీకు పదమునకు సమానము అని అర్థము. కాబట్టి, ఐసోలైన్ అనగా సమాన విలువలు గల బిందువులను కలిపే రేఖలు. సమాన వాతావరణ పీడన వ్యాప్తిని సూచించు ఐసోబార్లు మరియు సమాన ఉష్ణోగ్రత వ్యాప్తిని సూచించు ఐసోథెర్మ్‌లు వంటివి సమమూల్య పటములకు ఉదాహరణలు.

02_U8_Geo_Tel Med.indd 196 11-04-2023 14:19:12



బిందు సాంద్రత పటము



బిందు సాంద్రత పటము, నేపథ్య పట రకమునకు చెందినది. ఈ పటమునందు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యా సమాచార విలువలను సూచించుటకు బిందువులు ఉపయోగించబడును. బిందు సాంద్రత పటములో అధిక బిందువులు ఉన్న ప్రాంతములు అధిక సాంద్రత విలువలను సూచించును. తక్కువ బిందువులు గల ప్రాంతములు తక్కువ సాంద్రతలను సూచించును.

భూ పటముల ఉపయోగములు

- వస్తువులు మరియు ప్రదేశముల స్థానాన్ని కనుగొనుటకు ఉపయోగపడును.
- రవాణా మార్గాలను కనుగొనుటకు ఉపయోగపడును.
- వ్యూహాత్మక స్థానాలను చూపించే భూ పటములు సైనిక దృగ్విషయం కొరకు ఉపయోగపడును.
- పర్యాటక మార్గదర్శిగా ఉపయోగపడును.
- వివిధ విషయాల ప్రాదేశిక పంపిణీ కనుగొనుటకు ఉపయోగపడును.
- వాతావరణ పరిస్థితులను ప్రదర్శించుటకు ఉపయోగపడును.
- భూగోళశాస్త్రమును అధ్యయనం చేయుటకు ఎంతగానో ఉపయోగపడును.
- వాస్తవ ప్రపంచమును చిన్న పరిమాణములో ప్రతిబింబించును.

సారాంశము

- భూపటముపై చిత్రింపబడిన భౌగోళిక సమాచారమును అర్థము చేసుకొనుట మరియు విశ్లేషించుట మొదలగు ప్రక్రియలను "భూపట అధ్యయనం" అని అంటారు.
- ఒక నిర్ణీత ప్రాంతములో ఉన్న భూమి/నేల యొక్క సరిహద్దులు మరియు యాజమాన్యాన్ని తెలియజేయు భూపటమును "కాడెస్ట్రల్ మ్యాప్" అంటారు.
- ఒక నిర్ణీత అంశము లేదా నిర్ణీత ప్రాంతమును సూచించెడి భూపటమును "నేపథ్య భూపటము" అని అంటారు.

02_U8_Geo_Tel Med.indd 197 11-04-2023 14:19:13

పదకోశం:		
భూ పటం	భూ పటం అనునది మొత్తం భూమి యొక్క లేక భూమి పై ఒక చదునైన ఉపరితలములో ఒక నిర్దిష్ట కొలతపై గీచిన ద్విమితీయ రూపము	Map
కార్టోగ్రాఫీ	భూ పట తయారీ శాస్త్రం మరియు కళ	Cartography
భూపట కొలత (స్కేలు)	భూ పటములోని దూరం మరియు భూమిపై గల దూరం మధ్య గల నిష్పత్తిని సూచించును	Map Scale
కాడస్ట్రే	భూవివరాల నమోదు చిట్టా	Cadastre

మూల్యాంకనం: –

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము

1. భూ పటములను సిద్ధము చేయు ప్రక్రియను అధ్యయనం చేయు శాస్త్రం _____
   అ) జనాభా శాస్త్రం
   ఆ) కార్టోగ్రాఫీ
   ఇ) నైసర్గిక
   ఈ) స్థలాకృతి

2. ఒక ప్రదేశం యొక్క భౌతిక లక్షణాలను ప్రదర్శించే భూ పటము _____ అని పిలువబడుచున్నది.
   అ) కాడెస్ట్రాల్ భూ పటము
   ఆ) రిలీఫ్ భూ పటము
   ఇ) శీతోష్ణస్థితి భూ పటము
   ఈ) వనరుల భూ పటము

3. జలవనరులను _____ రంగుతో సూచించెదరు.
   అ) పసుపు ఆ) గోధుమ వర్ణం
   ఇ) లేత నీలం ఈ) ముదురు నీలం

4. ప్రణాళికలు అని పిలవబడే భూ పటములు _____
   అ) కాడస్ట్రాల్ భూ పటములు
   ఆ) స్థలాకృతి పటములు
   ఇ) సమమూల్య రేఖ పటము
   ఈ) రవాణా పటములు

5. వాస్తవ జనాభా పంపిణీ _____ ద్వారా సూచించవచ్చును.
   అ) రేఖలు ఆ) ఛాయ వేయడం
   ఇ) చుక్కల ఈ) ఆకృతులు

II. ఖాళీలను పూరింపుము

1. గ్లోబు _____ యొక్క వాస్తవ రూపమును సూచించును.
2. గోళాకార భూమిని చదునైన ఉపరితలంపై సూచించు పద్ధతి _____
3. సమాన ఎత్తులు సూచించు బిందువులను అనుసంధానించు రేఖలు _____
4. కాడస్ట్రాల్ భూ పటములు సాధారణముగా _____ చే నిర్వహణ చేయబడును.
5. ఒక నిర్దిష్ట నేపథ్యంపై కేంద్రీకృతం అగు పటములు _____

02_U8_Geo_Tel Med.indd 198 11-04-2023 14:19:13

III. సరియైన జతకూర్పు సమాధానము ఎన్నుకొనుము

1. సూచిక - 45^0
2. ఈశాన్యం - గోధుమ వర్ణం
3. ఆకృత రేఖలు - నేపథ్య పటము
4. కాడస్ట్రాల్ పటములు - భూ పట సూచి
5. కోరోప్లెత్ పటములు - పన్ను విధింపు

అ) 3,5,1,4,2 ఆ) 4,1,2,5,3

ఇ) 2,5,1,3,4 ఈ) 5,2,4,1,3

IV. ప్రకటనను కారణముతో జత చేసి సరిఅయిన సమాధానములు ఎంపిక చేయుము

1. **ప్రకటన :** చిన్న పరిమాణ భూ పటములు ప్రధాన లక్షణములను మాత్రమే ప్రదర్శించును.

   కారణము: – చాలినంత స్థలము లేనందువలన ఇవి దేశములు, ఖండాలు వంటి పెద్ద భూభాగాలను ప్రదర్శించును.

   అ) ప్రకటన సరి కానీ కారణం సరికాదు

   ఆ) ప్రకటన సరి కాదు కానీ కారణం సరియైనది

   ఇ) ప్రకటన మరియు కారణం రెండూ సరి అయినవి

   ఈ) ప్రకటన మరియు కారణం రెండూ సరికావు

2. **ప్రకటన :** సాంప్రదాయ సంకేతములు మరియు చిహ్నాములు భూపట అధ్యయనమునకు సూచిక వలె ఉన్నవి.

   కారణము: – ఈ సంకేతములు పరిమిత స్థలములో విస్తృత సమాచారమును అందించును.

   అ) ప్రకటన మరియు కారణం రెండూ సరైనవే.

   ఆ) ప్రకటన సరి కాదు. కానీ కారణం సరైనది.

   ఇ) ప్రకటన సరైనది. కానీ కారణం సరికాదు.

   ఈ) ప్రకటన మరియు కారణం రెండూ సరికావు.

V. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములిమ్ము

1. భూ పట కొలత స్కేలును నిర్వచింపుము.
2. భౌతిక పటము అనగానేమి?
3. భూ పట ప్రక్షేపకములపై లఘు వ్యాఖ్యను వ్రాయుము.
4. మధ్యంతర దిక్కులను పేర్కొనుము.
5. కాడస్ట్రాల్ భూపటాల ఉపయోగములు ఏవి?

VI. భేదములు తెలుపుము

1) భౌతిక పటము (రిలీఫ్ పటము) మరియు నేపథ్య పటము

2) పెద్ద పరిమాణ పటము మరియు చిన్న పరిమాణ పటము

3) గ్లోబు మరియు భూ పటము

VII. విపులంగా సమాధానములిమ్ము

1) వివిధ రకముల భూ పటముల కొలతలను విపులముగా వివరించుము.

2) కాడస్ట్రాల్ పటములను మరియు దాని ప్రాముఖ్యతను వివరింపుము.

3) సాంప్రదాయ చిహ్నాములు మరియు సంకేతములను గురించి ఒక వ్యాసము వ్రాయుము.

VIII. విద్యార్థుల కృత్యము



అ) పట శీర్షికను గీత గీసి చూపుము.

ఆ) దిక్సూచిపై ఉ, ద, ప మరియు తూ అను అక్షరములను వ్రాయుము.

ఇ) కంబర్ వీధిని గుర్తించుము.

ఈ) రైలు పట్టాలు నైరుతి దిశ నుండి _____ కు పయనించుచున్నవి.

ఉ) రైలు పట్టాలకు _____ దిశలో ఉద్యానవనం కలదు.

02_U8_Geo_Tel Med.indd 199 11-04-2023 14:19:13

ఊ) పాఠశాలకు ఎరుపు రంగు వేయుము.

ఎ) సూపర్ మార్కెట్‌కు గోధుమ రంగు వేయుము.

ఏ) ఫలహారశాలకు పసుపు రంగు వేయుము.

ఐ) రైలు పట్టాలకు తూర్పు దిక్కున ఉన్న గృహమునకు నారింజ రంగును వేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. T.P. Kanetkar and S.V.Kulkarni , *Surveying and leveling Part-I,* AVG Ptakashan – Poona-2.
2. GRP Lawrence, *Cartographic methods,* Methuen and Co- Ltd. 1971.
3. *Ministry of Information and Broadcasting Govt of India,* Refrence Annual -1976.

అంతర్జాల కృత్యము

భూ పటముల అధ్యయనం

ఈ కృత్యము ద్వారా భూపట నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చును.



సోపానము – 1 ఇవ్వబడిన URL లింకు లేదా QR సంకేతము సాయముతో అంతర్జాల పుటకు వెళ్ళుము.

సోపానము – 2 **"Map Skills"** పై క్లిక్‌చేసి, ఏదేని నిర్ణీత శీర్షికను ఎంపిక చేయుము. (ఉదా॥ కొలత)

సోపానము – 3 Next లేదా previous బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా, పలు రకాల భూపటాల కొలతలను గ్రహింపవచ్చును.



సోపానము – 1



సోపానము – 2



సోపానము – 3

Web URL: http://www.ordnancesurvey.co.uk/mapzone

* పటములు సూచన కొరకు మాత్రమే.
* అవసరమైన సందర్భములో ప్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్టును అనుమతించుము.

HGW0X

02_U8_Geo_Tel Med.indd 200 11-04-2023 14:19:14

అధ్యాయము - 1

రాష్ట్ర ప్రభుత్వం పనిచేయు విధానం



అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు క్రింది అంశాలను గురించిన పరిజ్ఞానాన్ని పొందుదురు.

- రాష్ట్ర కార్యనిర్వాహక శాఖ
- రాష్ట్ర గవర్నరు అధికారాలు, విధులు
- రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారాలు, విధులు
- శాసనసభ మరియు శాసన మండలి
- రాష్ట్ర న్యాయ శాఖ

PJEDC

పరిచయము

భారతదేశంలో రెండు రకాల ప్రభుత్వాలు పని చేయుచున్నవి. ఒకటి కేంద్ర ప్రభుత్వము. రెండవది రాష్ట్ర ప్రభుత్వము. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నవి. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం స్వయంప్రతిపత్తి పరిపాలనను కొనసాగించుచున్నది. ప్రతి రాష్ట్రం మూడు రకాలైన పాలనా శాఖలను కలిగి ఉంది. అవి: 1) కార్యనిర్వాహక శాఖ 2) శాసన నిర్మాణ శాఖ, 3) న్యాయ శాఖ కార్యనిర్వాహక శాఖలో గవర్నరు, ముఖ్యమంత్రి, అతని మంత్రిమండలి ప్రముఖ పాత్ర పోషించుదురు. శాసన నిర్మాణ శాఖలో రాష్ట్ర గవర్నరు భాగస్వామిగా వ్యవహరించును.

రాష్ట్ర కార్యనిర్వాహక శాఖ

T8UVI

గవర్నరు

భారత రాజ్యాంగం రాష్ట్రాధినేతగా గవర్నరుకు మహోన్నత అధికారాలను కల్పించింది. ఇతడు రాష్ట్రపతిచే నియమించబడును. ఇతడు రాష్ట్రంలో రాజ్యాంగాధినేత. ఇతని పదవీకాలం 5 సంవత్సరాలు. కానీ,పదవీకాలం ముగియక మునుపే రాష్ట్రపతి ఇతనిని తొలగించవచ్చు. లేదా స్వచ్ఛందంగా రాజీనామా చేయవచ్చు. రాష్ట్రపతి ఇతని పదవీ కాలాన్ని పొడిగించవచ్చు. వేరొక రాష్ట్రానికి బదిలీ చేయవచ్చు. కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నరును తొలగించు అధికారం లేదు. గవర్నరుగా నియమించబడు వ్యక్తి భారత పౌరుడై ఉండవలెను. 35 సంవత్సరాలు నిండి ఉండాలి. పార్లమెంటులోగానీ, లేదా రాష్ట్ర శాసనసభలోగానీ సభ్యుడుగా ఉండరాదు. ఆదాయం వచ్చు పదవులలో ఉండరాదు.

మీకు తెలుసా?

గవర్నరును నియమించునపుడు రాష్ట్రపతి కేంద్ర మంత్రిమండలిని (కేబినెట్) సంప్రదించును. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా సంప్రదించును. సాధారణంగా ఒక రాష్ట్రానికి చెందిన వ్యక్తిని అదే రాష్ట్రానికి గవర్నరుగా నియమించరు.

03_U1_Civics_Tel Med.indd 201 04/04/2024 10:13:09

గవర్నర్ అధికారాలు మరియు విధులు

- గవర్నరు రాష్ట్రంలో నామమాత్రపు సర్వోన్నత కార్యనిర్వహణాధికారి. పరిపాలనాపరమైన అధికారాలన్నీ అతని పేరు మీదనే జరుగుతుంది. గవర్నరు, ముఖ్యమంత్రిని మరియు అతని సలహా మేరకు రాష్ట్ర మంత్రి మండలిని నియమించును.
- ఇతడు రాష్ట్ర అడ్వకేట్ జనరల్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు వంటి ముఖ్య రాష్ట్ర అధికారులను నియమించును.
- రాష్ట్రపతి ఆర్టికల్ 356ను ఉపయోగించి అత్యవసర పరిస్థితిని ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు పరిచినపుడు, రాష్ట్ర గవర్నరు పరిపాలనను నిర్వహించును.
- గవర్నరువిశ్వవిద్యాలయాల కులపతి (ఛాన్సలర్)గా వ్యవహరించును.
- గవర్నరుకు శాసన సభ సమావేశాలను ప్రారంభించు మరియు వాయిదా వేయు అధికారము కలదు. శాసన సభను రద్దు చేయు అధికారము కూడా కలదు.
- ఆర్థిక బిల్లులు అన్నీ రాష్ట్ర గవర్నరు అనుమతితోనే శాసనసభలో ప్రవేశ పెట్టవలెను. శాసన సభ లేదా ఉభయ సభలు (ద్విసభా విధానము అనుసరించే రాష్ట్రాలు) సమావేశాలు జరగనప్పుడు గవర్నరుకు ఆర్డినెన్సులను జారీచేయు అధికారం కలదు.
- గవర్నరు ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఒకరిని శాసన సభకు నియమించును. శాస్త్ర రంగం, సాహిత్యం, కళలు, సమాజ సేవ మరియు సహకార రంగం వంటి వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులను 1/6 వంతు మందిని శాసన మండలిలో నియమించును.
- శాసనసభలో సంవత్సర బడ్జెట్‌ను గవర్నరు అనుమతితోనే ప్రవేశపెట్టుదురు. గవర్నరు ఆర్థిక బిల్లులతో సహా ఇతర బిల్లులకు ఆమోదం తెలుపును. రాష్ట్ర సంఘటిత నిధి గవర్నర్ అధీనంలోనే ఉంటుంది.

గవర్నర్ పాత్ర



రాష్ట్ర గవర్నరును కేంద్రంలోని భారత రాష్ట్రపతితో పోల్చవచ్చును. గవర్నరు రాష్ట్రపతి వలె కార్యనిర్వహణాధిపతిగా వ్యవహరించును. కానీ, అన్నివేళల్లో గవర్నరు నామమాత్ర అధినేతగా కాకుండా కొన్ని సందర్భాలలో నిజమైన అధికారాన్ని ప్రదర్శించవచ్చు. ఇతడు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తాడు. రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందికర పరిస్థితులలో ఉన్నప్పుడు రాష్ట్ర మంత్రులకు తన సలహాలను ఇవ్వవచ్చును. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు గవర్నరు సలహాపై రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని విధిస్తాడు. గవర్నరు తనకున్న విశేషాధికారాలను ఉపయోగించి స్వతంత్ర నిర్ణయాలు చేయవచ్చు. గవర్నరు మంత్రుల సలహాలను స్వీకరించి ప్రభుత్వం సర్వతోన్ముఖాభివృద్ధికి కృషి చేస్తారు.

ముఖ్యమంత్రి

శాసనసభలో మెజారిటీ పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా గవర్నరు నియమిస్తారు. ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రివర్గానికి నాయకత్వం వహిస్తాడు. ముఖ్యమంత్రి అధికారానికి పరిమితులు లేవు. శాసనసభ సభ్యుల మద్దతు ఉన్నంతవరకు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతారు. ఎప్పుడైతే శాసనసభ్యుల మద్దతు కోల్పోతారో అప్పుడు ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలి. ముఖ్యమంత్రి రాజీనామా చేసినచో, మంత్రి వర్గం మొత్తం రద్దవుతుంది.

ముఖ్యమంత్రి ఖచ్చితంగా శాసనసభలో సభ్యత్వాన్ని కలిగి ఉండాలి. అట్లులేనిచో ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ఆరునెలల లోపు శాసన సభ్యుడిగా ఎన్నిక కావాలి.

03_U1_Civics_Tel Med.indd 202 04/04/2024 10:13:09

ముఖ్యమంత్రి అధికారాలు మరియు విధులు

- ముఖ్యమంత్రి రాష్ట్ర వాస్తవిక పరిపాలనా అధినేత. రాష్ట్రంలోని అన్ని ప్రధాన నిర్ణయాలు ఇతని నాయకత్వంతోనే తీసుకోబడతాయి.
- ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రిమండలిని నియమించుటలో ముఖ్యపాత్ర పోషించును. ముఖ్యమంత్రి సలహా మేరకు గవర్నరు రాష్ట్ర మంత్రిమండలిని నియమించును.
- ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులను పర్యవేక్షిస్తూ సలహాలను ఇస్తారు. మంత్రుల మధ్య సమన్వయం చేయును.
- ముఖ్యమంత్రి ముఖ్యమైన రాష్ట్రపథకాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించును. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త వహిస్తాడు. రాష్ట్రప్రభుత్వ విధాన నిర్ణయాలలో ముఖ్యమంత్రిదే తుది నిర్ణయం.
- రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత పదవుల నియామకంలో ఇతను ముఖ్య పాత్ర పోషించును. ముఖ్యమంత్రి అతని మంత్రిమండలి సలహామేరకు గవర్నరు ప్రభుత్వంలోని వివిధ శాఖలకు ఉన్నతాధికారులను నియమించును.

శాసన నిర్మాణ శాఖ

భారతదేశంలో రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ గవర్నరును మరియు ఒకటి లేదా రెండు సభలను కలిగి ఉండును. ఎగువ సభను శాసన మండలి అని, దిగువ సభను శాసన సభ అని అంటారు.

ద్విసభా విధానం గల రాష్ట్రాలు



శాసన మండలి (విధాన పరిషత్తు)

- రాజ్యాంగం ప్రకారం 40 మందికి తక్కువ కాకుండా శాసనసభ్యుల సంఖ్యలో 1/3 కు ఎక్కువ కాకుండా ఉండాలి. ఇందులో సభ్యులు పరోక్ష పద్ధతిలో ఎన్నుకోబడతారు.
- 1/3 వంతు సభ్యులు స్థానిక సంస్థలు, జిల్లా పంచాయితీలు మరియు పురపాలక సంస్థల నుండి ఎన్నుకోబడతారు.
- 1/3 వంతు సభ్యులు శాసనసభ్యులచే ఎన్నుకోబడతారు.
- మరో 1/12వ వంతు సభ్యులు ఉపాధ్యాయులచే (మహోన్నత పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు) ఎన్నుకోబడుతారు.
- 1/6 మంది సభ్యులు రాష్ట్ర గవర్నరుచే నామినేట్ చేయబడుదురు.

మీకు తెలుసా?

ప్రస్తుతం మన దేశంలో 6 రాష్ట్రాలలో మాత్రమే ద్విసభా విధానం కలదు. అవి: బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు.

శాసన మండలి అనునది ఒక శాస్వత సభ. దీనిలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 1/3 వంతు సభ్యులు పదవీ విరమణ చేయుదురు. ఖాళీ అయిన స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. సభ్యుల పదవీ కాలం 6 సంవత్సరాలు. శాసనమండలి సభ్యులు కావాలంటే ఖచ్చితంగా భారతీయ పౌరుడై ఉండవలెను. 30 సంవత్సరాల వయస్సు పూర్తి అయి ఉండాలి. పార్లమెంటులో, మరే ఇతర సభలలో సభ్యత్వం ఉండరాదు. చైర్మన్ శాసనమండలిని సమావేశపరుస్తారు. అతను హాజరుకాని పక్షంలో వైస్ చైర్మన్ అధ్యక్షత వహిస్తారు. వీరిని శాసనమండలి సభ్యులు ఎన్నుకుంటారు.

శాసనసభ (విధాన సభ)

రాష్ట్ర ప్రభుత్వ చట్టాలను రూపొందించు సభ్యులను శాసనసభ్యులు (MLA) అని అంటారు.

03_U1_Civics_Tel Med.indd 203 04/04/2024 10:13:09

MLA లను ఎన్నుకోవడానికి రాష్ట్రాలు అనేక శాసనసభ నియోజకవర్గాలుగా విభజింపబడి ఉంటుంది. ప్రతి నియోజకవర్గంలో ప్రజలు 1 లక్ష అంతకన్నా ఎక్కువగా ఉంటారు. ప్రతి నియోజకవర్గం నుండి ఒక శాసనసభ్యున్ని ఎన్నుకుంటారు.

శాసనసభ ఎన్నికలు

వివిధ పార్టీల అభ్యర్థులు శాసనసభ ఎన్నికలలో పోటీపడతారు. ప్రతి నియోజకవర్గం నుండి పార్టీలు నామినేట్ చేసిన అభ్యరులు పోటీపడతారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థి తన నియోజకవర్గంలోని ఓటర్లను తనకు ఓటు వేయాలసిందిగా అభ్యర్థిస్తారు. పోటీ చేయు అభ్యర్థి వయస్సు 25 సంవత్సరాలు నిండి ఉండవలెను. అభ్యర్థులు ఒకటి లేదా రెండు నియోజకవర్గాల నుండి పోటీ చేయవచ్చును. ఏ పార్టీ తరఫున కాకుండా సొంతంగా ఎన్నికలలో పాల్గొంటే అతనిని స్వతంత్ర అభ్యర్థి అని పిలుస్తారు. ప్రతి పార్టీకి ఒక చిహ్నం ఉంటుంది. శాసనసభ సభ్యులను ప్రజలు ప్రత్యక్ష ఎన్నిక పద్ధతిలో ఎన్నుకొంటారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు తమ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలలో ఓటు ద్వారా అభ్యర్థులను ఎన్నుకొంటారు.

రాజ్యాంగం ప్రకారం శాసనసభలో 60 మందికి తగ్గకుండా 500 మందికి మించకుండా సభ్యులు ఉండాలి. కొన్ని నియోజకవర్గాలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడి ఉన్నది. ఒకరిని గవర్నరు ఆంగ్లో ఇండియన్ వర్గం నుండి నామినేట్ చేయును. శాసనసభ్యుల పదవీకాలం 5 సంవత్సరాలు. కానీ, గవర్నరు ముందుగానే శాసనసభను రద్దుచేసి ఎన్నికలకు వెళ్ళవచ్చును. శాసనసభకు స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు. శాసనసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకరుగా (సభాపతి) ఎన్నుకొంటారు. సభాపతి హాజరుకానప్పుడు ఉపసభాపతి అధ్యక్షత వహిస్తాడు.

మంత్రిమండలి

మెజారిటీ పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారు. తమిళనాడు రాష్ట్రంలో 234 నియోజక వర్గాలు ఉన్నాయి. ఏదేని ఒక పార్టీకి చెందిన 118 అంతకన్నా ఎక్కువ స్థానాలలో అభ్యర్థులు MLA లుగా గెలిచి ఉంటే ఆ పార్టీ నాయకుడిని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని గవర్నర్ ఆహ్వానిస్తారు. ముఖ్యమంత్రి (తప్పనిసరిగా MLA గా ఉండాలి) తన మంత్రిమండలిని తన పార్టీ శాసన సభ్యుల నుండి నియమించుకొనును. ముఖ్యమంత్రి నాయకత్వంలోని వివిధ శాఖల మంత్రులను కలిపి రాష్ట్ర ప్రభుత్వం అని అంటారు. కావున, ఎన్నికలలో మెజార్టీ సాధించిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన

గెలుపొందిన అభ్యర్థులు (MLAs) శాసనసభలో సంవత్సరమునకు రెండు లేదా మూడుసార్లు సమావేశమవుతారు. శాసనసభల ముఖ్య ఉద్దేశం రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితాలోని అంశాలను చట్టాలుగా రూపొందించడం. రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితిని విధించినపుడు శాసనసభలు విధులు నిర్వహించడానికి వీలు లేదు.

శాసనసభ రాష్ట్ర మంత్రులను అదుపులో ఉంచుతుంది. రాష్ట్ర మంత్రివర్గం శాసనసభకు పూర్తిగా బాధ్యత వహించాలి లేదా శాసనసభ కార్యకలాపాలకు జవాబుదారీగా ఉండాలి. రాష్ట్ర మంత్రివర్గం పనితీరుపై సంతృప్తి లేకపోయినప్పుడు, అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించి వారిని తొలగించవచ్చును. రాష్ట్ర ఆర్థిక అంశాలను పూర్తిగా శాసనసభ నియంత్రించును. ఆర్థిక బిల్లులను శాసనసభలో మాత్రమే ప్రవేశ పెట్టాలి. శాసన సభ అనుమతి లేనిదే ఎటువంటి పన్నులను విధించుటకు పెంచుటకు లేదా తగ్గించుటకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదు. శాసనసభ సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తారు. రాష్ట్రం నుండి

03_U1_Civics_Tel Med.indd 204 04/04/2024 10:13:09

రాజ్యసభ సభ్యులను ఎన్నుకోవడంలో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తారు. కొన్ని అంశాలలో రాజ్యాంగ సవరణపై కూడా శాసనసభ భాగస్వామ్యంగా ఉంటుంది. ప్రభుత్వం ముఖ్యంగా మూడు విధులను నిర్వహించును. చట్టాలు చేయుట, చట్టాలను అమలు పరచుట మరియు న్యాయ పాలనకు హామీ ఇచ్చుట.

చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా రూపొందిస్తుంది?

మన దేశంలో అనేక రకాలైన చట్ట నిబంధనలు ప్రజల కోసం రూపొందించియున్నారు. ఉదాహరణకు లైసెన్స్ లేకుండా తుపాకీలను కలిగి ఉండరాదు. స్త్రీలు 18 సంవత్సరాలు మరియు పురుషులు 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేసుకోరాదు. ఇటువంటి చట్టాలను రూపొందించడానికి ముందు ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ప్రభుత్వాన్ని ఎన్నుకొనిరి. ఇలాంటి అనేక చట్టాలను కేంద్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్నవి.

శాసనసభ సమావేశాలలో శాసనసభ్యులు (MLAs) ప్రజా పనులు, విద్య, శాంతి భద్రతలు మరియు రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇతర అనేక సమస్యలపై చర్చించెదరు. శాసనసభ్యులు సమస్యలపై ప్రశ్నలను లేవనెత్తి మంత్రులను నిలదీయవచ్చు. సంబంధిత మంత్రులు సమాధానాలు చెప్పుదురు. చట్టసభలు అనేక చట్టాలు తయారు చేస్తాయి. శాసనాలు రూపొందించు ప్రక్రియ గురించి క్రింది చిత్రంలో ఇవ్వబడినది.



03_U1_Civics_Tel Med.indd 205 04/04/2024 10:13:10

మహిళా హక్కుల సంబంధిత చట్టములు

భారతదేశంలో మహిళల అభ్యున్నతి కొరకు, అభివృద్ధి కొరకు పలు సాంఘిక సంస్కరణ ఉద్యమాలు అనాదిగా జరుగుతున్నాయి. ఈ పోరాటాల ఫలితంగా పురుషలతో సమానంగా మహిళలను కూడా చట్టపరిధిలోకి తెచ్చుట కొరకు పలు శాసనాలు రచించబడ్డాయి. చట్టపరంగా మహిళలకు అందించబడిన ఒక హక్కు నిరాకరించబడినచో, తగిన న్యాయం కోరి ఉన్నత, సర్వోన్నత న్యాయస్థానంలో వారు దావా వేయవచ్చును. కావున మహిళా హక్కులలో శాసన రచన ప్రక్రియ అనునది విశిష్టమైనది.

భారతదేశ స్థాయిలో రూపొందించబడు పలు శాసనాలు చట్టాలు మహిళా సంక్షేమానికి, భద్రతకు ప్రాధాన్యతను కల్పించుచున్నాయి. భర్త మరణించినచో అతని చితిలో దూకి భార్య ఆత్మార్పణం చేసుకొను ఆచారాన్ని నిర్మూలించుటకు సతి చట్టం-1829, చిన్న వయసులోనే బాల్యంలో వివాహం జరిపించెడి దురాచారాన్ని నిర్మూలించుటకు బాల్య వివాహ నిరోధక చట్టం - 1929, భర్తను కోల్పోయిన, మహిళల పునర్వివాహానికి శాసనామోదం కల్పించుటకు వితంతు పునర్వివాహ చట్టం -1856 వంటి మహిళా చట్టాలు రూపొందించబడినవి.

హిందూ వారసత్వ చట్టం - 1956 తల్లిదండ్రుల ఆస్తిలో కుమార్తెకు కూడా ఆస్తి హక్కుని కల్పించినది. అయితే ఈ చట్టాన్ని రచించినప్పుడు ఉమ్మడి కుటుంబ ఆస్తి హక్కుకు ఎలాంటి హామీ ఇవ్వబడలేదు. ఉమ్మడి కుటుంబ ఆస్తిలో మహిళలకు హక్కు లేకపోవడం వలన వరకట్నం అనెడి దురాచారం పెరిగి మహిళలను పెను బాధింపులకు గురిచేసింది.



03_U1_Civics_Tel Med.indd 206 04/04/2024 10:13:12

ఉమ్మడి కుటుంబ ఆస్తిలో మహిళలకు ఆస్తి హక్కును కల్పించుటకు గాను తమిళనాడు ప్రభుత్వం హిందూ వారసత్వ చట్టం – 1956 లో సవరణలు చేయుటకైనా ముసాయిదాను 1989వ సంవత్సరం తమిళనాడు శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించింది. ఈ సవరణ చట్టం హిందూ వారసత్వ తమిళనాడు సవరణ చట్టం – 1989 అని పిలువబడుతున్నది. ఈ చట్టం అమల్లోకి వచ్చినందువలన తమిళనాడులో ఉమ్మడి కుటుంబ ఆస్తులందు కుమారులతో పాటు కుమార్తెలకు కూడా సమాన ఆస్తి హక్కు లభించింది.



హిందూ వారసత్వ చట్టానికి (1989) 2005 వ సంవత్సరం చేయబడిన సవరణ నందు హిందూ ఉమ్మడి కుటుంబ ఆస్తిలో స్త్రీలకు కూడా సమాన హక్కు కలదు అన్నది ఒక విశిష్టాంశం. మహిళా హక్కుల పరిరక్షణలో తమిళనాడు భారతదేశానికే ఆదర్శ రాష్ట్రంగా నిలిచింది. దీనికి 1989 వ సంవత్సరం అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి ము.కరుణానిధి గారిచే రూపుదిద్దుకున్న హిందూ వారసత్వ చట్ట సవరణ ఒక నిదర్శంగా నిలిచియుంది.

విద్యార్థులు క్రింది ప్రభుత్వ పథకాలను, చట్టాలను గూర్చి సమాచారములను సేకరించవచ్చును.

1. ఆత్మగౌరవ వివాహ చట్టం
2. మధ్యాహ్న భోజన పథకం
3. లాగుడు రిక్షా నిర్మూలన చట్టం
4. పోషకాహార పథకం
5. కన్నొళి కాప్పోం పథకం
6. ఉచిత సైకిల్ పథకం
7. పుదుమై పెన్ పథకం

చట్టాల అమలు

చట్టాలను అమలుపరచు బాధ్యత రాష్ట్ర మంత్రి మండలిదే. తమిళనాడు చట్టసభ చెన్నైనందు కలదు. రాష్ట్రాల శాసనసభ మరియు మంత్రిమండలి పని చేసే ప్రాంతాన్ని రాష్ట్ర రాజధాని అని పిలుస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం అనేక లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉండి,వారి ద్వారా శాసనసభ చట్టాలను అమలు చేస్తుంది. కలెక్టర్లు, తాసిల్దారులు, బ్లాకు అభివృద్ధి అధికారులు, రెవిన్యూ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, రక్షక భటులు, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు మొదలగువారందరి జీతభత్యాలను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కనుక వారందరూ రాష్ట్ర ప్రభుత్వ ఆజ్ఞలను పాటించాలి.

మీకు తెలుసా?

పార్లమెంటులో వలె రాష్ట్ర శాసనసభలో కూడా ఇదే ప్రక్రియను అనుసరించి సాధారణ మరియు ఆర్థిక బిల్లులు సమర్పిస్తారు. రాష్ట్రాలలో కూడా ఎగువ సభ అయిన శాసన మండలి కంటే దిగువ సభ అయిన శాసనసభ ఎక్కువ శక్తివంతమైనది.

రాష్ట్ర న్యాయశాఖ

హైకోర్టు

రాష్ట్రంలో ఉన్నత న్యాయస్థానం హైకోర్టు. రాజ్యాంగం ప్రకారం ప్రతి రాష్ట్రంలో ఒక హైకోర్టు ఉంటుంది. కొన్ని చోట్ల రెండు లేదా మూడు రాష్ట్రాలకు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు ఒకే హైకోర్టు ఉంటుంది. ప్రతి హైకోర్టుకు ఒక ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు ఉంటారు. రాష్ట్రపతి వీరిని నియమిస్తారు. ప్రతి హైకోర్టులోనూ న్యాయమూర్తుల సంఖ్య ఒకే రకంగా ఉండాలన్న నియమాలు లేదు. రాష్ట్రపతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు రాష్ట్ర గవర్నరుతో సంప్రదించి నియమిస్తారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అర్హతలు

- భారత పౌరుడై ఉండవలెను.

03_U1_Civics_Tel Med.indd 207 04/04/2024 10:13:12

- ఒకటి లేదా అంతకంటే ఎక్కువ హైకోర్టులలో పది సంవత్సరాలు అడ్వకేటుగా పనిచేసిన అనుభవం ఉండాలి.

హైకోర్టు న్యాయమూర్తి పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు. అతని నడవడిక సరిగా లేకపోయిన లేదా సామర్థ్యం లేకపోయిన సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించు పద్ధతిలో తొలగించుదురు.

హైకోర్టు అధికారాలు, విధులు

- హైకోర్టు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్షియోరరి, కోవారెంటో వంటి రిట్లను ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు లేదా ఇతర ప్రయోజనాల కొరకు జారీ చేయును.
- ప్రతి హైకోర్టుకు తన పరిధిలోని అన్ని క్రింది కోర్టులను అజమాయిషీ చేయు అధికారం కలదు. మిలటరీ కోర్టు మరియు ట్రిబ్యునల్స్‌కు మినహాయింపు కలదు.
- క్రింది కోర్టులో పెండింగులో ఉన్న ఏదేని కేసు విషయంలో రాజ్యాంగబద్ధంగా తమ జోక్యం అవసరమని భావించినప్పుడు హైకోర్టు ఆ కేసును చేపట్టి తీర్పునిచ్చును.
- హైకోర్టు తమ పరిధిలోని అన్ని క్రింది కోర్టులను నియంత్రించును.
- సుప్రీంకోర్టు వలె రాష్ట్ర హైకోర్టు కూడా కోర్ట్ ఆఫ్ రికార్డుగా వ్యవహరించును.

న్యాయపరిపాలన సౌలభ్యం కొరకు ప్రతి రాష్ట్రం అనేక జిల్లాలుగా విభజించబడినది. ప్రతి జిల్లా, ఒక జిల్లా జడ్జి అధికార పరిధిలో ఉంటుంది. జిల్లా జడ్జిలను గవర్నరు నియమించును. పైన పేర్కొన్న అధికారాలన్నింటిపై హైకోర్టులు న్యాయ పరిధిలో పూర్తి స్వేచ్ఛగా వ్యవహరించును. ఇవి స్వతంత్రంగా వ్యవహరించుటకు రాజ్యాంగం పూర్తి భద్రతను కల్పించుచున్నది.

ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించెడి ప్రభుత్వాలు తమ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, రక్షణ/ భద్రతా కొరకు శాసనాలను రూపొందించుటతో పాటు పలు రకాలైన పథకాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. శాసనాల మరియు పథకాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను తెలుసుకుందాం.

శాసనాలు	పథకాలు
1. రాష్ట్రాలకు సంబంధించినంత వరకు శాసనసభలోని అధిక సంఖ్యాక సభ్యుల ఆమోదంతో రూపొందించబడు ఒక శాసన ముసాయిదా, గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత శాసనంగా మారుతుంది. ముసాయిదాను గురించి శాసనసభలో చర్చలు జరుపబడును. తత్ఫలితంగా ముసాయిదాలో సవరణలు అవసరమైతే చేయబడును.	1. ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ప్రతిపాదించెడి, నిర్ణయించెడి విధానాల ప్రకారం ప్రజలందరికీ లేదా ఒక సమూహానికి ప్రయోజనం కల్పించెడి విధంగా రూపొందించెడి ఆచరణాత్మక ప్రక్రియలే "పథకాలు" ఇవి సూక్ష్మ కాలికం లేదా దీర్ఘకాలికంగా రూపొందింపబడును. ఈ పథకాలకు వెచ్చించెడి నిధులు ప్రతి సంవత్సరం శాసనసభలో ప్రవేశపెట్టబడు వార్షిక ఆదాయ వ్యయ ప్రణాళికలో (బడ్జెట్లో) కేటాయించబడును.
2. ప్రజాస్వామ్య దేశాలలో ఏ చట్టమైనా/ శాసనమైనా శాసనసభలు శాసన మండళ్ళలో ప్రవేశపెట్టబడి, చర్చించబడి, అధిక సంఖ్యాక సభ్యుల (మెజారిటీతో) ఆమోదంతో రూపొందింపబడుటయే ఆనవాయితీ.	2. ప్రభుత్వాలు కొన్ని సమయాలలో మంత్రి మండలి తీర్మానాల ద్వారా కొత్త పథకాలు పరిచయం చేయుచున్నవి.
3. శాసనసభలలో ఆమోదించబడు చట్టములలో ప్రయోజనమును పొందలేనిచో సంబంధిత న్యాయస్థానంలో దావా వేసి పరిష్కారము పొందవచ్చు.	3. పథకాలను సద్వినియోగం చేసుకోవాలంటే ఆయా శాఖ కార్యాలయాల ద్వారా విన్నపం/ అర్జీ సమర్పించవలెను.

03_U1_Civics_Tel Med.indd 208 04/04/2024 10:13:13

సారాంశము

- మన దేశంలో 28 రాష్ట్రములు ఉన్నాయి. ప్రతి రాష్ట్రం కూడా సొంతంగా ప్రభుత్వాన్ని నిర్వహిస్తుంది.
- భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు అధిపతి గవర్నర్.
- రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత పదవుల నియామకంలో ముఖ్యమంత్రి కీలక పాత్రను పోషించును.
- రాష్ట్ర ప్రభుత్వ చట్టాలను రూపొందించుటకు ప్రజలచేత ఎన్నుకోబడిన అభ్యర్థులను శాసన సభ్యులు (MLA) అందురు.
- రాష్ట్ర న్యాయశాఖలో ఉన్నత న్యాయస్థానం హైకోర్టు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి రాష్ట్రంలో ఒక హైకోర్టు ఉంటుంది.

పదకోశం

Constituency	ప్రజా ప్రాతినిధ్యం వహించే ఓటర్లను కలిగిన ఒక ప్రాంతం	నియోజకవర్గం
Jurisdiction	చట్టాలను అమలు చేయు న్యాయవ్యవస్థ	న్యాయ పరిధి
Legislature	చట్టాలను రూపొందించు ఒక రాజకీయ విభాగం	శాసన నిర్మాణ శాఖ
Promulgate	అందరికీ తెలియజేయుట	అధికార ప్రకటన
Prorogues	శాసనసభ వ్యవహారాలు వాయిదా వేయుట లేదా ముగింపు పలుకుట	వాయిదా

మూల్యాంకనం

TLVJF

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము

1. రాష్ట్ర గవర్నర్‌ను నియమించువారు
   అ) రాష్ట్రపతి ఆ) ఉపరాష్ట్రపతి
   ఇ) ప్రధానమంత్రి ఈ) ముఖ్యమంత్రి
2. రాష్ట్ర మంత్రిమండలికి నాయకత్వం వహించు వారు
   అ) గవర్నర్ ఆ) ముఖ్యమంత్రి
   ఇ) సభాపతి ఈ) హోం శాఖ మంత్రి
3. శాసనసభను సమావేశపరచువారు లేదా వాయిదా వేయువారు
   అ) హోం శాఖ మంత్రి ఆ) రాష్ట్రపతి
   ఇ) సభాపతి ఈ) గవర్నర్
4. హైకోర్టు జడ్జి నియామకంలో సంబంధం లేనివారు
   అ) గవర్నర్
   ఆ) ముఖ్యమంత్రి
   ఇ) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
   ఈ) భారత రాష్ట్రపతి
5. హైకోర్టు న్యాయమూర్తి పదవీ విరమణ వయస్సు.
   అ) 62 ఆ) 64 ఇ) 65 ఈ) 58

II. క్రింది ఖాళీలను పూరింపుము

1. ప్రస్తుతం దేశంలోని రాష్ట్రాల సంఖ్య _____
2. గవర్నర్ పదవీ కాలం సాధారణంగా _____ సంవత్సరాలు
3. జిల్లా జడ్జి _____ చే నియమించబడును.
4. గవర్నర్ రాష్ట్రానికి _____ అధినేత.
5. శాసన సభ్యునిగా ఎన్నికగుటకు కనీస వయస్సు _____ సంవత్సరాలు.

III. జతపరుచుము

1.	గవర్నర్	దిగువ సభ
2.	ముఖ్యమంత్రి	నామమాత్రపు అధినేత
3.	శాసనసభ	ఎగువ సభ
4.	శాసన మండలి	వాస్తవ అధినేత

IV. తప్పు, ఒప్పులను గుర్తించుము

1. ముఖ్యమంత్రి రాష్ట్రానికి ముఖ్య పరిపాలన అధినేత.
2. శాసనసభకు గవర్నరు ఇద్దరు ఆంగ్లో ఇండియన్‌లను నామినేట్ చేయను.

03_U1_Civics_Tel Med.indd 209 04/04/2024 10:13:13

3. హైకోర్టులలో న్యాయమూర్తుల సంఖ్య ఒకే రకంగా ఉండదు.

V. సరియైన దానిని గుర్తించుము

1. శాసనసభ సభ్యులు క్రింది ఎవరి ఎన్నికలలో పాల్గొందురు?
   i) రాష్ట్రపతి ii) ఉపరాష్ట్రపతి
   iii) రాజ్యసభ సభ్యులు
   iv) శాసన మండలి సభ్యులు
   అ) i, ii & iii సరియైనవి
   ఆ) i & iii సరియైనవి
   ఇ) i, iii & iv సరియైనవి
   ఈ) i, ii , iii & iv సరియైనవి.

VI. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానము వ్రాయుము.

1. రాష్ట్ర చట్టసభలోని రెండు సభల పేర్లను తెలుపుము.
2. రాష్ట్ర శాసనసభ సభ్యుల అర్హతలను తెలుపుము.
3. ముఖ్యమంత్రి ఎట్లు నియమించబడును?
4. మంత్రిమండలి ఏ విధంగా ఏర్పడును?

VII. క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులు వ్రాయుము.

1. ముఖ్యమంత్రి అధికారాలు మరియు విధులను వివరించుము.
2. శాసనసభ అధికారాలు మరియు విధులను చర్చించుము.
3. హైకోర్టు అధికారాలు మరియు విధులను వ్రాయుము.

VIII. ప్రాజెక్టు కృత్యము

1. తమిళనాడు గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు మరియు పొరుగు రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రుల పేర్ల జాబితాను తయారు చేయుము.
2. తమిళనాడు రాష్ట్ర శాసనసభ్యులు మరియు మంత్రుల పేర్లను జాబితా చేయుము.

పరిశీలన గ్రంథాలు

- The Constitution of India, Government of India, Ministry of Law and Justice, 2011
- Om Prakash Aggarawala, S.K. Aiyar The Constitution of India, Metropolitan Book Company Ltd., Delhi 1950

అంతర్జాల వనరులు

- www.tnrajbhavan.gov.in/
- www.tn.gov.in/
- indiancourts.nic.in/

రాష్ట్ర ప్రభుత్వం పనిచేయు విధానం

అంతర్జాల కృత్యము

ఈ కృత్యం ద్వారా విద్యార్థులు భారత పార్లమెంటు గురించి వాస్తవ దృక్పథాన్ని పరిశోధించుదురు.

సోపానములు

- URL ను ఎంటర్ చేయుము లేదా QR కోడ్‌ను స్కాన్‌చేసి లోక్‌సభ అధికారిక వెబ్‌సైట్ లోనికి వెళ్ళి "Members" ను ఎంపిక చేసి ప్రస్తుత పార్లమెంటు సభ్యులను గురించి పరిశీలించుము.
- పేజీ మధ్యను స్క్రోల్ చేసి భారతప్రభుత్వ క్యాబినెట్ మంత్రులు వారి శాఖలను తెలుసుకొనుము.
- "pie chart" పైకి మౌస్‌ను వెళ్ళనిచ్చి కేంద్రప్రభుత్వంలోని వివిధ పార్టీల బలాబలాలను తెలుసుకొనుము.
- "Virtual tour" ను క్లిక్ చేసి పేజీ క్రిందకు వెళ్ళి పార్లమెంటు నిర్మాణమును చూడుము.

Website URL:

https://indiancitizenshiponline.nic.in/Home.aspx

03_U1_Civics_Tel Med.indd 210 04/04/2024 10:13:13

అధ్యాయము - 2

పౌరులు మరియు పౌరసత్వం



అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు క్రింది అంశాలను గురించిన పరిజ్ఞానాన్ని పొందుదురు.

- పౌరులు మరియు పౌరసత్వం యొక్క అర్థం, నిర్వచనం
- భారత రాజ్యాంగంలోని అంశాలు
- భారత పౌరసత్వమును పొందు విధానము
- ప్రవాస భారతీయుల పౌరసత్వ స్వరూపం
- పౌరుల హక్కులు మరియు బాధ్యతలు

EVGMY

పరిచయము

పౌరశాస్త్రము ప్రభుత్వమును గురించి అధ్యయనం చేయును. Citizen అను పదము Civics అను లాటిన్ పదము నుండి ఉద్భవించింది. ప్రాచీన రోమ్ నగర రాజ్యములలో నివసించేవారని దీని భావము. నగర రాజ్యములు కనుమరుగైన తరువాత ఈ పదాన్ని దేశ సభ్యుడు అను అర్థంతో ఉపయోగిస్తున్నారు. ఒక దేశం యొక్క పౌరులు అన్ని రకాల పౌర మరియు రాజకీయ హక్కులను అనుభవించడానికి అర్హులు.

పౌరుడు మరియు పౌరసత్వం

ఒక ప్రభుత్వం ప్రసాదించిన చట్టబద్ధమైన హక్కులు మరియు సేవలను అనుభవిస్తూ అదే సమయంలో దేశ చట్టాలను గౌరవించి తమ విధులను నిర్వర్తించేవారందరూ ఆ దేశం యొక్క పౌరులు.

ఒక దేశ పౌరులు తాము కోరుకున్నంత కాలం ఆ దేశంలో చట్టబద్ధంగా నివసించే హక్కును పౌరసత్వం కల్పించుచున్నది.

పౌరుల రకాలు

రెండు రకాల పౌరులు కలరు. సహజ పౌరులు మరియు పౌరసత్వం పొందిన పౌరులు

1, సహజ పౌరులు: జన్మతః పౌరసత్వం పొందినవారు.

2. పౌరసత్వం పొందిన పౌరులు: విన్నపం ద్వారా పౌరసత్వం పొందినవారు.

మీకు తెలుసా?

భారత పౌరసత్వ చట్టం – 1955

భారత పౌరసత్వాన్ని పొందుట మరియు కోల్పోవుటకు సంబంధించిన అంశాలను ఈ చట్టము తెలియజేస్తుంది.

పౌరసత్వం పొందడం

1955వ సంవత్సరం నాటి భారత పౌరసత్వ చట్టం పౌరసత్వం పొందడానికి ఐదు విధివిధానాలను రూపొందించింది. అవి: పుట్టుక, వారసత్వం, నమోదు, విన్నపం మరియు భూభాగం విలీనం.

03_U2_Civics_Tel Med.indd 211 04/04/2024 10:14:35

1) పుట్టుక ద్వారా పౌరసత్వం



- ఒక వ్యక్తి 1950 జనవరి 26 నుండి 1987 జూలై 1వ తేదీ లోపు భారతదేశంలో జన్మించి ఉండినచో, అతని తల్లిదండ్రుల జాతీయత ఏదైననూ అతను భారత పౌరసత్వాన్ని పొందుతాడు.
- ఒక వ్యక్తి 1987 జూలై 1 లేదా దాని తరువాత భారతదేశంలో జన్మించినచో అతని తల్లిదండ్రులలో ఒకరు ఆ సమయంలో భారత పౌరుడుగా ఉండాలి.
- 2004 డిశెంబరు 3 లేదా దాని తరువాత భారతదేశంలో జన్మించినవారు తమ తల్లిదండ్రులలో ఒకరు భారతీయ పౌరుడిగా ఉండి, మరొకరు చట్ట వ్యతిరేకం కాకుండా భారతదేశానికి వలస వచ్చినను జన్మతః పౌరసత్వమును పొందుదురు.

2) వారసత్వం ద్వారా పౌరసత్వం

- ఒక వ్యక్తి 1950 జనవరి 26 నుండి 1992 డిశెంబరు 10 లోగా విదేశాలలో జన్మించిననూ, ఆ సమయంలో అతని తండ్రి భారతీయ పౌరసత్వాన్ని కలిగివుంటే అతడు వారసత్వం ద్వారా భారతీయ పౌరసత్వమును పొందును.
- ఒక వ్యక్తి 1992 డిశెంబరు 10 లేదా దాని తర్వాత విదేశాలలో జన్మించిన, అతని తల్లిదండ్రులలో ఎవరైనా ఒకరు ఆ సమయంలో భారతీయ పౌరుడుగా ఉన్నచో, అతడు వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందును.
- 2004 డిశెంబరు 3వ తేది తర్వాత విదేశాలలో జన్మించినవారు తమ పుట్టుకను ఒక సంవత్సరం లోపల భారతీయ రాయబార కార్యాలయంలో నమోదు చేయకుండినట్లయితే, వారు వారసత్వం ద్వారా భారతీయ పౌరసత్వాన్ని పొందుటకు వీలుకాదు.

3) నమోదు ద్వారా పౌరసత్వం

- భారత సంతతికి చెందిన ఒక వ్యక్తి ఏ దేశంలో నివసించిననూ, లేదా అవిభాజ్య భారతదేశానికి వెలుపల నివసించేవారుగా ఉన్ననూ దరఖాస్తు నమోదు ద్వారా పౌరసత్వం పొందవచ్చును.
- భారత సంతతికి చెందిన ఒక వ్యక్తి దరఖాస్తు నమోదుకు ముందు ఏడు సం॥లు భారతదేశంలో నివసించియుండాలి.
- భారత పౌరుని వివాహం చేసుకొన్నవారు దరఖాస్తు నమోదు చేయుటకు ముందు ఏడు సంవత్సరాలు భారతదేశంలో నివాసిగా ఉండియుండాలి.

4) విన్నపం ద్వారా పౌరసత్వం

ఒక వ్యక్తి దరఖాస్తు ద్వారా కేంద్రప్రభుత్వానికి విన్నవిస్తే వారు పౌరసత్వాన్ని దృవీకరణ పత్రము ద్వారా పొందవచ్చును.

- ఏ దేశంలోనూ పౌరుడుగా నమోదు కాని ఒక భారతీయుడు, అతడు నివసించు ప్రభుత్వం లేదా పౌరుల నుండి ఆటంకం ఎదురైనప్పుడు విన్నపం ద్వారా పౌరసత్వం పొందవచ్చును.
- ఏ దేశానికి చెందిన పౌరుడైనా తమ పౌరసత్వాన్ని త్యజించి, విన్నపం ద్వారా పౌరసత్వాన్ని పొందవచ్చును.
- ఒక వ్యక్తి భారతదేశంలో నివసించే పరిస్థితులలో లేదా భారత ప్రభుత్వ సర్వీసులో ఉన్న పరిస్థితులలో లేదా సంవత్సరం పూర్తిగా సర్వీసులో కొనసాగిన పరిస్థితుల్లో ఈ పౌరసత్వాన్ని పొందును.
- మంచి వ్యక్తిత్వం మరియు భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్డ్‌లో గల ఏదైనా ఒక భాషలో (ప్రస్తుతం 22 భాషలున్నాయి) పరిపూర్ణ పరిజ్ఞానాన్ని కలిగియున్నవారు విన్నపం ద్వారా పౌరసత్వం పొందడానికి అర్హుడు.

5) భూభాగం విలీనం ద్వారా పౌరసత్వం

ఏదైనా ఒక విదేశీ భూభాగం భారతదేశంలో విలీనమైనప్పుడు భారత ప్రభుత్వం ఆ ప్రాంత ప్రజలను భారత పౌరులుగా గుర్తించును. నిర్ణయించిన ఆ

03_U2_Civics_Tel Med.indd 212 04/04/2024 10:14:35

తేదీ నుండి వారు భారతీయ పౌరులు అయ్యేదరు. ఉదాహరణకు పాండిచ్చేరి భారతదేశములో విలీనమైనప్పుడు, భారత ప్రభుత్వం ఆ ప్రజలను 1962లో 'భారత పౌరులు'గా గుర్తించినది.

భారతీయ పౌరసత్వం కోల్పోవడం

పౌరసత్వం కోల్పోవడం గురించి మూడు విధానాలను భారత రాజ్యాంగం భాగం - IIలో 5 నుండి 11 వరకు గల అధికరణలు తెలియజేస్తున్నాయి.

స్వచ్ఛందంగా వదులుకోవడం: ఒక వ్యక్తి విదేశీ పౌరసత్వాన్ని పొందిన తర్వాత అతడు/ఆమె భారతీయ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకొనును.

తొలగింపు చట్టప్రకారం జరుగును: ఒక భారతీయ పౌరుడు విదేశీ పౌరసత్వాన్ని పొందినపుడు, అతడు /ఆమె భారతీయ పౌరసత్వం తొలగించబడును.

కోల్పోవడం (నిర్బంధ తొలగింపు): మోసం ద్వారా లేదా రాజ్యాంగానికి వ్యతిరేకంగా తప్పుడు పత్రాల ద్వారా భారతీయ పౌరసత్వం పొందిన ఒక వ్యక్తి పౌరసత్వాన్ని భారత ప్రభుత్వం చట్టబద్ధంగా తొలగించును.

జాతీయత మరియు పౌరసత్వం (Nationality and citizenship): ఒక దేశం యొక్క జాతీయత ప్రాథమికంగా పుట్టుక, జాతి, తెగల ప్రాతిపదికన నిర్ధారించబడును. ఒక వ్యక్తి జాతీయత మార్చుటకు వీలుకాదు. ఒక వ్యక్తి ఒక దేశ చట్ట నిబంధనల ప్రకారము ప్రభుత్వం ద్వారా పౌరసత్వం పొందవచ్చును. పౌరసత్వాన్ని మార్చుకోవచ్చును.

ఏక పౌరసత్వం

భారత రాజ్యాంగం మనకు ఏక పౌరసత్వాన్ని ప్రసాదించింది. దానినే భారత పౌరసత్వం అంటున్నాము. అయితే, అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు స్విట్జర్లాండు వంటి సమాఖ్య ప్రభుత్వం కలిగిన దేశాలలో ద్వంద్వ పౌరసత్వం కల్పించబడింది. (కేంద్ర పౌరసత్వం, రాష్ట్ర పౌరసత్వం) భారత పౌరులందరు భారతదేశంలో ఏ రాష్ట్రంలో జన్మించిననూ లేదా ఎక్కడ నివసించిననూ తారతమ్యాలు లేకుండా అన్ని రాజకీయ మరియు పౌరసత్వ హక్కులను అనుభవిస్తున్నారు.

ప్రాధాన్యతను బట్టి దేశంలో మొదటి పౌరుడు రాష్ట్రపతి.

పౌర హక్కులు – విధులు

భారత రాజ్యాంగం ఈ క్రింది హక్కులను పౌరులకు ప్రసాదించినది.

- ప్రాథమిక హక్కులు
- లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఓటు వేయు హక్కు.
- భారత ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేయు హక్కు.
- పార్లమెంటు మరియు శాసన సభలలో సభ్యులుగా ఎన్నికయ్యే హక్కు.

భారత రాజ్యాంగం 42వ సవరణయందు భారత పౌరులందరికి కొన్ని ప్రాథమిక విధులు పొందుపరచబడ్డాయి. (ఉదాహరణకు నిజాయితీగా పన్ను చెల్లించడం, ఇతరుల అభిప్రాయాలను, నమ్మకాలను, హక్కులను గౌరవించడం, దేశ భద్రతకు కృషి చేయడం, రాష్ట్ర మరియు స్థానిక చట్టాలను గౌరవించడం మరియు వాటికి అనుగుణంగా నడుచుకోవడం)

ఒక దేశం యొక్క పౌరులు కాని వారిని అన్యులు మరియు శరణార్థి అని రెండు రకాలుగా పిలుస్తాము.

1. అన్యులు (Alien): ఒక దేశపు పౌరసత్వం లేదా జాతీయత లేకుండా, ఆ దేశంలో నివసించు వారిని అన్యులు అంటారు. ఉదా॥ విదేశీ పర్యాటకులు, విదేశీ విద్యార్థులు.
2. విదేశీ శరణార్థులు (Immigrant): ఒక దేశంలో ఏవిధమైన ఆటంకాలు లేకుండా శాశ్వతంగా నివసించడానికి లేదా పనిచేయడానికి హక్కును పొందియున్న అన్యులను విదేశీ శరణార్థులు అంటారు.

03_U2_Civics_Tel Med.indd 213 04/04/2024 10:14:35

ఉత్తమ పౌరుల లక్షణాలు

- రాజ్యాంగాన్ని గౌరవించడం.
- చట్టాలకు కట్టుబడి ఉండడం.
- సమాజానికి మరియు సంఘానికి తన వంతు సహాయం అందించడం మరియు పౌర విధులను నిర్వర్తించడం.
- మంచి ప్రవర్తనలను కలిగి న్యాయాన్ని కాపాడుట.
- భిన్నత్వమును గౌరవించడం.

ప్రపంచ పౌరసత్వం

ఒక నిర్ధిష్ట ప్రాంతం లేక దేశ పౌరుడు అనడంకంటే, ప్రపంచ వ్యాప్త సమాజంలో ప్రతి ఒక్కరు ఎక్కడైనా జీవించవచ్చు అను భావన ప్రపంచ పౌరసత్వాన్ని సూచిస్తుంది. ప్రపంచ ప్రజలు అందరికీ హక్కులు మరియు పౌర బాధ్యతలు ఉంటాయి. నవ సమాజ నిర్మాణంలో ఈనాటి యువతను భాగస్వామ్యం చేయడమే ప్రపంచ పౌరసత్వం యొక్క ప్రాథమిక ఉద్దేశము.



మీకు తెలుసా?

ప్రవాస భారతీయ దినము

భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రవాస భారతీయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. భారతదేశం యొక్క అభివృద్ధి కోసం విదేశాలలో నివసించే భారతీయుల సేవలను గుర్తిస్తూ దీనిని నిర్వహిస్తున్నారు. మహాత్మగాంధీ దక్షిణ ఆఫ్రికాలో నుండి భారతదేశానికి వచ్చిన జనవరి 9వ తేదీన ఈ ఉత్సవం జరుపబడుతుంది.

భారతీయుల విదేశీ పౌరసత్వం



NRI

ప్రవాస భారతీయులు **(Non - Resident Indian)**: భారత పాస్‌పోర్ట్‌ను కలిగి విదేశాలలో నివసించే భారతీయ ప్రజలు.

PIO

భారత సంతతికి చెందినవారు: **(Person on Indian Origin)**: పూర్వీకులు భారత సంతతికి చెందియుండి ప్రస్తుతం విదేశీ పౌరసత్వాన్ని కలిగియున్నవారు (పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, ఆఫ్ఘనిస్తాన్, చైనా, నేపాల్ తప్ప). 2015 జనవరి 9 నుండి **PIO** పథకాన్ని భారత ప్రభుత్వం తోసిపుచ్చింది.

OCI

విదేశీ పౌరసత్వాన్ని కలిగి భారతదేశ దృవీకరణ **(OCI)** కార్డును పొందినవారు: భారత సంతతికి చెందిన విదేశీ పౌరులు (పాకిస్థాన్, బంగ్లాదేశ్ తప్ప) వలస వచ్చి ఎటువంటి కాలగడువు లేకుండా భారతదేశంలో నివసించడానికి, పనిచేయడానికి అనుమతి పత్రాన్ని పొందుదురు. వీరికి భారతదేశంలో ఓటు వేయు అధికారము లేదు.

03_U2_Civics_Tel Med.indd 214 04/04/2024 10:14:35

సారాంశము

- ఒక దేశం రూపొందించిన అన్ని చట్టబద్ధమైన హక్కులు మరియు అధికారాలను అనుభవించు వ్యక్తిని పౌరుడు అని అంటారు.
- భారత రాజ్యాంగములోని భాగం II లో 5 నుండి 11 వరకు గల అధికరణలు భారత పౌరసత్వం గురించి తెలుపుతున్నది.
- 1955వ సంవత్సరం నాటి భారత పౌరసత్వ చట్టం, ఒక వ్యక్తి భారత పౌరసత్వం పొందడం మరియు కోల్పోవడం గురించి తెలియజేస్తున్నది.
- భారత రాజ్యాంగం మనకు ఏక పౌరసత్వాన్ని ప్రసాదించింది.

పదకోశం		
acquisition	act of acquiring	పొందడం
amendment	a minor change	సవరణ
Constitutional Law	Law determining the fundamental political principles of a government	రాజ్యాంగ శాసనం
fraternity	brotherhood	సహోదర భావం
Resident	inhabitant	నివాసితుడు

మూల్యాంకనం

N7JAT

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము

1) ఈ క్రింది వాటిలో పౌరసత్వాన్ని పొందడానికి వీలుకాని విధివిధానమేది?

అ) పుట్టుక ఆ) అస్తిని కలిగి ఉండుట

ఇ) పౌరసత్వం ఈ) విన్నపం

2)రాజ్యాంగంలోని ఏ భాగము, నిబంధనలు పౌరసత్వాన్ని గురించి తెలియజేస్తాయి?

అ) భాగం II

ఆ) భాగం II అధికరణ 5 – 11

ఇ) భాగం II అధికరణ 5 – 6

ఈ) భాగం I అధికరణ 5 – 11

3) భారతదేశంలో ప్రథమ పౌరుడు ఎవరు?

అ) ప్రధానమంత్రి ఆ) రాష్ట్రపతి

ఇ) ముఖ్యమంత్రి

ఈ) భారత ప్రధాన న్యాయమూర్తి

II. క్రింది ఖాళీలను పూరింపుము

1) ఒక దేశం యొక్క _____ అన్ని పౌర మరియు రాజకీయ హక్కులను పొందడానికి అర్హుడు.

2) భారత రాజ్యాంగం _____ పౌరసత్వాన్ని ప్రసాదిస్తున్నది.

3) భారతీయ పాస్‌పోర్ట్‌ను పొంది, విదేశాలలో నివసించే భారత పౌరుడిని _____ అని పిలిచెదరు.

4) ప్రజలు అందరు హక్కులు మరియు _____ సహజంగా పొందియున్నారు.

5) యువతను నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం చేయుటయే _____ యొక్క ప్రాథమిక ఉద్దేశము.

III. తప్పు, ఒప్పులను గుర్తించుము

1) అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఏకపౌరసత్వం కలదు.

2) భారత సంతతికి చెందిన విదేశీ పౌరులకు (OCI కార్డు కలిగిన) భారతదేశంలో ఓటు హక్కు కలదు.

3) భారతీయ పౌరుడు ప్రాథమిక హక్కులను అనుభవించడానికి మన రాజ్యాంగం భరోసా కల్పిస్తున్నది.

4) జాతీయత మారడానికి వీలు కలదు, కానీ పౌరసత్వాన్ని మార్చడానికి వీలు కాదు.

03_U2_Civics_Tel Med.indd 215 04/04/2024 10:14:35

IV. ఈ క్రింది వాక్యాలలో సరియైన జవాబును (✓) తో గుర్తించుము.

1. ఒక భారతీయ పౌరుని పౌరసత్వాన్ని ఏ కారణాల ద్వారా రద్దుచేయవచ్చును?
   అ) ఒక వ్యక్తి ఇతర దేశ పౌరసత్వాన్ని పొందినపుడు.
   ఆ) ఒక వ్యక్తి నమోదు ద్వారా పౌరసత్వాన్ని పొందినపుడు.
   ఇ) ఒక వ్యక్తి మోసముతో పౌరసత్వాన్ని పొందినట్లు ప్రభుత్వం గుర్తించినపుడు.
   ఈ) యుద్ధ సమయంలో శత్రు దేశంతో భారతీయ పౌరుడు వ్యాపారం చేయునపుడు

   అ) I మరియు II సరియైనవి.
   ఆ) I మరియు III సరియైనవి.
   ఇ) I, III మరియు IV సరియైనవి.
   ఈ) I, II మరియు III సరియైనవి.

2. **కథనం :** 1962 వ సంవత్సరం పొందిచ్చేరిని ఐక్యభారతదేశంతో విలీనం చేసిన తర్వాత అక్కడ నివసించిన ప్రజలు భారతీయ పౌరులయినారు.
   కారణం : 1955 నాటి భారత పౌరసత్వ చట్టం ప్రకారం భూభాగాల విలీన ప్రాతిపదిక ద్వారా వారు భారత పౌరులైనారు.
   అ) A కు R సరియైన వివరణ.
   ఆ) A కు R సరియైన వివరణ కాదు.
   ఇ) A తప్పు, కాని R సరియైనది.
   ఈ) A మరియు R రెండూ సరి కాదు.

V. ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానము వ్రాయుము.

1) పౌరసత్వం రకాలను తెల్పండి.
2) మన దేశంలో అనుభవించు హక్కులు ఏవి?
3) ఉత్తమ పౌరుని యొక్క లక్షణాలను ఏవేని మూడింటిని తెల్పండి.
4) భారత పౌరసత్వం పొందడానికి ఐదు మార్గాలను తెల్పండి.
5) 1955వ సంవత్సరం నాటి భారత పౌరసత్వ చట్టము గురించి నీకేమి తెలియును?

VI. ఈ క్రింది వాటికి జవాబులిమ్ము

1) ఒక వ్యక్తి యొక్క పౌరసత్వం దేని ఆధారంగా రద్దు చేయబడుతుంది?

VII. విద్యార్థులకు కృత్యములు

అ) మంచి పౌరునిగా తరగతి గదిలోను, తరగతి గదికి వెలుపలను నీ ప్రవర్తనను పట్టికలో పొందుపరచుము.

ఆ) ఉత్తమ పౌరునిగా నీ బాధ్యతలు (ఏవైనా మూడింటిని) వ్రాయండి.

గృహములో	పాఠశాలలో
నీకు నీవే స్వయంగా	పరిసరాలకు



అంతర్జాల కృత్యము

పౌరులు మరియు పౌరసత్వం

సోపానములు

- ఈ క్రింద గల URL ను ఎంటర్ చేయుము లేదా QR కోడ్‌ను స్కాన్‌చేసి దేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అఫిసియల్ వెబ్‌సైట్‌ను చూడుము.
- "Act/Rules/Regulations" ను ఎంపిక చేసి భారత పౌరసత్వం పొందుటకు గల రాజ్యాంగ పద్ధతులను శోధించుము.
- ముఖ్యమైన డాక్యుమెంట్లు గురించి తెలుసుకొనుటకు "Required Documents" ను ఎంపిక చేయుము.
- "Sample Forms" ను క్లిక్ చేసి పౌరసత్వం పొందు దరఖాస్తు ఫారంను పరిశీలించుము.

EW8TG

Website URL:
https://indiancitizenshiponline.nic.in/Home.aspx

03_U2_Civics_Tel Med.indd 216 04/04/2024 10:14:36

అధ్యాయము - 3

లౌకికత్వమును అర్థం చేసుకొనుట



అభ్యసన లక్ష్యాలు

- లౌకికత్వము యొక్క అర్థమును గ్రహించుట.
- లౌకికత్వము యొక్క ముఖ్యత్వమును తెలుసుకొనుట.
- రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను అభినందించెడి గుణమును పెంపొందించుకొనుట.
- లౌకిక విద్య యొక్క ముఖ్యత్వమును విశ్లేషించుట.
- లౌకిక వాదమునకు సంబంధించిన రాజ్యాంగ అధికరణాలను గురించి చర్చించుట.

"భారతదేశము విభిన్న విశ్వాసాలను సమానంగా గౌరవించెడి భూమిగా ఉండుటయేగాక, ఒకే జాతీయ దృక్పథమును కలిగియున్నది,"

– జవహర్‌లాల్ నెహ్రూ.

పరిచయము

భారతదేశము పలు మతవిశ్వాసాలను, విభిన్న సాంస్కృతిక ఆచారాలను కలిగియున్న దేశము. ఈ దేశం హిందూమతం, జైనమతం, బౌద్ధమతం మరియు సిక్కు మతం అను నాలుగు ప్రధాన మతాలకు పుట్టినిల్లు. మనదేశంలో విభిన్న విశ్వాసాలు కలిగిన మతస్థులు సుదీర్ఘకాలముగా శాంతియుతముగా జీవిస్తున్నారు. ఆధునిక దేశాలందు విభిన్న మతాలకు చెందిన ప్రజలు నివసించుట వలన, మతసహనం అత్యంత ఆవశ్యకరమైన అంశంగా ఉన్నది. లౌకికత్వము యొక్క ప్రధాన ఉద్దేశ్యము, మత విశ్వాసాలు కలిగిన ప్రజలు మరియు ఏ మతానికీ చెందని ప్రజలందరూ కలిసిమెలసి శాంతియుతంగా జీవించగలిగెడి సమాజమును రూపొందించుటయే.

రాజారాం మోహన్‌రాయ్, సర్.సయ్యద్ అహ్మద్‌ఖాన్, రవీంద్రనాథ్‌ఠాగూర్, మహాత్మాగాంధీ మరియు బి.ఆర్.అంబేద్కర్ వంటి గుర్తింపదగిన కొందరు గొప్ప సంఘసంస్కర్తలు, భారతదేశపు వివిధ సామాజిక స్థాయిల్లో లౌకికత్వమును పెంపొందించుటకు కృషి చేశారు. భారతదేశము వంటి విభిన్న మతాలను కలిగిన దేశాలకు 'లౌకికత్వం' అత్యంత విలువైన అంశం.



లౌకికత్వం అంటే అర్థమేమిటి?

ఇతర మతాల పట్ల మత సహనమును, విభిన్న మత విశ్వాసాలు కలిగిన పౌరులతో శాంతియుతంగా కలిసిజీవించెడివైఖరి కలిగియుండుటకు 'లౌకికత్వం'

03_U3_Civics_Tel Med.indd 217 06/04/2024 15:04:52

అని పేరు. లౌకికత్వం అనునది అన్ని మత సమూహాల పట్ల తటస్థ మరియు సమాన వైఖరులను కలిగియుండు ప్రభుత్వ విధానమును సూచించుచున్నది.

'లౌకికత్వం' అను విధానము ప్రభుత్వం మరియు మతమును వేర్వేరుగా విభజించుచున్నది. ఇంకా వివరంగా చెప్పాలంటే, ప్రభుత్వం మత వ్యవహారాల్లో జోక్యం చేసుకోదు. మతం ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోదు. ఒక పౌరుడు తన మనస్సాక్షి ప్రకారం ఒక మతమును అనుసరించుట, మత విశ్వాసాన్ని కలిగియుండుట, మత విశ్వాసాలను వెలిబుచ్చుట, మరో మతంలోకి మారుట లేదా ఏ మతానికి చెందకుండా ఉండుటయే లౌకికత్వము.

మీకు తెలుసా?

- 'సెక్యులరిజం' అను పదము సెకులం (saeculum) అను లాటిన్ పదము నుండి ఉద్భవించెను. సెకులం అనగా కాలం (an age) లేదా స్ఫూర్తికాలం (the spirit of an age) అని అర్థం.
- సెక్యులరిజం (లౌకికత్వం) అను పదమును మొట్టమొదటగా 'జార్జ్ జేకబ్ హాల్యోక్' అను ఆంగ్ల పత్రికా సంపాదకుడు రూపొందించెను.

నాస్తికత్వం (Atheism) – దైవం లేదా దేవతల పట్ల నమ్మకము లేకుండుట.

లౌకికత్వం – ప్రభుత్వము మరియు మతము పరస్పరం ఒకదాని వ్యవహారాల్లో మరొకటి జోక్యం చేసుకోకుండా ఉండడం.

లౌకికత్వము – లక్ష్యాలు

- ఒక మతసమూహం మరో మతసమూహముపై ఆధిక్యత (పెత్తనం) చెలాయించరాదు.
- ఒక మతానికి చెందిన వ్యక్తులు, అదే మతానికి చెందిన వ్యక్తులపై పెత్తనం చెలాయించరాదు.
- ప్రభుత్వము నిర్ధిష్టమైన ఏ మతమునూ ఆదరించరాదు. వైయక్తిక వ్యక్తుల / పౌరుల మత స్వాతంత్ర్యమును హరింపరాదు.

"మతం మనకు ద్వేషాన్ని బోధించుటలేదు; మనమందరం భారతీయులం; భారతదేశం మన పుట్టినిల్లు" అంటూ కవి ఇక్బాల్ రచించిన గీతం, లౌకికత్వ భావనను ప్రస్ఫుటించుచున్నది.

అశోకుని 12వ శిలాశాసనము



"ఏ మత సమూహానికి వ్యతిరేకంగాను ప్రభుత్వం చర్యలు తీసుకోబోదు" అంటూ మొట్టమొదటగా క్రీ.పూ (సా.శ.పూ) 3వ శతాబ్దంలోనే, శిలాశాసనం ద్వారా ప్రకటించిన గొప్ప చక్రవర్తి అశోకుడు. అతని 12వ శిలాశాసనంలో, ప్రజలందరూ ఇతర మతాల పట్ల మతసహనమును, గౌరవమును సూచించెడి మనోవైఖరులను పెంపొందించుకోవాలని ప్రజలకు విన్నవించెను.

ఒక లౌకికదేశము యొక్క గుణ లక్షణాలు

స్వేచ్ఛా సిద్ధాంతము (Principle of Liberty)

పౌరులు ఏ మతమునైనా అనుసరించుటకు ప్రభుత్వం అనుమతించడం.

సమానత్వ సిద్ధాంతము (Principle of Equality)

ప్రభుత్వము ఏ మతానికీ (ఇతర మతాల కంటే) ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకపోవడం.

తటస్థ సిద్ధాంతము (Principle of Neutrality)

ప్రభుత్వం మత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా, తటస్థంగా వ్యవహరించడం.

లౌకికదేశం అనునది, అధికారికంగా ఏ ఒక్క మతమునూ ప్రోత్సహించకుండా, అన్ని మతాలను సమానంగా చూచును. లౌకికదేశం పౌరులందరికీ సమాన హక్కులను కల్పించుటతోపాటు, మత విశ్వాసాలను వ్యక్తీకరించుటకు, నిర్ధిష్ట మతాన్ని

03_U3_Civics_Tel Med.indd 218 06/04/2024 15:04:52

అనుసరించుటకు, మతమును వ్యాప్తి చేయుటకు కూడా హక్కులను ప్రసాదించుచున్నది. అన్ని మతాల పట్ల తటస్థంగా వ్యవహరించును. ఏ మతం పట్ల పక్షపాతవైఖరి కలిగియుండదు. లౌకికదేశంలో ఏ ఒక్కరికీ వ్యక్తిగతంగా ప్రాధాన్యత అందించుటలేదు. అదేసమయములో మత ఆచారాలు, మత విశ్వాసాలపట్ల వివక్ష చూపుటలేదు. పౌరులు ఏ మతానికి చెందినవారైనా ప్రభుత్వ ఉద్యోగానికి అర్హులే. పాఠశాలలో మత బోధనలు నిషేధించడముతోపాటు, ఒక నిర్ధిష్ట మతాన్ని ఆదరించి ఎలాంటి పన్నులు లేదా రుసుములు వసూలు చేయబడుట లేదు.

లౌకికత్వము యొక్క ప్రాముఖ్యత



అన్ని మతాలతోను సమానదృష్టితో వ్యవహరించాలనెడి ప్రధాన ఉద్దేశముతో, లౌకికత్వ భావన భారతదేశములో అంచెలంచెలుగా అభివృద్ధి చెందినది. వివిధ విశ్వాసాలను కలిగియున్న విభిన్న మత ప్రజల మధ్య శాంతిని, సామరస్యాన్ని సాధించడానికి లౌకికదేశం ఆవశ్యమగుచున్నది. మత హక్కులను కల్పించెడి ప్రజాస్వామ్య ప్రభుత్వములో లౌకికత్వం ఒక అంగముగా ఉండును.

మొఘలు చక్రవర్తి అక్బరు మతసహన సిద్ధాంతమును అనుసరించెను. అక్బరు రూపొందించి వ్యాప్తి గాంచిన దీన్-ఇ-ఇల్లాహి (దైవ విశ్వాసము), సుల్హ్-ఇ-కుల్ (అన్ని మతస్థుల పట్ల శాంతి మరియు సామరస్యం) అనునవి మతసహనమును ఎలుగెత్తి చాటినవి.

రాజ్యాంగం మరియు లౌకికత్వం (Constitution and Secularism)

లౌకికత్వము భారతదేశ రాజ్యాంగములోని ఒక ప్రధాన అంగము. దేశంలోని అన్ని వర్గాల ప్రజలందరూ మత స్వాతంత్ర్యమును కలిగియుంటేనే బలమైన మరియు ఐక్యత కలిగిన దేశము రూపొందును అనెడి ముందుచూపును, అవగాహనను భారతదేశ రాజ్యాంగ రూపకర్తలు గ్రహించియుండిరి. కావున, భారతదేశములో ప్రజాస్వామ్య ప్రభుత్వము అభివృద్ధి చెందడానికి, 'లౌకికవాదం' ఒక సంకల్పసూత్రంగా ఆమోదింపబడింది.

1950 లో మన రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు, లౌకికత్వం అను పదం రాజ్యాంగములో చోటుచేసుకోలేదు. 1976 లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా లౌకికత్వం భారతరాజ్యాంగ పీఠికలో చేర్చబడింది. (భారతదేశము ఒక సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, రాజ్యాంగ, గణతంత్ర దేశము). మన రాజ్యాంగము యొక్క ప్రాతిపదిక ఉద్దేశము ఏమనగా, వైయుక్తిక గౌరవ మర్యాదలతోపాటు, జాతీయ ఐక్యత మరియు జాతీయ సమగ్రతను పెంపొందించుటయే.



19వ శతాబ్దములో కట్టబడిన ఖజురాహోలోని హిందూ దేవాలయమునందు సాంప్రదాయ శిఖరాలకు బదులుగా, హిందూ (భారతీయ) శైలిలో దేవాలయ గోపురం, జైన గుమ్మటం, బౌద్ధ స్థూపము మరియు ముస్లీం శైలిలోని గుమ్మటములు కలవు.

భారతదేశములో ప్రభుత్వానికి ప్రత్యేకించిన మతం ఏదీలేదు. ప్రభుత్వం ఏదేని ఒక మతాన్ని రూపొందించుట లేదా ఒక నిర్ధిష్ట మతానికి ప్రాధాన్యతనిచ్చుట లేదా ఆదరించుట లేదు. భారత రాజ్యాంగములో హామీ ఇవ్వబడిన మత స్వాతంత్ర్యం దేశ ప్రజలకే కాకుండా, భారతదేశములో నివసించెడి

03_U3_Civics_Tel Med.indd 219 06/04/2024 15:04:52

విదేశీయులకు కూడా వర్తిస్తుంది. ఈ విషయం 1954వ సం॥ సుప్రీం కోర్టు తీర్పులో బొంబాయి రాష్ట్రానికి చెందిన రత్తిలాల్ వ్యాజ్యంలో విస్పష్టంగా ధృవీకరించబడినది.

భారతదేశ రాజ్యాంగము యొక్క విశిష్ట లక్షణాలు

అ) ప్రభుత్వము ఏ మత ప్రాతిపదికను కలిగియుండదు లేదా ఏ మత ఆధిపత్యాన్ని కలిగియుండదు.

ఆ) దేశ పౌరులందరికీ వారికి ఇష్టమైన మతమును అనుసరించెడి హక్కు ధృవీకరింపబడియున్నది.

ఇ) ఏ మతానికీ ప్రభుత్వము ప్రాధాన్యత కల్పించదు.

ఈ) మత ప్రాతిపదికగా ఏ ఒక్కరిపైననూ పక్షపాతాన్ని చూపదు / వ్యవహరించదు.

ఉ) భారతదేశ పౌరుల యెడ సోదర భావమును రూపొందింపజేయుటతో పాటు, వ్యక్తిగత గౌరవానికి, దేశ ఐక్యతకు మరియు దేశ సమగ్రతకు ప్రభుత్వం హామీ కల్పించుచున్నది.

లౌకికత్వ భారతదేశం అన్ని మత పండుగలను ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించుతున్నది.

లౌకికత్వం – రాజ్యాంగ అధికరణ పునాదులు

అధికరణం 15 – మతం, కులం, లింగం లేదా జన్మస్థలం ప్రాతిపదికగా వివక్షతను నిషేధించుచున్నది.

అధికరణం 16 – ప్రభుత్వ ఉపాధి, ఉద్యోగాలలో పౌరులందరికీ సమాన అవకాశాలు

అధికరణం 25 (1) – ఏ మతమునైనను ఆమోదించుటకు, ఆచరించుటకు, వ్యాప్తిచేయుటకు హక్కు కలదు.

అధికరణం 26 – మత వ్యవహారాలను నిర్వర్తించు స్వాతంత్ర్యం

అధికరణం 27 – ఏదేని ఒక నిర్దిష్ట మతాన్ని ఆదరించు, ఆచరించు పౌరుల వద్ద నుండి, ప్రభుత్వం ఎటువంటి సుంకాలను వసూలుచేయరాదు.

అధికరణం 28 – కొన్ని విద్యాసంస్థలందు జరిగెడి మత ప్రచారం, మత బోధనలు మరియు మత కార్యకలాపాల హక్కు.

అధికరణం 29 (2) – ప్రభుత్వ సాయంతో నిర్వహించు పాఠశాలలందు వివక్ష చూపరాదు.

లౌకిక విద్య యొక్క ఆవశ్యకత ఏమిటి?

విద్యయందు లౌకికత్వం (లౌకిక విద్య) అనునది మతాల ఆధిక్యతా ప్రభావం లేకుండా ప్రజా విద్యను అందించుట. రేపటి పౌరులైన నేటి బాలలు మత ప్రభావంలేని గుణ లక్షణాలను, ధార్మిక చింతనలను, సత్యప్రవర్తనా వైఖరులను పెంపొందించుకొనుటకు తోడ్పడగల విద్యను పొందుటయే ఇందులోని నిగూఢార్థము.

క్రింద పేర్కొనిన అంశాల కొరకు లౌకిక విద్య ఆవశ్యకరమని చెప్పవచ్చును.

- విద్యార్థుల యెడ సంకుచిత వైఖరులను నిర్మూలించుట.
- మేధోశక్తిని, విశాల దృక్పథాన్ని, మానవత్వ గుణాలను రూపొందించుట.
- యువకులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి; స్వేచ్ఛ, సమానత్వం, సహకారం మరియు సమన్వయం వంటి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుట.
- విశాల జీవన దృక్పథమును కలిగియుండుటకు.
- అభినందన గుణము మరియు ఇతరుల దృక్కోణం నుండి చూడగల సహానుభూతి గుణాలను పెంపొందించుట.
- ఆప్యాయత, సహనం, సహకారం, సమానత్వం మరియు కరుణాత్మక గుణాలను రూపొందించుట.
- ఆధ్యాత్మికవాదం మరియు భౌతిక వాదములను విశ్లేషించెడి నైపుణ్యమును పెంపొందించుట.

ముగింపు

భారతదేశము ఒక లౌకికదేశము. మత ఆధిక్యతను పలు మార్గాలలో నిర్మూలించు చర్యలను భారతదేశం చేపడుతున్నది. పౌరులు స్వేచ్ఛావాయువు పీల్చడానికి, స్వేచ్ఛ, సంతోషాలతో జీవించడానికి లౌకికత్వం తోడ్పడుననుట నిస్సందేహము. భారత రాజ్యాంగము లౌకిక సూత్రాలపై ఆధారపడిన

03_U3_Civics_Tel Med.indd 220 06/04/2024 15:04:52

ప్రాతిపదిక హక్కులను కల్పించియున్నది. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వము యొక్క చిరస్మరణీయ సాధన అగును. మనం నాగరిక పౌరులుగా జీవించడానికి లౌకికత్వం తోడ్పడుచున్నది. ప్రజలు ఇతర మతస్థులను గౌరవించుటకు ప్రోత్సహించుచున్నది. ప్రజల మత విశ్వాసాల యెడ లౌకికత్వం సమాన హక్కును కల్పించుచున్నది. విభిన్న మతాలు కలిగిన భారతదేశము వంటి దేశాలకు లౌకికత్వము అత్యంత ఆవశ్యకరము.

భారతదేశము ఆగ్రా సమీపములో సికందరానందలి అక్బర్ సమాధి



ఇస్లాం మరియు హిందూ మతాలకు చెందిన అంశాలు, తన సమాధిలో రూపుదిద్దుకొని ఉండవలెనని అక్బరు సూచించెను.

సారాంశము

- భారతదేశము విభిన్న మతాలకు నిలయం. కావున, మత సహనము ఆవశ్యకరమగుచున్నది.
- మత ప్రాతిపదికగా ఎవ్వరూ వివక్షకు గురికాకూడదు అను విశ్వాసమే లౌకికత్వం.
- ప్రజాస్వామ్య ప్రభుత్వం సాఫీగా నడవడానికి లౌకికత్వం అత్యంత ఆవశ్యకరము.
- ఏ మతమునూ అధికారిక మతంగా అనుసరించని దేశమే లౌకికదేశము.
- భారతీయ రాజ్యాంగము తన పౌరులు తమకు ఇష్టమైన మత విశ్వాసాలను, ఆచారాలను పాటించడానికి, స్వేచ్ఛగా నివసించడానికి హామీ ఇచ్చుచున్నది.
- మత ఆధిపత్యమును నిరోధించడానికి భారతప్రభుత్వము వివిధ మార్గాలను అనుసరిస్తున్నది.



03_U3_Civics_Tel Med.indd 221 06/04/2024 15:04:53

పదకోశము		
వైవిధ్యం / భిన్నత్వం	విభిన్నంగా ఉండడం	Diversity
వ్యాప్తి గావించు	విస్తృతంగా వ్యాపింపజేయడం	Propagate
స్వేచ్ఛ	స్వతంత్రంగా వ్యవహరించడం	Liberty
సమానత్వం	భేదం లేకుండడం	Equality
తటస్థత	పక్షపాతం లేకుండా వ్యవహరించడం	Neutrality
సిద్ధాంతము	ఒక అంశాన్ని సూత్రీకరించడం	Ideology

మూల్యాంకనము

CDLSF

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. లౌకికత్వము అనగా _____
   అ) ప్రభుత్వము అన్ని మతాలను వ్యతిరేకించుట
   ఆ) ప్రభుత్వము ఒక మతమును మాత్రమే ఆమోదించుట
   ఇ) ఏ మతస్థులైనా పరమత సహనం కలిగి, వారితో కలిసి శాంతియుతంగా జీవించడం
   ఈ) పైవేవీ కావు.
2. భారతదేశము ఒక _____ కలిగియున్న దేశము
   అ) వివిధ మత విశ్వాసాలు
   ఆ) వివిధ సాంస్కృతిక ఆచారాలు
   ఇ) (అ) మరియు (ఆ) రెండునూ
   ఈ) పైవేవియూ కావు
3. భారత రాజ్యాంగ పీఠిక సవరణ చేయబడిన సంవత్సరము
   అ) 1951 ఆ) 1976 ఇ) 1974 ఈ) 1967
4. భారతదేశమును లౌకిక రాజ్యముగా వర్ణించునది _____
   అ) ప్రాథమిక హక్కులు
   ఆ) ప్రాథమిక బాధ్యతలు
   ఇ) ప్రభుత్వ విధాన మార్గదర్శక సూత్రాలు
   ఈ) రాజ్యాంగ పీఠిక
5. మత స్వాతంత్ర్య హక్కు దేనికి సంబంధించినది?
   అ) న్యాయశాఖ
   ఆ) పార్లమెంటు
   ఇ) ప్రభుత్వ విధాన మార్గదర్శక సూత్రాలు
   ఈ) ప్రాథమిక హక్కులు
6. అధికరణం 28 ప్రకారం, ప్రభుత్వ సాయంతో నడిచే పాఠశాలలందు ఎలాంటి విద్యాబోధన నిషేధింపబడియున్నది?
   అ) మత బోధన ఆ) నైతిక విద్య
   ఇ) శారీరక విద్య ఈ) పైవేవీ కావు
7. ఒక దేశము లౌకిక రాజ్యముగా చెప్పబడుటకు గల కారణము
   అ) ఒక నిర్ణీత మతానికి ప్రాముఖ్యత ఇచ్చుట
   ఆ) ప్రభుత్వ సాయంతో నడిచే పాఠశాలలందు మత బోధనను నిషేధించుట
   ఇ) ఏ నిర్ధిష్ట మతానికి ప్రాధాన్యత ఇవ్వకపోవుట
   ఈ) మత ప్రచారాన్ని నిషేధించుట

II. ఖాళీలను పూరింపుము

1. మతము మనకు _____ బోధించుటలేదు.
2. లౌకికత్యం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక అంగము. ఇది _____ కల్పించుచున్నది.
3. దైవం లేదా దేవతల పట్ల నమ్మకం లేకుండుట _____
4. మన రాజ్యాంగం యొక్క ప్రధానోద్దేశము పౌరుల యెడ _____ మరియు _____ లను పెంపొందించుట.

03_U3_Civics_Tel Med.indd 222 06/04/2024 15:04:53

5. మతం, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారంగా _____ ను అధికరణం 15 నిషేధించుచున్నది.

III. జతపరుచుము

1. నాస్తికత్వం – సెక్యులరిజం రూపకర్త
2. బాలలు – సంఘసంస్కర్త
3. దీన్-ఇ-ఇల్లాహి – దైవ విశ్వాసం లేకుండుట
4. రాజ్యాంగం – భావి పౌరులు
5. హోల్యోక్ – దైవ విశ్వాసం
6. రాజారాం మోహన్‌రాయ్ – 1950

IV. సరియా? తప్పా? గుర్తించుము.

1. భారతదేశములో ప్రభుత్వానికి ప్రత్యేక మతం ఉంది.
2. సెక్యులరిజం అను పదము గ్రీకు పదము నుండి వచ్చెను.
3. మొఘలు చక్రవర్తి అక్బరు మత సహనమును పాటించెను.
4. జైన మతము చైనాలో పుట్టినది.
5. భారత ప్రభుత్వము అన్ని మత పండుగలను ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించును.

V. సరియైన కథనమును ఎన్నుకొనుము.

1. i) భిన్న మతాలను కలిగిన భారతదేశము వంటి దేశాలకు లౌకికత్వం అత్యంత విలువ కలిగిన అంశం.

   ii) 1950 లో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు లౌకికత్వం అను పదము చేర్చబడలేదు.

   iii) రాజ్యాంగ అధికరణ 26, ఒక నిర్ణీత మతముపై సుంకము విధించుచున్నది.

   iv) అక్బరు సమాధి ఆగ్రా సమీపములోని సికందరా వద్ద ఉన్నది.

   అ) i,ii మాత్రమే సరియైనది.

   ఆ) ii, iii మాత్రమే సరియైనది.

   ఇ) iv మాత్రమే సరియైనది.

   ఈ) i, ii మరియు iv మాత్రమే సరియైనది.

2. **కథనము:** ఒక విదేశీయుడు భారతదేశములో కూడా తన మతమునే అనుసరించవచ్చును.

   కారణము: భారత రాజ్యాంగము భారతీయులకే కాకుండా, భారతదేశములో నివసించెడి విదేశీయులకు కూడా మత స్వాతంత్ర్యమును కల్పించుచున్నది.

   అ) కథనము సరి; కారణము సరికాదు.

   ఆ) కథనము మరియు కారణము రెండూ సరి. కథనానికి కారణం సరియైన వివరణ.

   ఇ) కథనము సరి కాదు; కారణము సరి.

   ఈ) కథనము మరియు కారణము రెండూ సరియే. అయితే కథనానికి కారణం సరియైన వివరణ కాదు.

3. **కథనము :** భారతదేశమునందు లౌకికత్వము అత్యంత విలువ కలిగిన అంశము.

   కారణము: భారతదేశము బహుళ మతాలు మరియు బహుళ సంస్కృతులను కలిగియున్నది.

   అ) కథనము సరి; కథనానికి కారణము సరియైన వివరణ.

   ఆ) కథనము సరి. కథనమును కారణము వివరించుట లేదు.

   ఇ) కథనము సరి కాదు; కారణము సరి.

   ఈ) కథనము మరియు కారణము రెండూ సరికావు.

4. సరికాని జతను కనుగొనుము.

   అ) దీన్- ఇ- ఇల్లాహి – ఒక గ్రంథము

   ఆ) ఖజురాహో – హిందూ దేవాలయము

   ఇ) అశోకుడు – శిలాశాసనము

   ఈ) ఇక్బాల్ – కవి

03_U3_Civics_Tel Med.indd 223 06/04/2024 15:04:53

VI. ఒకటి, రెండు వాక్యాలలో క్లుప్తముగా జవాబులిమ్ము.

1. 'లౌకికత్వము'ను పెంపొందించుటకు కృషి చేసిన భారతీయ సంఘసంస్కర్తలు కొందరిని పేర్కొనుము.
2. లౌకికత్వము (సెక్యులరిజం) అనగా అర్థమేమిటి?
3. లౌకికత్వం యొక్క ఉద్దేశాలేవి?
4. మతము మరియు ప్రభుత్వమును వేరుపరచుట చాలా ముఖ్యము ఎందులకు?
5. లౌకిక రాజ్యము యొక్క గుణ లక్షణాలేవి?
6. లౌకికత్వమునకు సంబంధించిన ఏదేని మూడు రాజ్యాంగ అధికరణాలను ఉదహరించుము.

VII. వివరముగా జవాబులిమ్ము.

1. లౌకిక విద్య యొక్క ఆవశ్యకత ఏమిటి?
2. భారతదేశము వంటి దేశాలకు లౌకికత్వం అత్యంత అవసరము. సమీక్షించుము.

VIII. అత్యున్నత ఆలోచనా ప్రశ్న

1. కొన్ని మత వర్గాలు తమ మతం నరబలిని అనుమతిస్తుందని ప్రకటించినచో, ప్రభుత్వం ఆ మత వర్గాల వ్యవహారాలలో జోక్యం చేసుకోగలదా?

IX. కార్యాచరణ కృత్యం

1. మీ పాఠశాలలో ఉన్న క్యాలెండర్‌నందు గుర్తించియున్న సెలవురోజులను పరిశీలించుము. వాటిలో వివిధ మతాలకు సంబంధించిన సెలవులు గలవా? మతాల వారిగా పండుగ సెలవులను జాబితా చేయండి. ఇది మనకు తెలియజేయునదేమి?
2. మత సహనమును నీవు ఎట్లు పెంపొందింప గలవు?

ఇంటిలో	పాఠశాలలో
మీ ఊరిలో	జాతీయ స్థాయిలో

పరిశీలనా గ్రంథాలు

1. *The Consitution of India*, Government of India, Ministry of Law and Justice, New Delhi.
2. Sekhar Bandyopadhyay., and Aloka Parasher Sen., *Religion and Modernity in India,* Oxford Publication, 2017

అంతర్జాల వనరులు

1. http:// legislative.gov.in contitution-of-india
2. http://legislative.gov.in/ sites/ default/files/ part1.pdf

03_U3_Civics_Tel Med.indd 224 06/04/2024 15:04:53

అధ్యాయము - 4

మానవ హక్కులు మరియు ఐక్యరాజ్యసమితి



అభ్యసన లక్ష్యాలు

- మానవ హక్కులు అంటే ఏమిటో అర్థం చేసుకొనుట.
- హక్కులు మరియు బాధ్యతలకు మధ్య గల సంబంధాన్ని అర్థం చేసుకొనుట.
- మానవ హక్కుల ప్రాముఖ్యతను గురించి తెలుసుకొనుట.
- మానవ హక్కులు ప్రతి ఒక్కరికి చెందినవని అర్థం చేసుకొనుట.
- 1948వ సంవత్సరములో అమలుచేయబడిన సార్వజనీక మానవ హక్కుల ప్రకటన యొక్క అర్థము మరియు ముఖ్యత్వమును అర్థము చేసుకొనుట.

OBP5S

పరిచయము

పుట్టుకతో మానవులందరూ సమానము. ప్రపంచములోని ప్రతి వ్యక్తికి తన ఇష్టానుసారం గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి హక్కు గలదు. మానవ హక్కులు వ్యక్తిగతమైనవి మరియు సమాజానికి సంబంధించినవి. మానవ హక్కులు ప్రజలు స్వతంత్రముగా మరియు స్వేచ్ఛాయుతముగా జీవిస్తున్నారని నిర్ధారిస్తుంది.

మానవ హక్కులు అంటే ఏమిటి?



మానవ హక్కులు జాతి, లింగం, జాతీయత, సమూహం, భాష మరియు మతంతో సంబంధం లేకుండా మానవులందరికీ సమానము.

మానవ హక్కులు ఎక్కడ నుండి వచ్చాయి?

ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛల సమితి ఐరోపా మరియు అమెరికా దేశములలో వేళ్ళూనియుండెను.

అ) లిఖిత మానవ హక్కు పత్రాల మార్గదర్శినిలు :

ద మాగ్నాకార్టా 1215 (ఇంగ్లాండు) – ప్రజలకు కొత్త హక్కులు కల్పించెను మరియు రాజును చట్ట పరిధిలోకి తెచ్చెను.

ద పిటిషన్ ఆఫ్ రైట్ – 1628 (ఇంగ్లాండు) – ప్రజా హక్కుల సముదాయము

ద హెబియస్ కార్పస్ చట్టం – 1679 **(ఇంగ్లాండు)** – ప్రజా హక్కుల పరిరక్షణ చట్టం.

ద ఇంగ్లీష్ బిల్ ఆఫ్‌రైట్స్ 1689 – కొన్ని ప్రాథమిక సాంఘిక / పౌర హక్కుల రూపకల్పన.

ద ఫ్రెంచ్ డిక్లరేషన్ ఆన్ ద రైట్స్ ఆఫ్ మ్యాన్ అండ్ సిటిజన్ – 1789 – చట్టానికి ఎదుట పౌరులందరూ సమానులే అని ప్రకటించిన ఫ్రెంచి ప్రభుత్వ పత్రము.

ద యునైటెడ్ స్టేట్స్ కాన్స్టిట్యూషన్ అండ్ బిల్ ఆఫ్ రైట్స్ – 1791 – పౌర హక్కులను సంరక్షించు చట్టము.

ఆ) ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం

మానవ హక్కులు గురించిన అవగాహన రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తీవ్రమైనది. ఈ యుద్ధం

03_U4_Civics_Tel Med.indd 225 04/04/2024 10:16:20

వలన ఊహించలేనంత మానవ హక్కులు, మానవ జీవితాలు వాటి విలువలను కోల్పోయాయి. యుద్ధంలో బాధింపబడిన ప్రజలు తమ జీవితాంతం కష్టపడాల్సి వచ్చింది. వ్యక్తిగత హక్కులను పరిరక్షించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సరిపోవు అను విషయము స్పష్టమైంది. రెండవ ప్రపంచ యుద్ధములో అనేక ప్రాంతాల్లో అనేక కారణాల వలన మానవ హక్కులు నిరాకరించబడింది. స్వతంత్రం (స్వేచ్ఛ), ఆహారం, ఆశ్రయం (నివాస స్థలం) మరియు జాతీయత మొదలగునవి నిరాకరింపబడకుండా చూసుకోవాలని ప్రజలు కోరుకొన్నారు. 1945వ సం॥ ఐక్యరాజ్యసమితి చట్టము రూపొందిన శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశములో ప్రజాభీష్టం ముఖ్యపాత్ర వహించెను. ఈ సమయములో 1945వ సం॥ అక్టోబర్ 24న స్థాపించబడిన ఐక్యరాజ్యసమితి ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించింది.

శాంతి, భద్రత, అభివృద్ధి, మానవతా సహాయం మరియు ఆర్థిక, సామాజిక వ్యవహారాల రంగాలకు సంబంధించిన అన్ని విధానాలు మరియు కార్యక్రమాలలో ఐక్యరాజ్యసమితి ముఖ్యపాత్రను పోషించుచున్నది.

ఇ) సార్వజనీక మానవ హక్కుల ప్రకటన (UDHR)

ఐక్యరాజ్యసమితి సాధించిన గొప్ప విజయాలలో ఒకటి మానవ హక్కుల చట్టమును రూపొందించడము. ఈ లక్ష్యాలను సాధించడానికి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కొరకు ఒక సంస్థ (కమిషన్)ను ఏర్పాటు చేసింది. ఎలినార్ రూజ్‌వెల్ట్ (మాజీ అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ – డి–రూజ్‌వెల్ట్ యొక్క భార్య) బలమైన నాయకత్వంలో రూపొందిన ఈ సంస్థ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. చివరగా ప్రపంచ మానవ హక్కుల ప్రకటన 1948లో ఐక్యరాజ్య సాధారణ సభచే స్వీకరించబడింది. ఇది మానవ హక్కుల చరిత్రలో ఒక మైలురాయి వంటిది. ఈ ప్రకటన ఫ్రాన్స్ దేశములోని పారిస్ నగరంలో ఐక్యరాజ్య సాధారణ సభచే 1948వ సం॥ డిసెంబరు 10న ప్రకటించబడినది. (సాధారణ సభ తీర్మానం 217A). దీని జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరము డిసెంబరు 10న మానవ హక్కుల దినోత్సవం 1950వ సం॥ నుండి ఆచరింపబడుతున్నది.

ఇది "అంతర్జాతీయ మానవ హక్కుల యొక్క ఆధునిక మాగ్నాకార్టా" అని పిలువబడుతున్నది. ఈ హక్కుల సూత్రాలు అనేక దేశాల (185 దేశాలకు పైగా) రాజ్యాంగములలో చేర్చబడ్డాయి. ప్రపంచ మానవ హక్కుల ప్రకటన 500 భాషలకుపైగా అనువదించబడింది. ఇది ప్రపంచములోనే అత్యధికంగా అనువదించబడిన పత్రం.

UDHR యొక్క పీఠిక

మనవులందరూ పుట్టుకతోనే స్వతంత్రులు. అందరికీ సమాన హక్కులు, హోదాలు ఉన్నాయి. వారందరూ స్వతహాగా మేధోశక్తిని, మనస్సాక్షిని కలిగి, ప్రజలందరి యెడ మానవత్వం మరియు సోదర భావనను పెంపొందించెడి బాధ్యతను కలిగియున్నారు.

ద సైరస్ సిలిండర్ (సైరస్ స్థూపము)
క్రీ.పూ (సా.శ.పూ) 539



ప్రాచీన పారశీకదేశపు మొదటిరాజైన సైరస్ గ్రేట్, బానిసలందరినీ విముక్తులను చేసెను. ప్రజలందరూ తమ తమ మతాలను ఆచరింపవచ్చుననియూ ప్రకటించెను. తద్వారా జాతిసమానతను చాటిచెప్పెను. ఈ ప్రకటనతో పాటు ఇతర ప్రకటనలు, కాల్చిన బంకమట్టితో చేయబడిన ఒక స్థూపాకార దిమ్మెపై అక్కాడియన్ భాషలో, క్యూనిఫారం లిపిలో లిఖింపబడియుండెను. ఇది ఐక్యరాజ్యసమితి యొక్క ఆరు అధికార భాషల్లోకి అనువదింపబడియున్నది. ఇది ప్రపంచ సార్వజనీక మానవ హక్కుల ప్రకటనలోని తొలి నాలుగు నిబంధనలను పోలియున్నది.

03_U4_Civics_Tel Med.indd 226 04/04/2024 10:16:20

మానవ హక్కులలోని ప్రాతిపదిక విలువలు

అ) గౌరవం – జీవన హక్కు, సమైక్యతా హక్కు మరియు నిర్బంధ శ్రామిక వ్యవస్థ, బానిస వ్యవస్థ, నీచమైన శిక్షల నిషేధ హక్కు

ఆ) న్యాయం – నిష్పక్షపాత విచారణ హక్కు, నేరానికి తగిన శిక్ష, ఒక నేరానికి పలురకాల విచారణలు చేయుటకు నిషేధ హక్కు.

ఇ) సమానత్వం – చట్టం ముందు అందరూ సమానులే. జాతి, మతం, లింగం, వయస్సు, సామర్థ్యం ప్రాతిపదికగా పక్షపాతం చూపరాదు.

మానవ హక్కుల ప్రాథమిక లక్షణాలు

సహజమైనవి – హక్కులు ఒక వ్యక్తి లేదా సంస్థ ద్వారా ఇవ్వబడినవి కావు.

ప్రాథమికమైనవి – ఇవి జీవితానికి ఆధారము. ఇవి లేనిచో మానవుల జీవనం, గౌరవ మర్యాదలన్నియూ నిరర్థకం.

దృఢమైనవి – వైయుక్తిక వ్యక్తి నుండి హక్కులను పరిగ్రహించుటకు వీలుకాదు.

మార్పులేనిది – ఇతర హక్కులను పొందుతూ ఉండిననూ, ప్రాథమిక హక్కులను అడ్డగింప వీలుకాదు.

సార్వజనీనమైనవి – ఈ ప్రపంచ హక్కులు వ్యక్తుల రూపం లేదా పుట్టుక లేదా స్థాయిని లక్ష్యపెట్టకుండా అందరికీ వర్తిస్తాయి. ఇవి ఒక దేశంలోనే కాకుండా, దేశ సరిహద్దులకు వెలుపల, అన్ని దేశాల్లోనూ వర్తించును.

పరస్పరాశ్రితమైనవి – ఇవి ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయి. ఎందుకనగా, ఒక హక్కును పొందు సమయంలో, మరో హక్కును వినియోగించుకోకుండా ఉండడం వీలుకాదు.

ప్రతి సంవత్సరము డిసెంబరు 10వ తేది "ప్రపంచ మానవ హక్కుల దినోత్సవము"గా ఆచరించబడుతున్నది. సార్వజనీక మానవ హక్కుల ప్రకటనను వెలువరించిన ఘనత ఐక్యరాజ్యసమితి యొక్క సాధారణ సభకే చెందును.

మానవ హక్కులు – రకములు

మానవ హక్కుల ప్రకటనయందు 30 చట్ట విభాగాలు (అధికరణాలు) కలవు. మానవ హక్కులు పౌర, రాజకీయ, సాంఘీక, ఆర్థిక, సాంస్కృతిక హక్కులు అను ఐదు రకాలుగా వర్గీకరింపబడి ఉన్నాయి.

అ) పౌర హక్కులు

పౌర హక్కులు (సివిల్ రైట్స్) అను పదము, ప్రభుత్వ శాసనాల ద్వారా వైయక్తిక వ్యక్తులకు (పౌరులకు) అందింపబడు ప్రాథమిక హక్కులను సూచించుచున్నది. ఈ హక్కులు జనులందరికీ సమానంగా వర్తించును. జీవన హక్కు, స్వాతంత్ర్యం (స్వేచ్ఛ), బానిసత్వం నుండి విముక్తి, అక్రమ ఖైదు నుండి రక్షణ వంటివి పౌర హక్కులకు చెందినవి.

అ) రాజకీయ హక్కులు

ప్రభుత్వమును ఏర్పాటు చేయుటకు, పాలనా నిర్వహణకు రాజకీయ హక్కులు తోడ్పడుచున్నవి. పౌర హక్కు మరియు రాజకీయ హక్కులు ఆధునిక ప్రజాస్వామ్యముతో ప్రత్యక్ష సంబంధమును కలిగియున్నది. ఇవి వైయక్తిక వ్యక్తులను రాజకీయ శక్తుల దుర్వినియోగము నుండి రక్షించును. ప్రతి పౌరుడు తన దేశ రాజకీయాలలో పాల్గొను హక్కును కల్పించుచున్నది. భావ ప్రకటనా స్వాతంత్ర్యం, శాంతియుత సమావేశం , ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యం, ఓటు హక్కు, వాక్ స్వాతంత్ర్య హక్కు మరియు సమాచారాన్ని పొందగల హక్కు మొదలగు హక్కులు రాజకీయ హక్కులకు చెందినవి.

ఇ) సాంఘిక హక్కులు

ఒక వ్యక్తి తన సామాజిక వ్యవహారాలలో పాల్గొనడం తప్పనిసరి. జీవన ప్రమాణాలను పెంచగల విద్య, ఆరోగ్యం, ఆహారం, దుస్తులు, నివాసం మరియు సామాజిక భద్రత వంటి హక్కులు సాంఘిక / సామాజిక హక్కులందు కలవు.

03_U4_Civics_Tel Med.indd 227 04/04/2024 10:16:20

ఈ) ఆర్థిక హక్కులు

ఆర్థిక హక్కు అనునది అందరికీ ఆమోదయోగ్యమైన, ప్రయోజనకరమైన వృత్తిని / ఉపాధిని పొందడం. ఒక్కో వైయక్తిక వ్యక్తి తన అవసరాలను పూర్తిచేసుకొను స్థాయిని కల్పించుటకు ఆర్థిక హక్కులు హామీ ఇచ్చును. ఉపాధి కల్పన, ఉపాధికి తగిన జీతం, చట్టబద్ధ పనివేళలు, ఆశ్రయం, విద్య, జీవన ప్రమాణాల వృద్ధి మరియు ఆస్తి హక్కు ఆర్థిక హక్కులందు ఇమిడియున్నవి.

ఉ) సాంస్కృతిక హక్కులు

మత స్వాతంత్ర్యం, భాషా వినియోగం, సాంఘిక–సాంస్కృతిక జీవనం, శాస్త్రీయ వైఖరుల వినిమయం, నైతిక మరియు వస్తు వినియోగ హక్కులు వంటివి సాంస్కృతిక హక్కులు.

మానవ హక్కుల సంఘము (Human Rights Commission)

ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల అభివృద్ధి కొరకు "ది ఎకనామిక్ అండ్ సోషియల్ కౌన్సిల్" (ECOSOC) అను ఒక అధికారిక సంస్థను ఏర్పరచెను. తద్వారా, మానవ హక్కుల రక్షణ కొరకు జాతీయ స్థాయిలో మరియు రాష్ట్రాల స్థాయిలో మానవ హక్కుల సంఘము ఏర్పాటు చేయబడెను.

అ) జాతీయ మానవ హక్కుల సంఘము (National Human Rights Commission)



భారతదేశములో 1993వ సం॥ అక్టోబరు 12న జాతీయ మానవ హక్కుల సంఘం ఏర్పాటు చేయబడింది. ఇది ఒక స్వయం ప్రతిపత్తి కలిగిన చట్టబద్ధత కలిగిన రాజ్యాంగేతర సంస్థ. దీని ప్రధాన కార్యాలయం ఢిల్లీలో కలదు. ఈ సంఘములో ఒక అధ్యక్షుడు (చైర్‌పర్సన్) మరియు పలువురు సభ్యులు ఉంటారు. అధ్యక్షుడు మరియు సభ్యులను రాష్ట్రపతి నియమించును. వీరి పదవీ కాలము 5 సంవత్సరములు లేదా 70 సంవత్సరాల వయస్సు నిండు వరకు. ఈ రెండింటిలో ఏది ముందుగా ఉండునో, అంతవరకు పదవిలో ఉండెదరు. జాతీయ మానవ హక్కుల సంఘమునందు న్యాయ విభాగం, విచారణ విభాగం, శిక్షణ విభాగం, విధానాల పరిశోధన కార్యక్రమ విభాగం మరియు పరిపాలనా విభాగం అనెడి 5 విభాగాలు కలవు. భారతదేశములో మానవ హక్కుల పరిరక్షణ మరియు అభివృద్ధికి జాతీయ మానవ హక్కుల సంఘము బాధ్యత వహించును.

మానవ హక్కులు మరియు పౌర హక్కులకు మధ్య గల వ్యత్యాసాలు

మానవ హక్కులు	పౌర హక్కులు
జాతీయత, లింగం, జాతి, మతం మరియు వయస్సు వంటి భేదాలు లేకుండా ప్రతి మానవునికి అన్ని చోట్లలో, అన్ని వేళల్లో వర్తించునవి మానవ హక్కులు.	ఒక నిర్ణీత దేశము లేదా నిర్ణీత రాజ్యము (రాష్ట్రము) నందు పౌరసత్వం పొందియున్న వ్యక్తులకు వర్తించు హక్కులే పౌర హక్కులు.
మానవ హక్కులు ప్రపంచ మానవులందరికీ, ప్రపంచ దేశాలన్నింటికీ వర్తిస్తాయి.	పౌర హక్కులు ఒక్కోదేశానికి, ఒక్కో ప్రభుత్వానికి ఒక్కో విధంగా వ్యత్యాసపడును. ఇవి రాజ్యాంగానికి సంబంధించినవి.
వ్యక్తిగత మానవ హక్కులను ఏ దేశమూ హరింపజాలదు.	వివిధ దేశాలు తమ దేశాలలో వివిధ రకములైన స్వేచ్ఛా హక్కులను, పౌర హక్కులను కల్పించును లేదా రద్దు చేయును.
పుట్టుకతో సంక్రమించెడి సహజ హక్కులే మానవ హక్కులు.	పౌర హక్కులు సమాజముచే రూపొందింపబడుచున్నది.

03_U4_Civics_Tel Med.indd 228 04/04/2024 10:16:20



అ) రాష్ట్ర మానవ హక్కుల సంఘము (SHRC)

తమిళనాడు రాష్ట్ర మానవ హక్కుల సంఘము 1997వ సం॥ ఏప్రిల్ 17న స్థాపించబడెను. దీనిలో ఒక అధ్యక్షునితోపాటు మొత్తం ముగ్గురు సభ్యులు కలరు. భారత రాజ్యాంగములోని ఏడవ షెడ్యూలునందు ప్రస్తావించబడిన, రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితాలో పేర్కొనబడిన, పౌర హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అంశాలను విచారించు బాధ్యతను రాష్ట్ర మానవ హక్కుల సంఘము కలిగియున్నది. (జాతీయ మానవ హక్కుల సంఘము యొక్క విచారణలో ఉన్నవి తప్ప)

మానవ హక్కుల సంస్థలు



మానవ హక్కుల రక్షణ కొరకు మరియు మానవ హక్కుల ఉల్లంఘనను నిర్మూలించడానికి, ప్రపంచ వ్యాప్తంగా పలు మానవ హక్కుల సంస్థలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఈ ప్రభుత్వేతర సంస్థలు, ప్రభుత్వ వ్యవహారాలను నిశితంగా గమనించుటతోపాటు, మానవ హక్కుల నిబంధనలకు అనుగుణంగా నడచుకోవడానికై ప్రభుత్వముపై ఒత్తిడి తెస్తాయి. ఇలాంటి సంస్థలకు ఉదాహరణ : ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, చిల్డ్రన్స్ డిఫెన్స్ ఫండ్ (శిశు పరిరక్షణా ద్రవ్యసంస్థ), హ్యూమన్ రైట్స్ వాచ్ (మానవ హక్కుల పర్యవేక్షణ) మొదలగునవి.

బాల కార్మికత్వాన్ని నిషేధించు భారత రాజ్యాంగ అధికరణాలు

అధికరణం 24 – బాల కార్మిక వ్యవస్థను నిషేధించుచున్నది.

అధికరణం 39 **(f)** – శిశువులు ఆరోగ్యముగా పెరగడానికి అనుగుణమైన పరిసరాలను కల్పించాలి.

అధికరణం 45 – ఆరు సంవత్సరములు వరకు శిశువులందరికీ పూర్వశిశు సంరక్షణను మరియు విద్యను అందింపజేయడం ప్రభుత్వ బాధ్యత.

03_U4_Civics_Tel Med.indd 229 04/04/2024 10:16:21

శిశు హక్కులు (బాలల హక్కులు)



ఐక్యరాజ్యసమితి శిశు హక్కుల ప్రకటన 1989, ఆర్టికల్ 1, "18 సంవత్సరాలు నిండని వారందరూ శిశువులే" అని ఉద్ఘాటించుచున్నది. ఐక్యరాజ్యసమితి 1989వ సం॥ నవంబరు 20న శిశువుల హక్కులను ప్రకటించినది.

'శిశువు' దేశము యొక్క జాతీయ ఆస్తిగా పరిగణింపబడుచున్నది. ఒక దేశ భవిష్యత్తు, ఆ దేశములోని శిశువుల యొక్క పెరుగుదల మరియు వికాసముపై ఆధారపడియుండును. కావున, అన్ని రకాల దోపిడీ మరియు దుర్వినియోగముల నుండి శిశువులను రక్షించుకోవాల్సిన ప్రధాన బాధ్యత సమాజానికి ఉన్నది. భారతదేశములో శిశు హక్కుల పరిరక్షణ కొరకు పలు చట్టములు రూపొందించబడి, అమలు చేయబడుచున్నాయి.

ఐక్యరాజ్య సమితి ప్రకటన

1975 – అంతర్జాతీయ మహిళా సంవత్సరం
1979 – అంతర్జాతీయ శిశువుల సంవత్సరం

అ) విద్యా హక్కు చట్టం



"6 నుండి 14 సంవత్సరాల వయస్సు కలిగిన శిశువులకు ఉచిత నిర్బంధ విద్య అందించుట ప్రభుత్వాల బాధ్యత" అని అధికరణం 21A ప్రకటించుచున్నది.

ఆ) బాల కార్మికుల చట్టం (నిషేధం మరియు సవరణ చట్టం, 1986)

15 సంవత్సరాల వయస్సు నిండని బాలలను పనుల్లో నియమించుకొనుటను నిషేధించుచున్నది.

ఇ) బాల్యనేర చట్టం, 2000

(శిశు సంరక్షణ మరియు శిశు రక్షణ)

ఎటువంటి ఆదరణకు నోచుకోని శిశువులను సంరక్షించుట మరియు స్నేహపూరిత విధానాల ద్వారా వారిని సంస్కరణ గావించుటను ధృవీకరించుచున్నది.

ఈ) పోక్సో చట్టం (POCSO) – 2012

శిశువులను లైంగిక వేధింపుల నుండి రక్షించుటకు ఉద్దేశించినదే పోక్సో చట్టం. శిశువుల సంక్షేమమే అత్యంత ఆవశ్యకరమైన అంశముగా, ప్రతి రాష్ట్రంలోనూ ఇది పకడ్బందీగా అమలు చేయబడుతున్నది.



1098, శిశు సహాయ కేంద్ర ఫోన్ నెంబరు



మొట్టమొదటగా భారతదేశములో ప్రారంభింపబడిన శిశు సహాయ సేవ, 24 గంటలు అత్యవసర సమాచార సేవగా అందింపబడుచున్నది. బాల కార్మికులు, బాల్య వివాహం, దౌర్జన్యం వంటి వేధింపులకు గురియగు శిశువులపై ప్రత్యేక శ్రద్ధ చూపబడుతున్నది.

మహిళా హక్కులు

మహిళా హక్కులు మరియు బాలికల హక్కులు కూడా మానవ హక్కులే. ఇతరులతో సమానముగా హక్కులను పొందడానికి, అన్ని రకాల వివక్షల నుండి విముక్తి పొందడానికి మహిళలకు సంపూర్ణ హక్కు కలదు. మానవ హక్కుల ప్రాముఖ్యత, శాంతి, రక్షణ మరియు స్థిర అభివృద్ధికి మహిళా హక్కులు ప్రాతిపదికగా ఉండును. ఐక్యరాజ్యసమితి యొక్క మానవ హక్కుల ప్రకటన స్త్రీలు మరియు పురుషులందరికీ సమాన హక్కులను అందించియున్నది.

03_U4_Civics_Tel Med.indd 230 04/04/2024 10:16:22

తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007



ఈ చట్టం ప్రకారం వయోవృద్ధులు మరియు తల్లిదండ్రులను పోషించుట వారి బిడ్డలు లేదా వారసుల యొక్క ప్రధాన బాధ్యతయగును. వృద్ధాప్య కాలములో వృద్ధులకు ఆదరణ మరియు సంక్షేమమందించుట మానవ హక్కులుగా పరిగణింపబడుతుంది.

1979వ సంవత్సరము జరిగిన ఐక్యరాజ్య సాధారణసభ సమావేశంలో, స్త్రీలకు వ్యతిరేకమైన అన్ని రకాల వివక్షలనూ నిర్మూలించెడి ముసాయిదాను ఐక్యరాజ్య సమితి ఆమోదించింది. ఇది "అంతర్జాతీయ మహిళా హక్కుల ముసాయిదా" అని పిలువబడినది.

1995వ సం॥ బీజింగ్‌లో జరిగిన నాల్గవ ప్రపంచ మహిళా సదస్సునందు ప్రపంచ స్థాయిలో మహిళా హక్కులను అంగీకరించడానికి, మహిళల జీవన ప్రమాణాలను అభివృద్ధి చేయుటకైన క్రియాశీల కార్యక్రమము రూపొందించబడెను.

ఐక్యరాజ్య మహిళాభివృద్ధి ద్రవ్యనిధి సంస్థ, 1995 నుండి బీజింగ్‌లో చేపట్టబడిన కార్యక్రమమును అమలుచేస్తున్నది. మహిళలు మరియు బాలికలకు సంపూర్ణ హక్కులు లభించునప్పుడే, నిజమైన సమానత్వం ఆచరణసాధ్యమగును.

ముగింపు

మానవ హక్కులు ప్రపంచ ప్రజలందరికీ సమానత్వమును మరియు నిష్పక్షపాత న్యాయమును కల్పించుట ద్వారా, మానవులందరూ గౌరవ మర్యాదలతో జీవించుటకు దోహదం చేయుచున్నాయి. కావున, మానవ హక్కులను పరిరక్షించుట ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ హక్కులను అర్థం చేసుకొనుట ద్వారా, గౌరవించుట ద్వారా సమాజము నందు శాంతి, సమైక్యత, భద్రత మరియు స్వాతంత్ర్య పునాదులను పటిష్టంగా రూపొందించవచ్చును.

శాసనాలు (చట్టాలు)	నిబంధనలు (షరతులు)
హిందూ వితంతు పునర్వివాహ చట్టం 1856	వితంతు పునర్వివాహానికి చట్టబద్ధత
హిందూ వివాహ చట్టం – 1955	స్త్రీల వివాహ వయస్సు 21 సంవత్సరాలు
హిందూ వారసత్వ చట్టం – 1956	తల్లిదండ్రుల వారసత్వ ఆస్తిలో కుమార్తెకు కూడా భాగస్వామ్యం కలదు.
వరకట్న నిషేధ చట్టం – 1961	వరకట్నం పేరుతో వధువును హింసించినచో, తీవ్రమైన శిక్ష విధింపబడును.
ఈవ్‌టీజింగ్ చట్టం – 1997	మహిళలకు నష్టనివారణ ఇవ్వబడును.
అశ్లీల / అసభ్య చిత్రణా చట్టం – 1999	వార్తాపత్రికలు, వార్తాసంచికలయందు స్త్రీలను అసభ్యంగా చిత్రించరాదు.
కర్మాగార చట్టం – 1948 తోటకార్మికుల చట్టం – 1951 గనుల చట్టం – 1952 ప్రసవకాల సంక్షేమ చట్టం – 1961	మహిళా కార్మికుల సంక్షేమమును కాంక్షించును.
గృహహింస నిరోధక చట్టం – 2005	భర్త మరియు అత్తింటి వారిచే మహిళలు హింసకు గురియగుటను నిషేధించును.

03_U4_Civics_Tel Med.indd 231 04/04/2024 10:16:22

సారాంశము

- మానవ హక్కులు అనునది ప్రపంచ మానవులందరూ పొందియున్న హక్కు.
- మానవ హక్కులను పౌర, రాజకీయ, ఆర్థిక, సాంఘిక మరియు సాంస్కృతిక హక్కులుగా వర్గీకరింపవచ్చును.
- మానవ హక్కులు పుట్టుకతోనే సంక్రమించెడి సహజమైన, శాశ్వతమైన, పరస్పరాధీనమైన మరియు ధృడమైన హక్కులు.
- ఐక్యరాజ్యసమితి సాధించిన గొప్ప విజయాలలో ఒకటి సమగ్ర మానవ హక్కుల వ్యవస్థను రూపొందించడం.
- 1948వ సంవత్సరము ఐక్యరాజ్యసమితి యొక్క సాధారణ సభచే ప్రపంచ మానవ హక్కులు ఆమోదింపబడినవి.
- మానవ హక్కులు గౌరవ మర్యాదలు, న్యాయం మరియు సమానత్వము ఆధారంగా రూపొందాయి.
- భారతదేశమునందు మానవ హక్కుల సంరక్షణ కొరకు కేంద్రప్రభుత్వ స్థాయిలోను, రాష్ట్రప్రభుత్వ స్థాయిలోను మానవ హక్కుల సంఘాలు ఏర్పరచబడెను.
- మానవ హక్కులను పరిరక్షించుట ప్రతియొక్కరి బాధ్యత.

పదకోశం

జాతీయత	ఒకే మాతృభూమికి చెందిన ప్రజలు	Nationality
మానవత్వం	మానవ సంక్షేమాన్ని కాంక్షించడం	humanitarian
సోదరభావం	తోబుట్టువులులాగా నడుచుకోవడం	brotherhood
నిష్పక్షపాత విచారణ	చట్టప్రకారంగా నడుచుకొనడం	fair trial
అన్యోన్యం / సామరస్యం	అభిప్రాయాలను ఆమోదించడం	harmony
వారసత్వం	వంశపారంపర్య ఆస్తిపై చట్టబద్ధ భాగస్వామ్యం	heir

మూల్యాంకనము

I. సరియైన జవాబును గుర్తించుము.

1. రెండవ ప్రపంచ యుద్ధానంతరం _____ మానవ హక్కుల పరిరక్షణ కొరకు పలు చర్యలను చేపట్టెను.

   అ) ఐక్యరాజ్యసమితి
   ఆ) సుప్రీం కోర్టు
   ఇ) అంతర్జాతీయ న్యాయస్థానము
   ఈ) పైవేవియూ కావు

   OD9UK

2. 1995వ సంవత్సరము ప్రపంచ మహిళా సదస్సు జరిగిన స్థలం _____

   అ) బీజింగ్ ఆ) న్యూయార్క్
   ఇ) ఢిల్లీ ఈ) పైవేవికావు

3. జాతీయ మానవ హక్కుల సంస్థ ఏర్పరచబడిన సంవత్సరము _____

   అ) 1990 ఆ) 1993 ఇ) 1978 ఈ) 1979

4. ఐక్యరాజ్యసమితి 1979వ సంవత్సరమును _____ సంవత్సరముగా ప్రకటించినది.

   అ) బాలికా శిశువుల ఆ) శిశువుల
   ఇ) మహిళా ఈ) పైవేవికావు

5. మానవ హక్కుల దినం అనుసరించబడు తేది _____

   అ) డిసెంబరు 9 ఆ) డిసెంబరు 10
   ఇ) డిసెంబరు 11 ఈ) డిసెంబరు 12

6. మానవ హక్కుల ఆధునిక అంతర్జాతీయ మాగ్నాకార్టా అని పిలువబడునది ఏది?

   అ) మానవ హక్కుల ప్రపంచ ప్రకటన (UDHR)

03_U4_Civics_Tel Med.indd 232 04/04/2024 10:16:22

ఆ) జాతీయ మానవ హక్కుల సంఘము (NHRC)

ఇ) రాష్ట్ర మానవ హక్కుల సంఘము (SHRC)

ఈ) అంతర్జాతీయ మహిళా సంవత్సరము

7. జాతీయ మానవ హక్కుల సంఘము యొక్క అధ్యక్షునిగా నియమింపబడువారు ఎవరు?

అ) హైకోర్టు యొక్క విశ్రాంత న్యాయమూర్తి

ఆ) సుప్రీంకోర్టు యొక్క విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి

ఇ) రాష్ట్రపతిచే నియమింపబడు ఒక సభ్యుడు

ఈ) ఏదేని ఒక న్యాయస్థానములోని విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి

8. ప్రపంచ మానవ హక్కుల ప్రకటనలో ఉన్న అధికరణాల సంఖ్య ఎన్ని?

అ) 20 ఆ) 30 ఇ) 40 ఈ) 50

9. జాతీయ మానవ హక్కుల సంఘము యొక్క అధ్యక్షుని పదవీ కాలము _____

అ) 5 సంవత్సరములు లేదా 62 సంవత్సరముల వయస్సు వరకు

ఆ) 5 సంవత్సరములు లేదా 65 సంవత్సరముల వయస్సు వరకు

ఇ) 6 సంవత్సరములు లేదా 65 సంవత్సరముల వయస్సు వరకు

ఈ) 5 సంవత్సరములు లేదా 70 సంవత్సరముల వయస్సు వరకు

10. జాతీయ మానవ హక్కుల సంఘము యొక్క ప్రధాన కార్యాలయము ఎక్కడ ఉన్నది?

అ) క్రొత్తఢిల్లీ

ఆ) ముంబై

ఇ) అహ్మదాబాదు

ఈ) కొల్‌కత్తా

II. ఖాళీలను పూరింపుము

1 ఒక్కొక్క వైయక్తిక వ్యక్తి గౌరవంగా జీవించడానికి _____ కలదు.

2. మానవ హక్కులు _____ హక్కులు.

3. తమిళనాడు రాష్ట్ర మానవ హక్కుల సంఘము ఏర్పాటు చేయబడిన సంవత్సరము _____

4. భారత రాజ్యాంగములోని 24వ అధికరణము _____ ను నిషేధించుచున్నది.

5. ఐక్యరాజ్యసమితి స్థాపించబడిన సంవత్సరము _____

III. జతపరుచుము

1. ఎలినార్ రూజ్‌వెల్ట్	–	ప్రపంచ మొదటి మానవ హక్కుల ప్రకటన
2. సైరస్ సిలిండర్	–	1997
3. ఈవ్‌టీజింగ్ చట్టం	–	బానిసత్వము నుండి విముక్తి
4. శిశు సహాయ కేంద్రాల సంఖ్య	–	మానవ హక్కుల సంఘము
5. పౌరహక్కు	–	ఓటు హక్కు
6. రాజకీయ హక్కు	–	1098

IV. సరియా? తప్పా? గుర్తించుము.

1. మానవ హక్కులు మరియు పౌర హక్కులు రెండునూ ఒకేవిధమైన హక్కులగును.
2. మానవ హక్కులు మరియు పౌర హక్కుల ప్రకటన భారతదేశమునందు ప్రకటింపబడినవి.
3. మానవ హక్కుల చట్టం 1993 ద్వారా జాతీయ మానవ హక్కుల సంఘము ఏర్పాటుచేయబడెను.
4. బాధితులను శిక్షించు అధికారము జాతీయ మానవ హక్కుల సంఘమునకు ఉన్నది.
5. మానవ హక్కుల పరిరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర స్థాయిలందు మానవ హక్కుల సంఘములు ఏర్పాటు చేయబడినవి.

V. సరియైన జవాబును గుర్తించుము.

1. సరికాని కథనమును ఎన్నుకొనుము.

అ) జాతీయ మానవ హక్కుల సంఘము ఒక శాసన అధికార సంస్థ.

ఆ) జాతీయ మానవ హక్కుల సంఘము ఒక రాజ్యాంగ సంస్థ.

03_U4_Civics_Tel Med.indd 233 04/04/2024 10:16:22

ఇ) జాతీయ మానవ హక్కుల సంఘము ఒక స్వతంత్ర సంస్థ.

ఈ) జాతీయ మానవ హక్కుల సంఘము ఒక బహుళ సంస్థల కలయిక.

2) జాతీయ మానవ హక్కుల సంఘమునకు సంబంధించి క్రింది కథనాల్లో సరికానిది ఏది?

అ) ఇది 1993 లో స్థాపించబడెను.

ఆ) మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన సందర్భములో, శిక్ష విధించు అధికారం దీనికి ఇవ్వబడలేదు.

ఇ) ఈ సంఘము యొక్క అధ్యక్షుడు మరియు సభ్యులు సుప్రీంకోర్టుచే నియమింపబడుదురు.

ఈ) ఈ సంస్థ వార్షిక నివేదికను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించును.

3) **కథనము:** డిసెంబరు 10వ తేదీ మానవ హక్కుల దినముగా ఆచరింపబడుచున్నది.

కారణము: ఈ తేదీ ఎలినార్ రూజ్‌వెల్ట్ పుట్టినరోజు జ్ఞాపకార్థంగా ఉన్నది.

అ) కథనము సరి; అయితే కథనానికి కారణము సరియైన వివరణ కాదు.

ఆ) కథనము సరి; కథనానికి కారణము సరియైన వివరణ.

ఇ) కథనము మరియు కారణము రెండూ సరియే.

ఈ) కథనము మరియు కారణము రెండూ సరికావు.

4) క్రింది కథనాలను పరిశీలించి జవాబులిమ్ము.

1. రాష్ట్ర మానవ హక్కుల సంఘము ఒక బహుళ సభ్యుల సంస్థ.

2. రాష్ట్ర మానవ హక్కుల సంఘమునందు ఒక అధ్యక్షుడు మరియు ముగ్గురు సభ్యులు ఉంటారు.

అ) 1 సరి.

ఆ) 2 సరి.

ఇ) 1 మరియు 2 సరి.

ఈ) ఏదీ సరికాదు.

VI. ఒకటి లేదా రెండు వాక్యాల్లో జవాబులిమ్ము.

1. మానవ హక్కులు అనగానేమి?
2. మానవ హక్కులకైన సార్వజనీక ప్రకటన (UDHR) యొక్క ముఖ్యత్వము ఏమిటి?
3. భారత రాజ్యాంగములోని అధికరణం–45 కల్పించు హక్కులేవి?
4. విద్యా హక్కును గురించి ఒక లఘు వ్యాఖ్య వ్రాయుము.
5. మహిళా సంక్షేమము కొరకు రూపొందింపబడిన ఏవేని మూడు చట్టాలను పేర్కొనుము.
6. రాజకీయ హక్కులు కొన్నింటిని తెలుపుము.
7. మానవ హక్కులయందలి ఐదు ప్రధాన రకములను పేర్కొనుము.

VII. విపులముగా జవాబులిమ్ము.

1. మానవ హక్కులు మరియు పౌర హక్కులకు మధ్యగల భేదాలను జాబితాచేయుము.
2. మానవ హక్కుల యొక్క ఐదు ప్రాథమిక లక్షణాలను వివరించుము.
3. శిశువుల సంక్షేమము కొరకు ప్రభుత్వము చేపట్టియున్న చర్యలను పేర్కొనుము.

VIII. అత్యున్నత ఆలోచనా ప్రశ్న.

1. సార్వజనీక మానవ హక్కుల ప్రకటన ఎవరికోసం ఉద్దేశించబడినవి? మీకు ఇవి ఏ విధంగా ముఖ్యత్వము కల్పించును?

IX. ఆచరణ కృత్యము.

1. నీవు పొందుచున్న ఏదేని 10 హక్కులను మరియు నీకు ఉన్న బాధ్యతలను జాబితా చేయుము.

03_U4_Civics_Tel Med.indd 234 04/04/2024 10:16:23

పరిశీలన గ్రంథాలు

1. NCERT - *India and the World,* 2004

2. Arun Ray., *National Human Rights Commissionof India,* Khama Publisher, New Delhi,2004

3. Parikshith K. Naik., and Mehrabudin wakman., *Human Rights & International Organisations,* Trinity Publication, 2013

అంతర్జాల వనరులు

1. www.shrc.tn.gov.in
2. www.nhrc.nic.in
3. www.un.org

అంతర్జాల కృత్యము

మానవ హక్కులు మరియు ఐక్యరాజ్యసమితి

ఈ కృత్యము ఐక్యరాజ్యసమితి మరియు భారతదేశము యొక్క చారిత్రక సంఘటనలను దృశ్యాత్మక కాలరేఖల ద్వారా తెలియజేయును.



సోపానము 1 – URL లేదా QR సంకేతమును ఉపయోగించి అంతర్జాల పుటకు వెళ్ళుము.

సోపానము 2 – పేజీలో క్రిందివైపున గల **'IN FOCUS'** పై క్లిక్ చేయుము.

సోపానము 3 – క్రింది వైపున కనబడు కాలరేఖను (ఉదా॥ 1948) ఎంపిక చేయుము. అదేవిధముగా 'UNO' నందలి సంవత్సరాలను ఉపయోగించి ఐక్యరాజ్యసమితి మరియు భారతదేశానికి సంబంధించిన సంఘటనలను అధ్యయనం చేయుము.

అంతర్జాల URL: https://in.one.un.org/

*చిత్రములు సూచన కొరకు మాత్రమే.

*అవసరమైన సందర్భాలలో ప్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్ట్‌ను అనుమతించుము.

03_U4_Civics_Tel Med.indd 235 04/04/2024 10:16:23

అధ్యాయము - 5

రహదారి భద్రతా నియమాలు మరియు నిబంధనలు



అభ్యసన లక్ష్యాలు

Y6J57

- రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకొనుట.
- రోడ్డు ప్రమాదములకు కారణములను పరిశీలించుట.
- వాహనములను నడుపునప్పుడు అనుసరించవలసిన భద్రతా చర్యలను తెలుసుకొనుట.
- రోడ్డు రవాణాలో గల అపాయములను తెలుసుకొను నైపుణ్యతను పెంపొందించుట.
- రహదారిపై విశ్వాసముతో, సురక్షితముగా వెళ్ళుట.

పరిచయము

మన నాగరికత కొన్ని అసాధారణమైన మౌలిక సదుపాయాల మీద ఆధారపడినది. ఇది మనకు వేగాన్ని మరియు అనుసంధానాన్ని కల్పించుచున్నది. మానవుని ముఖ్యమైన ఆవిష్కరణలలో రహదారి కూడా ఒకటి. నేటి ప్రపంచములో రవాణా ప్రతియొక్క మానవుని అంతర్భాగమైనది. రహదారులు ప్రయాణ దూరమును తగ్గించుచున్నవి. అదే సమయములో రోడ్డు ప్రమాదముల వలన లక్షల మంది గాయాలపాలవడంతోబాటు, అధిక ప్రాణ నష్టమును కూడా ఏర్పరచుచున్నది. రహదారి భద్రత అనునది ముఖ్యముగా రహదారిలో ప్రయాణించు ప్రయాణికులందరి రక్షణ మరియు భద్రతను తెలియజేయుచున్నది.

రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యత

ప్రతిరోజు రహదారులలో జరుగు ప్రమాదాలు మరియు తరచుగా ఏర్పడు ఆపదలను గురించి ప్రతిదినము వార్తాపత్రికలు తెలియజేయుచున్నవి. రోడ్డుప్రమాదములు తీవ్రగాయములకు, మరణాలకు దారితీయు విచారకరమైన సంఘటనలను ఏర్పరచుచున్నవి. ఈ మరణములు మరియు తీవ్రగాయములు ఎనలేని సాంఘిక మరియు ఆర్థిక నష్టములను ఏర్పరచుచున్నది. సమస్యకు రహదారులు కారణం కాదు. మన అజాగ్రత్త వలన ఇటువంటి వైపరీత్యాలు జరుగుచున్నవి. ప్రాణ నష్టాల వలన జీవితమును మరియు జీవనాధారమును కోల్పోవడం జరుగుచున్నది. వేగరహిత వాహనములు మరియు అతివేగవంతమైన వాహనములు కలగలిసిన రవాణా పలురకాల సమస్యలకు కారణముగా ఉన్నది.



రోడ్డు ప్రమాదముల ప్రత్యక్ష పరిణామాలు: ప్రాణ నష్టము, తీవ్ర గాయములు, ఆస్తి నష్టము మొదలగునవి.

03_U5_Civics_Tel Med.indd 236 04/04/2024 10:17:04

రోడ్డు ప్రమాదములకు కారణములు

అతివేగం – అతివేగం అతి ప్రమాదం. చాలా వరకు ప్రాణ నష్టములు అతివేగం వలనే జరుగుచున్నవి. వేగం పెరుగుదల, ప్రయాణ సమయంలో ప్రమాదం మరియు గాయం యొక్క తీవ్రతను పెంచును. ఒక వాహనము వెనుక అతి దగ్గరగా మరో వాహనమును నడపడం చట్టవిరుద్ధం మరియు అపాయకరము.



మద్యం సేవించి వాహనం నడపడం – మద్య సేవనం ఏకాగ్రతను తగ్గించును. దీని కారణముగా ఏర్పడు మైకం వలన దృష్టి తడబడును. మద్యం సేవించి వాహనం నడపడం వలన ప్రమాదములు ఏర్పడుచున్నవి. మద్యం సేవించియుండుటను గుర్తించుటకు యాదృచ్ఛిక శ్వాస పరీక్ష (Random breath test) చేయబడుచున్నది.



వాహన చోదకుల ఏకాగ్రత లోపం: ఏకాగ్రత లోపం అనునది భౌతికంగా లేదా మానసికంగా ఏర్పడవచ్చు. వాహనం నడుపునప్పుడు సెల్‌ఫోనులలో మాట్లాడటం ఈ కాలములో అతి పెద్ద నిర్లక్ష్యముగా ఉన్నది. సెల్‌ఫోనులలో మాట్లాడు కృత్యమే మానవుని మెదడులో ఎక్కువ ప్రభావాన్ని చూపించి, కొంత భాగము మాత్రమే వాహనమును నడిపించుటకు తోడ్పడుచున్నది. ఏకాగ్రత లోపం, ఇతర ఆలోచనలు, వాహనమును నడుపునప్పుడు అద్దములను సరిచేయుట, వాహనములో గల శబ్దపరికరము, రహదారులలో సంచరించు జంతువులు, వాణిజ్య ప్రకటనలు, బ్యానెర్‌లు మొదలగునవి ఏకాగ్రత లోపము ఏర్పడుటకైన కొన్ని ఇతర కారణములు.



ఎరుపు రంగు దీపం వెలుగునపుడు రోడ్డును దాటుట

ఎరుపు రంగు దీపం వెలుగునపుడు ఆగకుండా



వెళ్ళుట యొక్క ముఖ్య ఉద్దేశం కాలాన్ని పొదుపు చేయుట. రహదారి చిహ్నములను క్రమముగా పాటించునపుడు సమయం పొదుపు చేయబడునని ప్రయాణికులు తమ గమ్యస్థానములకు చేరవలసిన సమయములో చేరుకొందురని పరిశోధనలు తెలియజేయుచున్నవి.

భద్రతా సాధనములను నివారించుట: నాలుగు చక్రాల వాహనములలో సీటు బెల్టులను ధరించుట, ద్విచక్ర వాహనములలో శిరస్త్రాణము ధరించుటను చట్టముగా ఆమోదించిరి. ఈ రెండు ఉపకరణములు ప్రమాదములు జరుగునపుడు ఏర్పడు గాయముల తీవ్రతను తగ్గించును.

ఇతర కారణములు

అ) వాహన చోదకులు: అతివేగం, దురుసుగా నడుపుట, నియమాలను ఉల్లంఘించడం, రహదారి చిహ్నములను అర్థంచేసుకొనలేక పోవడం, అలసట మరియు మద్య సేవనం.

ఆ) పాదచారులు: నిర్లక్ష్యం, నిరక్షరాస్యత, సరికాని ప్రాంతములో రహదారి నియమాలను గమనించక రోడ్డుకు అడ్డముగా నడవడం.

ఇ) ప్రయాణికులు: వాహనములకు వెలుపల శరీర భాగములను చాచుట, వాహన చోదకులతో

03_U5_Civics_Tel Med.indd 237 04/04/2024 10:17:05

మాట్లాడుట, వాహన మెట్ల మీద ప్రయాణించుట, ప్రయాణిస్తున్న వాహనములలో ఎక్కడం మొదలగునవి.

ఈ) వాహనములు: బ్రేకులు మరియు స్టీరింగుల వైఫల్యం, టైర్లు ప్రేలడం, కాంతిహీన హెడ్‌లైట్లు, మితిమీరిన బరువును ఎక్కించుకొని ప్రయాణించడం.

ఉ) రహదారుల నాణ్యత: ఛిద్రమైన రహదారులు, గుంతలు, ఎక్కువ కోతకు గురియైన గ్రామీణ రహదారులు, చట్టబద్ధంకాని వేగ నిరోధకములు మరియు మలుపులు.

ఊ) వాతావరణము: పొగమంచు, మంచు, భారీ వర్షపాతం, గాలి, తుఫాను మరియు వడగండ్ల వాన.

భద్రతా చర్యలు

- ఎల్లప్పుడూ ఎడమవైపుగా వెళ్ళడం – వాహనములు నడుపునప్పుడు రోడ్డుకు ఎడమ వైపుగా వెళ్ళుటతోపాటు వ్యతిరేక దిశలో వచ్చు వాహనములకు దారి విడువవలెను.
- రహదారి వంపులు మరియు మలుపులలో వేగాన్ని తగ్గించడం– మలుపులలో జాగ్రత్తగాను, నెమ్మదిగాను వెళ్ళుటను దృష్టిలో ఉంచుకొనవలసిన ముఖ్యాంశము.
- శిరస్త్రాణము ధరించుట – ద్విచక్రవాహనములను ఎక్కుటకు మునుపు శిరస్త్రాణమును ధరించుట అలవాటు చేసుకొనవలెను.



- వేగ పరిధిని ఎప్పుడూ మించకుండుట – వేగపరిమితి అనునది ట్రాఫిక్ పరిస్థితులకు సంబంధించినది. కాబట్టి నిర్ణయించబడిన వేగపరిమితిని పాటించవలెను.
- వాహనముల మధ్య సరియైన దూరమును పాటించడం – మనము ముందు వెళ్ళు వాహనముల నుండి సరియైన దూరమును వదిలి వెళ్ళక పోవుట వలన వాహనములు 'ఢీ' కొట్టుచున్నవి. కాబట్టి భారీ వాహనముల నుండి సురక్షిత దూరములో వెళ్ళవలెను. వెనుక నుండి మరియు ప్రక్క నుండి వచ్చు వాహనములను చూచుటకు అమర్చిన అద్దమును అనుగుణంగా ఉంచవలెను.
- రహదారి చిహ్నములను అనుసరించడం – రహదారి చిహ్నములు దాదాపుగా చిత్రముల రూపములో ఉండుట వలన అర్థము చేసుకొనడం కష్టతరము కాదు.
- జాతీయ రహదారులలో రోడ్డుకు ప్రక్కగా వాహనములను నిలుపుటను నివారించి, వాహనములు ఆపుటకు కేటాయించబడిన ప్రదేశములలో మాత్రమే వాహనములను నిలుపవలెను. మరమ్మత్తులు చేయునపుడు వాహనముల దీపములను, త్రిభుజాకార హెచ్చరిక ఫలకలను ఉపయోగించవలెను.
- ఇతర భద్రతా చిట్కాలు – మద్యం సేవించి వాహనములను ఎప్పుడూ నడపరాదు. వాహనములు నడుపునపుడు సెల్‌ఫోన్‌లను ఉపయోగించరాదు. అధిక శబ్ధముతో కూడిన సంగీతమును వినరాదు. రహదారులలో మార్గమును మార్చుటకు ముందు అద్దము ద్వారా వెనుక నుండి ఏవైనా వాహనములు వచ్చుచున్నవా? అనుటను నిర్ధారించుకొనవలెను. వాహనములు నడుపునపుడు ఎల్లప్పుడూ సీటు బెల్టులను ధరించవలెను. ఎల్లప్పుడూ నిశ్శబ్దముగా ఉండవలెను. వాహనములు నడుపునపుడు పాదచారులను, ఇతర వాహనములు నడుపువారిని దూషించుట లేక అరచుట వంటి పనులు చేయరాదు.
- పాదచారుల కొరకు – జీబ్రా క్రాసింగ్‌నందు మాత్రమే రహదారిని దాటవలెను. రహదారి సంకేతములకు వెచ్చించు రెండు నిమిషముల

03_U5_Civics_Tel Med.indd 238 04/04/2024 10:17:06

కాలము జీవితమునకు అతి విలువైనది. ఎరుపు మరియు పసుపు లైట్లు వెలుగునపుడు రోడ్డును దాటరాదు. రోడ్డుకు అడ్డంగా నడచుట తప్పించి రోడ్డుకు ప్రక్కగా నడపవలెను.

108 అత్యవసరకాల సేవ



ఇది ఏకీకృతం చేయబడిన వైద్య (ఆంబులెన్సు వాహనం), రక్షణ శాఖ మరియు అగ్నిమాపక సేవలు వంటి వాటిని అందించు ఒక అత్యవసరకాల సేవ. రహదారులయందు ఎవరైనను బాధింపబడినట్లయినచో, భయపడకుండా సహాయము కొరకు 108 అను నెంబర్‌కు, రోడ్డు ప్రమాదములకు 103 అను నెంబర్‌కు ఫోన్ చేయుము.

ట్రాఫిక్ చిహ్నములు

ట్రాఫిక్ చిహ్నములు రవాణాను క్రమబద్ధీకరించుటకును, అపాయములను గురించిన హెచ్చరికలను చేయుటకు మరియు మార్గనిర్దేశం చేయుటకుగాను ఏర్పరచబడినవి. రవాణా చిహ్నములను గురించి అర్థంచేసుకొనుట మరియు వాటిని గూర్చిన అవగాహన ఆవశ్యకముగా ఉన్నది. డ్రైవింగ్ లైసెన్సు పొందవలసిన వ్యక్తి ట్రాఫిక్ చిహ్నములను గురించి క్రమముగా తెలుసుకొనుటను ప్రభుత్వము తప్పనిసరి చేసినది. ట్రాఫిక్ చిహ్నములు వాహనములోని వాహన చోదకులకు మరియు ప్రయాణికులకు రహదారులయందు ఎదురగు అవాంఛనీయ అపాయములను నివారించుచున్నది.

మూడు రకములైన ట్రాఫిక్ చిహ్నములు కలవు. అవి:

నిర్బంధ చిహ్నములు: తప్పనిసరిగా పాటించవలెను అని ఆజ్ఞాపించెడి చిహ్నములు అగును. ఇవి సాధారణముగా వృత్తాకారములో ఉండును.

హెచ్చరిక చిహ్నములు: ఈ చిహ్నములు రహదారిని ఉపయోగించువారికి, ఎదురుగా ఉన్న రహదారుల పరిస్థితిని గురించి హెచ్చరించును. ఇవి సాధారణముగా త్రిభుజాకారములో ఉండును.

సమాచార చిహ్నములు: ఈ చిహ్నములు దిశలు, గమ్యస్థానములను గూర్చిన సమాచారములను అందించుచున్నవి. ఇవి సాధారణముగా దీర్ఘచతురస్రాకారములో ఉండును.

రహదారి సంకేతములు

రహదారి లైట్లు అనునవి ఒక సంకేత పరికరము. ఈ పరికరము రహదారుల కూడలిలోను పాదచారులు రోడ్డును దాటు ప్రదేశములలోను అమర్చబడియుండును. ఈ సంకేతములు సార్వత్రిక వర్ణ సంకేతములను ఉపయోగించుట ద్వారా సురక్షితముగా ఎప్పుడు నడవవచ్చునో, వాహనమును ఎప్పుడు నడపవచ్చునో తెలుపుచున్నది.

ఎరుపు – ఎరుపు రంగు దీపం వాహనములను నిలుపవలెననుటను సూచించుచున్నది.

పసుపు – పసుపు రంగు సంకేతము వేచియుండమని సూచించును. పచ్చరంగు సంకేతము కనిపించు వరకు రోడ్డును దాటుటగాని, కదులుటగాని చేయరాదు. పొరపాటున పెద్ద రహదారి దాటుచున్నప్పుడు మధ్యలోనే పసుపు రంగు సంకేతములో చిక్కుకున్నచో, జాగ్రత్తగా ముందుకు సాగవలెను. ఆందోళన చెంది వేగముగా వెళ్ళరాదు.

అకు పచ్చ: రహదారి మార్గము స్పష్టంగా ఉండినచో వెళ్ళవచ్చునని ఈ సంకేతము సూచించుచున్నది.

స్థిరమైన పచ్చరంగు బాణపు గుర్తు సంకేతము: పూర్తి పచ్చ వర్ణ సంకేతముతోపాటు ఈ సంకేతము ఇవ్వబడవచ్చును. ఈ సంకేతము బాణపు గుర్తు సూచించు దిశలో జాగ్రత్తతో సాగవలెననుటను సూచించుచున్నది.

ప్రకాశించు ఎరుపు రంగు సంకేతము: పూర్తిగా ఆగవలెను మరియు మార్గము స్పష్టముగా ఉన్నప్పుడు కదలవచ్చుననుటను ఈ సంకేతము తెలియజేయుచున్నది.

ప్రకాశించు పసుపు సంకేతము: ఈ సంకేతము వేగమును తగ్గించి హెచ్చరికతో ముందుకు సాగవలెనని సూచించుచున్నది.

03_U5_Civics_Tel Med.indd 239 04/04/2024 10:17:06



మధ్యలో విడువబడిన తెల్లని గీతలు: ఇది రహదారి యొక్క ప్రాథమిక సంకేతము. ఈ సంకేతమున్న స్థలములో దారి మారవచ్చును. వాహనములను దాటి ముందుకు వెళ్ళవచ్చును. లేక సురక్షితమైనచో మలుపు తిరుగవచ్చును.



క్రమమైన తెల్లని గీత: ఇవి ముఖ్యమైన ప్రదేశములలో కనిపించును. ఈ సంకేతము వాహనము దాటి వెళ్ళుటకో లేక దారిని మారుటకో అనుమతి లేదనుటను సూచించును. ఎడమవైపు మాత్రమే వాహనములను అనుసరించవలెను.



క్రమమైన ఒక పసుపు గీత: వెలుతురు తక్కువగా గల రహదారులలో ఈ సంకేతము ఉపయోగించబడుచున్నది. ఇది వాహనములను అధిగమించి వెళ్ళవచ్చునని మరియు ఎడమవైపు మాత్రమే వాహనమును నడుపవలెనని సూచించుచున్నది.



క్రమమైన రెండు పసుపు గీతలు: అపాయకరమైన మరియు ఇరుమార్గాల రహదారులలో ఈ సంకేతము ఉపయోగించబడుచున్నది. ఇది మార్గము మారుటను ఖచ్చితముగా నివారించుచున్నది. అంతేగాక మనము మన మార్గములోని వాహనములను అధిగమించవచ్చును.



ఆగు గీతలు: ఈ సంకేతము పాదచారులు రోడ్డును దాటు గీతకు ముందుగా వేయబడియుండును. ఇది రహదారి సంకేతములలో వాహనములు నిలుపవలసిన ప్రాంతమును సూచించుచున్నది.



క్రమమైన మరియు మధ్యలో విడువబడిన గీతలు: విడువబడిన గీతల మార్గంలో వాహనములను నడుపునపుడు ఇతర వాహనములను అధిగమించి వెళ్ళవచ్చును. అయితే, క్రమమైన మార్గంలో వాహనములు నడుపునపుడు ఇతర వాహనములను అధిగమించి వెళ్ళరాదు.

03_U5_Civics_Tel Med.indd 240 04/04/2024 10:17:06

నిర్బంధ చిహ్నములు

రోడ్డు రవాణా చిహ్నములలో నిర్బంధ చిహ్నములు మొదటివి. నిర్బంధ చిహ్నములను ఉల్లంఘించడం రహదారులు మరియు రవాణాశాఖ చట్ట ప్రకారం నేరం.



T9YNE

హెచ్చరిక చిహ్నములు

రోడ్డు మార్గ రవాణాశాఖచే మొత్తము 40 రవాణా హెచ్చరిక చిహ్నములు చేర్చబడినవి. పరిస్థితులకు అనుగుణముగా అవసరమైన కార్యకలాపములను చేయుటకు వాహనచోదకులకు హెచ్చరిక చేయుట ఈ చిహ్నముల ముఖ్య కృత్యము.



సమాచార చిహ్నములు

ఈ చిహ్నముల బోర్డుల ద్వారా వాహనచోదకులకు సమాచారమును అందించుచున్నది.



03_U5_Civics_Tel Med.indd 241 04/04/2024 10:17:08

రాత్రిపూట వెలుగు దీపములు:



ఆగు, గమనించు, వెళ్ళు నిదానము, గమనించు, వెళ్ళు

రాత్రివేళలో రహదారులలో రద్దీ తగ్గినప్పుడు పలు కూడళ్ళలో గల సంకేత దీపములను రక్షకభటులు ఆపివేయవచ్చు. ఆ ప్రదేశములను దాటునపుడు హెచ్చరికతో కొనసాగవలెను. ఆ ప్రాంతములలో వాహనములను నిలుపవలసిన అవసరము లేదు.

భారతదేశములోని రహదారి నియమములు

భారతదేశమంతటికి విస్తరించదగిన మోటారు వాహన చట్టము 1988 లో పార్లమెంటుచే ఆమోదించబడి, 1989 వ సం॥ మొదలు ఆచరణలోనికి వచ్చినది.

- ఏకమార్గ రహదారులలో వాహన చోదకుడు తన కుడిప్రక్కగా వాహనములు అధిగమించుటకు అనుమతింపవలెను. వాహనములను ఎదురుగా నిలుపరాదు.
- అన్ని రహదారి కూడళ్ళయందు మరియు పాదచారులు రోడ్డు దాటు ప్రాంతములయందు వాహన చోదకులు వాహన వేగమును తగ్గించవలెను.
- వాహన చోదకులు ధ్వని పరికర (No Horn) నిషేధ ప్రాంతములైన పాఠశాల ప్రాంగణములు మరియు వైద్యశాల ప్రాంగణములో ధ్వని పరికరమును ఉపయోగించరాదు.
- ఆంబులెన్సు, అగ్నిమాపక వాహనములు, సైనిక భద్రతా వాహనములు వంటి వాటికి మార్గమివ్వుట మన కర్తవ్యము.
- వాహన చోదకులు అవసరమైనప్పుడు మాత్రమే అధిక కాంతినిచ్చు హెడ్‌లైట్లను ఉపయోగించవలెను. వాహనములు ఎల్లప్పుడు లేదా మరియొక వాహనము దగ్గరగా అనుసరించునపుడు తక్కువ కాంతినిచ్చు హెడ్‌లైట్లను ఉపయోగించవలెను.
- వాహన చోదకుడు వేగమును తగ్గించునప్పుడు తన కుడిచేతిని పైకిలేపి, నిదానముగా పైకి క్రిందికి కదల్చవలెను.
- వాహన చోదకుడు వాహనమును నిలుపదలచినపుడు, వెనుక వచ్చు వాహనములకు తెలియునట్లు తన కుడిచేతిని నిటారుగా పైకి లేపవలెను.
- వాహన చోదకుడు తన వాహనమును కుడిప్రక్కకు మళ్ళించ తలచినచో, తన కుడిచేయి భుజం అరచేయి తెలియునట్లు చాపవలెను.
- వాహన చోదకుడు వాహనమును ఎడమ వైపుకు మళ్ళించ తలచినచో, తన చేతిని అపసవ్యదిశలో కదిలించవలెను.
- అత్యవసర పరిస్థితులలో, అపాయ విపత్తు సూచికను ఉపయోగించవలెను. దీని ద్వారా రెండు సూచికలు ఒకే సమయమున ప్రకాశించును.
- ద్విచక్ర వాహనంలో వెనుక సీటునందు ఒకరు మాత్రమే కూర్చొనుటకు అనుమతింపబడుదురు.
- ధ్వని పరికరమును అధిక శబ్దముతోను మరియు విసుగు పుట్టించు విధముగాను ఉపయోగించరాదు. విద్యుత్ ధ్వని పరికరము మాత్రము అనుమతింపబడును.
- రెస్క్యూ వాహనములైన అగ్నిమాపక వాహనము, ఆంబులెన్సు లేదా రక్షణశాఖ వాహనముల ముందు వాహనములను నిలుపుట చట్టప్రకారము శిక్షార్హమైనది. ఆ విధముగా చేయు వైయక్తిక వ్యక్తులు అపరాధము చెల్లించవలెను.

03_U5_Civics_Tel Med.indd 242 04/04/2024 10:17:08

భారతీయ శిక్షా చట్టము 304 **A భాగము**
వాహనములను దురుసుగా నడపడం ద్వారా వాహన చోదకుల నిర్లక్ష్యం కారణముగా సంభవించు మరణ సంబంధిత నేరాలకు రక్షణశాఖ వాహనచోదకునిపై పైన తెలిపిన చట్టము ద్వారా క్రిమినల్ కుట్ర కేసు నమోదుచేయవచ్చును.

పలు రకాల రంగు సంఖ్యా ఫలకాలు

ఎరుపు రంగు సంఖ్యా ఫలకం – దీనిని రాష్ట్రపతి మరియు రాష్ట్ర గవర్నరుల వాహనములలో ఉపయోగించుదురు.

నీలిరంగు సంఖ్యా ఫలకం – విదేశీ ప్రతినిధులు / రాయబారులు ఉపయోగించు వాహనములకు ఈ రకపు ప్లేట్లు ఉండును.

తెలుపు రంగు సంఖ్యా ఫలకం – సాధారణ పౌరులకు సొంతమైన వాహనములకు ఇవ్వబడును.

పసుపు రంగు సంఖ్యా ఫలకం – వాణిజ్యపరమైన వాహనములకు ఇవ్వబడును.

అవసరమైన పత్రాలు – వాహన చోదకుడు వాహనమును నడుపునపుడు క్రింది పత్రములను కలిగియుండవలెను.

డ్రైవింగ్ లైసెన్సు, వాహన రిజిస్ట్రేషన్ పత్రము, టాక్స్ సర్టిఫికేట్, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ మరియు పర్మిట్ పత్రము.

రోడ్డు ప్రమాదములను అరికట్టుటకు ప్రభుత్వముచే గైకొనబడిన చర్యలు

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ (The Ministry of Road Transport and Highways) రోడ్డు ప్రమాదములను మరియు రోడ్డు ప్రమాదముల వలన సంభవించు ప్రాణ నష్టములను తగ్గించుటకు పలు నివారణ చర్యలను తీసుకొంటున్నది. అవి:

బహుముఖ స్వభావ వ్యూహము : ఇది నాలుగు 'E అక్షరాలు' ఆధారితంగా రూపొందించబడినది. ఇంజనీరింగ్ (Engineering), కార్యాచరణ (Enforcement), విద్య (Education), అత్యవసర సేవ (Emergency) వంటి వాటికి మెరుగైన సేవలను అందించుటకుగాను ఈ వ్యూహము ఏర్పరచబడినది. ఇది అభివృద్ధిచేయబడిన మరియు మెరుగైన రహదారి ఇంజనీరింగ్‌ను, మెరుగైన రక్షణను, వాహనచోదకులకు అత్యవసర చికిత్సా వసతులు మరియు సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం మొదలగు వాటికి మెరుగైన మరియు సురక్షితమైన వ్యూహమగును.

వాహన భద్రత నాణ్యతను పెంపొందించుట: సరకుల వాహనములు బయటికి చాచుకొని ఉండు ఇనుప కడ్డీలను ఎక్కించుకొని పోవుట నిషేధించబడినది. భారీ వాహనములందు యాంటి లాకింగ్ బ్రేక్ సిస్టమ్ మరియు ద్విచక్ర వాహనములలో స్వయంచాలక వెలుగుదీపం (Automatic Headlight On) తప్పనిసరి చేయబడినవి. ద్విచక్ర వాహనములు స్పష్టముగా కనిపించుటకుగాను ఆటోమెటిక్ హెడ్‌లైట్లు తప్పనిసరి చేయబడినది.

రహదారి విపత్తులలో చిక్కుకొన్న బాధితులు ధనరహిత పరివర్తన మూలముగా చికిత్స పొందు పథకము: జాతీయ రహదారి సంఖ్య 8 మరియు 33 లో ఈ పథకము ఇంతకు ముందుగానే అమలులో ఉండినది. ప్రస్తుతము స్వర్ణచతుర్భుజి రహదారులలో ఉత్తర – దక్షిణ మరియు తూర్పు – పశ్చిమ అనుసంధాన రహదారులలో ఆచరణకు తెచ్చుటకు ప్రణాళిక సిద్ధము చేయబడినది.

తక్షణ ప్రతిస్పందన అత్యవసర వాహనాలు: జాతీయ రహదారులలో ప్రతి 50కి.మీ దూరములో ఒక అత్యవసర చికిత్సా వాహనము భారత జాతీయ రహదారి అధికారులచే (NHAI) నిలుపబడియున్నది. అత్యవసర చికిత్స వాహనాల సంప్రదింపు కొరకు వచ్చే ఫోన్ కాల్స్‌ను స్వీకరించుటకు 24×7 పనిచేయు సంస్థను ఏర్పరుచుటయే కాక, రహదారి భద్రతా వాలంటీర్లకు ప్రథమ చికిత్సను అందించే శిక్షణ అందించబడియున్నది.

03_U5_Civics_Tel Med.indd 243 04/04/2024 10:17:08

సేతు భారతము – జాతీయ రహదారులలో సురక్షితమైన మరియు అవరోధంలేని ప్రయాణము కొరకు వంతెనలు నిర్మించుటకు సంబంధించిన పథకము 2016లో ప్రారంభించబడినది. 2019వ సంవత్సరములోగా అన్ని జాతీయ రహదారులలో రైల్వే లెవల్ క్రాసింగ్‌ల ఆటంకము లేకుండా చేయుటయే దీని ప్రథమ లక్ష్యము.

వేగ నియంత్రణ పరికరాలు: వీటిలో వాహనము ఎంత వేగముతో చలించుచున్నది అనే విషయాన్ని కనుగొనుటకు ఒక వరుసలో అమర్చబడిన సెన్సారులు ఉంటాయి. ఈ సెన్సారు పరికరాలు వాహనం నిర్ణయించబడిన వేగాన్ని అధిగమించినప్పుడు వాహనములోని ఇంజన్‌లోకి వెళ్ళే గాలి మరియు ఇంధనముల పరిమాణమును నియంత్రిస్తాయి. ఇది స్వయంగా వాహన వేగాన్ని తగ్గించుటతోబాటు ముందుగానే నిర్ణయించబడిన అధికవేగంతో వాహనం వెళ్ళడాన్ని నిరోధిస్తుంది.

వివిధ రకాల సమాచార సంజ్ఞలు: ప్రయాణికులకు కాంతి ఉద్గార డయోడ్ (LED) ద్వారా సమాచారమును సంజ్ఞల ద్వారా అందించుటయే దీని ఉద్దేశము. రహదారులలో ఏర్పడిన వాహన రద్దీ మరియు రాకపోకల అంతరాయము మొదలగు సమాచారములను రహదారులను ఉపయోగించే వాహనదారులకు తెలపడానికి ఇవి ఉపయోగపడుతాయి.



రహదారి భద్రతపై బ్రెజీలియా ప్రకటన: ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా నిర్వహింపబడిన రహదారి భద్రతకు సంబంధించిన రెండవ అతి పెద్ద ప్రపంచ మహానాడు. రహదారి భద్రతను అతి ముఖ్యమైనదిగా భావించి భారతదేశము, బ్రెజీలియా ప్రకటనలో 2015వ సంవత్సరమున సంతకం చేసినది. దీని మూలముగా ఇందులో సభ్యత్వం పొందిన వారందరూ ఈ దశాబ్దము చివరిలో రహదారి భద్రతను అభివృద్ధిపరచుటకు, రాకపోకల వలన ఏర్పడు మరణాలను తగ్గించుటకు కావలసిన మార్గములను ఏర్పరచుటకు వాగ్దానం చేయబడినది.

విద్యార్థుల యెడ రహదారి భద్రతకు సంబంధించిన అవగాహనను ఏర్పరచే ఉద్దేశముతో స్వచ్ఛ సేఫర్ (*Swachha Safer*) మరియు సురక్షిత యాత్ర (*Suvarshit Yatra*) అనే రెండు పుస్తకములను రహదారి రవాణా మరియు రహదారి మంత్రిత్వశాఖ వెలువరించియున్నది.

జీవితమును కాపాడే సంస్థ (Save LIFE Foundation): ఇది ఒక స్వతంత్ర్యమైన, లాభాపేక్షలేని, ప్రభుత్వేతర చారిటబుల్ ట్రస్ట్. ఇది భారతదేశమంతయూ రహదారి భద్రత మరియు అత్యవసర చికిత్స సదుపాయాన్ని మెరుగుపరుచుట కొరకు పనిచేయుచున్నది.

రహదారి భద్రత వారము

జాతీయస్థాయిలో రహదారి విధులను గురించి అవగాహనను కల్పించుట, రహదారిలో జరిగే ప్రమాదాలు కారణంగా ఏర్పడు ప్రాణాపాయాన్ని తగ్గించెడి ఉద్దేశాలతో అనుసరింపబడు వారమును రహదారి భద్రత వారము అంటారు. అంతేకాకుండా ఇది రహదారిని ఉపయోగించేవారికి రహదారి భద్రతా విధులను తెలియపరుస్తుంది. రహదారి భద్రతా అవగాహన వారము రవాణా మరియు రహదారి మంత్రిత్వశాఖచే ప్రారంభించబడినది. భారతదేశములో జాతీయ రహదారి భద్రతా

03_U5_Civics_Tel Med.indd 244 04/04/2024 10:17:08

వారము భారతదేశీయ భద్రతా కౌన్సిల్‌చే నిర్వహించబడుచున్నది. ఇది భద్రత, ఆరోగ్యము మరియు పర్యావరణ సమస్యలను గురించి ప్రజలను చైతన్యపరచుటకు ప్రభుత్వముచే ఏర్పరచబడిన సంస్థ. ప్రతి సంవత్సరము జనవరి నెల జాతీయ రహదారి భద్రతా వారము జరుపుకొంటున్నాము.

రహదారి భద్రతా చర్యల దశాబ్దం 2011 – 2020

ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో 2011 – 2020 వరకు గల10 సంవత్సరములు "రహదారి భద్రతా చర్యల దశాబ్దం" అని అధికార పూర్వకంగా ప్రకటించబడినది. రహదారులు మరియు వాహనాల భద్రతను మెరుగుపరుచుట, రహదారిని వినియోగించే వారి కృత్యములను అభివృద్ధిపరుచుట మరియు అత్యవసరకాల సేవలను వృద్ధిచేయుట ద్వారా ఈ దశాబ్దకాలంలో లక్షల మంది ప్రాణాలను కాపాడుటకు దోహదపడినది.



రెడ్‌క్రాస్ మరియు రెడ్‌క్రెసెంట్ సంఘముల అంతర్జాతీయ సమాఖ్య

క్రింది 10 ప్రతిపాదనలను ప్రతిపాదించినది.



ముగింపు

రహదారి రద్దీ ప్రమాదాలు ముందుగానే పసిగట్టగలిగినవి, కాబట్టి నివారించగలిగినవి. కావున, ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నిబంధనలు మరియు సంజ్ఞలను తప్పనిసరిగా పాటించాలి.

ముందుగా బయలుదేరు! నెమ్మదిగా నడుపు!!
సురక్షితంగా చేరుకో!!!

సారాంశము

- రహదారి భద్రత అనునది రహదారులలో ప్రయాణించు అందరి భద్రత మరియు రక్షణను గురించి ఉద్దేశించబడినది.
- రోడ్డు ప్రమాదములు వలన అవాంఛనీయ సంఘటనలు, ప్రాణ నష్టము లేదా తీవ్ర గాయముల ఫలితముగా జీవనాధారమును కోల్పోవడం జరుగుతున్నది.
- ట్రాఫిక్ సంకేతములు ట్రాఫిక్‌ను నియంత్రించుటకు, ప్రమాదాల గురించి హెచ్చరించుటకు మరియు రహదారి వినియోగదారులకు మార్గనిర్దేశం చేయుటకు ఏర్పరచబడినవి.
- నిర్బంధ సంకేతాలు, హెచ్చరిక సంకేతాలు మరియు సమాచార సంకేతాలు వంటి మూడురకాల ట్రాఫిక్ సంకేతములు కలవు.
- రహదారి నియంత్రణ సంబంధిత నియమములు జూలై 1, 1989 నుండి అమలులోనికి వచ్చింది.
- రహదారి రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ రహదారి విపత్తులను అరికట్టుటకు పలు చర్యలను చేపడుతున్నది.
- రహదారి భద్రతా వ్యవస్థను, నియమాలు మరియు నిబంధనలపై అవగాహనలను బలోపేతం చేయుటకు రహదారి రవాణాశాఖ మరియు రహదారి మంత్రిత్వశాఖచే ప్రతి సంవత్సరము రహదారి భద్రతా వారం కొనియాడబడుచున్నది.

03_U5_Civics_Tel Med.indd 245 04/04/2024 10:17:09

పదకోశము		
ప్రయాణీకులు	ప్రయాణం చేయు ప్రజలు	Commuters
ప్రకటనా ఫలకాలు	ప్రకటనలు ప్రదర్శించెడి ఫలకం	Billboard
గాబరా	ఆందోళన చెందడం	Panic
అపాయము	ప్రమాదకరము / దుస్సాహసం	Hazard
తప్పనిసరి	తప్పనిసరియైన	Mandatory
ద్విచక్రవాహనపు వెనుక సీటు	ద్విచక్రవాహనములో చోదకుని వెనుక స్థలం	Pillion
రద్దీ	ఎక్కువ వాహనాలు గుమికూడడం	congestion



C8UK3

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. ఎరుపు రంగు దీపము వద్ద _____ .
   అ) రహదారిలో రద్దీలేకుండినట్లైచే నీవు వెళ్ళవచ్చు.
   ఆ) ఆగి మరియు పచ్చరంగు దీపం మారువరకు వేచియుండవలెను.
   ఇ) మీ స్నేహితుని యొక్క మౌఖిక సందేశమునకు త్వరగా సమాధానము పంపవచ్చు.
   ఈ) చరవాణి పిలుపును గమనించవచ్చు.
2. పాదచారులు రహదారిని _____ వద్ద మాత్రమే దాటవలెను.
   అ) ఎక్కడైనా ఆ) సిగ్నల్స్
   ఇ) జీబ్రా క్రాసింగ్ ఈ) ఏవియూ కావు
3. రహదారి భద్రతా వారము ప్రతి సంవత్సరము _____ మాసమునందు జరుపబడును.
   అ) డిసెంబర్ ఆ) జనవరి
   ఇ) మార్చి ఈ) మే
4. అత్యవసర సమయములో ఆంబులెన్సు సేవ కొరకు _____ సంఖ్యకు ఫోన్ కాల్ చేయవలెను.
   అ) 108 ఆ) 100 ఇ) 106 ఈ) 101
5. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలేవి?
   అ) అతి వేగము
   ఆ) మద్యపానము సేవించి వాహనాలు నడుపుట
   ఇ) చోదకుని ఏకాగ్రత లోపము
   ఈ) పైవన్నియూ
6. ట్రాఫిక్ గుర్తులలోని మొదటి విభాగము _____
   అ) నిర్బంధ గుర్తులు ఆ) హెచ్చరిక గుర్తులు
   ఇ) సమాచార గుర్తులు ఈ) పైవేవియూకావు
7. సేతు భారతము అను కార్యక్రమము ప్రారంభము చేయబడిన సంవత్సరము _____
   అ) 2014 ఆ) 2015 ఇ) 2016 ఈ) 2017
8. ABS యొక్క విస్తరణ _____
   అ) యాంటి బ్రేక్ స్టార్ట్
   ఆ) యానువల్ బేస్ సిస్టమ్
   ఇ) యాంటీ లాకింగ్ బ్రేక్ సిస్టమ్
   ఈ) పైవేవియూ కావు
9. రహదారి వంపుల వద్ద మరొక వాహనమును దాటుటకు _____
   అ) అనుమతి గలదు
   ఆ) అనుమతిలేదు
   ఇ) జాగ్రత్తగా దాటుటకు అనుమతి కలదు
   ఈ) మన ఇష్టము

03_U5_Civics_Tel Med.indd 246 04/04/2024 10:17:09

10. ఆంబులెన్సు వచ్చునప్పుడు _____
   అ) వ్యతిరేక దిశలో వాహనములు లేనిచో అధిగమించుటకు అనుమతించవచ్చు.
   ఆ) ఎటువంటి ముఖ్యత్వము ఇవ్వవలసిన అవసరములేదు.
   ఇ) మన వాహనములను రోడ్డు ప్రక్కగా నడిపించి ఆంబులెన్సుకు దారి ఇవ్వవలెను.
   ఈ) ఆంబులెన్సుకు వెనుక అతివేగముగా కొనసాగవలెను.

II. ఖాళీలను పూరింపుము.

1. వాహనములు ఎల్లప్పుడు _____ వైపు నడపవలెను.
2. _____ ఆకారములో తప్పనిసరి గుర్తులు ప్రదర్శించబడును.
3. _____ వాహన వేగమును నియంత్రించును.
4. అతి వేగము _____ కు ప్రమాదము.
5. నాలుగు చక్రముల వాహనాలలో _____ ధరించుట, ద్విచక్ర వాహనములలో _____ ధరించుట చట్టరీత్యా తప్పనిసరి.

III. జతపరుచుము.

1. కాలుష్య నియంత్రణ ధృవపత్రము	– జీబ్రాక్రాసింగ్
2. క్రొత్త కారుకు ఒకేసారి చెల్లించు పన్ను	– రహదారి భద్రతను తెలియజేయు బొమ్మల పుస్తకము
3. పాదచారి	– 6 మాసములు
4. బ్రెజీలియా ప్రకటన	– 15 సంవత్సరములు
5. స్వచ్ఛ సేఫర్	– అంతర్జాతీయ సమావేశము

IV. తప్పా? ఒప్పా? తెల్పుము.

1. ప్రమాదములకు రోడ్లు మాత్రమే కారణమగును.
2. వెళ్ళే మార్గమును మార్చుటకు ముందుగా, వాహన దర్పణమునందు సరిచూడవలెను.
3. ప్రకాశించుచున్న పసుపు రంగు సిగ్నల్ నిదానముగా మరియు జాగ్రత్తగా వెళ్లవలెనని సూచించును.
4. ద్విచక్ర వాహనములో చోదకునికి వెనుక ఒకరిని మాత్రమే అనుమతిస్తారు.
5. రహదారులు మానవుని యొక్క దారుణమైన ఆవిష్కరణలో ఒకటి.

V. ఈ క్రింది వాక్యములను అనుసరించి సరియైన జవాబును చేయుము.

1. క్రింది వాక్యములలో సరికానివి ఏవి?
   i) ముందు పోవుచున్న వాహనమునకు సరియైన దూరమును పాటించవలెను.
   ii) వేగ పరిమితిని పాటించాలి మరియు దానిని అధిగమించరాదు.
   iii) వాహనమును నడుపునపుడు సీటు బెల్ట్ ధరించవలసిన అవసరములేదు.
   iv) వంపులలోను మరియు మలుపులలోను వేగమును తగ్గించవలసిన అవసరములేదు.
   అ) i, iii మాత్రమే ఆ) ii, iv మాత్రమే
   ఇ) i, ii మాత్రమే ఈ) iii, iv మాత్రమే
2. **కథనము** – మద్యమును సేవించి వాహనములను నడుపుట ప్రమాదములకు కారణము.
   కారణము – మత్తు వలన కంటి చూపుకు బాధింపు కలుగును.
   అ) కథనము సరియైనది మరియు కారణము కథనమునకు సరియైన వివరణ.
   ఆ) కథనము సరియైనది మరియు కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.
   ఇ) కథనము సరికాదు; కారణము సరి.
   ఈ) రెండునూ సరికావు.
3. **కథనము** – రహదారి గుర్తులను సులభముగా అర్థము చేసుకొనవచ్చు.
   కారణము – అవి చాలా వరకు చిత్రరూపములో నున్నవి.

03_U5_Civics_Tel Med.indd 247 04/04/2024 10:17:09

అ) కథనము సరియైనది; కారణము సరి కాదు.

ఆ) కథనము మరియు కారణము రెండూ సరి; మరియు కారణము కథనము యొక్క సరియైన వివరణ.

ఇ) కథనము సరికాదు; కాని కారణము సరి.

ఈ) కథనము, కారణము సరి; కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.

4. క్రింద ఇవ్వబడిన రహదారి భద్రతా నియమాలలో సరికానివి గుర్తించుము.

అ) వంపుల వద్ద వేగము తగ్గించవలెను.

ఆ) వేగపరిమితిని పాటించవలెను.

ఇ) వాహనమును నడుపునపుడు చరవాణిని ఉపయోగించుము.

ఈ) రోడ్ల మీద నడవడం నివారించండి.

5. క్రింది గుర్తులు దేనిని సూచించును? వ్రాయండి.

	
	
	
	
	
	

VI. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానమునిమ్ము.

1. రహదారి భద్రతను నీవు ఏవిధంగా నిర్ధారిస్తావు?
2. మనకు రహదారి భద్రత ఎందుకు చాలా ముఖ్యము?
3. రోడ్డు ప్రమాదముల ప్రత్యక్ష పరిణామాలేమిటి?
4. ట్రాఫిక్ లైట్ల గుర్తులను గీచి వాటి అర్థములను తెలుపుము.
5. రహదారి భద్రతపై బ్రెజీలియా ప్రకటనను వ్రాయుము.
6. రహదారి భద్రతా వారము జరుపు లక్ష్యమేమి?
7. ఏవేని నాలుగు ట్రాఫిక్ నియమాలను వ్రాయుము.
8. మద్యసేవనం వాహనం నడుపుటను ఏవిధంగా ప్రభావితం చేయును?

VII. క్రింది వాటికి వివరముగా జవాబులిమ్ము.

1. రోడ్డు ప్రమాదములకు దోహదపడు కారణములను వివరించుము.
2. రోడ్డు ప్రమాదములను నివారించడానికి భారతదేశ ప్రభుత్వము చేపట్టు చర్యలను వివరింపుము.
3. రోడ్డు ప్రమాద నివారణా చర్యలను తెలుపుము.

VIII. అత్యున్నత ఆలోచనా ప్రశ్న

1. రాత్రి వేళలో ద్విచక్ర వాహనము నడుపుటకు కావలసినవి ఏవి?
2. చోదకుని అలసటను తగ్గించు కొన్ని పద్ధతులను జాబితాపరచుము.

IX. ప్రాజెక్టు కృత్యము

1. పిల్లలు పాటించవలసిన ప్రాథమిక రహాదారి భద్రతా నియమాలను జాబితా చేయుము.
2. రోడ్డు భద్రతా పద్ధతులను ప్రదర్శించుము.
3. రోడ్డు భద్రతా అవగాహనకు పాకెట్ గైడును తయారుచేసి పాఠశాలలో పంపిణీ చేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. The Motor Vehicles Act, 1988
2. The Tamil Nadu Motor Vehicles Rules, 1989
3. Ministry of Road Transport & Highways, Government of India
4. తమిళనాడు ప్రభుత్వ రవాణా శాఖ ప్రచురించిన ద్విచక్ర వాహన చోదకుల రహదారి భద్రతా గైడు

అంతర్జాల వనరులు

1. http://tnsta.gov.in
2. http://parivahan.gov.in
3. www.tn.gov.in>tnmvr1989

03_U5_Civics_Tel Med.indd 248 04/04/2024 10:17:10

అధ్యాయము - 6

రక్షణ మరియు విదేశాంగ విధానము



అభ్యసన లక్ష్యాలు

ఈ పాఠ్యభాగము ద్వారా విద్యార్థులు క్రింది విషయములను తెలుసుకొందురు.

- భారత సాయుధ దళాలు
- పారామిలిటరీ రక్షణ దళాలు
- భారతదేశ విదేశాంగ విధానము
- పొరుగు దేశాలతో భారతదేశ సంబంధాలు

28GSX

I. రక్షణ

పరిచయము

భారతదేశము శాంతికాముక దేశము. సాధారణముగా భారతదేశము తన పొరుగు దేశాలతో మంచి సంబంధాలను కొనసాగిస్తున్నది. అదే సమయములో, సరిహద్దులను, విదేశీ దాడులు నుండి రక్షించడానికి భారతదేశము తన భద్రతా వ్యవస్థను బలపరచుకొన్నది. కాబట్టి భారత ప్రభుత్వము రక్షణ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. ఈ పాఠములో భారతదేశములోని వివిధ భద్రతా దళాల గురించి తెలుసుకొందాము.

రక్షణ వ్యవస్థ అవసరము

ప్రతి దేశము యొక్క రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి దాని జాతీయ భద్రత చాలా అవసరము. ఇది దేశ శాంతికి, ప్రగతికి చాలా ముఖ్యమైనది.

భారతీయ రక్షణరంగ సేవలు

భారతదేశ రాష్ట్రపతి అధ్యక్షుడిగా మన దేశ రక్షణ వ్యవస్థ అధ్యక్షుడిగా అత్యున్నత స్థానాన్ని కలిగి ఉన్నారు. అతను భారత సాయుధ దళాల ప్రధాన దళపతిగా వ్యవహరించును.

భారతదేశములో రక్షణ దళముల విభాగములు

భారత సాయుధ దళాలు – సాయుధ దళాలు దేశ సైనిక దళం, నౌకా దళం, వైమానిక దళం మరియు కోస్ట్‌గార్డ్‌లతో కూడిన ప్రధాన విభాగాలుగా ఉన్నాయి. ఇది రక్షణ మంత్రిత్వశాఖ క్రింద పనిచేస్తున్నాయి.

పారామిలిటరీ రక్షణ దళాలు – అస్సాం రైఫిల్స్ మరియు ప్రత్యేక సరిహద్దు దళం పారామిలిటరీ దళాలు.

కేంద్ర సాయుధ పోలీస్ దళాలు – BSF, CRPF, ITBP, CISF మరియు SSB కేంద్ర సాయుధ పోలీస్ దళాలు. ఇవి కేంద్ర హోంమంత్రిత్వశాఖ క్రింద పనిచేయును. CAPF దళాలు వారికి కేటాయించిన విధముగా సైన్యము మరియు పోలీస్ శాఖలతో కలిసి పనిచేయుచున్నవి.

03_U6_Civics_Tel Med.indd 249 04/04/2024 10:17:32

భారత సాయుధ దళాల గౌరవార్థం భారత ప్రభుత్వము జాతీయ యుద్ధ స్మారక చిహ్నమును (canopy) న్యూఢిల్లీలోని ఇండియాగేట్ ప్రక్కన 40 ఎకరాల విస్తీర్ణములో నిర్మించినది. యుద్ధములలో దేశము కొరకు ప్రాణత్యాగం చేసిన భారత సైనికుల పేర్లను స్మారక చిహ్నము గోడలపైన లిఖించుదురు.



భారత సాయుధ దళాలు

సైనికదళము



భారత సైనిక దళము, ప్రపంచములోనే అతిపెద్ద స్వచ్ఛంధ సైనిక వ్యవస్థ. దీనికి అధ్యక్షుడు జనరల్ (COAS). నాలుగు నక్షత్రాల హోదా కలిగిన సైనిక దళపతి. జాతీయ భద్రత, జాతీయ సమైక్యత, విదేశీ ఆక్రమణల నుండి దేశ రక్షణ, అంతర్గత రక్షణ మరియు దేశ సరిహద్దులలో శాంతి భద్రతలను కాపాడుకోవడం భారత సైన్యము యొక్క ప్రధాన విధులు. ఇది ప్రకృతి విపత్తు మరియు మానవ ప్రమేయ విపత్తు సమయాల్లో మానవీయతా సహాయక చర్యలను కూడా చేపట్టును. భారత సైన్యము "రెజిమెంట్" అనే సంస్థాగత అమరికను కలిగి ఉన్నది. ఇది కార్యాచరణ కొరకు భౌగోళికంగా ఏడు సైనిక శాఖలుగా విభజించబడియున్నది.

భారత నౌకాదళము

దేశము యొక్క తీరప్రాంతములను రక్షించుట నౌకాదళము యొక్కముఖ్య ఉద్దేశము. ఇంకను దేశము యొక్క ఇతర దళాలతో కలిసి భారత భూభాగము, ప్రజలు, సముద్ర సరిహద్దు రక్షణకు వ్యతిరేకముగా బెదిరింపులు, ఆక్రమణలను నిరోధించుట మొదలైన పనులను చేపట్టును. ఇది అడ్మిరల్ అని పిలువబడే నాలుగు నక్షత్రముల హోదా కలిగిన నౌకాదళపతిచే నిర్వహించబడును. ఇందులో మూడు నౌకాదళ విభాగములు కలవు.

వైమానిక దళము

భారత సాయుధ దళములో వాయుదళాలను భారత వైమానిక దళము అంటారు. ఇది భారత గగన తలమును రక్షించును.సాయుధ పోరాట సమయములో వైమానిక యుద్ధము చేయడం దీని ప్రాథమిక ఉద్దేశం.



దీనికి ఏర్ చీఫ్ మార్షల్ అనే నాలుగు నక్షత్రాల హోదా కలిగిన వైమానిక దళ కమాండర్ మార్గనిర్దేశము చేస్తారు. ఇది ఏడు రెజిమెంట్లను కలిగినది.

భారతీయ తీరప్రాంత రక్షకదళము (ICG)

భారత పార్లమెంటు యొక్క 1978 వ సంవత్సర తీరప్రాంత రక్షకదళ చట్ట ప్రకారము, భారతీయ స్వాతంత్ర్య సాయుధ దళముగా తీరప్రాంత రక్షక దళము 1978లో స్థాపించబడినది. ఇది రక్షణ మంత్రిత్వశాఖ క్రింద పనిచేయుచున్నది. ఈ దళము మత్స్యశాఖ, కస్టమ్స్ శాఖ, కేంద్ర – రాష్ట్ర రక్షక దళముల సహకారముతో పనిచేస్తుంది.

పారామిలిటరీ భద్రతా దళములు

అంతర్గత భద్రతను నిర్వహించడానికి, తీరప్రాంతాన్ని రక్షించడానికి మరియు సైన్యానికి

03_U6_Civics_Tel Med.indd 250 04/04/2024 10:17:33

సహాయపడటానికి ఉపయోగించే బలగాలను పారామిలిటరీ దళాలు అంటారు. రైలు నిలయములు, చమురు క్షేత్రాలు, శుద్ధి కర్మాగారాలు మరియు సున్నితమైన ప్రాంతాలను రక్షించడానికి ఉపయోగపడుతుంది. ప్రకృతి మరియు మానవ విపత్తుల నుండి ప్రజలను రక్షించడానికి ఈ దళాలు పనిచేయుచున్నవి.

ఫీల్డ్ మార్షల్ – ఐదు నక్షత్రాల హోదా కలిగిన జనరల్, భారత సైన్యములో అత్యున్నత పదవి.
సామ్ మానక్షా భారతదేశపు మొదటి ఫీల్డ్ మార్షల్.



కె.యం. కరియప్ప రెండవ ఫీల్డ్ మార్షల్.



భారత వైమానిక దళములో ఐదు నక్షత్రాల హోదా కలిగిన మార్షల్ పదవికి పదోన్నతి పొందిన మొదటి మరియు ఒకే అధికారి **అర్జున్ సింగ్.**



1758 వ సంవత్సరములో ప్రారంభించబడిన "మద్రాసు రెజిమెంట్" భారత సైన్యములో అతి ప్రాచీన కాల్బల దళ శాఖలో ఒకటి. ఈ రెజిమెంట్ తమిళనాడు రాష్ట్రం ఉదగమండలములో డెల్లింగ్‌టన్ అను ప్రదేశములో ఏర్పరచబడినది.



1962 లో జరిగిన చైనా–ఇండియా యుద్ధము సైనిక అధికారుల సంఖ్యను మెరుగుపరుచు ఆవశ్యకతను గుర్తించినది. భారత అత్యవసర సైనిక కమిషన్ అధికారులకు శిక్షణ ఇవ్వడానికి పూణె మరియు చెన్నైలలో అధికారుల శిక్షణా పాఠశాలలు (OTS) స్థాపించబడ్డాయి. 1998, జనవరి 1 నుండి ఈ పాఠశాలల పేరు అధికారుల శిక్షణా అకాడమి (OTA) గా మార్చబడింది.



శాంతి సమయాలలో ఈ పారామిలటరీ దళాలు అంతర్జాతీయ సరిహద్దులను రక్షించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. అవి:

i) అస్సాం రైఫిల్స్ (AR)
ii) ప్రత్యేక సరిహద్దు దళము (SFF)

అస్సాం రైఫిల్స్ (AR)

అస్సాంలో 1835వ సంవత్సరము బ్రిటీషువారు ఈ దళమును సృష్టించారు. ఇది "కచ్చర్ లెవీ" అని పిలువబడు సేన(సైనిక శిక్షణ పొందిన ప్రజాదళము) అగును. ప్రస్తుతము ఇందులో 46 దళములు కలవు. ఇది హోంమంత్రిత్వశాఖ క్రింద పనిచేయును.

ప్రత్యేక సరిహద్దు దళము (SFF)

ప్రత్యేక సరిహద్దు దళము ఒక పారామిలటరీ దళమగును. ఇది 1962లో ఏర్పరచబడినది. ఇది సైనిక ఇంటలిజెన్స్ బ్యూరో యొక్క ప్రత్యేక పర్యవేక్షణలో ఉండెను. తరువాత ఇది ఇంటలిజెన్స్ ఏజెన్సీ ఆఫ్ ఇండియా యొక్క పరిశోధన మరియు విశ్లేషణ విభాగము క్రింద పనిచేస్తోంది.

1025 లో (సా.శ), తమిళనాడుకు చెందిన చోళరాజు మొదటి రాజేంద్రచోళుడు ఆగ్నేయ ఆసియాలోని శ్రీవిజయపై నావికాదళ యాత్రను ప్రారంభించారు. ప్రస్తుతము కేదా అని పిలువబడే కడారం ప్రాంతమును జయించెను. శ్రీవిజయపై మొదటి రాజేంద్రచోళుని సముద్రాంతర యుద్ధము భారత చరిత్రలో అత్యంత ముఖ్యమైన సంఘటనలలో ఒకటిగా పరిగణింపబడుతుంది.



కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (CAPF)

హోం మంత్రిత్వ శాఖలోని ఐదు పారా మిలిటరీ దళాలను గందరగోళం లేకుండా గుర్తించుటకుగాను, 2011 మార్చి నుండి కేంద్ర సాయుధ పోలీసు బలగాలుగా పేరు మార్చబడెను.

i) కేంద్ర రిజర్వు పోలీసు దళము (CRPF)

03_U6_Civics_Tel Med.indd 251 04/04/2024 10:17:34

ii) ఇండో–టిబెటన్ సరిహద్దు దళము (ITBP)
iii) సరిహద్దు భద్రత దళము (BSF)
iv) కేంద్ర పారిశ్రామిక భద్రత దళము (CISF)
v) స్పెషల్ సర్వీస్ బ్యూరో (SSB)

కేంద్ర రిజర్వు పోలీసు దళము (CRPF)

రాజ్యాంగము యొక్క ఆధిపత్యాన్ని స్థాపించడం, జాతీయ సమగ్రతను కాపాడటం, సామాజిక సారూప్యాన్ని మరియు అభివృద్ధిని పెంపొందించుటకు, చట్టము, క్రమశిక్షణ మరియు అంతర్గత దేశ భద్రతను సమర్థవంతముగా నిర్వహించడానికి భారత ప్రభుత్వానికి సహాయపడుట దీని ముఖ్య ఉద్దేశ్యము. CRPF నందలి ఒక ప్రత్యేక దళము ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్. అల్లర్లు, రద్దీ, నియంత్రణ, ప్రమాదాలు మొదలగు అవాంఛనీయ పరిస్థితులలో ఈ ర్యాపిడ్ ఫోర్స్‌ను సేవలకు ఉపయోగిస్తారు.

ఇండో – టిబెటిన్ సరిహద్దు దళము (ITBP)

ఇది సరిహద్దులో కాపలాకాసే రక్షక దళము. ఈ దళము ఎత్తైన ప్రదేశాల కార్యకలాపాలలో ప్రత్యేకత కలిగియున్నది. ఇండియా – చైనా సరిహద్దు ప్రాంతములు, లడాక్ నుండి అరుణాచలప్రదేశ్ వరకు గల సరిహద్దు ప్రాంతమును రక్షించు విధులలో ఇది పని చేయుచున్నది.

జాతీయ విద్యార్థుల దళం (NCC)

జాతీయ విద్యార్థుల దళం అనేది సైనిక దళం, నౌకాదళం మరియు వైమానిక దళాలతో కూడిన త్రివిధ సేవా సంస్థ. ఈ సంస్థ దేశములోని యువతను క్రమశిక్షణ మరియు మంచి దేశభక్తిగల పౌరులుగా మార్చడములో నిమ్నగమై ఉంది. జాతీయ విద్యార్థుల దళం ఒక స్వచ్ఛంద సంస్థ. ఇది భారతదేశమంతటా ఉన్నత పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలనుండి విద్యార్థులను చేర్చుకొని, చిన్న ఆయుధాలు మరియు కవాతులలో విద్యార్థులకు ప్రాథమిక సైనిక శిక్షణను అందిస్తుంది.

సరిహద్దు భద్రతా దళము (BSF)

ఇది భారతదేశము యొక్క సరిహద్దు రక్షక దళము. శాంతి సమయాలలో భారత భూభాగ సరిహద్దును రక్షించుట మరియు దేశీయ నేరాలను నివారించుట మొదలైన విధులను నిర్వహించును.

కేంద్ర కార్మిక భద్రతా దళము (CISF)

కేంద్ర కార్మిక భద్రతా దళము 1969, మార్చి 10వ తేది భారత పార్లమెంటు చట్టముచే ఏర్పరచబడినది. ముఖ్యమైన ప్రభుత్వ భవనముల భద్రత, ఢిల్లీ మెట్రో భద్రత మరియు విమాన నిలయాల భద్రత దీని యొక్క ముఖ్యమైన విధులు.

స్పెషల్ సర్వీస్ బ్యూరో /సశస్త్ర సీమాబల్(SSB)

ఇవి ఇండియా – నేపాల్ మరియు ఇండియా – భూటాన్ సరిహద్దులను రక్షించు సరిహద్దు సాయుధ దళములు.

15 జనవరి	-	సైనిక దినోత్సవము
1 ఫిబ్రవరి	-	సముద్రతీర రక్షకదళ దినోత్సవము
10 మార్చి	-	కేంద్ర కార్మిక భద్రతాదళ దినోత్సవము
7 అక్టోబర్	-	తక్షణ చర్యాదళ దినోత్సవము
8 అక్టోబర్	-	వైమానిక దళ దినోత్సవము
4 డిసెంబర్	-	నౌకాదళ దినోత్సవము
7 డిసెంబర్	-	సాయుధ దళాల పతాక దినోత్సవము

హోమ్‌గార్డు

ఇండియన్ హోమ్‌గార్డు ఒక స్వచ్ఛంద దళము. ఇది భారత పోలీసుశాఖకు సహాయకారిగా కూడా విధులను నిర్వహిస్తుంది. ఈ దళ సభ్యులు సమాజము నుండి వివిధ రంగాల పారిశ్రామిక నిపుణులు, కళాశాల విద్యార్థులు, వ్యవసాయ మరియు పారిశ్రామిక కార్మికులు నుండి నియమించబడుదురు. వారు సమాజ అభివృద్ధి కొరకు తమ విశ్రాంతి సమయమును కేటాయించుదురు. 18 నుండి 50 సంవత్సరముల వయస్సు గల

03_U6_Civics_Tel Med.indd 252 04/04/2024 10:17:34

భారత పౌరులు హోమ్‌గార్డ్స్‌లో చేరుటకు అర్హత కలిగియుందురు. హోమ్‌గార్డులో చేరే సభ్యులు 3 నుండి 5 సంవత్సరములు పదవిలో కొనసాగుదురు.

మన దేశమును రక్షించుటకు, భారత సాయుధ దళాలు ఎల్లప్పుడూ సిద్ధముగా ఉండును. దేశ సేవ కొరకు, దేశ భద్రత కొరకు యువకులు స్వచ్ఛందముగా ముందుకొచ్చి సైన్యములో చేరవలెను. యువకులను విధులలో చేర్చుకొనుటకు రక్షణ రంగము సిద్ధముగా ఉన్నది. దేశమునకు సేవచేయు సందర్భమును ఏర్పరచుకొనుట ప్రతి ఒక్క పౌరుని బాధ్యత.

II. భారతదేశ విదేశాంగ విధానము

ఒక సార్వభౌమ దేశము ప్రపంచములోని ఇతర దేశాలతో ఎలా మెలగాలో నిర్వచించు రాజకీయ లక్ష్యాలను విదేశీ విధానము అంటారు. ఇది దేశ ప్రజల శ్రేయస్సు మరియు ఆర్థిక వ్యవస్థను కాపాడడానికి ప్రయత్నిస్తుంది. మన దేశము యొక్క విదేశాంగ విధానము కొన్ని సిద్ధాంతాలు మరియు కార్యాచరణ ప్రణాళికలను కలిగియున్నది. భారతదేశ విదేశాంగ విధానము దాని వలసవాద దౌర్భల్యత నుండి రూపొందింది.

భారతదేశ విదేశాంగ విధానము యొక్క సిద్ధాంతములు

- దేశ సంక్షేమాన్ని కాపాడుట
- ప్రపంచ శాంతిని సాధించడం
- నిరాయుధీకరణ
- వలసవాదము, జాతి వివక్ష మరియు సామ్రాజ్య వాదాన్ని తొలగించడం
- మిత్రదేశముల సంఖ్యను పెంచుకొనుట
- ఆర్థిక అభివృద్ధిని సాధించుట

పంచశీల

స్వాతంత్ర్య భారతదేశపు మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, భారతదేశ విదేశాంగ విధానానికి రూప శిల్పి. నెహ్రూ ప్రపంచ శాంతికి మద్దతుదారునిగా ఉన్నందున తన విదేశాంగ విధాన ప్రణాళికలలో ప్రపంచ శాంతికి ముఖ్యమైన స్థానాన్ని కల్పించారు. శాంతి కొరకు పంచశీల అను ఐదు సిద్ధాంతములను రూపొందించెను. అవి:

1. ప్రతి దేశము ఇతర దేశముల సరిహద్దును, సార్వభౌమత్వమును గౌరవించుట.
2. ఒక దేశము ఇతర దేశములపై దురాక్రమణ చేయరాదు.
3. ఇతర దేశముల అంతరంగిక వ్యవహారములలో జోక్యము చేసుకొనరాదు.
4. పరస్పర శ్రేయస్సు కొరకు సమానత్వము మరియు సహకారమును కలిగియుండుట.
5. ప్రపంచ శాంతికి సహకరించుట.

అలీన విధానము

అలీన విధానము అను పదమును వి.కె.కృష్ణమేనన్ అనునతడు రూపొందించారు. అలీన విధానము భారత విదేశాంగ విధానములో ముఖ్యమైన అంశముగా యున్నది. రెండవ ప్రపంచ యుద్ధము తరువాత ఏర్పడిన అమెరికా మరియు రష్యా నేతృత్వములోని సైనిక కూటమిలో చేరకుండా విదేశీ వ్యవహారాలలో జాతీయ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టడం అలీన విధాన లక్ష్యము. అలీన విధానము అనునది తటస్థము కాదు, సహకరించుటయూ కాదు. అలీన విధానము అనునది ఏదైన సైనిక కూటమి (అమెరికా / రష్యా)లో చేరకుండా అంతర్జాతీయ సమస్యలను శాంతియుతముగా తీర్మానించు వైఖరిని సూచించును.

అలీన విధానము యొక్క వ్యవస్థాపక నాయకులు: భారతదేశానికి చెందిన జవహర్‌లాల్ నెహ్రూ, యుగోస్లేవియాకు చెందిన టిటో, ఈజిప్టుకు చెందిన నాజర్, ఇండోనేషియాకు చెందిన సుకర్నో, ఘనాకు చెందిన క్వామే కుమారా.

03_U6_Civics_Tel Med.indd 253 04/04/2024 10:17:34



నెల్సన్ మండేలా – మండేలా ఆఫ్రికా జాతీయ కాంగ్రెస్ యొక్క (దక్షిణ ఆఫ్రికా) అధ్యక్షుడిగా వ్యవహరించెను. ఇతడు జాతి వివక్షతకు వ్యతిరేకముగా దృఢమైన పోరాటము చేసిన యోధుడు. వర్ణ వివక్ష అనునది జాతి వివక్ష యొక్క వికృత రూపము. ఇది మానవతావాదానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. జాతి వివక్ష మరియు అన్ని రకాల జాత్యహంకారానికి వ్యతిరేకముగా భారతదేశము పోరాడినది. 1990 లో దక్షిణ ఆఫ్రికాలో జాతి వివక్ష విధానము ముగియడము భారత విదేశాంగ విధానము యొక్క గొప్ప ఘనత.

ఇరుగు పొరుగు దేశాలతో భారతదేశ స్నేహసంబంధాలు

ఇరుగు పొరుగు దేశాలతో భారతదేశము యొక్క స్థానము ప్రత్యేకమైనది. భారతదేశము ఎల్లప్పుడూ అంతర్జాతీయ మరియు ప్రాంతీయ దేశాలతో సహకారం కలిగియుండును. దేశాల మధ్య సహకారముతో సమస్యలను శాంతియుతముగా పరిష్కరించవచ్చని భారతదేశము విశ్వసిస్తుంది. భారతదేశ విదేశాంగ విధానము స్నేహాన్ని రూపొందించుకోవడం, పొరుగువారితో సహకరించడం అనే సిద్ధాంతముపై ఆధారపడి ఉంటుంది.

పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, చైనా, భూటాన్, బంగ్లాదేశ్ మరియు మయన్మార్‌లతో భారతదేశము భూసరిహద్దును పంచుకొంటున్నది. శ్రీలంకతో సముద్ర సరిహద్దును పంచుకొంటున్నది.

సువిశాలమైన భారతదేశము క్రింది దేశాలతో సరిహద్దును పంచుకొంటున్నది.

- వాయువ్యము – పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్
- ఉత్తరము – చైనా, నేపాల్, భూటాన్
- తూర్పు – బంగ్లాదేశ్
- తూర్పు ప్రాచ్యము – మయన్మార్
- ఆగ్నేయము – శ్రీలంక
- నైరుతి – మాల్దీవులు



ఇరుగు పొరుగు దేశములతో ప్రాథమిక సిద్ధాంతము

ఈ విధానము భారత విదేశాంగ విధానములో ఒక విభాగము. ఇది భారతదేశ పొరుగు దేశాలతో సంబంధాలను మెరుగుపరచడానికి తీవ్రమైన దృష్టిచూపుతున్నది. భారతదేశము పొరుగు దేశాలకు వనరులు, సాధనాలు మరియు శిక్షణ రూపములో సహాయాన్ని అందిస్తోంది. వస్తువులు, ప్రజలు, శక్తి, మూలధనము మరియు సమాచారము యొక్క పరస్పర మార్పిడిని ప్రోత్సహించడానికి మరింత అనుసంధానము మరియు సమన్వయం అందించబడుతున్నది.

తూర్పు పనితీరు యొక్క సూత్రము

ఆగ్నేయ ఆసియా భారతదేశము యొక్క ఈశాన్యము నుండి ప్రారంభమగు మయన్మార్ భారతదేశము మరియు ఆగ్నేయ ఆసియా సహకార దేశాల (ASEAN) మధ్య ఒక వంతెనగా అమరియున్నది. ఈ విధానము యొక్క లక్ష్యము ఆసియాలో అంతర్భాగముగా ఉండటం మరియు ఇండోపసిఫిక్ ప్రాంతంలో స్థిరమైన మరియు బహుపాక్షిక సమానత్వము నిర్ధారించడము.

03_U6_Civics_Tel Med.indd 254 04/04/2024 10:17:35

భారతదేశము తన పొరుగుదేశములతో క్రింది సాధారణ ఆర్థిక విధానాలతో చురుకుగా నిమగ్నమై ఉంది.

సార్క్ (SAARC)

ప్రాంతీయ సహకారములో భారతదేశము విశ్వాసము కలిగియున్నది. దక్షిణ ఆసియా దేశాల మధ్య సోదర బంధాలు, సహకారము మరియు శాంతియుత సహకారాన్ని ప్రోత్సహించడానికి దక్షిణ ఆసియా దేశాల ప్రాంతీయ సమాఖ్య (సార్క్) స్థాపించబడినది. సార్క్‌నందు 8 సభ్యదేశములు ఉన్నవి. అవి: 1. భారతదేశము 2. బంగ్లాదేశ్ 3. పాకిస్తాన్ 4. నేపాల్ 5. భూటాన్ 6. శ్రీలంక 7. మాల్దీవులు 8. ఆఫ్ఘనిస్తాన్

బి.సి.ఐ.ఎం (BCIM)

ఇది బంగ్లాదేశ్, చైనా, ఇండియా మరియు మయన్మారు యొక్క ఆర్థిక రవాణా, శక్తి మరియు టెలీకమ్యూనికేషన్‌లలో పరస్పర సహకారం కోసం ఆర్థిక మండళ్ళ ఏర్పాటుకు సహకరిస్తుంది.

బిమ్స్‌టెక్ (BIMSTEC)

ఇది బంగాళాఖాతము యొక్క బహుముఖ సాంకేతిక మరియు ఆర్థిక భాగస్వామ్యము కోసం ఏర్పరచిన ప్రయత్నము అగును. సాంకేతిక, ఆర్థిక సహకారము, దేశీయ వాణిజ్యము మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను బలోపేతము చేయడం మరియు అభివృద్ధిపరచడము దీని ముఖ్య ఉద్దేశము. సభ్యదేశములు బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, భూటాన్ మరియు నేపాల్.

బిబిఐఎన్(BBIN)

బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్ దేశముల మధ్య ప్రయాణీకులు, సరకు వాహనములు మరియు ఇంధన అభివృద్ధికి వీలు కల్పించే పరస్పర సహకార ఒప్పందముపై పై దేశాలు సంతకం చేశాయి.

సంక్షిప్తముగా, భారతదేశము బహుళ సాంస్కృతికత కలిగిన గొప్పదేశము. ఇది ఆగ్నేయ ఆసియా దేశములలో ఉన్నత స్థానమును కలిగియున్నది. దేశాల మధ్య శాంతి, స్వాతంత్ర్యము మరియు పరస్పర సహకారము ఒసగుట భారత విదేశాంగ విధానము యొక్క ప్రధాన ఉద్దేశము. భారతదేశము ఏ సైనిక కూటమిలో లేనప్పటికీ, ప్రధాన శక్తులతో భారతదేశ సంబంధాలు లోతైన వైఖరిని కలిగియున్నవి.

సారాంశము

- దేశీయ భద్రత అనునది శాంతికి మాత్రమే కాకుండా ఆర్థిక అభివృద్ధికి కూడా చాలా అవసరము.
- భారత రక్షణ దళాలలో సైనిక, నౌక, వైమానిక, వివిధ పారామిలటరీ దళాలు మరియు వివిధ అంతర్గత సేవా సంస్థలు కలిగియున్నాము.
- భారత రక్షణ దళాల అధ్యక్షునిగా భారత రాష్ట్రపతి వ్యవహరించును.
- భారతదేశము ప్రపంచ దేశాలతో సన్నిహితంగా ఉంటున్నది.
- భారతదేశము తన పొరుగు దేశములకు అధిక ప్రాధాన్యత ఇచ్చును. భారతదేశము తన బహుపాక్షిక అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి సరిహద్దులలో శాంతి అవసరము.
- స్నేహ సంబంధములను పెంపొందించుటకు, అభివృద్ధి మరియు రక్షణకైన నూతన అవకాశములు ఏర్పరచుటకుగాను భారతదేశము సమతుల్య విధానమును అనుసరించుచున్నది.

03_U6_Civics_Tel Med.indd 255 04/04/2024 10:17:35

పదకోశము		
జాతీయ భద్రత	దేశం యొక్క భద్రత	National Security
జాతీయ రక్షణా దళములు	దేశ రక్షణ కొరకు పనిచేయు సాయుధ బలగాలు	Defence forces
తటస్థము	ఇరు దేశాల వివాదంలో ఎవరికీ మద్దతు ఇవ్వకుండుట	Neutrality
జాతి వివక్ష	జాతి / కులం ఆధారముగా పక్షపాతము చూపుట.	Racialism
సరిహద్దు	రెండు దేశాలను విభజించెడి భూభాగము.	Frontier

మూల్యాంకనము

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. భారత సాయుధ దళాల ముఖ్య అధినేత
   అ) రాష్ట్రపతి
   ఆ) ప్రధానమంత్రి
   ఇ) గవర్నరు
   ఈ) ముఖ్యమంత్రి

UFYTM

2. భారతసైన్యము యొక్క ప్రధాన లక్ష్యము
   అ) జాతీయ భద్రత
   ఆ) జాతీయ ఐక్యత
   ఇ) విదేశీ ఆక్రమణ నుండి రక్షించడం
   ఈ) పైవన్నియూ
3. సైనిక దినోత్సవము అనుసరించు రోజు
   అ) జనవరి 15 ఆ) ఫిబ్రవరి 1
   ఇ) మార్చి 10 ఈ) అక్టోబర్ 7
4. అస్సాం రైఫిల్స్ ఏ మంత్రిత్వశాఖ క్రింద పనిచేస్తుంది?
   అ) రక్షణమంత్రిత్వ శాఖ
   ఆ) జాతీయ భద్రతా సలహాదారు
   ఇ) ప్రణాళిక నిర్వహణ సంస్థ
   ఈ) హోమ్‌మంత్రిత్వశాఖ
5. భారతీయ తీరప్రాంత రక్షణదళము స్థాపించబడిన సంవత్సరము
   అ) 1976 ఆ) 1977 ఇ) 1978 ఈ) 1979
6. భారత విదేశాంగ విధానము వివిధ సిద్ధాంతాలపై ఆధారపడి ఉంటుంది. వాటిలో ఒకటి
   అ) సత్యమేవజయతే ఆ) పంచశీల
   ఇ) పైపేర్కొన్న రెండూ ఈ) ఏవీకావు
7. భారతదేశమునకు చెందిన దీవి ఏది?
   అ) అండమాన్ మరియు మాల్దీవులు
   ఆ) అండమాన్ మరియు లక్షదీవులు
   ఇ) శ్రీలంక మరియు మాల్దీవులు
   ఈ) మాల్దీవులు మరియు లక్షదీవులు

II. ఖాళీలను పూరింపుము.

1. మద్రాసు రెజిమెంటు సైనిక కేంద్రము గల చోటు _____
2. భారత నావికా దళానికి కేంద్ర అధిపతి _____
3. భారత వైమానికాదళము నుండి ఐదు నక్షత్రముల హోదా కలిగిన మార్షల్ పదవికి పదోన్నతి పొందిన మొదటి మరియు ఏకైక అధికారి _____
4. భారత విదేశాంగ విధానానికి ముఖ్య వాస్తుశిల్పి _____
5. అలీన విధాన ఆవిష్కర్త _____

III. జతపరుచుము

1.	నెల్సన్‌మండేలా	-	8 సభ్యులు
2.	జాతీయ యుద్ధస్మారక చిహ్నము	-	ఫీల్డ్ మార్షల్
3.	సామ్ మానక్షా	-	శక్తి అభివృద్ధి
4.	సార్క్	-	జాతి వివక్ష
5.	BCIM	-	క్రొత్త ఢిల్లీ

IV. సరియా? తప్పా? గుర్తించుము.

1. కేంద్ర సాయుధ పోలీసు దళము రక్షణ మంత్రిత్వశాఖ క్రింద పనిచేస్తుంది.
2. మద్రాసు రెజిమెంట్ పురాతన కాల్బల దళ విభాగములలో ఒకటి.
3. తక్షణ కార్యాచరణ దళము అనునది కేంద్ర రిజర్వు పోలీస్ దళము యొక్క ప్రత్యేక విభాగము

03_U6_Civics_Tel Med.indd 256 04/04/2024 10:17:35

4. NCC విద్యార్థులకు ప్రాథమిక సైనిక శిక్షణ ఇవ్వబడును.
5. బంగ్లాదేశ్ భారతదేశములో ఒక అంతర్భాగం.
6. మయన్మార్, భారతదేశానికి మరియు ASEAN సమాఖ్యలోని దేశాలకు వంతెనగా పనిచేస్తుంది.

V. సరియైన కథనమును ఎన్నుకొనుము.

1. సాయుధ దళాలకు సంబంధించిన క్రింది కథనమును అన్వేషించండి.
   i) సాయుధ దళాలలో భారత సైన్యము ఒక భూఆధారిత దళము
   ii) భారత సైన్యము యొక్క లక్ష్యము జాతీయ భద్రతను నిర్ధారించడమేకాక, మానవ సహాయక చర్యలలో పాల్గొనడం.
   అ) i సరి ఆ) ii సరి
   ఇ) i మరియు ii సరి ఈ) i మరియు ii తప్పు
2. **కథనము :** రాష్ట్రపతి భారత సాయుధ దళాలకు ముఖ్య అధిపతి.
   కారణము : రాష్ట్రపతి దేశానికి అధిపతిగా అత్యున్నత పదవిలో ఉన్నారు.
   అ) కథనము సరి మరియు కారణము, కథనము యొక్క సరియైన వివరణ.
   ఆ) కథనము సరి మరియు కారణము, కథనము యొక్క సరియైన వివరణ కాదు.
   ఇ) కథనము సరి మరియు కారణము తప్పు.
   ఈ) కథనము, కారణము రెండూ సరికావు.
3. **కథనము :** భారతదేశము అంతర్జాతీయ సహకారమును ఆదరించును.
   కారణము : దేశముల మధ్య ఉన్న అన్ని సమస్యలను స్నేహపూర్వకముగా పరిష్కరించగలమని భారతదేశము అభిప్రాయపడింది.
   అ) కథనము సరి మరియు కారణము తప్పు.
   ఆ) కథనము మరియు కారణము రెండూ తప్పు.
   ఇ) కథనము సరి మరియు కారణము, కథనము యొక్క సరియైన వివరణ.
   ఈ) కథనము సరి మరియు కారణము, కథనము యొక్క సరియైన వివరణ కాదు.
4. "జాతివిక్షతకు" సరికాని కథనము ఏది?
   i) వర్ణ వివక్ష అనేది జాతి వివక్ష యొక్క విధానము.
   ii) ఇది మానవత్వమునకు వ్యతిరేకమైనది.
   iii) భారతదేశములో వర్ణవివక్ష ఆచరణలో కలదు.
   అ) i మరియు ii ఆ) ii మరియు iii
   ఇ) ii మాత్రమే ఈ) iii మాత్రమే
5. సరికాని దానిని ఎన్నుకొనుము.
   అ) మాల్దీవులు ఆ) శ్రీలంక
   ఇ) మయన్మార్ ఈ) లక్షదీవులు

VI. క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో జవాబులిమ్ము.

1. జాతీయ భద్రత చాలా అవసరం. ఎందుకు?
2. క్రింది పదాలకు విస్తరణ రూపం వ్రాయుము.
   అ) SFF ఆ) ICG
   ఇ) BSF ఈ) NCC
3. కేంద్ర రిజర్వు పోలీసు దళము (CRPF) గూర్చి ఒక జ్ఞాపిక వ్రాయుము.
4. అలీన విధానము యొక్క వ్యవస్థాపకులు ఎవరు?
5. భారత విదేశాంగ విధాన సిద్ధాంతములేవి?
6. సార్క్ యొక్క సభ్య దేశములేవి?

VII. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులిమ్ము.

1. భారత సైన్యము యొక్క అమరిక మరియు నిర్వహణ గూర్చి వ్రాయుము.
2. పారామిలిటరీ రక్షణ దళము గురించి వ్రాయుము.
3. పంచశీల సిద్ధాంతములు వ్రాయండి.
4. భారతదేశము తన పొరుగు దేశాలతో సంబంధాలను మెరుగుపరచడముపై ఎలా దృష్టి సారించింది?

VIII. అత్యున్నత శ్రేణి ఆలోచన ప్రశ్న

1. భద్రతా దళాలలో పనిచేయడము వలన దేశము యొక్క అత్యంత విలువైన మరియు గౌరవనీయమైన హోదా లభిస్తుంది. దాని ప్రాముఖ్యతను జాబితా చేయండి.

03_U6_Civics_Tel Med.indd 257 04/04/2024 10:17:35

IX. ప్రాజెక్టు కృత్యము

1. మన భద్రతా వ్యవస్థను గురించి ఒక ఆల్బమ్‌ను తయారుచేయుము.
2. భారతీయ సైన్యములో అందించెడి అవార్డులను గురించి సమాచారాన్ని సేకరించండి. (ఉదా॥ పరమవీర్ చక్ర)
3. తరగతిలోని విద్యార్థులను ఎనిమిది జట్లుగా విభజించండి. ప్రతి జట్టు సార్క్ దేశానికి ప్రతినిధిగా వ్యవహరించి, ఆ దేశం పేరు మరియు జాతీయ జెండాను ప్రదర్శించండి. క్రింది అంశాలపై చర్చ లేదా క్విజ్‌ను నిర్వహించండి.
   i) నేల మరియు ప్రజలు
   ii) ప్రభుత్వ అమరిక
   iii) మూలధనము
   iv) ద్రవ్యమారకం (కరెన్సీ)
   v) భారతదేశముతో చేసుకొన్న ఒప్పంద అంశాలు

పరిశీలనా గ్రంథాలు

1. Annual Report (2017 – 2018), Ministry of External Affairs, New Delhi
2. Deshpande, Anirudh., (Ed), The First Line of Defence Glorious 50 Years of the Border Security Force, Shipra Publications, Delhi, 2015.
3. Baatcheet (Monthly Magazine- An Indian Army Publication), Additional Directorate General, Public Information, IHQ of MoD, New Delhi.
4. Jawaharlal Nehru, India's Foreign Policy, Selected Speeches 1946-April 1961, Ministry of Information and Broadcasting, Government of India, New Delhi, 1961.
5. V.P. Dutt, India's Foreign Policy in a Changing World, Vikas Publishing House, New Delhi, 1999.
6. Robert Bradnock, India's Foreign Policy Since 1971, Council on Foreign Relations Press, New York, 1990.

అంతర్జాల వనరులు

1. www.indianarmy.nic.in
2. www.indiannavy.nic.in
3. www.indianairforce.nic.in
4. www.assamrifles.gov.in
5. www.crpf.gov.in
6. www.bsf.nic.in
7. www.itbpolice.nic.in
8. www.cisf.gov.in
9. www.ssb.nic.in
10. www.indiancoastguard.gov.in
11. www.nccindia.nic.in
12. www.dgfscdhg.gov.in
13. www.mod.gov.in
14. www.madrasregiment.org

రక్షణ మరియు విదేశాంగ విధానము

అంతర్జాల కృత్యము

సోపానము – 1 అంతర్జాలమును తెరచి ఇవ్వబడిన URL ను టైపు చేయుము. లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.

సోపానము – 2 స్క్రోల్ చేయండి, సైన్యము "Important organisation" పై క్లిక్ చేయండి.

సోపానము – 3 ప్రధాన మెనూలో సైన్యాన్ని అన్వేషించడానికి "వార్ మెమోరియల్" ఎంచుకోండి.

Web URL: https://mod.gov.in/

*పటములు సూచన కొరకు మాత్రమే.

*అవసరమైన సందర్భములో ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్టును అనుమతించుము.

03_U6_Civics_Tel Med.indd 258 04/04/2024 10:17:35

అధ్యాయము - 7

న్యాయశాఖ



అభ్యసన లక్ష్యాలు

- న్యాయశాఖ యొక్క పరిణామ అభివృద్ధిని తెలుసుకొనుట.
- భారత న్యాయశాఖ యొక్క నిర్మాణమును అర్థము చేసుకొనుట.
- సుప్రీంకోర్టు, హైకోర్టు మరియు సబ్ కోర్టుల యొక్క అధికారములు మరియు అధికార పరిధులను వివరించడం.
- స్వతంత్రమైన న్యాయశాఖ యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకొనుట.
- హక్కుల చట్టానికి, నేర చట్టానికి మధ్య గల వ్యత్యాసమును అర్థము చేసుకొనుట.

FHTZW

"న్యాయశాఖ యొక్క గొప్పదనమే, ప్రభుత్వం యొక్క గొప్పదనాన్ని తెలిపెడి కొలమానము"

పరిచయము

ఒక దేశము యొక్క న్యాయ నిర్మాణము అందరికీ సక్రమమైన న్యాయం అందించడాన్ని దృఢపరిచెడి సామర్థ్యాన్ని పొంది ఉండటం అవసరమవుతుంది. భారతదేశం స్వతంత్ర మరియు సమగ్రమైన న్యాయవ్యవస్థను కలిగి ఉన్నది. ప్రభుత్వ రంగమున న్యాయశాఖ ఒక ముఖ్యపాత్ర వహించును. ఇది న్యాయ నిర్వహణ, వివాదాలను పరిష్కరించుట, చట్టములకు వివరణ కల్పించుట, ప్రాథమిక హక్కులను కాపాడుటకు మరియు రాజ్యాంగమునకు రక్షకుడిగాను బాధ్యత వహించును.

చట్టము: ఇది ప్రజలను పరిపాలించడానికి ప్రభుత్వం లేదా సంస్థ విధించు నియమాల వ్యవస్థ.

న్యాయశాఖ: చట్ట ప్రకారం, దేశము పేరిట న్యాయ పాలన చేసే న్యాయస్థానాల వ్యవస్థను "న్యాయశాఖ" అంటారు.

భారతదేశ న్యాయ వ్యవస్థ యొక్క పరిణామ అభివృద్ధి

అ. ప్రాచీన కాలములో న్యాయ వ్యవస్థ

ప్రాచీన కాలములో న్యాయ వ్యవస్థ మతముతో ముడిపడి ఉండెను. రాజు న్యాయవ్యవస్థకు మూలముగా వ్యవహరించెను. అనేక రాజదర్బారులలో నైతికత (నీతి మరియు విధి) ఆధారముగా తీర్పు ఇచ్చుచుండిరి. ఇవి సాంప్రదాయ చట్టపరమైన సేకరణలు. ధార్మిక చట్టాలు వ్యక్తులను మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా పరిపాలించాయి.

స్మృతులు (Smritis)

ప్రాచీన భారతదేశములో స్మృతులు అనునవి మనుస్మృతి, నారద స్మృతి, యజ్ఞవాక్య స్మృతి మొదలైనవి యగును.

03_U7_Civics_Tel Med.indd 259 04/04/2024 10:18:53

గణతంత్రులు (Ganas) సొంత న్యాయ వ్యవస్థను కలిగి ఉండిరి. ఇందులో గులికా అను న్యాయస్థానమును చూడవచ్చును. వజ్జీలలో క్రిమినల్ కేసులను విచారించుటకు 8 గులికాల వ్యవస్థ ఉండెను. అప్పీళ్ళను కుల న్యాయస్థానము నుండి ఘన న్యాయస్థానమునకు తీసుకెళ్ళారు.

ఆ. మధ్యయుగ భారతదేశ న్యాయవ్యవస్థ

తుగ్లక్ పరిపాలనా కాలములో పౌరహక్కుల సాధన సంకలనం చేయబడింది. దీనిని ఫికా – ఇ – ఫిరోజ్ షాహి అని పిలిచేవారు. ఈ చట్టం పలు సమస్యలపై తుదితీర్పులను మరియు పరిష్కార మార్గములను సూచించినది. ఇది అరబిక్ భాషలో వ్రాయబడి, తరువాత పర్షియన్ భాషకు అనువదించబడింది. ఇది 1670, ఔరంగజేబు పరిపాలనా కాలములో పత్వా – ఇ – ఆలంగీర్‌గా పేరు మార్చబడినది.

ఇ. ఆధునిక భారతదేశములో న్యాయవ్యవస్థ

ఈ రోజు మన దేశములో అనుసరించు న్యాయవ్యవస్థ మరియు చట్టాలు ఆంగ్లేయుల పాలనలో రూపొందించబడినవి. ఆంగ్లేయ తూర్పు ఇండియా వర్తక సంఘముచే మద్రాసు, బొంబాయి మరియు కలకత్తాలో ఏర్పాటు చేసిన మేయర్ కోర్టుల సమయములో, 1727వ సంవత్సరమున ఈ ఉమ్మడి చట్టం (1726 చార్టరు చట్టం క్రింద) యొక్క చరిత్ర ప్రారంభమైనది. రెగ్యులేటింగ్ చట్టము 1773 సుప్రీంకోర్టు స్థాపనకు దారితీసినది. ఇది మొట్టమొదటగా కలకత్తాలోని విలియం కోటనందు స్థాపించబడింది. సర్ ఎలిజా ఇంపే మొదటి ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించెను. 1801 మరియు 1824లో మద్రాసు మరియు ముంబాయిలో సుప్రీంకోర్టులను స్థాపించారు. అవి ఆ ప్రదేశాలలో 1862వ సంవత్సరం హైకోర్టులు స్థాపించబడే వరకు సుప్రీంకోర్టుగా పని చేశాయి.

సివిల్ కేసులను పరిష్కరించుటకు పౌర న్యాయస్థానమును, క్రిమినల్ కేసులను పరిష్కరించుటకు గ్రామీణ క్రిమినల్ న్యాయస్థానమును వారన్ హేస్టింగ్ ఏర్పరచెను. అప్పీళ్ళను విచారించుటకు సదర్ దివాని అదాలత్ (పౌరహక్కుల అప్పీళ్ళ న్యాయస్థానం), సదర్ నిజామత్ అదాలత్ (క్రిమినల్ కేసుల అప్పీళ్ళ న్యాయస్థానం) మొదలగునవి ఉండినవి. కారన్ వాలిస్ ప్రభువు పౌరహక్కులు మరియు క్రిమినల్ న్యాయవ్యవస్థను పునర్వ్యవస్థీకరించెను. కారన్ వాలిస్ పరిపాలనలో జిల్లా క్రిమినల్ న్యాయస్థానములు రద్దు చేయబడి, కలకత్తా, ఢాకా, ముర్షిదాబాద్ మరియు పాట్నా మొదలగు ప్రాంతములలో మాగాణ సమీక్షా న్యాయస్థానములు ఏర్పరచబడినవి. విలియం బెంటిక్ పరిపాలన కాలమునందు పైన పేర్కొన్న నాలుగు మాగాణ సమీక్షా న్యాయస్థానములు కూడా రద్దు చేయబడినవి.

> కలకత్తా హైకోర్టు దేశములో గల అతి ప్రాచీన న్యాయస్థానము. ఇది 1862వ సంవత్సరమున ప్రారంభించబడింది. అదే సమయమున అలహాబాద్ హైకోర్టు దేశమునందలి అతిపెద్ద న్యాయస్థానముగా ఉండినది.

సదర్ దివాని అదాలత్ మరియు సదర్ నిజామత్ అదాలత్ మొదలగునవి అలహాబాదులో స్థాపించబడినవి. మెకాలే ప్రభువుచే ఏర్పరచబడిన చట్ట కమిషన్ భారతీయ చట్టములను వ్యవస్థీకరించినది. ఈ కమిషన్ యొక్క ప్రతిపాదనల ఆధారంగా 1859వ సంవత్సరములో పౌర హక్కుల ప్రొసీడింగ్స్ చట్టము, 1860వ సంవత్సరములో భారతీయ దండన చట్టం మరియు 1861వ సంవత్సరమున క్రిమినల్ ప్రొసీడింగ్స్ చట్టము మొదలగునవి ఏర్పరచబడినవి. 1935వ సంవత్సరము భారత ప్రభుత్వ చట్టము ఉమ్మడి న్యాయస్థానములను ఏర్పాటు చేసినది. ఇది అంతిమ ఆప్పీల్ న్యాయస్థానము కాదు. కొన్ని విజ్ఞప్తులపై విచారణకు ఇంగ్లాండ్‌లో గల జస్టిస్ కౌన్సిలుకు విన్నవించుట జరిగినది. 1949వ సంవత్సరము విభజన కౌన్సిల్ న్యాయ రద్దు చట్టము ద్వారా విభజన కౌన్సిల్, న్యాయ కౌన్సిల్ తొలగించబడినవి. భారత సుప్రీంకోర్టు 1950 జనవరి 28న ప్రారంభించబడినది.

03_U7_Civics_Tel Med.indd 260 04/04/2024 10:18:53

న్యాయశాఖ మరియు రాజ్యాంగ చట్టము

భారతదేశము, తనకంటూ ఒక ప్రత్యేక రాజ్యాంగ శాసనమును ఏర్పరుచుకొనినది. రాజ్యాంగ రచనా కర్తలు, రాజ్యాంగ చట్టపు ఉన్నతమైన ఉద్దేశ్యములు మరియు లక్ష్యాలలో న్యాయవ్యవస్థకు ఉన్నత స్థానమును ఒసగిరి. ఆంగ్లేయుల పరిపాలనలో భారతీయులకు ప్రత్యేకముగా చట్టములుగాని, న్యాయస్థానములు గాని ఉండెడివి కావు. చట్టములు మరియు న్యాయస్థానములు, కాలనీ ఆధిపత్యతకు తగినట్లు రూపొందించబడి యుండినవి. భారత రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు, న్యాయస్థాన మరుపరిశీలనకై పూర్తి అధికారముతో, న్యాయస్థానములు స్వతంత్రముగా విధులు నిర్వహించు విధముగా రాజ్యాంగ చట్టమును రూపొందించుటకు పూనుకొనిరి. రాజ్యాంగ చట్ట విభాగము 145 ప్రకారం 1966వ సంవత్సరం ప్రొసీడింగ్స్ మరియు విధానములు సుప్రీంకోర్టు విధులను కట్టడిచేయుటకు ఏర్పరచబడినవి. భారతీయ రాజ్యాంగ చట్టపు నాలుగవ అధ్యాయమునందు విభాగము-V (యూనియన్) ప్రకారం ఉమ్మడి న్యాయశాఖ అను పేరుతోను, అధ్యాయము 6 నందు విభాగము VI ప్రకారము (రాష్ట్రము) సబ్‌కోర్టులు ఏర్పాటుకు మార్గం చేయబడినది. 124 నుండి 147 వరకు గల చట్ట విభాగములు భారత సుప్రీంకోర్టు అమరిక మరియు అధికార పరిధిని నిర్వచించుచున్నవి.

భారతదేశమందలి న్యాయస్థానముల అమరిక

మన దేశంలో మూడంచెల న్యాయ వ్యవస్థ కలదు.



03_U7_Civics_Tel Med.indd 261 04/04/2024 10:18:53



స్వతంత్ర న్యాయవ్యవస్థ ఆలోచనను ప్రతిపాదించిన మొదటి రాజకీయ తత్వవేత్త మాంటెస్క్యూ. ఇతను ప్రఖ్యాత ఫ్రెంచ్ తత్వవేత్త. శాసనసభ, పరిపాలన మరియు న్యాయశాఖ అనే మూడు విభాగాలలో ప్రభుత్వం పని చేయాలనెడు అధికార పంపిణీ సూత్రాన్ని ఆయన విశ్వసించెను.

జిల్లా కోర్టులు: జిల్లా పరిధిలో సివిల్ కేసులను విచారించు న్యాయస్థానములు జిల్లా కోర్టులు అని పిలువబడుచున్నవి.

సెషన్స్ కోర్టులు: క్రిమినల్ కేసులను విచారించు న్యాయస్థానములను సెషన్స్ కోర్టులు అంటారు.

పంచాయతీ కోర్టులు: పంచాయతీ కోర్టులు గ్రామ పరిధిలో సివిల్ మరియు క్రిమినల్ కేసులను విచారించుచున్నవి.

రెవిన్యూ కోర్టులు: ఈ న్యాయస్థానములు భూ రికార్డులకు సంబంధించిన కేసులను విచారించుచున్నవి. ఈ న్యాయస్థానములు భూఆదాయమును నిర్ణయించి, దానిని పలు భూస్వాముల నుండి వసూలు చేయును.

లోక్ అధాలత్: (ప్రజా న్యాయస్థానములు) త్వరితగతిన న్యాయం అందించుట కొరకు లోక్‌అధాలత్ ఏర్పాటు కాబడినది. ఈ న్యాయస్థానములు, ప్రజల సమక్షములోనే, ప్రజలు మాట్లాడు ప్రాంతీయ భాషలలోనే కేసులను విచారించి తీర్పు నిచ్చుచున్నవి. ముగ్గురు వ్యక్తులను కలిగిన ఈ సమాఖ్యకు పదవీ విరమణ పొందిన ఒక న్యాయమూర్తి, సామాజిక కార్యకర్త మరియు ఒక న్యాయవాది నేతృత్వం వహిస్తారు. న్యాయవాదులు లేకుండనే కేసులు వాదించబడి, పరస్పర అంగీకారము ద్వారా పరిష్కరించబడుచున్నవి. గుజరాత్ రాష్ట్రములోని జునాఘడ్‌నందు 1982వ సంవత్సరమున మొదటి లోక్ అధాలత్ జరిగినది.

త్వరిత కోర్టులు: ఈ కోర్టులు 2000వ సంవత్సరంలో చాలా కాలంగా నిలువలో ఉన్న కేసులను మరియు దిగువ కోర్టులోని కేసులను త్వరితగతిన పూర్తిచేయు ఉద్దేశ్యముతో ఏర్పరచబడినవి.

టెలీలా ఇనిషియేటివ్: గ్రామీణ ప్రజలకు న్యాయ సహాయం మరియు సేవలను అందించుటకు, న్యాయ మరియు న్యాయ మంత్రిత్వశాఖ, ఎలక్ట్రానిక్ మరియు సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ భాగస్వామ్యంతో సాంకేతిక మంత్రిత్వశాఖ ఉమ్మడి కృషితో ఇది ప్రారంభించబడినది. సాంకేతిక వేదికైన సుదూర చట్ట ఇంటర్నెట్ సేవ కేంద్రములో (Tele Law) వీడియో చర్చల ద్వారా ప్రజలు న్యాయవాదుల నుండి చట్ట సలహాలను పొందవచ్చును.

కుటుంబ న్యాయస్థానములు: ఈ న్యాయస్థానములు కుటుంబ సంబంధిత న్యాయ వ్యవహారములతో వ్యవహరించును. ఇవి హక్కుల కోర్టులు. బాలల సంరక్షణ, అభిప్రాయ బేధములు, బాలల సమస్యలు వంటి కుటుంబ సంబంధిత హక్కులు, కోరికల కొరకు ఈ న్యాయస్థానములు ఉపయోగపడుచున్నవి.

మొబైల్ కోర్టులు: ఇవి గ్రామ ప్రాంత ప్రజల సమస్యలను తీర్చుటకు ఏర్పరచబడినవి. ఈ కోర్టులు గ్రామ ప్రాంత ప్రజల మధ్య న్యాయవ్యవస్థ పట్ల అధిక అవగాహనను ఏర్పరచి, వారి ఖర్చులను తగ్గించి, వారి నివాస ప్రాంతములలోనే న్యాయమును పొందుటకు సహాయపడును.

E-కోర్టులు:: ఈ పథకము 2005వ సంవత్సరమున ప్రారంభించబడినది. ఈ పథకము ప్రకారం, అన్ని న్యాయస్థానములు కంప్యూటర్ మయం చేయబడును. న్యాయవ్యవస్థ సేవా కేంద్రం, E- కోర్టు యొక్క ఒక భాగము. సాధారణ ప్రజలు మరియు న్యాయవాదులు ప్రత్యక్షంగా కేసు యొక్క స్థితి మరియు తదుపరి విచారణ తేదీలను ఏ రుసుము చెల్లించక తీసుకొనవచ్చును.

03_U7_Civics_Tel Med.indd 262 04/04/2024 10:18:53

న్యాయశాఖ కార్యకలాపములను క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

వ్యాజ్యములను పరిష్కరించుట	క్రింది అంశాల మధ్య ఏర్పడు సమస్యలను తీర్చుటకైన యంత్రాంగమును న్యాయశాఖ ఒసగుచున్నది. • పౌరులు • పౌరులు మరియు ప్రభుత్వము • రెండు రాష్ట్ర ప్రభుత్వములు • కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు
న్యాయస్థాన మరుపరిశీలనా అధికారము	పార్లమెంట్ రూపొందించిన చట్టము రాజ్యాంగాన్ని ఉల్లంఘించుచున్నదని న్యాయవ్యవస్థ విశ్వసించినచో, ఆ చట్టమును రాజ్యాంగ చట్టమునకు విరుద్ధమైనదిగా ప్రకటించే అధికారము న్యాయవ్యవస్థకు కలదు.
చట్టమును సమర్థించడం మరియు ప్రాథమిక హక్కులను అమలుచేయడం	ప్రతి భారతీయ పౌరుడు తనకు ప్రాథమిక హక్కులు లభించలేదని విశ్వసిస్తే సుప్రీంకోర్టునుగాని, హైకోర్టునుగాని సంప్రదించవచ్చును.

జాతీయ చట్ట సేవల అథారిటీ (NALSA): ఇది 1987వ సంవత్సరము చట్ట సేవల అథారిటీ చట్టపు పరిధిలో ఏర్పాటు చేయబడినది. ఇది సమాజంలోని అట్టడుగు వర్గాలకు ఉచిత న్యాయ సేవలు అందించడంతోబాటు సమస్యలకు త్వరితగతిన పరిష్కారములు అందించుటకు లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయుచున్నది.



భారత సుప్రీంకోర్టు, న్యూఢిల్లీ

భారత సుప్రీంకోర్టు

ఇది భారతదేశము యొక్క అత్యున్నత న్యాయస్థానము. ఇది న్యూఢిల్లీలో కలదు. భారత రాజ్యాంగము ప్రకారము, సుప్రీంకోర్టు రాజ్యాంగ రక్షకునిగాను, చిట్టచివరి పై విచారణ న్యాయస్థానముగాను ఉన్నది.

సుప్రీంకోర్టు అధికార పరిధి

అ. ఒరిజినల్ అధికార పరిధి: ఇంతకు మునుపు దాఖలు చేసిన కేసులను విచారించు అధికారం సుప్రీంకోర్టుకు మాత్రమే కలదు. ఒక రాష్ట్రము లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య ఏర్పడు సమస్యల పరిష్కారం మొదలగునవి ఒరిజినల్ అధికార పరిధిలోకి వచ్చును.

ఆ. అప్పీళ్ళ అధికార పరిధి: హైకోర్టు ఒసగిన తీర్పును ఎదిరించి అప్పీళ్ళు చేయబడు కేసులను విచారించు అధికారము సుప్రీంకోర్టుకు కలదు.

03_U7_Civics_Tel Med.indd 263 04/04/2024 10:18:54

అటువంటి కేసులు పై విచారణకు అర్హులైనవని ఉన్నత న్యాయస్థానముచే ధ్రువీకరణ పొంది యుండవలెను.

ఇ. **సలహా అధికార పరిధి :** రాష్ట్రపతిచే పేర్కొనబడిన ప్రజా ముఖ్యత్వము కలిగిన ప్రశ్నకు సలహా అందించు అధికారము సుప్రీంకోర్టుకు కలదు.

ఈ. **రిట్‌లను జారీ చేయు అధికార పరిధి :** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం, సుప్రీంకోర్టు; ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టు, రిట్‌లను జారీ చేయుచున్నవి.

ఉ. **దస్తావేజుల న్యాయస్థానము :** ఇది న్యాయస్థాన కార్యకలాపముల దస్తావేజులను పరామర్శించుచున్నది. మరియు ఈ న్యాయస్థాన నిర్ణయాలు దిగువ న్యాయస్థానములను కట్టడి చేయును.

ఊ. **ప్రత్యేక అధికారములు :** ఇది దిగువ న్యాయస్థానముల కార్యకలాపాలను పర్యవేక్షించుచున్నది.

హైకోర్టు



హైకోర్టు, చెన్నై

హైకోర్టు రాష్ట్రమునందలి అత్యున్నత న్యాయస్థానము. భారతదేశములోని ప్రతి రాష్ట్రములో హైకోర్టు కలదు. అయితే, రెండు లేక మూడు రాష్ట్రాలు తమ సొంత ఉమ్మడి న్యాయస్థానం పొందియుండవచ్చును. ఉదాహరణకు పంజాబు, హర్యానా మరియు చండీఘర్ మొదలగు రాష్ట్రములు ఉమ్మడి న్యాయస్థానము కలిగియున్నవి. హైకోర్టు దాని స్వంత అధికార పరిధి, ఆపీళ్ళు యొక్క అధికార పరిధి మరియు రిట్‌లను జారీ చేయు అధికార పరిధి మొదలగువాటిని కలిగియున్నది. రాష్ట్రములలో హైకోర్టు పరిధిలో సబ్‌కోర్టులు కలవు.

న్యాయశాఖ యొక్క స్వతంత్ర మరియు తటస్థ కార్యాచరణ

రాజ్యాంగ నిర్మాతలు భారతదేశంలో స్వతంత్ర మరియు తటస్థ న్యాయవ్యవస్థను రూపొందించారు. చట్టబద్ధమైన న్యాయము పొందుటకు న్యాయశాఖ స్వతంత్రముగా ఉండుట ముఖ్యము. భారతదేశము వంటి ప్రజాస్వామ్య దేశములోని పౌరుల యొక్క, హక్కుల సంరక్షకునిగా న్యాయశాఖ పరిగణింపబడుచున్నది. మన దేశమునకు ఎటువంటి న్యాయ వ్యవస్థ అవసరమగునో గుర్తించి రాజ్యాంగమును నిర్మించినవారు న్యాయశాఖను రూపొందించిరి. రాజ్యాంగ నిర్మాణ కమిటీ సభ్యుల ఈ ఉద్దేశ్యమునకు డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ క్రింది సమాధానమును ఇచ్చెను.

"మన న్యాయవ్యవస్థ ప్రభుత్వ నిర్వాహకము నుండి స్వతంత్రముగా ఉండవలెను. అదే సమయమందు ప్రతిభావంతమైనదిగాను ఉండవలెననుటలో మనలో భేదాభిప్రాయాలు లేవు. ఈ రెండు ఉద్ధేశ్యములను ఎటుల సమన్వయ పరచవలెననునదే మన ముందున్న ప్రశ్న."

ఒక ప్రతిభావంతమైన న్యాయశాఖ స్వతంత్రమైనదిగాను, బాధ్యతాయుతంగాను ఉండవలెను. న్యాయశాఖ స్వాతంత్ర్యము అనునది న్యాయాధిపతులు పక్షపాత ధోరణి వహించక, స్వతంత్రముగా ఉండుటను సూచించుచున్నది. ఉదాహరణ: బాహ్య ప్రాబల్యమునకు లోబడకపోవడం.

కేసుల కార్యాచరణ

భారతదేశములో రెండు విధములైన చట్ట విభాగములు కలవు. అవి:
పౌర చట్టములు మరియు **క్రిమినల్ చట్టములు**

03_U7_Civics_Tel Med.indd 264 04/04/2024 10:18:54

పౌర చట్టములు	క్రిమినల్ చట్టములు
• ఇది ధనము, సంపద మరియు సమాజ సంబంధిత సమస్యలతో వ్యవహరించుచున్నది. • పౌరహక్కుల న్యాయస్థానములో బాధితులచే ఒక ఫిర్యాదు నమోదు చేయబడవలెను. • ఫిర్యాదుదారుని కోరిక మేరకు ద్రవ్యము చెల్లించు విధమైన శిక్షలు విధించబడుచున్నవి.	• చట్టము ద్వారా నేరము అని నిర్వచించబడిన కార్యకలాపాలను ఇది విచారించుచున్నది. ఉదాహరణ దొంగతనము, హత్య, స్త్రీలను హింసించడం మొదలగునవి. • ఇది సాధారణముగా రక్షకభటుల విచారణతో పాటు ప్రాథమిక సమాచార నివేదికను నమోదు చేయడం ద్వారా మొదలగును. తదుపరి, న్యాయ స్థానంనందు కేసు నమోదు చేయబడును. • నిందితునిగా నిరూపించబడినచో శిక్ష విధించబడి, నిందితుడు చెరసాలకు పంపబడును.

ప్రజా ప్రయోజన వాజ్యం (PIL): ఇది ప్రజాశ్రేయస్సును సంరక్షించుటకై న్యాయస్థానములో దాఖలు చేయు కేసు. సుప్రీంకోర్టు దీనిని పరిచయం చేసినది. ఇది ఒక వ్యక్తి, తన కేసు సంబంధిత న్యాయస్థానమును సంప్రదించుటకు అనుమతించుచున్నది. ప్రాథమిక మానవ హక్కుల ఉల్లంఘన, మత హక్కులు, కాలుష్యం మరియు రోడ్డు భద్రత మొదలగు వాని కొరకు ఎవరైనను ప్రజాప్రయోజన వ్యాజ్యమును దాఖలు చేయవచ్చును. దీనికి సంబంధించిన ఫిర్యాదు లేఖ ద్వారా ఈ కేసును నమోదు చేయవచ్చును. ప్రజా ప్రయోజన వ్యాజ్యం అను భావన భారతదేశ న్యాయ వ్యవస్థకు కొత్త విషయం.

ముగింపు

ప్రజాస్వామ్య దేశములో న్యాయశాఖ ముఖ్యపాత్రను పోషించుచున్నది. ఇది రాజ్యాంగ చట్టమునకు బాధ్యునిగానూ, ప్రాథమిక హక్కుల సంరక్షకునిగాను ఉన్నది. ప్రపంచములో అత్యధిక సంఖ్యలో ప్రతినిధులను కలిగియున్న ప్రజాస్వామ్య దేశమైన భారతదేశము చక్కని నిర్మాణాత్మక మరియు స్వతంత్ర్య న్యాయశాఖను కలిగియున్నది.

సారాంశము

- సదర్ దివాని అదాలత్ మరియు సదర్ నిజామత్ అదాలత్ మొదలగునవి అలహాబాద్‌నందు స్థాపించబడినవి.
- త్వరితంగా న్యాయమును ఒసగుటకు ప్రజా న్యాయస్థానములు (లోక్ అదాలత్) ఏర్పరచబడినవి.
- E– కోర్టుల పథకం 2005వ సంవత్సరమున ప్రారంభించబడినది.
- భారత రాజ్యాంగము ప్రకారం, సుప్రీంకోర్టు భారత రాజ్యాంగము యొక్క సంరక్షకునిగా పరిగణింపబడుచున్నది.

పదకోశము

వాజ్యము	కేసు	Litigation
రిట్	చట్టపరమైన అధికారము పేరిట జారీచేయబడు వ్రాతపూర్వక ఆదేశము	Writ
ప్రజా న్యాయస్థానములు	లోక్ అదాలత్	Lok Adalat
న్యాయ సమీక్ష	న్యాయస్థానం ద్వారా చట్టాలను స్వీకరించడము	Judicial Review

03_U7_Civics_Tel Med.indd 265 04/04/2024 10:18:54

మూల్యాంకనము

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము

1 భారతదేశపు అత్యున్నత మరియు చిట్టచివరి న్యాయశాఖ
అ) రాష్ట్రపతి ఆ) పార్లమెంటు
ఇ) సుప్రీంకోర్టు ఈ) ప్రధానమంత్రి

2 _____కు మధ్య గల సమస్యలకు పరిష్కారమును కల్పించుటకైన ఒక కార్యాచరణను న్యాయశాఖ ఒసగుచున్నది.
అ) పౌరులు
ఆ) పౌరులు మరియు ప్రభుత్వము
ఇ) రెండు రాష్ట్ర ప్రభుత్వములు
ఈ) పైవేవీ కావు

3. సుప్రీంకోర్టు అధికార పరిధులలో ఏ పరిధి ద్వారా రెండు రాష్ట్రముల మధ్య గల సమస్యలను పరిష్కరించుచున్నది?
అ) ఒరిజినల్ అధికార పరిధి
ఆ) అప్పీళ్ళ అధికార పరిధి
ఇ) సలహా అధికార పరిధి
ఈ) పైవేవీ కావు

13J2F

4. క్రింది వానిలో ఏ రాష్ట్రము/ యూనియన్ ప్రదేశమునకు ఉమ్మడి హైకోర్టు కలదు?
అ) పంజాబ్ మరియు జమ్ముకాశ్మీర్
ఆ) అస్సాం మరియు బెంగాల్
ఇ) పంజాబ్, హర్యానా మరియు చండీఘర్
ఈ) ఉత్తర ప్రదేశ్ మరియు బీహార్

5. ప్రజా ప్రయోజన వ్యాజ్య పద్ధతి _____ చే భారతదేశములో ప్రవేశపెట్టబడినది.
అ) సుప్రీంకోర్టు ఆ) పార్లమెంటు
ఇ) రాజకీయ పార్టీలు
ఈ) రాజ్యాంగ సవరణలు

6. భారతదేశమందు అత్యున్నత స్థానములో ఉన్న న్యాయస్థానములెన్ని?
అ) ఒకటి ఆ) రెండు ఇ) మూడు ఈ) నాలుగు

7. సుప్రీంకోర్టు గల ప్రాంతము _____
అ) చండీఘర్ ఆ) బొంబాయి
ఇ) కలకత్తా ఈ) న్యూఢిల్లీ

8. F I R అనునది _____
అ) ప్రాథమిక సమాచార నివేదిక
ఆ) ప్రాథమిక సమాచార తీర్పు
ఇ) ప్రాథమిక సంఘటన నివేదిక
ఈ) పైవేవీ కావు

9. క్రిమినల్ కేసులను విచారించు న్యాయస్థానములు _____ అని పిలువబడుచున్నవి.
అ) జిల్లా న్యాయస్థానములు
ఆ) సెషన్స్ కోర్టులు
ఇ) కుటుంబ న్యాయస్థానములు
ఈ) రెవిన్యూ న్యాయస్థానములు

II. ఖాళీలను పూరింపుము

1. భారతదేశమునందలి ప్రాచీనమైన ఉన్నత న్యాయస్థానము _____
2. రాజ్యాంగ నిర్మాతలు _____ మరియు _____ తో భారతీయ న్యాయవ్యవస్థను ఏర్పాటు చేసిరి.
3. ప్రసిద్ధి గాంచిన ఫ్రెంచ్ తత్వవేత్త అయిన _____ "స్వతంత్ర్యమయిన న్యాయవ్యవస్థ" అను భావనను ప్రదిపాదించెను.
4. _____ ధనము, ఆస్తి, సమాజము సంబంధిత సమస్యలతో వ్యవహరించుచున్నది.
5. ప్రాచీన కాలంలో దాదాపుగా అన్ని రాజదర్బారులలో _____ ప్రకారము న్యాయము ఒసగబడినది.

III. జతపరుచుము

1.	సుప్రీంకోర్టు	-	సాంఘిక బాధ్యతలు
2.	హైకోర్టు	-	త్వరిత న్యాయం
3.	లోక్ అదాలత్	-	చిట్టచివరి పై విచారణ న్యాయస్థానము
4.	సర్ ఎలిజా ఇంపే	-	దేశ సర్వోన్నత న్యాయస్థానము
5.	స్మృతి	-	మొదటి ప్రధాన న్యాయమూర్తి

03_U7_Civics_Tel Med.indd 266 04/04/2024 10:18:54

IV. సరియా? తప్పా? పేర్కొనుము

1. 1951వ సంవత్సరం జనవరి 28వ తారీఖున భారత సుప్రీంకోర్టు ప్రారంభించబడినది.
2. తుగ్లక్ పరిపాలన కాలములోని న్యాయసమీక్షలు అరబిక్ భాషలో వ్రాయబడినవి.
3. 1773 వ సంవత్సరపు రెగ్యులేటింగ్ చట్టము, సుప్రీంకోర్టు ఏర్పాటునకు కారణమైనది.
4. సదర్ దివాని అదాలత్ నేర సంబంధిత విచారణలు కొనసాగించు న్యాయస్థానము.
5. భారతదేశములో అతిపెద్ద న్యాయస్థానము అలహాబాద్ న్యాయస్థానము.
6. భారత రాజ్యాంగ చట్టము సకల పౌరులకైన న్యాయమును సంరక్షించుచున్నది.

V. సరియైన కథనమును ఎన్నుకొనుము.

1. క్రింది కథనమును పరిశీలింపుము

   i) మెకాలే ప్రభువుచే ఒక చట్ట కమిషన్ ఏర్పరచబడినది.

   ii) ఈ కమిషన్ భారతీయ చట్టములను వ్యవస్థీకరించినది.

   అ) i మాత్రము సరి ఆ) ii మాత్రము సరి

   ఇ) i మరియు ii సరి ఈ) రెండూ సరికావు.

2. క్రింది కథనమును పరిశీలింపుము.

   i) భారతీయ దండన చట్టం 1860లో ఏర్పరచబడినది.

   ii) కలకత్తా హైకోర్టు 1862లో స్థాపించబడినది

   iii) 1935వ సంవత్సరం భారత ప్రభుత్వ చట్టము ఉమ్మడి కోర్టును ఏర్పాటు చేసినది.

   ఎగువ ఇవ్వబడిన ఏ కథనము/ కథనములు సరియైనవి.

   అ) i మాత్రము ఆ) ii, iii మాత్రము

   ఇ) i,iii మాత్రము ఈ) అన్నీ సరియైనవి

3. భారత సుప్రీంకోర్టును గురించిన క్రింది కథనములలో సరికానిది ఏది?

   i) భారత సుప్రీంకోర్టు, దేశములోని అత్యున్నత న్యాయస్థానము.

   ii) ఇది భారత రాజ్యాంగమునందలి నాలుగవ అధ్యాయములోని విభాగము V ప్రకారం స్థాపించబడినది.

   iii) సుప్రీంకోర్టు, ఒక హైకోర్టు నుండి మరొక న్యాయ స్థానమునకు కేసులను బదిలీ చేయలేదు.

   iv) సుప్రీంకోర్టు నిర్ణయాలు అన్ని కోర్టులను నియంత్రించును.

   అ) i ఆ) ii ఇ) iii ఈ) iv

4. **కథనము :** సుప్రీంకోర్టు దస్తావేజుల న్యాయస్థానముగా వ్యవహరించుచున్నది.

   కారణము : ఇది న్యాయస్థానముల కార్యకలాపములు, నమోదులను పర్యవేక్షించును. మరియు దాని నిర్ణయాలు దిగువ న్యాయస్థానమును నియంత్రించును.

   అ) కథనము సరి, కారణము సరికాదు.

   ఆ) కథనము, కారణము రెండూ సరికావు.

   ఇ) కథనము సరి, కారణం కథనమునకైన సరియైన వివరణ.

   ఈ) కథనము సరి, కారణము కథనమునకైన సరియైన వివరణ కాదు.

5. అవును / కాదు అని పేర్కొనుము.

   అ) ప్రతి భారతీయ పౌరుడు సుప్రీంకోర్టును సంప్రదించవచ్చును.

   ఆ) ధనవంతులు మరియు శక్తివంత ప్రజలు న్యాయవ్యవస్థను కట్టడి చేయుచున్నారు.

   ఇ) ప్రతి భారతీయ పౌరుడికి న్యాయస్థానం ద్వారా న్యాయమును పొందుటకు హక్కు కలదు.

   ఈ) రాజకీయవేత్తలు న్యాయమూర్తులను కట్టడి చేయలేరు.

VI. క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. న్యాయవ్యవస్థ మనకు ఎందులకు అవసరమగుచున్నది?

03_U7_Civics_Tel Med.indd 267 04/04/2024 10:18:54

2. భారతీయ న్యాయస్థానముల అమరికను తెలుపుము.
3. చట్టము మరియు న్యాయవ్యవస్థల మధ్య బేధములు తెలుపుము.
4. లోక్ అదాలత్‌ను గురించి ఒక లఘు వ్యాఖ్యను వ్రాయుము.
5. మొబైల్ కోర్టుల లాభములను తెలుపుము.

VII. విపులంగా సమాధానములిమ్ము.

1. న్యాయ వ్యవస్థ భాగస్వామ్యము గురించి వ్రాయుము.
2. పౌర చట్టము మరియు క్రిమినల్ చట్టముల మధ్య గల బేధములను తెలుపుము.
3. సుప్రీంకోర్టు అధికార పరిధులను వివరింపుము.

VIII. కృత్యము మరియు ప్రాజెక్టు

1. ఒక స్వతంత్ర్యమైన న్యాయవ్యవస్థ అవసరమా? రెండు కారణాలను జాబితా చేయుము.
2. మాదిరి న్యాయస్థానములాగ మీ తరగతిగదిని సిద్ధము చేయుము. (మీ ఉపాధ్యాయుని సహాయముతో ఒక కేసును తీసుకొని వివాదించవచ్చును.)



పరిశీలన గ్రంథాలు

1. Durga Das Basu - Introduction to the Constitution of India, Wardhe and Company, Agra, 2004.
2. M. V. Pylee - An Introduction to the Constitution of India, Vikas Publishing House, Bombay, 2007.
3. Subash Kashyap - Our Constitution, National Book Trust, New Delhi, 2013.
4. J.C. Johari - Indian Polity, Lotus Press, New Delhi, 1998.



అంతర్జాల వనరులు

1. https://sci.gov.in
2. www.hcmadras.tn.nic.in

03_U7_Civics_Tel Med.indd 268 04/04/2024 10:18:54

అర్థశాస్త్రము

అధ్యాయము - 1

ద్రవ్యము, పొదుపు మరియు పెట్టుబడులు



"అభ్యసన సృజనాత్మకతను అందిస్తుంది; సృజనాత్మకత ఆలోచనను రేకెత్తిస్తుంది; ఆలోచన జ్ఞానాన్ని అందిస్తుంది; జ్ఞానం నిన్ను గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది."

– ఎ.పి.జె.అబ్దుల్ కలాం

అభ్యసన లక్ష్యాలు

- ద్రవ్యం యొక్క పరిణామక్రమమును తెలుసుకొనుట.
- ద్రవ్యం యొక్క విలువ, స్వభావం, ధర్మము మరియు ముఖ్యత్వమును తెలుసుకొనుట.
- ద్రవ్యం మరియు పెట్టుబడిని గురించి అర్థం చేసుకొనుట.
- "నల్లధనం" గురించి తెలుసుకొనుట.

A4H53

పరిచయము

"ద్రవ్యము" మనలో జిజ్ఞాసను రేకెత్తించెడి ఒక ఆకర్షణీయ వస్తురూపమగును. నగదు యొక్క చారిత్రక నేపథ్యం, వివిధ కాలాలలో వినియోగింపబడిన వివిధ నగదు రూపాలు వంటి విషయాలు వినడానికి ఒక కథలాగా ఉంటుంది. నగదు యొక్క ఆధునిక రూపాలు బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానం చేయబడి ఉన్నాయి.

ద్రవ్యం (ధనం/డబ్బు/నగదు) ఒక ప్రాథమిక ఆవిష్కరణ. ఇది నిత్యజీవిత వస్తు మారకాన్ని సులభతరం చేయుచున్నది. మనం డబ్బు రూపంలో అధిక సంపదను, విలువైన వస్తువులను పొదుపు చేయవచ్చును మరియు వ్యాపారమును నిర్వహింపవచ్చును. "వస్తువుల వ్యాపార, క్రయ, విక్రయాలలో చెల్లించదగునట్టి, ప్రజలందరిచే ఆమోదింపబడునట్టి మారక విలువ కలిగిన ఏ వస్తువునైననూ **'డబ్బు'** అని చెప్పవచ్చును" అని రాబర్ట్‌సన్ పేర్కొనెను.

నగదు – పరిణామ క్రమం

'మనీ' (నగదు) అను ఆంగ్ల పదం "మోనెట్టా జునో" అను రోమను భాషా పదం నుండి వచ్చెను. 'మోనెట్టా జునో' అనునది రోమనుల దేవత పేరు మరియు రోమను సామ్రాజ్యపు అధికారిక నగదు పేరు. భారతదేశపు నగదు అయిన రూపాయి అను పదం, 'రూపియా' అనబడు సంస్కృత పదం నుండి వచ్చెను. రూపియా అనగా "వెండి నాణెం" అని అర్థం. ప్రస్తుతం మనం డబ్బును కాగితాల రూపంలో, నాణెముల రూపంలో ఉపయోగిస్తున్నాము. అయితే, డబ్బు యొక్క నేటి రూపం ఒక్క రాత్రిలోనే రూపొందినది కాదు. దీనికి పలువేల సంవత్సరాల కాలం పట్టింది. డబ్బు – పరిణామ క్రమంలో ఎన్నో దశలు ఉన్నాయి.

04_U1_Eco_Tel Med.indd 269 04/04/2024 10:35:34

ప్రాచీనకాలపు ప్రారంభ నగదు రూపమే "వస్తు మారకము" లేదా వస్తు మార్పిడి పద్ధతి.

వస్తుమార్పిడి పద్ధతి (Barter system)

ప్రాచీన కాలంలో వస్తువులను కొనుగోలు చేయుటకు, అదే విలువ కలిగిన మరో వస్తువును బదులుగా చెల్లించిరి. దీనికి వస్తుమార్పిడి పద్ధతి అని పేరు. వస్తుమార్పిడి పద్ధతి అనునది ఒక ప్రాచీన వస్తుమారకము అగును. ఈ పద్ధతి డబ్బును కనుగొనునంత వరకు కొన్ని శతాబ్దాలపాటు కొనసాగింది. ప్రజలు వస్తువులు మరియు సేవలను పరస్పరం మార్పిడి చేసుకొనిరి. మారకపు వస్తువుల విలువను ఇతరులతో చర్చించి నిర్ణయించిరి. డబ్బు మారకం లేకపోవడం, వస్తుమార్పిడి పద్ధతిలోని ఒక గొప్ప విషయమగును.

వస్తుమార్పిడి పద్ధతిలోని కొన్ని లోపాలు

1. ద్విముఖ అవసరాలలో వ్యత్యాసాలు ఉండడం.
2. సాధారణ విలువ కలిగిన కొలతల వినియోగం.
3. అవిభాజ్యత కలిగిన వస్తువుల వినియోగం.
4. సంపదను దాచిపెట్టుటలో ఇబ్బందులు ఎదుర్కొనడం.

నగదు పరిణామం ప్రధాన దశలు

వస్తురూప నగదు, లోహ నగదు, కాగితపు నగదు, ఋణ నగదు లేదా బ్యాంకు నగదు అనునవి ప్రస్తుత నగదు యొక్క పరిణామ రూపాలు అగును. కాలం, ప్రదేశం మరియు పరిస్థితులకు అనుగుణంగా డబ్బు పలు పరిణామక్రమ రూపాలను సంతరించుకొనెను.

వస్తురూప నగదు (Commodity Money)

ప్రాచీన నాగరికత కాలంలో ప్రజలందరికీ అవసరమైన మరియు ఆమోదయోగ్యమైన సరకు (వస్తువు), నగదు మారకంగా వినియోగింపబడినది. ఉదా॥ ఉన్ని, చర్మం, ఉప్పు, బియ్యం, గోధుమ, వంట పాత్రలు, ఆయుధాలు మొదలగునవి నగదుగా వినియోగింపబడెను. ఈ విధంగా ఒక వస్తువును మరో వస్తువు ద్వారా కొనుగోలు చేయు పద్ధతికి "వస్తుమారక పద్ధతి" అని పేరు.

ప్రాచీన కాలంలోని ...

వస్తుమార్పిడి పద్ధతి

ఒక వస్తువును కొనుగోలు చేయుటకు మరో వస్తువును లేదా సేవలను ఉపయోగించారు.



వస్తుమారకం

04_U1_Eco_Tel Med.indd 270 04/04/2024 10:35:34



నగదు పరిణామక్రమం

04_U1_Eco_Tel Med.indd 271 04/04/2024 10:35:49

లోహ నగదు (Metallic Money)

మానవ నాగరికత అభివృద్ధి చెందిన ఫలితంగా, వస్తు నగదు క్రమేణా లోహ నగదుగా పరిణామం చెందెను. బంగారం, వెండి, రాగి మొదలగు లోహాలు విరివిగా ఉపయోగించుటచేత, ప్రజలందరూ వాటి నాణ్యతా పరిణామములను గ్రహించియుండిరి. లేఖన చరిత్రలో ఈ లోహ నగదు ప్రధాన స్థానాన్ని వహించియున్నది.

కాగితపు నగదు (Paper Money)

బంగారు మరియు వెండి నాణెములను ఒక చోట నుండి మరో చోటికి తీసుకెళ్ళడం అత్యంత ప్రమాదకరంగానూ, ఇబ్బందిగానూ ఉండెను. కావున, నగదు పరిణామక్రమంలో "కాగితపు నగదు" ప్రముఖ స్థానము వహించెను. ప్రారంభ కాలంలో బంగారాన్ని పొదుపు చేయు నిమిత్తం విలువను నిర్ణయించి పుచ్చుకొనిన బంగారానికి స్వర్ణకారులు

లోహ నగదు చరిత్ర

బంగారం, వెండి, కంచు వంటి విలువైన లోహాలు లోహనగదుగా వాడబడెను. స్థిరమైన బరువు మరియు నాణ్యత కలిగిన బంగారం మరియు వెండి లోహాలు అధికారిక రాజముద్ర కలిగి నగదుగా ఉపయోగింపబడెను. ఇది వేర్వేరు విభాగాలుగా చేయడానికి, తరలించడానికి మరియు చెల్లించడానికి అనువుగా ఉండెను.

క్రీ.పూ. (సా.శ.పూ) 8వ శతాబ్దానికి చెందిన లిడియా చక్రవర్తిచే ప్రవేశపెట్టబడిన లోహనాణెమును ప్రాచీన గ్రీకు చరిత్రకారుడు హెరొడోటస్ గుర్తించెను. అయితే, లిడియా చక్రవర్తి కంటే కొన్ని శతాబ్దాలకు పూర్వమే భారతదేశంలో "బంగారు నాణెములు" ఉపయోగింపబడెను.

ప్రాచీన ప్రపంచ నాణెముల ఆవిష్కరణలో చైనా మరియు మధ్య ప్రాచ్యపు లిడియాతోపాటు భారతదేశం కూడా ప్రముఖ స్థానాన్ని పొందియున్నది. భారతదేశంలో క్రీ.పూ.(సా.శ.పూ) 6వ శతాబ్దము నందు మహాజనపదుల పాలనలో మొట్టమొదటసారిగా పూరనాస్, కర్షపానాష్ లేదా పానాస్ అనబడు నాణెములు ముద్రింపబడినవి.

మౌర్యులు రంధ్రం చేయబడిన బంగారం, వెండి, రాగి మరియు సీసపు లోహ నాణెములను ప్రవేశపెట్టిరి. ఇండో – గ్రీకు కుషాణ చక్రవర్తులు గ్రీకు సంప్రదాయం ప్రకారం, ప్రతిమలు ముద్రింపబడిన నాణెములను ప్రవేశపెట్టిరి. క్రీ.శ. (సా.శ.) 12వ శతాబ్దంలో టర్కీ సుల్తానులు నాణెములపై హిందూరాజుల ప్రతిమలకు బదులుగా ఇస్లామిక్ అక్షర లిపిని ముద్రించి ప్రవేశపెట్టిరి. బంగారం, వెండి మరియు రాగి వంటి ఎక్కువ విలువ కలిగిన లోహ నాణెములు 'టంకా' అనియూ; తక్కువ విలువ కలిగిన లోహ నాణెములు 'జిత్తల్' అనియూ పిలువబడెను.

క్రీ.శ (సా.శ) 1526లో మొఘలు సామ్రాజ్యము ఇతర సామ్రాజ్యమంతయూ చెల్లుబడి అయ్యేటట్లుగా ఒక సమీకృత నగదు వ్యవస్థను ప్రవేశపెట్టెను. మొఘలు చక్రవర్తియైన హుమయూన్‌ను ఓడించిన షేర్షా సూరి, తన పాలనా కాలంలో 178 గ్రాముల బరువు కలిగిన 'రుపియా' అనబడు వెండి నాణెమును ప్రవేశపెట్టెను. ఒక వెండి రుపియా అనునది 40 రాగి నాణెములు లేదా 40 పైసలకు సమానంగా పరిగణింపబడెను. మొఘలాయిల యుగమంతా వెండి నాణెములు వినియోగంలో ఉండెను. ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ స్థాపించిన కాలంలో (1600) మొఘలాయిల నగదు అధిక ప్రాముఖ్యత చెందెను. అయితే, క్రీ.శ. 1700 సం।। మొఘలాయి చక్రవర్తి ఫరూక్షియర్ మొఘలాయిల నగదును బొంబాయి టంకశాలలో ముద్రించుటకైన అనుమతిని ఆంగ్లేయులకు ఇచ్చెను. ఆంగ్లేయులు ముద్రించిన బంగారు నాణెం 'కరోలినా' అనియూ, వెండి నాణెము "ఏంజలినా" అనియూ; రాగి నాణెం "కప్పరూన్" అనియూ, తగర నాణెం "టిన్నీ" అనియూ పిలువబడెను.

04_U1_Eco_Tel Med.indd 272 04/04/2024 10:35:50



రసీదు (చెల్లుచీటి) ఇచ్చేవారు. స్వర్ణకారులు అందించెడి ఈ రసీదు ప్రత్యామ్నాయ నగదుగా, తదనంతరం కాగితపు నగదుగా పరిణామం చెందెను. కాగితపు నగదు నియంత్రణ మరియు క్రమబద్ధీకరణ చర్యలను ఆయా దేశాల కేంద్ర బ్యాంకు (రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా) చేపట్టును. భారతదేశంలో కాగిత నగదు ముద్రణ, వినియోగం, నియంత్రణ చర్యలను 1935వ సంవత్సరం ఏర్పరచబడిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) చేపడుతున్నది. ప్రస్తుతం చలామణీలో ఉన్న కాగితపు నగదు భారత రిజర్వ్ బ్యాంక్ ప్రవేశపెట్టినదే అగును.





రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా

కృత్యం: 1

క్రింది పట్టికను పూర్తి చేయండి:

వ.సం	దేశం పేరు	నగదు పేరు
1	ఇండియా	
2	జర్మనీ	
3	జపాను	
4	సింగపూరు	
5	మలేషియా	
6	సౌదీఅరేబియా	
7	అమెరికా సంయుక్త రాష్ట్రాలు	
8	ఇంగ్లాండు (UK)	
9	శ్రీలంక	
10	పాకిస్తాను	

ఋణ నగదు లేదా బ్యాంకు నగదు
(Credit Money or Bank Money)

ఋణ నగదు (క్రెడిట్ మనీ) అనునది కాగితపు నగదుతోపాటే రూపొందెను. ప్రజలు తమ నగదులో కొంత భాగాన్ని బ్యాంకులందు పొదుపు మొత్తాలుగా దాచుకొని, అవసరమైనప్పుడు చెక్కుల ద్వారా తమ ఖాతా నుండి తీసుకోవచ్చును. "చెక్కు" అనునది (ఋణ నగదు/బ్యాంకు నగదు) నగదు కాదు. కానీ, ఇది నగదు యొక్క విధులను నిర్వర్తించును.



04_U1_Eco_Tel Med.indd 273 04/04/2024 10:35:50

సమీప నగదు (Near Money)

నగదు మారక చెల్లింపులు, ట్రెజరీ బిల్లులు, ఋణ పత్రాలు, పొదుపు పత్రాలు వంటివి పరిణామ క్రమంలోని చివరిదశ నగదు రూపాలు.

వర్తమాన కాల నగదు రూపాలు

ప్లాస్టిక్ నగదు (Plastic Money)

క్రెడిట్ కార్డు మరియు డెబిట్ కార్డు వంటివి ఆధునిక ప్లాస్టిక్ నగదు రూపంగా చలామణీ అవుతున్నాయి. నగదు రహిత చెల్లింపులే వీటి ప్రధాన ఉద్దేశ్యం.



ఇ – నగదు (E-Money)

బ్యాంకుల కంప్యూటరు వ్యవస్థ ద్వారా చెల్లింపబడు ఎలక్ట్రానిక్ నగదు రూపమును 'ఇ – మనీ' అంటారు.

ఆన్‌లైన్ బ్యాంకింగ్ (నెట్ బ్యాంకింగ్)

బ్యాంకు ఖాతాదారులు లేదా ఆర్థిక సంస్థలు అంతర్జాలం ద్వారా ఎలక్ట్రానిక్ నగదు రూపంలో విశ్వవ్యాప్తంగా నగదు పరివర్తనలు చేయు ప్రక్రియను 'ఆన్‌లైన్/నెట్ బ్యాంకింగ్' అంటారు.



ఇ – బ్యాంకింగ్ *(E-Banking)*

ఇ – బ్యాంకింగ్‌ను 'నెఫ్ట్ (NEFT నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్ఫర్) అని కూడా అంటారు. ఎలాంటి చెక్కు లేదా డి.డి. వంటివి లేకుండా నగదును ఒక ఖాతా నుండి మరో ఖాతాలోకి నేరుగా జమ చేయుటకు ఇ – బ్యాంకింగ్ తోడ్పడును.



కృత్యము : 2

- వస్తురూప నగదు, లోహ నగదు, ప్లాస్టిక్ నగదు, కాగిత నగదు వంటి వివిధ రూపాల్లోని నమూనా నగదును (డూప్లికేట్ మనీ) రూపొందించుము.
- ఒక్కో విద్యార్థి బృందానికి ఒక నమూనా నగదును అందించుము.
- నగదు యొక్క పరిణామ దశలను గురించి ఉపాధ్యాయుడు మరియు విద్యార్థులు విరివిగా చర్చించుము.

నగదు విలువ

ఒక దేశమునందలి వస్తువులు మరియు సేవల కొనుగోలు శక్తిని "నగదు విలువ" అని అంటారు. నగదు విలువ అనునది వస్తుసేవల ధరలపై ఆధారపడి ఉండును. అయితే, నగదు విలువ మరియు ధరలు విలోమానుపాతంలో ఉంటాయి.

రూపాయి – సంకేతము

భారతదేశపు (నగదు) రూపాయి సంకేతమును తమిళనాడు రాష్ట్రం విళ్ళుపురం జిల్లాకు చెందిన శ్రీ. ఉదయకుమార్ రూపొందించెను. ఈ సంకేతాన్ని జూలై 15, 2010 నందు భారత ప్రభుత్వం ఆమోదించెను.

నగదు విలువ రెండు రకాలుగా ఉండును. అవి :

1. జాతీయ నగదు విలువ (Internal value of money)
2. అంతర్జాతీయ నగదు విలువ (External value of money)

జాతీయ స్థాయిలో వస్తుసేవల కొనుగోలు శక్తిని "జాతీయ / స్వదేశీ నగదు విలువ" అనియూ; ఇతర దేశాలయందలి వస్తుసేవలను కొనుగోలు చేయగల శక్తిని "అంతర్జాతీయ / విదేశీ నగదు విలువ" అనియూ పిలుస్తారు.

04_U1_Eco_Tel Med.indd 274 04/04/2024 10:35:51

కృత్యం: 3

- విద్యార్థులు నగదు విలువను గురించి చర్చించుట.
- తరగతిగదిని నమూనా దుకాణంగా లేదా నమూనా సంతగా రూపొందించుట.
- దుకాణంలో విద్యార్థులు వస్తువులను కొనుగోలు చేయుట.
- సంత వ్యాపార కార్యకలాపాలను నిర్వహించుట.
- నగదు విలువను గూర్చి ఉపాధ్యాయుడు మరియు విద్యార్థులు చర్చించుట.

నగదు – స్వభావం

నగదు నిర్వచనం, అర్థం మరియు స్వభావాన్ని గురించి పలు భిన్నమైన అభిప్రాయాలు, సంశయాలు కలవు. స్కిటోవ్‌స్కీ అభిప్రాయం ప్రకారం, "నగదు అనునది ఒక సంక్లిష్టమైన భావన. ఇది కొలత ప్రమాణం, పరివర్తన మాధ్యమం మరియు ధర నిర్ణాయక క్షేత్రం మొదలగు మూడు రకాల విధులను నిర్వర్తించుచున్నది". నగదు దాని విధుల ఆధారంగా నిర్ణయించబడుతుంది. నగదు మారకంగా ఏవేవి వినియోగించబడుచున్నవో వాటిని నగదు అని చెప్పవచ్చును. ప్రొఫెసర్ వాకర్ అభిప్రాయం ప్రకారం, నగదు యొక్క ధర్మములను ఏది నిర్వర్తించునో అదియే నగదు అనబడును.

నగదు నిర్వచనాలన్నియూ దాని విధులు మరియు కార్యకలాపాలను ఆధారం చేసుకొనియే చెప్పబడుతున్నది. "ఒక దేశము/రాజ్యము నగదు అని దేనిని సూచించునో, ప్రకటించునో అదియే నగదు," అని కొందరు ఆర్థికవేత్తలు చట్టబద్ధమైన నిర్వచనం తెలిపిరి. నగదు ప్రజలందరి ఆమోదాన్ని మరియు ఋణచెల్లింపులకైన చట్టబద్ధ అధికారాన్ని కలిగియుండును. అయితే, చట్టబద్దంగా ఒప్పంద నగదును చెల్లించినపుడు ప్రతిగా వస్తుసేవల విక్రయాలు నిరాకరింపబడినచో, ప్రజలు ఆ నగదును ఆమోదించరు. ఇంకో విషయం ఏమిటంటే ప్రజలు ఋణచెల్లింపుల కొరకు చట్టబద్దత కలిగిన నగదును మాత్రమే కాకుండా, చట్టబద్దత కల్పించబడని ఇతర వస్తు అంశాలను కూడా 'నగదు'గా స్వీకరిస్తారు. ఎందుకనగా, నగదు అనునది స్వేచ్ఛా సంచార స్వభావాన్ని కలిగియుండును కనుక.

నగదు యొక్క విధులు



నగదు యొక్క విధులను ప్రాథమిక లేదా ప్రధాన విధులు, ద్వితీయ విధులు మరియు పరిమిత విధులు అని మూడు విధాలుగా వర్గీకరింపవచ్చును.

ప్రాథమిక విధులు

నగదు యొక్క ప్రాథమిక విధులు ఆర్థిక కార్యకలాపాలపై ఆధారపడి రూపొందును. అవి:

i) పరివర్తనా మాధ్యమం లేదా నగదు చెల్లింపుల మాధ్యమం

సరకులు, వస్తుసేవలను కొనుగోలు చేయుటకు నగదు తోడ్పడుతుంది.

ii) ధరల కొలత ప్రమాణం

అన్ని రకాల వస్తు సేవల విలువలను, ధరలను నగదుతో లెక్కింపనగును. తద్వారా, పలు రకాల సరకులు మరియు వస్తువుల పరివర్తన నిష్పత్తిని సులభంగా తీర్మానింపవచ్చును.

ద్వితీయ విధులు

నగదు యొక్క ముఖ్యమైన మూడు ద్వితీయ విధులు ఏమనగా ....

i) వాయిదా చెల్లింపుల ప్రామాణిక విలువ

నగదు భవిష్యత్కాల చెల్లింపులకు కూడా తోడ్పడును. ఒక ఋణగ్రహీత తాను పొందిన ఋణమును నిర్ణీత కాలంలోగా వాయిదాల పద్ధతిలో చెల్లించుటకు నగదు తోడ్పడుచున్నది.

ii) ధర నిర్ణాయక క్షేత్రం లేదా కొనుగోలు శక్తి క్షేత్రం

కొన్ని సరకులు నిర్ణీత కాలపరిమితిలోగా చెడిపోవుట వలన, అలాంటి సరకులను నిల్వయుంచుకొనుటను వస్తుమార్పిడి పద్ధతి ప్రోత్సహించుట లేదు. నగదు రూపొందిన తర్వాత

04_U1_Eco_Tel Med.indd 275 04/04/2024 10:35:51

ప్రజలు తమ భవిష్య అవసరాల కొరకు నగదును నిల్వ ఉంచుకొనుటకు ప్రారంభించిరి. ఎందుకనగా, నగదు ఎప్పటకీ నశించుట లేదు.

iii) విలువల పరివర్తన లేదా కొనుగోలు శక్తి పరివర్తన

నగదును వినియోగించి సరకులను సుదూర ప్రాంతాలకు, విదేశాలకు పరివర్తన చేయవచ్చును. కావున, కొనుగోలు శక్తిని ఒక చోటు నుండి మరోచోటుకు తరలించడానికి నగదు దోహదపడును.

పరిమిత విధులు

1. ఋణమునకు ఆధారంగా రూపొందును.
2. మూలధనం యొక్క ఉత్పత్తిశక్తిని అధికరించును.
3. దేశీయ ఆదాయాన్ని లెక్కించును మరియు వ్యాప్తి గావించును.

ఉన్నత ఆలోచనా ప్రశ్న (Hots)

'నగదు' ను కనిపెట్టకపోయుంటే – పర్యవసానాన్ని ఊహించుము.

ధరలు పెరిగి, నగదు విలువ పతనమగు ప్రక్రియకు "ద్రవ్యోల్బణం " అని పేరు. ధరలు తగ్గి, నగదు విలువ పెరుగు ప్రక్రియకు "ప్రతిద్రవ్యోల్బణం అని పేరు.

బ్యాంకులందు పొదుపు చేయుట మరియు పెట్టుబడులు

పొదుపు చేయుట

పొదుపు చేయుట



వ్యక్తుల ప్రస్తుత అవసరాలకు ఖర్చుచేయకుండా, భవిష్యత్కాల అవసరాల కొరకు తమ ఆదాయంలోని కొంత మొత్తాన్ని దాచియుంచుటను పొదుపు చేయుట అంటారు. ఒక వ్యక్తి నగదును అనేక మార్గాలలో పొదుపు చేయవచ్చును. నగదును పొదుపు చేయడానికి బ్యాంకులు పలురకాలైన ఖాతాల సదుపాయాన్ని కల్పించుచున్నాయి. వాటిని గురించి వివరంగా తెలుసుకుందాం.

1) విద్యార్థుల పొదుపు ఖాతా

కొన్ని బ్యాంకులు యువతకు, ప్రధానంగా ఉన్నత విద్యాలయాలు మరియు కళాశాలల్లో చదివెడి విద్యార్థుల కొరకు ప్రత్యేకమైన పొదుపు ఖాతా పథకాలను అమలుచేస్తున్నాయి. పూజ్య నిల్వ(జీరో బాలెన్స్) వంటి సరళీకృత నిబంధనలను కలిగియుండడం, విద్యార్థుల పొదుపు ఖాతా యొక్క విశిష్టాంశం అగును.

2) సేవింగ్స్ డిపాజిట్స్ (పొదుపు ధరావతు)

బ్యాంకు ఖాతాదార్లు తమ వర్తమాన ఆదాయంలో కొంత భాగాన్ని పొదుపు చేయుటకు 'సేవింగ్స్ డిపాజిట్' అని పేరు. ఖాతాదారు తమకు అవసరమైన సమయంలో తమ ఖాతా నుండి నగదు తీసుకోవచ్చును. ఈ డిపాజిట్లకు బ్యాంకులు నామమాత్రపు వడ్డీ (అతి తక్కువ వడ్డీ) చెల్లిస్తాయి.

3) కరెంటు అకౌంట్ డిపాజిట్స్ (వర్తమాన ధరావతు)

సాధారణంగా బ్యాంకులందు వ్యాపార సంస్థలు, వర్తకులు మరియు ప్రభుత్వ అధికారులు కరెంట్ అకౌంట్‌ను (వర్తమాన ఖాతా) ప్రారంభిస్తారు. అవసరానికి తగినట్లుగా బ్యాంకుల ద్వారా నగదు లావాదేవీలను నిర్వహించడానికి ఈ కరెంట్ అకౌంట్లు తోడ్పడుతాయి.

4. ఫిక్స్‌డ్ డిపాజిట్ (స్థిర ధరావతు)

బ్యాంకు ఖాతాదార్లు (మదుపర్లు) తమ నగదుకు తగిన భద్రత, స్థిరమైన ఆదాయం (వడ్డీరూపంలో) లభించుట కోసం స్థిర ధరావతు ఖాతాలను ప్రారంభిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లకు "టెర్మ్ డిపాజిట్లు" అని కూడా పేరు. సాధారణంగా ఇవి నిర్ణీత కాలపరిమితి వరకు స్థిరంగా ఉంచబడుతాయి.

04_U1_Eco_Tel Med.indd 276 04/04/2024 10:35:51

పొదుపు వలన కలిగే ప్రయోజనాలు

- ఆర్థిక స్వావలంబన పొందవచ్చును.
- ఆకస్మిక ఖర్చులను గురించి దిగులు చెందనవసరం లేదు.
- మీ ఉపాధిని కోల్పోయినపుడు, పొదుపు మీకు ఆర్థిక అండగా నిలుచును.
- మీ ఆర్థిక పరిస్థితులు తారుమారైనా, మీరు నిశ్చింతగా ఉండడానికి వీలగును.
- ఉద్యోగ విరమణకు తర్వాత హాయిగా జీవించడానికి పొదుపు తోడ్పడును.
- నేటి పొదుపు, రేపటి ఆర్థిక భద్రత.

విద్యార్థులలో పొదుపు చేయు గుణమును ప్రోత్సహించుట.

- పన్నులు మరియు ఖాతాల తనిఖీలను గురించి బోధించాలి.
- అభివృద్ధి చెందుచున్న నగదు లావాదేవీ కార్యకలాపాలలో పాల్గొనజేయాలి.
- విద్యా ఉపకారవేతనాలు పొందడానికి ప్రోత్సహించాలి.
- విద్యార్థులు ఆదాయ వ్యయ పత్రం (బడ్జెట్) రూపొందించుటకు మరియు విద్యా ఋణాలు పొందడానికి సాయపడాలి.
- వ్యక్తిగత పొదుపు యొక్క ఆవశ్యకతను తెలియజెప్పాలి.
- విద్యార్థి సంచాయికా పొదుపు ఖాతాను ప్రారంభించడానికి ప్రోత్సహించాలి.

పెట్టుబడులు

ఆర్థికరంగంలో, ఏదేని ఒక అంశాన్ని మూలధనంగా (పెట్టుబడిగా) ఉంచెడి ప్రక్రియను "పెట్టుబడులు" అంటారు. అనగా, డబ్బు, కాలం, మేధస్సు, ప్రయత్నం లేదా ఇతర అంశాలలో దేనినైననూ మూలధనముగా ఉంచి, తద్వారా భవిష్యత్కాలంలో ఆ పెట్టుబడులతో పాటు గణనీయమైన లాభాదాయాన్ని పొందడమే పెట్టుబడి అగును.



పలురకాల మార్గాలలో, రంగాలలో పెట్టుబడులను పెట్టవచ్చును.అవి:

1. వాణిజ్య విపణి (స్టాక్ ఎక్ఛేంజి)
2. పొదుపు పత్రాలు (బాండ్లు)
3. పరస్పర మూలధనం (మ్యూచువల్ ఫండ్స్)
4. బీమా (ఇన్సూరెన్స్)
5. వార్షికాలు (ఆన్యుటీస్)
6. ధరావతు ఖాతా లేదా ఇతర పొదుపు పత్రాలు లేదా ఆస్తులు

కొన్ని రకాల పెట్టుబడుల వలన కొన్ని సమయాల్లో ఆర్థికంగా నష్టాలు వాటిల్లిననూ అదే పెట్టుబడుల ద్వారా ఎక్కువ లాభం గడించడం కూడా వాస్తవమే. పెట్టుబడులు దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయి.

నల్లధనం (Black Money)

ప్రభుత్వ పద్దులలోకి రాని నగదును నల్లధనం అంటారు. బడా వ్యాపారవేత్తల వలన నల్లధనం రూపొందుతుంది. వీరు తమ ఆర్థిక లావాదేవీలయందు లభించిన వాస్తవిక ఆదాయాన్ని తెలియజేయుటలేదు. పన్ను చెల్లింపుల కొరకు కొంత మొత్తాన్ని మాత్రమే వీరు ఆదాయంగా చూపిస్తారు.



నల్లధనం

నేరస్తులు, దొంగ వ్యాపారులు (స్మగ్లర్), దొంగ సరకుల నిల్వదార్లు, పన్ను ఎగవేతదార్లు మరియు అసాంఘిక శక్తులు భారీస్థాయిలో నల్లధనాన్ని సంపాదిస్తారు. భారతదేశంలో నల్లబజారు వ్యాపారాల ద్వారా సంపాదించిన నల్లధనానికి ఎటువంటి

04_U1_Eco_Tel Med.indd 277 04/04/2024 10:35:51

పొదుపు మరియు పెట్టుబడి వ్యత్యాసాలు		
విషయాంశం	**పొదుపు**	**పెట్టుబడి**
అర్థం	వ్యక్తిగత ఆదాయంలో ఖర్చులేకుండా దాచియుండు కొంత మొత్తమే పొదుపు	స్థిర ఆదాయం మరియు లాభం కొరకు నిర్ణీత రంగాలలో కొంత మొత్తాన్ని మూలధనంగా ఉంచడమే పెట్టుబడి.
ఉద్దేశం	స్వల్పకాలిక లేదా అత్యవసర కాల అవసరాలను నెరవేర్చుకొనుటకు తోడ్పడును.	పెట్టుబడులను పెంపొందించుకొనుటకు, లాభ సంపాదనకు తోడ్పడును.
నష్ట అవకాశాలు	చాలా తక్కువ	చాలా ఎక్కువ
ఆదాయం (లాభం)	చాలా స్వల్పం (లేదా) లాభాదాయం ఉండదు.	ఊహించినదానికంటే ఎక్కువ.
ద్రవ్యత్వం	అధిక ద్రవ్యత్వం	అల్పద్రవ్యత్వం

పన్నులూ చెల్లింపబడుట లేదు. భారతీయులు విదేశీ బ్యాంకులందు దాచియుంచిన అపరిమితమైన నల్లధనం విలువ ఎంతో తెలియరాలేదు. నేరస్తులకు కఠిన శిక్షలు విధించకపోవడమే భారతదేశంలో నల్లధనం అధికరించుటకు గల ప్రధాన కారణమగును.

ఆర్థిక వ్యవస్థపై నల్లధనం యొక్క ప్రభావాలు

1. ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ (ఒకవైపు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ, మరొక వైపు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ)
2. పన్ను ఎగవేత వలన, ప్రభుత్వ ఆదాయం తగ్గిపోవును.
3. వాస్తవిక పరిణామం కంటే తగ్గింపు అంచనాలు
4. పేదలు మరియు ధనికుల మధ్య అంతరాలు పెరుగుదల.
5. ఆడంబర జీవితం – అధిక ఖర్చులు
6. ఆర్థిక అసమానతల పెరుగుదల
7. ఉత్పత్తి విధానాలు వక్రించుట
8. ఆర్థిక మాంద్య భయం అధికరించుట

నల్లధనానికి వ్యతిరేకంగా సమీపకాలంలో చేపట్టిన చర్యలు

1. భారతదేశం మరియు ఇతర దేశాల ఒత్తిడికి తలొగ్గిన స్విట్జర్లాండు ప్రభుత్వం, తమ స్విస్ బ్యాంకులో ఖాతాలను కలిగియున్న విదేశీయుల వివరాల అందజేతపై, ఇతర దేశాలతో సహకరించుచున్నది.
2. సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా, నల్లధనంపై దర్యాప్తు చేయడానికి, ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడెను.
3. నగదు విలువ రద్దు చేయబడెను.

మీకు తెలుసా?

భారత ప్రభుత్వం 'నల్లధనమును' నిర్మూలించెడి ఉద్దేశంతో, 2016 వ సం॥ నవంబరు 8వ తేదీన దేశవ్యాప్తంగా చలామణీలో ఉండిన 500 రూపాయలు మరియు 1000 రూపాయల కరెన్సీ నోట్ల చలామణిని (విలువను) రద్దుచేసెను.

నల్లధనానికి వ్యతిరేకంగా భారతదేశ చట్టాలు

1. నగదు ఎగవేత నియంత్రణ చట్టం – 2002
2. లోక్‌పాల్ మరియు లోకాయుక్త చట్టం.
3. అవినీతి నిరోధక చట్టం – 1988.
4. బహిరంగపరచని విదేశీ ఆదాయం మరియు ఆస్తుల ముసాయిదా (పన్ను విధింపు) – 2015.
5. బినామీ లావాదేవీల నిరోధక చట్టం – 1988, 2016లో సవరించబడెను.
6. స్థిరాస్తి (క్రమబద్ధీకరణ మరియు అభివృద్ధి) చట్టం – 2016.

04_U1_Eco_Tel Med.indd 278 04/04/2024 10:35:52

సారాంశము

- మనీ (డబ్బు) అను పదం 'మోనెటాజునో' అను రోమను పదం నుండి వచ్చెను.
- వస్తుమార్పిడి పద్ధతి: ప్రాచీన కాల మానవులు నగదు లేకుండా ఒక వస్తువు కొరకు మరో వస్తువును ఇచ్చిపుచ్చుకొనిరి.
- ఆధునిక నగదు పరిణామ రూపాలు: వస్తు నగదు, లోహనగదు, కాగిత నగదు, ఋణ నగదు, సమీప నగదు మరియు వర్తమాన నగదు.
- నగదు, దాని విధుల ఆధారంగా నిర్వచింపబడును. నగదు మారకంగా ఏది వినియోగింపబడునో, అదియే నగదు. "నగదు ధర్మాలను ఏది నిర్వర్తించునో, అదియే నగదు".
- దేశంలో సరకులు మరియు సేవలను కొనుగోలు చేయు శక్తి, ఆ దేశ 'నగదు విలువ' అనబడును.
- వర్తమాన ఖర్చులకు వినియోగించకుండా దాచియుంచెడి కొంత మొత్తాన్ని 'పొదుపు' అంటారు. భవిష్యత్కాల అవసరాల కొరకు 'పొదుపు' చేయబడుచున్నది.
- దేశ ద్రవ్య విధాన షరతులకు అతీతంగా చట్ట వ్యతిరేకంగా సంపాదించెడి నగదును 'నల్లధనం' అంటారు.

పదకోశం

Coincidence	యాదృచ్ఛికం	అకస్మాత్తుగా
Demonitization	నగదు విలువ రద్దు	అధికారిక చలామణీ నిలిపివేయుట.
Dual Economy	ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ	రెండు విభిన్న మార్గాల ఆర్థిక వ్యవస్థ
Purchasing Power	కొనుగోలు శక్తి	నగదు ద్వారా కొనదగు వస్తువుల పరిమాణం
Unanimity	ఏకగ్రీవ నిర్ణయం	ఏకాభిప్రాయాన్ని కల్గియుండుట
Tax Evasion	పన్ను ఎగవేత	చట్టాన్ని మోసగించి, తక్కువ పన్ను చెల్లించుట.
Deterioration	పతనం / క్షీణత	క్రమక్రమంగా తగ్గిపోవుట.

మూల్యాంకనం

4ZEH9

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1) లోహ నగదుగా ఉపయోగించబడిన లోహమేది?
   అ) బంగారం ఆ) వెండి
   ఇ) కంచు ఈ) ఈ మూడు లోహాలు

2) భారతీయ రూపాయి సంకేత రూపకర్త
   అ) ఉదయ్ కుమార్
   ఆ) అమర్త్యసేన్
   ఇ) అభిజిత్ బెనర్జీ
   ఈ) వీరెవరూ కాదు

3) నగదు విలువ అనునది
   అ) స్వదేశీ నగదు విలువ
   ఆ) విదేశీ నగదు విలువ
   ఇ) స్వదేశీ మరియు విదేశీ నగదు విలువ
   ఈ) ఇవేవీ కావు

4) బ్యాంకు నగదు అనబడునది ఏది?
   అ) చెక్కు
   ఆ) డ్రాఫ్ట
   ఇ) క్రెడిట్ మరియు డెబిట్ కార్డులు
   ఈ) పైవన్నియూ

5) సరికాని దానిని గుర్తించుము. పెట్టుబడులకు అనువైన రంగము
   అ) స్టాక్ ఎక్ఛేంజి ఆ) పొదుపు పత్రాలు
   ఇ) పరస్పర మూలధనం ఈ) పన్ను చెల్లింపులు

04_U1_Eco_Tel Med.indd 279 04/04/2024 10:35:52

6) నల్లధనము రూపొందుటకు కారకులు
అ) పన్ను ఎగవేతదార్లు
ఆ) అక్రమ నిల్వదార్లు
ఇ) దొంగ వ్యాపారులు
ఈ) వీరందరూ

II. క్రింది ఖాళీలను పూరింపుము

1) ఆన్‌లైన్ బ్యాంకింగ్‌ను _____ అని కూడా పిలుస్తారు.

2) ఏది నగదు విధులన్నింటినీ నిర్వర్తించునో, అదియే _____.

3) ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్‌ను _____ అని కూడా పిలుస్తారు.

4) క్రెడిట్ కార్డు మరియు డెబిట్ కార్డులు _____ నగదు అగును.

5) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించబడిన సంవత్సరం _____

III. జతపరచుము

1.	వస్తుమార్పిడి పద్ధతి	పన్ను ఎగవేతదార్లు
2.	రిజర్వు బ్యాంకు చట్టం	ఎలక్ట్రానిక్ నగదు
3.	ఇ – నగదు	ఖర్చు చేయని ఆదాయం
4.	పొదుపు	వస్తువుల పరస్పర వినిమయం
5.	నల్లధనం	1935

IV. ఒక్క పదములో జవాబులిమ్ము

1. నగదు (మనీ) అను పదం దేని నుండి ఉద్భవించెను?

2. భారతదేశంలో కాగిత నగదును ముద్రించి, సరఫరా చేయునది ఎవరు?

V. సరియైన కథనమును గుర్తించుము.

1. వస్తుమార్పిడి పద్ధతిలోని లోపాలు
I. ద్విముఖ అవసరాలలో వ్యత్యాసాలు ఉండడం.
II. సంపదను దాచి ఉంచుటలో శ్రమ లేకుండుట.
III. సాధారణ కొలత ప్రమాణము.
IV. అవిభాజ్య వస్తువినియోగం
అ) I మరియు II సరియైనవి
ఆ) I మరియు IV సరియైనవి
ఇ) I III మరియు IV సరియైనవి
ఈ) అన్నియూ సరియైనవి.

VI. సరికాని జవాబును కనుగొనుము.

1. ప్రస్తుతకాల నగదు పరివర్తన రూపాలు
అ) క్రెడిట్ కార్డు ఆ) వస్తుమార్పిడి పద్ధతి
ఇ) డెబిట్ కార్డు ఈ) ఆన్‌లైన్ బ్యాంకింగ్

2. ఆర్థిక వ్యవస్థపై నల్లధనం యొక్క ప్రభావాలు
అ) ద్వంద్వ ఆర్థిక విధానం
ఆ) ఆర్థిక సమానత్వ లోపము
ఇ) ఉత్పత్తిపై ప్రభావం లేకుండుట
ఈ) ఆడంబర జీవన వ్యయం

VII. క్లుప్తంగా జవాబునిమ్ము

1) వస్తుమార్పిడి పద్ధతి అంటే ఏమిటి?

2) ప్రస్తుతకాల నగదు రూపాలేవి?

3) ఇ – బ్యాంకింగ్ మరియు ఇ – నగదు గురించి వ్యాఖ్యానించుము.

4) మన జీవితంలో నగదు యొక్క ఆవశ్యకత ఏమిటి?

5) 'నగదు విలువ' అంటే ఏమిటి?

6) పొదుపు మరియు పెట్టుబడి అంటే ఏమిటి?

7) 'నల్లధనం' అంటే అర్థమేమిటి?

8) ఆర్థిక వ్యవస్థపై నల్లధనం యొక్క ప్రభావాలేమిటి?

VIII. విపులంగా జవాబునిమ్ము.

1) వస్తుమారక పద్ధతిలోని లోపాలను పేర్కొనుము.

2) నగదు పరిణామక్రమమును గురించి వ్రాయుము.

3) నగదు యొక్క విధులను వివరింపుము.

4) బ్యాంకు డిపాజిట్టు రకాలను ఉదహరించుము.

5) పొదుపు మరియు పెట్టుబడి మధ్య గల భేదములను జాబితా చేయుము.

04_U1_Eco_Tel Med.indd 280 04/04/2024 10:35:52

6) 'నల్లధనం' అనగానేమో నిర్వచించి, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాలను వర్ణింపుము.

IX. ప్రణాళికా కృత్యాలు

1. భారతదేశం మరియు విదేశాలకు చెందిన పురాతన మరియు వర్తమాన కాలపు నగదు రూపాల నకళ్ళను సేకరించి, చార్టుపై ప్రదర్శించుము.
2. మీ దగ్గరలోని తపాలా కార్యాలయానికి వెళ్ళి, భారతదేశంలో అమలుచేస్తున్న పొదుపు పథకాల వివరాలను సేకరించుము. తరగతి గదిలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పొదుపు పథకాలను గూర్చి చర్చించుము.

X. జీవన నైపుణ్యాలు

1. విద్యార్థులు నగదు విలువను తెలుసుకొనుట కొరకు, తరగతిగదిని ఒక నమూనా దుకాణం లేదా సంతలాగా రూపొందించుము.
2. నమూనా దుకాణంలో విద్యార్థులు వస్తువులను కొనండి; వ్యాపార కార్యకలాపాలను నిర్వహించండి.
3. ఉపాధ్యాయుడు మరియు విద్యార్థులు 'నగదు విలువ' ను గురించి చర్చించండి.



పరిశీలనా గ్రంథాలు

1. Jhingan - Monetary Economics
2. JagdishHanda – Monetary economics
3. Wynne A. H. Godley – Monetary economics
4. Mervyn K. Lewis – Monetary Economics



అంతర్జాల వనరులు

1. www.investopedia.com
2. www.vikaspedia.com
3. www.coinsindia.com



అంతర్జాల కృత్యము

నగదు, పొదుపు మరియు పెట్టుబడులు

సోపానములు

- సోపానం 1: ఇవ్వబడిన URL లేదా QR సంకేతమును ఉపయోగించి, అంత ర్జాల పేజీకి వెళ్ళుము.
- సోపానం 2: నగదు మారక విలువను (Currency converter) సందర్శించుము.
- సోపానం 3: క్రింది వైపు కనబడు 'డ్రాప్ డౌన్ మెనూ' కు వెళ్ళి, నగదు మారక నిష్పత్తి విలువ తెలుసుకోవాల్సిన ఏదేని రెండు దేశాల పేర్లను ఎంపిక చేయుము. విలువను గ్రహింపుము. (ఉదా॥ India - America)

Website URL:

https://fx - rate.net/

5CHFS

04_U1_Eco_Tel Med.indd 281 04/04/2024 10:35:52

అధ్యాయము - 2

ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగములు



అభ్యసన లక్ష్యాలు

- ప్రభుత్వ రంగ పూర్వ చరిత్రను తెలుసుకొనుట.
- పలు రకాలైన సాంఘిక–ఆర్థిక అభివృద్ధి సూచికలను గురించి తెలుసుకొనుట.
- ప్రభుత్వ రంగపు ప్రాముఖ్యతను అర్థం చేసుకొనుట.
- ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగములకు మధ్య వైవిధ్యతను అర్థం చేసుకొనుట.
- ప్రైవేటు రంగముల కార్యకలాపములు అర్థం చేసుకొనుట.

TI9CV

పరిచయము

భారతదేశము స్వాతంత్ర్యమును పొందిన సమయంలో వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశముగాను, బలహీనమైన పారిశ్రామిక రంగమును కలిగిన దేశంగాను ఉండినది. దేశంలో అధిక మొత్తంలో పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగ సమస్యలు ఉండినవి. భారతదేశము ఆ సమయమందు అతి క్లిష్టమైన ఆర్థిక మరియు సామాజిక సమస్యలను ఎదుర్కొనుచుండెను. ఈ కారణముచేత దేశమును అభివృద్ధి పరచుటలో ప్రభుత్వము విస్తృత పాత్రను పోషించవలసిన స్థితిలో ఉండెను. కావున, ఆర్థిక వ్యవస్థ అనునది సమధర్మ ఆధారంగా ఉండవలెనని భారతదేశం తలచినది. ప్రభుత్వ రంగములను, ప్రైవేటు రంగములను ఏకీకరించుట వలన, ఒక నిలకడైన అధిక పక్ష ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని దేశము భావించినది. భారతదేశములో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పద్ధతి అనుసరించబడి ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థలచే ఆచరించబడుచున్నది.

ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగములు

మన దేశంలో చిన్న లేక పెద్ద పారిశ్రామిక రంగము లేక వర్తకము, ప్రైవేటుకు సొంతమైన లేక ప్రభుత్వానికి చెందిన అన్ని రకముల వాణిజ్య సంస్థలు కలవు. ఈ సంస్థలు మన రోజువారి ఆర్థిక జీవితంలో భాగస్వామ్యము పంచుకొనుట వలన, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఒక భాగంగా పరిగణించబడుచున్నవి. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ప్రైవేటు వ్యక్తులకు చెందిన మరియు ప్రభుత్వమునకు చెందిన వాణిజ్య సంస్థలను కలిగి ఉండుట వలన ఇది ఒక మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా పిలవబడుచున్నది. భారత రాజకీయ వ్యవస్థలో ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థలు కలిసి మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ఆచరించుటకు అనుమతించబడినది. కావున ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వ రంగము మరియు ప్రైవేటు రంగము అను రెండు వర్గాలుగా వర్గీకరించవచ్చును.

సమాజం యొక్క అన్ని శాఖల అభివృద్ధిని మెరుగుపరచుటకుగాను ప్రభుత్వ రంగములకు మరియు ప్రైవేటు రంగములకు ప్రత్యేకమైన విధులు

04_U2_Eco_Tel Med.indd 282 06/04/2024 14:55:25

కేటాయించబడుచున్నవి. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్నవి. అదే సమయంలో ప్రైవేటు రంగ పరిశ్రమలు వైయుక్తిక వ్యక్తుల యాజమాన్యం క్రింద ఉన్నవి. ప్రభుత్వ రంగము ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క సంపూర్ణ అభివృద్ధిని సాధించుచున్నది. ప్రభుత్వ రంగములు సేవా దృక్పథంతో, ప్రైవేటు రంగములు లాభ దృక్పథంతో పనిచేయును.

మీకు తెలుసా?

మిశ్రమ ఆర్థిక విధానం అనునది పెట్టుబడిదారీ విధానం మరియు సామ్యవాద విధానాల కలయిక.



ప్రభుత్వ రంగము-నిర్వచనం

సామాన్య ప్రజలకు వస్తువులు మరియు సేవలను అందించే కార్యకలాపములలో పాల్గొను రంగము ప్రభుత్వ రంగము. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము లేక స్థానిక ప్రభుత్వ యాజమాన్యము, నియంత్రణ మరియు పర్యవేక్షణలో ప్రభుత్వ రంగానికి చెందిన శాఖలు, ప్రాతినిధ్య సంస్థలు మరియు పాలక సంఘాలు పని చేయును.

ప్రభుత్వ రంగము-చరిత్ర

1947లో భారతదేశము స్వాతంత్ర్యము పొందిన సమయంలో బలహీనమైన పారిశ్రామిక రంగమును కలిగిన దేశముగా, ప్రాథమికంగా వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఉండినది. తమ సొంత ఆర్థిక ప్రయోజనాల కొరకు, ఉపఖండమును సైన్యముచే అణచివేసి, పాలించుట కొరకు ఏర్పరచిన 18 కర్మాగారాలు మాత్రమే ఉండెను. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి వేగవంతమైన పారిశ్రామికీకరణను ఆదరించాల్సిన ఆకాంక్ష ఉండినది. ఆర్థిక అభివృద్ధి, జీవన ప్రమాణాల అభివృద్ధి మరియు ఆర్థిక సార్వభౌమత్వ అభివృద్ధికి పారిశ్రామికీకరణ తోడ్పడగలదు.

ప్రభుత్వ జోక్యం మరియు నియంత్రణకు వీలు కల్పించిన బొంబాయి పథకమును(1940)ఆధారంగా చేసుకొని 1948వ సంవత్సరం మొట్టమొదటి పారిశ్రామిక విధాన ప్రకటన రూపొందింపబడెను. ఈ ప్రకటనలో పారిశ్రామిక రంగ అభివృద్ధికైన విస్తృత యుక్తులను దీర్ఘకాలిక అంశముల ద్వారా నిర్వచించినది. అదేవిధంగా, 1950 మార్చి నెలలో కేబినెట్ మంత్రిత్వశాఖ తీర్మానము చేత ప్రణాళికా సంఘం ఏర్పాటు చేయబడినది. అంతేకాక పారిశ్రామిక రంగ అభివృద్ధి చర్యలను చేపట్టుటకు ప్రభుత్వమునకు అధికారమును ఇచ్చు ఉద్దేశ్యంతో 1951వ సంవత్సరంలో పారిశ్రామిక చట్టము రూపొందించబడినది.

ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూ దిగుమతులకు ప్రత్యామ్నాయమైన పారిశ్రామికీకరణకు ఆధారంగా గల ఆర్థిక విధానమును ప్రోత్సహించి, మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ఆదరించెను. భారతదేశ ఆర్థిక అభివృద్ధి మరియు ఆధునికీకరణకు భారీ పరిశ్రమలను స్థాపించుటయే మార్గమని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వసించెను. రెండవ పంచవర్ష ప్రణాళిక (1956-60) 1956 సంవత్సరపు పారిశ్రామికీకరణ విధానం పూర్తి చేయుటకు, ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధిని సమర్థించింది. నెహ్రూ భావనలను 'భారతదేశపు ప్రభుత్వ సంస్థల పితామహుడు' అని పిలవబడు డాక్టర్ వి.కృష్ణమూర్తి కొనసాగించెను. గణాంకాల నిపుణుడైన ప్రొఫెసర్ పి.సి.మహలానోబిస్ దీనికి మూలకర్తగా ఉండెను.

04_U2_Eco_Tel Med.indd 283 06/04/2024 14:55:26

ఇది తదుపరి 'ఫ్రీడ్‌మేన్–మహాలానోబిస్ నమూనా' అని పిలువబడింది.

1991 వ సంవత్సరపు పారిశ్రామిక విధానం, మునుపటి విధానములన్నింటికి పూర్తి వైవిధ్యంగా ఉండెను. ఈ విధానం ప్రకారం ప్రభుత్వ రంగములందు పెట్టుబడి పెట్టుటకు ప్రైవేటు రంగమునకు అధిక స్వాతంత్ర్యమును అనుమతించినది. అంతేకాక దేశమునకు వెలుపల ఉన్న వాణిజ్య సంస్థల నుండి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు పిలుపు ఇవ్వబడినది. తత్ఫలితంగా, ఒకటి కంటే ఎక్కువైన దేశములలో కొనసాగించు బహుళజాతీయ సంస్థలు భారతదేశ ఆర్థిక వ్యవస్థయందు ప్రవేశించినది. ఈ విధంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థలు మరియు బహుళజాతీయ సంస్థలు కలిసి పనిచేయుచున్నవి.

ప్రభుత్వరంగ ఉద్దేశ్యములు

- మౌలిక సదుపాయాల కల్పన మరియు విస్తరణ ద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని మెరుగు పరచుట.

ప్రభుత్వ రంగ సంస్థలు

రెండు రకములైన ప్రభుత్వ సంస్థలు కలవు. ప్రభుత్వం పన్నులు, సుంకాలు, రుసుము చెల్లింపుల ద్వారా లభించిన ఆదాయంలో 51 శాతాన్ని మూలధనంగా ఉంచి, వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి నిర్వహించుచున్నది. ఈ సంస్థలు సేవా దృక్పథంతో స్థాపించబడుచున్నవి.

ఇది అతిపెద్ద రంగము. ఇవి ప్రజలకు తంతి తపాలా సేవలు, రైల్వే సేవలు, రక్షణ, విద్య మరియు పారిశుద్ధ్యం వంటి సేవలను తక్కువ ఖర్చుతో అందించడం ద్వారా ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతున్నవి.

ప్రభుత్వ రంగ అంగాలు:

1. **ప్రభుత్వ శాఖలచే నిర్వహణ చేయబడు సంస్థలు**
   ప్రభుత్వ రంగ యాజమాన్యం అనునది దాదాపుగా అన్ని దేశాలలోనూ సహజముగా ఉండునదే.
   ఉదాహరణము: తంతి మరియు తపాలా, రైల్వే, నౌకాశ్రయం, నీటి పారుదల ప్రాజెక్టులు మొదలగునవి.



చెన్నై నౌకాశ్రయము

2. **సహకార సంఘ సంస్థలు:**
   ఇవి ఒక సంస్థాగత చట్టముచే నిర్వహించబడును. ప్రభుత్వము ఇందులో ఒక ప్రధాన భాగస్వామిగా ఉండి, పర్యవేక్షణ గావించును.
   ఉదాహరణ: ఇండియన్ ఆయిల్ పెట్రోనాస్ ప్రైవేట్ సంస్థ, ఇండియన్ ఆయిల్ స్కై ట్యాకింగ్ లిమిటెడ్, రత్నగిరి గ్యాస్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండియన్ సింథటిక్ రబ్బరు లిమిటెడ్.



ఇండియన్ ఆయిల్ పెట్రోనాస్ ప్రైవేట్ లిమిటెడ్

3. **పబ్లిక్ కార్పొరేషన్:**
   పార్లమెంటులో ఆమోదించిన చట్టం ద్వారా ఏర్పడు పౌర సంస్థలను పబ్లిక్ కార్పొరేషన్ అంటారు.
   ఉదాహరణ: జీవిత బీమా సంస్థ (LIC), ఎయిర్ ఇండియా, భారత రిజర్వు బ్యాంక్ , విద్యుత్ శక్తి బోర్డు.



భారత రిజర్వు బ్యాంక్

04_U2_Eco_Tel Med.indd 284 06/04/2024 14:55:26

- ఆర్థిక అభివృదియైన వనరులను ఏర్పరచుట.
- రాబడి మరియు సంపదల పునఃపంపిణీని ప్రోత్సహించుట.
- ఉపాధి అవకాశములను కల్పించుట.
- సమాన ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించుట.
- చిన్నతరహా మరియు ఉప పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించుట.
- ఎగుమతుల ప్రోత్సాహం మరియు ప్రత్యామ్నాయ దిగుమతులను త్వరితపరచుట.



పరిశ్రమల వర్గీకరణ

- భారత ప్రభుత్వ రంగ సంస్థలు, భారత ప్రభుత్వపు 1956వ సంవత్సరం పారిశ్రామిక విధాన తీర్మానం ద్వారా ఆవిర్భవించినది. 1956 సంవత్సరపు చట్టము పరిశ్రమలను మూడు వర్గాలుగా వర్గీకరించినది. రాష్ట్ర ప్రభుత్వమునకు చెందిన పరిశ్రమలు జాబితా **A** అని సూచించబడుచున్నది.
- ప్రైవేటు రంగ పరిశ్రమలు, రాష్ట్ర / ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రారంభించు నూతన పరిశ్రమలు మరియు ఉప పరిశ్రమలు జాబితా **B** గా సూచించబడును.
- ప్రైవేటు రంగములలోని ఇతర పరిశ్రమలను జాబితా **C** అని సూచిస్తారు.

ప్రభుత్వ సంస్థలు 9 రకాలుగా వర్గీకరింపబడుచున్నవి.

1) ప్రభుత్వ సంస్థలు, ఆర్థిక అభివృద్ధికి అత్యవసరమైన మౌలిక సదుపాయాలను అందించవలెను. ఇవి ప్రాథమిక ప్రజా వినియోగములు అని పిలువబడుచున్నది. అందులో విమాన సంస్థలు, నౌకా రవాణా, రైల్వే విద్యుత్ ఉత్పత్తి, సమాచార సాంకేతిక రంగం మొదలగునవి కలవు.

2) ప్రభుత్వ సంస్థలు ఆర్థిక నియంత్రణ అధికారాలను తన అధీనంలో ఉంచుకోవాలి. ఉదాహరణ: రక్షణ, బ్యాంకింగ్, నేలబొగ్గు గనులు, నూనె, ఉక్కు మొదలగునవి.

04_U2_Eco_Tel Med.indd 285 06/04/2024 14:55:28

3) ప్రభుత్వ రంగము ఒక పరిశ్రమల ప్రోత్సాహక పాత్రను పోషించవలెను. ఇంకో మాటలో చెప్పాలంటే దీనిని మూలధన ప్రోత్సాహక పరిశ్రమలు అని కూడా పిలవవచ్చును. ఉదాహరణ: పెట్రో రసాయనములు, ఎరువులు, గనులు, నౌకా నిర్మాణం, భారీ ఇంజనీరింగ్ మొదలగునవి.

4) ప్రభుత్వ ఆధిపత్యంలోని ప్రభుత్వ పాలక సంస్థలు ఇందులో కలవు. ఉదాహరణ: సాంకేతిక రంగ ఉపకరణములు, భద్రత, రైల్వే సామగ్రి మొదలగునవి.

5) ఉన్నత సాంకేతిక పరిశ్రమలను నిర్వహించెడి ప్రత్యేక ప్రభుత్వ సంస్థలు. ఉదాహరణ: అణుశక్తి.

6) వినియోగదారులకు సంబంధించిన ప్రభుత్వ అధీనంలోని సంస్థలు. ఉదాహరణ: ఔషధములు, కాగితం, హోటల్ మొదలగునవి.

7) క్షీణించు దశలో ఉన్న ప్రైవేటు సంస్థలను రక్షించుటకు ఏర్పరచబడిన ప్రభుత్వ సంస్థలు: ఉదాహరణ: వస్త్ర పరిశ్రమ, ఇంజనీరింగ్ వస్తువులు.

8) వర్తక సంఘముగా నెలకొల్పబడిన ప్రభుత్వ రంగ సంస్థలు. ఉదాహరణ: భారత ఆహార సంస్థ (FCI) కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా (CCI) మొదలగునవి.

9) సలహాలు మరియు ఇంజనీరింగ్ సేవలను అందించే ప్రభుత్వ రంగ సంస్థలు. ఉదాహరణ: మెక్కాన్ సంస్థ (MECON).

నీతి ఆయోగ్ (NITI Aayog)


నీతి ఆయోగ్

- నీతి ఆయోగ్ అనునది 65 సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన ప్రణాళిక సంఘమునకు ప్రత్యామ్నాయంగా స్థాపించబడిన ప్రణాళికా సంస్థ. మంత్రిత్వ శాఖలకు, రాష్ట్రములకు నిధులను కేటాయించుటకు ప్రణాళికా సంఘమునకు అధికారము ఉండేది. కానీ, ప్రస్తుతం ఈ అధికారము నిధుల మంత్రిత్వశాఖ అధీనంలో ఉన్నది.
- నీతి ఆయోగ్ 2015 జనవరి 1వ తేదీ ఏర్పరచబడినది.

సాంఘిక ఆర్థిక అభివృద్ధి

సాంఘిక ఆర్థిక అభివృద్ధి అనునది, ఒక సమాజంలోని సాంఘిక మరియు ఆర్థిక అభివృద్ధి కార్యాచరణ. సాంఘిక ఆర్థిక అభివృద్ధిని స్థూల దేశీయోత్పత్తి (GDP) ఆయుఃప్రమాణము, అక్షరాస్యత మరియు ఉపాధి అవకాశములు మొదలగు సూచికల ద్వారా లెక్కింపవచ్చును.

నూతన ఆలోచన బృందం (Think Tank) అని పిలువబడుచున్న నీతి ఆయోగ్ ద్వారా కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక సంస్థల సామాజిక కార్యకలాపాలను సమన్వయం చేయుట ద్వారా అనుకూల అభివృద్ధి వేదికలను రూపొందించవచ్చును.

సాంఘిక ఆర్థిక అభివృద్ధికి సూచికలు:

స్థూల దేశీయోత్పత్తి (GDP)

సాంఘిక ఆర్థిక అభివృద్ధిని మెరుగు పరచుటలో స్థూల దేశీయోత్పత్తి సహాయకరంగా ఉన్నది. పారిశ్రామిక రంగంలో ప్రైవేటు మరియు ప్రభుత్వ రంగముల స్థూల దేశీయోత్పత్తి శాతము అధికరించియున్నది. ఇది ప్రభుత్వ నిధులతోపాటు ప్రభుత్వ ఖర్చులను కూడా పెంచుచున్నది.

ఆయుఃప్రమాణం

2011 సం॥ జనాభా గణాంకాల ప్రకారం భారతదేశపు పురుషులకు 65.80 సంవత్సరములు మరియు స్త్రీలకు 68.33 సంవత్సరములు ఆయుఃప్రమాణము ఉండినది. ప్రభుత్వము పలు రకములైన పథకముల ద్వారా పారిశుద్ధ్య చర్యలను

04_U2_Eco_Tel Med.indd 286 06/04/2024 14:55:28

పెద్దమొత్తంలో చేపట్టెను. నిరుపేదలు మరియు బాధిత కుటుంబములకు సేవలు అందించుటకుగాను 2018–19 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో జాతీయ ఉత్పత్తి పథకమును (NHPS) కేంద్ర ప్రభుత్వం ప్రకటించినది.

అక్షరాస్యత

సాంఘిక–ఆర్థిక అభివృద్ధిలో అక్షరాస్యత ముఖ్య పాత్రను పోషించినది. అందరికీ విద్య (సర్వ శిక్షా అభియాన్) భారతదేశ ప్రభుత్వము యొక్క ముఖ్య ప్రతిష్టాత్మక పథకము అగును. 6 నుంచి 14 వయస్సు గల బాలలకు జీవన నైపుణ్యములతో కూడిన ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించుటకు ఈ పథకము రూపొందించబడినది. విద్యా నాణ్యతను పెంపొందించుటకు రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ పథకము (RMSA), స్మార్ట్ తరగతులు, ఇ–లెర్నింగ్, ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు మరియు పర్యావరణహిత అభ్యసన పరిసరాలు, డిజిటల్ ఇండియా మొదలగు పథకములు ప్రభుత్వముచే పరిచయం చేయబడినవి.

ఉపాధి అవకాశములు

ప్రాథమిక రంగము నుండి ద్వితీయ మరియు తృతీయ రంగమునకు ఉపాధి అవకాశములు బదిలీ అయినట్లు స్పష్టముగా తెలియుచున్నది. ప్రజలు అధిక సంఖ్యలో ఉపాధి అవకాశముల కొరకు గ్రామముల నుండి నగరములకు వలస పోవుచున్నారు. తద్వారా నగర ప్రాంత జనాభా అధికరించుచున్నది. దీనికిగాను స్మార్ట్‌సిటీ పథకము ప్రారంభించబడి, నగరములలో ఆసుపత్రులు, పాఠశాలలు, గృహ వసతులు మరియు వాణిజ్య కేంద్రములు వంటి పలు ఆధునిక సౌకర్యములు కల్పించబడుతున్నవి. ఉపాధి అవకాశములకు సంబంధించి, గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతములను అభివృద్ధిపరచుటకు, ఉపాధి అవకాశాలు పెంచుటకు, తక్కువ విద్యుత్ రుసుము మరియు ప్రైవేటు రంగములను ప్రభుత్వము ప్రోత్సహించుచున్నది. తద్వారా ప్రాంతీయ అసమానతలు తొలగించబడుచున్నది.

గృహ వసతి, రక్షిత త్రాగునీరు మరియు పారిశుధ్య వసతుల కల్పన

స్వచ్ఛ భారత్ పథకము క్రింద ప్రభుత్వము ప్రజలకు గృహ వసతులు, పరిశుభ్రమైన త్రాగునీటి సౌకర్యములు మరియు పారిశుధ్య సౌకర్యములను అందించుట ద్వారా వ్యాధుల సంక్రమణ మరియు పోషకాహార లోపములను అధిగమించుచున్నది. ఇటువంటి సౌకర్యములు ప్రజల జీవన ప్రమాణమును పెంచుచున్నవి.

ప్రభుత్వరంగం – ప్రాముఖ్యత

అన్నిరకాలైన ఆర్థిక అభివృద్ధిలోనూ ప్రభుత్వ రంగములు ముఖ్యపాత్ర పోషించుచున్నవి. ప్రభుత్వరంగాల ముఖ్యత్వము:

1. **ప్రభుత్వ రంగము మరియు మూలధన ఏర్పాట్లు:** ప్రణాళికా కాలమునందు ద్రవ్య సేకరణ, నిల్వ మరియు పొదుపు పెట్టుబడులందు ప్రభుత్వరంగాల పాత్ర అతి ముఖ్యమైనదిగా ఉన్నది.

2. **ఆర్థికాభివృద్ధి:** ఆర్థిక అభివృద్ధి అనునది పారిశ్రామిక అభివృద్ధిపై ఆధారపడి ఉండును. చిన్న పరిశ్రమలకు ముడిసరుకులను అందించుటకు ఇనుము మరియు ఉక్కు, నౌకా రవాణా, గనుల త్రవ్వకం వంటి భారీ పరిశ్రమలు అవసరము.

3. **సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి:** ప్రభుత్వ సంస్థలు తమ కర్మాగారాలను దేశంలోని వెనుకబడిన ప్రాంతములందు నెలకొల్పినవి. ఈ ప్రాంతాలలో విద్యుత్ శక్తి, నీటి సరఫరా,నివాస సముదాయాలు మరియు శ్రామిక శక్తి వంటి ప్రాథమిక, పారిశ్రామిక వసతులు లేవు. ప్రభుత్వ సంస్థలు ఈ సౌకర్యాలను అభివృద్ధి చేయడం ద్వారా, ఈ ప్రాంతంలోని ప్రజల సాంఘిక–ఆర్థిక జీవితమునందు సంపూర్ణ మార్పులను ఏర్పరుచుచున్నవి.

4. **ఉపాధి అవకాశముల కల్పన:** దేశములో నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకుగాను ప్రభుత్వ సంస్థలు లక్షల కొలది ఉపాధి అవకాశములనేర్పరచి వున్నవి. 2011 వ సంవత్సరంలో ఉపాధిని

04_U2_Eco_Tel Med.indd 287 06/04/2024 14:55:28

సాంఘిక ఆర్థికాభివృద్ధి

స్థూల దేశీయోత్పత్తి (2018 - 2019)





ఆయుఃప్రమాణము



ఉపాధి అవకాశములు



04_U2_Eco_Tel Med.indd 288 06/04/2024 14:55:32

గృహ సౌకర్యము, శుభ్రమైన త్రాగునీరు మరియు పారిశుధ్య వసతులను అందించుట.











పొందియున్న వ్యక్తుల సంఖ్య 150 లక్షలు. కార్మికుల వృత్తి మరియు జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి, ప్రభుత్వ రంగం ఆదర్శనీయ ఉద్యోగివలె కృషి చేయుచున్నది.

5. **ఎగుమతులు మరియు విదేశీ ద్రవ్య ఆదాయాలకు ప్రోత్సాహం:** కొన్ని ప్రభుత్వ సంస్థలు భారతదేశపు ఎగుమతులను ప్రోత్సహించుటకు అధిక భాగస్వామ్యమును అందించినవి. రాష్ట్ర వర్తక సంస్థ (STC), ఖనిజ మరియు లోహముల వర్తక సంస్థ (MMTC), హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్, భారత ఎలక్ట్రానిక్ లిమిటెడ్, హిందుస్థాన్ యంత్ర పరికరములు మొదలగునవి ఎగుమతుల అభివృద్ధిలో అత్యంత ఉత్తమముగా కృషి చేసినవి.

6. **అంతరించిపోతున్న పరిశ్రమల పరిరక్షణ:** అంతరించిపోతున్న పరిశ్రమలను రక్షించెడి బాధ్యతలను ప్రభుత్వ సంస్థలు స్వీకరించుచున్నాయి. ప్రజల నిరుద్యోగమును తగ్గించుటకు తోడ్పడుచున్నాయి. అంతేగాక మూలధనం, భూమి, భవనాలు, యంత్రములు వంటి వాటిని అనవసరంగా మూసివేయబడుటను ప్రభుత్వ రంగం నిరోధించుచున్నది.

7. **ప్రత్యామ్నాయ దిగుమతులు:** కొన్ని ప్రభుత్వ సంస్థలు ఇంతకు మునుపు దిగుమతి చేసుకొనబడిన వస్తువులను ఉత్పత్తి చేయుటకు మరియు విదేశీ మారక ద్రవ్యమును సేకరించుటకుగాను ప్రారంభించబడినవి. ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ONGC), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ మొదలగునవి ప్రత్యామ్నాయ దిగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేసినవి.

మీకు తెలుసా?

భారతదేశంలో పెద్ద మొత్తంలో ఉద్యోగులను కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ 'ఇండియన్ రైల్వే'.

ప్రభుత్వ సంస్థలకు మరియు ప్రైవేటు సంస్థలకు మధ్య గల బేధములు

దేశమును అభివృద్ధి పరచుటకుగాను ప్రభుత్వ సంస్థలు మరియు ప్రైవేటు సంస్థలు కలిసి పని చేయుచున్నను అవి వేర్వేరు లక్ష్యములను మరియు ఉద్దేశములను కలిగి ఉన్నవి.

ప్రైవేటు రంగము – నిర్వచనము

వైయక్తిక వ్యక్తులు లేక సంస్థలకు సొంతమై,

04_U2_Eco_Tel Med.indd 289 06/04/2024 14:55:33

వ. సం	ప్రభుత్వ రంగ సంస్థలు	ప్రైవేటురంగ సంస్థలు
1.	పరిశ్రమల యాజమాన్యము ప్రభుత్వము వద్ద ఉండును.	పరిశ్రమల యాజమాన్యం వైయుక్తిక వ్యక్తుల వద్ద కలదు.
2.	ఈ సంస్థల ఆదాయము, రాబడి, వస్తువులు మరియు సేవలపై విధించే సుంకములు, పన్నులపై ఆధారపడి ఉండును.	వాటాలు మరియు ఋణ పత్రములను ఒసగుట లేదా ఋణములను పొందుటపై రాబడి ఆధారపడి యుండును.
3.	ప్రభుత్వ సంస్థలు ఉద్యోగులకు చట్టబద్ధత గల వేతనములను చెల్లించుచున్నది.	ప్రైవేటు సంస్థలు ఉద్యోగులకు సరియైన జీతాలను చెల్లించక దోచుకొనును.
4.	కొందరు వ్యక్తులు లేదా ధనవంతుల వద్ద అధిక సంపద చేరుటను అనుమతించదు.	కొందరు వ్యక్తులు లేదా ధనవంతుల వద్ద అధిక సంపద చేరుటను అనుమతించును.
5.	ప్రభుత్వ రంగ సంస్థలకు ఉదాహరణ NLC, SAIL, BSNL	ప్రైవేటు రంగ సంస్థలకు ఉదాహరణ: TVS మోటార్స్, అశోక్‌లేల్యాండ్, TATA స్టీల్
6.	పన్నుల ఎగవేత జరగదు.	పన్నుల ఎగవేత జరుగును.
7.	సేవా ప్రాతిపదికను కలిగియుండును.	అధిక లాభాపేక్షయే ప్రాతిపదికగా ఉండును.
8.	సామాజికంగా వెనుకబడిన ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వబడుచున్నది. రిజర్వేషన్లు అనుసరించ బడుచున్నది.	సామాజికంగా వెనుకబడిన ప్రజల ప్రాధాన్యతను లక్ష్యపెట్టదు. రిజర్వేషన్లు ఆచరింపబడుట లేదు.



వ్యక్తిగత యాజమాన్యం చేత నిర్వహింపబడు జాతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క భాగస్వామ్య సంస్థలు "ప్రైవేటు రంగము" అని పిలవబడుచున్నవి. ప్రైవేటు రంగ సంస్థలు, ప్రైవేటు లేక ప్రభుత్వ వర్తక సంస్థల కొలమాన ఆధారముగా వర్గీకరించబడుచున్నవి. ఈ వర్గీకరణ రెండు పద్ధతులలో జరుగుచున్నది. అందులో, ఒక క్రొత్త సంస్థను ఏర్పరచుట మూలముగా లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థను ప్రైవేటు పరం చేయడం మూలంగా ఏర్పడుచున్నవి.

ప్రైవేటు రంగము అనునది దేశము యొక్క ఆర్థిక వ్యవస్థయందలి ఒక భాగము. ఇది వైయుక్తిక వ్యక్తులు మరియు సంస్థలచే నడుపబడుచున్నది. ప్రభుత్వ సంస్థలు అతి ఎక్కువగా విస్తరించియుండినను, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యము పెద్ద మొత్తములో కొనసాగుచున్నది. మధ్యతరహా, చిన్న తరహా మరియు సూక్ష్మ లేదా కుటీర పరిశ్రమల అభివృద్ధి ఫలితముగా రూపొందియున్నది.

గృహ పరిశ్రమ, గ్రామీణ పరిశ్రమ మరియు చిన్న తరహా పరిశ్రమలు టోకుధర మరియు చిల్లర ధరల వర్తకమునందు ప్రధాన భూమికను పోషించుచున్నాయి. జాతీయ ఉత్పత్తిలో ప్రైవేటు రంగ సంస్థల భాగస్వామ్యం ప్రభుత్వ రంగము కంటే ఎక్కువగా ఉన్నది. రోడ్డు రవాణా, జల రవాణా, వాయు రవాణా మరియు వినియోగ పరిశ్రమలందు ప్రైవేటు రంగం ఆధిపత్యం చెలాయించుచున్నది.

కొన్ని ముఖ్యమైన ప్రైవేటురంగ సంస్థలు

- ఇన్ఫోసిస్
- ఆదిత్య బిర్లా కంపెనీ
- రిలయన్స్ ఇండస్ట్రియల్ కంపెనీస్
- టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీస్
- విప్రో లిమిటెడ్
- హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్
- ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు లిమిటెడ్

04_U2_Eco_Tel Med.indd 290 06/04/2024 14:55:33



ఇన్ఫోసిస్ – ఐ.టి.పార్కు

ప్రైవేటు రంగ సంస్థలు – విధులు

- వినూత్న ఆవిష్కరణలు మరియు ఆధునీకరణను సృష్టించడం ప్రైవేటు రంగం యొక్క ప్రధాన విధి. ప్రైవేటు రంగాల లాభాపేక్ష, పరిశోధనలకు, నూతన యంత్రాల ఆవిష్కరణకు, ఆధునిక ఉత్పత్తి వ్యూహాల రచనకు, శాస్త్రీయ ఉత్పత్తి పద్ధతుల వినియోగానికి పురిగొల్పుచున్నది.
- మౌలిక సదుపాయములు మరియు సేవలను మెరుగుపరచడం మరియు పరామర్శించడం.
- ఇప్పటికే ఉన్న వాణిజ్య కార్యకలాపాలను ప్రోత్సహించుట మరియు విస్తరించుట.
- మానవ మూలధన అభివృద్ధిని ప్రోత్సహించుట; బాధితుల సమూహాలు ముఖ్యముగా కార్మికులు వివణిలో పాల్గొనుటకు సహాయపడుట, సామాజిక వాణిజ్య సహకారము, ప్రాంతీయ పరివర్తనా వ్యవస్థల ఏర్పాటు మరియు వ్యవస్థీకృత ఋణములను ప్రోత్సహించడం ద్వారా సాంఘిక అభివృద్ధిని ప్రోత్సహించుట.
- చిన్న తరహా, కుటీర మరియు మధ్యతరహా పారిశ్రామిక సంస్థలను ఏర్పరచడం ద్వారా, సరఫరా, గిరాకీలకు తగినట్లు ఆకర్షణీయ పెట్టుబడులను ప్రోత్సహించును.

భారతదేశము మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కలిగిన దేశముగా ఉండుటవలన, వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని సాధించుట కొరకు, ప్రైవేటు రంగమునకు ప్రభుత్వము ఒక నిర్ధిష్ట పాత్రను నిర్ణయించినది. భారతదేశమునందు ఆధికత్యను చెలాయించు రంగమైన వ్యవసాయం మరియు, పాల ఉత్పత్తి, పశు పోషణ, కోళ్ళ పెంపకం వంటి ఇతర కార్యకలాపములు పూర్తిగా ప్రైవేటు రంగ అధీనములో ఉన్నది. ఈ విధంగా వ్యవసాయరంగ నిర్వహణ ద్వారా లక్షలాది మంది ప్రజలకు సంపూర్ణ ఆహార వినియోగమును అందించుటలో ప్రైవేటు రంగం ముఖ్యపాత్రను పోషించుచున్నది.

అంతేగాక, ప్రైవేటు రంగము ప్రాధాన్యతలేని, తేలికపాటి పారిశ్రామిక ప్రాంతాలందు ఉత్పత్తులను పురిగొల్పును. శాశ్వత వస్తువులు, తాత్కాలిక వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, ఆటోమొబైల్స్, విద్యుత్ పరికరములు, వస్త్రములు, రసాయనములు, ఆహార వస్తువులు, చిన్నతరహా ఇంజనీరింగ్ వస్తువులు వంటి పలురకాలైన వినియోగ వస్తువులను ప్రైవేటు రంగ సంస్థలు ఉత్పత్తి చేయుచున్నవి. పలు సాంఘిక మరియు ఆర్థిక సమస్యలు దేశమందు సవాళ్ళుగా నిలిచియున్నాయి. నిర్మాణాత్మక మార్పులు మరియు ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు, ప్రభుత్వ రంగము మరియు ప్రైవేటు రంగములు కలిసి కృషి చేయవలసిన అవసరము ఎంతైనా కలదు.

సారాంశము

- సమాజము యొక్క అన్ని వర్గముల ఆర్థిక సంక్షేమమును మెరుగుపరుచుటకు, ప్రభుత్వరంగము మరియు ప్రైవేటు రంగములకై ప్రత్యేకమైన విధులు కేటాయించబడుచున్నవి.
- ప్రజలకు నిత్యావసర వస్తువులను, సేవలను అందించు కార్యకలాపములలో పాల్గొను రంగము ప్రభుత్వ రంగము.
- 1950 వ సంవత్సరము, మార్చి నెలలో పార్లమెంటు తీర్మానము ద్వారా ప్రణాళికా సంఘము ఏర్పాటు చేయబడినది. పారిశ్రామిక అభివృద్ధిని సమన్వయపరచుటకు అవసరమైన చర్యలను

04_U2_Eco_Tel Med.indd 291 06/04/2024 14:55:34

చేపట్టుటకు ప్రభుత్వమునకు అధికారము ఇచ్చు ఉద్దేశ్యముతో 1951 వ సంవత్సరములో పారిశ్రామిక చట్టము రూపొందించబడినది.

- సాంఘిక – ఆర్థిక అభివృద్ధి అనునది, ఒక సమాజము యొక్క సాంఘిక మరియు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడు కృత్యమగును.
- కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం, భారతదేశములో ఆయుఃప్రమాణము పురుషులకు 65.80 సంవత్సరాలుగా; స్త్రీలకు 68.33 సంవత్సరములుగా ఉన్నది.
- వైయుక్తిక వ్యక్తులు లేదా సంస్థల యాజమాన్యం క్రింద నిర్వహింపబడు, జాతీయ ఆర్థిక వ్యవస్థయందలి ఒక అంగము ప్రైవేటు రంగము అని పిలువబడుచున్నది.

పదకోశము		
ఉద్ఘాటించుట	ఒక భావనను నొక్కిచెప్పడం.	Emphasized
వేగవంతము	ఒక క్రియను త్వరిత పరచడం.	Accelerate
పెట్టుబడుల ఉపసంహరణ	ఉత్పత్తి యూనిట్లు మొదలగువాటిని అమ్మి వేయడం.	Disinvestment
ఋణ పత్రములు	కంపెనీలు, ప్రభుత్వం మొదలగు వారు తీసుకొన్న ఋణములకు ఇచ్చు పత్రములు.	Debenture
నిర్ధారించుట	నిశ్చయపరచుట.	Ensure
హానికరం	బాధింపబడుటకు అవకాశము కలిగిన	Vulnerable

మూల్యాంకనము

I. సరియైన సమాధానము ఎన్నుకొనుము.

1. భారతదేశమందు ప్రభుత్వ రంగ సంస్థల ఆవిర్భావమునకు కారణమైన భారతదేశపు పారిశ్రామిక విధాన చట్టం _____ సంవత్సరమున రూపొందించబడెను.

   అ) 1957 ఆ) 1958

   ఇ)1966 ఈ) 1956

2. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అనునది _____ లాభముల మిశ్రమము.

   అ) పెట్టుబడిదారీ విధానం

   ఆ) సామ్యవాదం

   ఇ) ఆ మరియు ఆ సరి

   ఈ) ఆ మరియు ఆ సరికావు

3. కంపెనీ చట్టాల ద్వారా నిర్వహించబడునట్టి మరియు ప్రధాన వాటాదారుగా ప్రభుత్వ నియంత్రణలో ఉండునట్టి సంస్థ _____

   అ) ప్రైవేటురంగ సంస్థ

   ఆ) ఉమ్మడి రంగాల సంస్థ

   ఇ) ప్రభుత్వరంగ సంస్థ

   ఈ) ఇవేవీ కావు

4. ప్రభుత్వ రంగము _____ ఉద్ధేశ్యము కలిగియుండును.

   అ) లాభాపేక్ష దృక్పథ

   ఆ) సేవా దృక్పథ

   ఇ) నిరర్థక వాణిజ్య

   ఈ) పైవేవీ కావు

04_U2_Eco_Tel Med.indd 292 06/04/2024 14:55:34

II. ఖాళీలను పూరింపుము

1. _____ మరియు _____ అనునవి సమాజం యొక్క అన్ని వర్గాల ప్రజల ఆర్థిక సంక్షేమమును మెరుగుపరచుటకు, వారికి కేటాయించబడిన విధులను నిర్వర్తించుటకు ప్రభుత్వముచే అనుమతించబడినది.
2. ప్రైవేటు రంగము _____ దృక్పథముతో కొనసాగును.
3. _____ అనునది ఒక సమాజపు సాంఘిక మరియు ఆర్థిక అభివృద్ధి యొక్క కృత్యము.
4. ప్రైవేటు రంగము యొక్క ముఖ్య కార్యకలాపములు _____ మరియు _____ రూపొందించుట అగును.
5. పౌరుల మధ్య _____ మరియు సహకారమును దృఢపరచుటకు ప్రభుత్వము నిశ్చయించుకొనినది.

III. జతపరుచుము

1. ఆలోచనా బృందము	-	ప్రాథమిక రంగము
2. వ్యవసాయము	-	స్థూల దేశీయోత్పత్తి
3. పరిశ్రమలు	-	నీతి ఆయోగ్
4. GDP	-	ద్వితీయ రంగము

IV. సరికాని జవాబును కనుగొనుము.

1. సాంఘిక – ఆర్థిక అభివృద్ధిని కొలుచుటకు క్రింది వానిలో ఏ అంశము ఉపయోగింపబడుటలేదు.

   అ) నల్ల ధనము

   ఆ) ఆయుఃప్రమాణము

   ఇ) స్థూల దేశీయోత్పత్తి

   ఈ) ఉపాధి అవకాశములు

V. క్రింది వానిలో సరియైన అంశమును కనుగొనుము.

1. i) ప్రభుత్వమునకు మాత్రమే సొంతమైన పరిశ్రమలు జాబితా A నందు సూచించబడినవి.

   ii) రాష్ట్ర పారిశ్రామిక రంగ ప్రయత్నములకు సహాయకారిగా ఉండి, పరిశ్రమలను మరియు క్రొత్త యూనిట్లను ప్రారంభించుటకైన పూర్తి బాధ్యతను స్వీకరించు ప్రైవేటు రంగము జాబితా B నందు సూచించబడుచున్నవి.

   iii) ప్రైవేటు రంగ ఆధీనములో ఉన్న మిగతా పరిశ్రమలు జాబితా పరచబడలేదు.

   అ) అన్నియూ సరి.

   ఆ) i మరియు iii సరియైనవి.

   ఇ) i మరియు ii సరియైనవి.

   ఈ) పైవేవీ కావు

VI. క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. ప్రభుత్వరంగ సంస్థలను గూర్చి లఘు టిప్పణము వ్రాయుము.
2. సమాజము యొక్క ఆకాంక్షలు ఏవి?
3. ప్రభుత్వ రంగముల ఉద్దేశ్యములను వ్రాయుము.
4. ప్రభుత్వరంగమునందలి మూడు అంగములేవి?
5. సాంఘిక – ఆర్థిక అభివృద్ధిని కొలుచు సూచికలు కొన్నింటిని తెలుపుము.
6. ప్రైవేటు రంగమును గూర్చి లఘు టిప్పణము వ్రాయుము.
7. ప్రైవేటు సంస్థలలో ఏవైనా మూడింటిని తెలుపుము.

VII. విపులముగా సమాధానములిమ్ము.

1. ప్రభుత్వ రంగములోని అంగములను గురించి తెలుపుము.
2. ప్రభుత్వరంగము యొక్క చరిత్రను క్లుప్తముగా వివరింపుము.
3. సాంఘిక – ఆర్థిక అభివృద్ధిని కొలుచు ఏదేని 5 సూచికలను గురించి వివరింపుము.
4. ప్రభుత్వరంగము యొక్క ప్రాముఖ్యతను తెలుపుము.
5. ప్రభుత్వరంగమునకు మరియు ప్రైవేటు రంగమునకు మధ్య గల భేదములేవి?
6. ప్రైవేటు రంగము యొక్క విధులను వివరింపుము.

04_U2_Eco_Tel Med.indd 293 06/04/2024 14:55:34

VIII. కృత్యము

జీవిత ఆయుఃప్రమాణం – దీర్ఘకాలిక మరియు ఆరోగ్యవంతమైన జీవితమును కొనసాగించుటకైన నైపుణ్యము.

వరుస సంఖ్య	వ్యక్తుల పేర్లు	వృత్తుల స్వభావము	వ్యవసాయము / పారిశ్రామిక రంగము / సేవారంగం
1.			
2.			
3.			
4.			
5.			
6.			
7.			
8.			
9.			
10.			

పై విషయములను వర్గీకరించుటకు గల కారణములను తెలుపుము.

IX. జీవన నైపుణ్యములు

1. తమ నివాస ప్రాంతము యొక్క సాంఘిక – ఆర్థిక అభివృద్ధి మరియు పారిశ్రామిక రంగ అభివృద్ధి గురించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి చర్చించుట

పరిశీలనా గ్రంథాలు

1. Dhaat and Sundaran - Indian Economy
2. Sankaran - Indian Economy
3. Dwett - Indian Economy

అంతర్జాల వనరులు

1. www.Wikipedia.com
2. www.tn.gov.in
3. www.statisticstimes.com
4. india's industries related websites

04_U2_Eco_Tel Med.indd 294 06/04/2024 14:55:34

Social Science – Class VIII – Telugu Medium

List of Translators

Academic Advisor

Dr. P. Kumar

Joint Director (Syllabus),

TN SCERT, Chennai-6.

Coordinator

K. Chandrasekaran

Lecturer, DIET, Chennai.

HISTORY

Dr.K.V. Madhusudana Reddy, P.G.Asst.,
S.K.P.D.Boys' Hr.Sec.School,
Chennai.

V. Iyappa, S.G.Asst.,
P.U.P.School, Medumuthukota,
Thally Union, Krishnagiri.

M.Sukanya, B.T.Asst.
Govt. High School, Nerigam,
Krishnagiri Dist.

V.V. Neeraja, B.T.Asst.,
Chennai High School,
Nammalwarpet, Chennai.

K.Venkatesulu, B.T.Asst.,
P.U.M.S Ulibanda,Thally Block.,
Krishnagiri.

T. Aruna, B.T.Asst.,
C.G.H.S.S, M.H Road,
Chennai.

P. Buelahrani, B.T.Asst.,
Kesari Hr.Sec.School,
Mylapore, Chennai.

GEOGRAPHY

V. Iyappa, S.G.Asst.,
P.U.P.School, Medumuthukota,
Thally Union, Krishnagiri.

M.Sukanya, B.T.Asst.
Govt. High School, Nerigam,
Krishnagiri Dist.

N.Saraswathy, B.T.Asst.
Govt. High School,
Venkatesapuram,
Krishnagiri Dist.

S. Sureka, B.T.Asst.,
Chennai High School.,
CB Road, Chennai.

Jamani Shankar, B.T.Asst.,
G.H.S.S, Kelamangalam,
Krishnagiri Dt.

Kalavathi V., B.T.Asst.,
G.H.S., Athimugam,
Krishnagiri Dt.

CIVICS

Dr.M.Ethirajulu, Asst. Professor,
S.C.E.R.T., Chennai.

Dr.K.V. Madhusudana Reddy, P.G.Asst.,
S.K.P.D.Boys' Hr.Sec.School,
Chennai.

V. Iyappa, S.G.Asst.,
P.U.P.School, Medumuthukota,
Thally Union, Krishnagiri.

M.Sukanya, B.T.Asst.
Govt. High School, Nerigam,
Krishnagiri Dist.

N.Chandrappa, B.T.Asst.
GHSS, Machinayakanapalli,
Krishnagiri Dist.

UmaShankar, B.T.Asst.,
G.H.S., Perandapalli,
Krishnagiri Dt.

Economics

V. Iyappa, S.G.Asst.,
P.U.P.School, Medumuthukota,
Thally Union, Krishnagiri.

V.V. Neeraja, B.T.Asst.,
Chennai High School,
Nammalwarpet, Chennai-12

M. Sukanya, B.T.Asst.,
G.H.S, Nerigam,
Krishnagiri Dt.

Jayapal, B.T.Asst.
GHS, Dasarapalli Dhinna1,
Krishnagiri Dist.

Varadharajulu, B.T.Asst.,
G.H.S., Perandapalli,
Krishnagiri Dt.

Art and Design Team

Illustration
V. Vinoth kumar
Layout
Sri kumaran offset
In-House
QC - Rajesh Thangappan
Daniel
Co-ordination
Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.
Printed by offset at:

04_U2_Eco_Tel Med.indd 295 06/04/2024 14:55:34

Notes

04_U2_Eco_Tel Med.indd 296 06/04/2024 14:55:34

Notes

04_U2_Eco_Tel Med.indd 297 06/04/2024 14:55:34

Notes

04_U2_Eco_Tel Med.indd 298 06/04/2024 14:55:34